టి. దేవేందర్ గౌడ్

# శాసనసభ ప్రసంగాలు

## 1994 - 1999


**దేవేంద్ర ఫౌండేషన్**

8-25/1, శ్రీనగర్ గ్రామం, తుక్కుగూడ,
మహేశ్వరం మండలం,
రంగారెడ్డి జిల్లా - 501 359

# SAASANASABHA PRASANGALU

**Selected Assembly Speaches of Sri T. Devender Goud as Cabinet Minister, 1994 - 1999**

**Edited by:**
Vikram Poola

**First Edition:**
March, 2022

**Copies:** 3000

**Price:** 100/-

Published by:
**DEVENDRA FOUNDATION**
H.No. 8-25/1, Srinagar Village,
Tukkuguda, Maheshwaram Mandal,
Rangareddy Dist, Pin: 501 359.

**DTP :**
Ismaiel Baig

**Design & Layout :**
Balu & Prasad P.

**Printed at:**
Kala Jyothi Process Pvt. Ltd.
1-1-60/5, RTC Cross Roads,
Musheerabad, Hyderabad - 500 020.

ప్రజా శ్రేయస్సుకై శాసనాలు చేసే
సందర్భంలో.. అవి ప్రజలకు సంపూర్ణంగా
ఉపయోగపడేందుకు సూచనలు,
సలహాలు ఇచ్చిన మహానుభావులందరికీ
ఈ పుస్తకం అంకితం

# ప్రధాన ప్రసంగాలు


అంతరంగం 7

## సహకార శాఖ

I. గ్రాంట్ల కొరకు అభ్యర్థన - చర్చ 13

II. 304 నిబంధన కింద చర్చలు 19

III. బిల్లులు - చట్టాలు 24

IV. ప్రశ్నలు - సమాధానాలు 31

V. సహకార రంగంలో చేపట్టిన సంస్కరణలు 36

## ఎక్సైజ్, ప్రొహిబిషన్ మరియు బీసీ సంక్షేమం

I. గ్రాంట్ల కొరకు అభ్యర్థన - చర్చ 41

II. బిల్లులు - చట్టాలు 46

III. ప్రశ్నలు - సమాధానాలు 54

## రెవెన్యూ శాఖ


| | | |
|---|---|---|
| I. | గ్రాంట్ల కొరకు అభ్యర్థన - చర్చ | 59 |
| II. | 304 నిబంధన కింద చర్చలు | 73 |
| III. | బిల్లులు - చట్టాలు | 121 |
| IV. | ప్రశ్నలు - సమాధానాలు | 140 |
| V. | రెవెన్యూ శాఖలో చేపట్టిన సంస్కరణలు | 226 |


## అభినందన తీర్మానం


| | | |
|---|---|---|
| I. | సభాపతిగా ఎన్నికైన శ్రీ యనమల రామకృష్ణుడుకు.. | 231 |


## సంతాప తీర్మానాలు


| | | |
|---|---|---|
| I. | మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు గారి మృతికి సంతాపం | 232 |
| II. | మాజీ ముఖ్యమంత్రి శ్రీ మర్రి చెన్నారెడ్డి గారి మృతికి సంతాపం | 235 |

# అంతరంగం

మూడున్నర దశాబ్ధాల నా రాజకీయ జీవితంలో అత్యంత కీలకమైన దశ 1994-2004 మధ్య పదేళ్లపాటు రాష్ట్ర క్యాబినెట్ మంత్రిగా పలు కీలక శాఖలను నిర్వహించినప్పటిది. క్యాబినెట్ మంత్రిగా అధికారంలో ఉండటం నా దృష్టిలో కీలకం కాదు. తప్పనిసరిగా అదొక గౌరవం, అరుదైన అవకాశం. అయితే.. లభించిన అవకాశాన్ని ప్రజల కొరకు ఏ మేరకు సద్వినియోగం చేయగలిగామన్నదే కీలకం.

1994లో మేము అధికారంలోకి వచ్చేనాటికి రాష్ట్రంలో అనేక సామాజిక, ఆర్థిక సమస్యలు చిక్కుముడులుగా మా ముందు నిలిచి ఉన్నాయి. బడుగు బలహీన వర్గాలు, రైతులు, మహిళలు, యువత.. మొదలైన వర్గాలలో తీవ్రమైన అలజడి నెలకొని ఉంది. పరిపాలన గాడి తప్పింది. అసంతృప్తితో ఉన్న ప్రజలు ఉద్యమాల బాట పట్టిన సందర్భం అది. దాంతో, అధికారంలోకి వచ్చిన మాపై ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకొన్నారు. అంతటి క్లిష్టమైన సమయంలో ప్రజల్ని మెప్పించే విధంగా ప్రభుత్వపరంగా నిర్ణయాలు తీసుకోవడం, అన్ని వర్గాలను సంతృప్తి పరుస్తూ.. పరిపాలన సాగించడం కత్తిమీద సాము లాంటిది. అదేసమయంలో దేశంలో మొదలైన ఆర్థిక సంస్కరణలు.. కొన్ని మంచి ఫలితాలు అందించినప్పటికీ.. కొన్ని లొసుగులను ఆధారంగా చేసుకొని అవకాశవాదులు కొందరు ప్రజల్ని ఎక్స్‌ప్లాయిట్ చేయడం వల్ల రాష్ట్రంలో మరికొన్ని సమస్యలు ఉత్పన్నమయ్యాయి.

అటువంటి నేపథ్యంలో.. ఎన్టీరామారావు గారి క్యాబినెట్‌లో నాకు వెనుకబడిన కులాల సంక్షేమం, ప్రొహిబిషన్-ఎక్సైజ్ మరియు కోఆపరేటివ్ వంటి కీలక శాఖలను నిర్వహించే అవకాశం లభించింది. అయితే, అంతకుముందు 1988-93 మధ్యకాలంలో రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్‌గా, రాష్ట్రంలోని జిల్లా పరిషత్ చైర్మన్‌ల కన్వీనర్‌గా పనిచేసి ఉండటం వల్ల ప్రజల ఆశలు, ఆకాంక్షలతో పాటు పరిపాలనలో ఎదురయ్యే సవాళ్లు, వాటిని ఏవిధంగా పరిష్కరించాలనే అంశాలపై సమగ్ర అవగాహన కలిగి ఉండటం నాకు ఎంతో ఉపయోగపడింది. దానికితోడుగా ముఖ్యమంత్రిగా ఎన్టీరామారావు గారు మా విధి నిర్వహణకు పూర్తి స్వేచ్ఛనివ్వడం వల్ల ప్రజలకు మేలు చేసే అనేక విప్లవాత్మక నిర్ణయాలు తీసుకోవడానికి అవకాశం లభించింది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పరిపుష్టం చేయడానికి.. **మ్యూచువల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ సొసైటీస్ (మాక్స్)** బిల్లును రూపొందించి, తదుపరి దానిని అసెంబ్లీలో ప్రవేశపెట్టి సభ్యులందరి సందేహాలు తీర్చి దానిని చట్టంగా రూపకల్పన చేయడంలో మంత్రిగా నేను నిర్వర్తించిన

బాధ్యతల్లో కీలకమైనది. అనేక రాష్ట్రాలు మాత్రమే కాకుండా కొన్ని దేశాలు సైతం ఈ చట్టాన్ని స్ఫూర్తిగా తీసుకొని చట్టాలు రూపొందించుకొని సహకార రంగంలో అభివృద్ధి సాధించాయి. **'మాక్స్'** వంటి ఒక ఆదర్శప్రాయమైన చట్టాన్ని రూపొందించడంలో కీలక భూమిక పోషించినందుకు వ్యక్తిగతంగా నాకు ఎనలేని సంతృప్తిని కలిగించింది.

శ్రీ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత 1996-99 మధ్యకాలంలో కీలకమైన రెవెన్యూ శాఖను నాకు అప్పగించారు. నాకు లభించిన గొప్ప అవకాశాల్లో అదికూడా ఒకటి. రెవెన్యూ శాఖను ప్రక్షాళన చేసి దానిని గాడిలో పెట్టడమేకాక ప్రజల సౌలభ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఎన్నో సంస్కరణల్ని చేపట్టడం జరిగింది. ఆ సందర్భంలో పరిపాలనా సంస్కరణల కమిటీకి నేను ఛైర్మన్‌గా ఉన్నాను. ప్రతి సంస్కరణ ప్రజల అవసరాలకు అనుగుణంగానే రూపొందించడం జరిగింది. ఆ నేపథ్యంలో, అసెంబ్లీ సమావేశాలలో.. ప్రతిపక్ష పార్టీలు లేవనెత్తిన పలు సందేహాలను నివృత్తి చేస్తూ సుదీర్ఘంగా ప్రసంగించాల్సి వచ్చింది. బిల్లుల రూపకల్పన సందర్భంగా ప్రతిపక్ష సభ్యుల అభ్యంతరాలకు నేను సవివరంగా వివరణ ఇవ్వాల్సి వచ్చింది. వాడిగా వేడిగా జరిగిన చర్చల్లో.. విపక్షాలు రెచ్చగొట్టినా ఎన్నడూ నేను సంయమనం కోల్పోలేదు. అధికారంలో ఉండటం ఓ బాధ్యతగానే పరిగణించడం జరిగింది. ప్రజాహితమే అంతిమ లక్ష్యంగా నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. ఫలితంగానే.. ఆనాడు ఆంధ్రప్రదేశ్‌లో మేము చేసిన 'చట్టాలు' దేశంలో అనేక రాష్ట్రాలకు ఆదర్శప్రాయమయ్యాయి.

1999-2004 మధ్యకాలంలో రాష్ట్ర హోంమంత్రిగా బాధ్యతలను నిర్వహించిన సమయంలో రాష్ట్రంలో తీవ్రవాద సమస్య, ఫ్యాక్షన్ సమస్య, దేశంలో ఉగ్రవాద సమస్య తీవ్రరూపం దాల్చిన సందర్భం. దానివల్ల, రాష్ట్రంలో కొన్ని అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకున్నాయి. వాటిని ప్రతిపక్షాలు తమకు అనుకూలంగా మలుచుకోవడానికి ప్రయత్నించాయి. ఈ సందర్భంగా.. రాష్ట్రంలో శాంతిభద్రతలను పరిరక్షించే బాధ్యతను నిర్వహిస్తూనే.. పోలీస్ వ్యవస్థను ఆధునీకరించి.. కొత్తగా ఎదురయ్యే సవాళ్లను ధీటుగా ఎదుర్కోవడానికి సమాయత్తం చేయడం జరిగింది. అందుబాటులోకి వచ్చిన సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకొని హోంశాఖలో ఎన్నో అధునాతన విధానాలను ప్రవేశపెట్టడమే కాకుండా.. పోలీసులలో జవాబుదారీతనాన్ని పెంచడం జరిగింది. పోలీస్ స్టేషన్ల ఆధునీకరణ మొదలుకొని అనేక మార్పులు తెచ్చి, ప్రజలకు పోలీస్ వ్యవస్థను చేరువ చేయడమే కాకుండా, పై స్థాయి నుండి కింది స్థాయి పోలీసు అధికారులలో జవాబుదారీతనాన్ని పెంచడం జరిగింది. అదేవిధంగా వీడియో కాన్ఫరెన్స్ సదుపాయాలను ఏర్పర్చి జైళ్లను మరియు న్యాయస్థానాలను అనుసంధానించడం వల్ల ఏళ్ల తరబడి జైళ్లల్లో మగ్గుతున్న ఖైదీలకు సత్వరన్యాయం, మేలు జరిగేందుకు దోహదపడింది.

నేను నిర్వహించిన శాఖలకు మాత్రమే పరిమితం కాకుండా.. ఆయా సందర్భాలలో పలు అంశాలను శాసనసభలో ప్రస్తావించి, ప్రసంగించే అవకాశం కూడా నాకు లభించింది. ప్రభుత్వం, పార్టీకి వివిధ సందర్భాలలో 'ట్రబుల్ షూటర్' గా ఉపయోగపడ్డానని పలువురు మిత్రులు అంటుంటారు. దానిని ఓ గౌరవంగా నేను పరిగణిస్తాను. క్యాబినెట్ మంత్రిగా పనిచేసిన 10 సంవత్సరాలలో.. శాసనసభ వేదికను సద్వినియోగం చేసుకొని.. ప్రతి అంశాన్ని పారదర్శకంగా, జవాబుదారీతనంతో ప్రతిపక్షాలు అడిగిన ప్రశ్నలకు, లేవనెత్తిన సందేహాలకు సమగ్రంగా సమాధానాలు ఇవ్వడం జరిగింది. ప్రజాస్వామ్యంలో అత్యున్నత వేదిక అయిన అసెంబ్లీని ప్రజల సమస్యల పరిష్కారానికి వేదికగానే భావించి చిత్తశుద్ధితో నిర్వహించడం జరిగింది. మొక్కుబడిగా బాధ్యతలు నిర్వహించామన్న విమర్శను ఎన్నడూ ఎదుర్కోలేదు. ప్రభుత్వంవైపు నుండి సమగ్ర సమాచారాన్ని సభ్యులకు, సభ ద్వారా ప్రజలకు అందించడం జరిగింది.

క్యాబినెట్ మంత్రిగా అసెంబ్లీలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు నేను ఇచ్చిన సమాధానాలు, ప్రభుత్వపరంగా ఇచ్చిన స్టేట్‌మెంట్లు, జవాబులు మొదలైన నా ప్రసంగాలలో కొన్నింటిని సంకలనం చేసి పుస్తకరూపంలో మీ ముందుకు తీసుకొచ్చాము. ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాలుగా ఏర్పడిన ఒకప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను ప్రభావితం చేసిన అనేక సామాజిక, ఆర్థిక, రాజకీయ అంశాలను తెలుసుకొనే అవకాశం ఈ పుస్తకాల ద్వారా అందరికీ లభిస్తుందని నేను భావిస్తున్నాను. శాసనసభలో ప్రధాన ప్రతిపక్ష ఉపనేతగా ఉన్నపుడు నేను అసెంబ్లీలో చేసిన ప్రసంగాలను సంకలనం చేసి ప్రచురించిన రెండు భాగాలను అందరూ ఎంతో ఆదరించారు, అభినందించారు. భావితరాల వారికి ఈ పుస్తకాలు కూడా ఉపయోగపడతాయని ఆశిస్తున్నాను. నేను క్యాబినెట్ మంత్రిగా పలు శాఖలను నిర్వహించినపుడు సమాచార సేకరణలో నాకు పలువురు ఉన్నతాధికారులు, ఇతర అధికారులు సహకరించారు. క్యాబినెట్ సహచరులు, పార్టీ నేతలు కూడా ఆయా సందర్భాలలో తమ విలువైన సూచనలు చేశారు. వారందరికీ కృతజ్ఞతలు. ఈ పుస్తక రూపకల్పనలో నాకు సహకారం అందించిన నా పెద్ద కుమారుడు విజయేందర్, పొలిటికల్ ఎనలిస్ట్ విక్రమ్ పూల, నా వ్యక్తిగత సెక్రటరీ హరిశంకర్‌కు ధన్యవాదాలు.

(టి. దేవేందర్ గౌడ్)

# సహకార శాఖ

అభివృద్ధిలో సహకార రంగానిది కీలకపాత్ర. దేశంలో సహకారరంగానికి సుదీర్ఘ చరిత్ర ఉంది. సహకార వ్యవస్థను తీర్చిదిద్దడంలో ప్రభుత్వాలు రూపొందించే చట్టాలు, శాసనాలు క్రియాశీలకంగా వ్యవహరిస్తాయి. 1994లో ఎన్టీఆర్ క్యాబినెట్‌లో సహకార శాఖను నిర్వహించినప్పుడు శ్రీ టి. దేవేందర్ గౌడ్ ఆ శాఖకు సంబంధించిన అనేక అంశాలను ప్రతిపక్షాలతో చర్చించి.. అందరి సూచనలను స్వీకరించి.. సహకార వ్యవస్థను ప్రజలకు చేరువ చేయడంలో చొరవ చూపించారు. సభ్యులు లేవనెత్తిన అనేక ప్రశ్నలకు, సందేహాలకు శాసనసభ వేదిక ద్వారా సమాధానాలు ఇచ్చారు. అర్థవంతమైన చర్చలకు ఆస్కారం కల్పించి శాసనసభ ఉపయోగాన్ని, ఔన్నత్యాన్ని చాటిచెప్పారు. 'మాక్స్' చట్టం రూపొందించి దానిని సమర్థవంతంగా అమలు చేసి ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చారు. అనేక రాష్ట్రాలకు మాత్రమే కాక దేశాలకు 'మాక్స్' చట్టం ఆదర్శ ప్రాయయంగా నిలిచింది.

# గ్రాంట్ల కొరకు అభ్యర్థన



**19 ఏప్రిల్, 1995**

**అంశం: 1995-96 సంవత్సరమునకు బడ్జెటు (ఆదాయ వ్యయపట్టిక) గ్రాంట్ల కొరకు అభ్యర్థన.. సహకారశాఖమంత్రి (శ్రీ టి. దేవేందర్ గౌడ్) ప్రసంగం**

అధ్యక్షా, ఈ ప్రభుత్వం రాగానే సహకార సంఘాలను ప్రజా సంఘాలుగా తీర్చిదిద్దాలన్న ప్రధాన ఉద్దేశ్యంతో ఎన్నో స్ట్రక్చరల్ ఛేంజెస్ తీసుకురావాలని భావిస్తోంది.

సహకార రంగంలో డైరెక్ట్ ఎలక్షన్సు పెట్టాలని ప్రభుత్వం భావించింది దానిలో భాగంగానే గత ప్రభుత్వంలో ఇంతకు ముందు ఇద్దరు స్త్రీలను వాళ్లు నామినేషన్ పద్ధతిలో పెట్టి అప్రజాస్వామికంగా ఎన్నికలు జరపడం జరిగింది. ఆ పద్ధతి మార్పు చేసి ఈనాడు ఇద్దరూ మహిళా సభ్యులకు కూడా రిజర్వేషన్ ప్రవేశ పెట్టి వారికి ఎన్నికలలో పాలుపంచుకోవడానికి అవకాశం జరిగింది.

అధ్యక్షా,

ఈనాడు రాష్ట్రంలో పరపతి సంఘాలకు అన్నిటికి కూడా ఎన్నికల విధానంలో మేము ఇంతకు ముందు చెప్పినట్లు మార్పులు తెచ్చి ప్రజాస్వామ్యయుతంగా ఉండే విధంగా ఈ సంస్థలను తీర్చిదిద్దాలని, ఎన్నికల లోపు ప్రధానమైన మార్పులు తేవడానికి పాక్స్ గురించి ఆలోచన చేస్తాము. రాష్ట్రం అంతటా 43 వేల సంఘాలున్నాయి. వాటిలో 4,582 మాత్రం

పాక్స్ ఉన్నాయి. ఈనాడు మనం వాటిని సహకార సంఘాలు అనుకున్నా పరపతి సంఘాలుగా ఎక్కువగా ప్రాధాన్యత ఇవ్వడానికి దృష్టిలో పెట్టుకుని చట్టంలో ఎన్నో మార్పులు తీసుకురావడం జరుగుతోంది వీటిని దృష్టిలో పెట్టుకుని ఈ సహకార వ్యవస్థకు కొత్త రూపం ఇవ్వాలనే ప్రధాన ఉద్దేశ్యంతో ఈ సెషన్‌లోనే సాధ్యమయినంతవరకూ ఈ సిటింగ్‌లోనే కొత్తగా ఒక చట్టాన్ని తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తున్నది. దానిలో ముఖ్యంగా యాక్ట్‌ను దృష్టిలో పెట్టుకుని రాష్ట్రంలో పరిస్థితులకు అనుకూలమైన వాతావరణాన్ని కలుగజేయాలనే ఉద్దేశంతో సహకార చట్టానికి మార్పులు తెచ్చి ఒక కొత్త చట్టం తేవాలని ప్రభుత్వం సంకల్పంతో ఉందని ఈ సందర్భంగా తెలియజేయదలచుకున్నాను. మనకు రాష్ట్రంలో 4,582 పాక్స్ ఉన్నాయి. వాటిలో కూడా 2,639 పాక్స్ పని చేయడం లేదు.

**సభ్యులు పెయిడ్ సెక్రటరీస్ సమస్య గురించి లేవనెత్తారు. వారి సమస్య చాలా ప్రధానంగా ఉంది. పాక్స్ లోపల పెయిడ్ సెక్రటరీల సమస్య మూలంగా ఎన్నో నష్టాలలో కూరుకు పోతున్నాయి.**

దాదాపు కష్టాలలో ఉన్నాయి. వాటిని అన్నిటికి కూడా పరిశీలన చేసి సరియైన విధంగా ఈ సంస్థలను తీర్చిదిద్దాలని ప్రభుత్వం చాలా దృఢనిశ్చయంతో ఉంది. చాలా మంది సభ్యులు పెయిడ్ సెక్రటరీస్ సమస్య గురించి లేవనెత్తారు. ఈనాడు సహకార వ్యవస్థలో వారి సమస్య చాలా ప్రధాన సమస్యగా ఉంది. ముఖ్యంగా పాక్స్ లోపల పెయిడ్ సెక్రటరీల సమస్య మూలంగా ఎన్నో నష్టాలలో కూరుకు పోతున్నాయి. చాలా కష్టాలలో ఉన్నాయి. దానిలో కూడా ఒక నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వం సంకల్పంతో ఉంది వారితో మాట్లాడడం కూడా జరుగుతోంది. దానిలో కూడా ఒక నిర్ణయానికి రావడం జరుగుతుంది. లోనింగ్ విషయం. లోనింగ్ వ్యవస్థకు వచ్చేసరికి ఈనాడు మన రాష్ట్రంలో 20 డి.సి.సి.బిలు నష్టాలలో ఉన్నాయి. కరీంనగర్, వరంగల్లు అదే విధంగా హైదరాబాదు కానీ మహబూబ్‌నగర్ డి.సి.సి.బిలు చాలా ప్రమాదకరమయిన పరిస్థితిలో ఉన్నాయి. లోన్ రికవరీస్ సరిగా జరగడం లేదు. అందుకని గౌరవ సభ్యులకు, ప్రజలకు అందరికీ విన్నవించుకుంటున్నాను. లోన్ రికవరీస్ విషయంలో మీరందరూ సహకరించాలి. రికవరీస్ సరిగా జరిగితే నాబార్డ్, ఇతర సంస్థల నుంచీ రీ ఫైనాన్స్ రావడానికి అవకాశం ఉంటుంది. అందుకని అందరూ రికవరీస్ విషయంలో సహకరించాలని కోరుకుంటున్నాను.

ముఖ్యంగా సహకార వ్యవస్థలో చాలా వరకు అవినీతి అక్రమాలు చోటు చేసుకుంటున్నాయనే విమర్శ వున్నది. దానిలో వాస్తవాలు ఉన్నాయి. అలాంటి వారిపైన కఠినమైన చర్యలు తీసుకోడానికి చట్టంలో కొన్ని మార్పులు తీసుకురావడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నది. అవినీతిపరులైన వారిని కఠినంగా శిక్షించాలని ఈ ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉన్నది. చాలా మంది పెద్దలు మాట్లాడుతూ ప్రధానంగా మోడల్ యాక్ట్ ఏమి

చేస్తారని అన్నారు. తప్పనిసరిగా యావత్ దేశంలో, మన రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా మోడల్ యాక్ట్‌ను యాక్సెప్ట్ చేస్తూ చట్టం తీసుకువస్తాము. చాలామటుకు కొన్ని నిబంధనలు మనకు అనుకూలమైన పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని, దానిలో కొన్ని మార్పులు తీసుకువచ్చి వాటిని మనం చట్ట రూపంలో తీసుకువస్తామని నేను రాజిరెడ్డి గారికి ఈ సందర్భంలో తెలియజేస్తున్నాను. సహకార వ్యవస్థ, పెద్దలు భావించినట్లు గానే ఏ విధంగా పని చేయవలయునో ఆ విధంగా పని చేయడం లేదనేది వాస్తవమే. చట్టంలో వున్న కొన్ని లొసుగుల కారణంగా ప్రభుత్వపరమైన ఇంటర్‌ఫియరెన్స్ ఎక్కువగా వున్నదనే విమర్శ కారణంగా మిగతా సహకార సంఘాలలో ఏ కొద్ది మందో బోగస్ సొసైటీల కారణంగా ఈ వ్యవస్థ చాలా కుంటుపడి వున్నది. ఈ వ్యవస్థను బాగు చేయడానికి ప్రభుత్వం ఖచ్చితమైన చర్యలు చేపడుతుందని సభకు తెలియజేసుకుంటూ గౌరవ సభ్యులు ఇచ్చిన కట్‌మోషన్స్‌ను విత్‌డ్రా చేసుకుని ఈ డిమాండ్స్‌ను ఆమోదించవలసిందిగా కోరుకుంటున్నాను.

అధ్యక్షా, గౌరవసభ్యులు కాశిరెడ్డి గారు మాట్లాడుతూ తమ నియోజకవర్గంలో చాలా పెద్ద కోఆపరేటివ్ సొసైటీలు ఉన్నాయని చెబుతూ క్రొత్తగా సొసైటీలను ఏర్పాటు చేయడానికి అనుమతి ఇస్తారా? అని అడిగారు. నేను ఇంతకు ముందు చెప్పినట్లుగా మన దగ్గర 4582 ప్రైమరీ ఎగ్రికల్చరల్ కోఆపరేటివ్ సొసైటీలు ఉన్నాయి. అందులో ముఖ్యంగా 2639 పూర్తిగా నష్టాలలో ఉన్నాయి. ఇందుకు ప్రధాన కారణం 285 సొసైటీలు రూ. 2 లక్షల కంటే తక్కువ బిజినెస్ చేస్తున్నాయి. 484 సొసైటీలు రూ. 2 లక్షల నుండి రూ. 5 లక్షల వరకు బిజినెస్ చేస్తున్నాయి. 687 సొసైటీలు రూ. 5 లక్షల నుండి రూ. 10 లక్షల వరకు బిజినెస్ చేస్తున్నాయి. ఈ రకంగా మనకు చాలా తక్కువ బిజినెస్ జరుగుతోంది. పెయిడ్ సెక్రటరీ శాలరీ, లోకల్ స్టేషనరీ ఖర్చు వెళ్లాలంటే మినిమం రూ 40 లక్షల వరకు బిజినెస్ జరగాలి అప్పుడు గానీ వాటికి వయబిలిటీ రాదు. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకొని చాలామంది శాసనసభ్యుల విజ్ఞప్తులు, ప్రజలు విజ్ఞప్తులు అందిన తరువాత డిసివోలను అడిగాము వారి దగ్గర పెండింగ్‌లో వున్న కేసులను మా దగ్గరకు పంపించండి అని ప్రభుత్వపరంగా ఏరియా ఒక్కటే కాకుండా, ఫైనాన్షియల్ ట్రాన్సాక్షన్ చేపట్టే సంస్థలుగా, ఫైనాన్షియల్ వయబిలిటీ ఉన్న సంస్థలను విడగొట్టడానికి తప్పనిసరిగా అవకాశాలు కలుగజేస్తామని తమ ద్వారా సభకు తెలియజేస్తున్నాను అదే విధంగా రిబేట్ గురించి రాజిరెడ్డిగారు అడిగారు. ఈనాడు నాబార్డ్ వారు ఇంటరెస్ట్ రిబేట్ విషయంలో చాలా ప్రత్యేకంగా ఉన్నారు. మొన్ననే కర్నాటక రాష్ట్రంలో, రిబేట్ కోరితే ఆ రాష్ట్రానికి ఇవ్వవలసిన రీఫైనాన్స్ ఆపి వేయడం జరిగింది. అది కూడా మనం చూస్తున్నాము.

మనకు వారు లెటర్ పంపించారు. ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్‌ను, ఫైనాన్షియల్ స్ట్రక్చర్స్‌ను దెబ్బతీసే ఏ కార్యక్రమాన్ని చేపట్టడానికి వీలులేదని వారు స్పష్టం చేశారు. నాబార్డ్ నుంచే మనకు రీఫైనాన్స్ వస్తుంది. నాబార్డ్ గైడ్‌లైన్స్‌ను దృష్టిలో వుంచుకొని రిబేట్

విషయంలో ప్రభుత్వం త్వరలోనే ఒక నిర్ణయం తీసుకుంటుందని తమ ద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను. రాఘవరెడ్డిగారు మాట్లాడుతూ ఎపెక్స్ బ్యాంకులను గురించి, 'ప్యాక్స్' ప్రైమరీ ఎగ్రికల్చరల్ కోఆపరేటివ్ బ్యాంక్స్ గురించి చెప్పారు. వారు చాలా ప్రాక్టికల్‌గా చెప్పడం జరిగింది. పైపై బుక్ ఎడ్జస్ట్‌మెంట్స్ మాత్రమే చేస్తున్నారనేది వాస్తవం. వారు చెప్పినవి దృష్టిలో వుంచుకొని ప్రభుత్వం రివ్యూ చేస్తుంది. కావాలంటే పర్సెంటేజ్‌ని ఛేంజ్ చేయడానికి ప్రయత్నం చేస్తాము. హ్యాండ్‌లూం సొసైటీలను గురించి, ఎపెక్స్ సొసైటీలను గురించి కొంతమంది సభ్యులు చెప్పారు. 43 వేల సొసైటీలు ఉన్నాయి. నల్గొండ జిల్లాలో ఒక శాతం అదనంగా తీసుకున్నట్లుగా తెలిసింది. స్టేట్ మొత్తం మీద ఆ రకంగా తీసుకోలేదు. దాన్ని నేను వెరిఫై చేయిస్తాను. తప్పకుండా తీసుకోవలసిన చర్యల గురించి తెలియజేస్తాను. హరీశ్వరరెడ్డిగారు పెయిడ్ సెక్రటరీలను గురించి చెప్పారు వాస్తవంగా ఇది చాలా ప్రధాన సమస్య. ప్రైమరీ పరపతి సంఘాలకు పెయిడ్ సెక్రటరీలు ఒక పద్ధతి లేకుండా ఉన్నారు. వీరికి పెంచిన శాలరీస్ మూలంగా, వయబిలిటీ లేని కారణంగా లాభాలు లేనందున, లాభాలతో సంబంధం లేకుండా శాలరీస్ ఇవ్వడం వల్ల పెయిడ్ సెక్రటరీల సమస్య ప్రధాన సమస్యగా ఉంది. అతి త్వరలోనే ప్రభుత్వపరంగా చర్య తీసుకోవడం జరుగుతుంది.

ప్రభుత్వపరంగా ముఖ్యమంత్రిగారితో మాట్లాడుతున్నాము. అతి త్వరలో నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని తమద్వారా తెలియజేస్తున్నాను. ముఖ్యంగా సత్యనారాయణగారు మిస్‌యూజ్ ఆఫ్ ఫండ్స్, క్రిమినల్ యాక్షన్ గురించి చెప్పారు. న్యాయంగా చూసినట్లయితే కోఆపరేటివ్ సంస్థలలో చాలావరకు మిస్‌అప్రాప్రియేషన్ గురించి వింటూ ఉన్నాము. పెద్ద ఎత్తున, చిన్న ఎత్తున మిస్ అప్రాప్రియేషన్స్ జరుగుతూనే ఉన్నాయి. వాటిపైన సరియగు నియంత్రణ లేదు అనే విమర్శ వుంది. ఇది కొంతవరకు వాస్తవం చాలామటుకు సరియైన ఆడిట్ లేదు.

అడిట్ గురించి సరైన చర్య తీసుకోవలసిన అవసరం ఉంది. ఈ విషయమై ముఖ్యంగా బ్యాంక్ అధికారులతో గాని, మిగిలిన వారితో గాని చర్చలు జరుపబోతున్నాం. దానికి మార్గం కనుగొనడం జరుగుతుంది. ముఖ్యంగా సంఘాల సభ్యులే, పాలక వర్గ సభ్యులే బాధ్యత వహించాలి. వారి యొక్క బాధ్యతను సక్రమంగా ఎప్పటికప్పుడు నిర్వహించి ఉంటే ఈ సమస్యలు ఇంతవరకు వచ్చి ఉండేవి కావు ప్రభుత్వ పరంగా చర్య తీసుకోవాలంటే, గవర్నమెంట్ ఇంటర్‌ఫియర్ అవుతుందంటారు. ఇంటర్‌ఫియర్ కాకపోతే ఇలాంటి పరిస్థితి ఏర్పడుతున్నది. వీటి అన్నింటినీ దృష్టిలో పెట్టుకొని చట్టంలో మార్పులు తీసుకొని రావాలనే ఉద్ధేశ్యంతో మోడల్ యాక్ట్‌లో ఈ విషయాలన్నీ పొందుపరచడం జరిగిందని మీ ద్వారా తెలియచేసుకొంటున్నాను. అధ్యక్షా, వారు చెప్పినట్లుగా ఆడిట్ జరుగుతున్నది. వారు ఒక ప్రత్యేకమైన సొసైటీ విషయాన్ని మా దృష్టికి తీసుకొని వచ్చారు ఆ సొసైటీలో ఎంత అన్యాయంగా చేశారంటే, ఆడిట్ చేసే వ్యక్తి కనీసం అంకెలను కూడ సరిగా చూసుకోకుండా

రమారమి 50 లక్షల రూపాయల మిస్ అప్రాప్రియేషన్‌కు పాల్పడటం జరిగింది. వారి మీద ఎటువంటి కఠినమైన చర్య తీసుకోకుండా కేవలం ఒక ఇంక్రిమెంట్ మాత్రమే స్టాప్ చేయడం జరిగింది ఈ సందర్భంలో నేను ఫైల్ చూసినపుడు వెంటనే మా అధికారులకు ఆదేశాలిచ్చాను. ఆడిటర్ ఈ మాత్రం తప్పులను కూడ కనుక్కోలేకపోవడం చాలా అన్యాయం. తప్పు అని చెప్పి, వెంటనే అతన్ని సస్పెండ్ చేయాలని ఆర్డర్స్ ఇచ్చాను. అది ఇంప్లిమెంట్ అవుతుందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

అదే విధంగా ఆంజనేయులుగారు ఒక ప్రధానమైన సమస్యను లేవనెత్తారు వారు మోడల్ యాక్ట్ గురించి అడిగారు దాని గురించి మీకు ఎటువంటి అనుమానాలు అవసరం లేదు. మేము తీసుకొని వచ్చే మార్పులకు, మోడల్ యాక్ట్‌కు టోటల్‌గా కాంట్రడిక్టుగా ఉన్నాయన్నారు. ప్రభుత్వపరంగా నియంత్రణ తగ్గించాలన్నారు. ఈ అంశంతో నేను కూడ అగ్రీ అవుతున్నాను. సహకార సంఘాల సభ్యులు ఎవరికి వారు గాని, ఒక్కొక్కరు గాని సంఘ సభ్యులు ప్రధాన పాత్ర వహించడానికి ఈ మోడల్ యాక్ట్ ద్వారా అవకాశం కల్గుతుంది. అదే విధంగా ప్రభుత్వ ఇంటర్‌ఫియరెన్స్ కూడ పూర్తిగా తగ్గిపోయే అవకాశం ఉంది. కాబట్టి ఈ రెండింటిని దృష్టిలో ఉంచుకొని, ప్రజెంట్ సిస్టమ్ డిస్ట్రబ్ కాకుండా, మోడల్ యాక్ట్‌ను దృష్టిలో పెట్టుకొని, అవి అన్నీ కొత్త యాక్ట్‌లోకి వచ్చే విధంగానూ, కొత్త యాక్ట్ ప్రకారం సంఘాలు ఏర్పడేందుకు అవకాశాన్ని కలుగచేసుకొంటూ, ప్యారలల్‌గా రెండింటిని నడుపుకొంటూ, రాబోయే కాలంలో ఈ సంఘాలన్నీ కొత్త చట్టం లోనికి రావడానికి అవకాశం ఉంది.

**బోగస్ సొసైటీలను వెరిఫై చేయడానికి ప్రయత్నిస్తున్నాం. దానికి మీరు కూడా కో-ఆపరేట్ చేయాలి. ఎన్నికలను అతి త్వరలోనే నిర్వహించడం జరుగుతుంది.**

విద్యాసాగర్‌రావుగారు మాట్లాడుతూ, మనకు సమగ్రమైన చట్టం కావాలన్నారు ప్రస్తుతం ఉన్న చట్టం చక్కగానే ఉంది కాని కొన్ని లొసుగులు ఉన్నాయి. ఇంప్లిమెంటేషన్‌లో చాలా ప్రాబ్లమ్స్ వస్తున్నాయి. వాటి అన్నింటిని దృష్టిలో పెట్టుకొనే సమగ్ర చట్టాన్ని ఒక దానిని రూపొందించి, వాటిని పొందుపరచడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. తరువాత వారు వడ్డీ మాఫీ గురించి ప్రభుత్వం దగ్గర పథకం ఏదైనా ఉందా అని అడిగారు, ఒక డిఫాల్డర్ తాను తీసుకొన్న అప్పు కన్నా వడ్డీ ఎక్కువ కావడానికి కనీసం 8 సంవత్సరాల టైమ్ పడుతుంది. ఒక డిఫాల్డర్ 7, 8 సంవత్సరాలు కట్టకుండా ఉంటే వడ్డీని మాఫీ చేయాలంటే బ్యాంక్‌కు చాలా ఇబ్బందికర పరిస్థితి డిఫాల్టర్స్‌ను ఎంకరేజ్ చేసినట్లుగా ఉంటుంది. కాబట్టి ప్రభుత్వపరంగా వడ్డీ మాఫీ చేసే పథకం లేదు. సాధ్యమైనంతవరకు అప్పు తీసుకొన్నవారు తిరిగి చెల్లించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యం.

మీరు కోఆపరేటివ్ బ్యాంకులు, కమర్షియల్ బ్యాంక్‌ల ద్వారా ఇచ్చిన అప్పుల వివరాలు అడిగారు. కో–ఆపరేటివ్ సొసైటీలు ఇచ్చేది 60% వరకు ఉంటుంది. కమర్షియల్ బ్యాంక్‌లు 40% ఇస్తాయి టోటల్ ఫిగర్స్ కావాలంటే తెప్పించి ఇస్తాను. కమర్షియల్ బ్యాంక్స్ ఫిగర్స్ మాత్రం నా దగ్గర లేవు.

అధ్యక్షా, వారు ముఖ్యంగా ఆనందరావు కమిటీ గురించి అడిగారు ఆ కమిటీ రిపోర్టు మొన్ననే వచ్చింది దానిని స్టడీ చేస్తున్నాం ఇక బోగస్ సొసైటీల గురించి వారు చెప్పడం జరిగింది. ఒక ప్రత్యేక అధికారిని పెట్టి, బోగస్ సొసైటీలను వెరిఫై చేయడానికి ప్రయత్నిస్తున్నాం. దానికి మీరు కూడా కో–ఆపరేట్ చేయాలి. ఎన్నికలను అతి తొందరలోనే నిర్వహించడం జరుగుతుంది పంచాయతీరాజ్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని వాటిని లింక్ అప్ చేసి, కోఆపరేటివ్ ఎలక్షన్స్ తొందరలోనే నిర్వహిస్తాం.

◆◆◆

# 304 నిబంధన కింద చర్చలు

**28 ఏప్రిల్, 1995**

**అంశం: కార్మిక శాఖా మంత్రి సహకార అధికారిచే తెల్ల కాగితం పై సంతకాలు చేయించుట గురించి సహకారశాఖమంత్రి (శ్రీ టి. దేవేందర్ గౌడ్) సమాధానం**

అధ్యక్షా, ఉన్న వాస్తవాలను సభ ముందు ఉంచడం జరిగింది. అదే విధంగా గౌరవ మంత్రిగారు కూడా పదే పదే వారి వివరణ ఇవ్వడం జరిగింది. గవర్నమెంటు దగ్గర ఉన్న రిపోర్టులు, కలెక్టరు రిపోర్టుకాని, ఇతర రిపోర్టులు కాని పెట్టాము. దయచేసి గౌరవ సభ్యులు ఈ సమస్యను అర్థం చేసుకోవాలని కోరుతున్నాను.

ఇంతకుముందు తమరి దృష్టికి తెచ్చినట్లు, ప్రభుత్వం దగ్గర ఉన్న సమాచారాన్ని సభ ముందు ఉంచాను. అదేవిధంగా గౌరవ మంత్రివర్యులు సంబంధించిన సంఘటన మీద సవివరంగా రెండుసార్లు జవాబు చెప్పడం జరిగింది. గౌరవ సభ్యులను కోరేదేమంటే ప్రభుత్వానికి బాధ్యత ఉంది. ప్రభుత్వానికి ఉద్యోగులపట్ల ప్రత్యేకమైన శ్రద్ధ, గౌరవం, బాధ్యత ఉంది. వారు అన్ని విధాలుగా ప్రభుత్వంతో కోఆపరేట్ చేస్తున్నారు. ప్రభుత్వపరంగా వారికి అన్ని విధాలా సహకారం అందించవలసిందిగా గౌరవసభ్యులను కోరుతున్నాను.

జరిగిన సంఘటన పైన, 25వ తేదీనాడు కమీషనర్‌గారు, అదే విధంగా డిసివో నరసింహారెడ్డిగారు కలిసి నాలుగు గంటల ప్రాంతంలో నా ఛాంబర్‌కు కూడా వచ్చారు. వచ్చి ఈ విధంగా సంఘటన జరిగిందని చెప్పి గతంలో కమీషనర్ గారికి ఇచ్చిన రిప్రజెంటేషన్ నాకు కూడా ఇచ్చారు. దానిమీద, తోటి మంత్రివర్యులు కనుక జరిగిన సంఘటన గురించి ఇమ్మీడియెట్‌గా వారితో మాట్లాడి ఈ విధంగా అధికారులు మీపైన చెబుతున్నారని చెప్పడం జరిగింది. గౌరవ మంత్రివర్యులు ఇంతకుముందు ఏ వివరణ ఇచ్చారో అదే విధంగా నాకు కూడా చెప్పడం జరిగింది. ఇంతకుముందే ఆ విషయంలో మంత్రిగారు పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ ఇచ్చారు. అదే విధంగా 26వ తారీఖు నాడు జిల్లా కలెక్టర్‌గారు రిపోర్టు పంపించారు. ఆ రిపోర్టులో మంత్రిగారు 23వ తేదీనాడు డిసివో ఇంటికి వెళ్లింది వాస్తవమనీ, మంత్రిగారు డిసివో గారితో కలసి ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌కు వెళ్లారని, ఆ తరువాత హాస్పిటల్‌కు వెళ్లిన

విషయం, హాస్పిటల్‌లోని డాక్టర్లు ట్రీట్‌మెంట్ ఇచ్చి ఆయన బాగానే ఉన్నారని సర్టిఫై చేసిన విషయం, ఆ పర్టిక్యులర్స్ అన్నీ కలెక్టర్ గారి రిపోర్టులో వున్నాయి. ఈ విషయంలో చాలా స్పష్టంగా ఆ యొక్క అధికారి, గౌరవ మంత్రివర్యులు పిలిచినప్పుడు తాను ఇమ్మీడియెట్‌గా పోలేదు కనుక ఏదైనా యాక్షన్ తీసుకుంటారేమోననే ఆందోళనతో ఆ విధంగా చేశారా అనే అనుమానం ఉంది. మాకు ప్రభుత్వోద్యోగులపైన గౌరవం, బాధ్యత వున్నాయి. గౌరవ ప్రభుత్వోద్యోగులు ఎవరయినా ఏ స్థాయి వారయినా వారి గౌరవానికి భంగం కలుగకుండా చూసుకుంటాము.

గౌరవసభ్యులకు సమాచారం యివ్వడం కోసం కలెక్టరుగారు ప్రభుత్వానికి పంపిన రిపోర్టును తమరు అనుమతిస్తే చదవడానికి అభ్యంతరం లేదు. ఏ ఒక్క విషయం కూడా దాయడానికి ప్రభుత్వం సిద్ధంగా లేదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

కంప్లయింట్‌ను వెరిఫై చేసిన తరువాత కలెక్టరుగారు యిచ్చిన రిపోర్టు చదవడానికి నాకు అభ్యంతరం లేదు.

The letter is addressed to the Chief Secretary.

I submit that the District Co-operative Officer, Mr. Y.L.N.Narasimha Reddy has submitted a report of improper treatment received from the Hon'ble Minister for Labour on 23.4.95. His report is submitted for kind persual. On enquiry it is found that it is a fact that the Hon'ble Minister for Labour went to the house of Y.L.N.Reddy, D.C.O. and asked him to come to R&B Guest House at Ananthapur at 8 p.m. on 20.4.1995. The details of inspection and visitor room could not be verified. It is true that the medical officers were called for examination of Y.L.N.Reddy and later, he was taken to hospital for examination. He was examined by Dr. Chowdary, Civil Asst. Surgeon, Dr. Lakshminarayana Chetty, Civil Surgeon and Dr. Rangaiah, Duty Doctor (Civil Assistant Surgeon) and it was certified that Mr. Y.L.N. Reddy was not suffering from fever or diarrioha. His health condition was all right. Mr. Y.L.N. Reddy was neither drunkard nor drunkedness certificate was issued. From the hospital he was dropped to his house. Mr. Y.L.N.Reddy was relieved of the post of District Co-operative officer on 24.4.1995 as per the Proceedings of the Commissioner of Co-operative and Register of Co- operative Societies in progs. No. 432/95 dated 4.4.95.

This is submitted for kind information. ఈ రిపోర్టులో కూడా చాలా స్పష్టంగా జిల్లా కలెక్టరుగారు అక్కడ జరిగిన సంఘటనలను, మంత్రిగారు డిసివోగారి ఇంటికి వెళ్లడం, ఆ తరువాత ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌కు వెళ్లడం, అక్కడ నుండి డాక్టర్లు ఆయనను ఆసుపత్రికి తీసుకువెళ్లి పరీక్షించడం, వీటన్నింటిని కలెక్టర్ గారు చాలా స్పష్టంగా వ్రాశారు.

ఇంతకంటే స్పష్టమైన వివరాలు సభ్యులకు ఏమి కావాలో నాకు తెలీడం లేదు. ఇదే సందర్భంలో ప్రభుత్వోద్యోగులను ఏదో ఒక రకంగా యిబ్బంది పెడుతోందనే భావం, ప్రభుత్వోద్యోగుల పట్ల ఈ ప్రభుత్వానికి గౌరవం లేదు అని అప్రతిష్టపాలు చేయడానికి ప్రతిపక్షంలోని గౌరవసభ్యులు ప్రయత్నం చేస్తున్నారు తప్ప ఇందులో ఏ మాత్రం వాస్తవం లేదని తమ ద్వారా సభకు తెలియజేస్తున్నాను. వారిపట్ల మాకు గౌరవం వుందని, బాధ్యత వుందని మరొకసారి తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

**(అంతరాయం తర్వాత కొనసాగింపు)**

అధ్యక్షా, నేను ఇంతకు ముందే చెప్పినట్లు ప్రభుత్వం దృష్టికి ఆ విషయం రాగానే కమీషనర్ కోఆపరేటివ్స్‌తో మాట్లాడి, అదే మాదిరిగా కలెక్టరుగారి రిపోర్టు రావడం, గౌరవ మంత్రిగారితో మాట్లాడటం, మంత్రిగారు సభ ముందు క్లారిఫికేషన్ ఇవ్వడం జరిగింది. కాబట్టి ఈ సమస్యను ఇంతటితో ముగించాలని, ఆ అధికారి తనపైన చర్య తీసుకుంటారనే ఉద్దేశ్యంతో ఈ విధమైన కంప్లయింటు ఇచ్చారని నిర్ధారణ చేయవచ్చు కాబట్టి ఈ సమస్యను ఇంతటితో ముగించాలని మనవి చేస్తున్నాను.

(కాంగ్రెస్ పక్షానికి చెందిన గౌరవ సభ్యులు, సి.పి.ఐ., సి.పి.ఎం. పార్టీలకు చెందిన గౌరవ సభ్యులు లేచి తమ అభ్యంతరాలు తెలియజేశారు.)

మా దగ్గరకు వచ్చిన ఇన్‌ఫర్‌మేషన్ పూర్తిగా మీ ముందుంచడం, కలెక్టరుగారి రిపోర్టు చదవడం జరిగింది. క్లారిఫికేషన్ కూడ యిచ్చాము. తగినంత చర్చ కూడా జరిగింది. జనార్థన్‌రెడ్డిగారు చెప్పిందే నరసింహరెడ్డిగారు చెప్పారు. అంతకంటే కొత్తదనం ఏమీ లేదు. హయ్యర్ అథారిటీస్ ఇచ్చిన వివరాలు...

**మా దగ్గరకు వచ్చిన ఇన్‌ఫర్‌మేషన్ పూర్తిగా మీ ముందుంచడం, కలెక్టరుగారి రిపోర్టు చదవడం జరిగింది. క్లారిఫికేషన్ కూడ ఇచ్చాము. తగినంత చర్చ కూడా జరిగింది.**

అధ్యక్షా, మొత్తం సభ్యులందరూ మాట్లాడటానికి అవకాశం ఇచ్చారు. అదే విధంగా కలెక్టరుగారి రిపోర్టు, మా వద్ద వున్న ఇన్‌ఫర్‌మేషన్ సభ ముందు ఉంచడం జరిగింది. గౌరవ మంత్రిగారు వారి వివరణ ఇచ్చారు కూడా. దీనికి ఇంతకంటే వివరణ అవసరం లేదని భావిస్తున్నాను. దీనిని ఇంతటితో విరమించాలని నా కోరిక.

(కాంగ్రెసు, సి.పి.ఐ. సి.పి.ఎం. పార్టీలకు చెందిన గౌరవ సభ్యులు లేచి తమ అభ్యంతరాలు తెలియచేశారు.)

అధ్యక్షా, జరిగినటువంటి సంఘటన గూర్చి వివరంగా చర్చ జరిగింది. ప్రభుత్వం

దగ్గర ఉన్న సమాచారం అంతా మీ ముందు పెట్టాము. గౌరవ మంత్రివర్యులు కూడా పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ ఇవ్వడం జరిగింది. తరువాత ఇంకా దీని పైన చర్చ జరగడం అనవసరం.

ప్రభుత్వోద్యోగుల పట్ల మేము ఎలాంటి మిస్‌బిహేవ్ చేయలేదు. ఎవరైనా సరే చేస్తే మాత్రం ఉపేక్ష చేయడం జరగదు అని ఈ సభ ద్వారా తెలియజేస్తున్నాను. ఉన్న ఇన్‌ఫర్‌మేషన్ మీ ముందు పెట్టాము. ఈ చర్చను ఇంతటితో ముగించవలసిందిగా కోరుకుంటున్నాను.

**(ఇంటరప్షన్స్)**

ఆర్.సి.ఎస్. కూడా కలెక్టర్ రిపోర్టు పైననే గవర్నమెంటుకి పెట్టారు: That is the only information we are having. అది మీ ముందు పెట్టాము. ఇంతటితో ఈ చర్చను ముగించవలసిందిగా గౌరవసభ్యులందరిని మీ ద్వారా కోరుకుంటున్నాను.

**3 మే, 1995**

**అంశం: హెచ్.ఏ.ఎల్. ఉద్యోగుల సహకార సంఘంలో 70 లక్షల రూ.ల నిధుల దుర్వినియోగంపై సహకారశాఖమంత్రి (శ్రీ టి. దేవేందర్ గౌడ్) సమాధానం**

అధ్యక్షా, ఆడిటర్ వారితో కొల్యూడ్ అయినాడు అనేది వారి ప్రశ్న. రిపోర్టులో చూస్తే ఆడిటర్ కనుక్కోలేదు. ఖచ్చితంగా ఆడిటర్‌కు తెలియకుండా జరిగిందని అనుకోవడం లేదు. ఆడిటర్ మీద తప్పకుండా చర్య తీసుకోవాలని ఆదేశించడం జరిగింది. పెద్ద మొత్తం దుర్వినియోగం జరిగింది కనుక వారిపైన చర్య తీసుకోవడం జరుగుతుంది. 1986లో ఇది జరిగినప్పటికీ, 1992లో డిటెక్షన్ జరిగింది. అప్పటి నుండి ఎటువంటి యాక్షన్ తీసుకోలేదు. తరువాత మేము దీనిపై క్రిమినల్ యాక్షన్ తీసుకోవడం జరిగిందని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, ఈ క్రిమినల్ కేసు మొన్ననే పెట్టడం జరిగింది. దీనిపైన ఇమ్మీడియెట్‌గా చర్య తీసుకోవడం జరిగింది. నేను గౌరవ శాసనసభ్యులతో మనవి చేసేది ఏమంటే.. తప్పకుండా పర్సనల్ ఇంటరెస్ట్ తీసుకొని చర్య తీసుకోవడం జరుగుతుంది. చాలా మిస్ అప్రాప్రియేషన్ జరిగింది. తప్పనిసరిగా I will inform the House the latest developments.

అధ్యక్షా, ఇందులో 44 లక్షల 48 వేల 159 రూపాయలు దుర్వినియోగం జరిగినట్లు వచ్చింది. డిపార్ట్‌మెంట్‌వారు ఇనీషియేట్ తీసుకొని రికార్డులు కాలిపోయినవి అని చెప్పడం జరుగుతోంది. ఇవి కూడా కంప్యూటర్ రికార్డ్సు ఆధారం చేసుకొని ఫైల్ బిల్డప్ చేస్తున్నాము.

పోలీసులకు హ్యాండోవర్ చేస్తున్నాము. కేసు పకడ్బందీగా చేయాలనే ఉద్దేశ్యంతో కొంత కాలయాపన జరిగింది. వెంటనే చర్య తీసుకోవడం జరుగుతుంది.

అధ్యక్షా, చాలా పెద్ద దుర్వినియోగం జరిగింది. కంప్యూటర్‌లో వున్న ఆధారాల ద్వారా ప్రొసీడ్ అయినాము. రికార్డులు కూడా పెట్టాము. గౌరవ శాసనసభ్యులు అడిగేది నేను ఇంతకుముందు వేసిన సభాసంఘం పర్‌వ్యూలోకి దీనిని తీసుకురావడానికి నాకు అభ్యంతరం లేదు.

అధ్యక్షా, నేను రాజకీయ పార్టీల గురించి చెప్పదలచుకోలేదు. నేను మిస్ అప్రాప్రియేషన్ గురించి చెబుతున్నాను. ఇది జరిగింది వాస్తవం. మరి కోదండరెడ్డిగారు 1992 నుంచి చెప్పినా పట్టించుకోవడం లేదు అంటున్నారు. మేము క్రిమినల్ కేసు పెట్టాము. ఇది 92 నుండి జరుగుతోంది. అయినా గత ప్రభుత్వం ఎన్నిసార్లు చెప్పినా యాక్షన్ తీసుకోలేదు. మొట్టమొదటిసారిగా మేము ప్రొసీడ్ అయినాము. ఇందులో ఎవరు ఇన్‌వాల్వ్ అయినా వదిలిపెట్టేది లేదు. తప్పకుండా క్రిమినల్ యాక్షన్ తీసుకుంటాను.

◆◆◆




రాష్ట్ర సహకారశాఖ అధికారులు వెలువరించిన డైరీని ఆవిష్కరిస్తున్న
సహకారశాఖ మంత్రి టి. దేవేందర్ గౌడ్

# బిల్లులు - చట్టాలు

**25 జనవరి, 1995**

**అంశం: ప్రభుత్వ బిల్లులు: 1995 ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల (సవరణ బిల్లు) 1995 సం.పు13వ నెం.ఎల్...ఎ..బిల్లు)**

Sri T. Devender Goud: Sir, I beg to move:

That the Andhra Pradesh Co-operative Societies (Amend ment) Bill, 1995 be taken into consideration.

Mr. Speaker: Motion Moved. Now, discussion on consideration of both the Bills. The Minister may outline the salient features of the Bills.

అధ్యక్షా, ఈ యొక్క బిల్లుకు సంబంధించినంతవరకు గౌరవ సభ్యులు చాలా సూచనలు చేశారు. అందరికీ నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. సభ్యులు చాలా మటుకు బిల్లు గురించి బిల్లులోని సహకార సంఘాల గురించి, వాటి ఫంక్షన్సు గురించి చెప్పారు. వారి అనుభవంతో చెప్పినారు. చాలా మటుకు వీటిని కూడా పరిశీలించడం జరుగుతుంది. ముఖ్యంగా, మాట్లాడిన వాళ్లలో మిస్ ఎప్రాప్రియేషన్ సొసైటీల్లో ఎక్కువగా జరుగుతున్నది అనేది చెప్పారు. దాంట్లో వాస్తవాలు కూడా ఉన్నాయి. నేను కాదనడంలేదు. చాలా సొసైటీలలో ఈ మిస్ ఎప్రాప్రియేషన్ జరుగుతోంది. ఇమ్మీడియట్‌గా యాక్షన్ తీసుకోవడానికి సరైన విధంగా చేయడం కూడా లేదు. అది కూడా ఎగ్రీ అవుతున్నాను. 'బి' కాంపొనెంట్ గురించి గౌరవ సభ్యులు మాట్లాడినారు. వారు మాట్లాడిన 'బి' కాంపొనెంటు రైతులకు ఇబ్బందిగా ఉంది అని వాటిని గురించి చెప్పారు.

ఆర్.బి.ఐ., నాబార్డు వాళ్లు ఈ యొక్క 'బి' కాంపొనెంటు గురించి అతి తొందరలో నిర్ణయం తీసుకొంటారు. వారు నిర్ణయం తీసుకొన్నాక, దానిని తరువాత గురించి పరిశీలించడం జరుగుతుంది. తప్పకుండా చేస్తామని చెప్పి మీ ద్వారా తెలియజేస్తున్నాను. చంద్రమోహన్‌రెడ్డి గారు పెయిడ్ సెక్రటరీల గురించి చెప్పారు. ఈ విషయం కూడా ప్రభుత్వం దృష్టిలో ఉంది. నిజంగా పెయిడ్ సెక్రటరీల సమస్య ఈనాడు ప్రాథమిక సమస్యగా తయారైంది. దీనివల్ల ఎన్నో ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడుతున్నాయి. దాని గురించి ఏమి చేయాలో అతి తొందరలో నిర్ణయం తీసుకొంటాము. శ్రీ వెంకటయ్య పాపులేషన్ గురించి

చెప్పారు. పాపులేషన్ విషయంలో ఒక క్లాజు పెట్టారని చెప్పారు. ఇది ఒక ప్రోగ్రెసివ్ క్లాజు.

ఈ దేశంలో జనాభా విపరీతంగా పెరుగుతున్నదనేది మీ అందరికీ తెలుసు. పంచాయతీరాజ్ చట్టంలోని, మున్సిపల్ చట్టంలోని అన్నీ జనాభా విషయంపై నిబంధనల్ని చట్టాల్లో కూడా పెట్టాము. అందుకనే ఈ యొక్క కో ఆపరేటివ్ యాక్టులో కూడా పెట్టడం జరిగింది. అదే విధంగా శ్రీనివాసులురెడ్డి గారు మాట్లాడుతూ కొన్ని సూచనలు ఇచ్చారు. ముఖ్యంగా రెమ్యూనరేషన్ ఎవరైతే ఆఫీసర్స్‌కు ఇస్తున్నారో, రెమ్యూనరేషన్ డబ్బులు అన్నీ పాడు చేసే అవకాశం ఉందని కూడా చెప్పారు. అలాంటిది కాకుండా మేము వారికి ఇన్‌స్ట్రక్షన్సు ఇవ్వమని ఆర్.సి.ఎస్.కు చెప్పాము.

అలాగే మిస్‌యూజ్ కాకుండా చేయమని చెప్పి రిజిస్ట్రార్ ఆఫ్ కో ఆపరేటిస్ ద్వారా మేము తెలియచేసాము. అదే విధంగా ఆంజనేయులు గారు, చాలా విషయాలు కన్‌స్ట్రక్టివ్‌గా ప్రస్తావించారు. వారికి నా యొక్క ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఎలక్షన్స్ పోస్టుపోన్ గురించి అందరూ చెప్పారు. మీకు తెలుసు, ఈనాడు తెలుగుదేశం పార్టీ అధినేత శ్రీ ఎన్.టి. రామారావుగారి నాయకత్వంలో గత ప్రభుత్వం దీనిమీద నిర్ణయం తీసుకోవడం జరిగింది. మరి మొన్న అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి.

**ఈ దేశంలో జనాభా విపరీతంగా పెరుగుతున్నదనేది మీ అందరికీ తెలుసు. పంచాయతీరాజ్ చట్టంలోని, మున్సిపల్ చట్టంలోని అన్నీ జనాభా విషయంపై నిబంధనల్ని చట్టాల్లో కూడా పెట్టాము.**

అసెంబ్లీ ఎన్నికల తరువాత కొత్త ప్రభుత్వం ఏర్పడింది. కొత్త ప్రభుత్వం ఏర్పాటు అయిన వెంటనే క్యాబినెట్ మీటింగులో సహకార ఎన్నికల గురించి కూడా చర్చ జరిగిన సంగతి వారికి తెలియజేస్తున్నాను. మరి గత ప్రభుత్వం అప్రజాస్వామ్యంగా నామినేషన్ పద్ధతి ప్రవేశపెట్టి ఏ రకంగా అయినా వారు అధికారంలోకి రావాలని, వాళ్ల యొక్క సభ్యులను భర్తీ చేయడానికి ప్రయత్నం చేశారు. ఆ యొక్క క్లాజును తీసివేయాలనే ప్రయత్నం ఉంది. మీ గొడవతో దీనికి లింక్ ఉంది. కాబట్టి చెబుతున్నాను. ఎందుకంటే చట్టములో మార్పులు, చేర్పులు చేయవలసిన అవసరము వచ్చింది కాబట్టి తాత్కాలికంగా మూడు నెలల కోసం అధికారాన్ని మేము ఆర్.సి.ఎస్.కు ఇస్తున్నాము. అంతే తప్ప మరొకటి ఏమీ కాదు. తాత్కాలికంగా ఈ ప్రొవిజన్ ఎన్నికల కోసము మూడు నెలలు మాత్రమే అని ఈ బిల్లులో పెట్టడం జరిగింది. అదే విధంగా ఎంప్లాయిస్ సొసైటీలున్నాయి. ప్రభుత్వ ఎంప్లాయిస్‌గాని, ఆర్గనైజేషన్ ఎంప్లాయిస్ గానీ ఎవరయితే వున్నారో వారిని మీరు బార్ చేశారని చెప్పారు. వారికి సంబంధించిన సొసైటీలలో వారు మెంబరుగా వుండవచ్చు. వారు కంటెస్ట్ చేయవచ్చు. వారికి సంబంధంలేని సొసైటీలలో మాత్రం వారు ఉండకూడదు. అనే ఉద్దేశ్యముతో ఆ క్లాజును ఇందులో పెట్టాము.

కాంప్రహెన్సివ్ యాక్ట్‌ను గురించి పెద్దలు విద్యాసాగరరావు గారు చెప్పారు. నిజంగా కో ఆపరేటివ్ చట్టంలో చాలా మార్పులు ఈనాడు చట్టంలో ప్రతిపాదించాము. అదే విధంగా చాలా విషయాలు ముఖ్యంగా మిస్‌అప్రాప్రియేషన్ గురించి చెప్పారు. ఒకసారి చూసే 4,500 ప్రాథమిక అగ్రికల్చరల్ సొసైటీలు ఏవయితే వున్నాయో, వాటిల్లో చాలా సొసైటీలు ఈనాడు నాన్ వయబుల్ వున్నాయి. చాలా సొసైటీలు నష్టాల్లో నడుస్తున్నాయి. బ్యాంకులు నష్టాల్లో నడుస్తున్నాయని మనవి చేస్తున్నాను. వీటిని గురించి మనం చర్చించుకొనడానికి ప్రభుత్వం కూడా సీరియస్‌గా కొన్ని మార్పులు తేవాలని, దానికి తగ్గట్లుగా అడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్స్ పార్ట్‌కు సంబంధించినంతవరకు పరిశీలన చేస్తామని మనవి చేస్తున్నాను. గౌరవ సభ్యులు, పెద్దలు రాఘవరెడ్డి గారు బోగస్ సొసైటీల గురించి చెప్పారు.

**అధ్యక్షా, ఖచ్చితంగా ఆఫీసర్స్‌ను మాత్రమే వేసి న్యాయబద్ధంగా ఎన్నికలు జరిగే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.**

ఇది నిజంగా సీరియస్ ఇష్యూ. వాస్తవాలు ఇందులో కొన్ని వున్నాయి. వాటికి సంబంధించినంత వరకు, వారు చెప్పిన సలహాలకు అనుగుణంగా మేము తప్పనిసరిగా సెపరేట్‌గా అధికారులతో బోగస్ సొసైటీలను ఎలిమినేట్ చేయడం కోసం డిస్కస్ చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఆడిట్ రిపోర్టు తొందరలో రావాలని వారు కోరారు. అది పరిశీలన చేస్తాను. పర్సంటేజ్ గురించి మాట్లాడారు. దాన్ని మేము పరిశీలన చేస్తామని ఈ సందర్భంలో తెలియజేస్తున్నాను. ఈనాడు ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికలు జరగాలనే ఉద్దేశముతో ఈ బిల్లును ప్రవేశపెట్టడం జరిగింది. అందువల్ల ఈ బిల్లును గౌరవ సభ్యులందరూ ఆమోదించాలని విన్నవించు కొంటున్నాను. ఈ విషయంలో అందరూ సహకరించాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాము.

అధ్యక్షా, గౌరవసభ్యులు మాట్లాడుతూ ముఖ్యంగా, ఎలక్షన్ టైమ్ గురించి చెప్పారు. మేము మూడు నెలల కాల వ్యవధి మాత్రమే అడిగాము. ప్రభుత్వం ఈ ఎన్నికలు జరిపే విషయంలో చాలా పట్టుదలతో ఉంది. అందులో ఏ మాత్రం అనుమానానికి ఆస్కారం లేదు. అతి త్వరలో ఎన్నికలు పెట్టడం జరుగుతుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. మోడల్ యాక్ట్ గురించి అడిగారు, పరిశీలిస్తున్నామని చెప్పాము. అది పరిశీలన చేసిన తరువాత దాని మీద చర్య తీసుకోవడం జరుగుతుంది. స్పెషల్ ఆఫీసర్స్ గురించి అడిగారు. ఈ ప్రొవిజన్ ప్రకారం గవర్నమెంట్ ఆఫీసర్స్‌ను మాత్రమే కాకుండా నాన్ అఫిషియల్స్‌కు కూడా చేయడానికి అవకాశం వుందని చెబుతున్నాను. ఆ అనుమానానికి ఆస్కారం లేదు. గత ప్రభుత్వం చేసినట్లుగా మేము ఎప్పుడూ చేయము.

అధ్యక్షా, ఖచ్చితంగా ఆఫీసర్స్‌ను మాత్రమే వేసి న్యాయబద్ధంగా ఎన్నికలు జరిగే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. రాఘవరెడ్డిగారు ఎంతో స్పెసిఫిక్‌గా అడిగారు. బోగస్ సొసైటీల విషయంలో వారు చక్కటి సజెషన్ ఇచ్చారు. వాటిపైన తప్పనిసరిగా ఇమీడియేట్‌గా ఎన్నికలు పెట్టి వాటిని ఎలిమినేట్ చేయడానికి ఖచ్చితమైన చర్య తీసుకుంటామని ఈ సందర్భంగా వారికి తెలియజేస్తున్నాను. ఆడిట్ గురించి చెప్పారు. చాలా వేల్యుబుల్ సజెషన్. వారిచ్చిన అన్ని సజెషన్స్ బాగున్నాయి, పరిశీలిస్తాము. ఆడిట్ గురించి పరిశీలన చేయడం జరుగుతుంది. మార్జిన్ విషయంలో నాబార్డ్ వారితో సంప్రదించవలసిన అవసరం వుంది కనుక వాటి గురించి కూడా తప్పకుండా మేము పరిష్కారం చేస్తాము. అధ్యక్షా ఇది నాబార్డ్‌తో లింక్ వున్న సమస్య. హనుమంతరావుగారు మాట్లాడుతూ పెయిడ్ సెక్రటరీలను గురించి చెప్పారు. ఈ సమస్య గురించి ప్రభుత్వం సీరియస్‌గా ఆలోచిస్తుంది. పెయిడ్ సెక్రటరీలను ఏ విధంగా వయబుల్‌గా వుండే విధంగా, వారి సమస్యను ఏ విధంగా పరిష్కరించాలనేది ప్రభుత్వం అతిత్వరలో నిర్ణయం తీసుకుంటుందని మీ అందరికీ తెలియజేస్తున్నాను. ఈ బిల్లును పాస్ చేయవలసిందిగా కోరుతున్నాను.

Sir, I beg to move:

"That the Andhra Pradesh Co-operative Societies (Temporary Provisons) Bill, 1995 be Passed."

# CLAUSE 5

Sir, I beg to move:

"So add the following as second provison to Clause 5:

"Provided further that where a president is elected by Direct Election he shall represent the society as a delegate to the Financing Bank or other societies."

Sir, I beg to move:

"That the Andhra Pradesh Co-operative. societies (Amendment) Bill, 1995 be passed."

◆◆◆

**4 మే, 1995**

**అంశం: ఆంధ్రప్రదేశ్ పరస్పర సహాయక సంఘముల బిల్లు (1995వ సంవత్సరపు 2వ నెం.ఎల్ఏ బిల్లు) సహకారశాఖమంత్రి (శ్రీ టి. దేవేందర్ గౌడ్) ప్రసంగం**

అధ్యక్షా, మన రాష్ట్రంలో సహకార రంగంలో కొత్త చట్టాన్ని సభముందు పెట్టడం జరిగినది. గత 30 సంవత్సరాల అనుభవంలో సహకార వ్యవస్థలో పూర్తిగా ప్రభుత్వ పరమైన డిపెండెన్స్ ఉండేది. అలా కాకుండా ప్రజానీకానికి పూర్తి స్వేచ్ఛను సహకార వ్యవస్థలో ఎలాంటి అడ్డంకులు లేకుండా ఈ వ్యవస్థను బలోపేతం చేయాలనే సదుద్దేశంతో ఈనాడు ఈ బిల్లును ప్రవేశపెట్టడం జరుగుతున్నది. బ్రహ్మప్రకాష్ చౌదరి యొక్క కమిటీ 1990లో అప్పుడున్న ప్లానింగ్ కమీషన్‌వారు ఏర్పాటు చేసిన కమిటీ అది. ఆనాడు మోడల్ యాక్టును తేవాలని ప్రభుత్వానికి రెకమండేషన్ చెసింది 1992లో మినిష్టర్సు సమావేశమై ఒక మోడల్ యాక్టును ఎడాప్ట్ చేసుకోవాలని చెప్పి నిర్ణయం తీసుకున్న విషయం కూడా మీదృష్టికి తీసుకువస్తున్నాను. మోడల్ యాక్టును తేవాలని ప్రభుత్వానికి రెకమండేషన్ చేసింది 1992లో మినిష్టర్స్ సమావేశమై ఒక మోడల్ యాక్టును ఎడాప్ట్ చేసుకోవాలని చెప్పి నిర్ణయం తీసుకున్న విషయం కూడా మీ దృష్టికి తీసుకువస్తున్నాను.

మోడల్ యాక్టును దృష్టిలో పెట్టుకుని మన రాష్ట్రానికి కావలసిన రాష్ట్ర ప్రయోజనాలను, అమలులో ఉన్నటువంటి ప్రాక్టికల్ డిఫికల్టీస్‌ను కూడా దృష్టిలో పెట్టుకుని ఈ యొక్క మోడల్ యాక్టును తీసుకురావడం జరిగింది. ప్రధానంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున ఆర్‌సిఎస్ ఇంటర్‌ఫియరెన్సు తగ్గించడం జరిగింది. దాంట్లో అప్పీల్స్ వర్తింపచేయడం లేదు. వారికి పూర్తిగా స్వేచ్ఛ ఇవ్వడం జరుగుతున్నది. అమాల్గమేషన్‌గాని, డివిజన్‌గాని ఏది చేసుకున్నా సొసైటీకి ప్రత్యేకంగా అధికారాలు ఇవ్వడం జరుగుతుంది. మెంబర్‌షిప్ విషయంలో కూడా ఎలాంటి ఇంటర్‌ఫియరెన్సు లేకుండా మేనేజింగ్ కమిటి వారికి పూర్తిగా స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు కూడా ఇవ్వడం జరిగింది. రొటేషన్ సిస్టమ్‌ను కుడా ప్రవేశపెట్టి యీ విధమైన విప్లవాత్మకమైన మార్పులు బిల్లులో ప్రవేశపెట్టడం జరిగింది. ఇలాంటి బిల్లును యునానిమస్‌గా పాస్ చేయాలని మీ ద్వారా సభ్యులందరిని కోరుకుంటున్నాను.

ఈనాడు ఈ బిల్లు మీద గౌరవసభ్యులు పార్టీలకు అతీతంగా మనస్ఫూర్తిగా మాట్లాడినందుకు అందరికీ దన్యవాదాలు పెద్దలు ఎంతో అనుభవజ్ఞులైన సి.హెచ్.రాజేశ్వరరావుగారు, ఆంజనేయులుగారు చాలా మంది మాట్లాడారు. వారంతా పూర్తిగా చట్టాన్ని క్లాజ్‌వైజ్ చదివి అర్థం చేసుకొని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ చట్టానికి సంబంధించి రాఘవరెడ్డి గారు కొన్ని సూచనలు చేశారు. కొన్ని రెగ్యులేటివ్ పవర్స్ ఉండాలని అన్నారు. చట్టాన్ని ఏర్పాటు చేసే సందర్భంలో ఈ సమస్య తప్పక

ఉత్పన్నమవుతుందని మనసులో పెట్టుకోవడం జరిగింది. ప్రెజెంట్ చట్టం లేకుండా ఉన్న చట్టాన్ని మార్చి కొత్త చట్టం తీసుకురావాలని అనుకున్నప్పుడు, వారందరి అభిప్రాయాలను దృష్టిలో పెట్టుకొని సింగిల్ చట్టం పెడితే ఇలాంటివి ఎదుర్కోవలసి వస్తుందనే ఉద్ధేశ్యంతో ఇలా చేయడం జరిగింది. ప్రస్తుతం చట్టాన్ని ఏ మాత్రం ముట్టుకోకుండా ఈ కొత్త చట్టంలో వారు స్వయం సమృద్ధితో అభివృద్ధి చెందాలనే విధానాన్ని పెట్టాము. వారిని ఎంకరేజ్ చేయాలనే ఉద్ధేశ్యంతో ఇలా చేయడం జరిగింది.

ఈ చట్టంలోకి రావాలని అనుకుంటే ప్రభుత్వపరంగా ఎలాంటి ఆటంకాలు కల్పించకుండా ఎవరైనా రావడానికి అవకాశాలు ఉన్నాయి. ఎవరికైతే నియంత్రణ అవసరమో, ప్రభుత్వ పరంగా ప్రోత్సాహం అవసరమో, ప్రభుత్వ డిపెండెన్సీ అవసరమో అటువంటి వారు ఈనాటికి అదే చట్టంలో ఉండడానికి అవకాశం ఉంది. వారు తప్పకుండా ఈ చట్టం పరిధిలోకి రావాలని ఎక్కడా లేదని సభకు తెలియజేస్తున్నాను.

వారు ఇప్పటికే ప్రస్తుత చట్టంలోనే ఉండడానికి అవకాశాలు కల్పించాము. కొత్త చట్టంలో రావడానికి అవకాశాలు ఉన్నాయి. ఇది ఒక వినూత్నమైన ప్రయోగం. లాంగ్‌రన్ లోపల ఎవరు ఏ చట్టంలో ఉండాలనుకుంటే ఆ చట్టంలో ఉండడానికి అవకాశం ఉంటుందని తమ ద్వారా తెలియజేస్తున్నాను. వారికి రెగ్యులేటివ్ పవర్స్ ఉండాలని అంటున్నాను. గత 30 సంవత్సరాల నుండి చూస్తున్నాను. ప్రజలు అమాయకులు, వారికి ఏమీ తెలియదు. దాని నుండి వారిని కాపాడలనే దృక్పథంతో ఈ సహకార చట్టాన్ని తీసుకురావలసిన అవసరం వచ్చింది. ఈ కొత్త చట్టం లక్ష్యాన్ని ఎంతవరకూ పూర్తి చేస్తుందనేది ఆలోచించాలి.

ఎవరయితే స్వయంగా మాకు నియంత్రణ అవసరం లేదు, మేము బాగు పడతాము, మమ్ములను అడ్డుకోకుండా ఉండండి, మేము స్వయంగా ప్రగతి సాధిస్తాము, మాయొక్క ఎకనామిక్ యాక్టివిటీస్ పెంచుకుంటామని ఎవరయితే కోరుకుంటారో, బాధ్యతాయుతంగా సభ్యులుగా తమ సంఘాలను నడుపుకుంటారో వారికి అవకాశం ఇవ్వాలనే ప్రధాన ఉద్ధేశ్యంతో ఈ చట్టం తీసుకురావడం జరిగింది.

30 సంవత్సరాల అనుభవాలను దృష్టిలో పెట్టుకొని రూపొందించాము. లొసుగులను మొదలయినవాటిని నియంత్రించే అధికారం రిజిస్ట్రార్‌కి ఉంది. ఒక పది మంది వరకూ కలిసి ఇందులో సభ్యులయి, ఈ కోఆపరేటివ్ సెక్టార్‌ని అభివృద్ధి పరిస్తే ఇది నిలబడుతుంది. మళ్లీ రిజిస్ట్రార్ ఎక్కడినుండో డైరెక్షన్స్ ఇచ్చి కొత్త మెంబర్సని చేర్చుకుంటే అప్పుడు పరిస్థితి అనేది ఎలా ఉంటుంది? ఈ మూవ్‌మెంట్ ఎలా బాగుపడుతుంది? ఎంత వరకు పోగలుగుతుంది? ఆలోచన చేసిన తరువాతనే దానికి కొంత స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు ఇవ్వాలి. ఈ కో–ఆపరేటివ్ మూవ్‌మెంట్‌ని బాగు చేయాలన్న ఉద్దేశ్యంతోనే అనుభవజ్ఞులైన పెద్దలు చెప్పిన తరువాత వాటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని ఈ చట్టాన్ని తీసుకురావడం జరిగింది అని ఈ సభకి

తెలియజేస్తున్నాను. శ్రీ వెంకట రెడ్డి గారు మాట్లాడుతూ చెప్పారు మాకు పాత చట్టానికీ, కొత్త చట్టానికీ పెద్ద డిఫరెన్స్ ఏమీ లేదని.. బహుశా వారు పూర్తిగా చదివి ఉండకపోవచ్చు. వారికి కావాలంటే కంపారిటీవ్ స్టేట్‌మెంటు ఇస్తాను. దానినీ, దీనిని మరొకసారి చదవండి. పాత చట్టానికీ, క్రొత్త చట్టానికీ ఏ మాత్రం పోలికలు లేవని విజ్ఞప్తి చేస్తున్నాను.

పాత చట్టానికి, ఇప్పుడు ప్రవేశ పెట్టిన దానికి చాలా మౌలికమైన మార్పులు ఉన్నాయి. ఈనాడు బైలాస్ వారే చేసుకోవచ్చు. సభ్యులను చేర్చుకోవడానికి రిజిస్ట్రార్‌కి ఇక్కడ నుండి డైరెక్షన్ ఇచ్చే అధికారాలు లేవు. సభ్యులను చేర్చుకోవడానికి కానీ, తీసివేయడానికి అధికారాలు వారికే పూర్తిగా ఉన్నాయి. అదే విధంగా ఎన్నికల విధానంలో రొటేషన్ సిస్టమ్ పెట్టాము. రొటేషన్ సిస్టమ్‌తోనే కంటిన్యుయేషన్ బాడీ పెట్టడం జరిగింది. దీంట్లో డైరెక్టర్స్ రొటేషన్ సిస్టమ్‌లో పోవడం, ఎప్పుడు ఎన్నికలు ఏ ప్రాంతంలో ఎలా జరుగుతున్నాయో ముందే పూర్తిగా అందరికీ తెలిసే విధంగా కాకుండా ఆ సొసైటీకే పరిమితమై, ఎన్నికలు వాటికే ఉండాలని రొటేషన్ సిస్టమ్ ప్రవేశ పెట్టడం జరిగింది. అదే విధంగా ఇమ్మీడియట్‌గా ఆడిట్ పూర్తిగా రిజిస్ట్రార్ చేయాలన్న విషయాన్ని మార్చాము. మీరు చూడాలని గౌరవ సభ్యులను కోరుతున్నాను. ఇది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మా యొక్క ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు గారి నాయకత్వంలో, ఒక వినూత్నమైన విధంగా ఆదర్శప్రాయమైన చట్టాన్ని తీసుకురావడం, చట్టంగా తప్పకుండా నిలుస్తుందని చెపుతున్నాను. ఈనాడు ఉన్నటువంటి ఒక కోటి ఏభై లక్షల మంది మెంబర్స్‌కి సంబంధించి, గ్రామీణ పేద ప్రజానీకానికి గ్రామీణ ప్రాంతాలలో ఉన్న ఆర్థికపరమైన సమూలమైన మార్పులను తీసుకురావడానికి సహకరిస్తుందనీ, దృఢమైన విశ్వాసం మాకు ఉందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. కాబట్టి ఈ బిల్లుని యునానిమస్‌గా పాస్ చేయాలని కోరుతున్నాను.

◆◆◆

# ప్రశ్నలు - సమాధానాలు

**23 మార్చి, 1995**

**ప్రశ్న: కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి పీఏసీల్లో నిధుల దుర్వినియోగం ఫలితంగా సంఘాలు కుంటుపడిన మాట నిజమేనా? - వాటి నిర్వహణకై ప్రభుత్వం తీసుకోదల్చిన చర్యలు ఏవి? సహకార శాఖ మంత్రి (శ్రీ దేవేందర్ గౌడ్) సమాధానం**

**సమాధానం:** నిధుల దుర్వినియోగం కారణంగా రంగారెడ్డి జిల్లాలోని కూకట్‌పల్లిలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో వ్యవసాయ కార్యకలాపాలను నిలిపి వేశారు. వ్యవసాయ భూములను వ్యవసాయేతర ప్రయోజనాలకు మార్చారు. దీనివల్ల ఈ సంఘాలు అమలులో లేకుండా పోయాయి.

కుత్బుల్లాపూర్ గ్రామానికి ప్రత్యేకంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఏంలేదు, అది బౌరంపేట్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ఒక భాగంగా ఉంది "సదరు సంఘం అమలోవుంది."

కూకట్‌పల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గురించి చెప్పాల్సి వస్తే.. అక్కడి వ్యవసాయ భూములను నివాస కాలనీలుగా మార్చినందువల్ల వ్యవసాయ పరపతి కార్యక్రమాన్ని చేపట్టేందుకు అవకాశం లేదు. ఎన్నికలు జరిపి కొత్త మేనేజింగ్ కమిటీ పదవీ బాధ్యతలు స్వీకరించిన తరువాత, పరపతేతర వ్యాపారాన్ని, అంటే వినియోగదారులకు అవసరమయ్యే వస్తువుల పంపిణీ వంటి కార్యకలాపాలు చేపట్టవలసిందిగా సంఘాన్ని ప్రోత్సహించడం జరుగుతుంది. ఈ సంఘం ప్రస్తుతం 21-1-1995 తేదీ నుండి ప్రభుత్వ ప్రత్యేక అధికారి పర్యవేక్షణ కింద ఉన్నది.

కుత్బుల్లాపూర్ గ్రామానికి వర్తించేటటువంటి బౌరంపేట్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం బాగా పనిచేస్తున్నది. నిధుల దుర్వినియోగానికి సంబంధించిన సంఘటనలేవీ ఇప్పటివరకు ఈ శాఖ దృష్టికి రాలేదు.

గౌరవ సభ్యులు చెప్పినట్లు ఆ సొసైటీలో మిస్ ఎప్రాపియేషన్ జరిగిన మాట వాస్తవమే. దాదాపు 2లక్షల తొంభై అయిదు వేల రూపాయలు మిస్ ఎప్రాపియేషన్ జరిగినట్లు

తేలింది. ఇద్దరు ప్రెసిడెంట్లపైన, ముగ్గురు సెక్రటరీలపైన కేసులు పెట్టడం జరిగింది.కొందరు స్టే తెచ్చుకోవడం జరిగింది. మొత్తం 19 వేల రూపాయల రికవరీ చేయడం జరిగింది. కేసు కోర్టులో పెండింగ్‌లో ఉంది. విచారణలో వారు తప్పులు చేసినట్లు తేలింది. వెంటనే కేసులు నమోదు చేయడం జరిగింది.

**10 ఏప్రిల్, 1995**

**ప్రశ్న: రాష్ట్ర సహకార కేంద్రబ్యాంక్ అధ్యక్షుడి విదేశీ పర్యటన నిబంధనలకు విరుద్ధంగా జరిగిందా? అయితే, దానిపై ప్రభుత్వం చర్య తీసుకునే ఆలోచన ఉన్నదా?**

అధ్యక్షా, ఆనాడు గల "ఆప్కాబ్" బోర్డు సభ్యులంతా కలసి విదేశాలకు వెళ్లారు. గత ప్రభుత్వం అందుకు అనుమతినిచ్చింది. ప్రభుత్వ అనుమతితోనే విదేశీ పర్యటనకు వెళ్ళడం జరిగింది. గౌరవసభ్యులు చెప్పినట్టుగా వారు విదేశీ పర్యటన ముగించుకుని వచ్చిన తరువాత రిజిస్ట్రార్, అడిషినల్ రిజిస్ట్రార్ ఒక నివేదికను తయారుచేశారు. దానిని "ఆప్కాబ్‌కి" ఇవ్వడం జరిగింది. అది వారి పరిశీలనలో ఉంది.

గౌరవసభ్యులు చెప్పినట్లుగా వారి పీరియడ్ అయిపోతున్న సందర్భంలో ఈ పర్యటన పెట్టుకోవడం న్యాయంగా చూస్తే మాకు కూడా భావ్యంగా కనపడలేదు. గత ప్రభుత్వం పర్మిషన్ ఇచ్చింది. వారు వెళ్లారు. మేము మాత్రం అటువంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటాము.

10-8-94 నుంచి 6-9-94 వరకూ విదేశాలలో తిరిగి వచ్చారు. చాలా స్టడీ చెయ్యడానికి వెళ్లామని చెప్పారు. స్టడీ చేస్తారనీ గత ప్రభుత్వం నమ్మింది పర్మిషన్ ఇచ్చింది. నాన్ అఫీషియల్స్ మాత్రం రిపోర్టు ఇవ్వలేదు. రిజిస్ట్రార్, అడిషనల్ రిజిస్ట్రార్ ఆప్కాబ్‌కి రిపోర్టు ఇచ్చారు. రు. 50.33 లక్షలు పర్యటన ఖర్చు, అడ్వర్టయిజ్‌మెంట్స్ ఇచ్చారు. ఆ జీవోలు కావాలంటే తెప్పించి ఇస్తాము రిజిస్ట్రార్, అడిషనల్ రిజిస్ట్రార్ నివేదికనే ఆప్కాబ్‌కి ఇచ్చారు. నాన్ అఫీషియల్ నివేదిక ఇవ్వలేదు. కంపల్సరీగా ప్రభుత్వపరంగా ఇవ్వాలని మేము ఒత్తిడి చేసేట్టుగా లేదు. 'రిపోర్టును రిజిస్ట్రార్, అడిషనల్ రిజిస్ట్రార్ ఇచ్చారు. 30 జనవరి నాడు రిపోర్టు ఇచ్చారు.

గౌరవసభ్యులు చెప్పినట్లు వారి రిపోర్టు "ఆప్కాబ్"కి ఇచ్చారు. ఆ నాన్ అఫీషియల్స్ ఇప్పుడు లేరు ఆ బోర్డు లేదు పర్సన్ ఇన్‌ఛార్జిని వేశాము బోర్డు వచ్చిన తరువాత అది పరిశీలించడం జరుగుతుంది.

గౌరవసభ్యులు ఇంతకు ముందు చెప్పినట్లుగా టర్మ్ చివరిలో వెళ్లి వచ్చారు. రిజిస్ట్రార్, అడిషనల్ రిజిస్ట్రార్ మాత్రమే వారి నివేదికను ఇచ్చారు తప్ప దాంట్లో నాన్ అఫీషియల్స్ ఇన్ వాల్వ్‌మెంట్ లేదు. వారిద్దరూ కలిసి వెళ్లారు కనుక కలిసి ఇచ్చారు.

అధ్యక్షా, మొదట్లో రూ. 30 లక్షల వ్యయం అవుతుందని అడిగారు. ఆ తరువాత విదేశీయాత్రకు వెళ్ళివచ్చిన తరువాత రూ. 20 లక్షలు అదనంగా ఖర్చు పెట్టామని చెప్పారు. దీనికి కూడా గత ప్రభుత్వం ఒప్పుకుని ఇచ్చింది. నేను ఇంతకు మునుపు తెలియజేసినట్లుగా రిజిస్ట్రారు, అదనపు రిజిస్ట్రార్ గారు ఇచ్చిన నివేదికను సభ్యులకు ఇవ్వడానికి మాకు ఎలాంటి అభ్యంతరం లేదు, తప్పనిసరిగా ఆ నివేదికను ఇవ్వడం జరుగుతుంది. ఇలాంటివి భవిష్యతులో జరగకుండా మాత్రం చర్యలు తీసుకుంటాను.

అధ్యక్షా, నేను గౌరవసభ్యులను అడిగేది ఒక్కటే. గత ప్రభుత్వానికీ వీళ్లు అప్లయి చేసుకున్నారు. ప్రభుత్వం పర్మిషన్ ఇచ్చింది విదేశీ యాత్రకు రూ. 50 లక్షల 33 వేలు ఖర్చు పెట్టామని అన్నారు. టికెట్లతో సహా ఏ టికెట్ పైన ఎంత ఖర్చు పెట్టారు? ఏ హోటల్లో ఎంత ఖర్చు పెట్టారనేది మా దగ్గర సమాచారం ఉన్నది. ఇంతకంటే ఇంకా ఏమన్నా విచారణ చేయమంటే చేస్తాము. ఏమి విచారణ చేయమంటారో స్పష్టంగా చెబితే బాగుంటుంది. స్టడీ టూర్ కోసం వెళుతున్నామనే చెప్పారు.

గౌరవసభ్యులు తెలియచేసినట్టుగా కంప్లీట్ ఇన్ఫర్మేషన్ ఇవ్వడం జరిగింది.

మొత్తం 7 దేశాలు తిరిగి వచ్చారు. ఇంతకుముందు చెప్పినట్లు 30 లక్షలు కాకుండా 53 లక్షలు ఖర్చుపెట్టారు ఫర్దర్గా ఎలాంటి బిల్సు పాసు చేయడం జరగదు. 50 లక్షల 33 వేలు ఖర్చుచేశారు. అంతకుమించి ఫర్దర్ ఎలో చేయబడదు. మొత్తం దేశాలు తిరిగి వచ్చారు. ఒరిజినల్‌గా 5 దేశాలు అన్నారు. తరువాత అమెరికా, ఇంగ్లండు కూడా యాడ్ చేసుకుని దేశాలు తిరిగి వచ్చారు.

22 మంది నాన్ అఫీషియల్స్, 4 గురు అఫీషియల్స్ వెళ్ళారు. ఒక విషయాన్ని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. మనం ప్రజలచేత ఎన్నుకోబడిన బాధ్యతగల శాసన సభ్యులము - మనలాగే వారిని కూడా ప్రజలు ఎన్నుకున్నారు. 22 మంది కలిసి వారు బ్యాంకుల పరిస్థితి క్షుణంగా తెలుసుకోవాలని ఈ పర్యటన చేశారు. బోర్డులో రిజల్యూషన్ పెట్టి ప్రభుత్వానికి పంపించారు. అప్పుడున్న ప్రభుత్వం అయినా కనీసం ఆలోచన చేసి బ్యాంకుల పరిస్థితి దృష్టిలో పెట్టుకుని విదేశీ పర్యటనకు ఎంతో పెద్దఎత్తున ఖర్చు అవుతుందని, దాన్ని ఆపితే బాగుండేది. వారు పర్మిషన్ ఇచ్చారు.

This is most irresponsible thing they have done.

50 లక్షల రూపాయలకు పర్మిషన్ ఇవ్వలేదు, వారు చెప్పినట్లు పోయేటప్పుడు, వచ్చేటప్పుడు బ్యాంకు డబ్బులతో విదేశీ పర్యటన ఎడ్వర్టయిజ్ చేసుకుని, ప్రజలు విమర్శిస్తున్నా పట్టించుకోకుండా చేసిన వ్యవహారము. కావాలంటే మొత్తం ఇన్ఫర్మేషన్ ఇస్తాను. ఎంత అడ్వర్టయిజ్‌మెంట్‌కు పెట్టారు అనేది నేను ఇస్తాను. బాధ్యతగల వ్యక్తులు చేసిన వ్యవహారము, దానిని రిపోర్టు ఇవ్వడం జరిగింది. ఇంకా ఫర్‌దర్‌గా ఇలాంటివి జరుగకుండా ఖచ్చితంగా ప్రభుత్వం చర్య తీసుకుంటుందని మీద్వారా సభకు హామీ ఇస్తున్నాను.

**నేను ఇంతకు ముందే చెప్పాను. ఇది అప్పటి ప్రభుత్వం పర్మిషన్ ఇచ్చేది లేకుండే. భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా తప్పనిసరిగా మేము చర్య తీసుకుంటాము.**

గౌరవసభ్యులు చెప్పినట్లుగా భవిష్యత్తులో ఇటువంటివి జరగకుండా చూడడం జరుగుతుంది. నేను ఇంతకు ముందే చెప్పాను. ఇది అప్పటి ప్రభుత్వం పర్మిషన్ ఇచ్చేది లేకుండే. ఇంత పెద్ద మొత్తంలో ఖర్చు చేయడానికి ఇచ్చారు. భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా తప్పనిసరిగా మేము చర్య తీసుకుంటాము. అధ్యక్షా, శ్రీ రాజ రామ్ మోహన్ అనే వ్యక్తి కోర్టుకు వెళ్లారు హైకోర్టు స్టే ఇచ్చారు. తరువాత స్టే వెకేట్ చేసిన తరువాత గవర్నమెంటు పర్మిషన్ ఇచ్చింది.

హైకోర్టు మొదట్లో స్టే ఇచ్చింది, తరువాత వారు వెళ్ళడానికి గవర్నమెంట్‌కు పర్మిషన్ ఇచ్చే అధికారం వున్నది అన్నారు గవర్నమెంట్ పర్మిషన్ ఇచ్చింది.

అధ్యక్షా, వాళ్లు ఇచ్చిన రిపోర్టు నేను గౌరవసభ్యులకు ఇస్తాను. సభ్యులంతా అడుగుతున్నారు కాబట్టి ఒక సీనియర్ అధికారిచే విచారణ చేయిస్తాను.

◆◆◆

**20 ఏప్రిల్, 1995**

**ప్రశ్న: ఇరగవరం సొసైటీలో నిధుల దుర్వినియోగం వ్యవహారం ప్రభుత్వ దృష్టికి వచ్చింది? అయినచో తీసుకున్న చర్యలేవి?**

అధ్యక్షా, గౌరవసభ్యులు అడిగినట్లుగా ఈ సొసైటీలో ఒక మిస్ అప్రాప్రియేషన్ జరిగిన మాట వాస్తవమే. అందులో ఆడిటర్‌పైన కాని, ఇతర అధికారులపైన కాని సరియైన చర్య తీసుకోలేదని చెప్పి మేము భావిస్తున్నాము. ఎందుకంటే, ఇక్కడ ఎంత ఘోరంగా చేశారంటే, క్యాష్ బ్యాలన్స్ రెడ్యూస్‌డ్ బై రాంగ్ టోటల్స్. అది కూడా కరెక్టుగా ఉందని చెప్పి ఆడిటర్ సర్టిఫై చేశారు. కనుక ఆడిటర్‌పై చర్య తీసుకోవాలి. వారు తీసుకోలేదు. కాబట్టి ఆడిటర్‌పై కూడా తీసుకోమని చెప్పాము.

అధ్యక్షా, ఎక్స్‌ప్రెసిడెంట్ గారి పేరు భక్కా భాస్కరరావు ఈయన ఏ రాజకీయపార్టీయో తెలియదు.

ఇందులో భయపడేది లేదు. ఒక్కటి మాత్రం మేము స్పష్టంగా చెప్పదలచుకున్నాము. గత ప్రభుత్వ కాలంలో ఈ మిస్ అప్రాప్రియేషన్ జరిగింది. చాలా స్లోగా దీంట్లో వారు ప్రొసీడ్ అయ్యారు. దీంట్లో మిస్ అప్రాప్రియేషన్ చాలా ఉందని మాకు అనుమానంగా ఉంది. అతను బుక్స్ ఇవ్వకపోతే పోలీసు కంప్లయింటు ఇచ్చాము. ఇచ్చినా కూడా అతను బుక్స్ హ్యాండోవరు చేయలేదు, మొన్ననే కొత్తగా ప్రభుత్వం వచ్చిన తరువాత రెండవ నెలలోనే యాక్షన్ వారిపై మూవ్ చేయడం జరిగింది. మిస్ అప్రాప్రియేషన్ ఎక్కువగా జరిగి ఉంటుందని మాకు అనుమానంగా ఉంది.

గౌరవసభ్యులు కోరినట్లుగా తప్పనిసరిగా సి.బి.సి.ఐ.డి.కి రిఫర్ చేయడానికి మాకు ఎటువంటి అభ్యంతరం లేదు.

మేము క్రిమినల్ యాక్షన్ తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నాము. మేము పోలీసు కంప్లయింటు ఇచ్చాము. క్రిమినల్ కేసులు బుక్ చేశాము. సి.బి.సి.ఐ.డి.కి కూడా మేము ఇస్తాము. దోషులను వదలే ప్రసక్తిలేదని తెలియజేస్తున్నాను.

◆◆◆



# సహకార రంగంలో చేపట్టిన సంస్కరణలు

## 'మాక్స్' చట్టానికి రూపకల్పన

శ్రీ టి. దేవేందర్ గౌడ్ సహకార మంత్రిగా ఉండగా.. కోపరేటివ్ చట్టాలను కూలంకషంగా అధ్యయనం చేసి 'మ్యూచువల్లీ ఎయిడెడ్ కోపరేటివ్ సొసైటీస్ యాక్ట్' (మాక్స్) చట్టం తీసుకురావడం జరిగింది. దీనికి అన్ని వర్గాల నుండి సానుకూల స్పందన రావడమే కాకుండా, ఈ చట్టాన్ని మనదేశంలోని కొన్ని రాష్ట్రాలు మరియు శ్రీలంక, మలేషియా దేశాలు ఈ చట్టాన్ని తీసుకురావడం విశేషం.



ప్రజల నుండి విజ్ఞాపన పత్రాలు స్వీకరిస్తున్న మంత్రి టి. దేవేందర్ గౌడ్



అభివృద్ధి పనులకు
శంఖుస్థాపన

ప్రజా సమస్యలపై
సంబంధిత అధికారులతో
సమాలోచనలు



# ఎక్సైజ్, ప్రొహిబిషన్ శాఖ

ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన సంపూర్ణ మద్యపాన నిషేధం అమలు చేయడంలో ఎదురైన అనేక సవాళ్లను ఎక్సైజ్, ప్రొహిబిషన్ శాఖను నిర్వహించిన శ్రీ టి. దేవేందర్ గౌడ్ సమర్థవంతంగా ఎదుర్కొన్నారు. అందుకు సంబంధించిన పలు నిర్ణయాలను, చట్టాలను కఠినంగా అమలు చేశారు. సమాజంలో పలు ఆర్థిక, సామాజిక, ఆరోగ్య సమస్యలకు దోహదం చేసే మద్యాన్ని ఆదాయ వనరుగా పరిగణించకుండా మద్యపానం అలవాటుకు ప్రజలను దూరం చేసేందుకు ప్రభుత్వపరంగా కృషి చేశారు. ఈ శాఖకు సంబంధించిన అంశాలపై శాసన సభలో ప్రతిపక్షాలు లేవనెత్తిన సందేహాలపై సుదీర్ఘంగా చర్చించి.. సంతృప్తికరమైన సమాధానాలిచ్చి తన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించారు. ప్రజా ప్రయోజనాలకు అనుకూలమైన నిర్ణయాలు తీసుకొన్నారు.

# గ్రాంట్ల కొరకు అభ్యర్థన

**7 ఏప్రిల్, 1995**

**అంశం: 1995-96 సంవత్సరానికి బడ్జెట్ (ఆదాయ వ్యయపట్టిక) గ్రాంట్ల కొరకు ఎక్సయిజ్ శాఖామంత్రి (శ్రీ టి. దేవేందర్ గౌడ్) అభ్యర్థన**

అధ్యక్షా, మా యొక్క శాఖ పద్దులపై 18 మంది సభ్యులు మాట్లాడారు. చాలా మంది చాలా సూచనలు ఇచ్చారు. విమర్శించారు. అందరికీ ధన్యవాదములు. మన రాష్ట్రంలో సంపూర్ణ మద్యపాన నిషేధం విధించి మూడు మాసములు అయినది. ఈ సంపూర్ణ మద్య నిషేధం పకడ్బందీగా అమలు పరచాలంటే చట్టం ఒక్కటే సరిపోదని, కాలానుగుణంగా చాలా మార్పులు రావల్సి ఉందనీ, అందరి సహకారం కావాలనీ చట్టం తెచ్చినప్పుడు చెప్పడం జరిగింది. ఆ విధంగానే ఈ శాఖనంతా సరిదిద్దడం జరిగింది. మన రాష్ట్ర సరిహద్దుల నుండి మద్యం రాకుండా అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతోంది. అదే విధంగా మన రాష్ట్రంలో ఉన్న యానాం వద్ద చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి రెండు టోల్ స్క్వాడ్‌లను పెట్టి మద్యం సరఫరాను అరికడుతున్నాం. మా నాయకుడు, మన ప్రియతమ ముఖ్యమంత్రి శ్రీ రామారావుగారి నాయకత్వంలో ప్రభుత్వపరంగా తీసుకోవాల్సిన చర్యలన్నీ తీసుకొని ఈ సంపూర్ణ మద్య నిషేధాన్ని అమలుపరుస్తున్నాము. మద్య నిషేధం విధించే ముందు అందరూ చాలా సందేహాలు వ్యక్తం చేశారు.

మద్యనిషేధం విజయవంతం కాజాలదనీ, మాఫియా గ్యాంగులు వస్తాయనీ, ఇంటర్‌నేషనల్ స్మగ్లర్స్ వస్తారనీ, పెద్ద ఎత్తున శాంతి భద్రతల సమస్యలు తలెత్తుతాయని చెప్పారు. కానీ ఈనాడు చాలా పకడ్బందీగా అమలు చేస్తున్నామని మనవి చేస్తున్నాను. బయట రాష్ట్రాల నుంచి ట్రక్కులలో, రైళ్లలో, బస్సులలో దొంగతనంగా మద్యాన్ని మన రాష్ట్రానికి చేరవేయనీయకుండా సాధ్యమైనన్ని చెక్‌పోస్టులను ఏర్పాటు చేయడం జరిగినదని మనవి చేస్తున్నాను. అయినా కొన్ని లీకేజెస్ ఉన్నాయి. ఈ లీకేజెస్ కారణంగా అక్కడక్కడ మద్యం అమ్ముతున్న వారిని అరెస్టు చేయడం జరిగింది. దాదాపు 11,590 మందిపై కేసులు పెట్టడం జరిగిందని తెలియజేస్తున్నాను. సభ్యులు చెప్పిన దానితో ఏకీభవిస్తూ అబ్కారీ శాఖను, పోలీసు శాఖను కో-ఆర్డినేట్ చేసి రెయిడ్ చేయించి మారుమూల ప్రాంతాలలో అక్కడక్కడ తయారు చేస్తున్నటువంటి వాటిని అరికట్టడానికి చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని తెలియజేస్తున్నాను.

కొంతమంది సభ్యులు మండల స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేయాలని అడిగారు. దాని గురించి ఈ సమావేశాలలోనే మండల న్యాయ పంచాయితీలను ఏర్పాటుకు చట్టాన్ని తేవడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. ఇందులో స్త్రీలకు ప్రాధాన్యత ఇచ్చి, అధికారాలు ఇచ్చి మండల స్థాయిలో ఏర్పాటు చేయడం జరుగుతుంది. స్మగ్లర్లను అరెస్ట్ చేయడానికి ప్రివెంటివ్ డిటెక్షన్ యాక్ట్‌లో మార్పులు తెచ్చి ప్రత్యేక చట్టాన్ని కూడా ఈ సమావేశాలలోనే తేవడం జరుగుతుందని సవినయంగా మనవి చేస్తున్నాను. గౌరవసభ్యులు శ్రీ మర్రి శశిధర్‌రెడ్డిగారు మాట్లాడుతూ ఎ.పి.బి.సి.ఎల్.ని ప్రైవేటైజ్ చేయవచ్చు కదా అని సూచన చేశారు.

నేను మనవి చేసేదేమిటంటే బ్రేవరేజస్ కార్పోరేషన్ వారికి కొన్ని లిమిటెడ్ పర్మిట్స్ ఇచ్చాము. కొంత వరకు ప్రైవేటైజ్ చేయడం మంచిది కాదన్నది ప్రభుత్వం యొక్క ఆలోచన. ప్రైవేటు వారి చేతులలోకి వెళితే చాలా మిస్ యూజ్ చేయడానికి అవకాశం ఉంటుందన్న ఉద్దేశ్యంతో చేయలేదు. ఈ సంస్థని కొంత మంది సిబ్బందితోనే ఉంచడం జరిగింది. ఇంతకు ముందు ఉన్న స్టాఫ్‌నంతా విత్‌డ్రా చేయడం జరిగింది. 10 మంది ఎక్సైజ్ సూపరింటెండెంట్‌లను విత్‌డ్రా చేసి నార్మల్ ఫంక్షన్స్‌కి వారిని వాడుకోవడం జరుగుతోంది. మిగతా సిబ్బందిని వేరే యాక్టివిటీలలోకి పెట్టి కొంత మంది సిబ్బందితోనే ఈ కార్పొరేషన్ ఉండాలని ప్రభుత్వం యొక్క ఆలోచన. చాలా తక్కువ యాక్టివిటీస్‌తో రేపటి అవసరానికి చాలా కొద్దిమందితోనే కంటిన్యూ చేయడం జరుగుతుంది.

అలాగే వారన్నారు మీరు డిస్టలరీస్‌కు, బ్రూవరీస్‌కు ఎందుకు పర్మిషన్ యిచ్చారని? మేము 13 డిస్టిలరీస్‌కు రెన్యూవల్ చేయడం జరిగింది. అయితే మొదట్లో మేము మంత్ వైజ్‌గా రెక్టిఫైడ్ స్పిరిట్‌కోసం మాత్రమే 20 డిస్ట్రిలరీస్‌ను ఎలవ్ చేయడం జరిగింది. అది కూడా ఇండస్ట్రీస్ అవసరాల కోసం మాత్రమే ఎలవ్ చేయడం జరిగింది. తక్కిన 32 డిస్టలరీస్‌నూ, ఐ.ఎం.యఫ్.ఎల్. తయారు చేసే వాటిని క్లోజ్ చేశాము. 6 బ్రూవరీస్‌ను క్లోజ్ చేశాము. అంతేగాకుండా మేము పెట్టిన కండీషన్స్‌ను ఫుల్‌ఫిల్ చేసిన తరువాతనే 13 డిస్టిలరీస్‌కు రెన్యూవల్ ఇవ్వడం జరిగింది.

శ్రీ డి. చినమల్లయ్యగారు ట్యాపర్స్ గురించి కొన్ని సజెషన్స్ ఇచ్చారు. వాటిని మేం తప్పనిసరిగా పరిశీలిస్తాము. చనిపోయిన గీతకార్మికులకు నష్టపరిహారం చెల్లించకపోవడం వల్ల వారు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారని వారు చెప్పారు. అలాంటి కేసులను పరిశీలించి వారికి తగు నష్టపరిహారం చెల్లిస్తామని తమ ద్వారా వారికి తెలుపుతున్నాను.

అలాగే శ్రీ బోడేపూడి వెంకటేశ్వరరావుగారు చెప్పినట్లుగా న్యాయాన్ని అందరికీ సమానంగా అందేట్లు మారుమూల గ్రామాలలో కూడా చూడాలంటే గ్రామ పంచాయితీలను ఇన్వాల్వ్ చేస్తూ ఈ సెషన్స్‌లోగా ఒక చట్టం తీసుకు వస్తామనీ, ఇంకా వారిచ్చిన సలహాలను

తప్పనిసరిగా దృష్టిలో పెట్టుకుంటామని తమ ద్వారా తెలియజేస్తున్నాను. ఇన్ఫార్మర్స్‌ను ఉపయోగించుకోవలసిందిగా వారు చెప్పారు. ఇప్పటికే మేము చాలా మంది ఇన్ఫార్మర్స్‌ను పెట్టడం జరిగింది.

మద్రాసు నుండి ట్రైన్స్‌లో బయలుదేరి నెల్లూరుకు వచ్చిన తరువాత కూడా అనుమానం వస్తే చెక్ చేయడం జరుగుతోంది. ఆ సందర్భంలో ఒక కానిస్టేబుల్ కూడా చనిపోవడం జరిగింది. మేము ఈ ఇన్ఫార్మర్స్ వ్యవస్థను కూడా పకడ్బందీగా తయారు చేయడం జరిగింది. అలాగే సర్కిల్స్ గురించి కాశిరెడ్డి గారు చెప్పారు. మొత్తం మీద యస్.ఐ.లను తగ్గించడం, స్టేషన్స్‌ను తగ్గించి 219 స్టేషన్స్‌ను మాత్రమే చేయడం మూలంగా కొన్ని ప్రాంతాలలో ఈ క్రైమ్ ఇన్ఫర్మేషన్‌ను సకాలంలో ఇవ్వడానికి వీలు లేకపోతోందని కూడా వారన్నారు.

మీరు చెప్పిన ఈ విషయాలను తప్పని సరిగా పరిశీలిస్తాము. మా ఉద్దేశ్యం ప్రకారం 210 స్టేషన్సు చేసి, ఒక సి.ఐ.ని, ముగ్గురు యస్.ఐ.లను వేయడానికి సులువుగా ఉంటుందని. అంతేగాకుండా ఒక యస్.ఐ. నాలుగైదుగురు కానిస్టేబుల్స్ ఉన్నట్లయితే రెయిడ్ చేయడం కష్టం అవుతుందనే ఉద్దేశ్యంతోనే మేము సెంట్రలైజ్ చేయడం జరిగింది. వారికి ఒక టెలిఫోను, ఒక జీపు కూడా ఉవ్వడం జరిగింది. ఇలా చేసినా కూడా ఇంకా ఈ స్టేషన్స్ సరిపోవడం లేదనీ, 5 మండలాలలోనూ ఒక్కొక్క స్టేషనుకు 40,50 కి.మీ. దూరం అవుతోందని అంటున్నారు. కనుక ఆ విషయన్ని కూడా మేము దృష్టిలో పెట్టుకోవడం జరిగింది. ఎక్కడెక్కడ స్టేషన్స్ అవసరమో గమనించి అయా ప్రాంతాలలో ఈ స్టేషన్స్‌ను పెట్టవలసిందిగా సంబంధిత అధికారులకు ఆదేశాలను ఇస్తాము. శ్రీ పురుషోత్తమరావుగారు ట్రైబల్ ఏరియాలలో ఈ నాటుసారా గూర్చి యివ్వబడిన జీవో గురించి తమ అనుమానాన్ని వ్యక్తం చేశారు. వారికి ఆ అనుమానం రావలసిన అవసరం లేదు. అసలెప్పుడయితే యాక్టు పెట్టడం జరుగుతుందో అప్పుడా యాక్టు అన్ని ట్రైబల్ ప్రాంతాలలోనూ అమలు జరిగేలా చూడడం తప్పనిసరి బాధ్యత. అక్కడి వారికి కూడా ఈ 5 లీటర్లు ఆటోమేటిక్‌గా పోతుంది. నిన్ననే మేము జీవో విడుదల చేశాము. అందులో ఈ క్లారిఫికేషను కూడా వుంది. సంబంధితాధికారులకు కూడా సమాచారం ఇవ్వబడుతుంది. ఇంకా మీకేమైనా అనుమానాలుంటే మేము అధికారులకు డైరెక్షన్సు యిస్తాము. మీరు తెలుసుకోవచ్చు.

**అనుమానం వస్తే చెక్ చేయడం జరుగుతోంది. ఆ సందర్భంలో ఒక కానిస్టేబుల్ కూడా చనిపోవడం జరిగింది. మేము ఈ ఇన్ఫార్మర్స్ వ్యవస్థను కూడా పకడ్బందీగా తయారు చేయడం జరిగింది.**

శ్రీ బద్దం బాల్‌రెడ్డిగారు కొన్ని సజెషన్స్ ఇచ్చారు. ముఖ్యంగా పోలీసు వ్యవస్థ,

ఎక్సయిజు రెండూ కూడా కో-ఆర్డినేట్ చేసుకోవాలని వారు అన్నారు. మేము పోలీసులను యిందులోకి తేవడం జరిగింది. అంటే, సీనియర్ పోలీసు అధికారుల్లో చాలామందికి ఈ ఎక్సైజు క్రైమ్స్‌ను, రెవెన్యూకు సంబంధించిన క్రైమ్స్‌ను పరిశోధించిన వారున్నారు. మనకు ట్రైబల్ గ్రామాలు చాలా ఉన్నాయి. ఈ విషయంలో కేసులను పెట్టుకోవాలి అంటే అనుభవజ్ఞులైన వారు కావాలి. కనుక అనుభవజ్ఞులైన వారి యొక్క గైడ్‌లైన్స్ ప్రకారం, వారి సూపర్‌విజన్‌లో ఈ పోలీసు అధికారులను తీసుకోవలసి వచ్చింది. ఇకపోతే వారి మధ్యగల సమన్వయం గూర్చి మీకు ఎటువంటి అనుమానాలు అవసరం లేదు.

అలాగే శ్రీ రెడ్యానాయక్‌గారు కొన్ని సలహాలను ఇచ్చారు. బెల్లం నిత్యావసర వస్తువు. దీనిమీద బ్యాన్ తొలగించమన్నారు. మన్యంలో గిరిజనులు ఈ బెల్లం వండటం మీదనే ఆధారపడుతున్నారనీ, కనుక దీనిపై బ్యాన్ తొలగించవలసిందిగా రిప్రజెంటేషన్స్ వచ్చాయి. అంతేగాకుండా వాళ్లను చాలా హెరాస్ చేయడం జరుగుతోందని కూడా వారంటున్నారు. అయితే ఏది ఏమైనా ఈ బ్యాన్‌ను తొలగించే పని సాధ్యమయ్యేది కాదు. వారిచ్చిన రిప్రజెంటేషన్స్‌ను పరిశీలిస్తాము.

శ్రీ సి. హెచ్. విద్యాసాగర్‌రావు గారు ఒక అనుమానాన్ని వ్యక్తం చేశారు. ఈ మద్యపాన నిషేధం ఎత్తివేసే ఆలోచనలు ఏమైనా మీకు ఉన్నాయాయని? నేను ఈ సభలోవారికి, బయటివారికీ, ఇతరులకు తెలియజేసేదేమంటే, ఎట్టి పరిస్థితులలోనూ దీనిని ఎత్తివేసే ప్రసక్తి లేదనీ, ఈ ప్రభుత్వం తానెంత త్యాగం చేసైనా సరే నిషేదాన్ని ఇంప్లిమెంట్ చేస్తుందనీ, దీనిని ఎత్తివేసే ప్రసక్తి లేదనీ మరోసారి తమ ద్వారా స్పష్టం చేస్తున్నాను. మేము ఎన్ని ఇబ్బందులు ఎదురైనా దీనిని అమలు చేస్తాము. ఉద్యమకారులకు, ఇతర పార్టీలవారికి మా అప్పీలు ఏమిటంటే మాకు ఈ విషయంలో ఎంతో చిత్తశుద్ధి వుంది. మా నాయకుడు ఎన్.టి.ఆర్. ఆదేశం ప్రకారం ఎట్టి పరిస్థితుల్లోనూ దీని అమలును ఆపము.

ఈ విషయంలో మరో ఆలోచనే లేదు. అయితే ఈ విషయంలో మేము విజయం సాధించాలంటే ఉద్యమకారుల, ప్రజల సహకారం మాకెంతో అవసరం. ఇది సాంఘిక సమస్య కనుక దీని అమలులో నాయకులు, మండలాధ్యక్షులు, జిల్లా పరిషత్ చైర్మన్లు, ప్రజా ప్రతినిధులు అందరూ వారి వంతు సహకారాన్ని అందించవలసిందిగా మీ ద్వారా మరోసారి అప్పీలు చేస్తున్నాను. ప్రజా ఉద్యమకారులు ఈ నాటుసారా విషయంలో నిఘావేసి ప్రభుత్వానికి సహకరించవలసిందిగా కోరుతున్నాను. మారుమూల ప్రాంతాలలో క్రైమ్ జరిగినట్లయితే ప్రభుత్వ దృష్టికి తీసుకు వచ్చి దీనిని పకడ్బందీగా అమలు చేయడంలో మాకు సహకరించండి. మీ వంతు కృషిని, సహాయాన్ని మాకు అందించవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను. కాంగ్రెస్ వారి ప్రభుత్వమే యానాంలో ఉన్నది.

అది చిన్న ఏరియా కనుక మీరు సహకరించాలని చెప్పి మీద్వారా మనవి

చేసుకొంటున్నాను. ఏది ఏమైనా ఈ సామాజిక సమస్యను అర్థం చేసుకొని, రాబోయే కాలంలో సరిదిద్దుకొంటూ – ఇంకా ఎంతో చేయాలని ఉంది. మీరు ఎలాంటి సూచనలు ఇచ్చినా మేము తీసుకోడానికి సిద్ధంగా ఉన్నాము. ఇది పకడ్బందీగా అమలు అయ్యేటట్లుగా అందరం కలిసి పకడ్బందీగా కృషి చేయాలని మీద్వారా తెలియచేస్తున్నాను.

ఐదుగురు మెంబర్సు క్లారిఫికేషన్స్ అడిగారు. విద్యాసాగరరావుగారు అడుగుతూ, ఎక్సయిజ్ కానిస్టేబుల్స్‌ను గురించి అడిగారు. పోలీసు వాళ్లను కూడా జాయింట్‌గా రిక్రూట్ చేశారని అన్నారు. దాన్ని గురించి ఓవరాల్‌గా రీ ఆర్గనైజేషన్‌లో మా పర్సన్స్ ఎందరు తక్కువగా ఉన్నారో లిస్టును చూచిన తరువాత దాన్ని ఆలోచన చేయడం జరుగుతుంది.

అలాగే, ఎమినిటీస్ గురించి అడిగారు. వాటిని కూడా మేము ఎక్కువ చేయాలనే ఆలోచనలో వున్నాయి. ఈవెన్ వైర్‌లెస్ సెట్స్ కూడా డిపార్టుమెంటుకు ప్రొవయిడ్ చేసే ఆలోచన వుంది. వైర్‌లెస్ సెట్స్, టెలిఫోన్స్, జీప్స్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫెసిలిటీస్ వాళ్లకు తప్పనిసరిగా ఇస్తూనే, ఇది సాధ్యమవుతుందనేది తెలియజేస్తున్నాను.

బాపిరాజుగారు టాడీ గురించి అడిగారు. నాలుగు నెలలయితే కొత్తగా ఎక్సయిజ్ పాలసీ వస్తుంది. వీటన్నింటిని కొత్త పాలసీలో ఇంక్లూడ్ చేసి, వాటిని చేపట్టడం జరుగుతుంది.

మా దగ్గర కన్‌సాలిడేటెడ్ స్టాటిస్టిక్స్ వున్నాయి తప్ప, వ్యక్తుల వారిగా ఏ వ్యక్తి, ఎవరు త్రాగినారు అనేది లేదు.

త్రాగుబోతులకు స్టేటస్ అంటూ ఏమీ వుండదు. అందరికీ ఒకటే స్టాటస్, ఎంత పెద్దవారయినా, త్రాగినప్పుడు అందరికి ఒకే విధంగా కేసులుంటాయి. ఎంత చిన్నవారయినా త్రాగినప్పుడు శిక్ష ఒకే విధంగా వుంటుంది గాని తేడాలుండవు.

ఇంతకు ముందే చెప్పినట్లుగా, ఓన్లీ పోలీసు ఉన్నతాధికారులను మేము వేశాము. అది కూడా మొత్తంగా కొంత గైడెన్స్‌గా వుంటుందనే ఉద్దేశంతో టాప్ ఆఫీసర్లను, డి.ఐ.జి; డి.జి.లను ఒక సీనియర్ ఆఫీసరును వేయడం జరిగింది. ఎటువంటి వారికీ, ఎలాంటి బేదాభిప్రాయాలు లేవు. వారిద్దరూ సమన్వయంగా పని చేస్తున్నారు. ఎక్కడయినా అటువంటిది మీ దృష్టికి వస్తే మాకు తెలియజేస్తే సెట్‌రైట్ చేస్తాను. రెడ్యానాయక్ గారు బెల్లం గురించి పదే పదే అడిగారు. నేను ఇంతకు ముందే చెప్పాను. అది ఎసెన్షియల్ కమోడిటీ కాబట్టి బ్యాన్ చేయడం కుదరదు. నల్లబెల్లం గురించి ఏమైనా ఉంటే డిపార్ట్‌మెంట్ వారితో మాట్లాడి చెపుతాము.

◆◆◆

# బిల్లులు - చట్టాలు

**14 సెప్టెంబర్, 1995**

**అంశం: 1995 ఆంధ్రప్రదేశ్ మద్యనిషేదం (సవరణ బిల్లు)..**
**మంత్రి (శ్రీ టి.దేవేందర్ గౌడ్) ప్రతిపాదన**

**చాలామంది సభ్యులు మాట్లాడుతూ, చట్టం బాగానే ఉంది కాని, సెలక్ట్ కమిటీకి పంపండి. చట్టంలో లొసుగులు ఉన్నాయి. అసలు ఈ చట్టం హైకోర్టులో నిలవదని చెప్పారు.**

అధ్యక్షా, ఈనాడు ప్రొహిబిషన్ చట్టాన్ని ప్రవేశపెట్టిన సందర్భంలో అన్ని పార్టీల శాసనసభ్యులు ఈ చట్టానికి మద్దతు తెలిపినందుకు మొట్టమొదట వారికి నా ధన్యవాదాలు తెలియచేసుకొంటున్నాను. జనవరి 16వ తేదీన మన రాష్ట్రంలో సంపూర్ణ మద్యనిషేధం విధిస్తూ, ఆ తరువాత అందుకు అనుగుణంగా ఒక చట్టాన్ని తెచ్చుకొన్న సంగతి మీ అందరికి తెలుసు. ఆనాడు కూడ ఈ చట్టాన్ని ప్రవేశపెట్టే అవకాశం నాకు కల్గింది. ఆ సందర్భంగా కూడ నేను చెప్పడం జరిగింది. ఈ ఒక్క చట్టమే సరిపోదు, అనుభవాలను బట్టి, ఎదురయ్యే సమస్యలకు అనుగుణంగా చట్టంలో మార్పులు తేవలసి ఉంటుందని. ఈ 8 నెలల కాలంలో ఫీల్డ్‌లో ఎదురయిన సమస్యలను అటు ప్రజాప్రతినిధులతోనూ, ఇటు అధికారులతోనూ సమగ్రంగా చర్చించి, పరిశీలించిన తరువాతనే, తిరిగి చట్టంలో మార్పులు తీసుకొని రావడం జరిగింది అని మీద్వారా సభ్యులకు తెలియచేసుకొంటున్నాను.

ఆనాడు, చాలామంది సభ్యులు మాట్లాడుతూ, చట్టం బాగానే ఉంది కాని, సెలక్ట్ కమిటీకి పంపండి. చట్టంలో లొసుగులు ఉన్నాయి. అసలు ఈ చట్టం హైకోర్టులో నిలవదని చెప్పారు. అయితే చట్టంలోని సెక్షన్ 9 ఒకటి తప్ప, ఆనాడు మేము ప్రవేశ పెట్టిన చట్టాన్ని హైకోర్టు అప్రూవ్ చేస్తూ, మిగతా సెక్షన్స్‌లో ఇంటర్‌ఫియర్ కావడానికి వీల్లేదని తీర్పు ఇచ్చింది. చట్టాన్ని హైకోర్టు అప్రీషియేట్ చేసింది అని కూడ మీ ద్వారా సభ్యులకు తెలియచేసుకొంటున్నాను. అయితే చట్టంలో మాన్యు ఫ్యాక్చరింగ్ బ్యాన్ చేస్తూ క్లాజ్ లేనందున, మాన్యుఫ్యాక్చరింగ్ విషయానికి సంబంధించి హైకోర్టు స్టే ఇచ్చింది. బాపిరాజుగారు మాట్లాడుతూ, ఈ క్లాజ్ మొదట్లోనే పెట్టి ఉంటే బాగుండేది అన్నారు. ఈ సమస్య గురించి కూడ ఆనాడే మాకు తెలుసు. అయితే అప్పటికే మాన్యు ఫ్యాక్చరింగ్ కొరకు

లైసెన్స్ ఇవ్వడం, అప్పటికే అవి వ్యాలిడ్ లైసెన్‌ల్సు కావడంతో, ఆ అంశాన్ని కూడ చేర్చినట్లయితే మొత్తానికే ఆ చట్టాన్ని కొట్టివేసే ప్రమాదం ఉంటుందని భావించి, ఎప్పుడయితే లైసెన్స్‌ల వ్యాలిడిటీ అయిపోతుందో, అప్పుడు వాటిని రెన్యువల్ చేయకుండా, రెఫ్యూజ్ చేస్తే సరిపోతుందనే ఉద్ధేశ్యంతో ఆ సెక్షన్ పెట్టడం జరిగింది. ఆ విధంగా కేర్ తీసుకోవడం జరిగింది. ఆ ప్రకారం లైసెన్సింగ్ పీరియడ్ అయిపోయిన తరువాత రెఫ్యూజ్ చేస్తే, మాన్యుఫ్యాక్చరర్స్ హైకోర్టుకు వెళ్లితే, ఈ చిన్న క్లాజ్‌ను ఆధారంగా చేసుకొని, హైకోర్టు స్టే ఇచ్చింది. కాబట్టి హైకోర్టు తీర్పుననుసరించి ఇప్పుడు ఈ మాన్యుఫ్యాక్చరింగ్ బ్యాన్ క్లాజ్ పెడుతున్నాం. ఈ మధ్య కాలంలో ఎవరినీ అలౌ చెయకుండా జాగ్రత్తలు తీసుకొన్నామని కూడ మీద్వారా సభ్యులకు తెలియచేసుకొంటున్నాను.

సెక్షన్ 9లో ఇన్‌టాక్సికేషన్ అనేదానికి సరైన డెఫినిషన్ లేదని చెప్పి హైకోర్టు కొట్టి వేయడం జరిగింది. ఇప్పుడు ఆ సెక్షన్‌కు సరైన డెఫినిషన్ ఇస్తూ రీ-ఇంటర్‌డ్యూస్ చేశాము. ఐ.పి.సి.లోని డెఫినిషన్ క్లియర్‌గా ఉండటంతో, దానిని తీసుకొని, ప్రొహిబిషన్ యాక్ట్‌లో పెట్టడం జరిగింది. రూల్స్ ఫ్రేమ్‌ను చేసేటప్పుడు మెడికల్ డిపార్ట్‌మెంట్ వారికి ఇన్‌టాక్సికేషన్ యొక్క డెఫినిషన్ గురించి స్పష్టంగా తెలియచేయడం జరుగుతుంది.

ఇటీవలనే ఇక్కడ ఉన్న ఫ్లోర్‌లీడర్స్‌తోనూ, ఎమినెంట్ పర్సనాల్టీస్‌తోనూ, ఉద్యమంలో పాలు పంచుకొన్న మహిళలతోనూ ముఖ్యమంత్రి గారు ఒక సమావేశం ఏర్పాటు చేసి, ఈ 8 నెలల కాలంలో ఎదురైన అనుభవాలను, చట్టంలోని లొసుగులను ఏ విధంగా తొలగించాలనే విషయాలపై వారి వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకొన్నారు. వారు చాలా సూచనలు చేశారు. అందులో ప్రధానమైనది - హెల్త్ గ్రౌండ్స్ మీద ఇస్తున్న పర్మిట్స్ గురించి చాలా విమర్శలు చేశారు. దానిని వెంటనే రద్దు చేయాలని యునానిమస్‌గా అందరూ చెప్పిన మీదట, గౌరవ ముఖ్యమంత్రిగారు వెంటనే హెల్త్ గ్రౌండ్స్ మీద ఇచ్చే పర్మిట్స్ రద్దు చేయడం జరుగుతుందని చెప్పారు.

అదే విధంగా గౌరవసభ్యులు మాట్లాడుతూ, టూరిస్ట్ పర్మిట్స్ గురించి చెప్పారు. క్యాటగిరీస్ ఆఫ్ పర్మిట్స్ గురించి తేల్చిచెప్పాలని కోరారు. ఇందులో ఎన్.ఆర్.ఐ., టూరిస్ట్ పర్మిట్స్ కలుపుకొంటే, ఈ 8 నెలల కాలంలో 40 వేల పర్మిట్స్ ఇవ్వడం జరిగింది.

దానిలో 20,939 పర్మిట్లు వరకూ పూర్తిగా హెల్త్ గ్రౌండ్స్‌మీద ఇవ్వడం జరిగింది. టూరిస్టులకు 12 వేలు మాత్రమే. ప్రతినెలా 1500 పర్మిట్ల కంటే ఎక్కువ ఇవ్వలేదు. సగటున టూరిస్టులకు రోజున 50 పర్మిట్లు ఇచ్చాము. స్టార్ హొటల్స్‌లో మాత్రం త్రాగడానికి వీలుంది. ఎక్కడపడితే అక్కడ త్రాగడానికి వీలులేదు. 50 మందికి మాత్రమే సగటున ఇవ్వడం జరిగింది. రైల్వే స్టేషన్స్‌లోను, బస్ స్టాండ్స్‌ల్లోను టూరిస్టులుగా టికెట్టు చూపుతారనేది తప్పు. చాలా పకడ్బందీగా అమలు చేశాం. 50 మంది కంటే ఎక్కువ మందికి ఇవ్వలేదని స్టాటిస్టిక్స్

తెలియజేస్తున్నాయని మనవి చేస్తున్నాను. ఇవి కూడా రద్దు చేయాలంటే, ఇది అమలు అయ్యే పరిస్థితి ఉండాలి. మనదేశంలో టోటల్‌గా ప్రొహిబిషన్ విధించిన రాష్ట్రం మనదే. గుజరాత్‌లో పాక్షికంగానే వుంది టోటల్‌గా కాదు. మన రాష్ట్రంలో చాలా కన్సల్టెన్సీలున్నాయి. చాలామంది పెద్దలు వస్తారు. వాళ్లను డిక్టేట్ చేసే పరిస్థితి లేదు. 40-50 మందికి పర్మిట్లు ఇచ్చినంత మాత్రాన ప్రమాదం లేదు. ఇది అనుభవపూర్వకంగా తెలుస్తున్నదని మనవిచేస్తున్నాను. కొత్తగా ప్రవేశపెట్టే సందర్భంలో ఆలోచించాలి గాని 8 నెలల నుంచి అనుభవంలో ఉంది. రోజుకి 50 మందికి ఇచ్చామని ఆందోళన చెందాల్సిన అవసరం ఉంది. కాబట్టి కమిటీ చేయడం జరిగింది. కష్టపడి అఫీషియల్స్ ఒక వ్యక్తిని పట్టుకుంటే ఒక గంట సేపట్లో బెయిలు తీసుకుని వస్తున్నారు. బెయిల్స్‌ను తిరస్కరించే విధంగా నాన్ బెయిలబుల్‌గా సెక్షన్‌లో మార్పులు చేయడం జరిగింది.

డిప్యూటీ కమీషనర్‌కు అధికారాలు ఇచ్చాము. అవతలివారు కోర్టుకు వెళ్లడానికి అవకాశం వుంది. చుట్టుప్రక్కల రాష్ట్రాలనుంచి కార్లలోను, స్కూటర్లలోను, లారీలలోను వస్తే కాన్ఫిస్కేట్ చేసి, పకడ్బందీగా సీజ్ చేస్తే ఎలాంటి ఇబ్బంది లేకుండా భయం ఉంటుందని, మెటీరియల్ స్వాధీనం చేసుకోడానికి అవకాశం ఉంటుందని, లీగల్ ఇంప్లికేషన్సు, ప్రొసీజరల్ ప్రాబ్లమ్స్ వుండకుండా చూడటానికి డిప్యూటీ కమీషనర్లకు అధికారాలు ఇవ్వడం జరిగింది. ఇంతవరకూ ఇన్‌స్పెక్టర్స్‌కు మాత్రమే సెర్చ్ చేయడానికి అవకాశం వుండేది. వెహికిల్సును అవి చెక్ చేయడానికి ఇన్‌స్పెక్టర్లకు ఇబ్బంది ఉంది కాబట్టి సబ్-ఇన్‌స్పెక్టర్సుకు కూడా అధికారాలు ఇవ్వడం జరిగింది. గౌరవ సభ్యులు చినమల్లయ్య గారు, పురుషోత్తమరావు గారు కొన్ని విషయాలు చెప్పారు. మనకు సంబంధించినంతవరకూ మొన్నటి సమావేశంలో సి.ఎం.గారు చాలా స్పష్టంగా చెప్పారు. టోటల్‌గా గవర్నమెంటుపరంగా పకడ్బందీగా ఏర్పాట్లు చేశాము. డిపార్ట్‌మెంటల్‌గా ఎక్కడైనా కరప్ట్ అఫీషియల్సు వుంటే వుండవచ్చు. హండ్రెడ్ పర్సంట్ ప్రొహిబిషను చేస్తున్నామని అనడం లేదు. అక్కడక్కడ లూప్‌హోల్స్ ఉన్నాయి.

అవినీతి అధికారుల వల్ల కొన్ని ఇబ్బందులు వున్నాయి. అటువంటివారిని సస్పెండు చేయడం జరిగింది. ఇది పూర్తిగా ప్రభుత్వపరంగా కాకుండా ప్రజలను కూడా ఇందులో ఇన్‌వాల్వ్ చేయాలని అప్పుడే టోటల్‌గా సక్సెస్ అవుతుందని, అన్ని రాజకీయ పార్టీల వారి అభిప్రాయాలూ సేకరించి, ఈ ఉద్యమంలో ఎవరైతే పాలు పంచుకున్నారో వారిని కూడా సభ్యులుగా చేసి, గ్రామాలలో స్త్రీలను కూడా సభ్యులుగా చేసి పకడ్బందీగా అమలుచేయాలని ప్రభుత్వం భావిస్తోందని మనవిచేస్తున్నాను. అతిత్వరలో రూల్ ఫ్రేం చేసుకుని ఎలాంటి వ్యక్తులుండాలో నిర్ణయించి, రాజకీయాలకు తావు లేకుండా టోటల్ ప్రొహిబిషన్‌కు ఎవరైతే కమిట్ అయ్యారో వారిని ఇన్‌వాల్వ్ చేసి గ్రామ స్థాయిలో కమిటీలు వేయడానికి అతి త్వరలోనే మీ ముందుకు వస్తామని మనవి చేస్తున్నాను. గౌరవ సభ్యులు కల్లు గురించి కూడా చెప్పారు. లక్షలాది కార్మికులు దీనిమీద అధారపడి ఉంటున్నారు కాబట్టి, ప్రత్యామ్నాయ ఉపాధులు లేవు

కాబట్టి, సాంఘిక సమస్యలు వస్తాయి కాబట్టి ఆ ఒక్కదానికి ఎగ్జంప్షను ఇవ్వడం జరిగింది. అక్టోబరు 1నుంచి కొత్త పాలసీ తీసుకునే నిమిత్తం గౌరవ సభ్యుల యొక్క అభిప్రాయాలు తీసుకుని గీత కార్మికుల నాయకులతో అతి త్వరలోనే ముఖ్యమంత్రి గారు ఒక సమావేశం ఏర్పాటు చేస్తున్నారు. అందరి అభిప్రాయాలతో కల్లుమీద కొత్త విధానం రూపొందింది. అతి త్వరలో ప్రకటిస్తామని మనవి చేస్తున్నాను. ఇది ఒక సాంఘిక సమస్య. దీనిని అధిగమించడానికి అందరి సహకారంతో, తప్పనిసరిగా పకడ్బందీగా అమలు చేయడానికి అవకాశం ఉందని ఈ సందర్భంగా తెలియజేసుకుంటూ, దీనిని యునానిమస్‌గా ఆమోదించి ఈ బిల్లును పాస్ చేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

అధ్యక్షా, నాకు అర్థమైనంతవరకూ గౌరవసభ్యులు రెండు, మూడు పాయింట్స్ గురించి మాత్రం కామన్‌గా చెప్పారు. కొందరు గౌరవ సభ్యులు ఈ ఎమెండ్‌మెంట్ బిల్‌ను సెలక్ట్ కమిటీకి రెఫర్ చేయమన్నారు. కాని ఎవరైనా సెలక్ట్ కమిటీకి రిఫర్ చేయవలసిన పాయింట్స్ గురించి ఏమైనా మాట్లాడతారేమోనని అప్పటి నుంచీ నేను అబ్జర్వ్ చేస్తున్నాను. కాని వారంతా కేవలం పర్మిట్స్ గురించి మాట్లాడారే తప్ప అసలు బిల్లు గురించి మాట్లాడింది చాలా తక్కువ. నేను గౌరవ సభ్యులకు మనవి చేసేది ఏమిటంటే.. ఒకవేళ చట్టంలో చాలా ప్రొవిజన్స్ ఉన్నాయి. చాలా సుదీర్ఘమైన చర్చ జరపవలసిన అవసరం ఉంది అనుకొంటే సెలక్ట్ కమిటీకి పంపడానికి నాకేమీ అభ్యంతరం లేదు. కాని ఆ అవసరం కనిపించడం లేదు. ఇప్పటికే గంటన్నరపాటు చర్చించుకొన్నాం. చాలా పాయింట్స్ కవర్ అయ్యాయి. కాబట్టి సెలక్ట్ కమిటీకి పంపవలసిన అవసరంలేదని మేము భావిస్తున్నామని మీద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. గౌరవ సభ్యులు చాలామంది ఎగ్జెంప్షన్స్ గురించి చెప్పారు. కంపెనీలకు ఎగ్జెంప్షన్ ఇచ్చారు. బయటివారు వచ్చి త్రాగడానికి పర్మిట్స్ ఇస్తున్నారు. కేవలం హెల్త్ పర్మిట్స్‌ను మాత్రం తీసివేశారని అన్నారు. ఒకవేళ ఆనాడే మనం బిల్లును ప్రవేశపెట్టినప్పుడు ఇలాంటి డౌట్స్ ఎక్స్‌ప్రెస్ చేసివుంటే మేము కూడా డౌట్ పడేవాళ్లం. ఇంప్లిమెంటేషన్‌లో సమస్యలు వస్తాయని డౌట్ పడేవాళ్లం. వారు అన్నట్లు రైల్వే టికెట్స్ అమ్మడం, కంపెనీలకు ఎగ్జెంప్షన్ ఇవ్వడం.....

**ఇది పూర్తిగా ప్రభుత్వపరంగా కాకుండా ప్రజలను కూడా ఇందులో ఇన్‌వాల్వ్ చేయాలని అప్పుడే సక్సెస్ అవుతుంది.**

ఆనాడు కూడా మీరు సెలక్ట్ కమిటీకి పంపించమని అడిగింది వాస్తవమే. మీరు వాకౌట్ కూడా చేశారు. అయితే నేను మనవి చేసేది ఏమిటంటే ఇది కోర్టులో కూడా నిలబడింది. ఈ చట్టం గత ఎనిమిది నెలలనుంచి పర్‌ఫెక్ట్‌గా అమలు జరుగుతోంది. కేవలం ఇన్‌టాక్సికేషన్ డెఫినిషన్ తప్పించి మిగతా వాటన్నింటినీ కోర్టు కూడా అప్రూవ్ చేసింది. కోర్టు

ఎక్కడా మాతో విభేదించలేదు. కోర్టులో టెస్ట్‌కు నిలిచింది. ఎనిమిది నెలలనుండి మేము అమలుచేస్తున్నాం. Each and every Section has been approved in the Court. కంపెనీస్ గురించి విద్యాసాగర్‌రావుగారు మౌలికమైన అంశాన్ని లేవనెత్తారు. మీరు కంపెనీలకు ఎగ్జెంప్షన్స్ ఇచ్చారు. అనేక కంపెనీలు ఉన్నాయి. అండర్‌టేకింగ్స్ ఉన్నాయి. వారు లక్షలాది రూపాయలు ఖర్చుపెడుతున్నారు. వారి సంగతేమిటన్నారు. ఇది జనరల్ ఎగ్జెంప్షన్ కాదు. ఎవరైతే అడుగుతారో వారికి ఇవ్వడం జరుగుతోంది ఈ 8 నెలల్లో కేవలం 28 కంపెనీలకు మాత్రమే ఇచ్చాం తప్ప అంతకుమించి ఇవ్వడం జరగలేదు...

ఇల్లీగల్ యాక్టివిటీ జరిగితే దాని గురించి చర్చించి కంట్రోల్ చేస్తాము.

మెడికల్ గ్రాండ్స్‌పై ఇచ్చే పర్మిట్స్‌ను ఆల్‌మోస్ట్ రిమూవ్ చేశా. కంపెనీవారి బోర్డ్ మీటింగ్స్‌కు లిమిటెడ్ క్వాంటిటీ ఇస్తున్నాం తప్ప వేరే ఇవ్వడం లేదు. అలాగే జనార్థన్‌రెడ్డిగారు, విఠల్‌రెడ్డిగారు అన్నట్టు టూరిస్ట్ పర్మిట్స్ కూడా ఎక్కువగా ఇవ్వడం లేదు. ఎక్కడపడితే అక్కడ ఇవ్వలేదు. గత ఎనిమిది నెలల కాలంలో 12 వేలు మాత్రమే ఇచ్చాం. ఏవరేజ్‌గా నెలకు 1500 మాత్రమే ఇచ్చాం. అది కూడా ఒకటి, రెండు రోజులు స్టే చేసినప్పుడు ఇచ్చాం తప్ప పర్మనెంట్‌గా ఇచ్చినవి కావు ఆ పర్మిట్స్.

ఈ 12 నెలల్లో కూడా అన్నీ పర్మనెంట్ పర్మిట్స్ లేవు. ఎవరైనా ఒక వ్యక్తి వచ్చి ఒకటి, రెండు రోజులు ఉంటే అప్పటికి మాత్రమే ఇచ్చే పర్మిట్స్ తప్ప పర్మనెంట్ పర్మిట్స్ కావు. అవి కూడా మానేసి ఈ రాష్ట్రంలో ఎకనమిక్ యాక్టివిటీ, టూరిస్ట్ యాక్టివిటీ టోటల్‌గా క్లోజ్ చేయదలచుకోలేదు. ఎకనమిక్ యాక్టివిటీని కూడా మొత్తం బంద్ చేద్దామా చెప్పండి. మీరు కూడా బాధ్యత కలిగిన వ్యక్తులు, మీరు కూడా ఆలోచించండి. చట్టం మొత్తంలో విమర్శించడానికి ఏ క్లాజూ లేదు కనుక ఉన్న ఒక్క క్లాజ్ గురించి ఏ రకంగానో మాట్లాడదామని మాట్లాడతామంటే ఏమీ చెప్పలేను. కాని అసలు రాష్ట్రంలో ఇండస్ట్రియల్ యాక్టివిటీని, ఎకనమిక్ యాక్టివిటీని, టూరిస్ట్ యాక్టివిటీని మనం దృష్టిలో పెట్టుకొని వ్యవహరించాలా లేదా?....

**(సభలో నవ్వులు)**

చట్టాన్ని అమలుచేయడంలో మాకు ఎనిమిది నెలల అనుభవం ఉంది. ఈ ఎనిమిది నెలల కాలంలో అన్నీ కలుపుకొని కేవలం 28 కంపెనీలకు మాత్రమే ఇచ్చాం. అది కూడా ఎవరు అప్లయి చేసుకొన్నారో వారికి మాత్రం ఇవ్వడం జరిగింది తప్ప ఇంకెవరికీ ఇవ్వలేదు....

ఫారినర్స్‌కు ఇచ్చింది 500 మాత్రమే. దీని గురించి కంప్లీట్ స్టాటిస్టిక్సు చెపుతాను. దానిని బట్టి మీరు రియాక్ట్ కండి...

మనం ఏదైనా కంపెనీకి పర్మిట్ ఇచ్చినప్పుడు... he will serve there. How can you say that? 'బయ్' అని అనకుంటే మాన్యుఫ్యాక్చర్ చేసుకొమ్మని అందామా?

వారు మీటింగ్ పెట్టినప్పుడు లిక్కర్ కావాలంటే నాలుగు బాటిల్స్ బ్రేవరేజెస్ కార్పోరేషన్ నుంచి కొంటారు. సప్లయి చేస్తారు....

We have successfully prevented them. ఎట్లాగా అనేది కూడా చెపుతున్నాం, ఈ ఎనిమిది నెలల ఎక్స్‌పీరియన్స్‌లో....

చట్టం గురించి ఏమైనా అనుమానాలు వచ్చినప్పుడు, అమలుచేసే పద్ధతిలో ఏమైనా అనుమానాలు వచ్చినప్పుడు మన ఎక్స్‌పీరియన్స్ ఏదైతే ఉంటుందో దానిని కౌంట్‌లోకి తీసుకోవాలి. చట్టం ఏవిధంగా అమలు జరుగుతుందో గత ఎనిమిది నెలలనుంచి మాకు వున్న అనుభవాన్ని మీముందు పెడతాను. ఎగ్జెంప్షన్స్‌ను ఇవ్వడంలో ఏమైనా తప్పుజరిగితే డెఫినెట్‌గా మీతో ఎగ్రీ అయి దానిని విత్‌డ్రా చేసుకొనడానికి సిద్ధంగా ఉన్నాము.

నాకు ఈ విధంగా చెప్పండి. ఎనిమిది నెలల నుంచి మేము ఇచ్చిన స్టాటిస్టిక్స్ మీ ముందు పెడుతున్నాము. దీంట్లో ఏమైనా తప్పులు ఉన్నాయా, అబ్‌నార్మల్‌గా ఉన్నాయా? అంతుపట్టని విధంగా ఉన్నాయా? ప్రొహిబిషన్ దెబ్బతిసేంత స్థాయిలో ఉన్నాయా? మీరే ఆలోచన చేసి చెప్పాలని కోరుతున్నాను. మేడమ్ స్పీకర్, నేను సభకు ఈ బిల్లును ఆమోదానికి పెట్టే ముందుగా నా బాధను మీతో మనవి చేసుకుంటాను. ఈ బిల్లును ఇంట్రడ్యూస్ చేసే స్టేజ్‌లో కాంగ్రెసు పార్టీవారు అప్రీషియేట్ చేశారు. క్లాజును వెల్కం చేశారు. తరువాత వారి నాయకుడు శ్రీ జనార్ధన్ రెడ్డి గారు మాట్లాడేది ఎలా ఉందంటే, బిల్లుకూ ఆయన మాట్లాడే దానికీ ఎక్కడా పొంతనా, సంబంధంలేదు. సబ్జెక్టులో లేని విషయాలను ఆయన ప్రస్తావిస్తున్నారు. దానినిబట్టి వారికి ఈ సబ్జెక్టు గూర్చి ఏమాత్రం అవగాహన లేదని తెలుస్తోంది. ఇలా అవగాహన లేకుండా ఆయన మాట్లాడే పద్ధతి మాకు చాలా బాధను కలిగించిందని తమకు మనవి చేస్తున్నాను. సంబంధంలేని విషయాలను తెచ్చి మాట్లాడుతూ స్పీకర్‌గారి పైన మాట్లాడడం, మైకులు విరగ్గొట్టడం, విసిరివేయడం. ఇదంతా ఏదో రకంగా వారు దీనిని రాజకీయం చేయడానికి చేసిన ప్రయత్నంగా నేను సభ దృష్టికి మీ ద్వారా తీసుకు వస్తున్నాను.

◆◆◆

# బీసీ సంక్షేమం

## బిల్లులు - చట్టాలు

**25 జనవరి, 1995**

**అంశం: 1995 ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల కమిషన్ (సవరణ) బిల్లు**

Sri T. Devender Goud:- Sir, I beg to move:

That the Andhra Pradesh Commission for Backward Classes (Amendment) Bill, 1995 be taken into consideration.

Mr. Speaker:- Motion moved. Now, discuss.

**కమిషన్ రిపోర్టు రాగానే గవర్నమెంటు పరిశీలన చేసి దానిమీద చర్య తీసుకోవడం జరుగుతుంది. మిగతా విషయాలు కొన్ని డెవలప్‌మెంటునకు సంబంధించినవి.**

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- అధ్యక్షా, సుప్రీంకోర్టు తీర్పు అనంతరం రాష్ట్రంలో ఒక పర్మినెంట్ మెకానిజం ఉండాలన్న ఉదేశ్యంతో ఆనాడు బి.సి. కమిషన్ని ఏర్పాటు చేయడం జరిగింది. బి.సి. కమిషన్‌కి జస్టిస్ పుట్టుస్వామిగారిని అధ్యక్షులుగా నియమించడం జరిగింది. గత కాంగ్రెస్ ప్రభుత్వం ఈ బి.సి. కమిషన్ తుది నివేదిక వచ్చే వరకు ఆగకుండా మధ్యకాలిక రిపోర్టు ఇవ్వమని కోరగా కమిషన్ వారు ఆ ప్రొవిజన్ చట్టంలో లేదు కనుక మేము ఇవ్వలేమని తెలిపారు. అలా ప్రభుత్వం ఏదైనా పర్టిక్యులర్ క్యాస్ట్ కమిషన్ వారు తమ యొక్క తుది నివేదిక వరకు ఆగకుండా మధ్య కాలికంగా నివేదికను ఇవ్వడానికి ఈ సూటబుల్ ప్రొవిజన్ ఆ యాక్ట్‌లో ఇన్‌కార్పొరేట్ చేయడం జరిగింది. ఎప్పుడైనా ఒకవేళ 'రెఫరెన్స్ ఇచ్చినట్లయితే ఓ కులం గురించి మధ్యకాలిక రిపోర్ట్ ఇవ్వడానికని చెప్పి పవర్స్ ఇవ్వడం జరిగిందని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, ఈ బిల్లుకు సంబంధించినంతవరకు కొన్ని వివరణలు అడిగారు గౌరవసభ్యులు శ్రీ కన్నా లక్ష్మీనారాయణగారు సభలో లేరు. నేను మాత్రం వివరణ ఇస్తాను. మేము 14 అంశాలను చేర్చామని చెప్పాము. వాటి పరిస్థితి ఏమిటి అని అడిగారు - దాని గురించి హైకోర్టులో హియరింగు అయింది. జడ్జిమెంటు రిజర్వులో ఉంది, కనుక వివరాలు

చెప్పను. పుట్టుస్వామి కమిషన్ గురించి అడిగారు.. పుటుస్వామి కమిషన్ వారు ఇప్పుడు ర్యాండం సర్వే చేశారు. మొన్న 17, 18 తేదీలలో డిస్ట్రిక్ కో–ఆర్డినేటర్సును ఏర్పాటు చేశారు. వాళ్లు రాష్ట్రం లోపల సర్వే చేయడం మొదలు పెడుతున్నారు. అదేవిధంగా లోధాస్ గురించి బాల్‌రెడ్డిగారు అడిగారు. పుట్టుస్వామి కమిషన్‌కు 65 కులాల వాళ్ళు అప్లై చేసినారు. లోధాస్ కూడ ఉన్నారు. కమిషన్ రిపోర్టు రాగానే గవర్నమెంటు పరిశీలన చేసి దానిమీద చర్య తీసుకోవడం జరుగుతుంది. మిగతా విషయాలు కొన్ని డెవలప్‌మెంటునకు సంబంధించినవి. వాటిని గవర్నమెంటు తప్పకుండా పరిశీలన చేస్తుందని గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను.

అధ్యక్షా, 8 కులాలకు సంబంధించి ఇంటీరియం రిపోర్టు ఇవ్వమని గతంలో ఉన్న ప్రభుత్వం అడిగింది. దానిమీద ఇంటీరియం రిపోర్టు ఇవ్వలేదు.

Mr. Speaker:- Now the question is:

''That the Andhra Pradesh Commission for Backward Classes (Amendment) Bill, 1995 be taken into consideration''.

(Pause)

The motion was adopted and the Bill was considered.

◆◆◆

# ప్రశ్నలు - సమాధానాలు

**30 మార్చి, 1995**

**ప్రశ్న: మద్య నిషేధం విధింపు తర్వాత యానాం నుంచి కాకినాడ, చుట్టుపక్కల గ్రామాలకు మద్యం సరఫరా అయ్యే ప్రమాదం ఎక్కువైందా? నివారించుటకు ప్రభుత్వం తీసుకొన్న చర్యలేమి?**

అధ్యక్షా, యానాం నుంచి ఇతర ప్రాంతాలకు కొందరు వ్యక్తులు మద్యాన్ని రవాణా చేయడం, అక్కడికి త్రాగడానికి వెళ్లడం జరుగుతున్నది వాస్తవమే. అది చిన్న ప్రాంతమని మీకు తెలుసు. ఈ ఇబ్బందిని దృష్టిలో పెట్టుకొని డిపార్ట్‌మెంట్ పరంగా నీలపల్లెలో, సుంకరపాలెంలో, వెదుర్లంకలో, ఇంజరలో నాలుగు చెక్‌పోస్టులు పెట్టడం, అదే విధంగా రెండు బోట్ స్క్వాడ్‌లను కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఆ సిబ్బంది 24 గంటలూ అక్కడ ఉండి వచ్చిపోయే వాహనాలను తనిఖీ చేయడం జరుగుతోంది. అట్లాగే గౌరవసభ్యులు చెప్పినట్టు 14-3-95న ఎక్సయిజ్ సిబ్బంది ముగ్గురు కానిస్టేబుళ్లు, ఒక క్లర్క్ వారి జీపులో రెండు బాటిల్స్‌ను తీసుకొనివస్తున్న సందర్భంలో చెక్ పోస్టులో వారిని పట్టుకోవడం, అరెస్టు చేసి కేసు వారిని సస్పెండ్ చేయడం కూడా జరిగింది.

**3 ఏప్రిల్, 1995**

**ప్రశ్న: బార్లు మరియు మద్యం దుకాణాలలోని కార్మికులకు పునరావాసం కల్పించడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏవి?**

సంపూర్ణ మద్య నిషేధం ప్రవేశపెట్టిన తరువాత కొంతమంది ఉపాధి కోల్పోయిన విషయం వాస్తవమే. అయితే, ఈనాడు ఈ మద్య నిషేధం ప్రవేశపెట్టడం మూలంగా ప్రజలలో కొనుగోలు శక్తి పెరిగి ఇతర రంగాలలో కూడా ఉపాధి అవకాశాలు బాగా పెరుగుతాయి. తప్పనిసరిగా ఇంతకంటే ఎక్కువ మందికి ఎంప్లాయిమెంట్ అపర్చ్యునిటీ పెరుగుతుంది అనేది మా యొక్క ఉద్దేశం. అదే విధంగా గౌరవ సభ్యులు చెప్పినట్లుగా 'డి.ఆర్.డి.ఎ. కాని, ఇతర సంక్షేమ కార్యక్రమాలలో వారికి ప్రాధాన్యత ఇచ్చే విషయాన్ని తప్పనిసరిగా ప్రభుత్వం పరిశీలించి సంబంధిత కలెక్టర్లకు తెలియచేయడం జరుగుతుంది.

అధ్యక్షా, ప్రొహిబిషన్‌ను ఇంట్రడ్యూస్ చేసే నాటికి రాష్ట్రంలో 1,189 బార్లు, 5,292 వైన్ షాపులు ఉండేవి. వాటిల్లో పని చేసేవారంతా టెంపరరీగా రోజువారీ కూలీపై పనిచేసే కూలీలు. కాబట్టి వారికి సంబంధించిన కరెక్ట్ ఇన్‌ఫర్‌మేషన్ ప్రభుత్వం వద్ద లేదు. అదే విధంగా 32 డిస్టిలరీస్ ఉండేవి. అవి మూతపడడం వల్ల ఎంతమంది ఎఫెక్ట్ అయ్యారన్న సమాచారం ప్రభుత్వం వద్ద లేదు. ఇక ఎక్సయిజ్ డిపార్టుమెంట్‌కు సంబంధించినంత వరకూ ఈ వ్యాపారంలో ఉన్నవారు బ్యాంక్ గ్యారెంటీ ఇవ్వడం జరుగుతుండేది, బ్యాంక్ గ్యారెంటీ టర్మ్స్‌లో ఎక్సయిజ్ డ్యూటీకి సంబంధించిన అంశం మాత్రం ఉండేది కనుక వాటిని జప్తు చేసి కార్మికులకు డబ్బు ఇచ్చే ప్రశ్న ఉత్పన్నం కాదు. ఈనాడు చాలా బార్లు రెస్టారెంట్లుగా మారిపోయాయి, ఇదివరకు బార్లలో పని చేసిన కార్మికులంతా ఆ రెస్టారెంట్లులో పని చేస్తున్నారన్నది మాకు తెలిసిన సమాచారం. మిగిలిన వారి గురించి మా దగ్గర కరెక్ట్‌గా సమాచారం లేదు.

అధ్యక్షా, షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ యాక్టు క్రిందికి వచ్చే కార్మికులు ఎవరైతే ఉన్నారో వారికి, గౌరవ సభ్యులు చెప్పినట్లు డి.ఆర్.డి.ఏ. లాంటి స్కీమ్‌లో ప్రయారిటీ ఇవ్వవలసిందిగా కలెక్టర్లకు ఆదేశాలు ఇవ్వడం జరుగుతుంది.

ఇంతకు ముందే చెప్పాను. లేబర్ మంత్రిగారితో కూడా మాట్లాడి తప్పకుండా ఇనీషియేట్ తీసుకుంటాను.

హైదరాబాద్‌లోని ధూల్‌పేటలో చట్ట వ్యతిరేకమయిన కార్యకలాపాలు జరిగేవి. అయినా కానీ వారికి పునరావాసం కల్పించడానికి చట్టపరంగా హైదరాబాదు జిల్లా కలెక్టరుకు ఆల్‌రెడీ చెప్పడం జరిగింది. ఇనీషియేట్ తీసుకున్నారు. 419 కుటుంబాలను గుర్తించడం జరిగింది. వారికి త్వరలోనే ఫైనాన్షియల్ అసిస్టెన్స్ అందచేస్తాము. బి.సి. కమీషన్‌కు రిప్రజెంట్ చేశారు. తమను బి.సి.లుగా ట్రీట్ చెయ్యాలని అడిగారు. దీని విషయంలో మేము కూడా ఇంటిరమ్ రిపోర్టు ఇవ్వమని చెప్పాము. త్వరలోనే రిపోర్టు వస్తుంది. రాగానే ఆలోచిస్తాము.

ఇంతకుముందు చెప్పినట్లుగా లేబర్ డిపార్ట్‌మెంట్‌తో మాట్లాడి వారి విషయం కూడా ఆలోచిస్తాము.

వారు చెప్పినట్లుగా రంగారెడ్డి జిల్లాలో నానక్‌రామ్‌గూడ విషయం కూడా ధూల్‌పేట విషయంలో మాదిరిగా రంగారెడ్డి జిల్లా కలెక్టరును అడుగుతాము ఐడింటిఫై చెయ్యాలని, లేబర్ మినిష్టర్‌గారితో డిస్కస్ చేసి, ఆ కార్మికుల గురించి తప్పకుండా ఆలోచిస్తాము.

◆◆◆

# రెవెన్యూ శాఖ

ప్రభుత్వంలో అతికీలకమైనది రెవెన్యూశాఖ. అనేక సంవత్సరాలుగా సరైన రికార్డులు లేకుండా, అస్తవ్యస్థంగా ఉన్న రెవెన్యూ శాఖలో ప్రక్షాళన కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేసి అనేక సమస్యల్ని పరిష్కరించిన ఘనత ఆ శాఖను నిర్వహించిన శ్రీ టి. దేవేందర్ గౌడ్‌కు దక్కుతుంది. ముఖ్యంగా, అందుబాటులోకి వచ్చిన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవడానికి చొరవ చూపి.. రికార్డులన్నింటినీ కంప్యూటరీకరణ చేయించి. ఈ శాఖను పూర్తిగా ప్రజాప్రయోజకరంగా తీర్చిదిద్దడానికి కృషి చేశారు. ఫలితంగానే 'కార్డ్' వంటి ప్రాజెక్టుతో భూముల రిజిస్ట్రేషన్‌ల ప్రక్రియలో పూర్తిగా పారదర్శకత ఏర్పడింది. రెవెన్యూ శాఖకు సంబంధించి అసెంబ్లీలో ప్రతిపక్ష సభ్యులు.. సొంత పార్టీ నేతలు అడిగిన ప్రశ్నలకు సంతృప్తికరమైన సమాధానాలు ఇవ్వడం, వివిధ బిల్లులు రూపొందించి.. సమగ్ర చర్చ జరిపి వాటిని చట్టాలుగా తేవడం జరిగింది. ముఖ్యంగా, రెవెన్యూ శాఖను ప్రజలకు చేరువ చేసి ఫలితాలు అందించడానికి రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించి రెవెన్యూ సదస్సులను విజయవంతం చేశారు. రెవెన్యూ శాఖ మంత్రిగా శ్రీ టి. దేవేందర్ గౌడ్ తనదైన ముద్ర వేశారు.

# గ్రాంట్ల కొరకు అభ్యర్థన

**28 సెప్టెంబర్, 1996**

**అంశం: 1996-97 సంవత్సరమునకు బడ్జెట్ (గ్రాంట్ల కొరకు అభ్యర్థన) రెవెన్యూ మరియు సహాయపునరావాస శాఖ మంత్రి (శ్రీ టి. దేవేందర్ గౌడ్) ప్రసంగం**

అధ్యక్షా, Relief on account of natural calamities, administration of survey and statistics, revenue, district administration, stamps and duties and with your permission, ఇవన్నీ కూడా ఈ రోజు తీసుకోవడం జరిగింది. గౌరవ సభ్యులు మాట్లాడారు. మీకు తెలుసు. ఈనాడు ల్యాండుకు సంబంధించిన సమస్యలు రాష్ట్రంలో చాలా ఉన్నాయి. మన రాష్ట్రంలో ఎక్కువమంది అగ్రికల్చర్ మీద ఆధారపడి వున్నారు. ఏదైనా కొత్తగా తయారు చేయవచ్చును గానీ భూమి వంటి వాటిని మనం కొత్తగా తయారుచేయలేము. భూమిని సరైన విధంగా రిజర్వ్ చేసుకోవడం, ప్రజల అవసరాలకు తగినట్లు వినియోగించుకోవడం, వారికి సంబంధించిన హక్కులకు భంగం కలగకుండా, సమస్యలు లేకుండా చూస్తే మరి సమస్యలు ఉండవు. కాబట్టి వాటికి సంబంధించి భూమి ప్రాధాన్యత మరొకసారి చెప్పాల్సిన అవసరం లేదు. ఈ ప్రభుత్వం వచ్చేక ఎపుడూ ఈ భూ సమస్యలను పరిష్కరించడానికి చిత్తశుద్ధితో ప్రయత్నం చేస్తూనే ఉందని మనవి చేస్తున్నాను. ఈ ప్రభుత్వం వచ్చేక సుమారు 8 వేల ఎకరాల ఇళ్ళ పట్టాలు 2,63,000 మందికి ఇవ్వడం జరిగింది.

88,627 ఎకరాలు 57,600 మంది లబ్ధిదారులకు పంచాము. ల్యాండు రిఫామ్స్ వచ్చాయి. వచ్చేక మొత్తం రాష్ట్రంలో 7,44,158 డిక్లరేషన్ వస్తే, 5లక్షల 93 వేల ఎకరాలు మాత్రమే తీసుకోవడం, 5 లక్షల 23 వేలు పంచడం జరిగింది. లక్షా 50 వేల ఎకరాలు కోర్టుల్లో వివాదాలలో ఉన్నాయి. వీటన్నింటినీ పరిష్కరించుకోవడానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటోందని తెలియజేసుకుంటున్నాను. రెండు, మూడు సందర్భాలలో చెప్పాను. ప్రత్యేకమైన సమావేశాలు జరిపి అయినా సరే వివిధ రాజకీయ పార్టీల సూచనలు తీసుకున్నాక, స్పెషల్ కోర్టులు పెట్టడమా లేక ఏమి చర్యలు తీసుకుని భూ తగాదాలు కోర్టులలో వున్నవి పరిష్కరించవచ్చునో చూసి, వచ్చిన భూమిని పేద ప్రజలకు పంచాలని ప్రభుత్వం ఉద్దేశిస్తోంది. ఇక ఆర్ఓఆర్‌లు తీసుకుంటే ఈనాడు యిప్పటివరకూ ప్రభుత్వం వచ్చేక కొత్తగా డ్రైవ్ యివ్వడం, జిల్లాలలో రెవ్యూ చేయడం, 86 శాతం పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వడం జరిగింది. రైతాంగానికి, అందరికీ ఇవి చేరలేదన్న విమర్శను ప్రభుత్వం

దృష్టిలో వుంచుకుని ఫారం 17లో ఎక్నాలెడ్జిమెంట్ ఇచ్చిన దానిలో ఆ విధంగా గ్రౌండు చేయాలని చెప్పడం జరిగింది.

అతి త్వరలోనే నూటికి నూరుపాళ్ళు పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వడం జరుగుతుంది. వివిఓలు ఉన్నారు. వారికి సంబంధించినంతవరకూ జీతాలు పెంచాము. కొన్ని కోర్టు వ్యవహారాలవల్ల ఆగిపోయాయి. కోర్టుల నుంచి రాగానే వారి సమస్య కూడ పరిష్కరించాలని ప్రభుత్వం భావిస్తోంది. విలేజి సర్వెంట్స్ 50 వేలమంది వున్నారు. వారికి సంబంధించి నాన్ ఫైనాన్షియల్ కమిట్‌మెంట్ డిమాండ్స్ పెట్టారు. వాటిని కూడా పరిష్కరించాము. ఈనాడు స్టాంపు రిజిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ చాలా చక్కగా పనిచేస్తోంది. రూ. 400 కోట్లు టార్గెట్ పెట్టి రూ. 192 కోట్లు ఇప్పటికే సాధించాము. పేద ప్రజలు పన్నులు కట్టలేరని, ధనవంతులవద్ద పన్నుల రూపంలో తీసుకుని పేద ప్రజల సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాలని, స్టాంపులు మీద 1 శాతం మంది మాత్రమే ఇస్తారని కనుక భారం అయినప్పటికీ ఫరవాలేదని వీటిని డ్రైవ్ చేయడం జరిగింది. తరువాత మొత్తం సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులను కంప్యూటరైజ్ చేయాలనే ఉద్ధేశంతో ఉన్నాం. రూ. 14 కోట్లు ఖర్చు పెట్టి, 3వ ఫేజ్‌లో స్టేట్‌లో రిజిస్ట్రారు ఆఫీసులను కంప్యూటరైజ్ చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. రెవెన్యూ యాక్షన్ ప్లాన్ కూడా ప్రిపేరు చేసి, సంవత్సర కాలంలో వివిఓల నుంచి కలెక్టర్ల వరకూ ఏయే కార్యక్రమాలు సంవత్సర కాలంలో తీసుకోవాలి? ఏ నెలలో ఎప్పుడు తీసుకోవాలి? అనేది రూపొందించడం జరుగుతుంది. రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌లో ఏ డిపార్ట్‌మెంటూ చేయని కార్యక్రమాలు చేపట్టి, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా సమస్యలను పరిష్కరించే మార్గాలను అన్వేషించడం అవసరం. మొన్న 'ప్రజల వద్దకు పాలన' నిర్వహించిన సందర్భాలలో ప్రజానీకం వద్దకు ప్రభుత్వం పోయిన సందర్భాలలో రెవెన్యూ డిపార్ట్‌మెంట్ చాలా ప్రముఖ పాత్ర వహించింది. రాత్రనక పగలనక కష్టపడ్డారు ఉద్యోగులు.

వీరికి వచ్చిన పిటిషన్లు భూ సమస్యలకు సంబంధించినవి. వీటిని పరిష్కరించడంలో ఇతరుల కంటే మనం ముందున్నాం. కొత్త కొత్త సమస్యలు వచ్చినపుడు వారంతట వారే పరిష్కరించుకునేటట్లు యాక్షన్ కూడా ప్రిపేరు చేశాం. ఈనాడు సర్వే ప్రాబ్లమ్స్ కూడా ఉన్నాయి. సర్వేలు చేయాలి. రాష్ట్ర వ్యాప్తంగా ఎప్పుడో తీసుకున్నాం. మళ్ళీ జరగలేదు. ప్రభుత్వం ఆలోచిస్తోంది. మొత్తం రాష్ట్రానికి ఒకసారి సర్వేచేస్తే బాగుంటుందనే ఉద్ధేశంలో ఉంది. దురదృష్టం ఏమిటంటే చాలామటుకు ఈనాడు బౌండరీలు లేవు. సమస్యలున్నాయి. ఇబ్బందులు వస్తున్నాయి. ఎవరి ల్యాండు ఏ సర్వే నెంబరులో వున్నది వంటి సమస్యలు తెలంగాణాలో ప్రబలంగా ఉన్నాయి. వీటిని పరిష్కరించాలని ప్రభుత్వం భావిస్తోంది. ల్యాండు ప్రొటెక్షన్ కూడా ప్రతిరోజూ అసెంబ్లీలో చర్చకు వస్తోంది. కబ్జాల గురించి వస్తోంది. ల్యాండు ఖరీదు విపరీతంగా పెరిగిపోవడంతో కబ్జాదారులు పెరిగిపోయి, కొత్త కొత్త డాక్యుమెంట్స్ పుట్టిస్తున్నారు. ముఖ్యంగా హైదరాబాద్ సిటీలో స్క్వాడ్ యిచ్చినట్లే, రంగారెడ్డి జిల్లాలో కూడా

స్క్వాడ్ ఇచ్చి ల్యాండును ప్రొటెక్టు చేయాలని, సరౌండింగ్స్‌లో ట్యాంకులను రిజర్వు చేసుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది. సబ్జెక్టు చాలా పెద్దది. మీరు ఇచ్చిన సలహాలకు ధన్యవాదాలు తెలుపుకుంటూ, మీరిచ్చిన కట్ మోషన్స్‌ను విత్ డ్రా చేసుకోవాల్సిందిగా కోరుతూ, ఈ డిమాండ్‌ను పాస్ చేయాలని కోరుతున్నాను.

**16 ఏప్రిల్, 1998**

## అంశం: 1998-99 వార్షిక ఆదాయ వ్యయ పట్టిక: గ్రాంట్ల కొరకు అభ్యర్థన రెవెన్యూమంత్రి (శ్రీ టి. దేవేందర్ గౌడ్) ప్రసంగం

**గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు కూడా అంచెలంచెలుగా వున్న శాఖ రెవెన్యూ శాఖ. అయితే ఈ శాఖకు సంబంధించినంత వరకూ అనేక సమస్యలు కూడా ఉన్నాయి.**

అధ్యక్షా, రెవెన్యూ డిమాండ్‌పైన చాలా మంది గౌరవ సభ్యులు మాట్లాడారు. వారు అనేక సూచనలు చేశారు. కొంతమంది ప్రజా సమస్యలపైన యంత్రాంగపు తీరుపై కొన్ని విమర్శలు చేశారు. మీ అందరికీ తెలుసు. రెవెన్యూ శాఖ ప్రజలతో చాలా సన్నిహితంగా ఉండే శాఖ. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు కూడా అంచెలంచెలుగా వున్న శాఖ రెవెన్యూ శాఖ. అయితే ఈ శాఖకు సంబంధించినంతవరకూ అనేక సమస్యలు కూడా ఉన్నాయి. అనేక సమస్యలపై ప్రజలు ఈ శాఖ దగ్గరకు వస్తుంటారు. భూమికి సంబంధించిన సమస్యలే కాకుండా పరిపాలనలో వస్తున్న అనేక మార్పులలో ప్రభుత్వపరంగా ఏదైనా ఒక కార్యక్రమం చేపట్టినప్పుడు - ఆ కార్యక్రమం ఏ శాఖ పరిధిలోకి రానప్పుడు సహజంగా ఆ కార్యక్రమాన్ని రెవెన్యూ శాఖకు అప్పగించడం ఒక సాంప్రదాయంగా వస్తున్న విషయం మనందరం చూశాం. ఈ శాఖకు స్పెసిఫిక్‌గా కొన్ని బాధ్యతలు వుండడమే కాకుండా అనేక సందర్భాలలో ఈ శాఖ ఇతర బాధ్యతల్నికూడా నిర్వహిస్తుంటుంది.

అదేవిధంగా గ్రామ స్థాయినుంచి ప్రజలతో సంబంధాలు ఉండడం మూలంగా ప్రజలు కూడా అనేక సమస్యల పరిష్కారానికి రెవెన్యూ అధికారుల వద్దకు రావడం, ఆ అధికారులు సాధ్యమైనంతవరకూ సమస్యల పరిష్కారానికి ప్రయత్నాలు చేయడం జరుగుతోంది. అయితే అక్కడక్కడా ప్రజలకు కొన్ని ఇబ్బందులు కూడా వచ్చాయని గౌరవ సభ్యులు చెప్పిన దానిని నేను అంగీకరిస్తున్నాను. రెవెన్యూ శాఖలో అసలు సమస్యలే లేవు. అన్ని సమస్యలూ పరిష్కరించబడ్డాయని నేను చెప్పడం లేదు. చాలా సమస్యలు ఉన్నాయి.

వాటిని చట్ట పరిధిలో పరిష్కరించాలి. మీకు తెలుసు, రెవెన్యూ శాఖకు, సంబంధించి 138 చట్టాలు ఉన్నాయి. ఇంత పెద్ద సంఖ్యలో ఏ శాఖలోనూ చట్టాలు లేవు. అనేక చట్టాలతో కూడుకొన్న ఈ శాఖలో, అనేక సమస్యలు ఉన్న ఈ శాఖలో సహజంగానే కొన్ని ఇబ్బందులు కూడా వస్తుంటాయి. కాబట్టి ఈ చట్టాలను సరళతరం చేయాలనీ, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలనీ, అన్నింటికంటే ఎక్కువగా ప్రజలకు ఈ శాఖే జవాబుదారీ కాబట్టి ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత అనేక కార్యక్రమాలను చేపట్టి ముందుకు పోతున్న విషయం మీరు చూస్తున్నారు. దీనిలో అడ్మినిస్ట్రేటివ్ రిఫామ్స్ తీసుకు వస్తున్నాం.

అదేవిధంగా అధికార వికేంద్రీకరణను తీసుకువస్తున్నాం. చాలావరకు చేశాం కూడా. ఈ విధంగా అనేక మార్పులు తీసుకురావడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తోందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. మా ప్రభుత్వం వచ్చాక గత రెండు సంవత్సరాల కాలంలో 1 లక్షా 12 వేల 605 ఎకరాల భూమిని 71,925 మంది పేద లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగిందని తెలియజేస్తున్నాను. అదేవిధంగా 8,346 ఎకరాల ప్రభుత్వ భూమిని 2,64,460 మంది లబ్ధిదారులకు హౌజ్ సైట్స్ పట్టాలు ఇచ్చాం. ఈ సంవత్సరం అంటే 1996–98లో 9,805 ఎకరాల ప్రభుత్వ భూమిని 6,206 మంది బెనిఫిషరీస్‌కు ఇళ్ల పట్టాల క్రింద పంచిపెట్టడం జరిగింది. అదేవిధంగా రికార్డ్ ఆఫ్ రైట్స్ చేశాం. పాసు పుస్తకాల పంపిణీ అనేక సంవత్సరాలుగా కొనసాగుతున్నది. అయినా సరే అక్కడక్కడా రైతాంగానికి పాసు పుస్తకాలు ఇంకా అందలేదనే విమర్శ ప్రతి జిల్లా నుంచీ వస్తున్నది. గత సంవత్సరం కాలంనుంచీ ప్రత్యేకంగా ఈ విషయంలో శ్రద్ధ తీసుకొని 89 లక్షల 1091 పాసు పుస్తకాలను ఇవ్వడం జరిగింది. అదేవిధంగా 85 లక్షల మందికి ఇంతవరకూ టైటిల్ డీడ్స్ కూడా ఇచ్చామని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

గత సంవత్సర కాలంనుంచీ ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టి ఇవన్నీ ఇవ్వడం జరుగుతోందని తెలియజేస్తున్నాను. అదేవిధంగా ఫ్రీడం ఫైటర్స్ పెన్షన్ల విషయానికి వస్తే, పెన్షన్ మొత్తాన్ని పెంచాలని గౌరవ సభ్యులు అడిగారు. స్వాతంత్ర్య స్వర్ణోత్సవాల సందర్భంగా పెన్షన్‌ను వెయ్యి రూపాయలకు పెంచామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అదేవిధంగా అనేక సంవత్సరాలుగా వున్న పెండెన్సీని క్లియర్ చేసుకొంటూ రావడం జరిగిందని కూడా మనవి చేస్తున్నాను. ఇక మా ప్రభుత్వం వచ్చిన తరువాత రాష్ట్రంలో ఎన్నడులేని విధంగా ప్రజల వద్దకు పాలన కార్యక్రమాన్ని చేపట్టాం. అయితే ఆ సందర్భంలో ఆర్థికపరమైన భారం పడని సమస్యలు 44 శాతం రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించినవే రావడం జరిగింది. ఇది చాలా ఆందోళన కలిగించే విషయంగా మేము పరిగణించాం. ముఖ్యంగా నిరుపేదలు, అట్టడుగు వర్గాలకు సంబంధించిన ప్రజల సమస్యలే ఈ సదస్సులలో ప్రభుత్వ దృష్టికి వచ్చాయని మీ ద్వారా తెలియజేస్తున్నాను. మన అనుభవాన్ని బట్టి తెలుస్తున్నది ఏమిటంటే డబ్బు వున్నవారు, పలుకుబడి వున్నవారు ఏదో రకంగా వారి సమస్యల్ని

పరిష్కరించుకొంటున్నారు. ఈ వ్యవస్థ ఆ విధంగా ఉంది. కాని నిరుపేదలు, నిరక్షరాస్యులు వారి సమస్యల్ని పరిష్కరించుకోలేని పరిస్థితి ఉంది. వారికి సంబంధించిన అనేక సమస్యలపై మనకు అప్లికేషన్స్ వస్తుంటాయి. మంత్రులుగాని, శాసన సభ్యులుగాని, ఎం.పి.లు గాని గ్రామ సీమలకు వెళ్లినప్పుడు వారికి ప్రతివారూ ఏదో సమస్యలపై అప్లికేషన్స్ ఇస్తూనే వుంటారు.

ఈ రకంగా అనేక సమస్యలు పరిష్కారం కాకుండా ఉండడం ఆందోళన కలిగించే విషయం. అందువల్ల వారి సమస్యలకు ఏదోరకంగా పరిష్కార మార్గాన్ని కనుక్కోవాలన్న ఉద్దేశంతో, ముఖ్యంగా రెవెన్యూకు సంబంధించిన సమస్యల్ని పరిష్కారం చేయాలన్న ఉద్దేశంతో రాష్ట్ర వ్యాప్తంగా ఈ ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరిగింది. దేశంలో ఎక్కడా జరగని విధంగా మన రాష్ట్రంలో రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరిగింది. 28,938 రెవెన్యూ గ్రామాలకు అధికార యంత్రాంగం వెళ్లి ప్రజల సమస్యల్ని తెలుసుకొని వాటిని పరిష్కరించే మొట్టమొదటి ప్రయత్నం ఈ ప్రభుత్వమే చేసింది. ఆ రకంగా అధికారులు గ్రామాలకు వెళ్లి సమస్యల్ని పరిష్కరించడం జరిగిందని మనవి చేస్తున్నాను. ఇకపోతే అన్ రిజిస్టర్డ్ సేల్‌డీడ్స్ విషయానికి వస్తే 15,780 అన్ రిజిష్టర్ సేల్ డీడ్స్‌ను రెగ్యులరైజ్ చేయడం జరిగింది. సదస్సులలో వచ్చిన మ్యుటేషన్ కేసులలో 47,419 కేసులను పరిష్కరించడం జరిగింది. 6,140 ఎకరాల వ్యవసాయ భూమిని రెవెన్యూ సదస్సుల సందర్భంలో పేదలకు ఎసైన్ చేయడం జరిగింది. అదేవిధంగా గతంలో పట్టాదారు పాసు పుస్తకాలు ఇవ్వకుండా మిగిలిపోయిన వారికి 1,35,498 మందికి పాసు పుస్తకాలు ఇవ్వడం జరిగింది. మీకు తెలుసు, ఈనాడు ప్రతి ఒక్క విషయానికీ కాస్ట్ సర్టిఫికేట్ ఎంతో అవసరం. అందువల్ల ప్రజలంతా కాస్ట్ సర్టిఫికేట్లకోసం రెవెన్యూ చుట్టూ తిరుగుతుంటారు.

అందువల్ల ఒకేసారి పర్మినెంట్ కాస్ట్ సర్టిఫికేట్స్‌ను రెవెన్యూ సదస్సుల సందర్భంగా 43,140 మందికి ఇవ్వడం జరిగిందని మీ ద్వారా తెలియజేస్తున్నాను. అదేవిధంగా 81 వేల మందికి విడో పెన్షన్లను మంజూరు చేయడం జరిగింది. ఈ అనుభవాలను దృష్టిలో పెట్టుకొని పేద ప్రజలంతా ఈ సదస్సులను ఆహ్వానించారు. వారు ఈ విధమైన సదస్సులు జరగాలని కోరుకొంటున్నారు. ఈ సదస్సులు జరిగిన తరువాత మేము ఉన్నతాధికారులతో కంటిన్యూస్‌గా మీటింగ్స్ పెట్టాం. ప్రతి సంవత్సరం రెండు దఫాలుగా రెవెన్యూ సదస్సుల్ని ఏర్పాటుచేస్తే ప్రజల సమస్యలు పరిష్కారమౌతాయి. ఈ సదస్సులు పేద ప్రజానీకానికి ఉపయోగపడతాయన్న ఉద్ధేశంతో ప్రతి సంవత్సరం రెండు దఫాలుగా రెవెన్యూ సదస్సులను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకొందని ఈ సందర్భంగా మీకు తెలియజేస్తున్నాను. ఇక విలేజ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్స్ విషయం గౌరవ సభ్యులు పేర్కొన్నారు. వారు హంగర్ స్ట్రయిక్ చేస్తున్నారని కూడా చెప్పారు. రాష్ట్రంలో 14,802 మంది వి.ఎ.ఓ.లు వుంటే గత ప్రభుత్వం వున్నప్పుడు కేవలం 50 రూపాయలు, 100 రూపాయల చొప్పున గౌరవ వేతనాన్ని పెంచారు తప్పితే మేము ఇప్పుడు పెంచినంతగా పెంచలేదు. మేము ఇప్పుడు 1250

రూపాయల చొప్పున గౌరవ వేతనాన్ని ఇస్తున్నామని మనవి చేస్తున్నాను. గతంలో 600 రూపాయలు ఉన్న దానిని ప్రభుత్వంపై అదనంగా 18 కోట్ల రూపాయల మేరకు భారం పడినప్పటికీ గౌరవ వేతనాన్ని 1250 రూపాయలకు పెంచడం జరిగిందని మనవి చేస్తున్నాను. ఇక గౌరవ సభ్యులు మిగతా సమస్యల్ని కూడా ప్రభుత్వ దృష్టికి తెచ్చారు.

వాటిని ప్రభుత్వం పరిష్కరించే ప్రయత్నం చేస్తుందని మనవి చేస్తున్నాను. ఇకపోతే మరో విషయం ఏమిటంటే, ట్రైబల్ ఏరియాలలో ట్రైబల్స్‌ను మాత్రమే వి.ఎ.ఓ.లుగా నియమించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీచేయడం జరిగింది. ఆ పద్ధతిలోనే నియామకాలు జరుగుతాయి. గిరిజన ప్రాంతాలలో గిరిజనులనే వి.ఎ.ఓ.లుగా నియమించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకొని కలెక్టర్లకు ఆ రకంగా ఆదేశాలు ఇచ్చామని కూడా మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అదే విధంగా విలేజ్ సర్వెంట్స్ సమస్యలు వున్నాయి. రాఘవరెడ్డి గారు ఉన్నారు. అనేక సందర్భాలలో వారు ఈ సమస్యలను ప్రస్తావించారు. చాలావరకు పరిష్కారం చేశాము. రెండు సమస్యలు ఇప్పటికీ వున్నాయి. వాటి విషయం ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్‌లో ఉంది. అవి కూడా పరిష్కారం చేసే ప్రయత్నం చేసే ప్రయత్నం చేస్తాము. ఎడ్యుకేటెడ్ పీపుల్ వున్నారు. వారిని వి.ఎ.ఓ.లుగా తీసుకుంటే బాగుంటుందని చెప్పడం జరిగింది. అది కూడా ప్రయత్నం చేస్తున్నాము. కొన్ని జిల్లాలలో ఆల్‌రెడీ కలెక్టర్స్‌కు చెప్పాము. ఎలిజిబుల్ పీపుల్‌ని తీసుకునేందుకు చర్యలు తీసుకోమని చెప్పడం జరిగింది. ఇవి కాకుండా ఈనాడు రెవెన్యూ బిల్డింగ్స్ ఉన్నాయి.

> **గిరిజన ప్రాంతాలలో గిరిజనులనే వి.ఎ.ఓ.లుగా నియమించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకొని కలెక్టర్లకు ఆ రకంగా ఆదేశాలు ఇచ్చాము.**

కలెక్టరేట్, ఎం.ఆర్.ఓ. ఆఫీసులు, ఆర్.డి.ఓ.ఆఫీసులు కొన్నిటికి పర్మనెంట్ బిల్డింగ్స్ లేవు. అన్ని ఆఫీసులు ఒకేచోట ఉంటే, పేద ప్రజలకు ఉపయోగంగా ఉంటుంది. దూరప్రాంతాలనుంచి వస్తారు కనుక ఒకేచోట కావలసిన పనులు చేసుకుంటారని, కలెక్టరేట్, అన్ని ఆఫీసులు ఒకేచోట పెట్టాలని ఉంది. బిల్డింగ్స్ తక్కువగా ఉన్న చోట, పక్కా బిల్డింగ్స్ లేని చోట, భవనాలు కట్టడానికి చర్యలు తీసుకుంటాము. కరీంనగర్, నల్గొండ, చిత్తూరు, నిజామాబాదు, మహబూబ్‌నగర్ జిల్లాలలో భవనాల కోసం పర్మిషన్ ఇచ్చాము. మిగతా జిల్లాలలో ఎక్కువ స్థలం ఉండి, భవనాలు లేకపోతే కట్టడానికి పర్మిషన్ ఇస్తున్నాము. ఒకేచోట కాంప్లెక్స్‌గా ఉంటే, కమ్యూనికేషన్ సిస్టమ్‌ను ఒకే విధంగా పెట్టడానికి అవకాశం ఉంటుంది. ఆ రకంగా చెయ్యాలని భావించి, ఎం.ఆర్.ఓ. ఆఫీసులు 75% ఆ విధంగా చేశాము. మిగతావి కూడా చేస్తాము. తగిన విధంగా నిధులు ఇచ్చి, కంప్లీట్ చెయ్యాలని ప్రభుత్వం భావిస్తోంది. రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌లో రిజిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ ప్రముఖమైనది.

1994–95లో రూ. 400 కోట్లు వచ్చేది, ఇప్పుడు రూ. 610 కోట్లు ప్రభుత్వానికి ఆదాయం తీసుకువచ్చింది. 610 కోట్లు ప్రభుత్వానికి ఆదాయం వచ్చిన విషయాన్ని ఈనాడు తెలియజేస్తున్నాను. మొట్టమొదటిసారిగా మొత్తం భారతదేశంలోనే ఈ డిపార్ట్‌మెంట్‌ను మొత్తం కంప్యూటరైజ్డ్ పద్ధతిలో చేయడం జరుగుతోంది. 247 సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీసులకు సంబంధించి కంప్యూటరైజేషన్ చేస్తున్నాము. మరొక 212 సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీసులు, 600 డి.ఆర్ ఆఫీసులు, రెండు కమీషనరేట్‌లు, 25 అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసులను కంప్యూటరైజ్డ్ చేస్తున్నాము. దీనివల్ల ఎవరయినా తీన్‌కం సర్టిఫికేట్ కోసం వెళితే గతంలో వారం రోజులు పట్టే సమయం ఇపుడు 5 నిమిషాలే పడుతుంది. 5 నిమిషాలలో సర్టిఫికేట్‌ను పొందవచ్చును. రిజిస్ట్రేషన్ పని కూడా ఒక గంటలో పూర్తి అయి, డాక్యుమెంట్ కూడా ఇవ్వడం జరుగుతుంది. ఆగస్టు 15 తేదీలోగా 212 సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీసులను టోటల్‌గా కంప్యూటరైజ్డ్ చేయడం జరుగుతుంది. భారత దేశంలోనే మొదటి డిపార్ట్‌మెంట్‌గా ఉంటుంది. కంప్యూటరైజేషన్ లాభాలను సామాన్య ప్రజలకు అందించడానికి మా డిపార్ట్‌మెంట్‌పరంగా ప్రయత్నం చెయ్యబోతున్నాము. సంబంధిత ఏర్పాట్లను పూర్తి చెయ్యడం జరుగుతుంది. కంప్యూటర్స్‌కు సంబంధించి బయట నుండి కాకుండా, డిపార్ట్‌మెంట్‌లో గల వారికే శిక్షణ ఇచ్చి, వారే మెయిన్‌టెయిన్ చేసే విధంగా ప్రయత్నం చేస్తున్నాము. వారికి శిక్షణ కంటిన్యూ చెయ్యడం జరుగుతోంది.

సైక్లోన్ విషయం చూస్తే, దురదృష్టవశాత్తూ గత సంవత్సరంలో అయిదుసార్లు తుఫానుతో బాధపడ్డాము. అపారంగా ఆస్థి నష్టం, ప్రాణ నష్టం జరిగింది. గౌరవ సభ్యులు సైక్లోన్ రిలీఫ్ కార్యక్రమాలలో ఎంతగానో సహకరించి, పాలుపంచుకున్నారు. డిపార్ట్‌మెంట్ కూడా చాలా బాగా రేయి పగలూ కష్టపడి, ప్రజలకు సహకరించారు. వారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నాను. 1030 కి.మీ. మనకు కోస్టల్ లైన్ ఉంది. ఇంత పెద్ద సముద్రతీరం ఉండడంవల్ల రొటీన్‌గా సైక్లోన్స్ వస్తున్నాయి. తుఫాన్ల తీవ్రత తగ్గేట్లుగా చాలా వరకూ ఏర్పాట్లు చేశాము. సైక్లోన్ వార్నింగ్ సిస్టమ్ మోడ్రనైజ్ చెయ్యడం, డ్యామేజెస్‌ను రిపేర్ చెయ్యడం జరుగుతోంది. గతంలో రూ. 131 కోట్లు ఫండ్‌లో ఖర్చు చేశాము. ఈసారి రూ. 137 కోట్లు సైక్లోన్ రిలీఫ్ కోసం ప్రొవిజన్ పెట్టాము.

కరువు విషయానికి వస్తే, 872 మండలాలను కరువు మండలాలుగా డిక్లేర్ చేశాము. రూ. 42 కోట్లు డ్రింకింగ్ వాటర్‌కు, రూరల్ వాటర్ సప్లయ్‌కి రూ. 26 కోట్లు, అర్బన్ ఏరియాలలో రూ. 16 కోట్లు ఇచ్చాము. క్రాప్ డ్యామేజికి రూ.40 కోట్లు రైతాంగానికి ఇచ్చాము. అగ్రికల్చర్ లోన్స్ రూ. 308 కోట్లవరకూ రీషెడ్యూల్ చేశాము. ఈ విధంగా పకడ్బందీగా ఎన్నో కార్యక్రమాలను వీలయినంతవరకూ చేపట్టడం జరుగుతోంది.

అడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్స్ విషయానికి వస్తే డిపార్ట్‌మెంట్స్‌లో రిఫార్మ్స్ ఎంతవరకూ

తేలగమో, ప్రజలకు సన్నిహితంగా ఉండేట్లు చెయ్యగలమో అంతవరకూ డిపార్ట్‌మెంట్స్‌లో పెద్దగా మార్పులు ఉండవనే ఉద్దేశ్యంతో రిఫార్మ్స్‌ను ప్రవేశపెట్టాము. కలెక్టర్స్ అనేక కమిటీలలో ఛైర్మెన్లుగా ఉన్నారు. దానివల్ల పని భారం పెరిగి చాలా బాధపడుతున్నారనేది చర్చలో వచ్చింది. దానికి గాను ఒక కమిటీ వేశాము. ఆఫీసర్స్ కమిటీ అది. అడ్మినిస్ట్రేటివ్ క్యాబినెట్ సబ్ కమిటీ ఏర్పడింది. అధికారాన్ని కలెక్టర్స్‌కే కాక జాయింట్ కలెక్టర్, ఆర్.డి.ఓ. క్రింది స్థాయిలో ఎం.ఆర్.ఓ. వరకూ ఉండేట్లు రిఫార్మ్స్ తెచ్చాము. ఈ అంశం క్యాబినెట్ మీటింగులో ఉంది. అది తొందరలోనే ప్రజల ముందుకు తెస్తాము.

ఎక్‌నాలెడ్జిమెంట్ సిస్టమ్ ప్రవేశపెడుతున్నాం: రెవిన్యూ ఆఫీసుకు వెడితే, ఎన్ని రోజులలో సమస్య పరిష్కారం చెయ్యాలనేది బోర్డు పెడుతున్నాము. ఏ ఆర్.డి.ఓ. ఆఫీసుకో వెళ్లి ఏదైనా అప్లికేషన్ ఇస్తే, ఎన్ని రోజులలో పరిష్కారం చెయ్యాలి అనేది కంపల్సరీగా రశీదు ఇవ్వాలని ఆర్డర్స్ ఇచ్చాము. దాని ప్రకారం అప్లికేషన్ పెట్టుకున్న వారికి తమ సమస్య ఎన్ని రోజులలో పరిష్కరించబడుతుందో తెలుసుకునే హక్కు ఇవ్వడం జరుగుతుంది. 138 చట్టాలను పరిశీలించి, వాటిలో మార్పు తేవడానికి ఒక సబ్ కమిటీ వేశాము. సుబ్రహ్మణ్యం కమిటీని మరో ముగ్గురితో వేశాము. తొందరలోనే చట్టాలను మార్చి, సమగ్ర చట్టాలు తేవడానికి శాసన సభ ముందుకు వస్తాము. ట్యాంక్ బెడ్స్ –శిఖం భూముల మీద చట్టం చేస్తున్నాము. రిజిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్‌లో ఏ ల్యాండ్ అయినా రిజిస్ట్రేషన్ చెయ్యడానికి అవకాశం ఉంది. ఆ విధంగా కాకుండా, పర్టిక్యులర్ ల్యాండ్స్ రిజిస్టర్ చెయ్యరాదనే చట్టం ఈ శాసనసభలో చేస్తున్నాము. దానివల్ల అవకతవకలను ఆపేందుకు అవకాశం ఏర్పడుతుంది. గౌరవ సభ్యులు చాలా విషయాలు అడిగారు. మీరు సమయం ఇస్తే ప్రతి సభ్యుడికీ సమాధానం చెబుతాను. లేదా క్లారిఫికేషన్ అడగమనండి. చెబుతాను.

మేడం స్పీకర్, చాలా మంది గౌరవ సభ్యులు అనేక విషయాలపైన, ముఖ్యంగా సుబ్బరాజుగారు, మాట్లాడుతూ వివరాలు అడిగారు. మేడం నేను ఆన్సర్ ఇచ్చిన తరువాత చాలా వరకు క్లారిఫికేషన్లకు సమాధానాలు వస్తాయి. తరువాత ఇంకేమయినా ఉంటే చెబుతాను. సుబ్బరాజుగారు అర్బన్ ఏరియాలలో పట్టాల గురించి ఎసైయిన్‌మెంట్ కమిటీల గురించి అడిగారు. ప్రొటోకాల్, ఎంఆర్‌ఓల గురించి కూడా అడిగారు. ఎసయిన్‌మెంట్ కమిటీలు రూరల్ ఏరియాలలో వున్నాయి గానీ అర్బన్ ఏరియాలలో లేవు. అర్బన్ ఏరియాలలో పట్టా సర్టిఫికెట్ల గురించి చాలా చిక్కులు వుంటాయి. అనవసరపు కాంట్రవర్సీ అవుతుందని గవర్నమెంట్ ఆలోచన చేసిన తరువాత ఈ నిర్ణయం తీసుకొన్నది. ప్రొటోకాల్‌కు సంబంధించి కొంతమంది స్టాఫ్‌ను పెంచాలని అనుకొన్నాము. ముఖ్యంగా విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి వంటి విఐపిలు వచ్చే ప్రాంతాలలో రెగ్యులర్ ఎంఆర్‌ఓలకు ఇబ్బంది కాబట్టి కొంతమంది స్టాఫ్‌ను పెంచాలనే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉందని తెలియజేస్తున్నాను. ఫైర్ యాక్సిడెంట్స్ కాంపెన్సేషన్ కూడా పెంచాలని కోరారు. దానికి కొన్ని

గైడ్‌లైన్స్ ఉన్నాయి. దాని ప్రకారం ఇవ్వడం జరుగుతోంది. పత్తిరైతుల విషయంలో గానీ మిగతా విషయాలలో గానీ కొన్ని సందర్భాలలో ఇన్స్యూరెన్స్ ఇప్పించాము. దీని విషయం కూడా ఆలోచిస్తాము. గౌరవనీయులు రాఘవరెడ్డిగారు బంజరుభూములు పేదలకు పంచుతారా అని అడిగారు. చాలా వరకు బంజరు భూములు పంచడం జరిగింది. చాలావరకు బంజరు భూములు పంచాము.

మిగతా వాటిని 6 నెలల్లోగా ఎక్కడవున్నా ఖచ్చితంగా పంచడానికి ప్రయత్నం చేస్తాము, లాస్ట్ టైం 50 వేల ఎకరాలకు పైగా పంచినట్లు రికార్డులు వచ్చాయి. ఎసైన్‌మెంట్ కమిటీలకు గౌరవ సభ్యులే అధ్యక్షులు కనుక వారు ఏర్పాటు చేయాలి. ఆర్‌డిఓలు కన్‌వీనర్‌గా ఉంటారు తప్ప ఛైర్మెన్‌గా గౌరవ శాసన సభ్యులు ఉంటారు. కనుక కమిటీ ఏర్పాటు చేసి వారి పరిధిలోని ప్రభుత్వ భూములను ఐడెంటిఫై చేయండి. దాని ప్రకారం ఎసయిన్‌మెంట్ కమిటీ మీటింగ్ పెట్టుకొని భూములు పంచితే బాగుంటుందని గౌరవ శాసన సభ్యులను కోరుతున్నాను. దీనివలన చాలా మంది పేద ప్రజానీకానికి లాభం కలుగుతుంది. పాస్ పుస్తకాలు పేదలకు ఇస్తారా? అని అడిగారు.

మా రికార్డుల ప్రకారం ఎలిజిబుల్ పీపుల్‌కు ఇచ్చామని అధికారులు చెబుతున్నారు. వెరిఫై చెసినప్పుడు ఇంకా ఇవ్వాలని తేలింది. పాస్‌బుక్స్ లేవని జిల్లా కలెక్టర్లు చెబుతున్నారు. అవి ప్రింట్ చేసుకొని జిల్లా స్థాయిలో ఎలిజిబుల్ ఉన్నవారికి ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చాము. ఆ విధంగా ఆ కార్యక్రమం కొనసాగిస్తారు. ఈనాం ల్యాండ్ విషయం మీరు చూస్తున్నారు. గత 2 సంవత్సరాలలో ఈనాం ల్యాండ్స్ 50 వేల ఎకరాల వరకు పట్టాలు ఇచ్చాము. మీ ద్వారా శాసన సభ్యులకు వాగ్దానం చేస్తున్నాను. ఖచ్చితంగా 6 నెలల్లోగా ఈనాం భూములు పూర్తి చేయాలి. ఆర్డీఓలు వారి పరిధిలోని భూములు సెటిల్ చేయకపోతే వారి జవాబుదారీతనం వచ్చేట్లు ఏర్పాటు చేస్తాను. ఖచ్చితంగా పూర్తి చేయిస్తాను. నిరుపేదలు ఈనాం భూములలో వున్నారు. పట్టాలు లేక వారు లోన్స్ తీసుకోడానికి ఇబ్బంది పడుతున్నారు. కనుక, ఈ మధ్య ఎలక్షన్లు రావడంతో లేటు అయింది. వీటిని 6 నెలల్లో ఇచ్చేట్లుగా ఏర్పాటు చేస్తానని తెలియజేస్తున్నాను. విలేజి సర్వెంట్లు గురించి అడిగారు. వారివి రెండు డిమాండ్లు ఉన్నాయి. విలేజి సర్వెంట్లలో ఎలిజిబుల్ వున్నవారిని విఏఓలుగా తీసుకోడానికి ఆర్డర్స్ ఇస్తాను. రంగారెడ్డి జిల్లాలో కూడా ఆ విధంగా ఐడెంటిఫై చేశాము. మిగతా కలెక్టర్లు అందరికీ ఎలిజిబులిటీ గురించి ఆర్డర్లు పంపుతాను. వారు కొన్ని క్లారిఫికేషన్లు అడిగారు.

ఇదే పద్ధతిలో అన్ని జిల్లాలలో చేయాలని ఆదేశాలు ఇవ్వడం జరుగుతుంది. డ్రింకింగ్ వాటర్ గురించి అడిగారు. జిల్లాకు రూ. 50 లక్షలు ప్రస్తుతం రిలీజ్ చేశాము. అది సరిపోకపోతే ఖచ్చితంగా ఎక్స్‌ట్రా ఇవ్వడానికి ప్రయత్నం చేస్తాము. తప్పకుండా డ్రింకింగ్ వాటర్ సమస్య లేకుండా చర్యలు తీసుకొంటాము. నిధులు కావాలంటే తప్పకుండా రిలీజ్ చేస్తామని

తెలియజేస్తున్నాను. బాల్‌రెడ్డిగారు రిలీఫ్ ఫండ్ గురించి అడిగారు. లెక్కలలో సిఎం రిలీఫ్ ఫండ్ గురించి అడిగారు. ప్రపంచ బ్యాంకు ఇచ్చిన లోన్ కూడా కలుపుకొని లెక్క రూ. వందల కోట్లకు కుదిర్చారు. నా దగ్గర ఆ టోటల్ ఎకౌంట్ ఉంది. అది ఇస్తాను. స్పీకర్‌గారు అంగీకరిస్తే దానిపై షార్ట్ డిస్కషన్‌కు రెడీగా వున్నాను. సిఎం రిలీఫ్ ఫండ్, వరల్డ్ బ్యాంకు లోను డీటెయిల్స్ అన్నీ నేను ఇస్తాను. అవన్నీ ఆ డిమాండ్లలో ఇవ్వడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

చాలా డిటెయిల్స్ ఉన్నాయి. వివరించాలంటే అరొక గంట సేపు అవుతుంది. అవి వారికి ఇస్తాను. షార్ట్ డిస్‌కషన్ సందర్భంగా చర్చ చేయవచ్చని తెలియజేస్తున్నాను. లక్ష్మీపార్వతిగారు స్పెసిఫిక్‌గా కరీంనగర్ ల్యాండ్ గురించి చెప్పారు. ఆ విషయం కలెక్టర్‌కి చెప్పాను. ఆ విషయం మరొకసారి పరిశీలిస్తాను. రిలీఫ్ ఫండ్ గురించి వారు ప్రస్తావన చేశారు. ఇంతకుముందు చెప్పినట్లు టోటల్‌గా డిబేట్స్ ఉన్నాయి. ఇస్తాను. దాని మీద షార్ట్ డిస్‌కషన్ ఉంది. ఒక్కో హెడ్‌పైన ఆ వివరాలు అవసరం కాబట్టి అవి తప్పకుండా గౌరవ సభ్యులకు ఇస్తాను.

చంద్రశేఖర్‌రెడ్డిగారు మాట్లాడుతూ, గ్రామాలు, గ్రామపంచాయితీలను, రెవెన్యూ గ్రామాలను కో-టెర్మినస్ చేస్తే బాగుంటుందని సూచనలు చేశారు. ఈనాడు 28,000 రెవెన్యూ గ్రామాల వరకూ గ్రామ పంచాయితీలు ఉన్నాయి. వాటిని కోటర్మినస్ చేయాలంటే, చాలావరకు ఇవి కలిసే ఉన్నాయి. కొన్ని కలిసి లేవు. హ్యాబిటేషన్ లేని రెవెన్యూ గ్రామాలు ఉన్నాయి. వాటిని గుర్తిస్తున్నాము. సాధ్యమయినంతవరకూ వాటిని కోటర్మినస్ చేయడానికి ప్రయత్నం చేస్తామని తమ ద్వారా తెలియజేస్తున్నాను. ల్యాండ్ అక్విజిషన్ యాక్ట్ తీసుకురావాలని చెబుతున్నారు. దీని మూలంగా ఈనాడు అనేక వందలాది కోట్ల రూపాయల ప్రభుత్వ ధనం పోతోంది. దానిపై సమగ్రమయిన చట్టం తీసుకురావాలని ఉంది. అందులో ఏమి తీసుకోవాలనేది వైట్ పేపర్ ఈ సమావేశాల్లోనే పెట్టాలని అనుకొన్నాము. అధికారులందరి అభిప్రాయాలు సేకరించాము.

గౌరవ సభ్యులందరికి ఒక డ్రాఫ్ట్ పాలసీని ఇవ్వడం జరుగుతుంది. దాని మీద అందరి అభిప్రాయాలు చెప్పమనండి. ఈ పరిస్థితి ఎంత భయంకరంగా ఉందని అంటే శ్రీశైలం ప్రాజెక్ట్ కోసం 6 కోట్ల రూపాయల ప్రొవిజన్ ల్యాండ్ అక్విజిషన్‌కి మొదట్లో పెట్టాము. రూ. 800 కోట్లు పేమెంట్ చేశాము. ఇప్పటికి అది తేలడం లేదు. ఈ సమస్య ఇంకా కొనసాగుతోంది. చాలా లొసుగులు ఉన్నాయి. ప్రజాధనం చాలా దుర్వినియోగం అవుతోంది. దాని మీద వారి సూచనలు ఇవ్వాలి డ్రాఫ్ట్ పాలసీని గౌరవ సభ్యులకు అతి త్వరలో ఇస్తాము. బయట చాలా మంది నుండి సూచనలు తీసుకున్నాము. కాంప్రెహెన్సివ్ యాక్ట్ తేవాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది. త్వరలో వీరికి ఇస్తాము.

అర్బన్ ఏరియాలో త్రాగునీరు గురించి అడిగారు. ఇప్పటికే కోట్లు ఇవ్వడం

జరిగింది. ఎప్పుడూ అంత పెద్ద ఎత్తున అర్బన్ ఏరియాలో ఇవ్వలేదు. కరువు ఉన్న అర్బన్ ఏరియాలో ఇంకా అదనంగా నిధులు ఇవ్వడానికి ప్రయత్నం చేస్తాము. రెగ్యులర్‌గా ఫండ్స్ వారి డిపార్ట్‌మెంట్ ద్వారా ఇవ్వడం జరుగుతుంది. గౌరవ సభ్యులు పురుషోత్తమరావు గారు కొత్త జిల్లాలు ఏర్పాటు చేస్తారా అని అడిగారు. ప్రస్తుతం అటువంటి ఆలోచన ప్రభుత్వానికి లేదు. ఆ అవసరం ఉంది. ఆదిలాబాద్, చిత్తూరు చాలా పెద్ద జిల్లాలు ఉన్నాయి. వాటి గురించి ఆలోచన చేయాలి. అటువంటి ఆలోచన ప్రభుత్వానికి ఎట్టి పరిస్థితిలోనూ లేదు. రెవెన్యూ గ్రామాల గురించి చెప్పారు. ఇంతకుముందే చెప్పాను. ట్రైబల్ ఏరియాలో కొన్ని ప్రత్యేకమయిన ట్రైబ్స్ ఉన్నాయి. వాటి గురించి ఆలోచన చేయాలి. ట్రైబల్, నాన్ ట్రైబల్ ప్రాబ్లమ్స్ తెలుసు. వాటి గురించి సమగ్రంగా ఆలోచన చేయాలి. ఇక కుల ధృవీకరణ పత్రాల గురించి వారు అడిగారు. ఇంటిగ్రేటెడ్ క్యాస్ట్ సర్టిఫికెట్స్ ఇస్తున్నాము. కొన్ని కమ్యూనిటీస్‌కి సంబంధించి సమస్యలు ఉన్నాయి. వాటిని జిల్లా కలెక్టర్ లోకల్‌గా అక్కడ పరిశీలిస్తున్నారు.

**మా డిపార్ట్‌మెంట్‌కి సంబంధించి 138 చట్టాలు ఉన్నాయి. అందులో చాలా కన్‌ఫ్యూజన్ ఉంది. కొన్నయితే కాలం పూర్తయిపోయినవి ఉన్నాయి.**

పురుషోత్తమరావుగారు 'కందిపంట' గురించి అడిగారు. అవి అక్కడ పాడైపోయాయి. అందుకుగాను క్లియర్‌కట్‌గా ఉత్తర్వు జారీ చేశాము. ఆ విధంగా పాడైపోయిన ప్రాంతాలలో రైతులకు డబ్బులు ఇస్తున్నాము. చాలా జిల్లాల్లో ఇచ్చాము. వారి జిల్లా సంగతి కలెక్టర్‌కి తెలియజేస్తాను. వారికి కూడా ఇవ్వమని చెబుతాను. రాజిరెడ్డిగారు మాట్లాడుతూ, చట్టాల గురించి చెప్పారు. తెలంగాణాలో ఒక చట్టం, ఆంధ్రలో ఒక చట్టం అన్నారు. మా డిపార్ట్‌మెంట్‌కి సంబంధించి 138 చట్టాలు ఉన్నాయి. అందులో చాలా కన్‌ఫ్యూజన్ ఉంది. కొన్నయితే కాలం పూర్తయిపోయినవి ఉన్నాయి. ఒకే విధంగా అన్ని ప్రాంతాలకి సంబంధించిన చట్టాలు అతి త్వరలో తేబోతున్నాము. ఒక కమిటీని కూడా ఏర్పాటు చేశాము. రెండు మూడు సమావేశాలు జరిగాయి. లీగల్ కమిటీని కూడా ఏర్పాటు చేశాము. రెండు మూడు సమావేశాలు జరిగాయి. లీగల్ ఎక్స్‌పర్ట్స్ సీనియర్ ఐ.ఎ.ఎస్ రిటైర్డ్ అధికారి ఉన్నారు. వారు అందరూ చర్చించడం జరిగింది. మాన్యువల్స్, యాక్ట్స్ అతి త్వరలో సభ ముందుకు తెస్తాము. అవి సరళంగా ఉంటాయి. ప్రజలకు, సామాన్య ప్రజలకు అర్థమయ్యే విధంగా, అన్ని పార్టీలకు వర్తించే విధంగా, ఈ చట్టాన్ని తెస్తామని తెలియజేస్తున్నాను.

అటవీ భూమి, ప్రభుత్వ భూమి మధ్యలో ఈనాడు ఉన్నాయి. ఫారెస్ట్ కన్‌జర్వేషన్ యాక్ట్ లేక చాలా మంది పేద వారు దున్నుకుంటున్నారు. ఫారెస్ట్ అధికారులు అది తమ భూమి అని అంటున్నారు. కన్‌జర్వేషన్ యాక్ట్‌కి ముందుగా వచ్చిన వాటికి పట్టాలు ఇచ్చారు.

పేద ప్రజలకు హ్యాండోవర్ చేయాలని స్పష్టంగా చెప్పాము. జాయింట్ సర్వే చేయాలని ఉంది. అందుకుగాను జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చాము.కొన్ని జిల్లాల్లో అయింది. మిగతా జిల్లాల్లో జరుగుతోంది. కొందరు కోర్ట్ కేసుల గురించి అడిగారు. చాలా సంవత్సరాలు అయింది, సెపరేట్‌గా ఒక బెంచ్ పెట్టమని హైకోర్ట్‌ని అడిగాము. సాధ్యంకాదని హైకోర్ట్ చెప్పడం జరిగింది. ఒక్కో బ్యాచ్‌గా తీసుకుంటూ డిస్‌పోజ్ చేస్తామని అన్నారు. గిరిజన ప్రాంతాల్లో ఆ విధంగా ప్రయత్నం చేశాము. ఆ విధంగా వాటిని త్వరగా డిస్‌పోజ్ చేయడం జరిగింది. సిమిలర్ కేసులు ఉన్నాయి కాబట్టి ఒక బ్యాచ్ క్రింద వేసి డిస్‌పోజ్ చేయడం జరుగుతుంది. ఆ విధంగా చర్యలు తీసుకుంటున్నాము.

ఈనాం ల్యాండ్స్, మొదలయిన వాటి గురించి అడిగారు, ఇంతకుముందే చెప్పాను. ఒకవేళ పట్టాలు ఇస్తే పాస్‌బుక్స్ ఇవ్వడంలో ఎటువంటి ఇబ్బంది లేదు. ఆ విధంగా జరుగుతుందని తెలియజేస్తున్నాను. బాబూరావుగారు మాట్లాడారు. కొన్ని గ్రామాలు, మండలాల గురించి అన్నారు. ఒక గ్రామం మరొక మండలంలో కలపడానికి విల్లింగ్‌నెస్ ఇచ్చినట్లయితే రెండు మండలాలలో ఒకవేళ తీర్మానం చేస్తే ఈ గ్రామాన్ని అందులోకి కలపడానికి ఏ సమస్య లేదు. కాని వారు అందుకుగాను తీర్మానం చేయాలి. అప్పుడు అలా చేయడానికి ఎటువంటి అభ్యంతరం లేదు. ఆ విధంగా కొన్ని స్పెసిఫిక్ కేసులు ఉన్నాయి. ఆ విధంగా వారికి చేశాము. అలాంటిది ఏమయినా ఉంటే మండల కమిటీలో ఖచ్చితంగా తీర్మానం అవసరం. ఆ తీర్మానం పంపించినట్లయితే తప్పకుండా గ్రామాన్ని మార్చడానికి ఎటువంటి అభ్యంతరాలు ఉండవు. క్రొత్త డివిజన్ సంగతి వారు అడిగారు. ఇప్పటికి 4 డివిజన్లు చేశాము. మిగతావి కొన్ని చేయాలని ప్రభుత్వం వద్ద ప్రతిపాదనలు ఉన్నాయి. ఆ డివిజన్ల పేర్లు చెప్పమంటే చెబుతాను. అవన్నీ పరిశీలనలో ఉన్నాయి.

భారతిగారు మండలాల సర్వే గురించి అడిగారు. స్పెసిఫిక్‌గా ఒక గ్రామం గురించి అడిగారు, ఎస్,టి,లకు హౌజ్ సైట్స్ పట్టాలు ఇచ్చారు గాని పొసెషన్ ఇవ్వలేదని అన్నారు. పట్టాలు ఇవ్వవలసిందిగా అడిగారు. గ్రామాల స్పెసిఫిక్ పర్టిక్యులర్స్ ఇవ్వమనండి. స్వయంగా కలెక్టర్‌కి వ్రాసి వారికి అందేటట్లు ఏర్పాటు చేస్తాను. కమాండ్ ఏరియాల్లో కొన్ని సెస్సులు కలెక్ట్ చేస్తున్నారని అన్నారు. అది మా రెవెన్యూ డిపార్ట్‌మెంట్ ల్యాండ్ సెస్ కాదు. కమాండ్ ఏరియాలో మాత్రమే సెస్ కలెక్ట్ చేస్తున్నారు. అయినా కూడా కనుక్కొంటాము. అసలు ఎంత, ఏమి అనేది గౌరవ సభ్యులకు తెలియజేస్తాను. రమేష్‌బాబుగారు పేద వారికి పట్టాలు ఇవ్వాలన్న విషయమై చెప్పారు. ఇది సమంజసమైన కోరికే. ప్రభుత్వ భూమి ఉంటే ఇస్తున్నాము. అర్బన్ ఏరియాలలో ల్యాండ్ కొనుగోలు చేసి ఇవ్వాలంటే కోట్లాది రూపాయలైనా సరిపోవు. దీంట్లో కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. రీజనబుల్ రేటు ఉంటే తీసుకోవచ్చు 5 లక్షలకో, 10 లక్షలకో తీసుకోవాలంటే !

రీజనబుల్ రేటు గురించి సాంఘిక సంక్షేమ శాఖ వారితో మాట్లాడతాను. సాంఘిక సంక్షేమ శాఖ వారితో చెప్పి పర్చేజ్ చేసేట్లు చూసి చర్యలు తీసుకొంటాము. వాటర్ ట్యాక్స్ గురించి సభ్యులు అడిగారు. ఈ వాటర్ ట్యాక్స్ విషయంలో సాధ్యమైనంత వరకు క్యాబినెట్‌కి వచ్చినవి ఛేంజస్‌కి కన్వర్షన్ ఇవ్వడం జరుగుతోంది. హైకోర్టులో స్టే ఉన్నందున కన్వర్షన్ ఇవ్వడం లేదు. భూస్వాములు భూములు దున్నుకొంటున్నారని చెప్పారు. స్పెసిఫిక్‌గా ఏవైనా అటువంటివి ఉంటే నా దృష్టికి తీసుకువస్తే యాక్షన్ తీసుకొంటాను. అర్బన్ అగ్లోమరేషన్ విషయమై సభ్యులు శ్రీ ఆంజనేయులు చెప్పారు. ఇందులో చాలా ఇబ్బందికరమైన సమస్యలు ఉన్నాయి. అర్బన్ అగ్లోమరేషన్ క్రింద చాలా ఏరియాలు డిక్లేర్ చేశాము. దీనివల్ల పేద వారికి పట్టాలు ఇవ్వడంలో చాలా సమస్యలు ఏర్పడుతున్నాయి.

మా ప్రాంతంలో కూడా ఈ సమస్య ఉంది. రివిజన్ ఒకటి పెడదామని అనుకొంటున్నాను. నిజంగా పేదవారు ఎన్ని సంవత్సరాల నుండి ఉన్నారో తెలుసుకొని చేస్తామని తెలియజేస్తున్నాను. క్రిమినల్ కేసుల విషయమై సభ్యులు చెప్పారు. ల్యాండ్ గ్రాబింగ్ కేసులు కొంతమంది పైన పెట్టడం జరిగింది. అయినా ల్యాండ్ గ్రాబింగ్ జరుగుతోంది. ఇంకా కఠినమైన చర్యలు తీసుకొంటే తప్ప ల్యాండ్ గ్రాబింగ్‌ని అరికట్టలేమని చెపుతున్నాను. ఈ చట్టంలో ఇంకా కొన్ని ఛేంజస్ తీసుకురావాల్సిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను. శ్రీ హనుమంతరావు గారు మాట్లాడుతూ కొత్త జిల్లాల గురించి చెప్పారు.

అది ప్రభుత్వం దృష్టిలో లేదని చెపుతున్నాను. సభ్యులు శ్రీ అప్పల నర్సింహరాజుగారు సపరేట్ ఆఫీసు విషయం అడిగారు. అది ఫైనాన్స్ మినిష్టర్ గారికి సంబంధించింది. ల్యాండ్ 9 (ఎ) ప్రకారంగా కొన్ని విషయాలు ప్రస్తావించడం జరిగింది. వీటిని సెటిల్‌మెంట్ కమీషనర్‌తో పరిష్కారం చేయడానికి ప్రయత్నిస్తాను. స్పెసిఫిక్ ఇష్యూ తీసుకురావాలని కోరుతున్నాను. బ్రాహ్మణయ్యగారు జీ.ఓ.నెం. 508 గురించి చెప్పారు. ఇది చాలామంచి జీ.ఓ. దీనిని మేమే జారీ చేశాము. దీని ద్వారా చాలా మంది పేద వారికి రెగ్యులరైజ్ చేయడం జరిగింది. వారి ప్రాంతంలో జరుగలేదన్నారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి అది యింప్లిమెంట్ అయ్యేట్లు చేస్తానని తెలియజేస్తున్నాను.

సభ్యులు శ్రీ వెంకటేశ్వరరావుగారు ముఖాసా భూముల గురించి చెప్పడం జరిగింది. ఈ విషయమై కమీషనర్‌తో మాట్లాడి సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేస్తాను. గిరిజన ప్రాంతాలలో ట్రైబల్, నాన్ ట్రైబల్ అంశాలు చెప్పడం జరిగింది. ఈ విషయం కూడా పరిశీలిస్తాను. ఇందులో ఇబ్బందికరమైన అంశాలు చాలా ఉన్నాయి. ప్రభుత్వం ఈ అంశమై చర్చించడానికి గతంలో షార్ట్ డిస్కషన్ కూడా పెట్టింది. ఒక్కో రాజకీయ పార్టీ ఒక్కో విధానం గురించి చెప్పింది. దీని విషయమై ప్రత్యేకమైన ఆలోచన చేయాల్సి ఉంది. దీని మూలంగా రాష్ట్రంలో చాలా సమస్యలు వస్తున్నాయి. నిర్ధిష్టమైన కార్యక్రమాలు తీసుకోవాల్సి ఉన్నదని

గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అన్ని పార్టీల నాయకులతో ఒక సమావేశం ఏర్పాటు చేస్తాను. ఈ అంశమై సూచనలు చేయవచ్చని తెలియజేస్తున్నాను. సభ్యులు శ్రీ అప్పయ్య దొరగారు సబ్ ట్రెజరీ ఆఫీస్ ఏర్పాటు గురించి అడిగారు. అక్కడ వయబిలిటీ ఉంటే పెట్టడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో కరప్షన్ విషయమై చెప్పారు. ఈ ఆఫీసుల్లో కంప్యూటర్స్ పెట్టిన తరువాత చాలా వరకు తగ్గింది.

కంప్యూటరైజేషన్ ద్వారా వాల్యుయేషన్ సర్టిఫికెట్స్, కావాల్సిన సమాచారం కేవలం రెండు నిమిషాల్లోనే వస్తోంది. గంటలోపే రిజిస్ట్రేషన్ జరుగుతున్నాయని తెలియజేస్తున్నాను. కరప్షన్ విషయంలో ప్రజలు కూడా సహకరిస్తే చర్యలు తీసుకోడానికి అవకాశం ఉంటుంది. రిజిస్ట్రేషన్ ఛార్జీల గురించి చెప్పారు. వాటిని కూడా పరిశీలిస్తాము. నాగరాజరెడ్డిగారు క్రొత్త డివిజన్స్ గురించి చెప్పారు. నిజంగానే డివిజన్స్ యొక్క అవసరం ఉంది. ఆ విషయమై లిస్ట్ ఇస్తానని తెలియజేస్తున్నాను. బుజ్జి గారు మార్కెటు రేటు ఫైనలైజేషన్ విషయమై చెప్పారు. అక్కడ కూడా ట్రైబల్, నాన్ ట్రైబల్స్ ప్రాబ్లం ఉంది. రేటు ఇంత వరకు చేయలేదు. సాధ్యమైనంత వరకు గౌరవ సభ్యులడిగిన అన్ని ప్రశ్నలకు సమాధానం చెప్పాను. కాబట్టి గౌరవ సభ్యులందరూ ఇచ్చిన కట్‌మోషన్స్‌ని విత్‌డ్రా చేసుకొని ఈ శాఖ డిమాండ్స్‌ని పాస్ చేయాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

❖❖❖

# 304 నిబంధన కింద చర్చలు

**8 డిసెంబరు, 1995**

**అంశం: ఆదిలాబాద్ జిల్లా సిర్పూర్ – కాగజ్‌నగర్‌లోని సర్‌సిల్క్ కర్మాగారం పని వారలకు వేతనాల చెల్లింపు నకు సంబంధించిన చర్చ – రెవెన్యూ మంత్రి (శ్రీ టి. దేవేందర్ గౌడ్) సమాధానం**

అధ్యక్షా, ఈ యొక్క సర్‌సిల్క్ పేపర్ మిల్స్ 1985 నుండి లాకౌట్‌లో ఉండి 16.4.94 నాడు రీఓపెన్ చేయడం జరిగింది. అది బి.ఐ.ఎఫ్.ఆర్. వారి ముందుకు వెళ్లి, అప్పుడు ఒక ఒప్పందానికి రావడం జరిగింది. ఆ ఒప్పందం ప్రకారం 8.34 శాతం షేర్స్ రాష్ట్ర ప్రభుత్వం ఉంచుకొని, మిగతా 42.7% షేర్స్ కార్మికులు కో ఆపరేటివ్ సొసైటీగా ఫార్మ్ అయినవారు, 42.7% షేర్స్ ప్రైవేటు ప్రమోటర్ అయిన ఆర్.కె. అగర్వాల్‌గారు తీసుకునేటట్లు ఈక్విట్ షేర్స్ ఇవ్వడం జరిగింది. ఆ తరువాత ప్రభుత్వం తమ యొక్క షేర్స్‌ను (8.34%) ఎ.పి.యస్.ఐ.డి.సి.కి ట్రాన్స్‌ఫర్ చేసి వారికి ఇవ్వడం జరిగింది. కో ఆపరేటివ్ సొసైటీ తరపున నలుగురు డైరెక్టర్స్, ప్రైవేటు ప్రమోటర్ తరపున నలుగురు డైరెక్టర్స్, ఐ.డి.సి. నుండి ఒక డైరెక్టర్, ఐ.డి.టి.ఐ. నుండి ఒక డైరెక్టర్, డిస్ట్రిక్ట్ కలెక్టర్ ఆదిలాబాద్, మెంబర్‌గా ఒక బోర్డ్ ఉంది. అప్పుడు కుదిరిన ఒప్పందం ప్రకారం వర్కర్స్‌తో ఏర్పడిన కోఆపరేటివ్ సొసైటీకి 42.7% షేర్స్ ఇవ్వడమేకాకుండా, ఒక ప్రైవేటు వ్యక్తిని ప్రమోటర్‌గా తీసుకున్నారు.

ఆనాడు గౌరవ శాసనసభ్యులు ఇక్కడే వున్నారు. వారు ప్రభుత్వంలో వున్నారు. అగర్వాల్ అనే వ్యక్తిని రూ.60 లక్షలు పెట్టుబడితో వస్తే తప్ప ప్రమోటర్‌గా ఇవ్వము అని చెప్పి రూ. 10 లక్షలు పెట్టుబడి పెట్టగానే 42.7% షేర్స్ ఇచ్చి, ఆనాడు ఆయన చేతుల్లో ఎవరు పెట్టారో, దీనికంతటికీ ఎవరు బాధ్యులో ఆలోచన చేయవలసిందిగా ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఇంత పెద్ద ఫ్యాక్టరీని రూ.10 లక్షలు ఇవ్వగానే ఒక ప్రైవేటు వ్యక్తికి అప్పజెప్పారు. ఆ వ్యక్తి కుంభకోణం చేసి లక్షలాది రూపాయలు ఆర్జించిన సంగతి సభ్యులందరికీ తెలుసు. ఫ్యాక్టరీ మూతపడే స్థితికి వారు తీసుకువచ్చారు. కాంగ్రెస్ వారు తాము రీఓపెన్ చేయించినట్లుగా చెప్పారు. కో ఆపరేటివ్ యూనియన్ తరపున కే.వి. కేశవులుగారు అధ్యక్షులుగా ఉన్నారు. అది ఏ విధంగా నడుస్తున్నది సభ్యులకు తెలుసు. కాంగ్రెస్ వారు రీఓపెన్ చేయించిన తరువాత, ఎవరికి అప్పజెప్పారో ఆలోచన చేయవలసిందిగా

కోరుతున్నాను. ఇది రాజకీయం చేయడం కోసం కాదు. ఇది సీరియస్ ఇష్యూ. ఒకరికి ఫ్యాక్టరీని అప్పచెప్పేటప్పుడు వర్కర్స్‌ను, వారి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని పనిచేసే వారికి అప్పచెబితేనే ఫ్యాక్టరీ సక్రమంగా నడుస్తుంది.

ఇంత పెద్ద ఫ్యాక్టరీని రు. 10లక్షలు పెట్టుబడి పెట్టిన అగర్వాల్‌గారికి అప్పచెప్పడం అంటే 94లో వారు ఏ విధంగా ప్రవర్తించారో ఆలోచన చేయవలసిందిగా తెలియజేస్తున్నాను. ప్రభుత్వపరంగా ఈనాడు కోట్లాది రూపాయల పెట్టుబడులు ఉన్నాయి. జనార్ధన్‌రెడ్డిగారు మాట్లాడుతూ తాము ఓపెన్ చేయించినట్లు, మేము మూయించినట్లు అంటున్నారు. ఇది సమస్య కాదు. ఎవరి యొక్క కాలంలో ఈ ఫ్యాక్టరీలు మూతపడ్డాయో, మూతపడడానికి కారణాలు ఏమిటో చర్చించడానికి చాలా సందర్భాలు, చాలా సమయం ఉంది. ఆనాడు ఒప్పందం చేసుకున్న సందర్భంలో ఎందుకు ప్రికాషన్స్ తీసుకోలేదు? ఇంత పెద్ద ఫ్యాక్టరీని ఒక ప్రైవేటు వ్యక్తికి అప్పచెప్పేముందు ఆ వ్యక్తి సమర్థత మొదలైనవి ఆలోచించకుండా, కోట్లాది రూపాయల ప్రభుత్వ ధనం వదులుకుంటున్న సందర్భంలో ఎందుకు ప్రికాషన్స్ తీసుకోకుండా ఏ విధంగా ఇచ్చారో ఆలోచన చేయవలసిందిగా గౌరవసభ్యులను కోరుతున్నాను. రాజకీయం కోసం కాదు. దాని ఫలితం ఏ విధంగా ఉందో ఆలోచన చేయండి. పబ్లిక్ సెక్టార్ అండర్ టేకింగ్స్ ఎందుకు ఈ దుర్విధానాలకు గురి అవుతున్నాయో ఆలోచించండి. గత నాలుగు నెలలుగా తమకు జీతాలు లేవని వర్కర్స్ చెబుతున్నారు. కోఆపరేటివ్ సంస్థ అధ్యక్షుని ఇంటిముందు ధర్నా చేస్తున్న పరిస్థితి ఉంది. వర్కర్స్ బజారుపాలయ్యే పరిస్థితి వచ్చింది.

ఎన్నో ఉద్యమాలు చేసి 9 సంవత్సరాలు గడచిన తరువాత రీఓపెన్ చెసిన ఫ్యాక్టరీని ఇటువంటి వ్యక్తులకు అప్పచెప్పడం వల్ల పరిస్థితి మరలా మొదటికి వచ్చింది. గౌరవ సభ్యులు కోరినట్లు చేయడానికి మాకు అభ్యంతరం లేదు. ఒకవైపు 8.34% షేర్స్ మాత్రమే ఏ.పి.ఐ.డి.సి దగ్గర ఉన్నాయి. మిగతాది అంతా వర్కర్స్‌కే ఇవ్వడం జరిగింది. అధికారులతో విచారణ జరిపించి రిపోర్టు తెప్పిస్తాను. అదే విధంగా గౌరవ సభ్యులందరూ కోరిన విధంగా సభా సంఘాన్ని వేయడానికి నేను ఒప్పుకొంటున్నాను. ఈ కమిటీ ఈ విషయాలన్నింటిని పూర్తిగా పరిశీలించిన మీదట తప్పకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. అధ్యక్షా, సర్‌సిల్క్ ఫ్యాక్టరీని ఓపెనింగ్ చేసే సందర్భంలోనే గౌరవ సభ్యులకు తెలియచేసినట్లుగా, విధి లేక డబ్బులన్నింటిని ఆనాడు వర్కర్స్ కోఆపరేటివ్ యూనియన్‌కు అప్పజెప్పడం జరిగింది. మీరు అంటున్నట్లుగా దురదృష్టవశాత్తు ఈ సంఘటన జరిగింది కాబట్టి, దానిని ఏ విధంగా చేస్తే బాగుంటుందా అని చెప్పి ఆలోచన చేస్తున్నాం. అయితే నిధుల దుర్వినియోగం గురించి రిజిస్ట్రార్, కోఆపరేటివ్ వారిని స్వయంగా పంపించి ఇన్‌ఫర్మేషన్ తెప్పిస్తాను. "రూల్స్ పర్మిట్ చేస్తే". కోఆపరేటివ్ సొసైటీలో ఉన్న డబ్బులను జీతాల క్రింద చెల్లించేందుకు చర్య తీసుకొంటాం.

మీరు చెప్పిన మీదట, నేను హౌస్ కమిటీ వేయడానికి ఒప్పుకొన్నాను. అదే విధంగా ఏ.పి.ఐ.డి.సి.కి చెందిన సీనియర్ ఆఫీసర్‌ను వెంటనే అక్కడకు పంపించి రిపోర్టు తెప్పించుకొని ఏ విధంగా సహాయం చేయాలో చెబుతాను.

అధ్యక్షా, ఈ ఫ్యాక్టరీ రీఓపెనింగ్ చేసే సందర్భంలో ప్రభుత్వం చాల కన్‌సెషన్స్ ఇచ్చిన తరువాత, వర్కర్స్ కోఆపరేటివ్‌గా ఫార్మ్ అయిన తరువాత, మెనేజ్‌మెంట్ బాధ్యతలు కార్మికులకే ఇస్తామని చెప్పిన తరువాత, టోటల్‌గా బాధ్యతను ఆ కోఆపరేటివ్‌కే అప్పగించిన తరువాత, గవర్నమెంట్ తన బాధ్యతలను వారికి అప్పజెప్పడం జరిగింది. అటువంటి సందర్భంలో ప్రభుత్వం జీతాలు ఏ విధంగా ఇవ్వాలో ఆలోచన చేయండి. కాబట్టి దయచేసి నేను చెప్పేది వినండి. కార్మికులు కూడ ఈ విషయంలో బాధ్యత వహించాలి. కార్మికుల తరపున కూడా నలుగురు డైరెక్టర్లు ఉన్నారు. అంతేకాకుండా ఒక ప్రైవేట్ వ్యక్తి లక్షలాది రూపాయలు తినేస్తూ ఉంటే, మెషినరీ అంతా అమ్ముకొంటూ ఉంటే, ఏ విధంగా గవర్నమెంట్ జీతాలు చెల్లించాలో చెప్పవలసిందిగా తెలియచేసుకొంటున్నాను. అయితే కోఆపరేటివ్ సొసైటీకి సంబంధించి ఎన్నికలు జరిపించే విషయంలో కోఆపరేటివ్ రిజిస్ట్రారుతో విచారణ జరిపించి తగిన చర్య తీసుకొందాం. ఏ.పి.ఐ.డి.సి. అధికారులతో ఒక రిపోర్టు తెప్పించుకొని, యజమాని మీద తప్పకుండా చర్య తీసుకొంటాం.

ఇదంతా కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందే. 10 లక్షలకు ఫ్యాక్టరీ అప్పజెప్పారు. ఒకవైపు కోఆపరేటివ్ అప్పచెబుతారు. ఇంకొకవైపు అగర్వాల్‌కు 10 లక్షలకు అప్పజెపుతారు. ఇంకొకవైపు జీతాలు ఇవ్వలేదు అంటారు. ఎట్లా?

దీని గురించి గౌరవసభ్యులు చెప్పినట్లు పరిశీలించి దీనికి సంబంధించిన వ్యవహారం తెలుసుకోవడానికి ఒక సీనియర్ ఆఫీసర్‌ను రెండు రోజులలో పంపి విషయాలు తెలుసుకుంటాము. ఏ విధంగా సమస్య పరిష్కరించాలో తొందరలో చర్య తీసుకుంటాము. అధ్యక్షా, మీరొక విషయం ఆలోచించాలి. మొత్తం మేనేజ్‌మెంట్‌లో ఉంది కార్మికులు. అందులో 47% ఈక్విటీ వాళ్లకు ఉంది. బోర్డులో డైరెక్టర్లుగా నలుగురు వారే ఉన్నారు. వాళ్లు స్వంతంగా ఫ్యాక్టరీ రన్ చేసుకుంటున్నారు. గవర్నమెంట్ ప్రసక్తి లేదు. అక్కడ కోపరేటివ్ సొసైటీ ఉంది. దానికి సంబంధించి విచారణ చేయించాలి. ఐ.డి.సి.కి. చెందిన సీనియర్ ఆఫీసర్‌ను పంపి రెండు, మూడు రోజులలో దీనిని ఏ విధంగా పరిష్కరించాలో చూద్దాము. అన్ని సమస్యలకు ఇక్కడే పరిష్కారం కావాలంటే కష్టం. వాళ్లను ఇన్‌వాల్వ్ చేసి దీనిని పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తాను. అసలు ఇందులో వర్కర్లే ఓనర్లు. ఈ విషయం మీరు మర్చిపోయారా? గౌరవసభ్యులు కోరినట్లు చేయడానికి, ఆ కోఆపరేటివ్ సొసైటీ వర్కర్స్‌దే. ఫ్యాక్టరీలో కార్మికులు కూడా భాగస్వాములే. ఫ్యాక్టరీ కూడా వాళ్లదే. ప్రభుత్వ ప్రమేయం ఎక్కడా లేదు. ప్రభుత్వ అండర్‌టేకింగ్ ఎ.పి.ఐ.డి.సి.కి మాత్రం 8% ఈక్విటీ షేర్స్ ఉన్నాయి.

ప్రభుత్వ ప్రమేయం లేనప్పటికీ, సొసైటీకి సంబంధించిన రికార్డులు తెప్పించుకోమని కమీషనర్, కోఆపరేటివ్ సొసైటీ గారికి చెబుతున్నాను. అగర్వాల్ పరిస్థితి ఏమిటో, ప్రమోటర్ పరిస్థితి ఏమిటో కనుక్కుంటాం. రెండు, మూడు రోజులలో తప్పకుండా పరిష్కారానికి ప్రయత్నం చేస్తామని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా,రెండు విషయాలు అర్థం చేసుకోవాలి. ఈనాడు మనం శాలరీస్ పే చేసినంత మాత్రం చేత సమస్య పరిష్కారం అవుతుందా? ఆలోచించండి. మరో 2 నెలలకో, 6 నెలలకో మళ్లీ జీతాలు కావాలని డిమాండు చేస్తారు. ఫ్యాక్టరీని రీఓపెన్ ఏ విధంగా చేస్తామో చూడాలి. దీనికి సంబంధించిన వ్యక్తులు ఎవరు? వారితో లింకు ఏమిటి? దీనికి రెండు మూడు రోజుల్లో పరిష్కారం చేద్దామని అంటున్నాను.

**8 డిసెంబరు, 1995**

**అంశం: హైదరాబాద్‌లోని రిపబ్లిక్ ఫోర్ట్ కంపెనీ మరియు ఖమ్మంజిల్లా కొత్తగూడెంలోని బెరియం కెమికల్స్ ఫ్యాక్టరీ మూసివేయుటను గూర్చి. గౌరవ ముఖ్యమంత్రి గారికి బదులుగా రెవెన్యూ మంత్రి (శ్రీ టి. దేవేందర్ గౌడ్) సమాధానం**

అధ్యక్షా, గౌరవసభ్యులు మాట్లాడుతూ చాలా విషయాలు చెప్పారు. అందరితో నేను ఏకీభవిస్తున్నాను. ఈ కంపెనీలో పనిచేసే మెజారిటీ కార్మికులు నా నియోజకవర్గానికి చెందినవారు. ఈ ఫ్యాక్టరీ చాలా మంచిదే. దురదృష్టవశాత్తు 6 కోట్ల రూపాయలతో ప్రభుత్వం ప్రారంభించితే 42 కోట్ల రూపాయల నష్టాలతో నడుస్తోంది. బి.ఐ.ఎఫ్.ఆర్. వారితో కూడా నెగోషియేషన్స్ జరిగినాయి. గత ప్రభుత్వం కూడా నెగోషియేషన్స్ చేసింది.ఆ తరువాత సంగతి అంతా మీకు తెలుసు. సుబ్రహ్మణ్యం కమిటీ రిపోర్ట్ కూడా ప్లేస్ చేయడం జరిగింది. ఈ రోజు ఆ ఫ్యాక్టరీ వర్కర్స్‌ని రక్షించాలని చెప్పి, వారికి తగిన విధంగా న్యాయం చేయాలని ప్రభుత్వం తనవంతు ప్రయత్నం చేస్తోంది. బిఎఫ్.ఆర్ వారు ఆ ఫ్యాక్టరీని మూసివేయాలన్నా మేము దానిపైన అప్పీల్‌కు వెళ్లాము. ఈ కంపెనీ టేకోవర్ గురించి వివిధ కంపెనీల వారు సరిగా రిప్రజెంట్ చేయలేదు. గౌరవ సభ్యులు మాట్లాడుతూ మేమేదో గొంతెమ్మ కోరికలు కోరి వాటిని రాకుండా చేశామని, బి.ఇ.ఎమ్.ఎల్. వారితో నెగోషియేషన్స్ జరుపలేదని చెప్పారు. అది సత్యదూరం. అవన్నీ అయినాయి కానీ దురదృష్టవశాత్తు సమస్య పరిష్కరించబడలేదు. ఇంత జరిగినా ఈ ఫ్యాక్టరీ రివైవ్ చేయడానికి సాధ్యం కాదు కనుక క్లోజ్ చేయమని చెప్పారు. మాకు చిత్తశుద్ధి ఉంది కనుకనే ఏదోరకంగా కంపెనీని రక్షించుకోవాలనీ, కార్మికులకు

న్యాయం చేయాలని మేము అప్పీల్‌కు వెళ్లాము. ఆ అప్పీల్ రాగానే చేస్తాము. ఇంతలో క్యాబినెట్ సబ్ కమిటీ కూడ దీనిని పరిశీలిస్తుంది. మీ అందరి సూచనలు కూడా తీసుకొంటాము. మీ అందరితో కూడా మీటింగ్ ఏర్పాటు చేస్తాము. ఏ విధంగా న్యాయం చేస్తే బాగుంటుందో ఆలోచన చేసి చెపుతామని తెలియజేస్తున్నాను.

బి.ఐ.ఎఫ్.ఆర్. వారు క్లోజ్ చేయమని క్లియర్‌గా చెప్పారు. దానిపైన అప్పీల్‌కు వెళ్లాము. చిత్తశుద్ధితో అప్పీల్‌కి వెళ్లాము. క్లోజ్ చేయాలనుకుంటే సబ్జక్ట్ అప్పుడే క్లోజ్ అయిపోయేది. మేము తొందరలో మీతో మీటింగ్ అరేంజ్ చేస్తాము. దీని గ్రావిటీని అర్థం చేసుకోండి. మిమ్మల్నందర్నీ మీటింగ్‌కి పిలుస్తాము.

సమస్యకు పరిష్కారమార్గం కనుక్కొని కార్మికులకు న్యాయం చేయాలనే ఉద్ధేశ్యంతోనే అని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

**మాకు చిత్తశుద్ధి ఉంది కనుకనే ఏదోరకంగా కంపెనీని రక్షించుకోవాలనీ, కార్మికులకు న్యాయం చేయాలని మేము అప్పీల్‌కు వెళ్లాము. ఆ అప్పీల్ రాగానే చేస్తాము.**

అధ్యక్షా! మీటింగు అరేంజ్ చేద్దాము. సంబంధిత పేపర్లను మీ ముందు పెట్టమనండి. దానిని గూర్చి చర్చించుకుని చేద్దాము. మీ సమక్షంలో పెట్టమనండి మాకు ఎటువంటి అభ్యంతరం లేదు. 42 కోట్లరూపాయల నష్టంతో ఫ్యాక్టరీ నడుస్తున్నది. 6 కోట్ల రూపాయలతో ప్రారంభించబడి, 42 కోట్ల రూపాయల నష్టాలలోకి చేరుకున్నది. నిజానికి వర్కర్స్‌కి 19 నెలల జీతాలు ఇవ్వాల్సి ఉంది. ఈ విషయంలో నేను అగ్రీ అవుతున్నాను. దీనిపైన ఒకటి రెండు ఇష్యూలు ఉన్నాయి. ఒకటి దీనిని తెరిపించాలంటే ఏమి చేయాలి? ఎలా చేయాలన్నది. ఇంకో విషయానికి వస్తే ఇదివరలో బి.ఇ.ఎం.ఎల్. వారు దీనిని ఇంతకు ముందు అడిగారు. కానీ ఎందుకో మళ్లీ వెనకకు వెళ్లిపోయారు. అది గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అండర్‌టేకింగ్. మళ్లీ వారితో చర్చించడం చేయాలి.

లేకపోతే ఇంకా ఏదైనా ప్రైవేట్ ఫ్యాక్టరీలకు గానీ ఇవ్వడమా, లేక మనమే రన్ చేసే స్కోప్ వుందా అన్నది చూద్దాము. సుబ్రహ్మణ్యం కమిటీ రిపోర్టును మీరు చూసే ఉంటారు. మేము దానిని ఒప్పుకోలేదు. We are not accepting that report. ఒక క్యాబినెట్ సబ్ కమిటీని వేశాము. అది పరిశీలించిన తరువాత ఆ ఫ్యాక్టరీని రన్ చేయించడమా లేదాన్నది చూసి, రన్ చేయించడానికే తప్పనిసరిగా ప్రయత్నం చేద్దామని, చేస్తామని, ఒక్కసారిగా దీనిని ప్రైవేట్ వారి పరం చేసే ఆలోచన లేదు. కనుక అసలు పాజిబిలిటీస్‌ను చూద్దాము. అతి తొందరగా అంటే ఒక వారం రోజులలో నేను మిమ్ములను పిలిపించి డిస్కస్ చేస్తాను. ఎందుకంటే ఇప్పుడు అసెంబ్లీ వుంది కనుక వారం రోజులు అడగడం జరుగుతోంది. అంతే

గాకుండా, వర్కర్స్ చాలామంది నా నియోజకవ్గానికి చెందినవారే ఉన్నారు. వారు రోజూ, రెండు రోజులకొకసారైనా నా వద్దకు వచ్చి ఈ విషయమై అడుగుతూనే ఉన్నారు. కనుక త్వరలో చర్చించి సాధ్యమైనంత త్వరగా వారందరికీ న్యాయం చేయడానికి ప్రయత్నం చేద్దాము.

అధ్యక్షా, గౌరవసభ్యులు జనార్ధన్‌రెడ్డిగారు లేచి మాట్లాడే ప్రతి సందర్భంలోనూ ఈ రాష్ట్రంలో ప్రభుత్వం ఉందా లేదా అనే పెద్ద అనుమానం ఆయనకు వస్తున్నది. ఆయన అనుమానం ఎట్లా తీర్చాలో మాకు అర్థం కావడం లేదు. ఆయనకు పెద్ద అపోజిషన్ లీడర్‌గా పేరు వస్తుందని అనుకొంటున్నారేమో. ఆయన ఆలోచన ఆయనకే వదిలి వేద్దాము. అసలు అపీల్ చేశారా? 18వ తారీఖు, తరువాత వాటి పరిస్థితి ఏమిటి అని అడిగారు. డ్రాఫ్ట్ అపీల్ అయిపోయింది. అడ్వకేట్ ఆన్ రికార్డుకి పంపించి వేశాము. అపీల్‌లో ఎలాంటి అనుమానాలు లేవు. అపీల్ అయిపోయింది. తొందర్లో మీ కన్వీనియంట్ డేట్స్ తీసుకొని దాని ప్రకారం మాట్లాడుకొందాము. సెప్టెంబరు 95 వరకు 60% జీతాలు ఇవ్వడం జరిగింది. కనుక వారితో మాట్లాడి సమస్యను ఏ రకంగా పరిష్కరిద్దామనే విషయం మీద్వారా వారికి తెలియచేస్తాను.

అధ్యక్షా, ఆ ఫ్యాక్టరీ లాకౌట్ అయిన తరువాత సంబంధిత అధికారులు చట్ట ప్రకారం తీసుకోవలసిన చర్యలు తీసుకొన్నారు. వాళ్లకు కరెక్టుగా నోటీసులు ఇవ్వడం, జీతాల క్రింద ఎంత ఎమౌంట్ ఇవ్వాలన్న ఇన్‌ఫర్‌మేషన్ అడిగి తెలుసుకోవడం జరిగింది. శాసనసభ్యులు చెప్పినట్లుగా, వాళ్లు జీతాలు పే చేసే విషయంలో సిద్ధంగాలేక, వెనకా ముందు ఆడటంతో, వారిమీద వెంటనే కోర్టులో కేసు ఫైల్ చేయడం జరిగింది. చట్టప్రకారం వారిమీద ఏ చర్యలైతే తీసుకోవాలో అవన్నీ తీసుకోవడం జరిగింది. ఇంకా ఏమైనా శాసనసభ్యులు సలహాలిస్తే తప్పకుండా వాటిని పరిగణలోకి తీసుకొని తగిన చర్యలు తీసుకుంటాను. అంతేతప్ప, ఇంకెవరినీ రక్షించాలనే ఉద్ధేశ్యము మాకు లేదని తెలియజేస్తున్నాను.

ప్రతిదానికి చేతనవుతుందా, నీకు దమ్ముందా అంటే – దిస్ టైప్ ఆఫ్ వర్డ్స్ బాగోలేదు. ప్రతిదానికి చేత కావాలి అంటే కొట్లాడేటందుకా ఈ అసెంబ్లీ? గౌరవ సభ్యులకు మీద్వారా తెలియజేసేది ఏమిటంటే...

ఈనాడు చట్టపరంగా తీసుకోవలసిన చర్యలు తీసుకుంటున్నాము. కార్మికులకు రావలసిన జీతాల గురించి కొత్తగూడెం అడిషినల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో కేసువేయడం జరిగింది. గౌరవసభ్యులు కోరుకున్న విధంగా అధికారులకు ఇమ్మీడియెట్‌గా నేను చెపుతాను. మీకు అస్యూరెన్స్ ఇస్తున్నాను. వారి ప్రాపర్టీని ఇమ్మీడియేట్‌గా అటాచ్ చేయమని చెప్పడం జరుగుతుంది. వారిపైన కఠినంగా చర్య తీసుకొని కార్మికులకు న్యాయం జరిగేటట్లు చర్య తీసుకుంటాము.

**21 డిసెంబరు, 1995**

## అంశం: కర్నూలు జిల్లా కోడుమూరు నియోజకవర్గం పైలకుర్తి గ్రామంలో లబ్ధిదారులకు పట్టాలు ఇచ్చుట గురించి.. రెవెన్యూమంత్రి (శ్రీ టి.దేవేందర్ గౌడ్) సమాధానం

అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు మాట్లాడుతూ, అధికారులు ఎమ్మెల్యేలను అగౌరవ పరుస్తున్నట్లుగా చెప్పారు. నేను తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేసేది ఏమంటే, ఈ ప్రభుత్వంలో ప్రజాప్రతినిధులైన ఎమ్మెల్యేలకు అత్యున్నతమైన గౌరవం ఇవ్వడం జరుగుతున్నది. అధికారులు ఏ స్థాయి వారైనా ఒక శాసనసభ్యున్ని కించపరచినట్లయితే ప్రభుత్వం అటువంటి వారిని బలపరచడం, సమర్థించమని తమ ద్వారా శాసనసభ్యులందరికీ చాలా స్పష్టంగా తెలియజేస్తున్నాను. మన శాసనసభ్యులు రూల్. 304 క్రింద నోటీసు ఇస్తూ, to raise the matter regarding the issue of pattas to the beneficiaries by the MRO in Kodumur Constituency, kurnool District without showing the land, అన్నారు. దానికి తగినట్లు సమాచారం తెప్పించారు. ఎం.ఆర్.వో. పట్టాలు యిచ్చారే తప్ప ల్యాండ్‌చూపించలేదని, నోటీసు ఇస్తే దానికి తగినట్లు స్పందించలేదన్నారు.

అధికారులతో మాట్లాడి సమాచారం తెప్పించాను. ఈ రోజు ఉదయం డి.ఆర్.వో.తో కూడా మాట్లాడాను. అక్కడ స్టాండింగ్ క్రాప్ ఉండడం వల్ల తరువాత ఇస్తామని చెప్పారు. మేజర్ ఇష్యూగా దాన్ని రెయిజ్ చేశారు. పట్టాలు ఇచ్చినప్పటికీ, పొసెషన్ ఇవ్వలేదనేది రెయిజ్ చేశారు. మంత్ ఎండింగ్ లోపల పొసెషన్ ఇప్పిస్తామని చెప్పాము. తమ ద్వారా సభకు హామీ ఇస్తున్నాను. అధికారులు, ఎమ్మెల్యే పరిధిలో కార్యక్రమాలు ఏవి చేసినా ఎమ్మెల్యే దృష్టికి తప్పక తీసుకురావాలి. వారిని కన్సల్ట్ చేయాలి. వారిని అన్ని విధాలా ఇన్‌వాల్వ్ చేయాలి. డెవలప్‌మెంట్ యాక్టివిటీస్‌లో ఎమ్మెల్యే లేకుండా అధికారులు కార్యక్రమాలు చేయకూడదు. అటువంటి విధానాన్ని సమర్థించము అని మీ ద్వారా సభ్యులందరికీ తెలియజేస్తున్నాను. తప్పకుండా చర్య తీసుకుంటానని తమ ద్వారా గౌరవసభ్యులకు హామీ ఇస్తున్నాను.

అధ్యక్షా, ఏ శాసనసభ్యున్ని అగౌరవపరచాలన్న ఉద్ధేశ్యం ప్రభుత్వానికి లేదు. లేదా అగౌరవపరచిన వ్యక్తిని, ఏ అధికారిని అయినా వెనకేసుకొచ్చేది లేదని చాలా స్పష్టంగా తెలియచేస్తున్నాను. పట్టాలు యిచ్చారు. అందులో అవకతవకలు జరిగాయా? దానిలో ఏమైనా అనుమానం వున్నదా? ఏ ఉద్దేశ్యంతో అడుగుతున్నారు. దీనికి సంబంధం లేదు. నన్ను అడగకుండా పట్టాలు యిచ్చారని ఎమ్మెల్యేగారు అంటున్నారు. ఇది కూడా ఇష్యూ అంటున్నారు. పట్టాలు యిచ్చిన విషయం వాస్తవమని మా రిపోర్టులో ఒప్పుకుంటున్నారు. ఇమ్మీడియేట్‌గా పొజిషన్ ఇవ్వడానికి మంత్ ఎండింగ్ లోపల ఇవ్వడం జరుగుతుందంటున్నారు. స్టాండింగ్

క్రాప్ ఉండడం వల్ల ఇవ్వలేదని మా అధికారులు చెప్పారు. వారు కోరుతున్న విధంగా వెంటనే పొజిషన్ ఇవ్వడం జరుగుతుంది. అధికారుల మీద చర్య తీసుకుంటాము. ఇందులో అగౌరవపరచినట్లు ఉంటే, వెంకటరెడ్డిగారు చెప్పినట్లు కలెక్టరుగారితో మాట్లాడి ఇమ్మీడియేట్‌గా తెలుసుకుని వారిపై చర్య తీసుకుంటామని తెలియచేస్తున్నాను.

**21 మార్చి, 1996**

**అంశం: (3) ఆదిలాబాద్ జిల్లాలోని 14 సరిహద్దు గ్రామాలను మహారాష్ట్ర ప్రభుత్వము బలవంతంగా స్వాధీనం చేసుకొనుటకు గూర్చి రెవెన్యూమంత్రి (శ్రీ టి.దేవేందర్ గౌడ్) సమాధానం**

**ఇది ఇంటర్ స్టేట్ డిస్‌ప్యూట్ కావడం వల్ల, కేంద్రం పార్లమెంటులో బిల్లు పాస్ చేయవలసి ఉంటుందని, కేంద్రం డిసైడ్ చేయవలసి ఉంటుందని తెలపడం జరిగింది.**

అధ్యక్షా, ఆదిలాబాద్ జిల్లాలోని 14 గ్రామాలకు సంబంధించి మన ప్రభుత్వానికి, మహారాష్ట్ర ప్రభుత్వానికి 1962 నుండి వివాదం ఉంది. చాలా సందర్భాలలో సమావేశాలు ఏర్పాటు చేసుకొని 18.2.83న ఒక అంగీకారానికి రావడం జరిగింది. హైదరాబాదులో ఆ అంగీకారం కుదిరింది. దాని ప్రకారం 14 గ్రామాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉంటాయి. ఇందులో మహారాష్ట్ర ప్రభుత్వానికి ఎటువంటి హక్కు గాని, ఇతర టెనెన్సీ అధికారాలు గానీ ఉండవు అని చాలా స్పష్టంగా ఎగ్రిమెంట్ చేసుకోవడం జరిగింది. దురదృష్టవశాత్తు వారు దాన్ని డీవియేట్ కావడం జరిగింది. 7.7.90లో కూడా ఆ ఎగ్రిమెంట్‌ను యాక్సెప్ట్ చేస్తున్నట్లుగా మహారాష్ట్ర వారు కన్‌ఫర్మేషన్ పంపించారు. కానీ 5.8.93న దీన్ని తాము యాక్సెప్ట్ చేయడం లేదని, ఇది ఇంటర్ స్టేట్ డిస్‌ప్యూట్ కావడం వల్ల, కేంద్రం పార్లమెంటులో బిల్లు పాస్ చేయవలసి ఉంటుందని, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా డిసైడ్ చేయవలసి ఉంటుందని తెలపడం జరిగింది.

తాము ఆ ఎగ్రిమెంట్‌ను యాక్సెప్ట్ చేయడం లేదని 1993లో మహారాష్ట్ర ప్రభుత్వం స్వయంగా తెలియజేసిన సంగతి ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ప్రభుత్వం ఏ రకమైన కార్యక్రమాలు చేస్తున్నదో, ఏయే కార్యక్రమాలు చేయబోతున్నారో, ఏ విధంగా వారు మనకు సంబంధించిన గ్రామాలలో ఇంటర్‌ఫియర్ అవుతున్నారో మనకు తెలుసు. ఒక ఇన్సిడెంట్ చెబుతాను. 18.1.96 నాడు, గౌరవ శాసనసభ్యులు శ్రీ పురుషోత్తమరావు చెప్పినట్లు

చంద్రాపూర్ కలెక్టరు, రాజూరా సబ్ కలెక్టరు, రాజూరా ఎమ్మెల్యే అందరూ వచ్చి, 14 గ్రామాల్లో తాము పట్టాలు ఇవ్వనున్నట్లుగా తెలుపడం జరిగింది. అసలు సమస్య ఏమిటంటే అది రిజర్వ్ ఫారెస్ట్. రిజర్వ్ ఫారెస్టులో పట్టాలు ఇవ్వడం కుదరదు. మహారాష్ట్ర ప్రభుత్వం వారు అక్కడకు వచ్చి 14 గ్రామాల ప్రజానీకంతో సమావేశం ఏర్పాటు చేసుకొని మేము మీకు పట్టాలు ఇస్తాము.

మీరు మహారాష్ట్ర ప్రభుత్వంలో వుండి పోండి.. అనే విధంగా ప్రకటన చేయగానే తెల్లవారగానే 19వ తేదీనాడు మన జిల్లా కలెక్టర్‌గారు ఇంటిమేషన్ ఇచ్చారు. వారు ఇల్లీగల్‌గా మన గ్రామాలలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని కలెక్టర్‌గారు తెలుపగానే, మన ప్రభుత్వం వెంటనే స్పందించడం జరిగింది. మన రెవెన్యూ సెక్రటరీ, మహారాష్ట్ర రెవెన్యూ సెక్రటరీకి, చంద్రపూర్ జిల్లా కలెక్టరుకు ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వడం జరిగింది. 'మా గ్రామాల్లో మహారాష్ట్ర ప్రభుత్వం కార్యక్రమాలు చేపట్టడం మంచి పద్ధతి కాదు' అని మన ప్రిన్సిపల్ సెక్రటరీ మహారాష్ట్ర ప్రభుత్వానికి ఇంటిమేషన్ ఇవ్వడం జరిగింది అని తమ ద్వారా సభకు తెలియజేస్తున్నాను. అదే విధంగా ముఖ్యమంత్రిగారు ఇమ్మీడియెట్‌గా 18.3.96 నాడు కేంద్ర హంశాఖ మాత్యులు చవాన్‌గారికి చెప్పారు. రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు ఎగ్రిమెంట్ చేసుకున్న తరువాత దానిని ఆనర్ చేయకుండా మహారాష్ట్ర ప్రభుత్వం ఈ విధంగా చేయడం మంచిది కాదు. వారు ఎట్టి పరిస్థితుల్లో ఇంటర్ ఫియర్ కాకూడదు. ఆ 14 గ్రామాలు ఈ రాష్ట్ర ప్రభుత్వానివి.

ఈ రాష్ట్ర ప్రభుత్వానికే పరిపూర్ణ అధికారాలు ఉంటాయి అని మన ముఖ్యమంత్రిగారు చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. మహారాష్ట్ర వారు మరలా ఒక లెటర్ రాశారు. 16.2.96 నాడు హై పవర్ కమిటీ వేశాము. మహారాష్ట్ర రెవెన్యూ మినిష్టర్, కోఆపరేటివ్ సివిల్ సప్లయిస్ మినిష్టర్, అభిప్రాయాలు తెలుసుకుంటారని వారు మనకు లెటర్ ద్వారా తిరిగి గ్రామ ప్రజల అభిప్రాయాలు తెలుసుకుంటారని వారు మనకు లెటర్ ద్వారా ఇంటిమేషన్ యిచ్చారు. ఇది చాలా అన్యాయం. వారు స్వయంగా ఒకసారి అగ్రీ అయ్యాక, రెండు రాష్ట్రాల మధ్య ఎగ్రిమెంట్ కుదిరిన తరువాత తిరిగి తోడడం, హై పవర్ కమిటీ వేసి ప్రజల అభిప్రాయాలను తెలుసుకుంటామని అనడం, ఆ విధంగా ప్రవర్తించడాన్ని నేను తీవ్రంగా ఖండిస్తున్నానని తమ ద్వారా వారికి తెలియజేస్తున్నాను. దీనిలో ఎటువంటి భేదాభిప్రాయాలు లేవు. ఆ 14 గ్రామాలకు సంబంధించి లా సెక్రటరీతోను, ఉన్నతాధికారులతోను సమావేశం ఏర్పాటు చేశాము. ఆర్టికల్ 6 ప్రకారం ఇమ్మీడియెట్‌గా హైకోర్టుకు వెళ్లవచ్చునని లా డిపార్ట్‌మెంట్ చెప్పింది. త్వరలో రిట్ పిటిషన్ వేస్తాము. అవసరం అయితే సుప్రీంకోర్టుకు కూడా వెడతాము. కేంద్ర ప్రభుత్వం దృష్టికి కూడా తీసుకువెళ్లాము. ఆ గ్రామాల ప్రజానీకం ఏ ప్రభుత్వం నుండి అయినా తమకు అనుకూలమైన కార్యక్రమాలు వస్తే వాటిని అనుభవించడానికి ప్రయత్నం చేస్తున్నారు. మన ప్రభుత్వం నుండి

రెండు రూపాయలకు కిలో బియ్యం, సబ్సిడీలు తీసుకుంటున్నారు. అక్కడ మన ప్రభుత్వం, ఆ ప్రభుత్వం కూడా ఎన్నికలు నిర్వహించడం జరిగింది. మహారాష్ట్ర ప్రభుత్వం స్వయంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో ఒక అంగీకారానికి వచ్చిన తరువాత, ఈ రకమైన కార్యక్రమాలు చేపట్టడం మంచిది కాదని తమ ద్వారా సభకు తెలియజేస్తున్నాను. ఇందులో వెనక్కుపోయే ప్రసక్తి లేదు. ఇవి మన గ్రామాలు.. వాటిని తప్పనిసరిగా రక్షించుకుంటామని తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, గౌరవసభ్యుని అభిప్రాయంతో నేను ఏకీభవిస్తున్నాను. మరలా ఎగ్రిమెంట్‌ను తిరగదోడే ప్రసక్తి లేదు. స్పష్టంగా ఒకసారి ఎగ్రిమెంట్ జరిగి 14 గ్రామాలు మనవేనని వారు ఒప్పుకోవడం జరిగింది. మన రాష్ట్ర ప్రయోజనాలను కాపాడవలసిందిగా మహారాష్ట్ర ముఖ్యమంత్రికి, కేంద్ర హోం శాఖామంత్రి గారికి మనం ఇంటిమేషన్ ఇచ్చాము. అదే విధంగా మన అడ్మినిస్ట్రేషన్ ఎక్కడా వెనక్కి పోవడం లేదు. మొన్న జరిగిన ఎన్నికలను కూడా చాలా పకడ్బందీగా నిర్వహించాము. వారు పోలింగ్ స్టేషన్‌గా ఉన్న స్కూలుకు తాళాలు వేసినప్పటికీ, పోలింగ్ కండక్ట్ చేశాము. ఎట్టి పరిస్థితుల్లోను మనం వెనక్కుపోయే ప్రసక్తి లేదు. సభ్యులు చెప్పినట్లుగా కావాలంటే సీనియర్ ఆఫీసర్‌ను అక్కడ డెప్యూట్ చేస్తాము. అక్కడి కార్యక్రమాలను పూర్తిగా మన అదుపులోకి తీసుకోవడం జరుగుతుందని తమ ద్వారా సభకు తెలియజేస్తున్నాను.

**28 ఆగష్టు, 1996**

## అంశం: రాష్ట్రంలో గ్రామ సేవకుల జీతాల పెంపుదలను గూర్చి రెవెన్యూ మంత్రి (శ్రీ టి. దేవేందర్ గౌడ్) ప్రకటన

ఆంధ్రప్రదేశ్ గ్రామ సేవకుల సంఘం, తెలంగాణ గ్రామ సేవిక సంఘం కొన్ని డిమాండ్లతో తమ విన్నపాలను ప్రభుత్వానికి సమర్పించారు. ఇతర రాష్ట్రాలలో పనిచేస్తున్న వారితో సమానంగా రాష్ట్రంలో పనిచేస్తున్న గ్రామ సేవకుల జీతాలను పెంచాలని కూడ వారు అందులో కోరారు.

గ్రామ సంఘం సమర్పించిన విన్నపాలను ప్రభుత్వం పరిశీలించి, గ్రామ సేవకుల ఇబ్బందులను పరిశీలించడానికిగాను 16.7.93 తేది రెవెన్యూ (వి.ఏ.) శాఖ ఎం.ఎస్.నెం.646 జీవోల ఒక సంఘాన్ని ఏర్పాటు చేయడమయింది. ఈ సంఘం 26.3.94 తేదీన తమ నివేదికను సమర్పించింది. సంఘం చేసిన సిఫారసుల ఆధారంగా ఈ క్రింద తెలియజేసిన ప్రయోజనాలను గ్రామ సేవకులకు వర్తింపజేయడమైనది.

1. గ్రామ సేవకులు తక్కువ జీతాలు పొందే ఉద్యోగులు అయినందువలన, రెవెన్యూ కార్యాలయములలో నైటు అటెండరు డ్యూటీలను కేటాయించరాదని కలెక్టర్లకు అవసరమైన ఆదేశాలను జారీ చేయడమైనది.

2. జిల్లాను ఒక యూనిట్‌గా పరిగణిస్తూ వారి అర్హతను బట్టి గ్రామ సేవకులతో అటెండరు ఖాళీలను భర్తీచేయడానికి 20 శాతం దామాషాను నిర్వహిస్తూ ఉత్తర్వులను జారీ చేయడమయింది.

3. గ్రామ సేవకులు మరణించినపుడు వెంటనే అంత్యక్రియల నిమిత్తం రూ. 1000/- చెల్లించాలని ఉత్తర్వులు జారీ చేయడమయింది.

4. మరణించిన గ్రామ సేవకుల సమీప బంధువులకు గ్రూపు ఇన్సూరెన్సు చెల్లించాలని ఉత్తర్వులను జారీ చేయడమయింది.

5. వారి అర్హతలను బట్టి ఎస్.సి, బి.సి. ఆర్థిక సహాయ సంస్థల ద్వారా మార్జిన్ పైకం సబ్సిడీ సమకూరుస్తూ గ్రామ సేవకులకు సైకిలు అడ్వాన్సులను ఇవ్వవలసిందిగా ఉత్తర్వులు జారీ చేయడమయింది.

6. అర్హులైన గ్రామసేవకులను వి.ఏ.ఓలుగా నియమించడానికి ప్రాధాన్యత నివ్వవలసిందిగా ఉత్తర్వులను జారీచేయడమయింది.

దరిమిలా, గ్రామ సేవకులకు నెలకు చెల్లిస్తున్న గౌరవవేతనాన్ని రూ. 410/- నుండి నెలకు రూ. 500/- పెంచడమయింది. మండల ప్రధాన కార్యస్థానం నుండి 8 కిలో మీటర్ల పరిధిలోపల నివసిస్తున్న గ్రామ సేవకులకు రూ. 10/- భత్యాన్ని కూడ చెల్లించాలని ఉత్తరువులు జారీ చేయడమయింది.

గ్రామ సేవకుల సంఘం మళ్లీ సమర్పించిన విన్నపాన్ని పురస్కరించుకొని, గ్రామ సేవకుల ప్రతినిధులతో 26.2.96 తేదీన రెవెన్యూ శాఖ మంత్రిగారు ఒక సమావేశాన్ని ఏర్పాటుచేసి ఈ క్రింద తెలియజేసిన అదనపు సౌకర్యాలను కూడ గ్రామ సేవకులను వర్తింప చేశారు.

1. ఎం.ఆర్.ఓ.ల ద్వారా జీతాలు చెల్లించడం.

2. అర్హతలనుబట్టి, అమలులోవున్న నియమావళిని అనుసరించి ఎస్.సి. ఎస్.టి, బి.సి, వంటి ఇతరులతో సమానంగా ఇండ్ల స్థలాలను సమకూర్చి, ఇండ్లను నిర్మిచడం.

3. వారి అర్హతనుబట్టి, అమలులో వున్న నియమావళిని, ఎస్.సి,ఎస్.టి, బి.సిలతో సమానంగా ప్రభుత్వ బంజరు భూములు, దేవాదాయ భూములను మంజూరు చేయడం.

4. గ్రామ సేవకులకు గుర్తింపు కార్డులను ఇవ్వడం.

శ్రీ రాఘవరెడ్డి గారి సమక్షం లోనే నేను కూడా ప్రతినిధులతో మాట్లాడాను. రాఘవరెడ్డిగారితో నేను ఏకీభవిస్తున్నాను. సమాజంలో ఉన్నటువంటి అట్టడుగువర్గాలు ఈ వృత్తిలో ఉన్నారు. వారికి ఇప్పుడు రూ. 500/- జీతం ఇవ్వడం జరుగుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా 50 వేల మంది ఉన్నారు. నేను అదే రోజు వారికి తెలియచేశాను. ఉన్నటువంటి ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని నాన్‌ఫైనాన్స్ డిమాండ్లు ఏవైతే ఉన్నాయో వాటి అన్నిటిని కూడా తప్పనిసరిగా కలెక్టరుగారికి ఆదేశాలు జారీ చేసి అవి అమలు అయ్యేటట్లు ప్రయత్నం చేస్తానని చెప్పాను. దానికి అనుగుణంగానే మేము కొన్ని జి.ఓ.లు కూడా జారీ చేశాము. రూ. 500 అంటే బిలో పావర్టీలైను క్రింద ఎలిజిబిలిటీ ఉన్న పేదలే కనుక మాకు ఇళ్ల పట్టాలు ఇవ్వమని అడిగారు. అర్హులైన వారందరికి ఇళ్ల పట్టాలు ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశాము. గ్రామంలో ఇద్దరు, ముగ్గురు ఉంటారు.

వీకర్ సెక్షన్సు హౌసింగ్ కాలనీ లోపల ఇళ్లు ఇవ్వమని అడిగారు. దానికి ఎగ్రీ అయ్యాము. దానికి తగినటువంటి ఆదేశాలు ఇచ్చాము. వీరు ఎక్కడ పడితే అక్కడ తిరగాలి. యాక్సిడెంటులో ఎవరైనా చనిపోతే కాపలాకు మమ్ములను పంపుతుంటారు. అందుచేత ఒక సైకిల్ ఉంటే బాగుంటుంది అన్నారు. డి.ఆర్.డి.ఎ స్కీమ్‌లో సబ్సిడీపైన వీళ్లు ఎలిజిబిలిటి ఉన్న క్యాడర్‌లో వస్తారు కనుక వారికి సైకిల్ ఇచ్చే ఏర్పాటు చేయమని జిల్లా కలెక్టరుకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఎంతవరకు అమలు అవుతుందోనని శ్రీ రాఘవరెడ్డిగారు ఆందోళన వ్యక్తం చేశారు. నేను అమలు అయ్యేటట్లు తప్పనిసరిగా చూస్తాను. గ్రామాల్లో ఇద్దరు, ముగ్గురే ఉంటారు కాబట్టి ఇది పెద్ద సమస్య కాదు. కలెక్టర్లు శ్రద్ధ తీసుకొని వెంటనే అమలుచేసేదానికి నేను తప్పనిసరిగా చర్య తీసుకొంటాను. వీళ్ళకి జీతాల సంగతి అడిగారు. రూ. 200, 300 పెంచినా రూ. 20,30 కోట్ల రూపాయలు అవుతుంది. ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని వారికి న్యాయం చేయడానికి ప్రయత్నం చేస్తామని మీ ద్వారా సభ్యులకు తెలియచేస్తున్నాను.

అధ్యక్షా, గతంలో కూడా నేను చెప్పాను. వారి పైన మాకు సింపతీ ఉంది. వి.ఎ.ఒ.లు ద్వారా వారికి జీతాలు ఇచ్చినట్లయితే వారు ఇబ్బంది పడుతున్నారని గౌరవ శాసన సభ్యులు అప్పుడు చెప్పారు. ఎం.ఆర్.ఒ.ద్వారా మాకు ఇప్పిస్తే కనీసం వచ్చిన రూ. 500 మా చేతికి అందుతాయి అన్నారు. అదేవిధంగా ఆర్డర్లు జారీ చేశాము. నేను తప్పకుండా చూస్తాను. ఎవరూ కూడా సొంత పనులకు వారిని వాడుకోకుండా, ఇళ్లలో పనిచేయించుకోకుండా ఉండాలని చెప్పి ఖచ్చితంగా అమలు అయ్యేటట్లు చర్య తీసుకోమని కలెక్టర్లుకు చెప్పాము,

అమలు అయ్యేటట్లు చూస్తాము. గౌరవ సభ్యులు మాట్లాడుతూ వీరిని ట్రాన్స్‌ఫర్స్ చేస్తున్నారు. ఇది మంచి పద్ధతి కాదన్నారు. వీరి విషయములో ట్రాన్స్‌ఫర్స్ లేవు. అలాంటి ఉత్తర్వులను ఏమీ ఇవ్వలేదు. గ్రామ సేవకులకు ట్రాన్స్‌ఫర్స్ లేవు. అదే విధంగా ఆరు నెలలకు ఒకసారి కంపల్‌సరిగా మీటింగ్స్ కండక్ట్ చెసినట్లయితే ఆ మీటింగులో వీరి సమస్యలు చర్చకు వస్తాయి. ఎవరైనా జిల్లాలో అమలు జరపనట్లయితే వారికి అవకాశం దొరుకుతుంది. వేదికగా అవకాశం దొరుకుతుంది అన్నారు. తప్పనిసరిగా అది అమలు అయ్యేటట్లు, మీటింగ్స్ పెట్టాలని జిల్లా కలెక్టర్స్ అందరికీ ఆదేశాలు ఇవ్వడం జరుగుతుంది.

**30 ఆగస్టు, 1996**

## అంశం: మెదక్ జిల్లా రామచంద్రాపురం, పటాన్‌చెరువు మండలాల్లోని ప్రభుత్వ భూమి దురాక్రమణ చేయుట గూర్చి

అధ్యక్షా, గౌరవనీయ శాసనసభ్యులు చాలా మంది చాలా విషయాలు లేవదీశారు. రాఘవరెడ్డిగారు, నాగేశ్వరరావుగారు ముఖ్యంగా సిహెచ్. రాజేశ్వరరావుగారు చెప్పినటువంటి విషయాలు ప్రతి రోజూ పత్రికలలో చాలా వస్తున్నాయి. అదే విధంగా మా దగ్గరకు కూడా కంప్లయింట్స్ వస్తున్నాయి. చట్టంలో ఉన్న లొసుగుల వలన నిస్సహాయ స్థితి వుండే పరిస్థితి కూడా వున్నది. అది వాస్తవం. ఈ రియాలిటీని మనమందరం కూడా కాదనలేము. నేను ఇంతకు ముందే చెప్పాను. ఒకసారి ఫ్లోర్ లీడర్స్‌మంతా సమావేశమగుదాము. లా డిపార్ట్‌మెంట్ వాళ్లతో చర్చించి చట్టంలో వున్న లొసుగులను కొన్నిటిని అయినా మార్చకపోతే ఈ సమస్యకు పరిష్కార మార్గం దొరకదు. దాని పైన మేము ఓపెన్‌గా ఉన్నాము.

> **భూమికి సంబంధించిన వ్యవహారాలలో సభ్యులు ఏది అడిగినా ఎప్పుడూ కాదని అనలేదు. వాస్తవాలు బయటకు రావాలి. అందుకే దుండిగల్, మియాపూర్ భూముల పైన హౌస్ కమిటీని వేశాం.**

ఖచ్చితంగా ఎలాంటి చర్యను అయినా తీసుకోవడానికి ప్రభుత్వం సిద్ధంగా వున్నది. కావలసిన సజెషన్స్ ఇవ్వండి. భూమికి సంబంధించిన వ్యవహారాలలో సభ్యులు ఏది అడిగినా ప్రభుత్వం ఎప్పుడూ కాదని అనలేదు. వాస్తవాలు బయటకు రావాలనే ఉద్దేశ్యంతోనే దుండిగల్, మియాపూర్ ఇలాంటి భూముల పైన హౌస్ కమిటీని వేయడం జరిగింది. ఈ విషయంలో కూడా అన్ని చర్యలు తీసుకుంటాము. కానీ వారు ఇంకా ఇలాంటివి ఎన్నో బయటకు తీయగలుగుతాము అనుకుంటే తప్పనిసరిగా మాకు ఎలాంటి అభ్యంతరం లేదు.

అదే హౌస్ కమిటీకి దీనిని కూడా రెఫర్ చేస్తాము. అతి త్వరలోనే ఈ సమావేశం ఏర్పాటు చేస్తాము. దానికి కూడా సజెషన్స్ యివ్వవలసిందిగా కోరుతున్నాను.

**3 సెప్టెంబరు, 1996**

## అంశం: విజయనగరం జిల్లా, కొమరాడ మండలంలోని కునేరు గ్రామానికి ఆనుకుని ఉన్న ఒరిస్సా రాష్ట్రంలోని నాగావళి నదిలో జరిగిన పడవ దుర్ఘటన గురించి రెవెన్యూమంత్రి (శ్రీ టి. దేవేందర్ గౌడ్) సమాధానం

31.8.1996 తేదీన ఉదయం 10.30 నుండి 11.00 గంటల మధ్య నాగావళి నదిలో ఘోరమయిన పడవ ప్రమాదం జరిగిందని, ఒరిస్సా రాష్ట్రం సరిహద్దులో వనిజ గ్రామంనుండి రాయగడ జిల్లాలోని కెరడ గ్రామానికి 46 మందిని తీసుకెళుతున్న నాటు పడవ నది మధ్యలోకి రాగానే ఈ ప్రమాదం జరిగిందని 1.9.1996 తేదీన విజయనగరం కలెక్టరు, జిల్లా మెజిస్ట్రేటు ప్రభుత్వానికి తెలియజేసారు. ఈ ప్రమాదంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారు 5 మంది, ఒరిస్సాకు చెందిన వారు ఒకరు మొత్తం 6 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ దురదృష్టవంతులయిన పడవ ప్రయాణీకులందరూ చాలామటుకు విజయనగరం జిల్లా, పార్వతీపురం రెవెన్యూ డివిజను కొమరాడ మండలంలోని కిన్నిడి, తెలిసు, సిక్కవరం, లాబెసు, గునడ గ్రామాలకు, జి.ఎల్.పురం. మండలంలోని చోరుపల్లి, జర్నా గ్రామాలకు చెందిన వారు. వీరంతా విజయనగరం జిల్లా, కొమరాడ మండలంలోని కునేరులో శనివారం రోజున ప్రతివారం జరిగే సంతకు వెళ్లుతుండగా ఈ ప్రమాదం జరిగింది. పడవ నిర్వాహకులు ఒరిస్సాకు చెందిన వారు. ప్రమాదం కూడా ఒరిస్సా రాష్ట్ర హద్దులలో జరిగింది.

మొత్తం 46 మంది వ్యక్తులు మునిగిపోగా వారిలో 35 మంది ఆంధ్రప్రదేశ్‌కుచెందిన వారు, 11 మంది ఒరిస్సా రాష్ట్రానికి చెందినవారని నివేదికలు అందాయి. 24 మంది వ్యక్తులు నదిని ఈది ఈ దుర్ఘటన నుండి బయటపడ్డారు. వారిలో 17 మంది మన రాష్ట్రానికి చెందినవారు, 7 మంది వ్యక్తులు ఒరిస్సా రాష్ట్రానికి చెందినవారు. వీరేకాక 16మంది జాడ ఇంకా తెలియడంలేదు. (వీరిలో13 మంది ఆంధ్రప్రదేశ్‌కు చెందినవారు కాగా, ముగ్గురు ఒరిస్సా రాష్ట్రానికి చెందినవారు) కొమరాడ స్టేషన్ హౌస్ ఆఫీసర్, సి.ఆర్.పి.సి. 174 సెక్షను క్రింద నేరం నెం. 270/96 గా ఒక కేసును రిజిస్టర్ చేసుకున్నారు.

ఇద్దరు పోలీసు డిప్యూటీ సూపరింటెండ్ల నాయకత్వంలో రెండు గాలింపు, సహాయ బృందాలను నియమించి, జాడ తెలియని వ్యక్తులను గుర్తించడానికి జిల్లా యంత్రాంగం అవసరమైన అన్ని చర్యలను చేపట్టింది. జాడ తెలియని వ్యక్తులను కనుగొనడానికి, బ్రతికి

బయటపడ్డ వారు ఎవరైనా ఉన్నట్లయితే, వారికి అవసరమైన సహాయాన్ని అందించడానికి నాగావళి నదీ పొడవునా గల ప్రాంతంలో రెవిన్యూ, పోలీసు, అగ్నిమాపక సర్వీసులలోని ఉద్యోగులందరినీ నిరంతరం నిఘావేసి ఉండవలసిందిగా అప్రమత్తం చేశారు. జిల్లా కలెక్టరు మృతుల సమీప బంధువులకు రూ. 10,000/- ల ఎక్స్‌గ్రేషియాను ఇప్పటికే అందించారు.

అధ్యక్షా, ఇది చాలా దురదృష్టకరమైన సంఘటన. నేను లేటెస్ట్‌గా ఇన్‌ఫర్మేషన్ తెప్పించాను. మృతుల్లోని 14 శవాలు దొరికాయని మా కలెక్టరుగారు చెప్పారు. ఇంకా ఎనిమిది మంది శవాలు దొరకవలసి ఉంది. ఈ సంఘటన గురించి తెలుసుకోగానే, ఆ జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రిగారు అక్కడకు వెళ్లారు. వారు ఇంకా అక్కడే ఉన్నారు. గౌరవ సభ్యులు తెలియచేసినట్లుగా ఈ ప్రమాదానికి గురైన వారందరూ కూడా ట్రైబల్స్, పేద ప్రజలు. వారికి ఇప్పటికే 10 వేలరూపాయల ఎక్స్‌గ్రేషియాను కలెక్టరుగారు ఇచ్చారు.చీఫ్ మినిస్టర్ రిలీఫ్ ఫండ్‌నుండి 50 వేల రూపాయలు మేము ఖచ్చితంగా మంజూరు చేస్తామని మీద్వారా స్పష్టంగా తెలియచేస్తున్నాను. అదే విధంగా మరో 50 వేల రూపాయలను ప్రైమ్ మినిష్టర్ రిలీఫ్ ఫండ్‌నుండి తెప్పించడానికి మేము ప్రయత్నం చేస్తామని మీ ద్వారా తెలియచేసుకొంటున్నాను. అదే విధంగా అక్కడ ఉన్నటువంటి ఐ.టి.డి.ఏ., వి.ఓ.కు నేను చాల స్పష్టంగా చెప్పాను - ఎవరయితే చనిపోయారో, వారి పిల్లలకు స్కూల్స్‌లో చేర్పించే ఏర్పాటు చేయమని, అదే విధంగా జీవనాధారం కోల్పోయిన వారికి, మృతుల పేరెంట్స్ ఎవరయినా ఉన్నట్లయితే వారికి ఐ.టి.డి.ఏ. స్కీమ్‌లో ఏదైనా ఒక స్కీమ్ ద్వారా తగిన సహాయం చేయవలసిందిగా తెలియచేయడం జరిగింది.

ప్రమాదానికి గురైన పడవ ఒరిస్సా రాష్ట్రానికి చెందినది. గౌరవ సభ్యులు లక్ష్మణరావు గారు మాట్లాడుతూ, మండల ప్రజాపరిషత్తు వారు బోటు రవాణా కొరకు ఆక్షన్ వేస్తారని చెప్పారు. వారు చెప్పినట్లుగా ఈ బోటు రవాణా రెగ్యులేషన్ పవర్స్‌ను మండల ప్రజా పరిషత్ వారికి ఇస్తే బాగుంటుందని మేము కూడ అనుకొంటున్నాం. ఆ విధంగా తగిన చర్యలు తీసుకొంటామని గౌరవ సభ్యులకు తెలియచేసుకొంటున్నాను.

అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగినట్లుగా బ్రిడ్జి కట్టడానికి అవకాశం ఉందేమో చూడవలసిందిగా నేను వెంటనే విజయనగరం జిల్లా కలెక్టరును ఆదేశిస్తాను. కాకపోతే, అది ఒరిస్సా రాష్ట్ర సరిహద్దులో ఉంది. మనం కట్టడానికి వీల్లేదు. మన రాష్ట్ర సరిహద్దుల్లో అయితే తప్పనిసరిగా చేపడతాం. అయితే అరుణగారు చెప్పినట్లుగా ఇంటర్- స్టేట్ కాదు అని చెప్పడానికి వీల్లేదు. అదే మాదిరిగా లక్ష్మణరావుగారు చెప్పినట్లుగా, మండల ప్రజాపరిషత్ వారికి బోటులపై పవర్స్ ఇచ్చే విషయమై, పరిశీలించి తగు చర్యలు తీసుకుంటాం. అదే విధంగా దివాకర్‌రెడ్డి గారు చెప్పినట్లు కర్నూలు జిల్లాలో జరిగిన సంఘటనపై స్టేట్‌మెంట్ ఇచ్చేటప్పుడు చెపుతాను.

**9 సెప్టెంబరు, 1996**

**అంశం: కడపజిల్లా పెండ్లమర్రి మండలములో నందిమండలంవద్ద గల కాజ్‌వేలో పాపాఘ్ని నదిలో లారీ బోల్తా పడిన సంఘటన గూర్చి: రెవెన్యూ మంత్రి (శ్రీ టి. దేవేందర్ గౌడ్) ప్రకటన**

07.9.1996 వ తేదీ శుక్రవారం సుమారు 3.45 గంటలకు ఒక లారీ పులివెందుల నుండి కడపకు సున్నపురాయి తీసుకువెళ్తూ పెండ్లిమర్రి మండలం నందిమండలం గ్రామంవద్ద గల కాజ్‌వేపై కడపవైపు వెళ్లేందుకు నదికి ఇవతల వైపు వేచియున్న సుమారు 60 మంది వ్యక్తులతో నదిని దాటుతుండగా ఈ దుర్ఘటన జరిగింది. అందిన సమాచారం ప్రకారం సదరు కాజ్‌వే వద్ద పాపాఘ్ని నదిలో ప్రవాహవేగము అధికంగా ఉన్నందున నదికి ఇరువైపుల ఆర్టీసీ బస్సులు, వగైరా వాహనాలు నిలిపివేయబడినవి. కాగా ప్రమాదానికి గురైన లారీ డ్రైవరు, ఒకటి రెండు ట్రాక్టర్లు నదిని దాటడం గమనించి తన వాహనాన్ని కూడా నదిని దాటించడానికి ప్రయత్నించినట్లు తెలుస్తున్నది. లారీ డ్రైవరు కాజ్‌వే వద్ద నీటిలో ఉన్న రోడ్డు యొక్క వెడల్పును తప్పుగా అవగాహన చేసుకున్నందున కొంతదూరం వెళ్లిన తరువాత లారీ ఎడమవైపు వాలి కదలలేకపోయినది. వేగం పెంచి లారీని ముందుకు నడిపించేందుకు ప్రయత్నించినప్పుడు నదిలోని నీటి ప్రవాహ వేగానికి లారీ నీటిలోనే దొర్లిందని పెండ్లిమర్రి పోలీస్ స్టేషన్‌లో 304 (ఎ) క్రింద నమోదు అయిన కేసు నెం. 63/96 యొక్క ప్రథమ సమాచార నివేదికలో పేర్కొనబడింది.

**ప్రమాదానికి గురైన లారీలో ఎక్కిన వ్యక్తులతో 35 మంది ప్రమాదం నుండి తప్పించుకున్నారు. సుమారు 52 మంది వ్యక్తుల జాడ ఇంకా తెలియరాలేదు.**

ప్రమాదానికి గురైన లారీలో ఎక్కిన వ్యక్తులతో 35 మంది ప్రమాదం నుండి తప్పించుకున్నారు. సుమారు 52 మంది వ్యక్తుల జాడ ఇంకా తెలియరాలేదని జిల్లాలో వేంపల్లి, నందిమండలం మరియు పెండ్లిమర్రిల వద్ద ఏర్పాటు చేయబడిన సహాయ మరియు సమాచార కేంద్రాలకు తెలియవచ్చింది.

రెవెన్యూ మరియు పోలీసు సిబ్బందితో కూడిన 9 సహాయక బృందాలను నదీ ప్రవాహ దిశగా పంపడం జరిగింది. 5 నాటు పడవలను, గజ ఈతగాళ్లను వినియోగించడం వలన కొంతమంది వ్యక్తులను రక్షించగలిగారు.

శనివారం, రాష్ట్ర పశుసంవర్ధక శాఖామాత్యులు మరియు రాష్ట్ర హోంశాఖా

మాత్యులు ప్రమాద స్థలాన్ని సందర్శించారు. జిల్లా కలెక్టరు, జిల్లా పోలీసు సూపర్నెంటు తదితర జిల్లా యంత్రాంగం ప్రమాదం జరిగినప్పటి నుండి సహాయక చర్యలు చేపడుతున్నారు.

ఈ రోజు అనగా, 9-9-96 ఉదయం నుండి ఒక మరపడవను ఉపయోగించడం జరుగుతోంది. జాడ తెలియని వ్యక్తుల యొక్క వివరాలు వార్తాపత్రికలు, రేడియో మరియు దూరదర్శన్ ద్వారా ప్రకటించడం జరుగుతుంది. ఇప్పటివరకు ఒక్క మృతదేహం కూడా దొరికిన సమాచారం అందలేదు. నదిలో నీటి ప్రవాహం ఇంకా ఉధృతంగానే ఉంది.

గౌరవ సభ్యులు తెలియజేసినట్లు దురదృష్టం ఏమంటే పెన్నా రివర్‌కు బాగా వాటర్ వస్తోంది అన్న ఉద్దేశ్యంతో కలెక్టరు గారు తగు చర్యలు తీసుకుని ప్రజలకు తెలియజేస్తూ కాజ్‌లపై పోలీసు పికెటింగ్‌లు పెట్టారు. ఈ నదికి గత 60,70 సంవత్సరాలలో ఇంత వర్షం రాలేదు. దీనిలో అనుకోకుండా వాటర్ రావడం అక్కడున్న వ్యక్తులు చాలామంది బస్‌లు, లారీలు నిలుపుకొని ఉండడం జరిగింది.ఈ ఒక్క లారీ డ్రైవర్ అసమర్థత వల్ల ఈ ప్రమాదం జరిగింది. 97.9 శాతం ఎబౌ నార్మల్ రెయిన్స్ పడడం, చిన్న చిన్న నదులు వాగులు రావడంతో ప్రమాదానికి ఆస్కారం ఏర్పడింది. జనార్థన్‌రెడ్డిగారు సూచించినట్లు ఎక్కడెక్కడయితే మేజర్‌గా కాజ్‌వేస్ పైన ఫ్లడ్స్ వస్తాయో ప్రభుత్వపరంగా కొద్దిగా ఇన్‌ఫర్మేషన్ ఉన్నా వాటివద్ద ఇటువంటి చర్యలు పకడ్బందీగా తీసుకున్నాము. ఇలాంటి వరదలు కడపజిల్లావారు ఇంతకుముందు ఎరగరు. చనిపోయిన వారికి రు.50 వేలు ఎక్స్‌గ్రేషియా సి.ఎం. రిలీఫ్ ఫండ్ నుంచి ఇవ్వడం జరుగుతుంది. అదేవిధంగా ప్రైమ్‌మినిస్టర్ రిలీఫ్ ఫండ్ నుంచి రు. 50/- వేలు మొత్తం లక్ష రూపాయలు ఇవ్వడం జరుగుతుంది.

అధ్యక్షా, గౌరవ సభ్యులు, ముఖ్యంగా వీరశివారెడ్డిగారు మాట్లాడుతూ తమ నియోజకవర్గానికి చెందినవారు 52 మంది చనిపోతేథింతవరకు ఏమీ పట్టించుకోలేదని అన్నారు. నా దగ్గర గ్రామాలవారీగా, ఎవరెవరు మిస్ అయింది వారి పేర్లు, వయసు మొదలైన వివరాలు గల లిస్టు ఉంది. అక్కడి అధికారులు బృందాలుగా ఏర్పడి సరౌండింగ్ విలేజెస్‌లో గల మిస్సింగ్ పర్సన్స్ పేర్లు రిజిస్టర్ చేయించుకున్నారు. 52 మంది నదిలో కొట్టుకు పోయారనడానికి వీలులేదు. ఎరౌండ్ 60 మంది వున్నారని స్టేట్‌మెంట్‌లో ఇచ్చాము. ఆ తరువాత కూడా కొంతమంది తమ వాళ్లు కనబడడం లేదని పేర్లు రిజిస్టర్ చేయించుకున్నారు. 52 మందిని ట్రేసౌట్ చేసినట్లు సమాచారం అందింది. రవీంద్రారెడ్డిగారు మాట్లాడుతూ కిరాయి రౌడీలకు డబ్బు ఇస్తున్నట్లుగా చెప్పారు. వారి హయాంలో ప్రభుత్వపరంగా కిరాయి రౌడీలకు ఎంత డబ్బు ఇచ్చారో నాకు తెలియదు. మేము మాత్రం యివ్వలేదు. ఏది ఏమైనప్పటికీ ప్రభుత్వపరంగా రు.50 వేలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వడం జరుగుతుంది. విఠల్‌రెడ్డి గారు మాట్లాడుతూ ప్రైమ్ మినిస్టర్‌గారి అనుమతి తీసుకున్నారా? అని అడిగారు. మేము

ప్రాశాము. గతంలో ఈ విధంగా పెన్నానది దగ్గర కాజ్‌వే మీద పోలీసులు ఉన్నారని చెప్పాను. ఇక్కడి కాజ్‌వే మీద పోలీసులు ఉన్నారని చెప్పలేదు. అక్కడ ఫ్లడ్స్ వస్తాయని ఊహించలేదు. కనుకనే ప్రమాదం జరిగిందని తమ ద్వారా మంత్రిగారికి మనవి చేస్తున్నాను.

**18 సెప్టెంబర్, 1996**

**అంశం: పశ్చిమగోదావరి జిల్లా బూసరాజపల్లి గ్రామ గిరిజనులపై స్థానిక భూస్వామ్య మద్ధతు దారులు దాడి చేయుట గురించి ప్రభుత్వం తరపున రెవెన్యూమంత్రి (శ్రీ టి. దేవేందర్ గౌడ్) సమాధానం**

అధ్యక్షా, గౌరవసభ్యులు చాలా మంది మాట్లాడారు. ట్రైబల్స్‌కి, నాన్ ట్రైబల్స్‌కి ఉన్న ఈ అలజడికి కారణం భూ సమస్య. ట్రైబల్స్ ఇబ్బంది పడుతున్నారు. ప్రభుత్వం సీరియస్‌గా లేదని గౌరవ శాసనసభ్యులు అన్నారు. ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లో అయినా ట్రైబల్ ఇంట్రెస్ట్‌ను కాపాడితీరుతుందని తమ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

**(అంతరాయం)**

వారు ఆ రోజు ముఖ్యమంత్రితో మాట్లాడే సందర్భంలో నేను అక్కడే ఉన్నాను. నేను పూర్తి జవాబు చెప్పకుండానే వారు రియాక్ట్ అయితే ఎలా? ఇది మా నోటీస్‌కి రాగానే వెంటనే స్పెషల్ సెటిల్‌మెంట్ కోర్ట్‌ని ఏర్పాటు చేశాము. అందరికీ తెలిసినదే. సెటిల్‌మెంట్ కోర్ట్‌లో 25 కేసులు వచ్చాయి. 3 కేసులకుగాను జడ్జ్‌మెంట్ రిజర్వ్‌లో పెట్టారు. హియరింగ్ అయిపోయింది. మిగతా 22 కేసులు స్పీడప్ చేయమని చెప్పడం జరిగింది. ఆ ప్రాంతంలో భూతగాదాలు సెటిల్‌మెంట్ కోర్ట్ ద్వారా సెటిల్ కావాలనేది ప్రభుత్వ లక్ష్యం. అది నిర్వర్తించడం జరుగుతుంది. రెండవ విషయం కేసుల పురోగతి అడిగారు. క్రిమినల్ కేసులకు సంబంధించి చాలా మంది తలలు పగిలాయి. ఇరువైపులా దెబ్బలుతిన్నారు. భూస్వాముల మీద కేసులు పెట్టలేదని వారన్నారు. అది తప్పు. వారి పైన కూడా కేసులు పెట్టడం జరిగింది. గిరిజనులు ఇంకా కొంత మంది జైళ్లలో ఉన్నారని అన్నారు.

**(అంతరాయం)**

క్లియర్‌గా కేసులతో సహా చెబుతాను. ట్రైబల్స్ అందరినీ జైళ్లలో పెట్టారని చెబుతున్నారు. మా అధికారులు దీనికి సంబంధించినంత వరకూ ఎవరినీ పెట్టలేదని చెప్పారు. నేను వెరిఫై చేయించి ఈ కేసుకి సంబంధించి ఎవరు దోషులో వారి మీద తగిన చర్య తీసుకుంటాము. ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరిస్తుందని తమ ద్వారా గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను.

దానిపైన తగిన విధంగా వెంటనే రిపోర్ట్ తెప్పిస్తాను, వెంటనే కలెక్టర్‌తో మాట్లాడతాను. దీనికి సంబంధించి గిరిజనులు జైళ్లలో ఉంటే దీనిని ఏ విధంగా పరిష్కరించాలో ఆలోచన చేస్తాము.

దీనిలో ఏ మాత్రం కాంప్రమైజ్ అయ్యేది లేదని స్పష్టంగా తెలియజేయదలిచాను. విద్యాసాగరరావు గారు బేసిక్‌గా ఒక పాయింట్ రెయిజ్ చేశారు. యాక్ట్ 1/70లో మీ దృక్పథం ఏమిటి? దీని మీద పాలసీ ఏమిటని అడిగారు. ప్రెసిడెంట్‌కి పంపించారని చెబుతున్నారు. కాని అది తప్పు. యాక్ట్ 1/70ఏదయితే ఉందో దాని ప్రకారం ఖచ్చితంగా గిరిజనుల హక్కుల్ని ఈ ప్రభుత్వం రక్షిస్తుంది. అందులో అనుమానం అక్కరలేదు. ఆ సందర్భంగా గౌరవసభ్యులు ఒక సమావేశం ఏర్పాటు చేశారు. ఆ మీటింగ్‌లో కొంత చర్చ జరిగింది. దాని ఫలితమే వీరు మాట్లాడుతున్నారు తప్ప దీనిలో ఎలాంటి మార్పులు చేయడానికి నిర్ణయాలు తీసుకోలేదు. అవసరమయితే ఖచ్చితంగా వీరందరితో డిస్కస్ చేసి మార్పులు, చేర్పులు చేసి ఫర్‌దర్‌గా యాక్షన్ తీసుకుంటాము తప్ప ఏ మాత్రం వీరిని డార్క్‌లో పెట్టి చర్యలు తీసుకునే ఉద్దేశ్యం లేదు.

1/70 అలాగే ఉంది. దీనికి సంబంధించి కొందరి నుండి డిఫరెంట్ రిప్రజెంటేషన్స్ వస్తున్నాయి. అవసరం అనుకుంటే అపోజిషన్ పార్టీ లీడర్స్‌తో మేము చర్చించడానికి సిద్ధంగా ఉన్నాము. వెంటనే మార్చడానికి మేము సిద్ధంగా లేము అని తమ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాము. ట్రైబల్స్‌కి సంబంధించినంతవరకు కలెక్టర్‌కి, అధికారులందరికి స్పష్టమయిన ఆదేశాలు ఉన్నాయి. చాలా టిపికల్ కేసులున్నాయి. నేను క్వశ్చన్ అవర్‌లో రంపచోడవరం ప్రశ్నకు జవాబులో స్పష్టంగా చెప్పాను. నేచర్ ఆఫ్ కేసులు రకరకాలుగా ఉన్నాయి. ట్రైబల్స్ ఇంట్రెస్ట్ ప్రొటెక్ట్ చేయడానికి కచ్చితంగా చర్యలు తీసుకోవలసినదిగా కలెక్టర్లకు స్పష్టమయిన ఆదేశాలు ఇచ్చాము. ఈ విధంగానే చర్యలు తీసుకుంటామని తమ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

గౌరవసభ్యులు క్రిమినల్ కేసుకు సంబంధించి మాట్లాడుతున్నారు. దానికి సంబంధించిన వివరాలు అధికారులతో మాట్లాడుతాను.

నాకు అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారంగా ఈ కేసుకు సంబంధించినంత వరకూ గిరిజనులు జైళ్లలో లేరని మా అధికారులు అంటున్నారు. మా శాసనసభ్యుడు గిరిజనులు జైళ్లలో ఉన్నారని అంటున్నారు. కాబట్టి నేను వెరిఫై చేయించి ఈ కేసుకి సంబంధించి వారుగనుక ఉంటే తప్పకుండా చర్య తీసుకుంటాను. వారికి న్యాయం జరిగేటట్లు చేస్తానని తమద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. కృష్ణారావు గారు మాట్లాడుతూ ఎమ్మార్వో ఆఫీసును తగులబెట్టినవారి పేర్లు అడిగారు. ఆ లిస్ట్ అందుబాటులో లేదు. వారి పేర్లను తెప్పించి ఇస్తాను. దానికి నాకు ఎటువంటి అభ్యంతరం లేదు.

114 మంది గిరిజనులను విడుదల చేశారని మా అధికారులు సమాచారం ఇస్తున్నాను. గౌరవసభ్యులకు నేను మనవి చేసేది ఏమిటంటే, గిరిజనుల పట్ల వారికి ఉన్నటువంటి ఆందోళన మాకూ ఉంది. కృష్ణారావు ఎమ్మార్వో ఆఫీసును తగులబెట్టినవారి పేర్ల లిస్ట్ అడిగారు. ఆ పేర్ల వివరాలు తరువాత తెప్పిస్తాను. వారికి అందజేస్తాను.

పంచాయతీరాజ్ మినిష్టర్ వెళ్లివచ్చారు....

గౌరవ సభ్యులు గిరిజనులను విడుదల చేయాలని చెబుతున్నారు. రేపు బెయిల్ మూవ్ చేస్తారు. ఇమీడియేట్‌గా మా అధికారులను పంపి రేపు ఇమ్మీడియెట్‌గా బెయిల్ మూవ్ చేసి వారికి బెయిల్ వచ్చేటట్లుగా, వారు ముందు విడుదల అయ్యేట్లుగా ఇమ్మీడియెట్‌గా చర్య తీసుకుంటాము. అదేవిధంగా ప్రాజెక్టు ఆఫీసర్‌ని ఎందుకు ట్రాన్స్‌ఫర్ చేశారు, మంచివాడు అంటున్నారు. ల్యాండ్ డిస్‌ప్యూట్ కనుక, స్పెషల్ గ్రేడ్ ఆఫీసర్ ఉంటే అక్కడ బాగుంటుందని వేశాము. కావాలంటే అదే ఆఫీసర్‌ని వేసి కొనసాగించడానికి మాకు అభ్యంతరం లేదు. అతని మూలంగా గిరిజనులకు న్యాయం జరుగుతుందనుకుంటే అతనిని అక్కడే రిటెయిన్ చేయడానికి మాకెలాంటి అభ్యంతరం లేదు. అదే విధంగా మిగతా వారిపైన కేసులు పెట్టాలని; వీరిమీద ఇంకా అన్యాయంగా పెట్టిన కేసులన్నీ విత్‌డ్రా చేయాలని కోరుతున్నారు. దీనిపైన గౌరవ సభ్యులకు నేను విన్నవించుకునేది ఒక్కటే రేపు ఉదయం ఒకసారి ముఖ్యమంత్రి గారి దగ్గర జరిగిన విషయాలు అన్నీ కూడా మీ ముందు పెడతాను. కాదంటే హౌస్ కమిటీ వేయడానికి సిద్ధంగా ఉన్నాను.

మీరు వెళ్లి పరిశీలన చేస్తానంటే మాకు ఎలాంటి అభ్యంతరంలేదు. గిరిజనులకు అన్యాయం జరగకూడదని గవర్నమెంట్ చాలా కృతనిశ్చయంతో ఉంది. గిరిజనులకు ఎలాంటి అన్యాయం జరగకుండా, న్యాయం చేయాలని ప్రభుత్వం భావిస్తున్నది. ఈ కేసులు పక్షపాత ధోరణిలో తీసుకున్నారు, ఇబ్బందులు పెడుతున్నారని మీరు భావిస్తే హౌస్ కమిటీ వేయడానికి మా కెలాంటి అభ్యంతరం లేదు. మీరు సజెషన్స్ ఇవ్వండి. మేము తప్పనిసరిగా చేయడానికి ఉంటుంది. గిరిజనులకు మాత్రం రేపు ఖచ్చితంగా బెయిల్ పిటిషన్ వేస్తారు. గవర్నమెంటు నుంచి మూవ్ చేయమని చెబుతాను. వారుపేద వారు, చేయించలేరనుకుంటే వారికి బెయిల్ పిటిషన్ ఇప్పించేటట్లు ఏర్పాటు చేస్తాను. పి.ఓ.కి ఇమ్మీడియెట్‌గా డైరెక్షన్ ఇస్తాము. మిగతా విషయాలలో మీరు కావాలంటే హౌస్ కమిటీ వేయడానికి నాకు అభ్యంతరంలేదు. మీరు ఏవిధంగా సజెషన్ ఇస్తే ఆ విధంగా చేయడానికి సిద్ధంగా ఉన్నాము.

43 మందిలో ముగ్గురు ట్రైబల్స్ అండర్ ట్రయల్‌లో ఉన్నారని, ఇప్పుడు ఐ.జి. ఇంటిలిజెన్స్ ఇన్‌ఫర్మేషన్ పంపించారు. 43 మంది ట్రైబల్స్ ఉన్నారని, వారిని అందరినీ అరెస్టు చేశారని ఇమ్మీడియెట్‌గా బెయిల్ మూవ్ చేసి వారు విడుదల అయ్యేటట్లగా చర్యలు చేస్తాము.

గౌరవ సభ్యులను రిక్వెస్ట్ చేసేది ఒక్కటే. రేపు మార్నింగ్ ఒకసారి దీనికి సంబంధించిన అన్ని చర్యల గురించి ముఖ్యమంత్రి గారితో మాట్లాడతాము. దాని తరువాత నిర్ణయం తీసుకుందాము. ఇప్పటికి బెయిల్ కూడా ఇవ్వలేదు. ట్రైబల్స్ ఉన్నారు. కేసెస్ విత్‌డ్రా చేసుకోమంటే ఎంతవరకు న్యాయంగా ఉంటుంది. బాధ్యతగల మీరు కూడా ఆలోచన చేయండి. నేను కేసులు ఎలా విత్‌డ్రా చేయాలి?

వాళ్లు విత్‌డ్రా చేసుకోమని అంటున్నారు. నేను వారికి చెబుతున్నాను.

అధ్యక్షా, కేసు యొక్క మెరిట్స్ డిస్కస్ చెయ్యడం అంటే, సమయం ఇవ్వండి. నేను చెబుతాను. మొదటి నుంచీ ఏ విధంగా జరుగుతూ ఉంది అనేది ఒకటి ఉంది. తరువాత ట్రైబల్స్ మీద దాడి చెయ్యడం వరకూ వచ్చింది. ఎం.ఆర్.వో. ఆఫీసు తగులబెట్టారు. ఆత్మరక్షణకు అని వారి మీద వీరు, వీరి మీద వారు....

**ఎమ్మార్వో ఆఫీసు తగలబెట్టారు. గిరిజనులు దాడి చేసింది ఆత్మరక్షణ కోసం అని గౌరవ సభ్యులు అంటున్నారు. 304 నోటీసుకి స్టేట్‌మెంట్ ఇచ్చాను. ఫ్యాక్ట్స్ మీ ముందు పెట్టాను.**

(ఇంటరప్షన్)

ఎమ్మార్వో ఆఫీసు తగలబెట్టారు. గిరిజనులు దాడి చేసింది ఆత్మరక్షణ కోసం అని గౌరవ సభ్యులు అంటున్నారు. 304 నోటీసుకి స్టేట్‌మెంట్ ఇచ్చాను. ఫ్యాక్ట్స్ మీ ముందు పెట్టాను. కేసు ఎట్లా జరిగింది అంటే వారి తలలు పగలకొట్టారు. వారి మీద పెట్టారు. ఆ వివరాలు ఇవ్వమంటే ఇస్తాను.

రాజేశ్వరరావుగారు చెప్పినట్లుగా, మళ్లీ సాయంత్రం 4.00 గంటలకి మీట్ అవుతాము కాబట్టి ఈలోగా మాట్లాడి డెసిషన్ ఇస్తాము.

వారు లేకపోయినా, రేపు ఉదయం క్వశ్చన్ అవర్ తరువాత సభకు డెసిషన్ ఇస్తాను.

◆◆◆

**21 సెప్టెంబర్, 1996**

## అంశం: పశ్చిమ గోదావరి జిల్లా 'వేం్ర్ద' వద్ద గల డెల్టా పేపర్ మిల్స్‌లోని ఏపిఐడిసి షేర్ల అమ్మకం గురించి రెవెన్యూ మంత్రి (శ్రీ టి. దేవేందర్ గౌడ్) సమాధానం

అధ్యక్షా, డెల్టా పేపర్ మిల్స్‌కు సంబంధించిన ఫ్యాక్టరీలలో 27 శాతం షేర్స్ ఉన్నాయి. మీకు అందరికీ తెలుసు. కొత్తగా పరిశ్రమలు పెట్టడానికి, సహాయం చేయడానికి పారిశ్రామికంగా రాష్ట్రం అభివృద్ధి చెందాలని ఐ.డి.సి.ని. ప్రమోట్ చేయడం జరిగింది. ఇందులో 27% షేర్లు పెట్టుకోవడానికి, ఈ మధ్య కాలంలో ఫ్యాక్టరీ నష్టాలకు గురై బి.ఐ.ఎఫ్.ఆర్. వరకు వెళ్లి తరువాత మేనేజ్‌మెంట్ మారడం వలన సక్రమంగా నడుస్తోంది. ప్రాఫిట్‌గా నడుస్తున్న సంగతి గౌరవసభ్యులకు చెప్పారు. ఇది వాస్తవం. అచ్యుతరామరాజుగారు, బి.హెచ్. విజయకుమార్ రాజ్‌గారికి సంబంధించిన ఇతరులు రూ. 30 షేరు ధర ఉండాలని ఐ.డి.సి.ని అడిగారు. అదే విధంగా ప్రస్తుత ఎం.డి.గా ఉన్న శ్రీ నరసింహారాజుగారు 31 రూపాయలకు 16.8.96న ఐ.డిసి నిర్ణయం తీసుకోవాలి బోర్డు మీటింగ్ పెట్టాలనే ఆలోచన ఉంది. మీరు ఇంకో రకంగా చెప్పారు. ఏమయినా ఐ.డి.సి. ప్రభుత్వానికి లాభం వచ్చే పనే చేస్తారు. ఇది ఒక ప్రమోషన్ ఏజెన్సీ కనుక ఎవరయితే జనరల్ ప్రమోటర్స్ వున్నారో వారి బైబ్యాక్ ఎగ్రిమెంట్ రెండుసార్లు ల్యాప్స్ అయింది. రెండవది ఈయన మేనేజ్‌మెంట్‌లో ఎం.డి.గా ఉన్నారు. వాళ్లు బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్‌లో వున్నారు. ఏమి జరిగినా ఇండస్ట్రీని నడపాలనేదే కార్పోరేషన్ ఉద్దేశ్యం. కనుక ఎలాంటి డిస్టర్బెన్స్ కాకుండా కార్పోరేషన్‌కు ఎక్కువగా డబ్బులు వచ్చే విధానాన్ని అవలంభించి, డిస్ ఇన్వెస్ట్‌మెంట్ చేయడం జరుగుతుంది తప్ప ఇంకొకటి కాదు.

గౌరవనీయులు పెద్దలు మాట్లాడుతూ ఐసిఐసిఐ ప్రస్తావన తెచ్చారు. సమాచారం వారికి సరిగ్గా లేదేమో, వారు ఏమి అన్నారు అంటే "యు అపాయింట్ ఎ ప్రొఫెషనల్ మేనేజ్‌మెంట్" అన్నారు. బి.ఐ.ఎఫ్.ఆర్‌లో ఉన్నా ఇది పూర్తిగా లాసెస్‌లో పోతోంది కాబట్టి ప్రొఫెషనల్ మేనేజ్‌మెంట్‌కి ఇవ్వమని వారు చెప్పారు. ఆ సమాచారాన్ని వారు ఇచ్చారు. గత మూడు సంవత్సరాలుగా చూస్తే.. అంటే 1993-94లో రూ. 29 లక్షలు, 1994-95లో రూ.1,58,00,000 లు, 1995-96లో రూ. 9 కోట్లు ఫ్యాక్టరీకి లాభాలు వచ్చాయి. డివిడెండ్ ఇవ్వలేదంటే అక్కడ అసలు ఎన్నడూ డివిడెండ్ ఇవ్వలేదు. ఆ ఫ్యాక్టరీ నష్టాలలో ఉంది. అంతా తీర్చుకుంటూ ఇంకా ఒక కోటి చిల్లర నష్టం ఉంది. ఐ.డి.సి.వారు షేర్స్ ఏ విధంగా అమ్ముతారనేది ఒక అంశం ఉంది. ప్రభుత్వం ఐ.డి.సి. వ్యవహారంలో జనరల్‌గా ఇంటర్‌ఫియర్ కాకుండా ప్రమోషనల్ ఏజెన్సీస్ కాబట్టి వారి నిర్ణయానికే, బోర్డ్‌కే వదిలిపెడుతున్నాము. ఈ విషయంలో మేము స్పష్టంగా ఐ.డి.సి.ని అడుగుతాము. మా

అండర్‌టేకింగ్ కాబట్టి డిస్ ఇన్వెస్ట్‌మెంట్ చేయవలసిన అవసరం ఏమి వచ్చిందని, అవసరం ఉందా లేదా అనేది పరిశీలించమని చెబుతాము. అసలు డిస్‌ఇన్వెస్ట్‌మెంట్ చేయాలనకుండా డబ్బులు వచ్చే విధానాన్ని అవలంభించండని చాలా స్పష్టంగా చెబుతాము.

అధ్యక్షా, చెక్ పవర్ సంగతి అడిగారు. బోర్డ్ డెలిగేషన్ ప్రకారంగా డైరెక్టర్ ఫైనాన్స్ మిస్టర్ మూర్తి అతనికి మాత్రం చెక్ పవర్ ఉంది. అదే విధంగా నేను గతంలో డిస్కషన్ వచ్చినప్పుడు కూడా చెప్పాను. డిస్‌ఇన్వెస్ట్‌మెంట్ చేయము, ఇటువంటి ఆలోచన లేదని చెప్పాను. ఈనాడు కూడా చాలా క్లియర్‌గా చెప్పాను. ఐ.డి.సి. వారిని ఇమీడియేట్‌గా బోర్డ్ డైరెక్టర్స్ మీటింగ్‌లో ఇది ప్లే చేయమని చెబుతాము. ఫస్ట్ మనకు అవసరం ఉన్నదా? లేదా? 27 శాతం మనం అందులో ఉంచిన షేర్స్ అమ్మవలసిన అవసరం ఏమి వచ్చింది? అది ఫస్ట్ పాయింట్. అది లాభాలలో ఉంటే లెటజ్ కంటిన్యూ అన్నది ఫస్ట్ పాయింట్‌గా మీరు ఆలోచన చేయాలని ఐ.డి.సి.వారిని అడుగుతాము. ఇన్ కేస్ ఇద్దరి మధ్య పోటీ ఉన్నది. డబ్బు మంచిగా వచ్చే అవకాశం బాగా ఉన్నది అని ఒకవేళ ఆలోచన వచ్చినట్లయితే మనం వాటిని ఎక్కువ డబ్బులు వచ్చే మెథడ్ అవలంభించి దాని ప్రకారంగా అది డిస్ ఇన్వెస్ట్‌మెమట్ చేయమని చెప్పి నేను వారిని అడుగుతాను, అని చెప్పి సభకు తెలియజేస్తున్నాను.

బోర్డుకు నేను చాలా స్పష్టంగా అర్థం అయ్యే భాషలో చెప్పాను. చాలా స్పష్టంగా చెప్పదలచుకున్నాను. దీనిని డిస్‌ఇన్వెస్ట్‌మెంట్ చేయవలసిన అవసరం ఏమి వచ్చింది అని బోర్డు వారిని స్పష్టంగా అడుగుతాము. సాధ్యమైనంత వరకు ట్రైటు కీపప్ దిస్. కాకపోతే టోటల్లీ ఇటీజ్ ఎ ఫైనానన్షియల్ ట్రాన్సాక్షన్. గతంలో కూడా మనం చూశాము. లాసెస్ జరిగాయి. బికాజ్ నేను కూడా పబ్లిక్ అండర్ టేకింగ్స్ రివ్యూ చెసే కమిటీలో మెంబర్‌గా ఉన్నాను. అశోక్‌గజపతిరాజుగారు మేము చూస్తున్నాము. ఒకవేళ అప్రాప్రియేట్ డెసిషన్ తీసుకుని కొన్ని షేర్స్ డిస్పోజ్ చేసి ఉంటే కొన్ని లాభాలు వచ్చేవి. ఆ విధంగాకాక ఇవ్వాళ పూర్తిగా షేర్స్ పడిపోయాయి. ఇప్పుడు అమ్మాలని ప్రపోజల్స్ పెట్టారు. ఈ విధమైన నిర్ణయం అన్నది బిజినెస్ వ్యవహారంలో తీసుకోకూడదు. అప్రాప్రియేట్ టైంలో తీసుకోకుండా దానికి తక్కువ డబ్బులు వచ్చే విధంగా ఉండకూడదు. ఒకవేళ ఐ.డి.సి. బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ పోటీ పడుతున్నారు. వీళ్లు గతంలో అసలెవరూ మాట్లాడలేదు. నరసింహరాజుగారు నేను కొంటాను అన్నాడు. ఎంతకు కొంటానన్నది చెప్పలేదు. రూ. 30లు అంటే వీరు రూ. 31లకు కొంటానని ఇప్పుడు లెటర్ ఇచ్చారు. పోటీతత్వం ఉంది కనుక, ఐ.డి.సి. లాభాలు వస్తాయనుకుంటే, ఆలోచన చేయమని, ఎక్కువ డబ్బు వచ్చే ప్రయత్నం చేయమని, గవర్నమెంట్ చేయవద్దని కూడా ఖచ్చితంగా చెబుతానమని మీద్వారా సభకు చాలా స్పష్టంగా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, 1975 సంవత్సరం నుంచి ఫ్యాక్టరీ నడుస్తున్నది. విజయకుమార్‌రాజు గారు, మిగతా వారందరి మేనేజ్‌మెంట్‌లో నడిచింది. ఇప్పుడు కాస్త లాభాలలో వస్తున్నది.

దీనితో మనమే ఆ నష్టాలు రావడానికి దీనిమీద ఎంక్వయిరీ పెట్టినా మనంకూడా పార్టనర్స్. ఐ.డి.సి. ఈజ్ ఓన్లీ పార్టనర్. మన తరఫున ఉన్న డైరెక్టర్స్ ఉన్నారు. దానిపైన ఎంక్వయిరీ చేయడం ఎంతవరకూ సాధ్యం అవుతుందో ఒకసారి ఆలోచన చేయండి. ఇప్పుడు మంచి లాభాలలో ఉన్నది. బాగా బూమ్‌లో ఉంది. ఎన్నడూ రానంతగా గత సంవత్సరంలో రూ. 9 కోట్లు లాభాలు వచ్చాయి. లాభాలలో నడుస్తున్న ఫ్యాక్టరీని సిక్ చేయకూడదు. దానికి కావలసిందల్లా మన ఇంటరెస్ట్. ఎ.పి.ఐ.డి.సి. వారి యొక్క ఇంటరెస్ట్ కాపాడడం, ఐ.డి.సి. షేర్స్ కంటిన్యూ చేయడమా, ఒకవేళ డిస్ఇన్వెస్ట్‌మెంట్ చేసినట్లయితే ఎక్కువ డబ్బు ఏ విధంగా షేర్స్ అమ్మడం మూలంగా వస్తుంది. అన్నంతవరకే పరిమితం. దాని ప్రకారంగా ఆలోచన చేసి నిర్ణయం తీసుకుంటాము.

**27 సెప్టెంబర్, 1996**

## అనధికార తీర్మానం

**అంశం: భూగరిష్ట పరిమితి చట్టంలోని లొసుగులను సరిదిద్ది ప్రభుత్వ బంజరు భూములను పేదవారికి పంపిణీ చేసి పెట్టుబడిని సమకూర్చి ఫలసాయాన్ని పంచుకునే ప్రాతిపదికపై వారు స్వంతదారులకు వీలు కలిస్తూ రెవెన్యూ మంత్రి (శ్రీ టి. దేవేందర్ గౌడ్) శాసనాన్ని ప్రవేశపెట్టుట**

అధ్యక్షా, గౌరవ సభ్యులు ల్యాండ్ రెవిన్యూ మీద నాన్ అఫీషియల్ రిజల్యూషన్ మూవ్ చేస్తూ కొన్ని సూచనలు చేశారు. మరి ఈనాడు రాష్ట్రంలో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చే ముందు ఒక విషయం చెప్పాలి. పేద ప్రజానీకం ఇతోధిక జీవనాభివృద్ధికి రాష్ట్రంలో భూసంస్కరణలు అమలు చేయబడతాయి. వాటి మూలంగా పేదవారికి న్యాయబద్ధంగా, చట్టబద్ధంగా తప్పనిసరిగా భూమి పంచవలసి వుందని ఈ చట్టం రూపొందించబడింది. మరి 25 సంవత్సరాలు అయిన తరువాత కూడా 1973లో ఈ చట్టం వచ్చిన తరువాత ముఖ్యంగా 1976లో అస్రవుద్దీన్ కేసులో హైకోర్టు ఇచ్చిన జడ్జిమెంటు ఆధారంగా కొన్ని ప్రత్యేకమయిన సమస్యలు రావడం, ఆ తరువాత ఆ కేసు సుప్రీంకోర్టుకు పోతే 1973లో ఏదయితే ఆదేశాలు ఇచ్చిందో దాని ఆదేశాలు అమలుచేసి మిగిలిన రికార్డుల ప్రకారం, 83 వేల 473 ఎకరాలకుగాను 3,333 ఎకరాల్ని డిక్లరేషన్స్‌లో తప్పుడు విధానాన్ని అవలంభించడంతో హైకోర్టు జడ్జిమెంటును ఆధారం చేసుకుని ఈ భూ సంస్కరణల నుండి బయట పడ్డారని మాకు వచ్చిన రిపోర్టు అని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఆనాడు నేను బి.కాం.

స్టూడెంట్‌ను. ఆనాడు మా లెక్చరర్స్ చెప్పేవారు భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా మన రాష్ట్రంలో భూ సంస్కరణల చట్టం తెచ్చారు, శాసనసభలో బిల్ పాసైంది. ఈ చట్టం మూలంగా ఈ రాష్ట్రంలో ఎన్నో సంస్కరణలు జరగబోతున్నాయి. పేద ప్రజలకు భూమి దొరుకుతుంది. నిరుద్యోగం పోతుంది అని చెప్పేవారు.

ఈ విధంగా ఆనాడు విద్యార్థులుగా మేము భూసంస్కరణల చట్టంపై చాలా నమ్మకంతో వుండేవాళ్లం. కాని దురదృష్టవశాత్తూ ఇంత చేసినా జరిగిందేమిటంటే 5,71,244 ఎకరాల భూమిని మాత్రమే మనం పంచగలిగాము. ఆ మేరకు మాత్రమే పంపకం జరిగిందని మన రికార్డ్స్ చెపుతున్నాయి. అందులోనూ వ్యవసాయ యోగ్యంగా ఎన్ని భూములున్నాయని చూస్తే చాలా మటుకు కొండలు, గుట్టలే తప్ప వ్యవసాయయోగ్యంగా లేని భూములే వున్నాయని మనవి చేస్తున్నాను. అది వాస్తవం., దాచితే దాగేది కాదు. భూసంస్కరణలు వచ్చిన ఇన్ని సంవత్సరాల తరువాత ఇప్పటికీ 1,75,198 ఎకరాల భూమి కోర్టు లిటిగేషన్‌లో వుంది.

ప్రపంచంలో ఏ దేశంలో లేని విధంగా మన దేశంలో పేదవారికి భూముల్ని పంచడానికి ఎన్నో రకాలైన చట్టాల్ని తెచ్చామని చెప్పుకొంటున్నా.. ఇంకా 1,75,198 ఎకరాల భూమి కోర్టు లిటిగేషన్‌లోనే వుందని చెప్పడానికి నాకు ఎంతో బాధగా వుంది. కాబట్టి దీనిని మార్చడానికి మనం చర్యలు తీసుకోవలసిన అవసరం వుంది. అందుకు 1989లో ఒక ప్రయత్నం జరిగింది. ఇదే శాసనసభలో బిల్లు పాస్ చేసి గవర్నర్‌కు పంపడం, గవర్నరు గారు కొన్ని కామెంట్స్‌తో బిల్లును రిటర్న్ చేయడం జరిగిందని తమ ద్వారా తెలియజేస్తున్నాను. ఆనాడు చేసిన బిల్లులో కొన్ని అంశాలు లేవు. తరువాత కొన్ని మార్పులు చేయాలనుకుంటే ఆ సందర్భంలో 28.2.94న అప్పటి ఎ.జి.గారి ఒపీనియన్ అడిగితే "అసలు మీకు కొత్తగా బిల్లు ఏమీ అవసరం లేదు. ఉన్న చట్టమే సరిపోతుంది. ఈ చట్టం ద్వారా సంస్కరణలు చక్కగా చేయవచ్చు. అని వారి అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అందువల్ల పేద ప్రజలకు మిగులు భూముల్ని ఇప్పించాలన్నదే ఈ ప్రభుత్వం యొక్క ఆలోచన అని స్పష్టంగా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. భూ సంస్కరణల అమలుకు చిత్తశుద్ధితో ప్రయత్నం చేస్తున్న ప్రభుత్వం ఇది. అయితే ఈ చట్టంలో వున్న కొన్ని లొసుగులను ఆధారం చేసుకుని భూస్వాములు ఏవిధంగా బెనిఫిట్ పొందారు, ఏ విధంగా భూములు చేతులు మారాయనేది కూడ జాగ్రత్తగా ఆలోచన చేయాలి.

కాబట్టి దీని గురించి సమగ్రంగా ఆలోచించడానికి ఒక మీటింగ్ ఏర్పాటు చేస్తాం. ఫ్లోర్ లీడర్స్ అభిప్రాయాలు కూడా తెలుసుకుంటాము. ముఖ్యమంత్రి గారు కూడా అదే చెప్పారు. మేమందరం సిన్సియర్‌గా చేస్తున్నాం కాబట్టి తొందరపడి నిర్ణయాలు తీసుకుంటే బాగుండదు, ఇప్పటికే ఈ సంస్కరణలు నవ్వులపాలు అయ్యాయి. 1973 నుంచి 1996 వరకు ఈ భూసంస్కరణల చట్టాన్ని అమలుచేయడానికి మనం ఎంతమంది అధికారులను

వినియోగించాం, వారిపై అయిన ఖర్చు ఎంత? ఆ అధికారులపై ఖర్చు పెట్టిన డబ్బుతో పేదవారికి 5 లక్షల ఎకరాలు కొని ఇచ్చేవారమేమో అని నాకు అనిపిస్తుంది. ఈ రకంగా కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టినప్పటికీ ఆ భూమిని మాత్రం పేదవారికి ఇవ్వలేకపోయాం. అందువల్ల మనం తొందరపడకుండా చట్టంలో మార్పులు తేదలచుకుంటే చక్కగా చర్చలు జరిపి మార్పులు అవసరమైతే తేవడానికి మేము సిద్ధంగా వున్నామని మనవి చేస్తున్నాను. తొందరలోనే మీటింగ్‌ను ఏర్పాటుచేసి ఒక కంక్లూజన్‌కు వద్దాం. ఈ విషయంలో మీ అభిప్రాయాలు, మా అభిప్రాయాలు ఒకటే. మనందరం చర్చించిన తరువాత దీనికి ఒక సొల్యూషన్‌ను కనుక్కొందామని మనవి చేస్తూ దీనిని ఉపసంహరించుకోవలసిందిగా గౌరవ సభ్యులను కోరుతున్నాను.

**కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టినప్పటికీ ఆ భూమిని మాత్రం పేదవారికి ఇవ్వలేకపోయాం. అందువల్ల చట్టంలో మార్పులు అవసరమైతే తేవడానికి మేము సిద్ధంగా వున్నాము.**

అధ్యక్షా, పెద్దలకు తెలుసు. గతంలో కూడా నానఫిషియల్ రిజల్యూషన్స్ పెట్టారు. మేము చూశాము. ఇది మూడవ రోజు. దీనికి ఎలాబరేటెడ్‌గా డిస్కషన్స్ జరుగుతోంది. ఏమయినా సరే తీసుకురావాలనే ఆలోచన ప్రభుత్వానికి వుంది. వారు టైం బౌండ్ ప్రోగ్రామ్ పెట్టమని పెద్దలు కోరుతున్నారు. నేను ఒక్కటే చెబుతున్నాను. బై ఎలక్షన్స్ కాగానే నేను ముఖ్యమంత్రి గారితో టైం తీసుకుని మీటింగ్ ఏర్పాటు చేసుకుంటాము, అఫిషియల్స్‌ను మీరు అన్నట్లు స్పెషల్‌గా జాయింట్ కలెక్టర్లను దీనికోసం ఏర్పాటు చేస్తాము. కలెక్టర్లు కాని, జాయింట్ కలెక్టర్లు కాని ఎవరయినా జిల్లాల వారిగా ప్రత్యేకంగా మీటింగ్ ఏర్పాటుచేయడానికి సిద్ధంగా వున్నాము. డిస్కస్ చేశాక మీరు అన్నట్లు భూమిని పేదలకు చెందేట్లుగా తప్పనిసరిగా అన్ని చర్యలు తీసుకుంటుందని మీ ద్వారా వారికి తెలియజేస్తున్నాను. మరొకసారి విన్నవించుకుంటున్నాను. స్పెషల్ కోర్టు కూడా డిస్కషన్‌లో పెడతాము. ఆల్‌రెడీ ఒకసారి హైకోర్టుకు వ్రాశారు. ఈ అంశం అమలు చేయాలని ఆల్ పార్టీస్ మీటింగ్ పెట్టి చర్చించి అతి త్వరలో చేస్తాము. ఈ తీర్మానాన్ని విత్‌డ్రా చేసుకోవలసిందిగా కోరుతున్నాను.

నేను చాలా స్పష్టంగా చెప్పాను. మేము సిన్సియర్‌గా దీనికోసం ప్రయత్నంలో వున్నాము. ఇందులో కొన్ని ఇబ్బందులు వున్నాయి. ఆ ఇబ్బందుల విషయంలో ఆలోచన చేయవలసి ఉన్నదని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. అది కూడా పెండింగ్ పెట్టదలచుకోలేదు. బై ఎలక్షన్స్ జరిగిన వెంటనే మీటింగ్ ఏర్పాటు చేసి చర్చించిన తరువాత, ఏ విధంగా అమలు చేయాలనే విషయంలో వారి సూచనలు కూడా తీసుకున్న తరువాత చేయడం జరుగుతుంది. గౌరవ సభ్యులను ప్రెస్ చేయవద్దని కోరుతున్నాను.

**29 సెప్టెంబరు, 1996**

**అంశం: మెదక్ జిల్లా శివంపేట మండలంలో పేదల ఆధీనంలోని భూమిని భూదురాక్రమణదారులు అధికారులతో కుమ్మక్కై ఆక్రమించుట గురించి... మరియు కంది గ్రామంలో శ్రీ పట్యాల మహారాజు నుండి భూసంస్కరణల చట్టం క్రింద సేకరించిన మిగులు భూమిని పేదలకు, దళితులకు పంపకం చేయకుండుట గూర్చి రెవెన్యూమంత్రి (శ్రీ టి. దేవేందర్ గౌడ్) సమాధానం**

అధ్యక్షా, గౌరవ సభ్యులు చాలా మంది 304లు యిచ్చారు. ఒకటి మెదక్ జిల్లాలోని శివంపేట భూములపైన. అదే విధంగా పాటియాలా మహారాజా వారి ల్యాండ్స్ పైన మరొకటి ఇచ్చారు. ఇంచుమించు సబ్జెక్టు వేరైనా ఒకేసారి రెండు 304లు కలిపి తీసుకున్నందుకు ముందుగా తమకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. అధ్యక్షా, శివంపేట మండలంలో 436 ఎకరాల 26 గుంటల ల్యాండ్ సర్వే నెం. 132, 143, 244 లో వుంది. ఈ యొక్క భూమి 1915లో పోరంబోకు ల్యాండ్‌గా రికార్డయింది. అప్పటి రికార్డుల ప్రకారం 1945 నాటికి నీంచంద్ బహదూర్ జాగీర్‌లోని పట్టాదారు శ్రీనరహరి ప్రసాద్‌గారి ల్యాండ్స్‌గా ఉండి, 1945లో నరహరి ప్రసాద్ నుండి రఘురాజ్ ప్రసాద్ అనే వ్యక్తి కొనుక్కోవడం జరిగిందని, వాళ్లు తాము 1945లో కొనుక్కున్నట్లుగా చెప్పారు. 1953లో రఘురాజ్ ప్రసాద్ యొక్క పట్టాభూములుగా రికార్డులో నమోదు చేశారు. 1962 నాటికి వారి ల్యాండ్ సీలింగ్‌లో డిక్లరేషన్ ఇవ్వడం, 10 ఎకరాల భూమిని వారు సర్‌ప్లస్ ల్యాండ్‌గా ప్రకటించడం ఇవన్నీ జరుగుతూ వున్నాయి. కానీ, యాక్చువల్‌గా ఈ ల్యాండ్స్ 134 మంది పేద ప్రజలు, అంటే యస్‌సి, బిసి వారి ఆధీనంలో వున్నాయి. వారు భూములను దున్నుకుంటూ వున్నారు. జరుగుతున్న వ్యవహారం వారికి తెలియదు. ఈ ల్యాండ్స్ ఎవరు కొన్నారో, ఎవరు డిక్లరేషన్ యిచ్చారో, ఎవరు సర్‌ప్లస్ లాండ్స్ డిక్లేర్ చేశారో గ్రామస్తులకు జరుగుతున్న వ్యవహారం తెలియదు. వారు ఆ భూములను సాగుచేస్తున్నారు. కానీ రికార్డుల ప్రకారం వారు భూమిపైన లేరు. పహాణీలలో పేద ప్రజల పేర్లు ఉన్నట్లు రికార్డులో వుంది.

ఆనాడు, ఈ యొక్క పట్టాలు యిచ్చేటప్పుడు అధికారులు వెరిఫై చేయవలసి వున్నది. ఆనాడు వారసత్వంగా ఇచ్చేటప్పుడు అయినా ల్యాండ్స్ ఎవరి కల్టివేషన్‌లో ఉన్నాయనేది అధికారులు వెరిఫై చేయకుండా, ఏదైతే డిక్లరేషన్ యిచ్చారో దాన్ని ఒప్పుకొని 10 ఎకరాలు సర్‌ప్లస్‌గా ప్రకటించడం జరిగింది. 134 ఎకరాల భూమిని గురించి తమద్వారా సభకు తెలియజేస్తున్నాను. ఈ ఇష్యూలో సమగ్రంగా విచారణ జరిపించి పేద ప్రజలకు న్యాయం జరిగేటట్లు చూస్తామని తమ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. హౌస్ కమిటీ వేయండని అడుగుతున్నారు. గవర్నమెంట్‌లో ప్రస్తుతం వున్న అధికారులు పొరపాట్లు

చేయడానికి అవకాశాలు ఉండివుంటే, హౌస్ కమిటీలో త్వరగా ఎగ్జామిన్ చేసి దానిపైన రికమండేషన్స్ చేయడానికి అవకాశం వుంటుంది. ఇక్కడ ప్రభుత్వ పరంగా అధికారులు తీసుకోవలసిన చర్యలు ఏవయితే వున్నాయో వాటిని ఖచ్చితంగా తీసుకొని, సీనియర్ ఆఫీసర్‌ను నియమించి ఈ భూములను పేద ప్రజలకు అందజేస్తామని తమద్వారా తెలియజేస్తున్నాను. హౌస్ కమిటీని వేయవలసిన అవసరం లేదు. ఆలోచన చేయాలని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

దొంతి గ్రామంలో 1928లో నేత్వారీలో మక్తా ఈనాంగా తీసుకొనబడిన ల్యాండ్ వుంది. ఈ భూమి 177 ఎకరాలు. 1987లో ఎండోమెంట్స్ డిపార్ట్‌మెంట్ వారు వేణుగోపాలస్వామి ఆలయం పేరు మీద వున్నందున ఆ ల్యాండ్‌ను తీసుకున్నామని 1987లో చెప్పారు. ఈ భూమిని 109 మంది పేద ప్రజలు సేద్యం చేస్తున్నారు. దీన్ని ప్రభుత్వం ఎండోమెంట్స్ డిపార్ట్‌మెంట్‌తో చర్చించి, న్యాయంగా వారికి చెందేటట్లు ఆలోచన చేసి తగు నిర్ణయం తీసుకుంటామని తమ ద్వారా తెలియజేస్తున్నాను. అదే విధంగా కంది గ్రామంలో పాటియాలా మహారాజాకు సంబంధించినంతవరకు వున్న వివరాలు, నర్సాపూర్ విలేజ్‌లో కూడా తెలియజేసిన 40 ఎకరాల పొలం వివరాలు డిటెయిల్డ్‌గా ఆన్సర్‌లో తెలియజేశాను. 11 ఎకరాల భూమి మాత్రం ఈనాడు ఆరు మందికి యిచ్చారు. అందులో యినెలిజిబుల్ పర్సన్స్ వున్నారని గవర్నమెంటు చెబుతోంది. పేరా వైజ్‌గా ఎక్కడెక్కడ ఏది జరిగిందనేది క్లారిటీ వుండే విధంగా జవాబును క్లారిఫై చేస్తు, సర్వే నంబర్స్‌ను ఏవిధంగా మార్పు చేశారో, గవర్నమెంట్ అఫీషియల్స్ తప్పు చేశారా? కోర్టులో వున్న వ్యవహారం ఏమిటి మొదలైనవన్నీ చాలా ఎలాబరేటెడ్‌గా సమాధానం యిచ్చాను. అందులో కొందరు యినెలిజిబుల్ పర్సన్స్ వున్నారు. వారి విషయంలో క్యాన్సిలేషన్ కొరకు చర్యలు తీసుకోవాలి. కేసు హైకోర్టులో పడింది. త్వరలో సెటిల్ అయ్యే విధంగా చూస్తాము.

పాటియాలా మహారాజుకు సంబంధించిన ల్యాండ్స్, కంది గ్రామంలో 300 ఎకరాలు వున్నాయి. సర్‌ప్లస్ భూమి 148 ఎకరాలు వున్నట్లుగా తెలియచేయడం జరిగింది. దీనిని పట్టాలుగా మార్చి రూ. 5 లక్షలకు ఎస్‌బిఐకి మార్టగేజ్ చేశారు. మార్టగేజ్ చెసిన ల్యాండ్సు ఎస్‌బిఐ వారు సరెండరు చేశారు. మాకు 5 లక్షలకు మార్టగేజ్ చేశారు. అమ్ముకోవడానికి ఎలౌ చేయాలని ఎస్‌బిఐ వారు అప్పీలు చేసుకోవడం జరిగింది. ఎల్ఆర్ఎటిలో బ్యాంకు వారు అప్పీలు చేశారు. సరెండరు చేయని లాండు వున్నది. 152 ఎకరాలు వాటిని కూడా అమ్ముకోండి.. అమ్ముకున్న తరువాత మీ డబ్బులు పూర్తిగా చెల్లించకుంటే, మీ డబ్బులు రావలసింది రాకుంటే, అప్పుడు అమ్మడానికి అవకాశం కల్పించారు. ఈ సందర్భంలో 152 ఎకరాలు అమ్మడం దానికి తగినట్లు సరైన డబ్బు రాగానే 152 ఎకరాలు అమ్మడం, ఇది అంతా జరిగింది.

దీంట్లో ఒక విషయం ఏమిటంటే, ఎల్ఆర్టిసి సర్ప్లస్ లాండు ఇంతవరకు ఏవిధంగా తీసుకోవాలని; ఎల్ఆర్ఎటి అమ్ముకోండని, సివిల్ లిటిగేషన్కు ఎందుకు పోయిందన్నది అర్థం కావడం లేదు. ఆర్డర్స్ ఇచ్చారు అప్పుడు. ఇమ్మీడియేట్గా, ఆర్డివో 145 ఎకరాలు పేదలకు పంచాలని నిర్ణయం తీసుకున్నాము; ఎంఆర్వోకు ఆర్డర్స్ ఇవ్వడం జరిగింది. ఈ విషయంలో మొత్తం పకడ్బందీగా వున్నాము. 145 ఎకరాలు పేదవారికి పంచే విధానంలో చర్య తీసుకుంటామని మీ ద్వారా తెలుపుకుంటున్నాను. హౌస్ కమిటీ అవసరం లేదు. మీటింగ్ ఏర్పాటు చేస్తాను రండి. టైమ్ ఇవ్వండి సీనియర్ అధికారిని ఇన్వాల్వ్ చేసి న్యాయం చేస్తామని మీ ద్వారా మనవి చేస్తున్నాను. నేను, దీంట్లో అఫీషియల్గా ఒక సీనియర్ ఐఎఎస్ ఆఫీసర్ను అడుగుతున్నాను. స్పీకర్ సార్.. ఆల్రెడీ హౌస్ కమిటీ ఒకటి వున్నది. ఒక సీనియర్ ఆఫీసరును వేసి, టోటల్గా ఇది సెటిల్ అయ్యేటట్లుగా చూడడం జరుగుతుందని మీద్వారా తెలియజేస్తున్నాను. ఇప్పటికే చాలా హౌస్ కమిటీలు అయ్యాయి. తమరిని రిక్వెస్టు చేసేది ఒకటి. ఇందులో కొన్ని వాస్తవాలు బయటకు వచ్చాయి. దానిపై ప్రత్యేకంగా చర్య తీసుకుంటామని నా ఉద్ధేశ్యం. కొద్దిగా ఫాస్టుగా కావాలని మా ఉద్ధేశం వుంది.

**25 మార్చి, 1997**

## అంశం: పశ్చిమ గోదావరి, ఖమ్మం జిల్లాలోని గిరిజన, గిరిజనేతరుల సమస్యను గూర్చి రెవెన్యూమంత్రి (శ్రీ టి. దేవేందర్ గౌడ్) సమాధానం

అధ్యక్షా, ఉదయం నుంచి గౌరవ పెద్దలు చాలా మంది మాట్లాడారు. రాష్ట్రంలో ఈ సమస్య చాలా సంవత్సరాలుగా ఉంది. ఈ సమస్య పరిష్కారానికి గతంలో ప్రభుత్వాలు అనేక చట్టాలు తీసుకువచ్చాయి. మనం ఒకసారి ఏ చట్టాన్ని చదివినా చాలా స్పష్టంగా ట్రైబల్స్ యొక్క హక్కులు రక్షించాలనే తపన అందులో కనిపిస్తుంది. కాని దురదృష్టవశాత్తూ ఆ సమస్యకు మాత్రం ఇప్పటికే పరిష్కారం మార్గం దొరకకుండా ప్రతి చట్టం ఇంకొక కొత్త సమస్యను సృష్టించేటట్లుగా ఆ చట్టాలు చూస్తే మనకు కనపడుతోంది. కనుక, ఆ ప్రాంతంలోని ప్రజలు రోజురోజుకూ ఆందోళన చెందే విధంగా కొత్తగా సమస్యలు అక్కడ 'యాడ్' అవుతున్నాయని ఈ కేసులను చూస్తుంటే మనకు తేటతెల్లమవుతున్న సారాంశం.

దీనిని పరిష్కరించాలనే ఆలోచన చేసినట్లయితే చిత్త శుద్ధితో ప్రస్తుతం వున్న చట్టాలను అమలుచేసి ప్రాక్టికల్గా అక్కడ ఫీల్డ్లో వున్న సమస్యను అర్థం చేసుకుని పేదవారికి సహకరించి, వారికి న్యాయమైన హక్కులను కలుగజేయాలని ఆలోచించే ప్రయత్నం చేస్తే పరిష్కార మార్గం తప్పనిసరిగా దొరుకుతుందని తెలియజేస్తున్నాను.

ఆ ప్రయత్నంలో భాగంగా ఈ ప్రభుత్వం మీరు చూశారు అన్ని పార్టీల నాయకులకూ తెలుసు. అనేక సందర్భాలలో ముఖ్యమంత్రి గారి దృష్టికి పార్టీ నాయకులు ముఖ్యంగా సి.పి.ఐ, సి.పి.ఎం. కాని, ఇంకా ఎవరైనా కలిసి ట్రైబల్, నాన్ ట్రైబల్ ఇష్యూస్ తీసుకువచ్చినప్పుడల్లా, ప్రతి ఒక్కరూ వారికి న్యాయం జరగాలని కోరుతున్నారు. ఉదయం నుంచి జరిగిన చర్చలు చూసినట్లయితే వున్న చట్ట పరిధిలో వారికి న్యాయం చేయాలనే తపన కనిపిస్తోంది. దానికి అనుగుణంగానే... ఈనాడు మీకందరికీ తెలుసు అనేకకారణాల వల్ల మనకు గల యంత్రాంగంలో, వున్న వ్యవస్థలో కొన్ని ఇబ్బందులు వుండడం వల్ల వాటిని ఒకేసారిగా పరిష్కరించలేకపోయాము. అవి చాలా సంవత్సరాలుగా కొనసాగుతూ వచ్చాయి. కనుక, ప్రత్యేకంగా ఒకే ప్రాంతంలో అలజడి జరుగుతోంది. మిగతా ప్రాంతాలలో ప్రశాంతంగా వున్నా సమస్య పరిష్కారం పూర్తిగా అయిపోయిందని నేను అనుకోవడం లేదు. చాలా ప్రాంతాలలో ఈ సమస్య ఉంది. కాకపోతే కొన్ని ప్రాంతాలలో అలజడి ఉంది. కొన్ని ప్రాంతాలలో చలనం వస్తుంటే అది మన దృష్టికి ఆకర్షిస్తోంది. ఆ విషయం తెలుసుకోగానే ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత సిన్సియర్‌గా వున్న ఆఫీసర్స్‌ను వేసినట్లయితే వారు నిష్పక్షపాతంగా వ్యవహరించి ఈ సమస్యను పరిష్కరిస్తారనే ఉద్దేశంతో ఇద్దరు ఐ.ఎ.ఎస్. ఆఫీసర్స్‌ను వి.ఒ., ఐ.టి.డి.ఎ. గారిని, సబ్ కలెక్టర్ గారిని వేశాము. కొవ్వూరులో సర్వేయర్స్‌ను స్పెషల్‌గా ఒక టీమ్‌గా పంపించి, సెటిల్‌మెంట్ కొరకు ప్రత్యేకంగా ఒక కోర్టును క్రియేట్‌చేసి, అడిషనల్‌గా పోలీసు ఫోర్స్ కావాలంటే వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా పంపించడం జరిగింది. హైకోర్టులో వున్న కేసులను అడ్వకేట్ జనరల్‌కు అప్పగించి, వాటిని పర్స్యూ చేయాలని ఆదేశించడం జరిగింది.

**పట్టాల డిస్ట్రిబ్యూషన్ కూడా జరిగిపోయింది. ఇంకా 1040 ఎకరాల భూమి పట్టాల డిస్ట్రిబ్యూషన్‌కు రెడీగా ఉంది. ఆ భూమిని కూడా త్వరలోనే గిరిజనులకు ఇవ్వడం జరుగుతుంది.**

ఇవే కాకుండా, ఈ చర్యల మూలంగా ఈనాడు 1100 ఎకరాల భూమిని 659 మంది ట్రైబల్స్‌కు మనం ఇప్పించగలిగాము. పట్టాల డిస్ట్రిబ్యూషన్ కూడా జరిగిపోయింది. ఇంకా 1040 ఎకరాల భూమి పట్టాల డిస్ట్రిబ్యూషన్‌కు రెడీగా ఉంది. ఆ భూమిని కూడా త్వరలోనే గిరిజనులకు ఇవ్వడం జరుగుతుంది. మాకు నిన్నటి నుంచి ఫోన్‌కాల్స్ వస్తున్నాయి. టెలిగ్రామ్స్, ఫ్యాక్స్‌లు కలెక్టర్‌గారి నుండి వస్తున్నాయి. 'మేము 15వ తారీఖునాడు ఆల్ పార్టీ మీటింగు ఏర్పాటు చేసుకున్నాము' అని చెప్పి ఆ మినిట్స్ కూడా పంపించడం జరిగింది. ఆల్‌పార్టీ లీడర్స్‌తో మాట్లాడడం కూడా జరిగింది.

నిన్న ఒక ఫ్యాక్స్ మెసేజ్ చూసాను. నేను వెళ్లేసరికి ఆఫీస్‌లో ఉంది. అక్కడ ఉన్న కొన్ని ప్రాంతాలలో సర్వే టీమ్స్‌ని రానివ్వకుండా కొన్ని ఇబ్బందులున్నాయి. ఆ సమాచారాన్ని

మాకు పంపించారు. ఆయా ప్రాంతాల్లో ఇప్పటికి కొంత అలజడి కొనసాగుతోంది. గౌరవ ముఖ్యమంత్రి గారు ఒక క్యాబినెట్ సబ్ కమిటీని వేశారు. అందులో నేను, బాలయోగిగారు, ట్రైబల్ వెల్‌ఫేర్ మినిస్టర్ నగేష్‌గారు సభ్యులుగా ఉన్నాము. ట్రైబల్స్, నాన్ ట్రైబల్స్‌తో విడిగా మాట్లాడి వారి సమస్యలకు పరిష్కారమార్గాన్ని సూచించవలసిందిగా చెప్పడం జరిగింది. ఇదికాకుండా డిస్ట్రిక్ట్‌లో ఆల్‌పార్టీ మీటింగ్ ఏర్పాటుచేసి అక్కడ చాలా స్పష్టంగా స్థానికంగా ఏదయినా డిస్కషన్, డిబేట్ జరిపితే అన్ని వాస్తవాలు బయటకు వస్తాయనే ఉద్దేశ్యంతో ఆ లెవెల్‌లో ఆల్‌పార్టీ మీటింగ్ ఏర్పాటుచేయాలని, మీటింగ్‌లో అందరికి మాట్లాడే అవకాశం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని తమద్వారా గౌరవ సభ్యులకు అష్యూరెన్స్ ఇస్తున్నానని తెలియజేస్తున్నాను. ప్రభుత్వ భూములు ఎవరి ఆధీనంలో ఉన్నా ఆ భూములు ఖచ్చితంగా గిరిజనులకు ఇవ్వడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది.

ఆ విధంగా తప్పకుండా చర్యలు తీసుకుంటున్నాము. అదేవిధంగా కోర్ట్‌లలో ఉన్న కేసులు త్వరలో సెటిల్ అయ్యేటట్లు చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నాను.

**26 మార్చి, 1997**

## అంశం: బోగస్ స్వాతంత్ర్య సమరయోధులకు పెన్షన్ గురించి రెవెన్యూమంత్రి (శ్రీ టి. దేవేందర్ గౌడ్) సమాధానం

అధ్యక్షా, గతంలో ఈ స్వాతంత్ర్య సమర యోధుల యొక్క సమస్యల పైన చర్చ వచ్చిన సందర్భంలో కొంతమంది గౌరవపెద్దలు ఈ బోగస్ అప్లికెంట్స్ పైన ప్రభుత్వం ఎంక్వైరీ చేయించాలనీ, సమగ్రంగా వాటికి సంబంధించిన సమాచారాన్ని అందజేయాలని కోరారు. మీరు కూడా ఈనాడు 304లో దీనిని డిస్కషన్‌కు అలౌ చేశారు. పెద్దలు రాజేశ్వరరావుగారు చెప్పినట్లుగా ఈ దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన పెద్దలు, పూజ్యుల పట్ల ఈ ప్రభుత్వానికి అపారమైన గౌరవం ఉన్న సంగతి నేను మరొకసారి స్పష్టంగా మీ ద్వారా వారికి తెలియజేసు కుంటున్నాను. దేశ స్వాతంత్ర్య పోరాటంలో పాలు పంచుకొని ఆనాడు జైలు పాలై నానా రకాలుగా ఇబ్బంది పడినవారు కనీసం ఈ వయసులోనైనా ప్రశాంతమైన జీవితం గడపాలనే ఉద్దేశ్యంతో, ప్రభుత్వం పెద్దఎత్తున సాయం చేయడం లేదు. కనీస అవసరాలను తీర్చుకునేందుకుగాను కొద్దిపాటి సదుపాయాలను మాత్రం ప్రభుత్వం కలుగజేసింది. అయితే దురదృష్టవశాత్తు కొంతమంది వుంటారు.. వీరంతా సమాజంలో అంతర్భాగమైన సమస్యలలో ఒకరు. అయితే, ఈనాడు వీళ్లలో కూడా కొంతమంది మేము స్వాతంత్ర్య సమర యోధులము,

మాకూ ఇవ్వండని చెప్పి రకరకాలైన సర్టిఫికెట్లతో క్లెయిమ్ చేస్తున్నారు. నిజమైన స్వాతంత్ర్య సమర యోధులకు ఇబ్బందికరంగా ఉండకూడదనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం లిబరల్‌గా ఉన్నదానిని అవకాశంగా తీసుకొని కొంతమంది బోగస్ అప్లికేషన్లు పెట్టుకున్నారు.

ఆ బోగస్ అప్లికేషన్లు పెట్టుకొన్న విషయంలో మేము పరిశీలించి – వాటికి సంబంధించిన కేసులు చాలా ఉన్నాయి. వాటిని కూడా రిజెక్ట్ చేయడం జరిగిందని మీ ద్వారా తెలియజేస్తున్నాను. రాష్ట్రంలో 3,636 మంది రాష్ట్ర ప్రభుత్వం ద్వారా పెన్షన్లను పొందడం జరుగుతోంది. అదే విధంగా 7,841 మంది సెంట్రల్ పెన్షన్లు తీసుకుంటున్నారు. అదే విధంగా 2,297 కేసులు పెండింగులో ఉన్నాయి. 232 కేసుల విషయంలో బోగస్ అని తెలియగానే వారికి పెన్షన్లు స్టాప్ చేయడం జరిగింది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా దృష్టికి కూడా ఈ విషయాన్ని తీసుకువెళ్లడం జరిగింది. అదే విధంగా ఎంక్వైరీ చేయడానికి కమిటీస్ వేయాలని బాల్‌రెడ్డిగారు సజెషన్ ఇచ్చారు. వీటికోసం కమిటీ వేయవలసిన అవసరం ఉంటుందని నేను అనుకోవడం లేదు. కలెక్టర్లందరికీ స్పష్టంగా ఆదేశాలు ఇచ్చాము. జెన్యునిటీ మీరు పరిశీలించండని చెప్పాము. అదేవిధంగా న్యాయంగా క్లెయిమ్ చేసేవారికి ఇబ్బంది ఉండని పద్దతులలో సరిగా వెరిఫై చేయమని చెప్పాము. 80 ఏళ్లు, 90 ఏళ్లు పైబడిన వయసులో ఉన్నవారు చాలామంది ఉన్నారు. వారిని అనవసరంగా ఇబ్బంది పెట్టవద్దని చెప్పడం జరిగింది. వారికి ఉన్న కొన్ని సమస్యల గురించి కూడా పెద్దలు రాజేశ్వరరావుగారు మా దృష్టికి తీసుకొచ్చారు. వారికి కావలసిన హౌస్ సైట్ పట్టాల గురించి మొదటి నుండి అడుగుతున్నారు. అది కూడా మొన్న అప్రూవ్ చేసింది.

ప్రాంతాల వారీగా ఏ ప్రాంతంలో ఉన్నారో వారికి హౌజ్ సైట్ పట్టాలను ఇవ్వడంకోసం అప్లికేషన్సు పెట్టుకోమని చెప్పడం జరిగింది. మళ్లీ కావలసిన సర్టిఫికెట్లు చూడకుండా పెన్షన్ ఏదైతే వస్తుందో, ఆ పెన్షన్ పేపర్లను ఇస్తే సరిపోయే విధంగా రూల్స్‌ను రిలాక్స్ చేశాము. ఎవరైతే న్యాయంగా ఈ రాష్ట్రానికి, దేశానికి స్వాతంత్ర్యాన్ని తేవడం కోసం ఆనాడు పోరాటం చేశారో వారి పట్ల ప్రభుత్వానికి అపారమైన గౌరవం ఉంది. ఆ గౌరవ భావంతోనే ఈనాడు కొన్ని సౌకర్యాలు కలుగజేస్తున్నామని గౌరవ సభ్యులకు తెలియజేసుకుంటూ, బోగస్ స్వాతంత్ర్య సమర యోధుల పట్ల కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నాను. అధ్యక్షా, ఈ పెండింగ్ కేసులన్నీ వేరియస్ స్టేజెస్‌లో వెరిఫికేషన్‌లో ఉన్నాయి. వాటినన్నింటినీ చూసి సాధ్యమైనంత త్వరలో అన్నీ సరిచేస్తామని తెలియజేస్తున్నాను. సౌకర్యాల గురించి అడిగారు. ఎక్కడయితే అందుబాటులో ఉందో చూసుకొని అంటే హైదరాబాదు, రంగారెడ్డి, విశాఖపట్నంలో తప్ప మిగతా జిల్లాల్లో వారు నివసిస్తున్న గ్రామాల్లో ప్రభుత్వ ల్యాండ్ ఉన్నట్లయితే సమాచారం నిమిత్తం అందుకు సంబంధించి కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాము.

**23 జూలై, 1998**

## అంశం: 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము: దేవాదాయ భూముల, ప్రభుత్వ భూముల పంపిణీ గురించి రెవెన్యూమంత్రి (శ్రీ టి. దేవేందర్ గౌడ్) సమాధానం

అధ్యక్షా, ఈ రోజు రాష్ట్రంలో ఉన్నటువంటి భూమి సమస్యలపైన గౌరవ సభ్యులు సభ దృష్టికి తీసుకొని వచ్చారు. ఈ శాసన సభలో అనేక సందర్భాలలో చర్చించడం జరిగింది. పేద వానికి భూమిని ఇస్తామని చెప్పి మంచి ఉద్దేశ్యంతోనే అనేక చట్టాలు తీసుకొని వచ్చాము. దురదృష్టవశాత్తు చట్టాలు అన్నింటిని అమలు చేయడంలో చాలామందికి చిత్తశుద్ధి లోపించడం, సక్రమంగా పేదలకు ఆ భూమిని వారి చేతికి ఇవ్వలేకపోయామనే మాట వాస్తవం. నేను మంత్రిగా ఒప్పుకొంటున్నాను. దానికి అనేక కారణాలు ఉన్నాయి. దాని వెనకాల ఏ ఒక్కరో బాధ్యులు కాదు. చట్టాన్ని తెచ్చిన వాళ్లు, దానిని అమలు చేయవలసిన వాళ్లు, ఇవి రెండూ సరిగా చేస్తున్నారా, లేదా అనేది పర్యవేక్షంచవలసిన వాళ్లు, పేదలకు జవాబు చెప్పవలసిన వాళ్లు తప్ప ఇంక ఎవరో కాదు. నేను చాలా స్పష్టంగా సభ ద్వారా మీరు తెలియజేస్తున్నాను. We are all responsible and we are all answerable to them.

ఎంత మోసమో అనేది చెప్పడానికి నేను ప్రయత్నం చేస్తాను భూసంస్కరణలను అమలు చేయడానికి చట్టాలను అమలు చేయడానికి ఏ సిబ్బందిని పెట్టినామో ఆ సిబ్బంది జీతభత్యాలకు మనం తీసుకొన్న భూమి సరిపోదని చెప్పి తెలియజేస్తున్నాను. ఈ రాష్ట్రంలో ఇంకా 6–6 1/2 లక్షల ఎకరాల దాకా భూమి పంచాలి. ఇంకా లక్షా 40 వేల ఎకరాల దాకా 25 సంవత్సరాలు అయినా వివిధ కోర్టులలో లిటిగేషన్సుతో ఉన్నాయి. నేను 2 సంవత్సరాల నుంచి ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని దానిని ఏదో రకంగా పరిష్కరించి కొంతవరకైనా ఇద్దామని అనుకొంటే ఈనాటికి కూడా అది తేల్చలేకపోతున్నాము. నేను సభా ముఖంగా చాలా స్పష్టంగా ఒప్పుకొంటున్నాను. ఆ విధంగా కాంప్లికేటెడ్ చట్టాలు ఉన్నాయి. రకరకాలైన లిటిగేషన్సు పెట్టడానికి అనేకమైనటువంటి లొసుగులు ఉన్నాయి. మేము భూమి ఇచ్చి వేస్తామని, మీరు అడగండి అని చెప్పి పేదవాళ్లకు ఆశపెడుతున్నాము. ఆ విధమైన పరిస్థితి చాలా బాధాకరమైన విషయమైనా మనకు ఉన్నటువంటి ఫ్రేమ్‌వర్కులో మనందరం కూడా పనిచేయవలసిన వ్యక్తులం. రాజ్యాంగానికి కట్టుబడి మనందరం నడుచుకొంటున్నాము.

అందరికీ ఉన్న సమస్యలు మాకూ ఉన్నాయి. మన పరిధిలో వాటిని పరిష్కరించడం కోసం ప్రయత్నం చేస్తున్నామని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. ప్రధానంగా సిస్టమ్స్‌లో కొన్ని డిఫెక్టు ఉన్నాయి. దానిని సరిచేయనంతవరకు ఇది పరిష్కారం జరగదు. ఈ నెల రోజులపాటు ఎమ్.ఆర్.ఓ. మరియు ఇతరులను ఒక్కొక్క రోజు ఒక్కొక్క గ్రామానికి పోయి

రెవెన్యూ సదస్సులలో, జన్మభూమి కార్యక్రమంలో పెండింగ్‌లో ఉన్న అనేక ఇష్యూలను ఎంక్వయిరీ చేసి అక్కడికక్కడే పరిష్కారం చేయాలని చెప్పాము. గ్రామాలవారీగా ప్రభుత్వ భూమి సర్వే నంబర్లు, అవి ఎవరి స్వాధీనంలో ఉంది. పేదవారు ఎన్ని సంవత్సరాలుగా అక్కడ సాగుచేసుకొంటున్నారు. మొదలైన వివరాలు కావాలని కోరినట్లయితే, రామయ్యగారికి ఈ విధమైన ఖచ్చితంగా రెండు నెలల లోపల అధికారులతో వివరాలు తెప్పించి అందచేస్తాను. తద్వారా వాటి పరిస్థితి ఏమిటి? ఎందుకు వాటిని పేదలకు ఇవ్వలేకపోయామనేది తెలుస్తుంది. ఏ రాజకీయ పార్టీ అయినా సరే, స్వచ్ఛంద సేవా సంస్థ అయినా సరే, ఎవరైనా సరే పేదలకు పంచాల్సిన భూములను ఆయా గ్రామాలు మరియు సర్వే నెంబర్లతో సహా, అధికారుల దృష్టికి తీసుకువచ్చినట్లయితే వారు పరిశీలించి ఎన్ని రోజులలో పరిష్కరించగలమో తెలియపరుస్తారు. అందుకుగాను ఒక రిసీట్, లేదా ఎక్‌నాలెడ్జ్‌మెంట్ ఇవ్వమని కూడా నేను కోరాను. ఎంక్వయిరీ చేసి కంప్లైంట్ చేసిన వారికి సమాచారం కూడా ఇస్తారు.

ఈ విషయాలలో కలెక్టర్స్ అందరికీ రెండు, మూడు రోజులలో ఇమ్మీడియెట్‌గా ఆదేశాలు కూడా ఇస్తాను. కొంతమందికి ఈ విషయాలలో అపోహలు ఉన్నట్లయితే అన్ని నిజాలు బయటకు వస్తాయి. ఇవన్నీ తప్పకుండా పరిష్కరిస్తాము. ఏదేమైనా మా ఉద్దేశ్యం చాలా స్పష్టం. పేదలకు చెందవలసిన భూమి వారికి చెందాలి. ఈనాం భూములు, సర్‌ప్లస్ భూములు, ప్రభుత్వ భూములు అన్నీ ఎలిజిబులిటీ ఉన్నవారికి ఆగస్ట్ 15 లోపల పంచమని ఒక డెడ్‌లైన్ పెట్టడం జరిగింది. ఆగస్ట్ 15 తరువాత రాష్ట్రంలో ఉన్న ఆర్.డి.ఓ.లు అందరినీ పిలిపిస్తాను. వారందరితో ఒక టైమ్‌బౌండ్ షెడ్యూల్ పెట్టుకొని సీనియర్ అధికారులు నలుగురిని ఒక బ్యాచ్‌గా పెట్టి, ఇచ్చిన టార్గెట్‌ను పూర్తి చేయలేకపోతే, ఎందుకు ఆయా భూములను పంచలేక పోయారో క్షుణ్ణంగా తెలుసుకుంటాము. రాష్ట్రంలో ఎవరూ చేయనట్లుగా సుమారు 3 లక్షలకుపైగా ఈనాం భూములకు మేము ఓ.ఆర్.సి.లు ఇచ్చాము.

పేద ప్రజలు లక్షలాదిమందికి మేము ఓ.ఆర్.సి.లు ఇచ్చాము. వివరాలు కావాలంటే పంపిస్తాను. రెండు సంవత్సరాలనుండి సాధ్యమైనంత మంది పేదలకు సహాయం చేయాలనే చిత్తశుద్ధితో ఈ ప్రభుత్వం పనిచేస్తోంది. ప్రభుత్వంలో ఉన్నవారు అధికారులు ఇచ్చిన స్టాటిస్టిక్స్ చదవడం జరుగుతోంది. 1975 నుండి సుమారు 6 లక్షల ఎకరాల ప్రభుత్వ భూమి మిగులుగా ఉన్నదని వారు చెప్పడం, మేము చదవడం, ప్రజలు ఆ వార్తలు చదవడం జరుగుతూనే ఉన్నది. ఇది కాదు కావలసినది, సమస్య పరిష్కారం చేయాలంటే ప్రాక్టికల్ అప్రోచ్ కావాలి. దానికి అనుగుణంగా గ్రామాల వారీగా, సర్వే నంబర్ల వారీగా వివరాలు తెప్పించుకుని, వాస్తవాలు ఏమిటో, అర్థం చేసుకొని ఈ కార్యక్రమాన్ని కంప్లీట్ చేయటానికి ప్రయత్నం చేస్తానని మీద్వారా తెలియజేసుకొంటున్నాను.

టెంపుల్ ల్యాండ్స్ గురించి చెప్పారు. మొన్ననే గౌరవ మంత్రివర్యులు జిల్లాల వారీగా జె.సి.లను పిలిపించి మాట్లాడటం జరిగింది. గతంలో ఒక జీ.ఓ. మేము ఇష్యూ చేశాము. హైకోర్టులో దానిని ఆపివేయటం జరిగింది. తరువాత మేము ఫ్రెష్‌గా ఆర్డర్స్ ఇవ్వడం జరిగింది పాత పద్ధతిలో ఇమ్మీడియట్‌గా ల్యాండ్ ఎక్విజిషన్ పనులు పూర్తి చేయమని కోరాము. పట్టాల సమస్య కూడా తొందరలో పరిష్కారం అవుతుంది. మీ వద్ద ఏదైనా స్పెసిఫిక్ ఇష్యూ ఉంటే దానిని మా దృష్టికి తీసుకువస్తే పరిష్కారం చేస్తాము. బాల్‌రెడ్డిగారు టెంపుల్ ల్యాండ్స్ గురించి చెప్పారు. వారు దేవునికి భూములు కావాలంటారు. పేదలకు భూములు ఇవ్వాలంటారు. ముందు పేదవారికి భూములు ఇద్దాము. నార్మల్ ప్రొసీజర్ ఫాలో అవుతాము.

సుబ్బరాజుగారు అర్బన్ ఏరియాస్‌లో అవుట్ సైడ్ పట్టాల గురించి లేవనెత్తారు. విజయవాడలో ఎంతమందికి పట్టాలు ఇప్పించామో వారికి కూడా తెలుసు. వారన్నదాంట్లో ఒక పాలసీ పాయింట్ ఉన్నది. మేము గతంలోనే స్పష్టంగా చెప్పటం జరిగింది. ఫ్రీగా ఇచ్చిన 60 గజాలు లేక 80 గజాల కంటే 5 లేక 10 గజాల స్థలం ఎక్కువగా ఉన్నప్పుడు, ఆ ఎక్కువగా ఉన్న స్థలం వరకు (అనగా 5 లేక 10 గజాల వరకు) మాత్రమే పేమెంట్ చేయమని అడిగాము. అయితే రెండవ తరగతి, నాలుగవ తరగతి ఉద్యోగులకు ఈ భూములు ఇవ్వటం కుదరదు, ఎలిజిబులిటీ ఉన్న పేదవారికి మాత్రమే ఈ భూములు ఇప్పించగలము.

**పట్టాల సమస్య కూడా పరిష్కారం అవుతుంది. మీ వద్ద ఏదైనా స్పెసిఫిక్ ఇష్యూ ఉంటే దానిని మా దృష్టికి తీసుకువస్తే పరిష్కారం చేస్తాము. బాల్‌రెడ్డిగారు టెంపుల్ ల్యాండ్స్ గురించి చెప్పారు.**

టెంపుల్ ల్యాండ్సు గురించి, పి.డి. యాక్టు గురించి కూడా మాట్లాడుదాము. టెనెంట్స్ యాక్టులో రకరకాల అభిప్రాయాలున్నాయి. వాటిని మీ ముందు పెడతాము. వాటిలో ఏమైనా మార్పులుంటే యునానిమస్‌గా తీసుకోవడానికి అవకాశం ఏర్పడుతుంది. చంద్రశేఖర్‌గారు లోకల్ బాడీస్ గురించి, టెంపుల్ ల్యాండ్సు గురించి అడిగారు. లోకల్‌బాడీస్ గురించి అభ్యంతరం ఉండకూడదు. ఏదైనా ప్రత్యేక సమస్య ఉండి ఉంటుంది. దానికి కమీషనర్ ఉన్నారు. నేను అది తెప్పిస్తానని తెలియచేస్తున్నాను. వంకా సత్యనారాయణగారు అబండెండ్ ట్యాంక్స్ గురించి చెప్పారు. మొన్న హైకోర్టు స్టే ఆర్డర్ ఇచ్చారు. దానిలో అటువంటి ట్యాంకు ఉంటే పట్టాలు ఇవ్వకూడదని అన్నారు. దాని గురించి హైకోర్టు అడ్వకేట్ జనరల్‌ను అప్పియర్ అవ్వమని చెప్పాము. ఎందుకంటే, ఆల్‌రెడీ పేద ప్రజలు గుడిసెలు వేసుకొని ఇళ్లు కట్టుకుని ఉన్నారు. వ్యవసాయానికి ఎలాంటి ఉపయోగం లేని ట్యాంక్సు కొన్ని ఉన్నాయి. అటువంటి వాటికి ఇది వర్తిస్తే కూడా ఇబ్బంది అవుతుంది.

కొన్ని ట్యాంక్సును స్పెసిఫిక్‌గా బ్లాంకెట్‌గా మార్చడంలేదు. అటువంటి వాటిని క్యాబినెట్ అప్రూవ్ చేస్తే తప్ప మార్చడానికి వీలులేదు. వాటికి అటువంటి కఠినమైన నిబంధనలు ఉన్నాయి. అవన్నీ కోర్టు దృష్టికి తెచ్చి స్టే వెకేట్ చేయించడానికి ప్రయత్నం చేస్తున్నాము. అప్పుడు ఈ సమస్య పరిష్కారమవుతుంది. అదేవిధంగా 508 గురించి గౌరవ శాసన సభ్యులు అడిగారు. దానివల్ల చాలామంది పేదలకు లాభం జరిగింది. సుబ్బరాజుగారు చెప్పినట్లుగా కొన్ని చోట్ల క్లారిటీ లేక కొన్ని ఇబ్బందులు వస్తున్నాయి. ఫ్రెష్‌గా ఆ జీ.ఓ.ను మాడిఫై చేసుకుంటూ, జిల్లా స్థాయిలో ఇంప్లిమెంట్ అయ్యేలా చూస్తామని చెబుతున్నాము. దీనివల్ల మంచి బెనిఫిట్ వస్తుంది. రామకృష్ణగారు హౌస్ సైట్సు గురించి అడిగారు. వాటి వివరాలు ఇస్తే చేయిస్తానని చెబుతున్నాను. రాజురెడ్డిగారు ప్రత్యేకంగా ఒక సమస్య గురించి చెప్పారు.

ఐదు కోట్ల ప్రాపర్టీ ఉన్నదని అంటున్నారు. అది నిజమైతే హైదరాబాదు నుంచి ఒక ఆఫీసర్‌ను పంపించి, ఎంక్వైరీ చేయించి, దానిపైన చర్య తీసుకుంటాము. ఆర్.డి.ఓ. ఎమ్.డి.ఒ. దగ్గర అండర్‌టేకింగ్ తీసుకోమని రాఘవరెడ్డిగారు చెప్పారు. ఆ విధంగా పేదలకు ఇవ్వవలసిన భూములు రైటింగులో తీసుకోవడానికి మేము ప్రయత్నం చేస్తాము. దానిలో ఫిగర్సు ఉంటే జె.సి. మీటింగు పెట్టుకొని అది చర్చించి, ప్రాక్టికల్‌గా సాధ్యమైతే, ఆ విధంగా ఫార్మెట్‌ను తయారుచేయిస్తామని తెలియజేస్తున్నాను. కృష్ణారెడ్డిగారు వెల్గొండ మండలం గురించి చెప్పారు. ఆ ల్యాండు ఇష్యూలో భూపోరాటం జరుగుతున్నది. దాని గురించి నా దృష్టికి రాగానే, కలెక్టర్‌ను వెళ్లి, దానిపై రిపోర్టు పంపమని చెప్పాను. ఆ రిపోర్టు రాగానే, వారికి న్యాయం జరిగేట్లు క్లియర్‌కట్‌గా ఆదేశాలు ఇస్తానని మీ ద్వారా తెలియచేస్తున్నాను. ఖమ్మం జిల్లాలోని ఒక ప్రత్యేక ఇష్యూ గురించి చెప్పారు. దానిని రైటింగులో ఇస్తే చేయిస్తాను. గఫూర్ గారు, బుచ్చయ్య చౌదరి గారు కూడా స్పెషల్ ఇష్యూస్ చెప్పారు. వాటిని రైటింగులో ఇస్తే, కలెక్టర్లతో మాట్లాడి జవాబు వచ్చేట్లు ఏర్పాటు చేయిస్తాను.

కర్నూలు గురించి ప్రత్యేకంగా ఒక ఇష్యూ చెప్పారు. మీరు రైటింగులో ఇస్తే, పరిశీలన చేయించి తెలియజేస్తూ పంపిస్తానని సెలవు తీసుకుంటున్నాను.

◆◆◆

**24 జూలై, 1998**

## అంశం: పశ్చిమ గోదావరి, ఖమ్మం జిల్లాలలోని గిరిజన, గిరిజనేతర ప్రజల సమస్యల గురించి. రెవెన్యూమంత్రి (శ్రీ టి. దేవేందర్ గౌడ్) సమాధానం

అధ్యక్షా, ఈ రోజు ఈ ట్రైబల్, నాన్ ట్రైబల్ సమస్య మీద అన్ని రాజకీయ పార్టీల నాయకులు ఈ రోజు కొన్ని సూచనలు చేశారు. ఈ సమస్య ఈనాడు క్రొత్తగా వచ్చింది కాదు. అనేక సంవత్సరాలుగా చారిత్రాత్మకంగా, అక్కడ స్థానికంగా గల పరిస్థితులకు అనుగుణంగా ప్రభుత్వాలు అన్నీ కూడా సామాజిక న్యాయాన్ని చెయ్యడానికి ప్రయత్నం చేశాయి. దానికి అనుగుణంగా చాలా చట్టాలు తేవడం జరిగింది. అయితే ఈ మధ్యకాలంలో ఏజెన్సీ ఏరియాలలో చాలా ఉద్రిక్త పరిస్థితులు రావడం. వాటిని పరిష్కరించడానికి ప్రభుత్వం కూడా చాలా సందర్భాలలో అన్ని రాజకీయ పార్టీల సలహాలు, సూచనలు మొదటినుంచీ కూడా కోరుతూనే ఉంది. ఇది చాలా జటిలమైన సమస్య. ఇమీడియెట్‌గా ఒక్కసారిగా డెసిషన్ తీసుకుంటే పరిష్కారం అయ్యేది కాదు.

కనుకనే ఒక క్యాబినెట్ సబ్ కమిటీ వేశాము. ముఖ్యంగా పశ్చిమ గోదావరి జిల్లాలో ఈ గొడవలు ఎక్కువయిన తరువాత చేశాము. సబ్ కమిటీలో మేము నాలుగు సార్లు మీట్ అయినాము. హైదరాబాదులోని పొలిటికల్ పార్టీస్‌తో చర్చించాము. ఆ తరువాత సమావేశానికి డి.జి.పి., చీఫ్ సెక్రటరీ, సంబంధిత ఎస్.పి., కలెక్టర్స్‌ను పిలిచి చాలా సుదీర్ఘంగా చర్చించిన తరువాత కొన్ని గైడ్‌లైన్స్ ఫ్రేం చేశాము. ముఖ్యమంత్రిగారు స్వయంగా రెండుసార్లు రాజకీయ పార్టీల సమావేశం పెట్టారు. మొన్న కూడా ఒక సమావేశం పెట్టారు.

ఈ ప్రభుత్వం ఈ సమస్యకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తోంది. కాకపోతే సమస్య జటిలతను దృష్టిలో పెట్టుకుని అన్యాయం జరగకుండా ప్రశాంత వాతావరణంలో సమస్య పరిష్కారం జరగాలనే ప్రయత్నం చేస్తోంది. క్యాబినెట్ సబ్ కమిటీ మీట్ అయిన తరువాత, అన్ని రాజకీయ పార్టీలతో చర్చించిన తరువాత, గైడ్‌లైన్స్ కొన్ని పెట్టాము. వాటి ప్రకారం ఆల్ పార్టీస్ కమిటీని వెయ్యాలని అనుకున్నాము. జిల్లా స్థాయిలోనే కాకుండా గ్రామ స్థాయిలో కూడా ఆల్ పార్టీస్ మీటింగ్ పెట్టాలని, స్పష్టంగా కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చాము. ఇదే కాకుండా ముఖ్యంగా వెస్ట్ గోదావరి జిల్లాలో 101 గ్రామాలున్నాయి. పోలవరం, బుట్టాయిగూడెం, జీలుగుమిల్లి వంటివి ఉన్నాయి. 101 గ్రామాలలో కమిటీలను వేయించిన తరువాత కంప్లీట్‌గా ల్యాండ్ వెరిఫికేషన్ చెయ్యాలని చెప్పాము.

టోటల్ ల్యాండ్ వెరిఫికేషన్ జరగకపోతే ఈ సమస్య పరిష్కారం కాదని అనిపించింది. అధికారులు, ఫీల్డ్ లెవల్‌లో ఆఫీసర్స్, అన్ని రాజకీయ పార్టీలవారి

అభిప్రాయాలు తీసుకున్న తరువాత మొత్తం ఈ వెరిఫికేషన్ స్టార్ట్ చెయ్యాలని చెప్పడం జరిగింది. దాని ప్రకారం మ్యాప్స్ తయారుచెయ్యమని చెప్పాము. గ్రామాలవారీగా అడంగల్ టోటల్‌గా పబ్లికేషన్ చెయ్యాలని చెప్పాము. ఏ సర్వే నెంబర్‌లో ఎవరు పొసెషన్‌లో ఉన్నారు? వారికి ఉన్న హక్కులు ఏమిటి? అనేది స్పష్టంగా ప్రిపేర్ చెయ్యాలని చెప్పాము. టాంటాం వేసి, విలేజెస్‌కు అధికారులు వెళ్లి పూర్తిగా అడంగల్ వివరాలు, వెరిఫికేషన్,సర్వే నెంబర్‌వారీగా చేస్తే పరిష్కారం అవుతుందని చెప్పాము. విలేజ్ సమావేశాలలో ఏదయినా అబ్జెక్షన్ వస్తే రికార్డు చెయ్యాలని చెప్పాము.

ఆ ప్రకారం మన రికార్డ్స్ ఏం చెబుతున్నాయో, పరిస్థితులు వారికి ఇంకొక రకంగా ఉంటే, మ్యాప్స్ చూసుకునే అవకాశం ఇవ్వాలని చెబుతున్నాము. ఆ విధంగా వెరిఫికేషన్ ప్రారంభించాము. మొత్తం 38 చోట్ల ట్రయిబల్ విలేజెస్ ఉన్నాయి. నాన్ ట్రైబల్స్ లేరని ప్రక్కన పెట్టి 63 గ్రామాలలో ఈ కార్యక్రమం ప్రారంభించాము. 15 గ్రామాలలో టోటల్ వెరిఫికేషన్ అయింది. 34 గ్రామాలలో విలేజ్ మ్యాప్స్ తయారయినాయి. 15 గ్రామాలలో ఆల్‌మోస్ట్ అడ్వాన్స్ స్టేజ్‌లో ఉండి, కంప్యూటరైజేషన్ స్టేజ్‌లో ఉంది. అక్కడి ప్రజలు బాగానే సహకరిస్తున్నారు. కొన్ని ప్రాంతాలలో అక్కడక్కడా కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. ఇప్పటికి 3,437 ఎకరాలలో ల్యాండ్ వెరిఫికేషన్ అయింది. 2,383 ఎకరాలు ట్రైబల్స్‌కు పంచాలి. నాన్ ట్రైబల్స్ ఆక్యుపేషన్‌లో ఉంటే వాటిని తీసుకుని ఎలిజిబుల్ ట్రైబల్స్‌కు ఇవ్వడం జరుగుతుంది. ఈ మధ్య ఖమ్మం జిల్లాలో సమస్య బయలుదేరింది. అక్కడి అధికారులకు చాలా స్పష్టంగా చెప్పాము.

**నాన్ ట్రైబల్స్ ఆక్యుపేషన్‌లో ఉంటే వాటిని తీసుకుని ఎలిజిబుల్ ట్రైబల్స్‌కు ఇవ్వడం జరుగుతుంది. ఈ మధ్య ఖమ్మం జిల్లాలో సమస్య బయలుదేరింది.**

వెస్ట్ గోదావరిని ఫాలో కావాలని చెప్పాము. దాని ప్రకారం మాకు తెలిసిన సమాచారం మేరకు 1,613 ఎకరాలు నాన్ ట్రైబల్స్ నుంచి తీసుకుని ట్రయిబల్స్‌కు ఇచ్చాము. ఇంకా సర్వే జరుగుతోంది. ఈ విధంగా చట్ట ప్రకారం పరిష్కారం చేపట్టి, కార్యక్రమాలు చేపడుతూ, సమస్య పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తున్నాము. అయితే ఇక్కడ కొన్ని ఇబ్బందులున్నాయి. 1/70 యాక్ట్ ఉంది. ప్రెసిడెంట్ ప్రొమల్గేషన్. ఇక్కడ మనం నిర్ణయించినా వెంటనే మార్చే పరిస్థితి లేదు. ఏ విధంగా పరిష్కారం చెయ్యాలి అనే దానికి పెద్దలు చెబుతున్నది ఒకటే. అక్కడ ఎస్.సి.లు, వీకర్ సెక్షన్స్ వారు 5 ఎకరాలకు తక్కువగల ట్రైబల్స్ ఉన్నారు. నిరుపేదలు ఉన్నారు. వారిని డిస్టర్బ్ చేస్తే, సాంఘిక సమస్యలు వస్తున్నాయి. వారిని డిస్టర్బ్ కాకుండా ప్రయత్నం చెయ్యాలి. ముఖ్యమంత్రిగారి మీటింగ్‌లో రాజకీయ పార్టీలవారు ఒక కన్‌క్లూజన్‌కు రావడం జరిగింది.

పెద్దలు గాదె వెంకటరెడ్డిగారు, రామయ్యగారు, పువ్వాడ నాగేశ్వరరావుగారు లక్ష్మీపార్వతిగారు ప్రతి ఒక్కరూ కూడా 2 1/2 ఎకరాల గురించి చెప్పారు. అందరూ యునానిమస్‌గా ఉన్న పేదవారున్నారు. వారి చేతులలో ల్యాండ్స్ ఉన్నాయి. వారిని డిస్టర్బ్ చేయడానికి వీలు లేకుండా ఏమి చేస్తే బాగుంటుందో ఆలోచన చేసి మనం ఇంటర్నల్‌గా గ్రామస్థాయిలోనే పరిష్కారం జరిగేట్లు ప్రయత్నం చేయాలని అందరమూ కూడా ఏకాభిప్రాయంగా ఉన్నాము. ప్రభుత్వం కూడా దానికి అంగీకరిస్తూ, ఏ విధంగా చేస్తే బాగుంటుందో ఆలోచన చేసి మనం పేదల హక్కులను రక్షించాలని చెప్పి భావిస్తున్నది. అదే విధంగా మనం ల్యాండ్ పర్చేజింగ్ స్కీమ్ ఒకటి ప్రవేశపెట్టాలని గౌరవ ముఖ్యమంత్రిగారు అంగీకరించారు. నాన్ ట్రైబల్స్ ఎవరైనా భూమి అమ్ముకుంటే, ఐ.టి.డి.ఎ.ల ద్వారా కాని ప్రభుత్వం ఇంకా కొంత నిధులు ఏర్పాటు చేసి ఆ భూమి కొనుక్కొని మళ్లీ ట్రైబల్స్‌కు ఇచ్చే విధంగా కొంత ఏర్పాటు చేస్తాము. నాన్ ట్రైబల్స్ తమ భూములను అమ్ముకుపోతాము అంటున్నారు. ప్రభుత్వం వాటికి సమగ్రంగా ఒక స్కీము తయారు చేస్తున్నది. దానికి ఐ.టి.డి.ఎ. నిధులు కాని, ఇంకా ఇతర నిధులు కాని క్రియేట్ చేయాలని మేము భావిస్తున్నాము.

హౌస్ కమిటీ వేయాలని అన్నారు. మాకు అభ్యంతరం లేదు. కాని హౌస్ కమిటీ ఏమి చేస్తుంది. కాంగ్రెస్ పార్టీ కాని, మిగతా పార్టీలు కాని అందరూ యునానిమస్‌గా ఉంటే మాకు కమిటీ వేయడానికి ఎలాంటి అభ్యంతరం లేదు. ఆ నిర్ణయం మీకు వదిలి పెడుతున్నాను. మీరే నిర్ణయం తీసుకోండి. అదే విధంగా రామయ్యగారు ఒక సూచన చేశారు. పువ్వాడ నాగేశ్వరరావుగారు చెబుతూ, ఐ.టి.డి.ఎ. ద్వారా రెండున్నర ఎకరాలు వెట్ ల్యాండ్, 5 ఎకరాలు డ్రై ల్యాండ్ ఉన్న వారిని డిస్టర్బ్ చేయకూడదన్నారు. నేను ఇంతకు ముందే మనవి చేశాను. హౌస్ కమిటీ ఇంతకుముందు చెప్పినట్లు మీకే వదిలిపెడుతున్నాను. రామయ్యగారు ఒక సూచన చేశారు. ఎన్నో సంవత్సరాలుగా పేద గిరిజనులు ఉన్నారు. గిరిజనులను ప్రభుత్వపరంగా ఎలాంటి యాక్షన్ తీసుకొనేందుకు వారంతట వారు స్వయంగా భూములు తీసుకోవడానికి మొదలు పెడుతున్నారని అంటున్నారు. అది ఏ మాత్రం అంగీకరించము. ఇక్కడ మేము చాలా స్పష్టంగా ఉండవలసిన అవసరం ఉంది. 145 పెట్టమని అడుగుతున్నారు. మరీ కాంప్లికేటెడ్ ల్యాండ్ ఏదయినా స్పెసిఫిక్‌గా ఉంటే అక్కడ పెట్టడానికి మాకు అభ్యంతరం లేదు. డిస్ప్యూట్ వచ్చిన ప్రతి చోటా 145 పెట్టడం మొదలుపెడితే ఎంటైర్ ఏజెన్సీ 145 పెట్టవలసి వస్తుంది. అది ఫీల్డ్ ఎక్స్‌పీరియన్స్ అని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

గవర్నమెంట్ ఎక్కడైతే 145 పెడుతుందనే మెసేజ్ ఇస్తుందో ప్రతి ల్యాండ్ దగ్గరకు పోయి గొడవ చేయడం మొదలుపెడతారు. ఆ విధంగా చేయడం మొదలుపెడితే టోటల్ ఏజెన్సీ ప్రాంతం డిస్టర్బ్ అవుతుంది. ఎంటైర్ సర్వే మొదలు పెట్టాము. కావాలంటే స్పీడప్

చేద్దాం. అవసరం అయితే ఇంకా కొంతమంది అధికారులను పంపించి త్వరగా దానిని కంప్లీట్ చేసుకుందాము. కాని డిస్‌ప్యూట్ ఏరియాలకు మొత్తం 145 డిక్లేర్ చేస్తే కాంప్లికేట్ అవుతుంది. గ్రామ కమిటీలు ఏర్పాటు చేశాము. గ్రామాలవారీగా వెరిఫికేషన్ చేస్తున్నాము. అధికారులే గ్రామాలకు వెళుతున్నారు. తహసీలు ఆఫీసులో చేసే విధంగా కాకుండా గ్రామ చావడిలో కూర్చుని కంప్లీట్‌గా పిలిపించి చేస్తున్నారు.

వారు స్పష్టంగా చెబుతున్నారు. ఈ పర్టిక్యులర్ సర్వే నెంబరులో వీరి పేర్లు ఉన్నాయి. మిగతా గవర్నమెంట్ ల్యాండ్ అని అంటున్నారు. ఎవరైనా గవర్నమెంట్ ల్యాండ్ ఆక్యుపై చేసి ఉంటే వారిమీద ఇమ్మీడియెట్‌గా చర్య తీసుకుని అక్కడ నుంచి తీయించి ట్రైబల్స్‌కి ఇప్పించడం జరుగుతోంది. ఆ విధంగా ఐడెంటిఫై చేసిన ల్యాండ్స్ అక్కడ నుంచి తీయించడానికి ఇబ్బందులు పెడుతుంటే మీరు అన్నట్లు ఆ టైటిల్ ప్రూవ్ చేసేంతవరకు 145 పెట్టవచ్చు కాని టోటల్‌గా 145 పెడితే బాగుండదని నా అభిప్రాయం. మేము చాలా స్పష్టంగా చెబుతున్నాము. లా ఆఫ్ ల్యాండ్ చట్టం ఏదయితే ఉన్నదో ఆ చట్టం అమలు జరగాలి. చట్టానికి వ్యతిరేకంగా ఎవరున్నా ఏ మాత్రం దానిని మేము అంగీకరించము. ఎవరికి వారు తమ ఇష్టం వచ్చినట్లు ఏజెన్సీ ఏరియాలో ఏ కార్యక్రమాలు చేసినా ప్రభుత్వం అంగీకరించదని చాలా స్పష్టంగా ఈ సందర్భంలో తెలియజేస్తున్నాను. ఏదయినా ఉంటే ప్రభుత్వ దృష్టికి తెస్తే దానిపైన చర్య తీసుకుంటాము. గవర్నమెంట్ మెషినరీ ఉంది. ఇంకా కావాలంటే నలుగురు అధికారులను పెడతాము. కావలసిన ఇమ్మీడియెట్ చర్య తీసుకోకపోతే చెప్పండి. మేము అక్కడ యాక్షన్ తీసుకుంటాము. ఎవరికి వారు రాజకీయ పార్టీలు ముందుకుపోయి ఈ సమస్యను ఇంకా జటిలం చేస్తామంటే వుయార్ నాట్ గోయింగ్ టు అగ్రీ ఫరిట్. నేను చాలా స్పష్టంగా తెలియజేస్తున్నాను. మీ అందరి సమక్షంలో తెలియజేస్తున్నాను.

రాజకీయ పార్టీల వారందరమూ కుర్చుందాము. కాకపోతే మీ కమిటీలున్నాయి. మీ పార్టీ ప్రతినిధులు ఉన్నారు. విలేజ్ కమిటీలున్నాయి. జిల్లా కమిటీలున్నాయి. రాష్ట్రస్థాయిలో మనం అందరమూ కూర్చుని మాట్లాడదాము. ఎవరూ కూడా తమ చేతులలోకి చట్టం తీసుకోవడానికి ప్రభుత్వం అంగీకరించదని చాలా స్పష్టంగా ఈ సందర్భంలో చెప్పదలచుకున్నాను. మీరు ఒక సజెషన్ ఇచ్చారు. 2 1/2 ఎకరాలు, 5 ఎకరాలు పేదవారి పేర, నాన్ ట్రైబల్ చేతిలో ఉన్నా డిస్టర్బ్ చేయకూడదన్నారు. ఇన్‌క్లూడింగ్ సి.పి.ఎం యునానిమస్‌గా ప్రతిపాదనలు ఇచ్చారు. అలాంటి విషయంలో యూనిటీగా ఉన్న దగ్గర ఫర్వాలేదు. కాని ఇంకో రకంగా ఈ సమస్య జటిలం చేస్తామంటే మంచి పద్ధతి కాదు. ఇది చాలా క్రిటికల్ సమస్య. దీనిని అందరమూ అర్థం చేసుకుని ఏదోరకంగా పరిష్కారం చేసుకుందాము. ట్రైబల్స్ గురించి మా అందరికి బాధ్యత ఉంది. మొట్టమొదటిసారిగా మా ప్రభుత్వం వచ్చిన తరువాత 1,253 మంది వి.ఎ.ఓ.లను ఓన్లీ ట్రైబల్స్‌ను అపాయింట్ చేశాము. ట్రైబల్స్‌కి న్యాయం చేయాలని, రికార్డులు సక్రమంగా ఉండాలని వారిలో

చదువుకున్న పిల్లలను సెలక్టు చేసి ఈనాడు ట్రైబల్స్‌ను వి.ఎ.ఓ.లుగా పెడుతున్నాము. కొన్ని సమస్యలు మిగతావారు సృష్టిస్తున్నారనే ఉద్దేశ్యంతో న్యాయం చేయడానికి ఆ విధంగా ప్రయత్నం చేద్దాం. చట్టానికి అనుగుణంగా చట్టపరిధిలో ఈ సమస్య పరిష్కారం చేయడానికి మనం ప్రయత్నం చేయాలని మిమ్ములను కోరుకుంటున్నాను.

అధ్యక్షా, గౌరవ సభ్యులు కొన్ని క్లారిఫికేషన్స్ అడిగారు. జనార్ధన్‌రెడ్డిగారు మాట్లాడుతూ క్యాబినెట్ సబ్ కమిటీ వేసిన తరువాత ఎన్నిసార్లు వెళ్లారు అని అడిగారు. సబ్ కమిటీ వేసిన తరువాతనే గైడ్‌లైన్స్ ఫ్రేమ్ చేసి డెవలప్‌మెంట్ అంతా ఎప్పటికప్పుడు రెగ్యులర్‌గా మానిటర్ చేసుకుంటూ, ప్రోగ్రెస్ అంతా ఫాలో అవుతూ వచ్చాము. మా అధికారులు ఒక ఎడ్వయిజ్‌మెంట్ ఇచ్చారు. గైడ్‌లైన్స్ వెరిఫికేషన్ అన్నీ జరుగుతూ ఉన్నాయి. కేబినెట్ సబ్ కమిటీ వెళ్లినా అక్కడున్న టెన్షన్ వాతావరణంలో వారు, వీరు రావడంతో యింతకంటే ఫర్‌దర్‌గా ఏమీ చెప్పే పరిస్థితులు ఉండవు. మేము లోకల్‌గా సమస్య తీర్చిన తరువాత ఎప్పుడైనా రావచ్చు అనే మాట చెప్పడం జరిగింది. అందువల్ల ఆగాము తప్ప మరొకటి కాదు. ఇంతకంటే మంచి సజెషన్స్ ఉంటే ఇవ్వండి. మేము గైడ్‌లైన్స్ ఫ్రేమ్ చేశాము. ఈ సమస్యను పరిష్కరించడం కోసం ఇంతకంటే బెస్ట్ సజెషన్ ఏది ఇచ్చినా తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నాము. కేబినెట్ సబ్ కమిటీ నుండి బాలయోగి గారి పేరు తీసివేయలేదని అన్నారు. కేబినెట్ సబ్ కమిటీలో ఎవరెవరు ఉన్నారనేది ఇచ్చాము. నేను తమ ద్వారా జనార్ధన్‌రెడ్డిగారికి ఒక విషయం తెలియజేస్తున్నాను. ఆల్ పార్టీ లీడర్స్‌తో ఒక కమిటీగా అక్కడకు పోదాము. అసెంబ్లీ సెషన్స్ తరువాత పోదాము. ఫీల్డ్‌లో ఏమి జరుగుతోందనేది నా దగ్గర సెంట్ పర్సంట్ సమాచారం ఉంది. నేను వెస్ట్ గోదావరి జిల్లాకు వెళ్లి చూసి వచ్చి ఏ సమాచారం చెప్పగలనో, అదే సమాచారం అసెంబ్లీలో ఉండి ఇప్పుడు కూడా చెప్పగలను.

నేను కలెక్టర్స్ కాన్ఫరెన్సులో వుండగా చిన్న ఇన్సిడెంట్ జరిగితే, చాలా గొడవగా ఉంది. ఫైర్ చేసేవరకు పరిస్థితి వచ్చింది అని అధికారులు చెబితే, ఏ విధంగా అయినాసరే పాసిఫై చేయండి, ఆస్తి రెవెన్యూ అధికారుల ముందు పెట్టండని చెప్పడం జరిగింది. గొడవ లేకుండా చూడండి అనే మెసేజ్ వెంటనే అక్కడకు పంపడం జరిగింది. ప్రతి డెవలప్‌మెంట్ మా నాలెడ్జ్‌లో ఉంది. అక్కడి వారిలో కాన్ఫిడెన్స్ క్రియేట్ చేయడంకోసం అక్కడకు వెళ్లడానికి అభ్యంతరం లేదు. అన్ని పార్టీల వారితో కలిసి అక్కడకు వెళదామని సి.యం. సమక్షంలో కూడా చెప్పడం జరిగింది. ఆ విధంగా అందరం వెళదాము. సమస్య పరిష్కరించబడాలనేది మనందరి ఉద్దేశ్యం. ఇందులో రాజకీయంగా భేదాభిప్రాయాలేమీ లేవు. వాటిని పరిష్కరించడానికి ప్రయత్నం చేద్దామని మనవి చేస్తున్నాను. అదేవిధంగా ముఖ్యంగా వన్ ఆఫ్ సెవెంటీ ఏ విధంగా పరిష్కారం చేస్తారని అడిగారు. ఇంతకు ముందే చెప్పాను. హౌస్ కమిటీ వేయమని అడిగారు. హౌసు కమిటీ వేయడానికి మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. హౌస్ కమిటీ వేయమని కూడా మేము రిక్వెస్టు చేస్తున్నాము.

అదే విధంగా రెండున్నర ఎకరాలు, ఐదున్నర ఎకరాలు ఎస్సీలకు, బీసిలకు డిస్ట్రిబ్యూట్ చేసే విషయంలో వీకర్ సెక్షన్సు ఇంటరెస్టు దెబ్బ తినకుండా అడ్వకేట్ జనరల్‌తో మాట్లాడి ట్రైబల్స్ రైట్సు ప్రొటెక్టు చేస్తూ, ఎ.జి.గారి అభిప్రాయం కూడా తీసుకుని ఎగ్జిక్యూట్ చేయడానికి అభ్యంతరం లేదు. ఈ సమస్య ప్రాధాన్యతను గుర్తించి అన్ని రాజకీయ పార్టీలు సహకరించి ఈ సమస్యను పరిష్కరించుదామని తెలియజేస్తున్నాను.

**23 మార్చి, 1999**

## అంశం: రంగారెడ్డి జిల్లాలోని మణికొండ గ్రామంలో ఇండియన్ బిజినెస్ స్కూలు ఏర్పాటు గురించి రెవెన్యూమంత్రి (శ్రీ టి. దేవేందర్ గౌడ్) సమాధానం

అధ్యక్షా, చాలా రోజులుగా ఈ యొక్క బిజినెస్ స్కూల్‌పైన చర్చ జరుగుతోంది. ప్రధానంగా కాంగ్రెస్ పార్టీ వారు బిజినెస్ స్కూలుకు సంబంధించి శాసనసభ బయట, లోపల కోర్టులో కూడా ప్రస్తావన తెచ్చిన విషయం తమకు తెలియజేస్తున్నాను ఈ రోజు రాష్ట్రంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న విషయం అందరికీ తెలుసు. ఆర్థికపరంగా ప్రపంచవ్యాప్తంగా చాలా మార్పులు వస్తున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న మార్పులకు అనుగుణంగా మనం కూడా మన అవసరాలను గుర్తించి తదనుగుణంగా మార్చుకోవలసిన అవసరం వుందని తమ ద్వారా తెలియజేస్తున్నాను. ఈనాడున్న పద్దతులలో చాలా మార్పులు భవిష్యత్తులో రాబోతున్నాయి. భవిష్యత్తులో చాలా మార్పులు చేపట్టబోతున్నాము. గతంలో ప్రభుత్వ కార్యక్రమాలన్నీ పరిమితమైన పరిస్థితిలో ఉండేవి. ప్రపంచవ్యాప్తంగా పోటీతత్వం ఏర్పడిన తరువాత, ప్రపంచవ్యాప్తంగా ఏర్పడుతున్న మార్పులను చూస్తే, ప్రతి రంగంలో పోటీతత్వం వస్తోంది. కాంపిటేటివ్ స్పిరిట్‌తో ప్రపంచం ముందుకు పోతున్న సంగతి మనందరికి తెలుసు. ఈనాడు ఆర్థికపరమైన విప్లవం ఏదయితే వస్తోందో, దేశాలు కానివ్వండి రాష్ట్రాలు కానివ్వండి తమ బౌండరీస్‌ను మార్చుకొని, తమ సరిహద్దులను దాటి విపరీతంగా ఎక్స్‌పాండ్ అవుతున్న సంగతి మనం చూస్తున్నాము. ఈ విధమైన మార్పు, ముఖ్యంగా ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీతో, వివిధ రంగాల్లో మనం చూస్తున్నాము విపరీతమైన పోటీతత్వం ప్రపంచవ్యాప్తంగా చూస్తున్నాము.

ఎవరయితే ఈ టెక్నాలజీ డెవలప్ చేసుకొంటున్నారో, అడాప్ట్ చేసుకొంటున్నారో, ఎవరయితే ఈ మారుతున్న పరిస్థితులను తమకు అనుకూలంగా మలచుకొంటున్నారో ఆ దేశాలు ముందుకు పోతున్నాయి. ఎవరయితే తమ యొక్క కరడు గట్టిన పాత పద్ధతులకే కట్టుబడి ఉంటాం. మేము మారం, మాకు అలాంటి అవసరం లేదు, మేము ఆకలితో

పస్తులుండి చస్తాం తప్ప మాలో మార్పుకు మేము ప్రయత్నం చేయం అని భీష్మించుకొని ఉన్న దేశాలు ప్రపంచంలో ఈనాడు ఏ విధంగా హీన స్థితిలో ఉన్నాయో మనం చూస్తూనే ఉన్నాం. కనుక మనం మారుతున్న అవసరాలకు అనుగుణంగా, మారుతున్న పరిస్థితులకు అనుకూలంగా మలచుకోవలసిన అవసరం ఉంది. స్వాతంత్ర్యం వచ్చిన మొదట్లో మన దేశంలో కాని, మన రాష్ట్రంలో కాని ఇటువంటి ఇన్‌స్టిట్యూషన్స్ పెట్టడానికి ముందుకు రాలేదు. అందుకనే సెంట్రల్, స్టేట్ గవర్నమెంట్స్ పబ్లిక్ సెక్టార్ అండర్ టేకింగ్స్‌ను మనం స్టార్ట్ చేసుకున్నాం. మనమే మన యొక్క డబ్బుల్ని ఇన్‌వెస్ట్ చేసి పెద్ద ఎత్తున పబ్లిక్ సెక్టార్ అండర్ టేకింగ్స్ ఏర్పాటు చేసుకున్నాం. అయితే వాటిని మనం ఇప్పటికీ కూడా ఉపయోగించుకొంటూ వస్తున్న సంగతి మనం చూస్తూనే ఉన్నాం. అయితే ఈనాడు మార్పులు చాలా వచ్చాయి. బిజినెస్ హౌస్‌లు చాలా వచ్చాయి. అనేక రకాలైన ఎకనామిక్ యాక్టివిటీస్ పెరిగిపోయాయి. పోటీతత్వం విపరీతంగా వచ్చింది. దానితో ఈనాడు పబ్లిక్ సెక్టార్ అండర్‌టేకింగ్స్ ప్రైవేట్‌రంగ పరిశ్రమలతో పోటీపడి నిలబడజాలకపోతున్న పరిస్థితులను మనం చూస్తున్నాం. అటువంటి పరిస్థితుల్లో ఈ యొక్క మేనేజ్‌మెంట్ స్కిల్‌ను పెంచుకోవలసిన అవసరం ఉంది.

**ఈనాడు మార్పులు చాలా వచ్చాయి. బిజినెస్ హౌస్‌లు చాలా వచ్చాయి. అనేక రకాలైన ఎకనామిక్ యాక్టివిటీస్ పెరిగిపోయాయి. పోటీతత్వం విపరీతంగా వచ్చింది.**

మొత్తం 500 ఫార్చ్యూన్ కంపెనీలు కలుసుకొని, ఒక బిజినెస్ స్కూల్ ఏర్పాటు చేయాలి అన్న నిర్ణయానికి వచ్చిన తరువాత, అటువంటి బిజినెస్ స్కూల్‌ను ఆసియాలో పెట్టాలని ఆసియాలో కూడా ఇండియాలోనే పెట్టాలని నిర్ణయించుకున్నారు. వారు ముందుగా మన రాష్ట్రానికి రాలేదు, మనకన్న ముందు నాలుగు రాష్ట్రాల వాళ్లు ఆఫర్స్ ఇచ్చారు. ఆ సంగతి గౌరవ సభ్యులు గ్రహించుకోవాలి. వాళ్లు మహారాష్ట్ర కర్ణాటక, తమిళనాడు, హర్యానా, ఢిల్లీ ప్రాంతాలన్నింటిని పరిశీలించిన తరువాత, ఎక్కడ పెడితే బాగుంటుంది అనే ఆలోచన చేసిన తరువాత హైద్రాబాద్‌ను పరిగణనలోనికి తీసుకున్నారు.

ఇతర రాష్ట్రాల వాళ్లు తమ చేతుల్ని ముడుచుకొని కూర్చోలేదు వాళ్ల ప్రయత్నాలు వాళ్లు చేశారు. మహారాష్ట్రను కనుక ఒకసారి చూసినట్లయితే బొంబాయి పట్టణం నడిబొడ్డులో 200 ఎకరాలను 45 కోట్ల రూపాయలకు ఇవ్వడానికి ముందు వచ్చారు. అదేవిధంగా కర్ణాటక, బెంగుళూరు సిటీకి దగ్గర్లోనే స్థలం ఇవ్వడానికి ఆఫర్ చేశారు. అదేవిధంగా తమిళనాడు రాష్ట్రం మద్రాసు సిటీ ప్రక్కనే స్థలాన్ని ఆఫర్ చేయడం జరిగింది. ఈ విధంగా ప్రతి ఒక్క రాష్ట్ర ప్రభుత్వం ఇటువంటి ప్రిస్టేజియస్ ఇన్‌స్టిట్యూషన్ తమకే దక్కాలని, అది వచ్చినట్లయితే పెద్దపెద్ద బిజినెస్ హౌజెస్ వస్తాయి. మేనేజ్‌మెంట్ స్కిల్స్ ఉన్న వ్యక్తులు మనకు రెగ్యులర్‌గా దొరుకుతారు. దానివల్ల తను రాష్ట్రాలకు ఇన్‌వెస్ట్‌మెంట్స్ వస్తాయి దాని వల్ల

మేనేజ్‌మెంట్ స్కిల్స్ ఉన్న వ్యక్తులు అందుబాటులోకి వస్తారనే ఆలోచనచేసి, పోటీ పడే విధంగా చాలా ఆఫర్స్ ఇచ్చారు.

దాంట్లో భాగంగానే మన రాష్ట్రప్రభుత్వం కూడా 200 ఎకరాల పొలాన్ని ఇవ్వడానికి, అది కూడా ఎకరానికి 25 వేల రూపాయల చొప్పున కాస్ట్ బేస్ట్‌గా ఇవ్వడానికి అంగీకరించాం. ఎకరం లక్ష రూపాయల ఖరీదు చేసే మణికొండ ప్రాంతంలో ఇవ్వడం జరిగింది. కన్‌సెషన్ రేటుకు ఇచ్చింది. వాస్తవమే అదే మహారాష్ట్ర ప్రభుత్వ విషయాన్ని చూస్తే 45 కోట్ల రూపాయల విలువ చేసే భూమిని ఆఫర్ చేసినప్పటికి అక్కడ ఉన్న పరిస్థితులు, అక్కడ ఉన్న వాతావరణం పట్ల వారి యొక్క అప్రోచ్ పట్ల సంతృప్తి లేక, ఈ రాష్ట్రంలో బిజినెస్ స్కూల్ పెట్టడానికి ముందుకు వచ్చారు. ఇక్కడ పెట్టడానికి గల కారణం గురించి వారు చెపుతూ, ఈ ప్రభుత్వం చూపెడుతున్న చిత్తశుద్ధి, ఈ గవర్నమెంట్ యొక్క అప్రోచ్ వాళ్లకు చాలా ఎక్కువగా నచ్చాయట. మేము ఎప్పుడు వచ్చినా కార్డియల్‌గా రిసీవ్ చేసుకొంటున్నారని చెప్పారు. హైద్రాబాద్‌కు మంచి ఇంటర్నేషనల్ నాలెడ్జి సెంటర్ తీసుకొని రావాలనే తపన, మంచి దూరదృష్టి, మంచి ఆలోచనాపరుడైన ముఖ్యమంత్రి ఇక్కడ ఉన్నాడు కాబట్టి హైదరాబాద్ సిటీకే వస్తామని వారు అప్పుడు చెప్పడం జరిగింది.

మీరు ఒకసారి చూసినట్లయితే ఐసిఐసిఐ ఒక పెద్ద ప్రిస్టీజియస్ ఇన్‌స్టిట్యూషన్ వాళ్లు కూడా ఇందులో జాయిన్ అయ్యారు. వాళ్లు ఏదో ఇందులో ఇన్‌వెస్ట్ చేసి దీంట్లో వచ్చిన డబ్బుల్ని తీసుకుని వెళ్లి వ్యాపారం పెంచుకొందామని రావడం లేదు. వాళ్లలో ఒక్కొక్కరు నాలుగైదు కోట్ల రూపాయల స్వంత డబ్బును కాంట్రిబ్యూట్ చేస్తున్నారు. ఈ బిజినెస్ స్కూల్ కోసం 350 కోట్ల రూపాయలు ఖర్చు పెడతాం అని వాళ్లు చాల స్పష్టంగా చెప్పిన తరువాత, ఆ ప్రణాళిక సిద్ధం చేసుకొన్న తరువాతనే దానిని అంగీకరించిన విషయాన్ని నేను గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. ఆ విధంగా అతి పెద్ద పెట్టుబడిని రాష్ట్రంలోని హైదరాబాద్ సిటీకి తీసుకొని రావడంతో చాల చక్కని అవకాశాన్ని ఆంధ్ర రాష్ట్రం కొట్టేసిందని ప్రక్క రాష్ట్రాల వాళ్లు పొగుడుతూ ఉంటే, మన వాళ్లు మరి వారికి అర్థం కాకపోవడం వల్లనో లేక సమాచారం పూర్తిగా లేకపోవడం వల్లనో లేకపోతే దీనిని ఏదో రాజకీయం చేయాలనో చూస్తున్నారు. వ్యాపారస్తులన్నా, వ్యాపారవర్గాలన్నా, వారితో ఉన్నా, వాళ్లు చాలా ప్రమాదకరమైన వ్యాపారస్తులు వారితో మాట్లాడగానే ఏదో లాలూచి పటిపోతున్నారనే ఉద్దేశ్యంతో మాట్లాడడం జరుగుతున్నది. ఇటువంటి ప్రెస్టీజియస్ ఇన్‌స్టిట్యూషన్ రావడం మనమందరం గర్వపడవలసిన విషయం అని నిర్మొహమాటంగా చెప్పకతప్పదు.

ఈనాడు హైదరాబాద్‌కు నాలెడ్జిపార్క్ వచ్చిందంటే ముఖ్యమంత్రిగారి ఎఫర్ట్స్ వల్లనే, రాష్ట్ర ప్రభుత్వ భవిష్యత్ కోసం భావి తరాల కోసం ఈనాడు ఐసిఐసిఐ నాలెడ్జి పార్క్ జిల్లాలోనే నా నియోజకవర్గంలోనే పెడుతున్నారు. ఆ విధంగా వరల్డ్ క్లాస్ ఇనిస్టిట్యూషన్స్

హైదరాబాద్‌కు రావడం మూలంగా వరల్డ్ మ్యాప్‌లో హైదరాబాద్ ప్రముఖ స్థానాన్ని ఆక్రమించింది. మనం పెద్ద పెద్ద బిజినెస్ హౌజ్‌లోకి వెళ్లిపోతున్నామన్న విషయం మనం మరచి పోకూడదు. రాష్ట్ర భవిష్యత్‌ను రాబోయే తరాలను దృష్టిలో పెట్టుకొని ఇలాంటి ఇన్‌స్టిట్యూషన్స్‌ను మనం వెల్‌కమ్ చేయాలని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేసుకొంటున్నాను.

అధ్యక్షా, ఈ రోజు కాంగ్రెస్ పార్టీకి చెందిన జనార్ధన్ రెడ్డిగారు మాట్లాడారు. ఆయన నాలుగు విషయాలనే రిపీటెడ్‌గా మాట్లాడారు. 250 ఎకరాలు ఇచ్చారన్నారు. అది వాస్తవం దాంట్లో అనుమానం ఏమీలేదు. సీఎంకు చెందిన పొలాలను కూడా ఇచ్చారన్నారు. ఎల్ అండ్ టి వాళ్లతో సంబంధం ఉందన్నారు. ఒక్క ఎల్ అండ్ టి కంపెనీ లేదు అధ్యక్షా 500 ఫార్చ్యూన్ కంపెనీలున్నాయి. వాళ్లంతా కాంట్రిబ్యూట్ చేస్తున్నారు. వాళ్లంతా ఛారిటబుల్‌గా కాంట్రిబ్యూట్ చేస్తున్నారు. దీని నుండి మేము ఒక్క రూపాయి కూడా తీసుకోము. మేము డొనేట్ చేస్తున్నాం అని చెప్పారు. మేము ఇచ్చిన నోట్‌ను మీరు జాగ్రత్తగా చదివి ఉంటే చాలా సమాచారం మీకు తెలిసి ఉండేది. బిజినెస్ స్కూల్‌కు ఇవ్వబడిన స్థలంలో లోకల్ పీపుల్ 100 సంవత్సరాల నుండి నివశిస్తున్నారు. వారిని తొలగించారని చెప్పారు. ఆ సంగతి నాకు తెలియదు. ఎందుకంటే రికార్డుల్లో ఆ ల్యాండ్‌పైన ఎవరూ ఉన్నట్లుగా లేదు కావాలంటే ఆ సమాచారాన్ని వారికి పంపడం జరుగుతుంది. అయితే అనాథరైజ్డ్‌గా ఆక్యుపై చేసి గాని, లేదా వ్యవసాయం కాని చేసుకొంటూ ఉండవచ్చు. కాని రికార్డుల్లో మాత్రం ఆక్యుపేషన్‌లో ఉన్నట్లుగా లేదు.

అధ్యక్షా, కోర్టు కూడా చాల స్పష్టంగా చెప్పింది. ఇట్ ఈజ్ నాట్ ఏ ప్రాఫిట్ మేకింగ్ ఇన్‌స్టిట్యూషన్ అని చెప్పింది. దీనిని వాళ్లు మంచి ఉద్దేశ్యంతో పెట్టుకుంటున్నారు. ఇందులో ప్రభుత్వం పొరపాటు ఏదీ చేయలేదు అని కోర్టు చాలా స్పష్టంగా జడ్జిమెంట్ ఇచ్చిన విషయాన్ని గౌరవ సభ్యులకు ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. జడ్జిమెంట్ చాలా చక్కగా ఉంది. వాళ్లకు కూడా కాపీని ఇస్తాను చదువుకోమనండి.

గతంలో దీనిపై మేము వైట్ పేపర్ రిలీజ్ చేశాము. చాలా స్పష్టంగా యిచ్చాము. మాకు చాలా విచిత్రమనిపించే పరిస్థితి ఏమిటంటే, యిదే కాంగ్రెసు వారు ఒక్కొక్క చోట ఒక్కొక్క స్టాండ్ తీసుకుంటున్నారు. మహారాష్ట్రలో ముఖ్యమంత్రిని అక్కడి కాంగ్రెసు పార్టీ తిడుతున్నారు. ఇంత మంచి స్కూలును తమ అసమర్థత వల్ల చంద్రబాబునాయుడు తీసుకుపోయాడని, వాళ్లకు సంబంధించిన శాసనసభ్యులు అక్కడ మాట్లాడుతున్నారు. పొలిటికల్‌గా, రాజకీయంగా కన్‌ఫ్యూజ్ చేయడానికి చేస్తున్నారే తప్ప మరేం కాదు. అదేవిధంగా కర్ణాటక కాంగ్రెస్ వారు అక్కడ తమ ముఖ్యమంత్రిని విమర్శిస్తున్నారు, అంత మంచి ఇనిస్టిట్యూషన్ గురించి ఎఫర్టు చేసినందుకు వాళ్లు అక్కడ ఉంటే, వీరిక్కడ తిట్టడం చేస్తున్నారు. రాజకీయం చేసి లబ్ధి పొందాలనుకునే ఉద్దేశంతో చేస్తున్నారు తప్ప ఇంకేమీ

కాదు. గౌరవ సభ్యులకు, అన్ని రాజకీయ పార్టీల నాయకులకు, శాసనసభ్యులకు నేను అపీల్ చేయదల్చుకున్నాను.. మనం ఈనాడు ఒక ఇనిస్టిట్యూషన్‌ను తెచ్చుకున్నాం. దీని మూలంగా మన రాష్ట్రం భవిష్యత్తులో దీని ప్రభావం కనిపిస్తుంది. ఈనాడు కనబడకపోవచ్చును.. భవిష్యత్తులో వచ్చే జనరేషనుపై చక్కని ప్రభావం చూపించబోతోంది. మంచి ఇనిస్టిట్యూషను తెచ్చినందుకు, యింకా యిలాంటి మంచి వాటికోసం వాటిని తేవడం కోసం ఏమి చేయాలో చెబితే బాగుంటుంది. దయచేసి, రాంగ్ సిగ్నల్స్ యిచ్చిన వాళ్లం అవుతాము కనుక ఆ విధంగా కాకుండా చూడాలని కోరుతున్నాను.

అధ్యక్షా, ఇంతకు ముందే నేను అన్ని పాయింట్లను కవర్ చేయడం జరిగింది కోదండరెడ్డిగారు మాట్లాడుతూ ప్రభుత్వం యొక్క రోల్ ఏమిటని అడిగారు. డెంకన్, మెకనాల్డ్ ఆ ఇద్దరూ ఇప్పుడు లేరు వారికి మేమిచ్చినప్పుడు మీరు అబ్జక్షన్ చెప్పారు. ఇప్పుడు మీరెందుకు ఇచ్చారని వారు అడుగుతున్నారు. అతను ఎక్కడికి వెళ్లారో తెలియదు.

అధ్యక్షా, వారు కర్ణాటక ముఖ్యమంత్రిగారు ఇచ్చిన స్టేట్‌మెంట్ చదివి వినిపించారు. నేను ఈ సభలో కర్ణాటక ముఖ్యమంత్రి గురించి మాట్లాడటం బాగుండదు. ఇదే విధంగా కాంగ్రెస్ పార్టీ వారు అక్కడ ఏమని అంటారో గానీ ఆయన ఇరిటేటై నన్నేమి చేయమంటారు. వచ్చిన దానితో వారేమి బాగుపడతారని అని అంటారు.. ఈ విషయంలో నేను డిటెయిల్స్‌లోకి వెళ్లను. మాది, మేము అని చెప్పుకొంటున్నాము ఒకర్ని పొగడడం కానీ, ఇన్‌సల్ట్ చేయడం గాని మా కల్చర్‌లో లేదు. రామకృష్ణగారు మాట్లాడుతూ బిజినెస్ స్కూల్ వారిపై ఇంత ప్రేమ ఎందుకు వచ్చిందన్న విషయమై నేను అన్నీ చెప్పాను. ప్రభుత్వపరంగా మా 5 సంవత్సరాల కాలంలో ఇది తప్ప రెండవ కార్యక్రమం చేయనట్లు మేము చెప్పుకోవడం లేదు. ఎన్నో చేశాము. అందులో ఒక ఎఛీవ్‌మెంట్‌గా చెప్పుకొంటున్నాము. బిజినెస్ స్కూల్ తీసుకువచ్చి సర్వం సాధించామని దీనితో రాష్ట్ర భవిష్యత్తే మారిపోతుందని ఇప్పటి నుండే మనమందరం ఆకాశంలో తిరుగుతామని చెప్పడం లేదు. ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నాము.

ఇది దాంట్లో అంతర్భాగమై దీనిని అప్రీషియేట్ చేస్తారని అనుకొన్నాము. దీనిని కొంతమంది రాజకీయం చేస్తున్నారు. దీని గురించి జవాబు చెప్పడం ఇంత టైమ్ వేస్ట్ చేయాల్సి వస్తోందే తప్ప మరొకటి కాదు. It is a part of the Government duty దీని విషయంలో ప్రత్యేకమైన ప్రేమ మాకు లేదని తెలియజేస్తున్నాను state role and local people గురించి చెప్పారు. ఇది ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూషన్ వరల్డ్ వైడ్‌గా ఇక్కడ అడ్మిషన్స్ ఉంటాయని ఓవైసీ గార్కి తెలియజేస్తున్నాను. రాఘవరెడ్డిగారు ఇంచుమించు ఇవే విషయాలు అడిగారు. అంతకంటే ప్రత్యేకంగా వారు చెప్పిందేమి లేదు.

ప్రపంచ వ్యాప్తంగా అడ్మిషన్స్ ఉంటాయి. లోకల్ పీపుల్‌కి తప్పకుండా ఎక్కువగా అవకాశాలు ఉంటాయి. రంగారెడ్డి జిల్లాలో మనం ఐఐటికి ఇచ్చాము. అప్పుడు సిమిలర్ ఇష్యూ

రెయిజ్ చేశారు. 70% ఇదే రాష్ట్రానికి చెందిన విద్యార్థులకు అక్కడ అవకాశాలు దొరికాయి. డెఫినెట్‌గా, ఆటోమెటిక్‌గా ఇన్‌స్టిట్యూషన్ ఉన్నప్పుడు బెనిఫిట్స్ ఉంటాయి. తప్పనిసరిగా దాని ప్రభావం ఉంటుందని తెలియచేస్తున్నాను. వెంకటరెడ్డిగారు కోర్టు కేసు గురించి చెప్పారు. ఆయన లాయరు అనుభవజ్ఞులు. కోర్టు జడ్జిమెంటు చదివినపుడు ఇన్‌టోటల్‌గా సమ్ అండ్ సబ్‌స్టెన్స్ చదివితే అందులో ఉన్న వాస్తవాలు బయటకు వస్తాయి. జడ్జిమెంట్‌లో చాలా స్పష్టంగా చెప్పారు. దీనిపై మళ్లీ నేనిక్కడ చెప్పాల్సిన అవసరం లేదు. 350 కోట్ల రూపాయల ఇన్‌వెస్ట్‌మెంట్ రాబోతున్నది. దీనిపైన సమ్ అథర్ ఎకనామిక్ యాక్టివిటీలు స్టార్ట్ ఔతాయి. మనం ఇచ్చిన కన్‌సెషన్స్‌లో నాలుగింతలు మనకు వస్తుంది. రాష్ట్రం యొక్క భవిష్యత్తుని, భావితరాల వారిని దృష్టిలో పెట్టుకొని చేశాము. ఇటువంటి ఇన్‌స్టిట్యూషన్ వస్తే మన రాష్ట్రం అభివృద్ధి చెందుతుందనే ఉద్దేశ్యంతో ఇచ్చామని తెలియజేస్తున్నాను.

> **మేము అథారిటీగా ఎవరి నుండీ భూమిని తీసుకోలేదు. మా రికార్డుల ప్రకారం అది ఎవరి స్వంత భూమి కాదు. గతంలోని ఈ ల్యాండ్‌ను హుడా వారికి ఎలాట్ చేయడం జరిగింది.**

అధ్యక్షా, జనార్థనరెడ్డిగారు ల్యాండు ఎలాట్‌మెంట్ గురించి చెపుతున్నారు. అక్కడ వ్యవసాయం చేసుకొనే రైతులు వున్నారని చెపుతున్నారు నా దగ్గర వున్న రికార్డుల ప్రకారం చాలా స్పష్టంగా చెప్పాను మేము అథారిటీగా ఎవరి నుండీ భూమిని తీసుకోలేదు. మా రికార్డుల ప్రకారం ఎవరికీ ఆ భూమిలో పట్టాలు ఇవ్వడంగానీ, ఎవరి స్వంత భూమిగానీ అది కాదు. గతంలోని ఈ ల్యాండ్‌ను హుడా వారికి ఎలాట్ చేయడం జరిగింది. అది ఫ్రీ ఆఫ్ ఎన్‌క్రోచ్‌మెంట్ యిచ్చాము. అంతేతప్ప వారన్నట్లుగా అది ఎవరికి సంబంధించిన భూమే కాదు మాకు తెలియకుండా వారు ఎవరైనా అక్కడ కల్టివేషన్ చేస్తున్నారేమో తప్ప ఆ భూమి ఎవరికీ చెందినట్లుగా మా వద్దా రికార్డులు లేవు నేను మొదటినుంచే ఈ విషయాన్ని స్పష్టంగా చెప్పాను.

**(అంతరాయం)**

నేను మొదటి నుంచి కూడా ఈ డిబేట్‌ను మొదలు పెట్టే ముందే ఈ ఐబిఎస్ గూర్చి, దాని మూలంగా ఈ రాష్ట్రానికి మన ప్రజలకు, భవిష్యత్తు తరాల వారికి ఉపయోగపడే విధానాల గురించి చెప్పడం జరిగింది. అంతే తప్ప మరొకటి కాదు. నేను కాంట్రవర్సీ చేయదలచుకుంటే ఇదే మీరు ప్రభుత్వంలో వున్నప్పుడు ఎవరికి, ఏ విధంగా, ఎన్ని వేల ఎకరాల స్థలాలను ఎలాట్ చేసింది చెప్పగలను. I can give those records అని చెపుతున్నాను. ఎన్ని భూములు మీరు ఎలాట్ చేశారో ఎంతమందికి యిచ్చారో తెలుసు. మీరు చెప్పినట్లుగా మేము ఎవరికి పడితే వారికి, లెఫ్ట్ అండ్ రైట్ హ్యాండ్‌తో యివ్వలేదు. ఒక మంచి

పనికి, ఒక ఇన్‌స్టిట్యూషన్‌కు యివ్వడం జరిగింది.

ఇక్కడ లోకల్‌గా గానీ, రాష్ట్రానికి సంబంధించినంత వరకు గానీ ఎంతవరకు, ఏమి బెనిఫిట్ అవుతుందన్న సంగతిని నేను రిపీటెడ్‌గా చెప్పాను. I want to repeat again ఈ ఇన్‌స్టిట్యూషన్ మూలంగా మనకు ఈనాడు ఇండస్ట్రియలైజేషన్ కాకుండా Even our own executives ఈనాడు పరిపాలనలో జరుగుతున్న మార్పులకు ప్రపంచవ్యాప్తంగా వస్తున్న మార్పులకు Our own administrations, our own Officers కూడా మనం ట్రైనింగ్ యివ్వడానికి, వాళ్ల నాలెడ్జ్‌ని పెంచుకోవడానికి ఇది బాగా పని చేస్తుంది. Even our Institutions ఆర్.టి.సి; ఎ.పి.ఎస్.ఇ.టి ఉంది. మనకు అనేక ఫ్యాక్టరీలు, అండర్ టేకింగ్స్ ఉన్నాయి. వాటికి బిజినెస్ మేనేజ్‌మెంట్‌లో వచ్చే కొత్త టెక్నిక్స్ తెలుసుకోవాలన్నా, కొత్త కన్సల్టెంట్స్ కావాలన్నా దీని మూలంగా మనకు ఇండైరెక్టుగా చాలా బెనిఫిట్ ఉంటుందని తమ ద్వారా మనవి చేస్తున్నాను.

◆◆◆

# బిల్లులు - చట్టాలు

**26 మార్చి, 1997**

**అంశం: ఆంధ్రప్రదేశ్ నీటి పన్ను (సవరణ) బిల్లు**

అధ్యక్షా, నీటి తీరువా 01-07-1996 తేదీ నుంచి అమలులో వుంది. ఆల్‌రెడీ ఆర్డినెన్స్ ఇష్యూ చేశాము. ఆర్డినెన్సును రిప్లేస్ చేస్తూ బిల్లును ఇంటర్ డ్యూస్ చేశాము. అదే విధంగా వాటర్ యూజర్స్ బిల్లు కూడా వున్నది. చాలా స్పష్టంగా చెప్పాను. ఏ విధంగా రైతాంగానికి ఖర్చు చేయాలనేది చాలా స్పష్టంగా చెప్పాను. మరో బిల్లు వుంది, చర్చించుకోవచ్చు. ఆర్డినెన్సు లాప్స్ అయ్యే పరిస్థితి వున్నది. Already it is Over. అది దృష్టిలో పెట్టుకుని చెప్పాను. మాకు ఏమీ ఆత్రుత లేదు. Already it is in existence. We are replacing the Ordinance. it is not more than that.

అధ్యక్షా, ఇది హైదరాబాద్ వాటర్ సప్లయ్ స్కీమ్ అని శ్రీ బాల్‌రెడ్డి అనుకొంటున్నారు. ఇది అది కాదు.

అధ్యక్షా, గౌరవ సభ్యులు మాట్లాడుతూ అక్వాకల్చర్ మరియు రొయ్యల చెరువుల విషయమై మాట్లాడడం జరిగింది. గతంలో వాటర్ ట్యాక్స్‌ని లోకల్ సెస్ రూపంలోనూ, డ్రయినేజి సెస్ రూపంలోనూ, డ్రయినేజి మెయింటెనెన్స్ రూపంలోనూ, వివిధ రకాలుగా వసూలు చేసేవారం. వీటన్నిటినీ ఈనాడు అబాలిష్ చేసి యూనిఫాంగా ఒక రకమైన పద్ధతి ప్రకారం, సైంటిఫిక్‌గా ఉంటుందని మార్పులు తీసుకురావడం జరిగింది. ఈనాడు వీటితో వచ్చే రెవెన్యూతో కాలువల మెయింటెనెన్స్, డ్రయినేజి సిస్టం ఇంప్రూవ్ చేయడానికి అవకాశం కల్పిస్తున్నాము. ఈ విషయాలను తెలియపరుస్తూ చాలా స్పష్టంగా ఒక బిల్లు రేపు రాబోతోంది. తగినన్ని నిధులు లేకపోవడం వల్ల కాలువల మెయింటెనెన్స్ సరిగా రావడం లేదన్న ఉద్దేశ్యంతో ఈనాడు రైతాంగాన్ని, వారి భవిష్యత్‌ని దృష్టిలో పెట్టుకొని, వారి సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ కార్యక్రమాలు తీసుకొన్నామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. కొంతమంది ప్రజల నుంచి బలవంతంగా వసూలు చేస్తున్నారని చెప్పారు. వాటికి సంబంధించి, సంబంధిత అధికారులతో చెప్పి ఈ బిల్లులో పొందుపరచిన విధంగా వసూళ్లు చేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

Sri, I beg to move “That the Andhra Pradesh Water Tax (Amedment) Bill, 1997 be passed.”

Mr. Speaker: Motion moved. Now the question is “That the Andhra Pradesh Water Tax (Amedment) Bill be passed.

(Paused)

The montion was adopted and the bill was passed.

**21 ఏప్రిల్, 1998**

**అంశం: 1997 ఆంధ్రప్రదేశ్ రాజ్య అల్ప సంఖ్యాక వర్గముల కమిషన్ బిల్లు (ఎల్.ఎ. బిల్లు 42/97) రెవెన్యూమంత్రి (శ్రీ టి. దేవేందర్ గౌడ్) ప్రతిపాదన**

అధ్యక్షా, మైనారిటీ బిల్లు కనుక పాస్ చేసేటప్పుడు ఉర్దూలో చెబితే అర్థం అవుతుందని అనుకున్నాను. సాలియింట్ ఫీచర్స్ చెబుతాను. గతంలో 1979లో మైనారిటీ కమీషన్ చట్టబద్ధత లేకుండా ఉండేది. మన దేశంలో మనకు తెలుసు. భిన్న సంస్కృతులు, భిన్న భాషలు, భిన్న మతాలు ఉన్నాయి. రాజ్యాంగపరంగా మైనారిటీలకు కొన్ని సౌకర్యాలు కల్పించడం జరిగింది. వాటిని సరైన మార్గంలో అమలు జరపడానికి ఒక కమిషన్ ఉండాలని 1979లో ఈ మైనారిటీ కమిషన్‌ను ఏర్పాటు చేశారు. అయితే సరైన శాసనపరంగా, చట్టబద్ధత లేని కారణంగా ఆ కమీషన్ సరైన విధంగా పనిచెయ్యడం లేదనే విమర్శ ఉంది. కనుక ఈ బిల్లు ద్వారా శాసనభద్రత ఇచ్చి, శాసనబద్ధమైన అధికారాలు ఇవ్వాలని ప్రతిపాదించడం జరిగింది. దీని మూలంగా మైనారిటీ కమ్యూనిటీస్‌కు కొన్ని సేఫ్‌గార్డ్స్, ప్రొటెక్షన్స్ ఇవ్వడం జరిగింది. వాటిని సరైన విధంగా అమలు జరపడానికి గాను అధికారాలను ఈ కమిషన్‌కు ఇచ్చాము. సరైనవిధంగా ఇంప్లిమెంట్ అయ్యేట్లుగా చూసే బాధ్యత ఈ కమిషన్‌కు ఉంటుంది. మైనారిటీ ప్రజల అవసరాలు, వారి సమస్యలు పరిశీలించి, ప్రభుత్వానికి అడ్వయిజ్ చేసే విధంగా ఈ కమీషన్ పని చేస్తుంది. దీనికి ఛైర్మెన్ ఉంటారు. వైస్ ఛైర్మెన్ ఉంటారు. ఛైర్మెన్‌గా ఉండే వ్యక్తికి చెందిన కమ్యూనిటీ వారు కాకుండా ఇతర కమ్యూనిటీకి చెందిన వ్యక్తి వైస్ ఛైర్మెన్‌గా ఉంటారు.

ఆరుగురు సభ్యులు దీనిలో ఉంటారు. ఇస్లాం, సిఖ్, అలాగే ఈ కమిషన్‌లో దళిత క్రిష్టియన్స్ రిప్రజెంటేటివ్స్ కూడా వున్నారన్న విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి. అలాగే ఛైర్మెన్‌షిప్ ఇచ్చేటప్పుడు వారి, వారి పద్ధతులు చూసి ఛైర్మెన్‌షిప్‌ను రొటేషన్‌లో పెట్టాలి.

అలాగే ప్రభుత్వం ఈ కమిషన్‌కు ఇచ్చే ఆర్థిక వెసులుబాటు కూడా దళిత క్రిష్టియన్స్‌కు సక్రమంగా వచ్చేటట్లు ప్రాపగేట్ చేయాలి. వాళ్లకు వచ్చే విధానం చూడాలి. అందుకొరకు నేను మనవి చేసేది ఏమిటంటే పర్టిక్యులర్‌గా క్రిష్టియన్స్ అనే మాట అంటే దురదృష్టమో, అదృష్టమో కానీ ఈ దేశంలో కులాలు వున్నాయి. బుద్ధులు మహారాష్ట్రలో వుంటే నియో బుద్ధీస్, దళిత బుద్ధులు అంటున్నారు. ఆ విధంగా ఇక్కడ కూడా దళిత క్రిష్టియన్స్‌కు మిగతా దళితులకు వుండే ప్రొవిజన్ కంటే ఎక్కువ ఏమీ లేవు. కాబట్టి జాగ్రత్తగా వాళ్లను దృష్టిలో పెట్టుకుని రూల్స్‌ను ఫ్రేమ్ చేసినపుడు రిప్రజెంటెటివ్ ఫ్రమ్ దళిత క్రిష్టియన్ వుండేట్లుగా చూడాలి. ఎందుకంటే సమాజంలో వాళ్లు ప్రత్యేకంగా చూడబడుతున్నారు గనుక ఈ బిల్లు ద్వారా వాళ్లకు ప్రత్యేకమైన శ్రద్ధ కల్పించాలని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

స్పీకర్ సర్. ఎవరు మాట్లాడినా ఫరవాలేదు కానీ గఫూర్‌గారు ఇలా మాట్లాడుతారని నేను ఎక్స్‌పెక్ట్ చేయలేదు. ఈ బిల్లు గత ఆరు నెలల నుంచీ వున్నది. గత సమావేశంలో చివరి దశలో మేము బిల్లును ఇంట్రడ్యూస్ చేసే సమయంలో గొడవ జరిగి చేయలేకపోయాము. మొన్న కూడా ప్రయత్నం చేశాము. ఇది మరల రెండు, మూడుసార్లు ఈ హౌస్‌లోనే అటెంప్ట్ చేశాము. ఇది క్రొత్తగా ఈ రోజు హడావిడిగా చేసేది కాదు. మొదటి నుంచీ కూడా మైనారిటీ కమ్యూనిటీస్‌కు న్యాయం చేయాలి. చట్టబద్ధంగా అధికారాలు యివ్వాలనే ప్రయత్నం చేస్తున్నాము తప్ప ఇది ఏదో ఇప్పటికి ఇప్పుడుగా ఏదో మారామని అనడం తప్పు. వాతావరణం ఏమి మారిందండీ? వారికి వారుగా మారినారని వారు అనుకుంటున్నారు తప్ప మేము మాత్రం అలా అనుకోవడం లేదు. వారికి ఏవో అనుమానాలు వున్నాయి. ఏదో మారిపోయినట్లు వున్నదని వారు అనుమానం పడుతున్నారు తప్ప మాకు మైనారిటీస్ మీద అప్పుడు ఎలా వున్నదో అదే విధంగా ఇంకా కొనసాగిస్తామని భవిష్యత్తులో పకడ్బందీగా సహాయం చేస్తాము తప్ప గంటకు ఒక విధంగా మారుతున్నట్లు వారు అనుమానపడి, అనవసరంగా వాళ్లే మారి మాకు దూరం అవుతున్నారు తప్ప మేము మాత్రం కాదని మనవి చేస్తున్నాను.

మేడం స్పీకర్, నేను ఉర్దూలో ప్రవేశపెట్టిన ఈ బిల్లును గూర్చి మాట్లాడిన వారిలో ఉర్దూలో మాట్లాడిన ఏకైక సభ్యురాలు సీతారావమ్మ గారు. ఆమె ఏదో విధంగా మైనారిటీల కోసం ప్రవేశపెట్టిన ఈ బిల్లు గూర్చి మాట్లాడటంలో ఆమె కరెక్టుగా రిప్రజెంట్ చేశారు. అదీ మా పార్టీకి చెందిన సభ్యురాలు మాట్లాడటం చాలా అభినందనీయం .

అధ్యక్షా, ఎంతోమంది గౌరవ శాసన సభ్యులు ఈ మైనారిటీస్ కమీషన్ బిల్లుపైన వారి యొక్క అభిప్రాయాలు తెలియజేశారు. చాలామంది ఈ బిల్లు యొక్క ఉద్దేశ్యాన్ని అర్థం చేసుకొని బలపరిచినందుకు నేను వారికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. గౌరవ సభ్యులు చాలా మంది ఈ బిల్లు ఉద్ధేశ్యం మంచిదే, దీనికి చట్ట బద్ధత ఇస్తున్నాము కాబట్టి చిత్తశుద్ధితో

అమలు చేయాలని చెప్పి సూచించారు. ప్రభుత్వం బిల్లు ప్రవేశపెట్టడమే కాకుండా, చట్టబద్ధత ఇవ్వడమే కాకుండా పూర్తిగా అమలుచేసి మైనారిటీస్ కోరిన విధంగా న్యాయం చేస్తుందని చెప్పి మీ ద్వారా తెలియచేస్తున్నాను. మేడమ్ గాడ్‌ఫ్రేగారు మాట్లాడుతూ ఛైర్మెన్ రొటేషన్ పద్ధతిలో పెట్టాలని క్రిష్టియన్ కమ్యూనిటీస్ నుంచి ఇద్దరు మెంబర్స్‌ను ఇవ్వాలని వారు కొన్ని సలహాలు ఇచ్చారు. అయితే అన్ని విషయాలు ఆలోచన చేసిన తరువాత ఆ రోజు ఉన్నటువంటి పరిస్థితులకు అనుగుణంగా శాసనసభ్యులు సూచించినట్లు మైనారిటీస్ యొక్క సమస్యలు తెలిసిన వ్యక్తిని, రెస్పెక్టిబిలిటీ ఉన్న వ్యక్తిని, చట్టాలు తెలిసిన వ్యక్తిని ఛైర్మెన్‌గా పెడితే బాగుంటుందని ఉద్దేశ్యంతోటే ఏ కమ్యూనిటీ అతను ఛైర్మెన్‌గా ఉండాలనే విషయాన్ని మేము తీసుకొనిరాలేదు. ఆ విషయం అర్థం చేసుకోవాలని నేను కోరుతున్నాను. వెంకటరెడ్డిగారు సెలక్టు కమిటికి పంపితే బాగుంటుందని కోరుతున్నారు. ఈ బిల్లులో స్పెసిఫిక్‌గా ఈ సమస్యలు ఉన్నాయి. ఈ సమస్యలు చర్చించవలసిన అవసరం ఉంది. ఈ సమస్య పైన స్పష్టత లేదు, లేకపోతే సలహాలు ఇవి ఉన్నాయి. ఈ విధంగా తీసుకొంటే బాగుంటుందని అంటే నేను సెలక్టు కమిటీకి పంపించడానికి ఏదైనా ఆలోచన చేసే మాట కాని స్పష్టంగా ఎవరూ కోరలేదు. ఇప్పటికే చాలా ఆలస్యం అయినది అని ప్రతి ఒక్కరూ కోరుతూ వున్నారు. ఈనాడు సెలక్టు కమిటీకి కాకుండా బిల్లు పాస్ చేసుకొంటే బాగుంటుందని దాని పైన స్పష్టంగా మీ ద్వారా వారికి తెలియచేసుకొంటున్నాను.

అధ్యక్షా, ప్రసాదుగారు దళిత క్రిష్టియన్ గురించి మెన్షన్ చేశారు. వారు ఇచ్చిన సూచనలు దృష్టిలో పెట్టుకోవడం జరుగుతుంది. గఫూర్‌గారు మాట్లాడుతూ ఇన్ని రోజులు ఛైర్మెన్‌ను ఎందుకు వేయలేదు ఆల్‌రెడీ ఆఫీసు ఉన్నది కదా అని అడిగారు. ఒక చట్టబద్ధత, ఒక విధానమైనటువంటి పవర్సు, ఫంక్షన్సు ఇవి అన్నీ వచ్చిన తరువాత ఒక మంచి వ్యక్తిని ఛైర్మెన్‌గా చేయాలనే ఉద్ధేశ్యంతో ప్రభుత్వం ఉన్నది అని చెప్పి తెలియజేస్తున్నాను. రాజకీయాలకు సంబంధం లేని అటువంటి వ్యక్తిని వేయమని చెప్పారు. ఆ సలహాను మేము తప్పకుండా దృష్టిలో పెట్టుకొంటాము. నేషనల్ మైనారిటీస్ కమీషన్ వారు ఇచ్చిన సలహాలు వారు మెన్షన్ చేశారు. అది కూడా ప్రభుత్వం కన్సిడరేషన్‌లో ఉన్నది. ఎన్.ఆర్.ఐ.ల నుంచి కొందరు డబ్బులు గురించి చెప్పారు ఇది కూడా కన్సిడరేషన్‌లో ఉన్నాయి. బాల్‌రెడ్డిగారు మాట్లాడుతూ కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు లడక్ నుంచి కటక్ వరకు అది అంతా కూడా సమగ్రంగా ఉండాలని కోరారు.

ఆ విధంగా ఉంటుందని చెప్పి ఆశిస్తున్నాను. మీరు మంచిగా ఉంటే అన్నీ బాగానే ఉంటాయని మేము ఆశిస్తున్నాము. మీరు ఇబ్బందులు మాత్రం పెట్టకుండా వుంటే సమగ్రంగా ఈ దేశంలో మైనారిటీస్ అన్ని మతాలవారు, అన్నీ కులాలవారు, అన్ని ప్రాంతాల వారు, అన్ని భాషలవారు, సంస్కృతుల వాళ్లు ఈ ప్రజానీకం అందరూ కూడా సహజీవనం కొనసాగించాలని చెప్పి కోరుతున్నాను. ఈ భారతదేశంలో అందరం కూడా కలిసి మెలసి

అన్నదమ్ములుగా ఉండాలని చెప్పి మేము కోరుకొంటున్నాము. మీరు కోరుకొన్నట్లయితే ఏ సమస్యలు ఉండవు. ఆ విధంగా మనందరం ప్రయత్నం చేద్దామని చెప్పి మీ ద్వారా తెలియచేసుకొంటున్నాను. ఇలాంటి చట్టబద్ధత మైనారిటీస్ సోదరులకు ఒక నమ్మకాన్ని, విశ్వాసాన్ని ఆచరణ యోగ్యమైనటువంటి పద్ధతిలో పెట్టాలనే ఉద్దేశ్యంతోటే ప్రవేశపెట్టామని చెప్పి తెలియజేసుకొంటున్నాను. అసదుద్దీన్ ఓవైసీగారు మాట్లాడుతూ మైనారిటీస్‌కు రిజర్వేషన్సు అన్నారు. వారు జి.ఓ.ఎం.ఎస్. గురించి మైనారిటీస్ ఎడ్యుకేషన్ పాలసీ గురించి స్పష్టంగా చెప్పారు. That is also under consideration of the Government. క్యాబినెట్ సబ్ కమిటీలో మెంబరుగా ఉన్నాను. చాలా ఎలాబరేట్‌గా డిస్కస్ చేశాము. అతి తొందర్లో క్యాబినెట్ కొద్ది రోజుల లోపల తప్పనిసరిగా దానికి స్పష్టమైనటువంటి జి.ఓ. ఇవ్వబోతున్నాము అని వారికి నేను తెలియచేసుకొంటున్నాను. రూలింగ్ పార్టీ మెంబర్సు కాకుండా అసలు ఆఫీసు ఎక్కడ వుంది, అడ్రస్ ఎక్కడ వుంది అని అడిగారు. సెక్రటేరియేట్‌లో హెచ్ బ్లాక్‌లో ఆఫీసు వుంది. ఛైర్మన్‌కు పవర్సు, ఫంక్షన్సు, వారికి మంచి ఆఫీసు ఏర్పాటు చేస్తాము. సర్వే నెంబర్సు మెన్షన్ చేశారు. I will go through them.

> **ఇలాంటి చట్టబద్ధత మైనారిటీస్ సోదరులకు ఒక నమ్మకాన్ని, విశ్వాసాన్ని ఆచరణ యోగ్యమైనటువంటి పద్ధతిలో పెట్టాలనే ఉద్దేశ్యంతోటే ప్రవేశపెట్టామని తెలియజేస్తున్నాను.**

సర్వే రిపోర్ట్‌లో ఏవైనా మంచి పాజిటివ్ సలహాలు వుంటే వాటిని కూడా పరిగణనలోకి తీసుకొంటామని మీకు తెలియచేస్తున్నాను. డాక్టర్ రెహమాన్‌గారు మాట్లాడుతూ ఒక మహిళా సభ్యురాలిని ఇవ్వాలని చెప్పారు. ఇప్పుడే ఒక అఫిషియల్ ఎమెండ్‌మెంటు కూడా మూవ్ చేశాము to see that there is a woman among the six members. ఈ సలహా కూడా మేము తీసుకొంటామని మీకు తెలియచేసుకొంటున్నాను. ఖలీల్ బాషా గారు సలహాలు ఇచ్చారు. అది కూడా మేము తీసుకోవడం జరుగుతుంది. విఠల్ రెడ్డిగారు 3 సంవత్సరాల నుంచి 5 సంవత్సరాలు చేస్తే బాగుంటుందని చెప్పారు. 3 సంవత్సరాలు ఉంటే ఫర్వాలేదు. మన అనుభవంలో మళ్లీ 3 సంవత్సరాలు Because it is a nominated post కనుక మూడు సంవత్సరాలు ఉంటే బాగుంటుందని ఉద్దేశ్యం. అందుకే టర్మ్ మూడు సంవత్సరాలే పెట్టామని మీకు తెలియచేసుకొంటున్నాను. కృష్ణయాదవ్‌గారు చాలా సజెషన్స్ ఇచ్చారు.

సీతారామమ్మగారు ఉర్దూలో, హిందీలో, తెలుగులో మాట్లాడారు. కమిషన్‌కు 10 మెంబర్స్‌ను ఇవ్వమని వారు కోరారు. ఆరుగురు మెంబర్స్, ఒక ఛైర్మెన్, ఒక వైస్ ఛైర్మెన్ మొత్తం కలిపితే 8 మంది అవుతారు. ఉమెన్ మెంబర్ కావాలన్నారు. అందుకొరకే అఫీషియల్ అమెండ్‌మెంట్ పెట్టడం జరిగింది. పెద్దలు రాజేశ్వరరావుగారు ఇక్కడి సంస్కృతి, జీవన

విధానం గురించి, మైనారిటీ సోదరులలో ఉన్న అభద్రతాభావాన్ని తొలగించటానికి చేయవలసిన ప్రయత్నాల గురించి చెప్పారు. నిజంగానే ఇది ఒక జీవనవిధానం. కాలానుగుణంగా ఒక్కొక్కరు ఒక్కొక్క సందర్భంలో వారి విశ్వాసాలకు మతం అనే రూపమిస్తే ఆ విశ్వాసాలనే నేడు మనం పాటిస్తున్నాము. వారి విశ్వాసాన్ని గుర్తించి వారి జీవన విధానాన్ని కొనసాగించేందుకు ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నాయి. మా ప్రభుత్వం వచ్చిన తరువాత మైనారిటీ సోదరులకు ఆర్థికంగా, సామాజికంగా భద్రత ఇచ్చే విధంగా ఈ చట్టాన్ని తీసుకు వస్తున్నాము. నేను మరొక్కసారి స్పీకర్‌గారిని కోరుతున్నాను.

గౌరవ శాసనసభ్యులు లింగ్విస్టిక్ మైనారిటీస్ అన్నారు. ఈ చట్టానికి సంబంధించినంతవరకు లింగ్విస్టిక్ మైనారిటీస్‌కు ఇది వర్తించదు. నేషనల్ మైనారిటీ కమీషన్‌వారు రికమెండ్ చేయాలి. దయచేసి ఈ బిల్‌ను చేయవలసిందిగా కోరుతున్నాను.

**15 మార్చి, 1999**

**అంశం: 1998, రిజిస్ట్రేషన్ ఆంధ్రప్రదేశ్ రెండవ సవరణ బిల్లు, (ఎల్.ఎ.బిల్లు 40/1998) రెవెన్యూమంత్రి (శ్రీ టి. దేవేందర్ గౌడ్) ప్రతిపాదన (కొనసాగింపు)**

అధ్యక్షా, ఆల్‌రెడీ బిల్లు మూవ్ చేయడం జరిగింది. ఈ రిజిస్ట్రేషన్ యాక్ట్‌కు అమెండ్‌మెంట్ తీసుకువస్తూ.. గత శాసనసభలో బిల్లు ఇంట్రడ్యూస్ చేయడం జరిగింది. అయితే, సమయాభావం మూలంగా గత శాసనసభలో ఈ చర్చ జరగలేదు. బిల్లు పాస్ చేయలేకపోయాము. దానిలో రీజన్స్ ఇష్యూ చేశామని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఇది చాలా చిన్న బిల్లు. ఇందులో ప్రధానంగా రాష్ట్ర వ్యాప్తంగా రిజిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్‌లో ఈ కంప్యూటరైజషన్ ప్రవేశపెట్టిన తరువాత ఆ కంప్యూటర్స్‌ను ఉపయోగించుకొని రిజిస్ట్రేషన్ యాక్టివిటీని చేసుకోవాలనేది ఉద్దేశం. అయితే, ఒరిజినల్‌గా ఈ రిజిస్ట్రేషన్ యాక్ట్‌లో కంప్యూటర్స్ వాడకం అనేది లేదు గనుక ఈనాడు కంప్యూటరైజేషన్‌లో స్కానర్స్ లాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు ఇందులో వాడుకోవడానికి ప్రొవిజన్ పెట్టడం జరుగుతూ ఉన్నది. అందుకని ఈ అమెండ్‌మెంట్ తీసుకువచ్చాము. ఇది చిన్న బిల్లు. ఏవైనా సజెషన్స్ ఉంటే వాటిని నేను కోరుతున్నాను.

అధ్యక్షా, ఈ కంప్యూటరైజేషను పైన బిల్లుకు సంబంధించినంత వరకూ గౌరవ శాసనసభ్యులందరూ సమర్థించినందుకు నా ధన్యవాదాలు. అయితే రిజిస్ట్రేషను యాక్టుకు సంబంధించి కొన్ని సూచనలు యిచ్చారు. రిజిస్ట్రేషను యాక్టులో లొసుగులు ఉన్నాయని,

వాటిని సరిదిద్దాల్సిన అవసరం ఉందని సభ్యులు చెప్పారు. గౌరవనీయులు ఆంజనేయులు గారు చెబుతూ ఫోటో ఇంట్రడ్యూస్ చేస్తే, ఫైనాన్షియల్ ఇనిస్టిట్యూషన్స్ విషయంలో గాని, డాక్యుమెంట్సు విషయంలో గాని బాగుంటుందని వారు చెప్పారు. అదే విధంగా రిజిస్ట్రేషను యాక్టు కంప్యూటరైజేషను గురించి చెబుతూ సమగ్రమైన చట్టం ఉండాలని వారన్నారు. కంప్యూటరైజేషన్ ఆల్‌రెడీ ఇంట్రడ్యూస్ చేశాము. దానికి చట్ట బద్ధత అవసరం ఉంది. త్వరగా ఈ ఎమెండ్‌మెంటు తీసుకురావలసిన అవసరం ఉంది. ఇంకా ఈ చట్టంలో సవరణలు అవసరమని చెబుతున్నారు. గౌరవసభ్యులు వారి సూచనలు చేస్తే తీసుకురావలసిన అవసరాన్ని బట్టి చెయ్యడం జరుగుతుంది. 1908 యాక్టులో కాంకరెన్సు లిస్టులో ఉంది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా పర్మిషనుతో, చట్టంలో మీతో ఇంటర్‌యాక్ట్ అవుతాయి. చాలా ఛేంజెస్ యిప్పటికే తెచ్చాము. ఇంకా తేవాల్సిన అవసరం ఉంటే చెప్పండి.

గవర్నమెంటు ల్యాండ్సు గురించి ప్రస్తావించారు. గత శాసన సభలోనే ఈ గవర్నమెంటు ల్యాండ్సుకు సంబంధించినంత వరకూ బ్యాన్ చేసుకుంటూ కాంపిటేటివ్ అథారిటీ కలెక్టరు నోటిఫై చేసి, పర్టిక్యులర్ ల్యాండు రిజిస్ట్రేషను చేయకూడదని అంటే చేయకుండా ఉండటానికి చట్టం తెచ్చాము. గతంలో ఆ పరిస్థితి ఉండేది. ఇష్టం వచ్చినట్లు ఏ ల్యాండు నైనా, ప్రాపర్టీనైనా రిజిస్ట్రేషను చేసుకునే అవకాశం అప్పుడుండేది. ఈనాడు ఆ పరిస్థితి లేదు. కంప్యూటర్‌లో రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌లో ఎమ్మార్వో, సబ్ రిజిస్ట్రారు ఆఫీసులకు పంపించామని చెప్పాము. గవర్నమెంటు ల్యాండ్స్ సర్వే నెంబర్లతో సహా ప్రొటెక్టు చేయాల్సినవి, యింకా ఏవైనా వివరాలతో సహా పంపితే కంప్యూటర్‌లో పెట్టిస్తాము. గవర్నమెంటు ల్యాండు రిజిస్టరు చేయాలని ఎవరైనా వెళితే ఆటోమేటిక్‌గా కంప్యూటరు గవర్నమెంటు ల్యాండు అని చెప్పి నెగేట్ చేస్తుంది. రిజిస్ట్రేషను రెఫ్యూజ్ చేస్తుంది. ఈ డిపార్టుమెంటుకు సంబంధించినంతవరకూ ఇది చాలా విప్లవాత్మకమైన మార్పు.

నరసింహారెడ్డిగారు మార్కెట్ వాల్యూ గురించి, ఈనాడు కంప్యూటరైజేషన్ తర్వాత ఈ డిపార్టుమెంట్‌లో కొన్ని ప్రాబ్లెమ్స్ ఉన్నాయని, వివిధ రకాల కంప్లయింట్సు వస్తున్నాయని అంటున్నారు. రిజిస్ట్రేషను చేసేటప్పుడు వాల్యుయేషను ఎవరూ నోటిఫై చేయాల్సిన అవసరం లేదని మేము రిమూవ్ చేశాము కనుక దానికి ఆఫ్టర్ రిజిస్ట్రేషన్ అవసరమైతే ఇతర అధికారులతో వెరిఫై చేయించడం జరుగుతుంది. ఇందువల్ల కరప్షను ప్రాబ్లెం పూర్తిగా తొలుగుతుంది. చాలావరకు రెడ్యూస్ చేసిన వాళ్లం అవుతాము. వాల్యుయేషనులో ప్రాబ్లం వస్తే ప్రొవిజన్సు ఉన్నాయి, అప్పీల్సు ఉన్నాయి. జిల్లాస్థాయిలో సరిదిద్దుకోవచ్చును. కొన్ని కంప్యూటర్సు పనిచేయడం లేదని చెప్పారు. 13 సబ్ రిజిస్ట్రారు ఆఫీసుల్లో ఇవి పనిచేయడం లేదు. 214 కంప్యూటర్సులో 201పని చేస్తున్నాయి. 13 మాత్రమే పనిచేయడం లేదు. నిజంగా మనం ఈ డెవలప్‌మెంట్‌కి గర్వపడాలి. ఈనాడు 214 ఆఫీసుల్లో కొత్తగా పెద్ద ఎత్తున వీటిని ప్రవేశపెట్టాము. ఒక్క 13 మాత్రమే రెగ్యులర్ మెకానికల్ ప్రాబ్లమ్స్ వల్ల

పనిచేయకపోవచ్చు. మిగతావి పని చేస్తున్నాయి. వీటి గురించి ఇమ్మీడియెట్‌గా చర్య తీసుకోమని చెబుతున్నాను. మా నోటీసులోకి రాగానే సరి చేయడం జరుగుతోందని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

అదే విధంగా ఎ.పి. వ్యాన్ గురించి మాట్లాడారు. దీనిపై గౌరవ ముఖ్యమంత్రి గారు మాట్లాడడం జరిగింది. దానిని తిరిగి రిపీట్ చేయాల్సిన అవసరం లేదని తెలియజేస్తున్నాను. ఇవన్నీ రిజిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ సిబ్బందే చేస్తున్నారు. బయటినుంచి తీసుకొని రావడంలేదు. వారికే చక్కటి ట్రైనింగ్ ఇచ్చి వారితోనే సక్సెస్‌ఫుల్‌గా దీనిని నిర్వహిస్తున్నామని మీద్వారా తెలియజేస్తున్నాను. డాక్యుమెంట్స్ ప్రెజెంటేషన్‌కు ఒక సిస్టం పెట్టాలని కొందరు గౌరవ సభ్యులు సూచన చేశారు. దానికి కావలసిన ఏర్పాట్లు కంప్యూటరైజ్ చేస్తున్నాము. కనుక ఇబ్బంది ఉండదు. అయితే ఇందులో సభ్యులు, ఇంకా ఇతరులు చేసే సూచనలను పరిగణనలోకి తీసుకొంటాము. పాస్ పుస్తకాలు ఆటోమేటిక్‌గా ఇవ్వాలని కోరుతున్నారు. రెవెన్యూ డిపార్ట్‌మెంటులో రిజిస్టర్ అయిన దానిని కంప్యూటరైజ్ చేయడం వలన ఎం.ఆర్.వో. ఆఫీసుకు ఆటోమేటిక్‌గా ఆ సమాచారం వెళుతుంది. రిజిస్ట్రేషన్ కూడా ఎటువంటి ఇబ్బంది లేకుండా చాలా ఫాస్ట్‌గా జరగడానికి అవకాశం ఉంటుంది.

**రెవెన్యూ డిపార్ట్‌మెంటులో రిజిస్టర్ అయిన దానిని కంప్యూటరైజ్ చేయడం వలన ఎం.ఆర్.వో. ఆఫీసుకు ఆటోమేటిక్‌గా ఆ సమాచారం వెళుతుంది.**

విజయరామారావుగారు, రంగారెడ్డి గారు గవర్నమెంట్ ల్యాండ్ గురించి చెప్పారు. దీనిపై కేర్ తీసుకోవడం జరుగుతుంది. శోభనాద్రి చౌదరిగారు బిల్డింగులు సరిగా లేవని ఏదయితే చెబుతున్నారో నేను వారితో ఏకీభవిస్తున్నాను. పక్కా బిల్డింగులు చాలామటుకు లేవు. చాలా పాత బిల్డింగులు వున్నాయి. పక్కా బిల్డింగులు కట్టాలనే ప్రతిపాదన పరిశీలనలో వుంది. జిల్లా స్థాయిలో పక్కా బిల్డింగులు కడతామని తెలియజేస్తున్నాను. ఇంతవరకు ఈ కార్డ్ ప్రాజెక్టు ద్వారా రాష్ట్రంలో 50 వేల రిజిస్ట్రేషన్లు సక్సెస్‌ఫుల్‌గా జరిగాయి. మార్కెట్ వ్యాల్యూ ప్రకారం 26 వేల 12 వందల రెవెన్యూ స్టాంపులను ఈ కంప్యూటరైజేషన్ ద్వారా అమ్మామని తెలియజేస్తూ, ఈ కార్యక్రమం విజయవంతంగా జరుగుతుంది. కాబట్టి మీ సలహాలు ఏమయినా ఉంటే తెలియజేయవలసిందిగా కోరుతూ, ఈ బిల్లును పాస్ చేయాలని కోరుతున్నాను.

మధ్య దళారీల ప్రమేయం లేకుండా ఈ మెయిన్‌టెనెన్స్ సక్రమంగా వుండేలా చూడాలని నరసింహారెడ్డిగారు చెప్పారు. తప్పకుండా ఈ విషయంలో కేర్ తీసుకోవడం జరుగుతుంది.

గౌరవనీయులు సుబ్బరాజుగారు మాట్లాడుతూ ఇ.సి. ఇవ్వడం లేదని అన్నారు. అది కొంతవరకు వాస్తవం. రిజిస్ట్రేషన్ ఆఫీసులు ఇ.సి. ఇవ్వాలంటే మొత్తం 13 సంవత్సరాల క్రితం నుండి వారి ఆస్తులను కంప్యూటరైజ్ చేయాలి. స్టాంపు షార్టేజి గురించి మాట్లాడారు. మాకు ఈ విషయంలో ఇప్పటివరకు ఎటువంటి కంప్లయింట్ లేదు. షార్టేజి వుంటే రెక్టిఫై చేస్తాము. ఫర్నిచర్ గురించి అడిగారు. కంప్యూటర్స్‌తో సహా ఫర్నిచర్ కూడా ఇచ్చాము. చాలా వరకు ఉన్నాయి. కంప్యూటర్స్ ఎక్కడయితే ఇచ్చామో అక్కడ ఫర్నిచర్ ఇచ్చామని తెలియజేస్తున్నాను. రాజగోపాల్‌గారు మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ చేసిన తరువాత డాక్యుమెంట్స్ కాపీ ఇవ్వాలని కోరారు. కంప్యూటరైజ్ చేయగానే వాటిని ఎంట్రీ చేస్తున్నాము. ఆ కాపీ ఒకటి సబ్ రిజిస్ట్రార్ దగ్గర, జిల్లా రిజిస్ట్రార్ దగ్గర వుంటుంది కాబట్టి అటువంటి ఇబ్బంది లేదు. పాస్ పుస్తకాల గురించి అడిగారు. మేము రిజిస్ట్రేషన్ చేయగానే అప్ టుడేట్ చేస్తున్నాము. భద్రయ్యగారు స్పాట్ ఇన్‌స్పెక్షన్ చేస్తే మరికొంత ఆదాయం రావడానికి అవకాశం ఉందని అన్నారు. ఈ అవకాశం ఉంది.

పర్సనల్ ఇన్‌స్పెక్షన్ మూలంగా కొంత కరప్షన్ చార్జెస్ వస్తున్నాయి. వాటిని తగ్గించడానికి రిజిస్ట్రేషన్ అయిన తరువాత ఇతర అధికారులతో వెరిఫై చేయించుతున్నాము. ఈ విధంగా గత నెల నుండి చేస్తున్నాము. దీనివలన ఎటువంటి ఇబ్బంది రాలేదు. కేర్ తీసుకొంటున్నాము. ఎప్పటికప్పుడు వాచ్ చేస్తున్నాము. ఇటువంటివి వస్తే వాటిని అధిగమించడానికి రెమిడీ చర్యలు తీసుకొంటామని తెలియజేస్తున్నాను.

ఆల్‌రెడీ రిజిస్ట్రేషన్ అయిపోయిన వాటికి ఏమీ చేయలేము కాని ఫర్దర్‌గా అటువంటి రిజిస్ట్రేషన్ కాకుండా ఏర్పాటు చేసామని ఇంతకు ముందే నేను చెప్పాను.

## NEW CLAUSE 8

Sir, I beg to move:

That after Clause 7, the following New Clause 8 shall be added:

Repeal of the 8. The Registration (Andhra Pradesh

Ordinance 10 Amendment) Ordinance, 1998 is herby

of 1998. repealed.

## CLAUSE1

Sir, I beg to move:

That for sub- clause (1) of Clause 1 substitute the following:

This Act may be called the Registration (Andhra Pradesh Amendment) Act, 1999.

Sir, I beg to move:

That for sub-clause (3) of Clause 1 substitute the following:

It shall be deemed to have come in to force with effect from the 31st Desember, 1998.

అధ్యక్షా, వారు అడిగిన ప్రశ్న రెవెన్యూ శాఖలో అధికారుల వికేంద్రీకరణ ద్వారా కలెక్టర్ల పని భారాన్ని తగ్గించాలని నిర్ణయించిన మాట వాస్తవమేనా అని అడిగారు. దానికి సమాధానంగా అవునండి అన్నాను. దానికి తగినట్లు ఆర్డర్లు జారీ చేశాము. క్యాబినెట్ సబ్ కమిటీ ఈ విషయమై చర్చించండి. ఆఫీసర్ల రికమండేషన్స్ పరిశీలించాము.రెవెన్యూ శాఖలో సి.ఎల్.ఆర్ స్థాయి నుండి క్రింది స్థాయివరకు అన్ని బ్రాంచ్‌లలో మేము తగ్గించుకొంటూ వచ్చాముఈ పవర్స్ డెలిగేట్ చేశాము. దానికి తగినట్లు ఆర్డర్లు జారీ చేయడం జరిగింది. నాన్ క్యాడర్ జాయింట్ కలెక్టరు కావాలని అన్నారు. ఇప్పుడున్న జాయింట్ కలెక్టర్లని అడీషనల్ కలెక్టర్లుగా చేయమడని అన్నారు. అది ప్రభుత్వ ఆలోచనలో ఉంది. దీనిపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు. నిర్ణయం తీసుకొంటే ఏ విధమైన పవర్స్ ఇవ్వాలి. ఫంక్షన్స్ ఏమిటనే ఆలోచన పరిశీలిస్తున్నాము. ప్రస్తుతం ఎటువంటి నిర్ణయాలు తీసుకోవడం లేదని తెలియజేస్తున్నాను.

**25 మార్చి, 1999**

### అంశం: ప్రభుత్వ బిల్లులు: 1999 ఆంధ్రప్రదేశ్ భూమి శిస్తు కోడ్ బిల్లు (ఎల్.ఎ. బిల్లు 1/1999) రెవెన్యూమంత్రి (శ్రీ టి. దేవేందర్ గౌడ్) ప్రతిపాదన

అధ్యక్షా, ఇది ఒక హిస్టారికల్ బిల్. రెవెన్యూ చట్టాలను 1802 నుంచి అనేక సందర్భాలలో కాలానుగుణంగా ఆనాటి అవసరాలకు తగినట్లుగా అనేక చట్టాలను చేసిన గౌరవ సభ్యులందరికీ తెలుసు. ఆ చట్టాలలో ఈనాటికి కొన్ని అమలులో వున్నాయి. కొన్ని అసలు అమలుకు నోచుకోలేదు. కొన్ని ఒక ప్రత్యేకమైన పర్పస్ కోసం చేయగా, అది

నెరవేరిపోయిన తరువాత కూడా, ఇప్పటికీ ఇంకా కొనసాగుతున్నాయి. కనుక వాటిని అన్నిటినీ క్రోడీకరించి ఈనాడు ఈ కోడ్‌ను తయారు చేయడం జరిగిందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. అయితే ఇన్ని చట్టాలు ఉన్న కారణంగా, వాటి ప్రాధాన్యత దృష్ట్యా అక్టోబరు, 1997లో ఒక కమిటీని వేసాము. శ్రీ సుబ్రహ్మణ్యంగారు ఛైర్మెన్‌గా రిటైర్డ్ జిల్లా జడ్జ్, శ్రీ వెంకట్రావు గారిని, రిటైర్డ్ ప్రిన్సిపల్ సెక్రటరీ హోదా గల అధికారిని ఒకరిని ఆ కమిటీలో వేసి ఈ చట్టాలన్నిటినీ కూడా పరిశీలించవలసిందిగా వారికి చెప్పడం జరిగింది.

కాలం చెల్లిన చట్టాలను తొలగించవలసిందిగానూ, ఉన్న చట్టాలను సరళీకరించాలని తెలంగాణ, ఆంధ్ర ప్రాంతాలలో రెండు రకాలైన చట్టాలు వున్నాయి కాబట్టి చాలావరకు వాటిని క్రోడీకరించి యూనిఫాం చట్టాలను తీసుకురావాలని, మాన్యువల్స్‌ను అప్‌డేట్ చేయాలని, కలెక్టర్ల నుంచి వి.ఎ.ఒ.ల వరకూ వారి డ్యూటీలను మాన్యువల్స్‌లో క్లియర్‌కట్‌గా మెన్షన్ చెసే విధంగా తయారు చేయాలని వారికి టరమ్స్ ఆఫ్ రిఫరెన్స్‌లో ఇచ్చాము. ఆ విధంగా వారు చాలామందితో ఒక కమిటీని ఏర్పాటు చేసిన తరువాత, అనుభవజ్ఞులైన వారితో, వారు మాట్లాడటం, ల్యాండ్ గ్రాబింగ్ కోర్టు ఛైర్మెన్‌గారితో కాని, వివిధ డిపార్ట్‌మెంట్ల యొక్క అధికారులతో కాని, అనేక విధాలైన సంస్థలతో కాని మాట్లాడిన తరువాత దీనికి ఒక స్వరూపాన్ని తీసుకువచ్చారు.

అధ్యక్షా, ఈనాడు రాష్ట్రంలో మొత్తం రెవెన్యూ చట్టాలు 210 ఉండగా, అందులో ప్రధాన చట్టాలు 94. వాటికి రకరకాలైన అమెండ్‌మెంట్స్‌ను కాలానుగుణంగా చేస్తే, అవి 210కి మారాయి. వీటికి మొత్తం టైమ్ టు టైమ్ అమెండ్‌మెంట్స్ కాగా 116 చట్టాలు మాత్రమే ఈనాటి అవసరాలకు తగినట్లుగా వున్నాయని, వాటిని మొత్తం 4 క్యాటగిరీలుగా తయారు చేసామని గౌరవ సభ్యులకు మీ ద్వారా తెలియజేస్తున్నాను.

మొదటి కేటగిరి క్రింద ఒక ప్రత్యేకమైన ధ్యేయం కోసం తయారు చేసారు. అలాంటి ధ్యేయం కంప్లీట్ అయిపోయిన తరువాత ఆ చట్టం యొక్క అవసరం ఈనాడు లేకుండా వుంది. అటువంటి చట్టాలు 90 ఉన్నట్లుగా గుర్తించారు. అదే విధంగా మనకు ఉన్న కాలం చెల్లిపోయిన చట్టాలు 90 వుండగా వాటిని రద్దు చేసే సందర్భంలో ఆ చట్ట ప్రకారం న్యాయస్థానాలలో ఇప్పటికీ కేసులు వున్నట్లయితే, ఆ చట్ట ప్రకారం ఎవరికైనా హక్కులు సంక్రమించవలసి వుంటే, ఆ చట్టప్రకారం వారికి ప్రొటెక్షన్ ఇచ్చాము.

రెండవ క్యాటగిరీ క్రింద 5 చట్టాలున్నాయి. వాటికి మాల్ఫరైజేషన్ అని చెప్పి, అవి ఏనాడూ అమలుకు నోచుకోలేదు. అయితే ఇతర చట్టాలతో వీటిలోని ప్రొవిజన్స్ కారణంగా మనకు ఇవి అవసరం లేదని వాటిని తొలగించడం జరిగింది. ఇందులో జనన మరణాలకు సంబంధించిన చట్టాలున్నాయి. అవి కేంద్రంలో కూడా తీసుకొచ్చారు. కనుక రాష్ట్రంలో వాటి అవసరం లేదని గ్రహించి వాటిని తొలగించడం జరిగింది. అలాగే తెలంగాణ టెనన్సీ, ఆంధ్ర

టెనన్సీ యాక్ట్‌కు సంబంధించిన వాటిలో ఎలాంటి మార్పు తీసుకురాలేదు. ఇప్పుడు ఏ విధంగా వున్నాయో, వాటిని ఆ విధంగానే వుంచడం జరిగింది. ఫార్మర్స్ మేనేజ్‌మెంట్ ఆఫ్ తీసుకురాకుండా వాటిని అవుట్‌సైడ్ కోడ్‌గా పెట్టడం జరిగింది. ఈ విధంగా మనం వాటినన్నిటినీ క్లాసిఫై చేసిన తరువాత డ్రాఫ్ట్ కోడ్‌లో 17 పార్టులు, 48 చాప్టర్లు, 260 క్లాజుల క్రింద రెవెన్యూ కోడ్‌ను తయారు చేయడం జరిగింది.

దీంట్లో ముఖ్యంగా మొదటి పార్ట్‌కి వచ్చేసరికి టైటిల్ డెఫినెషన్, కమెన్స్‌మెంట్ గురించి వివరించడం జరిగింది. పార్ట్ 2కి వచ్చేసరికి జియోగ్రాఫికల్ డివిజన్స్ ఏ విధంగా ఉన్నాయి? పరిపాలనా విధానం, డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేషన్ గురించి చెప్పడం జరిగింది. పార్ట్ 4లో భూములు సర్వే మరియు వాటి సరిహద్దుల నిర్ధారణ గురించి వివరిస్తూ కొన్ని మార్పులు తీసుకురావడం జరిగింది. ప్రస్తుతం ఉన్న చట్టాల్లో ఈనాడు ఎటువంటి నోటీసులు లేకుండా సర్వేకి అడ్వాన్స్‌గా నోటీసులు పార్టీలకిచ్చినట్లయితే భవిష్యత్తులో కాంప్లికేషన్స్ లేకుండా అనుభవాలను దృష్టిలో పెట్టుకొని దీనిని తేవడం జరిగింది. సాగునీరు డ్రైనేజీ, వాటర్ దీనిపైన పార్ట్ 5లో, డిస్కస్ చేయడం జరిగింది. తెలంగాణా ఇరిగేషన్ యాక్ట్ 1350లో వీటి గురించి చెప్పడం జరిగింది. ఆంధ్రా ఏరియాల్లో బోర్డు స్టాండింగ్ ఆర్డర్స్ (బిఎస్‌ఓ) తప్ప వేరే చట్టం లేదు. దీనిని యూనిఫాంగా తీసుకోవడం జరిగింది. ఆ విధంగా ప్రభుత్వం వీటిపైన పూర్తి హక్కు కలగజేస్తూ చట్టంలో పొందుపరచామని తెలియజేస్తున్నాను. పార్టీ 6లో ప్రభుత్వ రంగ సంస్థలకు, ఇతర శాఖలకు తప్పనిసరిగా సహకరించాలని దీంట్లో పెట్టాము.

ఎవరైనా ఏదైనా ల్యాండ్ గ్రాబింగ్ చేసుకొంటే కరెంటు, నీటి కనెక్షన్స్ ఇస్తున్నారు అన్ని ఇళ్లు కట్టుకొన్న తరువాత మేము తొలగింపచేసి పరిస్థితులు ఏర్పడుతున్నాయని చాలా మంది చెప్పారు. ఆ పరిస్థితులు కలుగకుండా రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌తో అన్ని డిపార్ట్‌మెంట్స్ సహకరించాలి. ల్యాండ్ గ్రాబింగ్ చేస్తే ఎలక్ట్రిసిటీ వాటర్ కనెక్షన్స్ ఇవ్వకుండా చూస్తే పకడ్బందీగా ల్యాండ్ గ్రాబింగ్‌ని అరికట్టడానికి వీలుంటుందని ఆ ప్రొవిజన్స్ ఇందులో పెట్టడం జరిగింది. ఇంకా కఠినమైన సెక్షన్స్ ఇందులో పెట్టాము. భూ ఆక్రమణ దారులపై చర్యలు తీసుకోవడమే కాకుండా వారికి సహకరించిన వారిపై కూడా చర్యలు తీసుకొనే విధంగా ఇందులో చేయడం జరిగిందని తెలియజేస్తున్నాను. దీనివల్ల ల్యాండ్ గ్రాబింగ్ సమస్య చాలా వరకు తొలగుతుంది. ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా ఆంధ్రా ఏరియాలో బిఎస్‌ఓల భూములు చేర్చారు తెలంగాణాలో అసెస్‌మెంట్ అలియనేషన్ చట్టాలు ఉన్నాయి. ఆంధ్రాలో బి.ఎస్.ఓ. ఉన్నాయే తప్ప ఎప్పటికప్పుడు జి.ఓ.లు ఇస్తున్నాము. అదే విధంగా జరుగుతోంది. మొదటి సారిగా చట్టంలోకి తెస్తున్నామని తెలియజేస్తున్నాను. ఎవరైతే ఎలిజిబుల్‌గా ఉంటారో అవన్నీ స్టాండింగ్ క్రోడీకరించి ఎలిజిబిలిటి నిర్ధారణ చేసి చట్టంలో చెప్పడం జరిగిందని తెలియజేస్తున్నాను. పార్ట్ 9లో ఆర్.ఓ.ఆర్ పైన పాస్ బుక్స్ పైనా చెప్పాము. ప్రధానమైన మార్పులు చేయకుండా రికార్డులు మెయిన్‌టెనెన్స్ చేసేట్లు యాక్ట్‌లో

పెట్టాము. పార్ట్ 10లో సంయుక్త పట్టాలను విడదీయుట గురించి ఉంది. దీంట్లో ఏమీ మార్పులు తీసుకురాలేదు. పార్ట్ 11లో భూకమతాల ఏకీకరణ విభజనకి సంబంధించి ఉంది. దీంట్లో పెద్ద మార్పులు ఏమీ చేయలేదు. పార్ట్ 12లో భూమిశిస్తు నిర్ధారణ విధింపు మరియు వసూలు గురించి చెప్పడం జరిగింది.

తెలంగాణాలో ల్యాండ్ రెవెన్యూ యాక్ట్ 1970 ప్రకారంగా, ఆంధ్రాలో బి.ఎస్.ఓ. ప్రకారంగా భూమిశిస్తు అక్కడక్కడా ఛేంజెస్ తీసుకువచ్చాము. యూనిఫాంగా వాటిని తీసుకురావడం జరిగింది. పార్ట్ 13లో అగ్రికల్చర్ ల్యాండ్ యాక్ట్ తీసుకువచ్చాము. దీంట్లో ఎటువంటి మార్పులు తీసుకురాలేదు. ల్యాండ్ సీలింగ్ యాక్ట్ ఎట్లా ఉందో అట్లాగే చేశాము. పార్ట్ 14లో వ్యవసాయ కార్మికులు, గ్రామీణ చేతిపనివారలు సన్నకారు రైతులు ఆర్థిక సహాయం దాని ఋణాలపై డిక్లరేషన్ ఉన్నాయి. వాటినీ యధాతధంగా కొనసాగించాము. పార్ట్ 15లో వారసులు లేని మరియు హక్కుదారులు లేని ఆస్తి గురించి డిస్కస్ చేశాము. మార్పులు చేయలేదు. పార్ట్ 16లో పన్నుల వసూలు గురించి చెప్పడం జరిగింది. పార్ట్ 17లో అప్పీళ్లు మరియు పునరీక్షణ గురించి చర్చించాము. 17 పార్ట్‌ల క్రింద పెట్టడం జరిగిందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. దీని విషయంపై సమగ్ర విచారణ చేసి చాలా సంప్రదింపులు చేసి అపోజిషన్ లీడర్స్ అందరితో కూడా చర్చించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ పెద్దలు మాత్రం ఇతర కారణాలవల్ల సమావేశాలకు రాలేదు.

**తెలంగాణాలో ల్యాండ్ రెవెన్యూ యాక్ట్ 1970 ప్రకారంగా, ఆంధ్రాలో బి.ఎస్.ఓ. ప్రకారంగా భూమిశిస్తు అక్కడక్కడా ఛేంజెస్ తీసుకువచ్చాము. యూనిఫాంగా వాటిని తీసుకువచ్చాం.**

మిగతా అన్ని పార్టీల వారు వచ్చారు. వారు సూచనలు చేశారు. ఆ ప్రకారంగానే రెవెన్యూ కోడ్ తయారు చేశామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. భూమికి సంబంధించిన అనేక చట్టాలు దేశంలో ఉన్నాయని, దీనివల్ల కాంప్లికేషన్స్ ఎక్కువ అవుతున్నాయని ఆ కమీషన్ 1961లో చెప్పింది. రాష్ట్ర ప్రభుత్వాలు క్రోడీకరణ చేసుకొన్నట్లయితే, ఒక చట్టం క్రింద కోడ్‌పై చేస్తూ.. ప్రజలకు, అధికారులకు ఇబ్బందులు లేకుండా సరళతరం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపైన ఉందని కూడా చెప్పింది. 1966లో రాష్ట్రంలో దీని విషయమై ప్రయత్నం చేశారు. ఇంట్రడ్యూస్ చేసి సెలక్ట్ కమిటీకి రెఫర్ చేశారు. ఆ తరువాత ఏమైందో తెలియదు. అది ఇంతవరకు కనిపించకుండా పోయింది. ఈనాడు ఒకటిన్నర సంవత్సరం మేము కూర్చొని 20, 30 సమావేశాలు నిర్వహించుకొని, వివిధ శాఖల అధిపతుల సూచనలు స్వీకరించి చేశాము. గౌరవ ముఖ్యమంత్రిగారి ఆధ్వర్యంలో కూడా చర్చించడం జరిగింది. అపోజిషన్ లీడర్స్‌తో కూడా చర్చించాము. భూ వివాదాలకు సంబంధించి చక్కని చట్టం ఉన్నట్లయితే పేద ప్రజానీకానికీ, సామాన్య

ప్రజానీకానికి అర్ధమయ్యేవిధంగా చక్కని చట్టం ఈనాడు ప్రవేశ పెడుతున్నామని తెలియజేస్తున్నాను. ఏవేని సలహాలు, సూచనలు సభ్యులు ఇచ్చి చారిత్రాత్మకమైన చట్టముగా దీనికి ఆమోద ముద్ర వేయాలని కోరుతున్నాను.

అధ్యక్షా, గౌరవ శాసన సభ్యులు పెద్దలు అనుభవజ్ఞులు చాలామంది ఈ చట్టం గురించి మాట్లాడారు. వారి అమూల్యమైన అభిప్రాయాలు తెలియజేసారు. ఆ మాట్లాడిన పెద్దలందరికి చాలా స్పష్టంగా, ఈ సభ దృష్టికి కూడా తెస్తున్నాను. ఈ రోజు ఈ చట్టం మూలంగా రాష్ట్రంలో చాలా పెద్ద పరిణామాలు రాబోతున్నాయి అనడంలేదు. అప్పుడు అడ్మినిస్ట్రేటివ్ రిఫామ్స్ సబ్ కమిటీ అన్ని విషయాలు చర్చిస్తున్న సందర్భంలో గౌరవ ముఖ్యమంత్రిగారు, వారితో పాటు నేను కూడా ఈ సబ్ కమిటీలో ఈ రిఫామ్స్ చేసి ప్రజలకు వెసులుబాటు చూడాలని.. ఏమయినా ఈ సమస్య పరిష్కారం చేస్తే బాగుంటుందని ఆలోచించినపుడు ప్రభుత్వంలో అతి కీలకమైన రెవెన్యూశాఖకు సంబంధించిన అధికార వికేంద్రీకరణ జరుగుతున్న సందర్భంలో చట్టాల మ్యాన్యుయల్స్ గురించి ఆలోచన చేసినపుడు నేను ఒక విషయం సభ దృష్టికి తేక తప్పదు.

చట్టాలు ఎన్ని వున్నాయని అడిగినపుడు ఏ అధికారీ సరిగా చెప్పలేకపోయారు. నాకు ఎంత ఆశ్చర్యం కలిగిందంటే ఎన్ని చట్టాలు మనం అడ్మినిస్ట్రేట్ చేస్తున్నాము అన్నప్పుడు కరెక్టు నంబరు చెప్పలేని పరిస్థితి. అసలు ఎన్ని వున్నాయి? ఎన్ని అమలులో వున్నాయి? అంటే ఆ నంబరు పెరుగుతూ 210కి వచ్చింది. ఆ విధమైన వ్యవస్థను మనం చూశాము. 1802 సంవత్సరం నుండి వున్న ఈ చట్టాలను చదవడం మొదలుపెడితే ఒక చట్టం ఒక రకంగా, ఒక చట్టం మరొకరకంగా ఉండడం వలన మనం సృష్టించుకొన్న ఈ చిక్కులు వలన సామాన్య ప్రజానీకం చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఎన్ని చట్టాలు వారికి పనికి వస్తాయో, ఎన్ని చట్టాలు అనవసరమో లిటిగేషన్‌కు పనికి వస్తాయో చూచి వీటిని ఎందుకు తీసివేయకూడదు. అని ఎక్సర్‌సైజ్ మొదలు రెండు సంవత్సరాలు దాటింది. ఇవి తొలగించడం మొదలుపెడితే మనం దీనిని జాగ్రత్తగా చూడవలసిన అవసరం ఉందని సబ్ కమిటి ఏర్పాటుచేసి సీనియర్ మోస్ట్ అనుభవం వున్న వ్యక్తులను దీనికి ఇన్‌చార్జిగా వేసే ఆలోచనతో రాజాజీ గారికి బాధ్యతలు అప్పగించామని తెలియజేస్తున్నాను.

వారితో ఎప్పటికప్పుడు ఇంటరాక్ట్ అవుతూ, గతంలో సిఎల్ఆర్ చేసిన వ్యక్తులు, ల్యాండ్ ఎడ్మినిస్ట్రేటర్లుగా రెవెన్యూలో చెసిన సీనియర్ అధికారుల జిల్లా కలెక్టర్లుగా వున్న వ్యక్తులతో మాట్లాడిన తరువాత ఈనాడు ఒక స్థాయికి వచ్చాము. ఈనాటి కాలానికి అనుగుణంగా కొన్ని చట్టాలలో, భారీ మార్పులు, పరిణామాలు పేదవాడికి సంబంధించి చాలా మౌలికమైన మార్పులు తేవలసిన అవసరం ఉంది. దాంట్లోకి వెళ్లలేదు. ఎందుకంటే మనకున్న అనుభవం చెబుతోంది. టెనెంట్ యాక్ట్ గానీ, ల్యాండ్ సీలింగ్ యాక్ట్ గానీ, ఈ విధంగా పేద

ప్రజానీకం కోసం అనేక చట్టాలు వస్తే ఇప్పటికే కోర్టులలో వారికి సంబంధించిన అనేక సమస్యలను చూస్తున్నాము. మౌలికమైన స్ట్రక్చర్ మార్చడానికి ప్రయత్నం చేస్తే దెబ్బతింటామనే సందేహంతో చేయలేదని తెలియజేస్తున్నాను. రాజేశ్వరరావుగారు చాలా చక్కగా చెప్పారు. మీరు అక్కడక్కడ వున్న కలగూర గంపను ఒక హారంలాగా తయారు చేశారని సామాన్యుడి భాషలో చక్కగా చెప్పారు. ఏది అవసరమో ఏ విధంగా ఉండాలో ఏ ఆర్డర్‌లో వుండాలో ఆ రకంగా అన్ని చట్టాలను బౌండ్ చేశాము.

వీటన్నింటినీ ఒక చోట చేర్చడానికి రెండున్నర సంవత్సరాలు పట్టింది. రెండున్నర సంవత్సర కాలం ఈనాటి ప్రజాస్వామ్యంలో, ఈనాడు మంత్రుల శాఖలు మారుతున్నాయి, మంత్రులకు ఇతర కార్యక్రమాలు ఇంకా చాలా వుంటాయి కాబట్టి సమయం, ఓపిక తక్కువ, సమయం సరిగా వుండదు. సమయం ఉన్నా ఒక మంత్రి ఒకేచోట వుండడం కష్టం. ఉన్నా అర్థం చేసుకోవడం, అర్థం చేసుకొన్నా చొరవ తీసుకోవడం చాలా కష్టమయిన విషయం. వ్యవస్థలో ఉన్న విషయాలు చెబుతున్నాను. ఈ ఎక్సర్‌సైజ్ చేయాలంటే చాలా శ్రమతో, కూడిన పని. అధికారులు కూడా సహకరించాలి. తరువాత బిల్ తయారుచేయడానికి పగలు, రాత్రి లేకుండా కష్టపడి తయారుచేసిన తరువాత ఇంత పెద్ద బైండింగ్ నేను ఎప్పుడూ చూడలేదు అని సెక్రటరీగారు అని ఇంత పెద్ద చట్టం కొద్ది సమయంలో ఏ విధంగా ప్రింట్ కావాలి ఇంకా మూడు రోజులే సమయం ఉండడంతో రాత్రింబవళ్లు కష్టపడి చేసి ఇచ్చారు. ఈ రకంగా అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కొంటూ దీనిని శాసనసభ ముందుకు తేవడం జరిగిందని తెలియజేస్తున్నాను. వీటన్నింటిని క్రోడీకరించి ఒక పద్దతి ప్రకారం పెట్టాము. మౌలికంగా వీటి లోతుకు వెళ్లలేదు.

ల్యాండ్ మేనేజ్‌మెంట్, ల్యాండ్ గ్రాబింగ్, ల్యాండ్ ప్రొటెక్షన్ వంటి చట్టాలలో అనేకమైన మార్పులు అవసరం ఉందనే వాస్తవాన్ని ఒప్పుకొంటున్నాను. తెలంగాణా ఏరియాలో టెనెన్సీ యాక్ట్ చాలా ప్రోగ్రసివ్ యాక్ట్. దీనిని మళ్లీ ఆంధ్ర ఏరియాకు తీసుకొని వెళ్లడానికి లేదు. అక్కడి యాక్ట్ తెలంగాణాకు తెస్తే ఈ యాక్ట్ వీక్ అవుతుంది. ఈనాడు భవిష్యత్తులో ఈ వీక్ అయిన పాయింట్‌ను సవరించవచ్చు. ఇంకా లోతుగా వెళితే దీని ఎక్సర్‌సైజు ఎక్కడ ఆగుతుందో అనే సందేహంతో ఆ ధైర్యం చేయలేదు. ఆ వాస్తవాన్ని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. కాలానుగుణంగా మార్పులు తేవాలనే దృష్టి ప్రభుత్వానికి ఉంది. గౌరవ పెద్దలు వెంకటరెడ్డిగారు మాట్లాడుతూ రిఫామ్స్ తేవాలని, జిల్లా పాలనలో ఉన్న సెంట్రలైజుడు పవర్స్ వలన అనేక ఇబ్బందులు ఏర్పడుతున్నాయని అన్నారు. ఆఫీసుల వారీగా, క్యాబినెట్, మంత్రి నుండి ఎం.ఆర్.ఓ. వరకు పనులు జరగవలసి ఉండగా ఈ పనులకై హైద్రాబాద్ వరకు రావడం చాలా ఇబ్బంది కలుగుతుందనేది వాస్తవం. ఈ మధ్యకాలంలో కొన్ని ఐడెంటిఫై చేసి చాలావరకు దీని క్రిందకు తీసుకొన్నాము. మొన్న మొన్ననే ఒక జీవో ఇచ్చాము.

పాఠశాలకు ఒక చిన్న భవనం కట్టుకోవడానికి చిన్న ల్యాండ్ కావాలంటే కూడా క్యాబినెట్ దాకా వచ్చే పరిస్థితి ఈనాడు రాష్ట్రంలో వున్నది. ఒక పబ్లిక్ పర్పస్‌కు హాస్పిటల్ బిల్డింగ్ కట్టుకోవాలన్నా, స్కూల్ బిల్డింగ్ కట్టుకోవాలన్నా ఆ ల్యాండ్ ఇవ్వడానికి రాష్ట్ర రాజధానికి రావాలంటే రెండేళ్లు, మూడేళ్లు, నాలుగేళ్లు దాకా ఫైల్స్ మా దగ్గరకు వస్తున్న పరిస్థితిని చూస్తున్నాము వాటిని కొంతవరకు మార్చాము. కలెక్టర్స్ నుంచి క్రిందిస్థాయి వరకు కొన్ని అధికారాలను ఇచ్చాము.వారు కమిషన్‌ను ఏర్పాటు చేయమని కోరారు. డిస్ట్రిక్ట్ కాని, డివిజన్స్‌కు కాని, మండలాలకు కాని, ఇంకా స్ట్రక్చర్స్ చేంజ్ చేసుకోవడానికి కమీషన్ కావాలని కోరారు. వాస్తవాలు వుండవచ్చు. కానీ ఇప్పుడే ఇక్కడికిక్కడే ప్రకటన చేయడానికి వీలు లేదు. అది మాత్రం మేము దృష్టిలో పెట్టుకుంటాము. చట్టంలోనే కాదు, మొదటినుంచీ వస్తున్నది అన్నారు. వారు చాలా రిలవెంట్‌గా ప్రశ్న వేశారు. నేను అధికారులను అడిగాను.

**ఈనాడు మౌలికంగా ల్యాండ్ గ్రాబింగ్ కోర్టులో కొన్ని మార్పులు తీసుకు వచ్చాము. ఈనాడు ల్యాండ్ గ్రాబింగ్ కోర్టును ఏర్పాటు చేసిన తరువాత, కొన్ని ఇబ్బందులు వున్నాయి.**

మొన్నటివరకు సి.ఎల్.ఈ.ఆర్.గా వున్న వ్యక్తి దానిని ఇప్పుడు చీఫ్ కమీషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేటివ్‌గా మార్చాము. చీఫ్ సెక్రటరీ తరువాత వుండే వ్యక్తి ఆయన.అటువంటి వ్యక్తి తీసుకున్న నిర్ణయాన్ని సెక్రటేరియట్‌లో ఉండే జూనియర్ ఆఫీసర్స్ స్క్రూటీని చేసి మనకు పంపుతూ వుంటారు. ఆ విధమైన ఇబ్బందులు వున్నాయి. అడ్మినిస్ట్రేషన్‌లో కూడా మార్పులు తీసుకు వచ్చినట్లయితే అవి తొలగించడానికి ప్రయత్నం చేస్తాము.

ల్యాండ్ గ్రాబింగ్ గురించి చాలామంది పెద్దలు మాట్లాడారు. ఈనాడు మౌలికంగా ల్యాండ్ గ్రాబింగ్ కోర్టులో కొన్ని మార్పులు తీసుకు వచ్చాము. ఈనాడు ల్యాండ్ గ్రాబింగ్ కోర్టును ఏర్పాటు చేసిన తరువాత, కొన్ని ఇబ్బందులు వున్నాయి. ఏ కేసు అయినా సరే ఇక్కడ ల్యాండ్ గ్రాబింగ్ కోర్టుకు రావలసిందే. ఇక్కడనుంచి కోర్టులో అడ్మిట్ చేసుకొన్న తరువాత వారు జిల్లాలకు ట్రిబ్యునల్స్‌కు పంపిస్తున్నారు. కాబట్టి ఈనాడు చట్టంలో కొన్ని మార్పులను తీసుకువచ్చాము. డైరెక్టుగా రూ. 20.00 లక్షల విలువ వున్న ల్యాండ్‌కు సంబంధించిన కేసులన్నీ ట్రిబ్యునల్స్‌కు అక్కడకు వెళ్లమని చెప్పాము. ఆ విధంగా జిల్లా స్థాయిలోనే అడ్మిట్ చేసుకోడానికి అవకాశం వుంటుంది. అదే విధంగా ఇన్‌టెరిమ్ ఆర్డర్ ఇచ్చినట్లయితే ఫైనల్ ఆర్డర్ వచ్చేదాకా ఇన్‌టెరిమ్ ఇంజక్షన్స్ వచ్చినప్పుడు హైకోర్టుకు వెళ్లేదాకా చాలా లిటిగేషన్స్ ఆగిపోతున్నాయి. ఈ స్పెషల్ కోర్టుల్లో అది అలా చేసాము. ఆఫిషియల్స్‌కు కూడా ఇక్కడే అలా చేసాము. ఆ విధంగా మనం కొన్ని మార్పులను తీసుకు రావడం జరిగింది.

గౌరవ సభ్యులు ఆంజనేయులుగారు మాట్లాడుతూ ల్యాండ్ గ్రాబింగ్ కోర్టు గురించి చెప్పారు. నేను ఇంతకు ముందు చెప్పినట్లుగా కొన్ని మార్పులు తీసుకువచ్చాము. Who is the land grabber? ఎవరైతే ల్యాండు గ్రాబ్ చేసారో, చాల పట్టణాలలో, ఇతర ప్రాంతాలలో అసలు గ్రాబ్ చేసిన వారు, దొరకడంలేదు, వారు చాలా దర్జాగా వుంటున్నారు. మంచి వేదికలలో వుంటున్నారు. ఎవరో నలుగురిని పంపిస్తారు, వారిచేత గ్రాబింగ్ చేయించడం జరుగుతుంది. గుడిసెలలో వుండే పేదవారు, అమాయకులు ల్యాండ్ గ్రాబింగ్‌లో బుక్ అవుతున్నారు తప్ప అసలు దానిని ప్రోత్సహించేవారు దొరకడం లేదు. కాబట్టి అటువంటి వ్యక్తులను ఈనాడు చట్టం పరిధిలోకి తీసుకు వచ్చాము ఈ ల్యాండ్ గ్రాబింగ్ ప్రోత్సహించే వ్యక్తులను ఐడెంటిఫై చేసుకోడానికి, వారిని పనిష్ చేయడానికి ప్రొవిజన్స్ పెట్టాము. అలాగే అధికారుల బాధ్యత ఏమిటని చెప్పి అడిగారు.

అదికూడా గుర్తించడం జరిగింది. ఈనాడు అధికారులు ఎవరైతే దీనిని ప్రోత్సహిస్తున్నారో రికార్డులను ఛేంజ్ చేయడం చాలా సామాన్యమైన విషయంగా వుంది. ఈ రికార్డులను మార్చడం, తొలగించడం, ఇటువంటివి చేస్తున్నాము. కనుక అటువంటి వ్యక్తులకు మొదటిసారిగా చట్టంలో పనిష్‌మెంట్ ఇస్తున్నాము. సర్వీస్ రూల్సే కాకుండా క్రిమినల్ యాక్షన్ తీసుకోడానికి ప్రొవిజన్స్ పెట్టాము. ఆ విధంగా గ్రాబింగ్‌లో మాత్రం చాలా వరకు పగడ్బందీగా ఇందులో ఏర్పాటు చేసాము.

రిజిస్ట్రేషన్ విషయాలను వారు ప్రస్తావనకు తీసుకొచ్చారు. గవర్నమెంట్ ల్యాండ్స్‌ను రిజిస్ట్రేషన్ చేయకుండా ఈనాడు నోటిఫై చేసేటట్లుగా మొన్ననే చట్టం కూడా తీసుకొచ్చాము. ఆ విధంగా కలెక్టర్లు నోటిఫై చేస్తారు. ఈ ల్యాండ్స్ రిజిస్ట్రేషన్ చేయకూడదని చెప్పడం ద్వారా ఈనాడు ఆ సమస్య పరిష్కారం అవుతుంది. రిజిస్ట్రార్ ఆఫీసువారు ఆ సర్వే నెంబర్లు, ఆ ప్రాపర్టీలను రిజిస్ట్రేషన్ చేయకుండా మనం బ్యాన్ కూడా విధించాము. ప్రజా ప్రతినిధుల పాత్ర గురించి కూడా వారు చెప్పడం జరిగింది. పెద్దలు రాఘవరెడ్డిగారు చెప్పినట్లుగా అసైన్‌మెంట్ కమిటీలలో ప్రజా ప్రతినిధుల పాత్ర మనం అక్కడ స్పష్టంగా చెప్పాము. మిగతా విషయాలు అందులో ఎక్కడా తేలేకపోయాము. పెద్దలు రాఘవరెడ్డిగారు మాట్లాడుతూ ల్యాండ్ అసైన్‌మెంట్ రూల్స్ గురించి అడిగారు. ఇంకా చట్టంలో, మెయిన్ యాక్ట్‌లో రానివి వున్నాయి. వాటిని కూడా ఈ రూల్స్‌లో తీసుకు వస్తాము. టెనెన్సీ గురించి వారు మాట్లాడారు. కనీసం రిలీఫ్ రావడంలేదని చెప్పారు. ఈనాడు మనం చూస్తున్నాము. టెనెన్సీ యాక్ట్ తెచ్చిన తరువాత అసలు టెనెంట్స్ కనపడడంలేదు. వాస్తవంగా వారు టెనెన్సీ చేసుకుంటున్నారు. కాని కాగితాల మీద రావడంలేదు. చట్టాలు ఆ విధంగా వున్నాయి. ఎవరూ కూడా కాగితం మీద టెనెన్సీ వ్రాసి ఇచ్చే పద్ధతులలో ఈ రాష్ట్రంలో లేరు. ఏదైనా జరిగితే అసలు ఓనర్స్ మేము నష్టపోయామని చెబుతారు.

మేము కలెక్టర్లకు స్పష్టంగా చెప్పాము. ఈ రిలీఫ్ ఇచ్చేటప్పుడు ఎవరైతే నిజంగా సాగు చేసుకుంటున్నారో, కాగితం వున్నా లేకపోయినా సాగు చేసుకునే వ్యక్తికి నిర్ధారించి ఇవ్వమని చెప్పాము. అడ్మినిస్ట్రేషన్‌లో సమస్యలు చాలా వుంటాయి. ఎవరైతే బాగా రిప్రజంట్ చేస్తారో వారికి ఇస్తున్నారు. మిగతా వారు ఈ చట్టంలో వుండే లొసుగుల మూలంగా కొన్ని ఇబ్బందుల పాలవుతున్నారు. అదే విధంగా టైమ్ బౌండ్ ప్రోగ్రామ్ పెట్టమని చెప్పారు. ఇవన్నీ కూడా ఇంతకు ముందు కూడా పెట్టాము. ఇప్పటికి ఇంకా 18,000 వున్నాయని లెక్కలు చెబుతున్నాయి. ఏ గ్రామంలో కుడా ఇన్ రైటింగ్‌లో ఏ విధంగా అయితే పట్టాదారు పాస్ పుస్తకాలను తీసుకున్నామో ఆ విధంగా కూడా ఏర్పాటు చేస్తాము.

బద్దం బాల్‌రెడ్డిగారు మాత్రం చక్కగా అన్ని విషయాలూ చెప్పారు. వారికి ధన్యవాదాలు. వారు చాలా విషయాలను ప్రస్తావనకు తీసుకొచ్చారు. కోడ్‌ను సపోర్ట్ చేసినందుకు థాంక్స్. ఓవైసీగారు మాట్లాడుతూ 2,3 విషయాలు చెప్పారు. వారు ముఖ్యంగా లా ఆఫ్ లిమిటేషన్ గురించి చెప్పారు. ఆ చట్టం సెపరేట్‌గా వుంది. దీనికి ఎక్కడా ఇబ్బందులు ఉండవని తెలియజేస్తున్నాను.

లక్ష్మీ పార్వతిగారు కొన్ని సజెషన్స్ ఇచ్చారు. ముఖ్యంగా భూ ఆక్రమణల గురించి చెప్పారు. నేను ఇంతకుముందే జవాబులో చెప్పాను. అవి డైరెక్టుగా మేము పొందుపరిచాము. అవి డిటెయిల్స్‌లో వున్నాయి. కరణం రామచంద్రరావుగారు, సీతాదేవిగారు చక్కగా కోడ్ గురించి, సర్వే ప్రాబ్లమ్స్ గురించి చెప్పారు. అవన్నీ ప్రాక్టికల్ ప్రాబ్లమ్స్. It is nothing to do with the code అని తెలియ జేసుకుంటున్నాము. ఒక అమెండ్‌మెంట్‌ను ఇచ్చాము. దానిని తీసుకుని కోడ్‌ను పాస్ చేయవలసిందిగా కోరుతున్నాను.

దీని విషయమై అఫిషియల్ అమెండ్‌మెంట్ మూవ్ చేస్తున్నాను.

గౌరవనీయులైన సభ్యులు కోదండరెడ్డిగారు మాట్లాడుతూ అశోక్‌నగర్ అర్బన్ ల్యాండ్ సీలింగ్ గురించి చెప్పారు. ఇదే విషయాన్ని అమానుల్లాఖాన్ గారు కూడా ప్రస్తావనకు తెచ్చారు. సర్‌ప్లస్ ల్యాండ్సును చాలా మంది పేదవాళ్లు తెలిసీ తెలియక కొనుక్కొన్నారు. ఇది గవర్నమెంట్ ల్యాండు అనగానే వాళ్లు చాలా ఇబ్బందులు పడుతున్నారు. అర్బన్ ల్యాండు సీలింగు మీద సబ్ కమిటీ ఒకటి వుంది. ఈ విషయాలను పరిగణనలోకి తీసుకోబోతున్నాము. వీటిని తొందరలోనే ఏమి చేస్తే బాగుంటుందో ఆలోచన చేస్తాము. వారు అశోక్‌నగర్‌లోని ల్యాండు గురించి చెప్పారు. అది అక్కడ న్యాయంగా స్లమ్ ఏరియాగా డిక్లేర్ చేయబడిన ల్యాండ్ కాదా అన్నది చూడవలసి వుంది. ఈ విషయం గూర్చి నేను కలెక్టరుగారితో మాట్లాడాను. అది స్లమ్ ఏరియాగా డిక్లేర్ అయివున్నట్లయితే అక్కడి వారికి మనం పొసిషన్ ఇవ్వడానికి అవకాశం వుంటుంది.

ఈ విషయాన్నే కలెక్టరుతో మాట్లాడతానని తెలిజేస్తున్నాను. సుబ్బరాజుగారు మాట్లాడుతూ ల్యాండ్ ఎక్విజిషన్ గురించి చెప్పారు. దాని మీద మాన్యువల్స్ తయారు చేస్తున్నాము. అందులో కొన్ని మార్పులు తీసుకువచ్చి మీ ముందుకు తెస్తామని చెపుతున్నాను. నిజానికి అది అయినప్పటికీ మనం కొన్ని నెగోషియేషన్స్ ఏ విధంగా చేసుకోవాలన్నవి చూసి, మన పరిధిలో కొన్ని మార్పులు తెస్తున్నాము. గాదె లింగప్పగారు స్పెసిఫిక్‌గా పట్టాల గురించి చెప్పారు. బాల్‌రెడ్డిగారు డిఫెన్స్ ల్యాండ్స్ బాలాపూర్ గూర్చి చెప్పారు. ఇంతకు ముందు కూడా ఆ విషయం నాకు తెలుసు. అలాగే అమానుల్లాఖాన్‌గారు మాట్లాడుతూ వక్ఫ్ ప్రాపర్టీస్ గురించి చెప్పారు. మేము వాటిని ప్రొటెక్ట్ చేయాలని రాశాము. ఆ విధంగా దీనిని ఇందులో ల్యాండ్ గ్రాబర్స్ నుండి ఆ ప్రాపర్టీస్‌కు రక్షణ వుండాలని మెన్షన్ (mention) చేశాము. అదేవిధంగా గవర్నమెంటుకు సంబంధించినంతవరకు రికన్సిలేట్ చేస్తున్నాను. దీనిగూర్చి రెండు డిపార్టుమెంట్స్ ఆల్‌రెడీ (రెవెన్యూ వారు) ఎక్సర్‌సైజ్ చేస్తున్నారని తెలియజేస్తున్నాను.

చంద్రశేఖరరెడ్డి గారు టైటిల్ గ్యారెంటీ గురించి ప్రస్తావనకు తెచ్చారు. మేము స్టాంప్ యాక్ట్‌లో చేశాము. కానీ టైటిల్ గ్యారెంటీ ఇవ్వడానికి ఈనాడు కొన్ని మార్పులు పరిస్థితులలో రావాలి. రెవెన్యూ రికార్డులను అప్‌డేట్ చేయాలి. కంప్యూటరైజేషన్ అవి అన్నీ అయిన తరువాత వారు అన్న విషయం గూర్చి ఆలోచిస్తామని తెలియజేస్తున్నాను.

తరువాత వాడుక భాష గురించి వారు చెప్పారు. నిజమే వాడుక భాష నిమిత్తం యిక్కడ కొంత సరళీకృతం చేయాల్సి ఉంది. ప్రొవిషన్ వెరిఫికేషన్ గూర్చి వారన్నారు. ఇది అడ్మినిస్ట్రేటివ్ పరంగా చేయవలసి వుంది. ఇక హనుమంతరావుగారు సపరేట్ జిల్లా గురించి చెప్పారు. వారికి సపరేట్ జిల్లా కావాలంటున్నారు. అది ఇప్పుడు తీసుకునే నిర్ణయం కాదని తెలియజేస్తున్నాను. ఈనాడు యిక్కడ ఈ రెండు అమెండ్‌మెంట్స్ యిచ్చాము. వాటిని మీరంతా ఒప్పుకుని, బిల్లును పాస్ చేయవలసిందిగా కోరుతున్నాను.

◆◆◆

# ప్రశ్నలు - సమాధానాలు

**7 డిసెంబరు, 1995**

**ప్రశ్న: గృహ నిర్మాణం నిమిత్తం సభ్యులకు భూదాన భూములను కేటాయిస్తున్న విషయం నిజమా? అయినచో వాటి వివరాలివ్వండి?**

షేక్‌పేట్ గ్రామంలో పాత సర్వే నెం.327/పి, కొత్త సర్వే నెం. 591/3 లో ఉన్న భూమి ప్రభుత్వ పోరంబోకు భూమి అయినప్పటికీ, ఈ సర్వే నెంబరు లోని 52.10 ఎకరాలను నిజాం 1952లో భూదాన మండలికి విరాళమిచ్చారు. ప్రస్తుతం ఆ భూములు ఆంధ్రప్రదేశ్ భూదాన మండలి నిర్వహణలో ఉన్నాయి. ఈ భూమిని వ్యవసాయ, సామాజిక ప్రయోజనాలకు కేటాయించడంతో పాటు, దానిలో 223 ప్లాట్లు చేసి వాటిని గ్రామస్థులకు, సంఘసేవకులకు కేటాయించడం జరిగింది. 82 మంది కేటాయింపుదార్లు ఇండ్లను నిర్మించుకున్నారు. మిగిలిన ప్లాట్లు ఖాళీగానో లేదా ఆక్రమణలోనో ఉన్నాయి. 1965, ఆంధ్రప్రదేశ్ భూదాన, గ్రామదాన చట్టం, 14(1) విభాగం ప్రకారం భూమిని కేవలం వ్యవసాయం లేదా సామాజిక ప్రయోజనాల కోసం మాత్రమే కేటాయించ వచ్చును. ఇండ్ల స్థలాలుగా కేటాయించే విషయం ఈ చట్టపు నిబంధనలలో లేదు. అందుచేత, 1903, ఆంధ్రప్రదేశ్ భూదాన నియమావళిలోని 1(1) నియమం క్రింద కోరిన రీతిగా, మండల రెవిన్యూ అధికారి ఈ కేటాయింపుదార్లకు పట్టాలు జారీ చేయలేదు. భూమి కేటాయింపు షరతులను ఉల్లంఘించిన సందర్భాలలో, ఆ భూమిని ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకోవాలని ప్రతిపాదించడమయింది.

## పట్టాదారు పుస్తకాలపై రూ. 15లు వసూలు గురించి

**ప్రశ్న: పట్టాదారు పాసుపుస్తకాలపై డబ్బులు వసూలు చేస్తున్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా?**

పట్టాదారు పాసు పుస్తకాలపై ప్రభుత్వం నిర్ణయించిన రుసుము కంటే ఎక్కువ వసూలు చేసినట్లయితే.. వాటిపై నిర్దిష్టంగా జిల్లా స్థాయిలో కలెక్టర్లు చర్య తీసుకుంటున్నారు. పాస్ పుస్తకాలను మేము రూ. 15/–లకు మాత్రమే ఇస్తున్నాము. ఎవరు ఎక్కువ తీసుకున్నా

సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువస్తే ఇమ్మీడియట్‌గా వారిమీద చర్య తీసుకోమని మరోసారి మా దృష్టికి రాగానే కలెక్టర్లకు వ్రాశామని తమ ద్వారా తెలియజేస్తున్నాను. ఇంతవరకూ 76% పాస్ పుస్తకాలు, 45% టైటిల్ డీడ్స్ ఇచ్చాము. ఈ డిసెంబరు నెలాఖరుకల్లా మొత్తం పూర్తి చేయాలని కలెక్టర్లకు చెప్పడం జరిగింది. ప్రజల వద్దకు పాలన కార్యక్రమం మూలంగా కొంచెం ఆలస్యం అయ్యింది. ఇంకా కొంత పర్సంటేజ్ చేయవలసినది ఉంది. అది వెంటనే పూర్తి చేస్తామని తెలియజేస్తున్నాను.

రూ. 15 కన్నా ఎక్కువ తీసుకున్నట్లు మా నోటీసుకి వస్తే వెంటనే చర్య తీసుకుంటాము. అధ్యక్షా, ఇప్పుడు వేసిన ప్రశ్న మాత్రం రూ.15 కలెక్ట్ చేస్తున్నారు అది కరెక్టేనా అని రూ.15 కన్నా ఎక్కువ కలెక్ట్ చేస్తే ఏమి చర్య తీసుకుంటారని అడిగారు. ఈ రెండింటికి జవాబు చెప్పాను. ఇంకా ఏదయినా ప్రశ్న వేస్తే చెప్పడానికి సిద్ధంగా ఉన్నాను. ఈ ప్రశ్న చాలా నిర్ధిష్టంగా ఉంది. జవాబు చెప్పాను, ఇంకా ఇతరత్రా వివరాలు కావాలంటే ఇంకొక రూపంలో రమ్మనండి. అప్పుడు నేను జవాబు చెబుతాను.

పాస్‌బుక్స్ విషయం మీద తమరు అనుమతి ఇస్తే, చర్చించడానికి ఎలాంటి అభ్యంతరం లేదు. ప్రశ్న చాలా చిన్నది. జవాబు చెప్పాను. ఇంకా వేరే రూపంలో వస్తే చెప్పడానికి నాకు ఎటువంటి అభ్యంతరం లేదు.

**పాస్‌బుక్స్ విషయం మీద తమరు అనుమతి ఇస్తే, చర్చించడానికి ఎలాంటి అభ్యంతరం లేదు. ఇంకా వేరే రూపంలో వస్తే చెప్పడానికి నాకు ఎటువంటి అభ్యంతరం లేదు.**

**19 డిసెంబరు, 1995**

**ప్రశ్న: రావాడ వద్ద జిందాల్ కంపెనీ రిఫైనరీని నెలకొల్పుతున్న మాట నిజమా? అయితే, ఇందుకు సంబంధించి ఎంత భూమిని కేటాయించారు?**

అధ్యక్షా, వాళ్లు మూడు గ్రామాలలో.. రావాడలో 74 ఎకరాలు. చీపురుపల్లిలో 279 ఎకరాలు, మునుపర్తిలో 97 ఎకరాల ప్రయివేట్ భూమిని అడిగారు. అదే విధంగా ప్రభుత్వ భూమి రావాడలో 18 ఎకరాలు, చీపురుపల్లిలో 59 ఎకరాలు, మునుపర్తిలో 41 ఎకరాలు మొత్తం ఈ రకంగా 452 ఎకరాలు ప్రయివేట్ భూమి, 158 ఎకరాల ప్రభుత్వ భూమిని వాళ్లు అడగడం జరిగింది. ల్యాండ్ ఎక్విజేషన్‌కు సంబంధించి స్పెషల్‌గా ఒక యూనిట్‌ను కూడా విశాఖపట్టణం జిల్లాలో ఏర్పాటు చేయడం జరిగింది. ఇక వాటర్‌కు సంబంధించి 7 ఎం.జి.డి. వాటర్‌ను ఇమీడియట్‌గా ఇవ్వమని వారు కోరారు. అదే విధంగా 8 ఎం.జి.డి.

వాటర్‌ను భవిష్యత్తు కోసం అని కూడా వారు అడగడం జరిగింది. దీనిలో 2 ఎం.జి.డి. వాటర్‌ను ఏలేరు రిజర్వాయర్ నుంచి ఇవ్వడానికి ప్రభుత్వం అంగీకరించింది.

అధ్యక్షా, జనార్ధన్‌రెడ్డిగారికి ప్రభుత్వం పైన ప్రతి సారి చాలా అనుమానాలు వస్తూ వున్నాయి. ఒకసారి ప్రభుత్వం అనేది వుందా అంటారు. ఒకవైపు మేము ఇండస్ట్రీస్‌కు కావలసిన బేసిక్ ఎమినిటీస్ ప్రొవైడ్ చేస్తున్నామని చెబితే అది ఎలా సాధ్యం అవుతుందని అడుగుతారు. క్వశ్చన్ అవర్ కాగానే పవర్ మీద చర్చ ఉన్నది. అందులో మాట్లాడుతాము. ఎక్విజెషన్ ఆల్‌రెడీ శాంక్షన్ అయింది.

జిందాల్ ఇండస్ట్రీ వాళ్లు గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు 30.9.94న లెటర్ ఆఫ్ ఇంటెంట్ ఇచ్చారు. అది రూ.1900 కోట్లతో ఏర్పాటు చేసిన ఒక పారిశ్రామిక సముదాయం. దానికి రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని విధాలుగా సహకరించవలయునో, అన్ని విధాలుగా సహకరించి పరిశ్రమలు రావడానికి ఎంకరేజ్ చేస్తున్నది. వారు చెప్పినట్లుగా పవర్, వాటర్ విషయం పరిశీలన చేసిన తరువాతనే వారికి అనుమతి ఇచ్చాము. వాళ్ళు పవర్ పొజిషన్, వాటర్ విషయంలో వారు సంతృప్తి చెందిన తరువాతనే ఇండస్ట్రీ పెట్టడానికి వస్తున్నారు. పవర్ వున్న సంగతి, లేని సంగతి వారికి మనకంటే బాగా తెలుసు. అధ్యక్షా, నేను ఇంతకు ముందు చెప్పినట్లు రూ.1990 కోట్లతో పెట్టుబడి పెట్టారు. ఎంత మందికి ఉద్యోగాలు వస్తాయనే సమాచారం నా దగ్గర లేదు. ఇది ల్యాండ్ ఎక్విజేషన్‌కు సంబంధించిన ప్రశ్న. కెపాసిటీ గురించి పర్టిక్యులర్ ప్రాజెక్టు రిపోర్టు నా దగ్గర లేదు. కావాలంటే సెపరేట్‌గా సభ్యులకు సర్క్యులేట్ చేస్తాను.అధ్యక్షా, ఇక వారు మైనర్ పోర్టు గురించి అడిగారు. ఎందుకంటే వారి యొక్క ఇంపోర్ట్సును, అదే విధంగా ఆ ఫోర్ట్ నుంచి ఎక్స్‌పోర్టు చేసుకోడానికి ముత్యాలమ్మపాలెంలో అడిగారు. దానిని కూడా ప్రభుత్వం అంగీకరించింది. ఆ అనుమతి ఇవ్వడం జరుగుతున్నది.

**19 డిసెంబరు, 1995**

**ప్రశ్న: పైడి భీమవరం వద్ద పారిశ్రామికవాడ నెలకొల్పుతున్న విషయం నిజమేనా? దానికి ఎంత భూమి ఎలాట్ చేసారు**

అధ్యక్షా, ఎకరం రూ. 20,000 చొప్పున దానిని అక్వైర్ చేశారు. ఇంకొక 1,069.49 ఎకరాల భూమి సేకరణకు సంస్థ అభ్యర్థనను దాఖలు చేసింది. ఎందుకంటే, అక్కడ యూనిట్లు పెట్టడానికి చాలా పరిశ్రమలు ముందుకు వస్తున్నాయి. అందువల్ల పారిశ్రామిక ఎస్టేట్‌ను ఏర్పాటు చేసిన 403.34 ఎకరాలలో రోడ్లు, డెవలప్‌మెంటు పోను

270 ఎకరాలు ఆల్‌రెడీ అలాట్‌మెంట్ కూడా చేయడం జరిగింది. పరిశ్రమల యొక్క రిక్వెస్ట్‌ను బట్టి, ఫర్దర్ అక్విజిషన్ చేసి, 'అఫ్లుయెంట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్' పెట్టాలనే ప్రపోజల్ ఉంది. పూర్తిగా అక్కడ ఔషధ పరిశ్రమలను, కెమికల్ ఇండస్ట్రీస్‌ను దృష్టిలో పెట్టుకుని ఎస్టేట్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని గౌరవ సభ్యులకు తమ ద్వారా తెలియచేస్తున్నాను.

అధ్యక్షా, ఇది పూర్తిగా కెమికల్ అండ్ ఫార్మాసూటికల్ ఇండస్ట్రీస్‌కని ఐడెంటిఫై చేసి, దానికి కావలసిన సదుపాయాలన్నిటిని దృష్టిలో పెట్టుకుని, అక్వైర్ చేయడం జరిగింది. ఇందులో ఇంతవరకు 14 యూనిట్లకు ఆల్‌రెడీ అలాట్‌మెంట్ ఇవ్వడం జరిగింది. కావాలంటే ఆ 14 యూనిట్ల పేర్లు కూడా నా దగ్గర ఉన్నాయి కాని టైమ్ లేదు. వాటికి ఆల్‌రెడీ 270 ఎకరాల భూమిని అలాట్ చేశారు. ఫ్యూచర్‌లో కూడా కెమికల్ అండ్ ఫార్మాసూటికల్ ఇండస్ట్రీస్‌కు ఈ ల్యాండ్‌ను అలాట్ చేయాలని ప్రభుత్వం అభిప్రాయం.

**20 డిసెంబరు, 1995**

## నెల్లూరు ప్రకాశం జిల్లాలోని క్షామ పరిస్థితులు - ప్రభుత్వం చేపట్టిన చర్యలు తెలపగలరా?

**ప్రశ్న: రెవెన్యూ మరియు సహాయ పునరావాస శాఖామాత్యులు (శ్రీ టి. దేవేందర్ గౌడ్) సమాధానం**

అధ్యక్షా, నెల్లూరు, ప్రకాశం జిల్లాలలో వర్షపాతం ఆర్థిక, గణాంక శాఖ డైరెక్టరు గారు సమర్పించిన సమాచారం ప్రకారం 1-6-95 నుండి 13-12-95 వరకు నెల్లూరు జిల్లాలో 856 మిల్లీ మీటర్ల సాధారణ వర్షపాతానికి గాను 720 మిల్లీ మీటర్లు, ప్రకాశం జిల్లాలో 688 మీటర్ల సాధారణ వర్షపాతానికి గాను 644 మిల్లీ మీటర్లు వర్షపాతం నమోదయింది. ఈశాన్య రుతుపవనాల సమయంలో, అంటే 1-10-95 నుండి 13-12-95 వరకు నెల్లూరు జిల్లాలో వుండే 549 మిల్లీమీటర్లు సాధారణ వర్షపాతానికి గాను 290 మిల్లీ మీటర్లు, ప్రకాశం జిల్లాలో 316 మిల్లీ మీటర్లు వుండే సాధారణ వర్షపాతానికిగాను 163 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదయింది. ఖరీఫ్, రబీ ఈ రెండు సీజన్ల మొత్తం వర్షపాతాన్ని పరిగణనలోకి తీసుకుంటే వర్షపాతం శాతం తేడా చాలా స్వల్పంగా వుంటుంది. అంటే ప్రకాశం జిల్లాలో మైనస్ 4 శాతం, నెల్లూరు జిల్లాలో మైనస్ 16 శాతం వుంటుంది.

నెల్లూరు, ప్రకాశం జిల్లాలలో 7-12-95 నుండి 13-12-95 వరకు సగటు వర్షపాతం ఈ విధంగా ఉంది:

| | సాధారణ వర్షపాతం | కురిసిన వర్షపాతం |
|---|---|---|
| 1. నెల్లూరు | 28 మి.మీ | 11మి.మీ |
| 2. ప్రకాశం | 10 మి.మీ. | అసలు లేదు. |

## వ్యవసాయం:

ఈ రెండు జిల్లాలలో వర్షాలు లేని కారణంగా ఎటువంటి పంట నష్టాలు లేవని వ్యవసాయశాఖ డైరెక్టరుగారు తెలియచేశారు. అనావృష్టి పరిస్థితిపై నెల్లూరు, ప్రకాశం జిల్లా కలెక్టర్లు ప్రభుత్వానికి నివేదికలు సమర్పించినారు. ఈ నివేదికలు పరిశీలనలో ఉన్నాయి. రానున్న 10 రోజుల్లో వర్షం పడకపోతే వరి పంటకు నష్టం జరిగే అవకాశం ఉంది. ఈ లోగా, ప్రకాశం జిల్లాకు నాగార్జునసాగర్ డ్యామ్‌కు గట్టుకాలువ నుండి నీటిని ఇప్పటికే విడుదల చేయడం జరిగింది.

అధ్యక్షా, ఈనాడు చాలా మంది గౌరవ సభ్యులు నెల్లూరు, ప్రకాశం జిల్లాలను కరువు ప్రాంతంగా ప్రకటించాలని, అక్కడున్న పరిస్థితులను వ్యక్తం చేశారు. నేను వారి యొక్క అభిప్రాయాలతో ఏకీభవించి, వారి ఆందోళనలో పాలు పంచుకుంటున్నాను. వాస్తవంగా అక్కడ రైతాంగం చాలా ఇబ్బందికరమైన పరిస్థితిలో ఉన్నారు. దురదృష్టం ఒక వైపు మనం 19 జిల్లాల్లో తుఫాను మూలంగా ఈనాడు రైతులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. ఈ రెండు జిల్లాల్లో ప్రత్యేకమైన పరిస్థితిలో వర్షాలు పడలేదు. వెంగళ రెడ్డి గారు, ఇంకా చాలా మంది చెప్పారు. మా రికార్డుల ప్రకారం వర్షపాతం ప్రకాశం జిల్లాలో (-4 మి.మీ) నెల్లూరు, జిల్లాలో (-16 మి. మీ) గా ఉంది. అక్కడ 10 రోజులు పడిన వర్షం యావరేజ్ తీసుకుంటే సరిపోయింది తప్ప అది వ్యవసాయానికి అనుగుణంగా ఉన్న పరిస్థితి లేదు. వర్షపాతం అంతా పంట కాలానికి పడితే సరిపోయేది తప్ప ఆ పరిస్థితి లేదు. నెల్లూరు జిల్లాలో మామూలుగా 2 లక్షల 9 వేల ఎకరాల్లో పంట వేస్తారు. ఈ సారి 3 లక్షల 50 వేల ఎకరాల్లో వేశారు. ప్రకాశం జిల్లాలో 5 లక్షల 93 వేల ఎకరాల్లో మామూలుగా పంటలేస్తారు.

ఈ సారి 7 లక్షలా 85 వేల ఎకరాల్లో పంట వేయడం జరిగింది. బాగా పెద్ద ఎత్తున అక్కడ వర్షపాతం ఉంటుందనే ఆశతో రైతాంగం ఈ నిర్ణయం తీసుకున్నారు. పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. రెండు జిల్లాల కలెక్టర్లు కూడా వారి రిపోర్టును బట్టి ఇంకో 10రోజులలో వర్షం పడకపోతే పంటలు ఎండి పోయే పరిస్థితి ఉందని ఆందోళన వ్యక్తం చేశారని, ఈనాడు ఈ సందర్భంలో మనవి చేసుకుంటున్నాను. ప్రభుత్వపరంగా ఈనాడు

సోమశిల ప్రాజెక్టులో దాని క్రింద వున్న ఆయకట్టుకు మాత్రమే నీళ్లు ఇచ్చేట్లు చర్య తీసుకుంటాము. ఇక్కడ మేజర్ ఇరిగేషన్ మంత్రిగారున్నారు. మేము ఇద్దరం ఇప్పుడే అనుకున్నాము ఎట్టి పరిస్థితుల్లో యినా సరే వాటర్ అందించే కార్యక్రమం చేపట్టాలని, ప్రకాశం జిల్లా ప్రాంతంలో పవర్ సప్లయ్ కొద్దిగా పెంచాలని కూడా అనుకున్నాము.

ముఖ్యమంత్రిగారు రాగానే మాట్లాడి కనీసం గ్రౌండ్ వాటర్‌లో ఆ ప్రాంతంలో ఉన్న వెల్స్‌తో పంటలను సేవ్ చేయాలని వారితో మాట్లాడతామని తెలియజేస్తున్నాను. డ్రింకింగ్ వాటర్‌కు ఇబ్బంది వస్తుందని గౌరవ సభ్యులు అంటున్నారు. రెండు జిల్లాల కలెక్టర్ల దగ్గర కూడా కొంత డబ్బు ఉంది. నెల్లూరు కలెక్టర్ గారి వద్ద రు. 59 లక్షలు, ప్రకాశం కలెక్టర్ గారి వద్ద రూ. 47 లక్షలున్నాయి. పరిస్థితి తీవ్రతను ఒకసారి గుర్తుంచుకుని దానిని కరువు క్రింద డిక్లేర్ చేయాలని గౌరవ సభ్యులు అంటున్నారు. మనం ఒకసారి కరువు క్రింద డిక్లేర్ చేస్తే ఎరియర్స్ అన్ని ఆగుతాయి కాబట్టి పరిస్థితి మరొకసారి రివ్యూ చేస్తాను. 24వ తేదీన కలెక్టర్లు వస్తారు. పరిస్థితి అంతా కూడా ముఖ్యమంత్రిగారితో కూర్చుని రెండు జిల్లాల ఆందోళనకరమైన పరిస్థితిని సమీక్షించి తప్పనిసరిగా మీ అభిప్రాయంతో ఏకీభవిస్తాను. అక్కడున్న పరిస్థితులు ప్రభుత్వ దృష్టిలో ఉన్నాయి. సానుభూతితో చేయగల సహాయం అన్ని విధాల రైతులకు తప్పనిసరిగా చేస్తామని చెప్పి గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

**21 డిసెంబరు, 1995**

## సర్‌సిల్క్ ఫ్యాక్టరీ కార్మికుల వేతనాల చెల్లింపు - పునరుద్ధరణ

**ప్రశ్న: సర్‌సిల్క్ ఫ్యాక్టరీ కార్మికుల వేతనాలను చెల్లించడం లేదన్న విషయం నిజమేనా? దాని పునరుద్ధరణకు తీసుకుంటున్న చర్యలు ఏమిటి?**
**రెవెన్యూమంత్రి (శ్రీ టి. దేవేందర్ గౌడ్) సమాధానం**

అధ్యక్షా, సర్‌సిల్క్ మీద చాలా చర్చ జరిగింది. న్యాయంగా చూస్తే గత ప్రభుత్వం వర్కర్స్‌కి అప్పగించడం, ఎం.డిని సెలెక్ట్ చేసుకోవడం, రూ.10 లక్షలకి 44% షేర్స్ ఇస్తూ ఎం.డి అగర్వాల్‌కి ఇవ్వడం జరిగింది. రూ.10 లక్షలు షేర్స్ పెట్టి, 44% ఈక్విటీ ఇచ్చారు. ఐ.డి.సికి మాత్రం 12% పెట్టారు. నడుపుకోమని చెప్పారు. ఈనాడు మేనేజ్‌మెంట్ లోపం వల్ల సొసైటీ వర్కర్స్ దోపిడీ వ్యక్తులను ఎన్నుకుని ఈ ఫ్యాక్టరీని ఏ విధంగా రన్ చేశారో తెలిసిందే. రూ. 1కోటి 10 లక్షలు డ్రా చేస్తే దానికి లెక్కలు లేవు. మేనేజ్‌మెంటుతో డిస్కషన్ లేదు. ఎం.డి. రూ.10 లక్షలు డ్రా చేశారు. ఆ లెక్కలు లేవు. మేనేజర్ రూ. 5 లక్షలు డ్రా చేశారు. లెక్కలు లేవు. కోట్లాది రూపాయల దుర్వినియోగం జరిగింది. ఆ రోజు డిస్కషన్

కాగానే ఇమ్మీడియెట్‌గా ఎంతో ఫాస్ట్‌గా యాక్షన్ తీసుకున్నాము. అదే రోజు కమీషనర్. తరువాత రోజు ఐ.డి.సి వారు వెళ్లారు. హైదరాబాదు ఆఫీసులో ఎకౌంట్స్ సీజ్ చేశారు. ఇంకా కొంత డబ్బు రకరకాలుగా ఉందనే రిపోర్టు ఉంది. వర్కర్స్‌కి ఇవ్వాలనే సానుభూతి ఉంది.

వారు చాలా బాధపడుతున్నారు. అయితే వారి పార్టిసిపేషన్ కూడా ఉంది కనుక వారు కొంత జాగ్రత్త తీసుకోవాలి. ఎందుకు తీసుకోలేదు? 44% ఈక్విటీ వారికి ఉంది. 1986లో వర్కర్స్‌కి ఇచ్చారు. ఇంత చేసిన తరువాత కూడా మళ్లీ జీతాలు లేవు. ఇవ్వాలి, అని మన ముందుకు వస్తున్నారు. రిపబ్లిక్ ఫోర్జ్ పరిస్థితి అట్లాగే ఉంది. ఎక్కడ చూసినా ఇటువంటి పరిస్థితులే. గౌరవ సభ్యులు ఆలోచించాలి. రేపు జనరల్ బాడీ మీటింగ్ ఉంది. క్రొత్త సభ్యులను ఎన్నుకుంటారు. దానిలో ఫైనాన్షియల్ యాస్పెక్ట్స్ కూడా చర్చకి పెట్టమని చెప్పాము. సొసైటీలో ఎంత డబ్బు ఉంది? ఆ విషయం తెలుసుకోమని చెప్పాము. రేపు తేలుతుంది. అదొక సోర్స్ ఉంది. ఐ.డి.సిని ఎగ్జామిన్ చెయ్యమని చెప్పాము. ఏ విధంగా సహాయం చెయ్యాలి అనేది రేపు మీటింగ్ తరువాత ఎంత డబ్బు వస్తుందనేది తేలుతుంది కనుక ఆ తరువాత ఆలోచిద్దాము.

ప్రభుత్వపరంగా 5 రోజులలో మాగ్జిమం ఇన్ఫర్మేషన్ తెప్పించాము, ఫైనాన్షియల్ ఇన్‌వాల్వ్‌మెంట్ లేని అన్ని చర్యలు తీసుకున్నాము. ఎంత వరకు సపోర్ట్ చెయ్యాలో అంత చేస్తున్నాము. వారి ఇంటట్రస్ట్ కూడా ప్రధానం. మా ప్రయత్నం చేస్తున్నాము. నెల శాలరీ అన్నారు. ప్రభుత్వం ఎంతవరకు ఇందులో జోక్యం చేసుకోవాలి? చెప్పండి. ఏ విధంగా చెయ్యాలో చెప్పండి టోటల్‌గా వారే నడుపుకుంటారని అప్పగించాము. ఈక్విటీ ఇచ్చాము. రన్ చేసుకోలేక, శాలరీస్ కావాలని, మూడు నెలలుగా పెండింగ్ ఉందంటే – ఒక నెల జీతం ఇస్తే ఇది ఇక్కడితో ఎండ్ అవుతుందా? ఇక మన ముందుకు రారా? ఆ గ్యారెంటీ ఇస్తారా?

**21 డిసెంబరు, 1995**

**ప్రశ్న: కర్నూలు జిల్లా పాణ్యంలో భూసంస్కరణల క్రింద సరెండర్ చేసిన 101 ఎకరాల భూమిని ఎస్సీ, ఎస్టీ, పేదలకు పంపిణీ చేయని విషయం నిజమేనా? అందుకు గల కారణాలు ఏవి?**

**ముఖ్యమంత్రి తరపున రెవెన్యూమంత్రి (శ్రీ టి.దేవేందర్ గౌడ్) సమాధానం**

అధ్యక్షా! ఇది గౌరవ పెద్దలు చెప్పినట్లు 1993లో పాణ్యం రెవిన్యూ ఇన్‌స్పెక్టరు శ్రీ పి.వి. శ్రీధర్ అనే భూస్వామి దగ్గర పొజిషన్ తీసుకున్నారు. తరువాత ఆ భూమిని అంతా కూడా పేద ప్రజలకు పంచాలని ఆనాడున్న ఎసైన్‌మెంటు కమిటీలో నిర్ణయించి దీనిని లాటరీ పద్ధతిలో చేయాలని అనుకున్నారు. ఆ లాటరీ పద్ధతిలో చేసిన తరువాత అందులో ఎవరు

అయితే బెనిఫిషరీస్ ఉన్నారో వారు అంతా చేసుకున్నారని పేపర్లో వార్త రాగానే కలెక్టరుగారు ఇమ్మీడియట్‌గా దానిని క్యాన్సిల్ చేసి సబ్ కలెక్టరును ఎంక్వయిరీ చేయాలని చెప్పడం జరిగింది. సర్‌ప్లస్ ల్యాండు 10-11-93న పొజిషన్ తీసుకున్నారు. 26-11-93న ఎసైన్‌మెంటు కమిటీ మీటింగ్ జరిగింది. 27.2.94న సబ్ కలెక్టర్‌గారు ఎంక్వయిరీ ఆఫీసర్‌గా వేసి ఎంక్వయిరీ చేయమన్నారు. ఇంతలో 28.3.94న ఈ డిక్లరెంటు ఎవరు అయితే సరెండు చేశారో, శ్రీధర్ అనే వ్యక్తి అతను అప్పిలెంట్ ట్రిబ్యునల్‌కు వెళ్లి స్టే తెచ్చుకున్నారు. ఇప్పుడు అది స్టేలో ఉన్నది.

అధ్యక్షా, ఇది అప్పటి గౌరవ ముఖ్యమంత్రిగా వున్న శ్రీ విజయభాస్కరరెడ్డి యొక్క నియోజకవర్గం, వారి పీరియడ్‌లో యిది జరిగింది. దీనికి 700 మంది ఎసైన్ చేయాలని అప్లికేషన్స్ పెట్టుకున్న సందర్భంలో ఏ విధంగా నిర్ణయం తీసుకున్నారో గాని ఎసైన్‌మైంటు కమిటీలో లాటరీ తీయాలని నిర్ణయం తీసుకున్నారు. లాటరీ తీసిన తరువాత కనీసం వారికి ఇవ్వకుండా రెవెన్యూ అధికారులు తప్పుదోవ పట్టించి వారికి సంబంధించిన వ్యక్తులకు కొంతమందికి ఇచ్చారు అని ప్రిలిమినరీ రిపోర్టులో తేలింది. న్యూస్ పేపర్‌లో వార్తలు వచ్చాయి. చాలావరకు కరెక్టు అని తేలింది.

**ఎంక్వయిరీ కంప్లీట్ కాలేదు కాబట్టి, నా పనులు నేను చూసుకుంటున్నాను అని ఆయన అంటున్నారు. ఎంక్వయిరీ రిపోర్టు పూర్తి డిటెయిల్స్ తెప్పించి వారిపైన కఠిన చర్యలు తీసుకుటాం.**

అది సబ్ కలెక్టర్ గారి దృష్టికి రాగానే ఇమ్మీడియట్‌గా కలెక్టర్ గారి దృష్టికి తెచ్చారు. కలెక్టర్‌గారు క్యాన్సిల్ చేశారు. దానిపైన ఎంక్వయిరీ జరుగుతోంది. కలెక్టర్ గారు ఇక్కడే వున్నారు. కేసు మొత్తం నేను చూశాను. సబ్ కలెక్టర్‌ను ఎంక్వయిరీ ఆఫీసర్‌గా వేశారు. ఇంకా ఎంక్వయిరీ కంప్లీట్ కాలేదు. ఎంక్వయిరీ కంప్లీట్ కాలేదు కాబట్టి, నేను దోషిని కాదు కాబట్టి నా పనులు నేను చూసుకుంటున్నాను అని ఆయన అంటున్నారు. ఎంక్వయిరీ రిపోర్టు పూర్తి డిటెయిల్స్ తెప్పించి వారిపైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సభకు హామీ ఇస్తున్నాను.

అధ్యక్షా, గౌరవసభ్యులు తెలియజేసినట్లు అక్కడ ఉన్నటువంటి భూస్వామి స్టే తెచ్చుకున్న విషయం వాస్తవం. యం.ఆర్.వో.ను అక్కడి నుండి ట్రాన్స్‌ఫర్ చేయడం జరిగింది. సబ్ కలెక్టరు గారు లేరు. కలెక్టర్ గారితో మాట్లాడి అతి త్వరలో ఎంక్వయిరీ రిపోర్టు తెప్పిస్తాను. ఆ తరువాత బాధ్యులపైన తప్పకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అదేవిధంగా ఎల్.ఆర్.ఎ.టి. దగ్గర లిటిగేషన్‌లో వున్న భూముల విషయంలో ఇమ్మీడియట్‌గా ఎక్స్‌పిడైట్ చేయడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుంది. విద్యాసాగరరావు గారు చెప్పిన ఈ

భూమి సంగతి పరిశీలన చేసి, ఏ విధంగా చేయాలో అందరితో చర్చించాక, చర్యలు తీసుకొంటామని మీకు తెలియచేస్తున్నాను. ఈ విషయంలో మాత్రం కొంతవరకు అధికారుల అలసత్వం, వారియొక్క పొరపాటు ఉన్నట్లు అర్థమవుతున్నది. కాబట్టి విషయాలన్నింటిని ఖచ్చితంగా పరిశీలన చేసి చర్య తీసుకోవడం జరుగుతుంది. బాపిరాజుగారు మాట్లాడుతూ, ఆన్సర్‌లో "హరిజన" పదం వాడినట్లు చెప్పారు. ఆ ఆన్సర్ వచ్చి చాల రోజులయింది. పొరపాటున దొర్లిపోయింది. ఇకముందు అటువంటి పొరపాట్లు లేకుండా జాగ్రత్తలు తీసుకొంటాం.

అధ్యక్షా, 1.3.1994వ తేదీన ఈ విషయంపైన కలెక్టర్‌గారు ఎంక్వయిరీ చేశారు. న్యూస్‌పేపర్లో వచ్చిన న్యూస్ ఐటెమ్‌ను కంప్లీట్‌గా చదివిన తరువాత దానిని ఆధారంగా చేసుకొని ఎంక్వయిరీ చేశారు. సబ్-కలెక్టరు ఎంక్వయిరీ చేస్తున్నాడు. ఈ విషయంలో నాకు కాస్త అనుమానం ఉందని మీ ద్వారా సభ్యులకు తెలియచేస్తున్నాను. ఇప్పుడు ఎంక్వయిరీ జరుగుతున్నది. ఎంక్వయిరీ పూర్తి చేయడానికి కూడ ఎందుకు ఇంత ఆలస్యం అవుతున్నదో అర్థం కావడం లేదు. ఇది లాస్ట్ గవర్నమెంటులో జరిగిన విషయం....

**(కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యుల నుండి అంతరాయం)**

నేను చెపుతున్నాను వినండి. ఆ గవర్నమెంట్ బాధ్యత వహించాలని నేను అనడం లేదు. ఎంక్వయిరీ ఎందుకు చాల నిదానంగా జరుగుతున్నదో అనే విషయం గురించి చెపుతున్నాను. న్యూస్ ఐటెమ్‌నుబట్టి, రెవెన్యూ అధికారులు భూస్వాములతో కొల్యూడ్ అయ్యారని అర్థం అవుతున్నది. నేను మూడు రోజుల్లో కలెక్టరుతో మాట్లాడి, ఇమ్మీడియెట్‌గా ఎంక్వయిరీ రిపోర్టు పంపించమని అడుగుతాను. దానిని బేస్ చేసుకొని యాక్షన్ తీసుకొంటాము.

అధ్యక్షా, ఇది రెండు సంవత్సరాల క్రితం జరిగిన వ్యవహారం. ఆ తరువాత ఎంక్వయిరీకి ఆర్డర్ చేశారు. కేవలం న్యూస్ ఐటెమ్‌ను ఆధారంగా చేసుకొని, ఇక్కడే, ఇప్పుడే ఆ అధికారిని సస్పెండ్ చేయడం భావ్యంగా ఉండదు. మూడు రోజుల్లో రిపోర్టు తెప్పించుకొని చర్య తీసుకొంటాను.

**(ఉభయ కమ్యూనిస్టు పార్టీలు మరియు కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యుల నుండి అంతరాయం)**

నేను ఇమ్మీడియెట్‌గా ఎంక్వయిరీ కంప్లీట్ చేయించి, వారి మీద ఖచ్చితంగా యాక్షన్ తీసుకొంటామని మీ ద్వారా తెలియచేస్తున్నాను.

అధ్యక్షా, ఈ రోజు వివిధ అంశాలమీద ఈ ప్రశ్న విషయంలో చాలా దూరం వెళ్లాము. నేను స్పష్టంగా చెప్పాను. తేదీలవారీగా ఏం జరిగిందో చెప్పాను. ఎంక్వయిరీ జరుగుతోంది. న్యూస్ రిపోర్టులో వచ్చిందే తప్ప. వేరే రిపోర్టు లేదని చెప్పాను. అక్కడ ప్రస్తుతం ఎమ్మార్వో లేదు.

ట్రాన్స్‌ఫర్ చేశారు. న్యూస్ ఐటమ్‌లో ఎం.ఆర్.ఐ. మరియు వి.ఎ.ఓ. చేశారని ఎలిగేషను ఉంది. మీద్వారా తెలియజేసేదేమంటే ఎం.ఆర్.ఐ, వి.ఎ.ఓ.లను సస్పెందు చేస్తున్నాం.

**(అంతరాయం)**

తమరు ఒకటి ఆలోచించండి. ఎంక్వయిరీ రిపోర్టు నావద్ద లేదు. ఎంక్వయిరీకి ఆఫీసరును వేశారని, ఎంక్వయిరీ జరుగుతోందని కలెక్టరు తెలిపారు. రిపోర్టు లేకుండా ఎవరు బాధ్యులో ఎలా చెబుతాను.

**(అంతరాయం)**

ఎం.ఆర్.ఐ; వి.ఎ.ఒ.లు అక్కడ వున్నారు. ఆ ఎమ్మార్వోను ట్రాన్స్‌ఫర్ చేశారు. మేము చేసింది కాదు. ఎం.ఆర్.ఐ; వి.ఎ.ఓ.లను సస్పెందు చేస్తున్నాం. నేనొక్క విషయం చెబుతాను. సస్పెండ్ చేయమని మీరే అడుగుతారు. చేస్తే ఆన్ వాట్‌బేసిస్ అంటారు.

అధ్యక్షా, గౌరవ సభ్యుల అభిప్రాయాలతో నేను ఏకీభవిస్తున్నాను. ఎంక్వయిరీ త్వరగా, టోటల్‌గా చేయడానికి చూస్తామని అన్నాను. కాబట్టి పెండింగ్ ఎంక్వయిరీ, సంబంధిత ఎమ్మార్వోతో కలిసి ఆ ముగ్గురు అధికారుల్నీ సస్పెందు చేస్తున్నాం.

◆◆◆

**22 డిసెంబరు, 1995**

## ప్రశ్న: సర్‌సిల్క్ ఫ్యాక్టరీ గురించి రెవిన్యూశాఖ మంత్రి ప్రకటన

అధ్యక్షా, సర్‌సిల్క్ మీద జరిగిన చర్చ సందర్భంలో గౌరవ సభ్యులు ఆనాడు ఏకగ్రీవంగా అందరూ కలసి హౌస్ కమిటీ వేయాలని అడిగారు. ఆ విషయం తమరికి తెలుసు. దానికి ప్రభుత్వం అంగీకరించి హౌస్ కమిటీ వెయ్యడం జరిగింది. ఈ కంపెనీ విషయమై 8-12-95 జరిగిన డిస్కషన్‌లో ఈ క్రింది అస్యూరెన్సు ఇవ్వడం జరిగింది. హౌస్ కమిటీ నియామకాన్ని ప్రభుత్వం అంగీకరించింది. దీనికి సంబంధించిన ఉత్తర్వులు గౌరవనీయ స్పీకర్ గారు జారీ చేస్తున్నారు. ఏ.పి. ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ద్వారా ఎంక్వయిరీ జరిపించడానికి ప్రభుత్వం అంగీకరించింది. దీని విషయమై ఒక డిప్యూటీ జనరల్ మేనేజర్‌ను, ఒక సీనియర్ డిప్యూటీ మేనేజర్‌ను ఎ.పి.ఐ.డి.సి. నుండి పంపడం జరిగింది. వారు 16-12-95న ఒక ప్రిలిమినరీ ఎంక్వయిరీ రిపోర్టు ఇచ్చారు. ఇందులో ఉన్న సమాచారం ప్రకారం అందుబాటులో ఉన్న వివరాలతో పోల్చి చూస్తే మేనేజ్‌మెంట్ వారు చేసిన ఖర్చులు సరైనవా? కావా? అన్న విషయం మరింత లోతుగా పరిశీలించవలసి ఉంది. రిపేర్లు, మెయిన్‌టెనెన్స్ నిమిత్తమై ఖర్చు చేసినట్లు చూపబడుతున్న దాదాపు 110 లక్షల రూపాయలు బోర్డు వారి అనుమతితో చేయబడిందా లేదా అన్న విషయం నిర్ధారించుకోవలసి ఉంది. అదే విధంగా ప్రీఆపరేటివ్ ఖర్చుల క్రింద చైర్మెన్ గారు రూ. 10.25 లక్షలు, ఎం.డి. శ్రీ అగర్వాల్ గారు రూ.5.10 లక్షలు ఖర్చు చూపారు.

> **ఎంక్వయిరీ జరిపించడానికి ప్రభుత్వం అంగీకరించింది. ఒక డిప్యూటీ జనరల్ మేనేజర్‌ను, ఒక సీనియర్ డిప్యూటీ మేనేజర్‌ను ఎ.పి.ఐ.డి.సి. నుండి పంపడం జరిగింది.**

కంపెనీ సెక్రటరీ 6-12-95 రాజీనామా చేయడం వలన ఈ ప్రిలిమినరీ ఎంక్వయిరీను రికార్డుల ప్రకారం సరిచూసి నిర్ధారణ చేయవలసి ఉంది. ఇందుకోసమై ఎ.పి.ఐ.డి.సి అధికారులను సర్‌సిల్క్ ఫ్యాక్టరీకి వెళ్లవలసిందిగా ఆదేశించడమైనది. జిల్లా కలెక్టరు వారి నివేదిక తెప్పించడం జరుగుతుందని ఈ సభకు మనవి చేయడం జరిగింది. అదే విధంగా కలెక్టరు గారి రిపోర్టు వచ్చింది. ఈ రిపోర్టు వివరాల ప్రకారం 26-4-85న మూతపడిన కంపెనీ తిరిగి 16-4-94న ప్రారంభించబడి, 27-7-95న ప్రొడక్షన్ ఆగిపోయింది. ఈ రిపోర్టు అనుసరించి ప్రస్తుత ఉద్యోగుల సంఖ్య 844. ఆగస్టు 95 నుండి డిసెంబరు 95 వరకు చెల్లించ వలసిన జీతం బకాయిలు 34,70,000 రూపాయలు, ఇతర బకాయిలు (ప్రావిడెంట్ ఫండ్ వగైరా) రూ. 5,33,800/-లు. కోఆపరేటివ్ కమీషనర్ ద్వారా

కూడా రిపోర్టు తెప్పించాము. అక్కడ కమీషనర్ కో ఆపరేటివ్ కనుక కమీషనరును పంపించి ఆ రిపోర్టు తెప్పించాము. సొసైటీలో బ్యాలెన్స్ ఫండ్స్ ఉంటే అందులోనుండి జీతాలు చెల్లించే విషయం పరిశీలిస్తామని ఆ రోజు డిబేట్ సందర్భంలో తెలియజేయడం జరిగింది. రిజిస్ట్రార్ వారి రిపోర్టు ప్రకారం 1993-94 లెక్క ప్రకారం సొసైటీ అకౌంట్స్‌లో రు.1.21 లక్షలు ఉంది. 1994-95 లెక్కలు అందుబాటులో లేవు. ఈ విషయం రేపు అనగా 23-12-95న జరుగనున్న జనరల్ బాడీ మీటింగ్‌లో సొసైటీ వారి ద్వారా తేలవలసి ఉంది.

పైన వివరించిన ప్రకారం గౌరవ సభకు 8-12-1995 న ఇచ్చిన హామీలు అన్నింటి మీద తగిన చర్యలు తీసుకోవడం జరిగింది. కంపెనీ పరిస్థితి గురించి ఒక సూత్రప్రాయమైన అవగాహన ఏర్పడింది. ఇందు విషయమై ఒక సంగతి గుర్తుంచుకోవలసిందిగా గౌరవసభ్యులను కోరుతున్నాను. ఈ కంపెనీ వర్కర్స్ కోఆపరేటివ్‌గా పునరుద్ధరించబడింది. ఒక మంచి ఉద్దేశ్యంతో, వర్కర్లకు యాజమాన్యంలో ప్రాతినిధ్యం ఉండాలని ప్రభుత్వం భావించి పూర్తి బాధ్యతలను వర్కర్స్ కోఆపరేటివ్‌కు అప్పగించడం జరిగింది. గత ప్రమోటర్స్, అంటే శ్రీ అగర్వాల్ గారు కూడా కో-ఆపరేటివ్ సొసైటీ ద్వారానే ఎన్నుకోబడినారు.

ఇటువంటి పరిస్థితులలో తిరిగి కంపెనీ బాధ్యత ప్రభుత్వానిదే అనడం ఎంతవరకు సమంజసమో ఆలోచించాలని కోరుతున్నాను. ఇక్కడ సమస్య ఒక నెల జీతంతో తీరేది కాదు. ఇందుకు ఒక పరిష్కారం కనుగొనవలసిన అవసరం ఉంది. అది వర్కర్స్ ద్వారానే అయితే బాగుంటుందని ప్రభుత్వ అభిప్రాయం. రేపు జరిగే జనరల్ బాడీ మీటింగులో వర్కర్స్ తమకు నమ్మకం వున్న ఎం.డి.ని ఎన్నుకుని చట్టబద్దంగా తిరిగి పునరుద్ధరించే ప్రయత్నం చేయాలని ప్రభుత్వ అభిప్రాయం. ఇప్పటికే ఈ కంపెనీ కోసం ప్రభుత్వం వర్కర్స్ కోఆపరేటివ్ ద్వారా గ్రాంట్ ఇవ్వడం జరిగింది.

ఆ విధంగా నిర్ణయాలు తీసుకునే అవకాశం వర్కర్స్ సొసైటీకే ఉంది. ఉండాలని మనవి చేస్తున్నాను. ఈ విషయమై జనరల్ బాడీ మీటింగ్ నిర్వహణకు గాని చట్టపరమైన ఏ విధమైన సహాయానికి ఇవ్వడానికి గాని ప్రభుత్వం సిద్ధంగా ఉంది. రిజిస్ట్రార్ కో ఆపరెటివ్ సొసైటీ ద్వారా, డిస్ట్రిక్ట్ కలెక్టర్ ద్వారా గాని అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని మనవి చేస్తున్నాను.

నేను అన్నది జనరల్ బాడీ మీటింగ్‌లో తమకు నమ్మకం ఉన్న వ్యక్తిని ఎన్నుకుంటారు. ఎన్నికలు పెట్టుకుని వర్కర్స్‌ని అందరిని కలుపుకుని గతంలో ఏ విధంగా అయితే ఎం.డి.ని చూజ్ చేసుకున్నారో ఆ విధంగా ఎవరయితే ముందుకు వస్తారో వారిని చూజ్ చేసుకోవడానికి మాకు అభ్యంతరం లేదని తెలియజేస్తున్నాను.

జనరల్ బాడీ ఎన్నికలు జరిగాక వాళ్లు బాడీని ఎన్నుకుంటున్నారు. అదే విధంగా దే కెన్ చూజ్ ఎం.డి ఆల్సో!

**30 ఆగస్టు, 1996**

**ప్రశ్న: పరవాడ వద్ద గోయెంకా సంస్థ ఎరువులు, రసాయనాల కర్మాగారం నెలకొల్పుతున్నదా ? దానికి కేటాయించిన భూమి ఎంత ? ఉత్పత్తి ఎపుడు ప్రారంభమవుతుంది? రెవెన్యూమంత్రి (శ్రీ టి. దేవేందర్ గౌడ్) సమాధానం**

అవునండి. అధ్యక్షా, ఇది రూ. 1200 కోట్లతో యూరియా ఉత్పత్తికి రోజుకు 60 వేల టన్నుల కెపాసిటీ అని కడుతున్నారు. వారికి భూములు కేటాయించడం కూడా జరిగింది. వారు ఫైనాన్షియల్ ఇన్స్టిట్యూషన్స్‌తో నెగోషియేట్ చేసుకుంటున్నామని చెప్పారు. 1998వ సంవత్సరం నాటికి ప్రొడక్షన్‌కు వస్తుంది. దీనిలో 800 మందికి ఉపాధి అవకాశాలు దొరికే అవకాశం వుంది. ఎంప్లాయిమెంట్ రూల్స్ ప్రకారంగా స్థానికంగా వున్న వారికి ఇందులో అవకాశం కల్పించమని మేము చెప్పడం జరుగుతుంది.

**18 సెప్టెంబరు, 1996**

**ప్రశ్న: సరూర్‌నగర్‌లోని పెద్దచెరువు చుట్టూ ఆక్రమణలు**

రెవెన్యూ రికార్డులననుసరించి, సరూర్‌నగర్‌లోని పెద్ద చెరువు క్రింద హైదరాబాదు జిల్లా, చార్మినారు మండలం, సైదాబాద్ గ్రామం సర్వే నెం. 62లో 62 ఎకరాల 10 గుంటల చెరువు గర్భం భూమి వుంది. అయితే, చెరువుగట్టు రంగారెడ్డిజిల్లా, సరూర్‌నగర్ మండలం, గడ్డి అన్నారం గ్రామంలో వున్నది. మత్స్య పరిశ్రమల శాఖ 1992-93 సంవత్సరం వరకు చేపలు పట్టడానికి ఈ చెరువును కౌలుకిస్తూ ఉండేది. అటుపిమ్మట కౌలును పొడిగించడం జరగలేదు. చెరువునుండి నీటిని వదలివేయవద్దని మత్స్యకారులు ఆందోళన జరుపుతుండగా, ఈ చెరువు తీర ప్రాంతంలోని కాలనీలు అంటే సింగరేణి కాలనీ, తపోవన్ కాలనీ, గ్రీన్‌పార్క్ కాలనీలలోని కాలనీవాసులు వర్షాకాలంలో తమ ఇళ్లు ముంపుకు గురవుతున్నాయని, చెరువు నీటిమట్టాన్ని తగ్గించవలసిందిగా ఆందోళన చేస్తున్నారు.

సరూర్‌నగర్ చెరువునుండి నీరు బయటకు వెళ్లిపోకుండా మత్స్యకారులు

చెత్తచెదారాన్ని కుప్పలుగా పోస్తున్నారని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. కాలనీవాసులు చెరువులోని నీటిని వదలివేస్తూ తమ జీవనోపాధిని హరిస్తున్నారని మత్స్యకారులు ఆరోపిస్తున్నారు. సంతోష్‌నగర్ కాలనీ, మిధానికాలనీ, చంపాపేట్ గ్రామాల నుండి డ్రైనేజినీరు ఈ చెరువులోనికి వచ్చి చేరుతున్నది. అందుచేత, చెరువులోని నీరు కలుషితమై చేపల పెంపకానికి అవరోధం కలుగుతున్నది. నివాస గృహాలను, చెరువులోని చేపలను పరిరక్షించడానికి వీలుగా, సరూర్‌నగర్ చెరువులోకి డ్రైనేజి నీరు వచ్చి చేరకుండా డ్రైనేజి నీటిని మళ్లించడానికి తగు చర్యలు తీసుకోవలసిందిగా రంగారెడ్డి జిల్లా కలెక్టరు హైదరాబాదు మున్సిపల్ కార్పోరేషన్ స్పెషల్ ఆఫీసర్‌ను కోరారు.

అధ్యక్షా, మొన్న వర్షాలు వచ్చినప్పుడు నేను ఆ చెరువును చూశాను. అందులో 62 ఎకరాల ల్యాండు వుంది. అది పెద్ద ట్యాంకు. గతంలో అక్కడ కొన్ని పర్మిషన్లు యిచ్చిన మాట వాస్తవం. కొంత మంది ఇళ్లు కూడా కట్టుకున్నారు. ఈ విషయంలో మత్స్యకారులకు, కాలనీ వాసులకు తగాదా ఏర్పడి హైకోర్టుకు వెళ్లడం జరిగింది. కోర్టువారు అక్కడ వున్న పరిస్థితులను సమగ్రంగా పరిశీలించి, చెరువును పరిరక్షించాలని ఒక కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటీ విచారణ జరిపి యిచ్చిన సమాచారం ప్రకారం నాలుగు నెలల్లోగా కేసు నిర్ధారణ చేయడం జరుగుతుంది. అందుకుగాను రంగారెడ్డి కలెక్టరుగారు, హైదరాబాదు కలెక్టరుగారు ఈ విషయంలో కోపరేట్ చేసి ఆ చెరువును పరిరక్షించవలసి వుంది. అందుకొరకు తగు చర్యలు చేపట్టబడుతున్నాయి.

అధ్యక్షా, నేను ఇంతకు ముందు చెప్పినట్లుగా అక్కడ 62 ఎకరాల భూమి కంప్లీట్‌గా ఉంది. ఇక్కడ భూమి ఏది కూడా కబ్జాలో లేదు. ఎటువంటి కన్‌స్ట్రక్షన్స్ లేవు. టోటల్ వాటర్ ఉంది. కాలనీలన్నీ ప్రైవేట్ ల్యాండ్స్‌లో ఉన్నాయి. ఆ ఇళ్లన్నీ మొన్నటి వర్షాలకు మునిగిపోయాయి. ఇక్కడి భూముల విషయంలో కాలనీవాసులకు, మత్స్యకారులకు తగాదా రావడంతో కోర్టులో కేసు జరుగుతున్నది. కోర్టువారు ఇ.టి.పి.ఆర్.ఐ వారిని ఈ చెరువును ఏ విధంగా ప్రొటెక్టు చేయాలన్న విషయంలో అక్కడి పరిస్థితులను సమీక్షించి రిపోర్టు ఇవ్వవలసిందిగా అడిగారు. వారు హైకోర్టుకు రిపోర్టు చేస్తారు. అప్పుడు వారు చెప్పినట్లుగా ఏ విధంగా ప్రొటెక్టు చేయాలన్న విషయంలో చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

పెద్దలు రాఘవరెడ్డిగారు చెప్పినట్లు మన హైదరాబాదు చుట్టు ప్రక్కల 170 చెరువులు వున్నాయి. ఈ మధ్యకాలంలో వాటిని అన్యాక్రాంతం చేస్తున్నారు. వాటిని స్టాప్ చేయాలన్న ఉద్దేశ్యంతో 4 రోజుల క్రితం కలెక్టరు, రంగారెడ్డి జిల్లా మా సెక్రటరీగారు నేను మీటింగు పెట్టుకోవడం జరిగింది. మొత్తం ల్యాండు గూరించి సర్వే చేసి, బౌండరీలు కట్టుకునేందుకు కావాలంటే డబ్బు రిలీజ్ చేసేందుకు ఒక నిర్ణయం చేయడం జరిగింది. అక్కడ చెరువు పై ప్రాంతం వాసులు నీరు చెరువులోకి వదలాలనీ, క్రింద ప్రాంతాలవారు

రాకుండా ఆపాలనీ తగాదా పడుతున్నారు. ఈ కేసు హైకోర్టులో వుంది. అది సమగ్ర పరిశీలనకు ఒక కమిటీని వేసింది. వారు రిపోర్టు ఇచ్చిన తరువాత తగు చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం సిద్దంగా వుంది. వెంటనే సర్వే చేయిస్తాను.

అధ్యక్షా, ఈ 62 ఎకరాల శిక్షణ ల్యాండ్‌లో ఎంక్రోచ్‌మెంట్స్ లేవని సమాచారం ఉంది. ఆ చెరువులో పూర్తిగా నీరు ఉంది కాబట్టి అదిపోయిన తరువాత డిమార్కేషన్ చేస్తే గానీ మనకు తెలియదు. నేను అక్కడికి వెళ్లి చూసి వచ్చాను. ఒక ఇల్లు సగం వరకు మునిగిపోయి ఉంది. వారు ఆ బౌండ్రీలోకి వెళ్లి కట్టుకొన్నట్లు నాకు అనుమానంగానే ఉంది. అక్కడ సర్వే చేయించి తప్పక ఫెన్సింగ్ చేయిస్తాను. టోటల్‌గా చెరువుకి పైన ఉన్న కాలనీలను రక్షిస్తారా? ఏమి చేస్తారని గౌరవ సభ్యులు నన్ను అడిగారు. ఈ విషయం హైకోర్టులో ఉంది. నీటి లెవల్ (+) 94 వరకు ఉంచితే చెరువు పైన ఉన్న కాలనీలలోకి నీరు వస్తోందని అంటున్నారు. తగ్గించాలని ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయాన్ని హైకోర్టు స్టే ఇచ్చి నిలుపుదల చేసింది. వారు (హైకోర్టు) కూడా ఇ.టి.పి.ఆర్.ఐ. అనే స్వచ్ఛంద సంస్థకి ఈ విషయాన్ని పరిశీలించమని ఎన్‌ట్రస్ట్ చేశారు. దీనిని టోటల్‌గా ఎట్లా ప్రొటెక్ట్ చేయాలి. వాటర్ లెవల్ తగ్గించాల్సిన అవసరం ఉందా? లేదా? ఏ విధంగా మేన్‌టేన్ చేయాలని హైకోర్టు మాకు ఆర్డర్స్ ఇచ్చింది. ఈ అంశం అక్కడ ఉంది కనుక దీనిపైన మనం ఇక్కడ నిర్ణయం తీసుకోవడం మంచిది కాదు. అందుకని నాలుగు రోజులు ఆగుదాము.

అధ్యక్షా, 62 ఎకరాలలో ఏమైనా స్ట్రక్చర్లు ఉంటే ఖచ్చితంగా దానిని తొలగించి వేస్తాము. దాంట్లో ఎలాంటి అనుమానం లేదు. బౌండరీస్ ఖచ్చితంగా తీసుకోవడం జరుగుతుంది. 91 లెవెల్ మెయిన్‌టైన్ చేయమని చెప్పి 1989 లోనే ప్రభుత్వం నిర్ణయం తీసుకొని ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. దానిపైన హైకోర్టుకు వెళ్లడం జరిగింది. ఆ వ్యవహారం హైకోర్టులో ఉందని చెప్పి గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. శ్రీ కోదండరెడ్డిగారు, శ్రీ విద్యాసాగరరావు గారు మాట్లాడుతూ మిగతా ప్రాంతాల గురించి కూడా ప్రస్తావన చేశారు. గౌరవ సభ్యులు చెప్పింది చాలా ఆందోళన కలుగచేస్తున్నటువంటి విషయం. చుట్టు ప్రక్కల ఉన్నటువంటి చెరువులు అన్నీ కబ్జా అవుతున్నాయని చెప్పారు. హౌస్ కమిటీకి కాకుండా నేను హుడా ఆఫీసర్స్‌ను, రెవెన్యూ ఆఫీసర్స్‌ను, కలెక్టరును, పార్టీ తరపున ఒక్కొక్క ప్రతినిధిని పిలిపించి చర్చించిన తరువాత మనం ఏమి చేస్తే బాగుంటుందనేది ఆలోచన చేద్దాము. మనం ఒకసారి చూద్దాము అంటే నాకు ఎలాంటి అభ్యంతరం లేదు. చెరువులను కాపాడవలసిన బాధ్యత మనందరిపైనా ఉన్నది. దానికి కావలసిన చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి మేము సిద్ధంగా ఉన్నాము. వాటి అన్నిటిని సర్వే చేయించి కొంత డబ్బు అయినా ఇచ్చి వాటిని ప్రొటెక్టు చేయాలని ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

**19 సెప్టెంబరు, 1996**

**ప్రశ్న: రాష్ట్రంలో అత్యధిక పారిశ్రామిక యూనిట్లు హైదరాబాద్, విశాఖపట్నం చుట్టుప్రక్కల ప్రాంతాల్లో ఏర్పాటు చేయడం నిజమా? రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో పరిశ్రమలు నెలకొల్పడానికి ప్రభుత్వం పరిశీలిస్తున్నదా?**

**రెవెన్యూమంత్రి (శ్రీ టి. దేవేందర్ గౌడ్) సమాధానం**

అవునండి. సరళీకృత పారిశ్రామిక విధానంలో, పరిశ్రమలను క్రమబద్ధీకరించుటకు బదులు, వారికి సౌకర్యాలు సమకూర్చటానికి రాష్ట్ర ప్రభుత్వం పరిమితమవుతుంది. పరిశ్రమల వికేంద్రీకరణను ప్రోత్సహించడానికి, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో ఏర్పాటుచేసి పరిశ్రమలకు ప్రభుత్వం ప్రోత్సాహకాలను ప్రకటించింది.

క్రమబద్ధంగా సర్వే నిర్వహించక పోయినప్పటికీ, అనుబంధంలో సూచించిన ప్రకారం, వివిధ జిల్లాలలో ప్రతిపాదిత పెట్టుబడుల స్థాయి వికేంద్రీకరణ ధోరణిని సూచిస్తున్నది.

**రా మెటీరియల్ ఎక్కడైతే లభ్యమౌతుందో ఆ ప్రాంతాలను డిపార్ట్‌మెంట్ వారు గుర్తించారు. ఆ ప్రాంతాలను పరిశ్రమలను స్థాపించడానికి అది పనికి వస్తుంది.**

అధ్యక్షా, సభ్యులు తెలియజేసిన విధంగానే నేను సమాధానం ఇచ్చాను. రా మెటీరియల్ ఎక్కడైతే లభ్యమౌతుందో ఆ ప్రాంతాలను డిపార్ట్‌మెంట్ వారు గుర్తించారు. దానికి అనుగుణంగా ఆ ప్రాంతాలను పరిశ్రమలను స్థాపించడానికి, పారిశ్రామిక వేత్తలు ఎన్నుకోడానికి అది పనికి వస్తుంది. అదే విధంగా సభ్యులు ఏయే జిల్లాలో ఏయే ప్రాంతాలలో ఎక్కడ నెలకొల్పారని అడిగారు. జిల్లాల వారీగా ఎన్ని యూనిట్స్ పెట్టడం జరిగింది, దానికి ఎంత పెట్టుబడి అయ్యింది వర్క్ ఫోర్స్ ఎంత ఉంది అన్నవి జవాబులో చెప్పాను. ఇండస్ట్రీల వారీగా డీటైల్స్ కావాలంటే అది అయ్యేది కాదు. ఇండస్ట్రీస్ వారీగా సమాచారం కావాలంటే కష్టం.

అధ్యక్షా, గౌరవ సభ్యులు మాట్లాడుతూ పరిశ్రమలన్నీ కొన్ని ప్రాంతాలలోనే లొకేట్ అవుతున్నాయని, వెనుకబడిన ప్రాంతాలలో కావడం లేదని చెప్పారు. పరిశ్రమలు రావడానికి కారణం సోషల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, కమ్యూనికేషన్స్ తదితర సౌకర్యాలు. అవి ఉంటేనే ఎవరైనా పరిశ్రమలు నెలకొల్పడానికి ముందుకు వస్తారు. ఇలా అనుకూలమైన వాతావరణం ఉన్న చోట పరిశ్రమలు వస్తున్నాయి. ఎక్కడైతే ఇవి లేవో అక్కడ ఎక్కువగా రావడం లేదన్నమాట వాస్తవం. ఎక్కడైతే రా మెటీరియల్ ఎక్కువగా లభ్యమౌతుందో అక్కడ పెద్ద పెద్ద పరిశ్రమలు

వస్తాయి. ప్రభుత్వం కొత్త ఇండస్ట్రియల్ పాలసీలో కొన్ని ఇన్‌సెంటివ్‌లు ఇవ్వడం జరిగింది. దాని ప్రకారం పరిశ్రమలు ఇప్పుడిప్పుడే ఆయా వెనుకబడిన ప్రాంతాలలో వస్తాయని అనుకోవడం జరుగుతోంది. అందుకనే ఈ సమాచారం ఇవ్వడం జరిగింది. రూల్స్ ప్రకారం లోకల్ అభ్యర్థులను తప్పకుండా తీసుకోవాలని ఆదేశాలు ఉన్నాయి. ఎంప్లాయిమెంట్ రూల్స్‌లో టెక్నికల్ మరియు నాన్ టెక్నికల్ పోస్టులు అలాగే స్థానికంగా ఉన్నవారికి ఇవ్వాలని కూడా రూల్స్ ఉన్నాయి. ఎవరైనా ధిక్కరిస్తే చట్ట ప్రకారంగా చర్యలు తీసుకొంటాము. నాకు తెలిసినంత వరకు చేస్తున్నారు. కొంత మంది పారిశ్రామిక వేత్తలు బయట నుంచి లేబర్‌ని తెచ్చుకొని పెట్టుకొంటున్నట్లు విమర్శ వస్తోంది.

లోకల్‌గా తీసుకోకపోతే చట్టపరంగా చర్యలు తీసుకొంటామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, కొత్త ఇండస్ట్రీస్‌కు సంబంధించిన విషయాన్ని గూర్చి ఇక్కడ మనం అర్థం చేసుకోవాలి. పరిశ్రమలు వున్న ప్రాంతాలలోనే ఎక్కువ వస్తున్నాయి. మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాలను ఆనుకుని మెదక్ జిల్లా వుంది. పరిశ్రమలను బౌండరీలలో పెట్టడం జరుగుతున్నది. ఇలా మనం జిల్లాల ప్రాతిపదికగా ఇండస్ట్రీస్‌ను పెట్టాలంటే మనం పరిశ్రమలను పెట్టాలనుకున్న పర్పస్ సర్వ్‌కాదు. మొత్తం రాష్ట్రానికి కొత్త ఇండస్ట్రీస్ పాలసీ వుంది. ఈ న్యూ ఇండస్ట్రీస్ పాలసీని మా ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు అనౌన్స్ చేశారు. దాని తరువాత 20 శాతం ఇన్వెస్ట్‌మెంట్ సబ్సిడీ ఇస్తున్నారు. అప్పర్ లిమిట్ 20 లక్షల రూపాయల వరకు వుంది. వాటికి సేల్స్ టాక్స్‌మీద బెనిఫిట్, పవర్ మీద 25 పర్సెంట్ బెనిఫిట్ ఇచ్చాము. అలా కాకుండా ఈ ప్రాంతం ఆ ప్రాంతం అనుకుంటూ కండీషన్స్ పెట్టుకుంటే, ఈ సరళీకృత పారిశ్రామిక విధానం వల్ల పరిశ్రమలకు వచ్చే లాభం ఏమీ లేదు. అనుకూల పరిస్థితులలో పరిశ్రమలకు అవకాశం కల్పించడమే ప్రభుత్వం విధానం.

గౌరవ సభ్యులు ఎన్.ఆర్.ఐల ఇన్వెస్ట్‌మెంట్స్ గూర్చి అడిగారు. అది సపరేట్ ప్రశ్న. దానిని వారు ప్రత్యేకంగా, విడిగా ప్రశ్నగా అడిగితే నేను ఇన్ఫర్మేషను తెప్పించి ఇస్తాను.

ముఖ్యమంత్రిగారు ప్రకటించిన విధంగా రాష్ట్రంలో పెద్ద ఎత్తున పరిశ్రమలను తీసుకురావాలన్న ఉద్దేశ్యంతో ఈ న్యూ ఇండస్ట్రియల్ పాలసీని తీసుకురావడం జరిగింది. పారిశ్రామిక వేత్తలకు ఇబ్బందులు లేకుండా సింగిల్‌విండో పద్ధతిని ప్రవేశపెట్టాము. స్టేట్ ఇండస్ట్రియల్ ప్రమోషన్ బోర్డు కూడా ఏర్పాటు చేయబడింది. దానికి స్వయానా ముఖ్యమంత్రిగారు ఛైర్మెన్‌గా వుండి ప్రతినెలా ఏవిధంగా నడుస్తున్నదీ, అప్లికేషన్స్ ఎందుకు పెండింగులో వున్నదీ, అన్ని సమస్యలను ఎప్పటికప్పుడు పరిశీలించి డెసిషన్ తీసుకోవడం జరుగుతున్నది. కొత్తగా పరిశ్రమలకు క్లియరెన్స్ ఇచ్చాము. గౌరవ సభ్యులు అడిగారు కావాలంటే లిస్టు పంపుతాము. ఏయే పరిశ్రమ ఏ స్టేజిలో వున్నదీ కూడా తెలుపుతాను.

అధ్యక్షా, స్థానికంగా ఉన్నటువంటి నిరుద్యోగులకు పరిశ్రమలలో తప్పనిసరిగా అవకాశం ఇవ్వాలి. స్థానికంగా పెట్టిన పరిశ్రమలలో నాన్ టెక్నికల్ పోస్టులు స్థానికులకు ఇవ్వాలని ఆల్‌రెడీ రూల్స్ ఉన్నాయి. ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజీ ద్వారా వారిని తీసుకోవాలనే విషయం నేను కొద్దిగా మాట్లాడవలసి ఉంది.. బికాజ్ ఆన్ హ్యాండ్ నాకు సమాచారం లేదు. ఇండస్ట్రియల్ లేబర్‌కు సంబంధించిన సమాచారం కూడా నేను తెప్పిస్తాను. మీరు అన్న దానితో నేను కూడా ఏకీభవిస్తాను. నా నియోజక వర్గంలో పరిశ్రమలు చాలా ఉన్నాయి. స్థానికులకు ఎవరికీ ఇవ్వడంలేదు. పూర్తి సమాచారం తెప్పించి ఎంప్లాయిమెంటు ద్వారా అలాంటిది ఏదన్నా సాధ్యమవుతుందా అనేది మేము తప్పనిసరిగా పరిశీలిస్తాము.

**20 సెప్టెంబర్, 1996**

**ప్రశ్న: ఐఏఎస్, ఐపిఎస్ అధికారులకు ప్రభుత్వం ఇళ్ల స్థలాల కేటాయింపులు జరిపిందా? అయితే, వాటి విస్తీర్ణం ఎంత?**

అధ్యక్షా, సీతాదేవి గారు చాలా పెద్ద సప్లిమెంటరీ అడిగారు. తేది: 19.12.91 న ఎకరం రూ. 75,000 చొప్పున 50 ఎకరాలు ఈ సొసైటీకి ఎలాట్ చేశారు. దానిలో కండీషన్స్ అన్నీ పెట్టారు. 48 ఎకరాలు సొసైటీకి ఇవ్వడం, 2 ఎకరాలు సర్వెంట్స్ కోసం ఇవ్వడం కోసమని అక్కడే ఏపి అర్బన్ సొసైటీకి ఇవ్వడం జరిగింది. 1961 నుంచి ఇంతవరకూ ఎక్కడెక్కడ ఎన్ని ఇళ్ల స్థలాలు, ఏ ప్రాంతాలలో ఇచ్చారని సీతాదేవి గారడిగారు. 1951 నుంచి ఇండివిద్యువల్‌గా చాలా మందికి ఇవ్వడం జరిగింది. అందులో కొందరు రిటైర్ అయినారు, మరికొందరు సర్వీసులో వున్నారు. పైగా ఈ షార్టు నోట్ క్రితం రాత్రి ఇచ్చారు. నా వద్ద ప్రశాసన్‌నగర్‌కు సంబంధించిన ఇన్‌ఫర్‌మేషన్ వుంది.

I have got information. I will give.

అధ్యక్షా, హౌస్ ఆర్డర్‌లో లేదు, మీరు హౌస్ ఆర్డర్‌లోకి తీసుకువచ్చాక నేను జవాబు చెబుతాను.

మీరు ఒక ఇంపార్టెంట్ క్వశ్చన్ వేశారు

I want a clarification from your side.

సభ్యుల యొక్క, హౌస్ యొక్క మూడ్ చూసిన తరువాత, వారు కొంత ఇన్‌ఫర్‌మేషన్ అడుగుతున్నారు. మీరు పోస్ట్‌పోన్ చేసిన దాంట్లో ఉన్న డిఫికల్టీస్ నన్ను ఎక్స్‌ప్లెయిన్

చేయనివ్వండి. ఆ తరువాత మీరు అడిగిన ఇన్ఫర్మేషన్ నేను తెప్పించాలి కదా? ఏ టైపాఫ్ ఇన్ఫర్మేషన్ తెప్పించాలో నాకు క్లారిఫికేషన్ లేకపోతే పోస్ట్‌పోన్ చేసినా, 304 పెట్టినా, దానికి నేను జవాబు చెప్పలేకపోతే ఏదో ఇన్ఫర్మేషన్ దాస్తున్నట్లుగా ఉంటుంది. క్లియర్‌కట్‌గా క్లారిటీ కావాలి. దానికి తగినట్లుగా నా దగ్గర వున్న ఇన్ఫర్మేషన్ చెబుతాను. ఇంకా సఫిషియెంట్ ఇన్ఫర్మేషన్ కావాలంటే పోస్ట్‌పోన్ చేయడానికి నాకు అభ్యంతరం లేదు. గౌరవ సభ్యులు 2 విధాలుగా అడుగుతున్నారు. (1) స్పెసిఫిక్‌గా ప్రశాంత్‌నగర్ హౌసింగ్ కోఆపరేటివ్ సొసైటీకి సంబంధించినంత వరకు నా దగ్గర సఫిషియెంట్ ఇన్ఫర్మేషన్ వుంది. ఇదివరకు ఆఫీసర్స్‌కు ఏ విధంగా ఎలాట్ చేశారనేది చెబుతాను. ఎకరం రూ. 75.000/– చొప్పున 1991లో గత ప్రభుత్వం ఎలాట్ చేసింది. వారు మొత్తం ఒక కోఆపరేటివ్ సొసైటీగా ఫార్మ్ చేసుకున్నారు. కొన్ని కండీషన్స్ కూడా అప్పటి గవర్నమెంట్ పెట్టింది ఆ కండీషన్స్ ప్రకారం అలాట్ చేసుకోవాలి. ఆ కండీషన్స్‌లో, 500 యార్డ్స్ పర్ పర్సన్ ఇవ్వాలని, 10% ఔట్‌సైడ్ ఆఫీసర్స్‌కు, అంటే ఆంధ్ర రాష్ట్రానికి సంబంధించిన అధికారులు ఇతర రాష్ట్రాలలో పనిచేస్తున్న వారికి రిజర్వు చేయాలని నిర్ణయించారు.

1961 నుంచి ఎంతమందికి ఎలాట్ చేశారని అన్నారు. ఇంకా ఎన్ని కోఆపరేటివ్ సొసైటీలు ఈ విధంగా ఫార్మ్ చేసుకున్నారని అడుగుతున్నారు. 1961 నుంచి అంటే సుమారు 30,35 సంవత్సరాల ఇన్ఫర్మేషన్ అడుగుతున్నారు. అయితే ఎక్స్‌క్లూజివ్ ఐఏఎస్, ఐపిఎస్, ఐఎఫ్ఎస్ ఆఫీసర్లకు ఇంకా సొసైటీ లేదు. ఇది ఒకటే పెట్టుకున్నారు. అయితే ఒక ఐఏఎస్ అధికారి కాని, ఐపిఎస్ అధికారి కాని ఇంకొక సొసైటీలో మెంబర్ కావచ్చు. ఆ సొసైటీకి గవర్నమెంట్ ల్యాండ్ అలాట్ చేసి వుండవచ్చు. అందులో కూడా తీసుకున్నారా లేదా అనే ఇన్ఫర్మేషన్ తెప్పించాలి. అదేకాకుండా గవర్నమెంట్ డైరెక్టుగా ఇండివిద్యువల్స్‌కు కూడా ఎలాట్ చేసింది. ఐఏఎస్ ఆఫీసర్స్‌కు కాని, ఐపిఎస్ ఆఫీసర్స్‌కు కాని నామినల్ రేట్ల మీద ఎలాట్ చేయడం జరిగింది.

> **ఒక ఐఏఎస్ అధికారి కాని, ఐపిఎస్ అధికారి కాని ఇంకొక సొసైటీలో మెంబర్ కావచ్చు. ఆ సొసైటీకి ల్యాండ్ అలాట్ చేసి వుండవచ్చు. అందులో కూడా తీసుకున్నారా లేదా అనే ఇన్ఫర్మేషన్ తెప్పించాలి.**

గౌరవ సభ్యులు రాఘవరెడ్డి గారు మొత్తం ఇండిపెండెన్స్ వచ్చిన దగ్గర నుంచి ఇన్ఫర్మేషన్ అడుగుతున్నారు. ఆ ఇన్ఫర్మేషన్ అంతా తెప్పించవలసిన అవసరం ఏర్పడుతుంది. ఈ విధంగా వుంది కనుక మీరు క్లియర్‌గా నాకు డైరెక్షన్ ఇవ్వండి. మీరు ఎలాంటి ఇన్ఫర్మేషన్‌తో నన్ను రమ్మంటే నేను అలా వస్తాను. Otherwise, this information is sufficient for the House.

విద్యాసాగర్‌రావుగారు ఆ ఫైలు ఇవ్వమని అడుగుతున్నారు. మా దగ్గర వున్న ఫైలు గవర్నమెంట్ 1991లో వారికి అలాట్ చేసింది మాత్రమే. అదే మా దగ్గర వుంది. వారు సొసైటీగా ఏర్పడ్డారు. ఆ సొసైటీకి గవర్నమెంటు అలాట్ చేసింది.

అధ్యక్షా, ఇక్కడ 10% ఔట్‌సైడ్ ఆఫీసర్స్‌కు ఇవ్వాలనేది ఉంది. ఆ ఫైలు మూవ్ అవుతోంది. వారు అది క్యాన్సిల్ చేసేసి ఇక్కడ వుండే ఆఫీసర్స్‌కు మాత్రమే ఇవ్వాలని సవరించారు. ఆ ఫైలు సి.ఎం. గారి దగ్గర వుంది. నేను కూడా చూశాను. గవర్నమెంట్ అలాట్ చేసిన ఫైలు పెట్టమంటే నాకు అభ్యంతరంలేదు. అది సొసైటీ వారికి సంబంధించింది. ఎంటైర్ ట్రాన్సాక్షన్, ఇంటర్నల్ అలాట్‌మెంట్ అంతా సొసైటీ చేసుకుంది. అక్కడ ఏమైనా జరిగి వుంటే, రూల్స్ వయొలేట్ చేసి వుంటే, మేము యాక్షన్ తీసుకోవడానికి, వారిని అడగడానికి అవకాశం వుంది. దానిమీద చెప్పవలసిందిగా కోరుతున్నాను.

సర్వెంట్స్‌కి ఎంత అలాట్ చేశారని అన్నారు. వారికి ఇచ్చిన 50 ఎకరాలలో, 2 ఎకరాలు వీకర్ సెక్షన్ హౌసింగ్ సొసైటీకి ఇచ్చారు. సభ్యులు రిపోర్ట్ అడిగారు. 1991లో అలాట్‌మెంట్ చేశారు. అప్పుడు ఆ ప్రభుత్వం ఉండింది. ఈ ప్రభుత్వం వచ్చిన తరవాత ఎవరికి అలాట్‌మెంట్ జరగలేదు. 1991లో ప్రభుత్వం కొన్ని కండీషన్స్‌తో అలాట్‌మెంట్ చేసింది. ఆ వివరాలు అందజేయమంటే అందజేస్తారు. కాని కోఆపరేటివ్ సొసైటీ పేరు, కో-ఆపరేటివ్ సొసైటీకి సంబంధించి ఏమయినా ఇర్రెగ్యులారిటీస్ వుంటే అది కాల్‌ఫర్ చేస్తాను తప్ప సొసైటీకి సంబంధించి రికార్డ్ వారి దగ్గరే వుంటుంది. మా వద్ద వున్న సమాచారం పెట్టమంటే పెడతాను. నేను వారికి వ్రాసాను. ఏవిధంగా అలాట్ చేశారు ఏమిటి ఆ మొత్తం సమాచారాన్ని తెప్పించి ఇస్తాను.

విద్యాసాగర్‌రావుగారు చెప్పినట్లు గీత కార్మికులు ఎవరయితే చనిపోయారో వారి కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వడంలో జాప్యం జరుగుతున్నమాట వాస్తవం. ఆ విధంగా జాప్యం తగ్గించి ఇమ్మీడియెట్‌గా ఎక్స్‌గ్రేషియా ఇచ్చే పద్ధతిని కొంత సరళీకరించి చేయడానికి ఈ రోజు 4 గంటలకు పాలసీ మీద డిస్కస్ చేయడానికి ఆల్ పార్టీ మీటింగ్‌కు మినిస్టర్ గారు అందరినీ ఇన్‌వైట్ చేశారు.

◆◆◆

**21 సెప్టెంబరు, 1996**

**ప్రశ్న: రంగారెడ్డి జిల్లా, కుత్బుల్లాపూర్ మండలం, షాపూర్‌నగర్ 274, 275, 283 సర్వే నెంబర్లు గల పోరంబోకు భూములను ప్రైవేటు వ్యక్తులు దురాక్రమణ చేశారా? అయినచో ప్రభుత్వం తీసుకొన్న చర్యలేమిటి?**

**రెవెన్యూమంత్రి (శ్రీ టి. దేవేందర్ గౌడ్) సమాధానం**

గౌరవ సభ్యులు ప్రశ్నలో నాలుగు సర్వే నెంబర్ల గురించి అడిగారు. సర్వే నెం. 274లో ఆరు ఎకరాల 7 గుంటల భూమి ఉంది. ధరమ్‌సింగ్ అనే స్వాతంత్ర్య సమరయోధుడిది. అది అతను ఎప్పుడో అమ్ముకొన్నాడు. ప్రస్తుతం అక్కడ 31 ఎకరాల 7 గుంటలు ప్రభుత్వ ఆధీనంలో ఉంది. ఇందులో ఎలాంటి ఎంక్రోచ్‌మెంట్లు లేవు. ఖాళీ స్థలం అలాగే ఉంది. సర్వే నెం.283లో 15 ఎకరాల భూమి ఉంది. దీంట్లో 11 ఎకరాల 29 గుంటలు ఎ.పి.ఐ.ఐ.సి. వారు అక్వైర్ చేశారు. మిగతా స్థలం ఫెర్నీ షెన్నాయి, దారూ షెన్నాయి అనే వారి పట్టా ల్యాండ్. అది వారి ఆధీనంలో ఉంది.

ఈనాడు ఇండస్ట్రీ పేరుతో చాలామంది ఇండస్ట్రియలిస్ట్‌లు, పలుకుబడి కల వారు ఇండస్ట్రీలు నెలకొల్పుతామని చెప్పి అలాట్ చేయించుకొన్నారు. ఆ భూములలో ఇండస్ట్రీస్ పెట్టకుండా, కొంత ప్రాంతంలోనే ఇండస్ట్రీ పెట్టి మిగతా స్థలాన్నంతా ఖాళీగా ఉంచారు. ఆ ఖాళీ స్థలం మాటేమిటని గౌరవ సభ్యులు అడిగారు. దీని విషయమై ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకోవాలనుకొన్నది. పరిశ్రమల నిమిత్తమై వందలాది ఎకరాలు రంగారెడ్డి మరియు విశాఖపట్టణం జిల్లాలలో ప్రభుత్వం ఇవ్వడం జరిగింది. ఎ.పి.ఐ.ఐ.సి.వారు కూడా తీసుకొన్నారు. అయిదు, పది ఎకరాలలో ఇండస్ట్రీలు నెలకొల్పుకొని మిగతా 50,60 ఎకరాల భూమిని ఖాళీగా అట్టే పెట్టుకొన్నారు. ప్రభుత్వం ఇండస్ట్రియలిస్టులకు కొన్ని కండీషన్స్ ప్రకారం భూమిని ఇచ్చింది. కాని వారు ఇండస్ట్రీస్ పెట్టకుండా, కండీషన్స్ వయొలేట్ చేశారు. అలా ఎన్ని ఇండస్ట్రీలు ఉన్నాయో గుర్తించమని వారం, 10 రోజుల క్రితమే కలెక్టర్లను అడిగాము. కంప్లీట్‌గా పరిశ్రమల వారీగా, ఇన్‌స్టిట్యూషన్స్ వారీగా ఎవరెవరికి ఎంత ల్యాండ్ ఇచ్చారు. ఆ ల్యాండ్ ఇచ్చే సమయంలో పెట్టిన ఆంక్షలు ఏమిటి, ఆ ఆంక్షలకు అనుగుణంగా వారు చర్యలు తీసుకొన్నారా, వారు చర్యలు తీసుకోకపోతే మనం రిటర్న్ తీసుకోడానికి ఏమి చేయాలో పరిశీలించి, తెలియజేయమని కలెక్టర్లను ఆదేశించడం జరిగింది.

అధ్యక్షా, అది15 ఎకరాల 23 గుంటలు పట్టా భూమి. దీంట్లో 11 ఎకరాల 29 గుంటలు ఎ.పి.ఐ.ఐ.సి. వారు అక్వైర్ చేశారని ఇంతకు ముందే మనవి చేశాను. మిగతాది పట్టాదారు పేరు పైనే ఉంది. బహుశా ఎ.పి.ఐ.ఐ.సి. వారు అక్వైర్ చేసుకొన్న భూమి ఏమైనా ఆక్రమించుకొన్నారో ఏమో? నిన్న ప్రశ్న వచ్చాక ఫిజికల్‌గా వెరిఫై చేయమని సంబంధిత

ఆర్.డి.ఓ.ని, పంపించాము. ఎక్కడా ఆక్రమణలకు గురికాలేదన్నారు. ఎ.పి.ఐ.ఐ.సి. ల్యాండ్ కూడా ఆక్రమణలకు గురి కాలేదన్నారు. ఇది నా నియోజకవర్గంలోనే ఉంది. బహుశా సభ్యులు వేసిన ప్రశ్న ఆ ఆర్ అండ్ బి రోడ్డు ప్రక్కన కొంత మంది గుడిసెలు వేసుకొని ఉన్నారు. దాని గురించి అడిగి ఉంటారు. అది తప్ప మిగతాది లేదని ఆర్.డి.ఓ.,ఎంఆర్.ఓ.లు వెరిఫై చేసి నాకు కన్‌ఫర్మ్ చేశారు.

అధ్యక్షా, డా॥ విజయరామారావుగారు అడిగినప్పుడే ఈ ప్రశ్నకు కూడా సమాధానం నేను చెప్పాను. ఎ.పి.ఐ.ఐ.సి.వారికి ఇచ్చిన ల్యాండ్‌ని, వారు పరిశ్రమల కోసం ఇచ్చారు. కొంత మంది పరిశ్రమలను పెట్టుకొన్నారు. కొంత మంది పెట్టుకోలేదు. పరిశ్రమలకు ఎంత ల్యాండ్ ఇచ్చామన్న సమాచారం మన దగ్గర ఉంది. కానీ, ఎంత ల్యాండ్‌లో పరిశ్రమను ఏర్పాటు చేసి, ఎంత ల్యాండ్ ఖాళీగా ఉంచారన్న వివరాలు వెరిఫై చేసి గానీ చెప్పలేము. వెరిఫై చేయిస్తాను.

అధ్యక్షా, నాగేందర్ గారి దగ్గర ఇన్‌ఫర్మేషను చాలా ఉన్నట్లుగా వుంది. పెద్దలు రాఘవరెడ్డిగారు అడిగారు. వాటిపై ఒక స్పెషల్ ఐ.ఎ.ఎస్. ఆఫీసరును వేసి వెంటనే వెరిఫై చేయించండని చెప్పారు. ఇందులో చాలా ఇండస్ట్రీస్ కాకుండ, సెంట్రల్ ఇండస్ట్రీస్‌వారికి కూడా యివ్వడం జరిగింది. కొన్ని వందల ఎకరాల ల్యాండు నా నియోజకవర్గంలో కూడా వుంది. అక్కడ మునిసిపాలిటీ వారు కనీసం బస్టాండును కట్టడానికి, స్కూల్ బిల్డింగును కట్టడానికి కూడా వారికి స్థలాలు లేవు. అన్నీ ఆ ఇండస్ట్రీస్‌వారే వారి చేతుల్లో పెట్టుకుని కూర్చున్నారు. ఇలా భూమిని తీసుకున్న వారు కొందరు ఇండస్ట్రీస్ పెట్టారు, కొందరు పెట్టలేదు, మట్టిని త్రవ్వడం లాంటివి చేస్తున్నారు. ప్రైవేటు వారు కూడా పరిశ్రమలు పెడతామని భూమి తీసుకుని కొన్ని వందల ఎకరాలను, కొందరు పరిశ్రమలు పెట్టి, కొందరు పెట్టక అలా పెట్టుకుని కూర్చుని వున్నారు. ఈ ఏ.పి.ఐ.ఐ.సి ద్వారా చాలా ఎక్కువ అలాట్‌మెంట్స్ అక్కడ జరిగాయి. కనుక మేము గవర్నమెంటు వారికి ఇచ్చేటప్పుడు ముందుగా ఖచ్చితంగా అమలు జరిగేలా రూల్స్, కండీషన్స్ పెట్టమని చెప్పాము. నేచర్ ఆఫ్ ఇండస్ట్రీస్ బట్టి యిన్ని రోజులలో పరిశ్రమను పెట్టాలనీ, లేకపోతే ఆ భూమిని తిరిగి రెజ్యూం చేసుకునే విధంగా వుండాలి అని చెప్పడం జరిగింది. ఈ విషయం గూర్చి కలెక్టరుగారికి ఆల్‌రెడీ వ్రాయడం జరిగింది. ముఖ్యంగా రంగారెడ్డి, విశాఖపట్టణం మీద వెరిఫై చేయమని, సంబంధిత ఫైల్స్ అన్నింటిని తెప్పించుకుని, కన్‌సర్న్ ఎం.ఆర్.ఓ.ద్వారా రిపోర్టు తెప్పించుకోవలసిందిగా చెప్పాము. కొంత జాప్యం జరిగి ఉండవచ్చు. విషయ ప్రాధాన్యతను బట్టి అవసరం అయితే ప్రత్యేక ఆఫీసర్‌ను వేసి దానిపై సత్వర నిర్ణయం చేయవలసిందిగా కూడా ఆదేశించాము. ఇతర మంత్రులతో మాట్లాడి, వారు చెప్పిన విషయాలను పరిశీలిస్తాము.

**21 సెప్టెంబరు, 1996**

**ప్రశ్న: శంషాబాద్ మండలం, సుల్తాన్‌పల్లి గ్రామంలోని ప్రభుత్వ భూముల దురాక్రమణలకు సంబంధించి విచారణ జరిపేందుకు నియమించిన సభాసంఘం తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించిందా? అయితే, ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?**

**రెవెన్యూమంత్రి (శ్రీ టి. దేవేందర్ గౌడ్) సమాధానం**

అవునండి. సభాసంఘం ప్రభుత్వానికి సమర్పించిన నివేదికను పురస్కరించుకొని, ఆ నివేదికను సవివరంగా పరిశీలించిన పిమ్మట 1358 ఫసల్, ఆంధ్రప్రదేశ్ (టి.ఎ) జాగీర్ రద్దు క్రమబద్ధీకరణ చట్టం క్రింద సంబంధించిన పార్టీలన్నింటికీ నోటీసులను జారీ చేసిన పిదప, ఈ విషయాన్ని పరిష్కరించటానికి 21-6-93 తేదీ మెమో నెం. 4111/అసైన్-111 (3)/87/21, ద్వారా రంగారెడ్డి జిల్లా కలెక్టరుకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. తదనుసారంగా, సంబంధిత పార్టీలందరికీ 1-8-93న నోటీసులను జారీ చేయడం జరిగింది. ఈ విషయం ఇలా ఉండగా, నష్టపడిన పార్టీలు ప్రభుత్వ ఉత్తర్వులను సవాలుచేస్తూ.. హైకోర్టులో రిట్ పిటీషన్ నెం. 12631/93 ను దాఖలు చేశారు. ఈ విషయంలో కౌంటరు అఫిడవిట్‌ను దాఖలు చేయడమైనది. హైకోర్టులో రిట్‌పిటీషన్ పెండింగ్‌లో ఉంది.

అధ్యక్షా, విఠల్‌రెడ్డిగారు ప్రతి విషయానికి నిజాయితీని బయట పెట్టమంటారు. అధ్యక్షా, హౌస్ కమిటీ వేశారు. అందరికీ తెలుసు. ఎంక్వయిరీ చేసి నివేదిక కూడా ఇచ్చారు. ఇచ్చేక గవర్నమెంటు పరిశీలించి రంగారెడ్డి కలెక్టరుకు 1993లో ఆదేశాలు యిచ్చింది. ఆ ఆదేశాలను అనుసరించి రంగారెడ్డి కలెక్టరు సంబంధిత పార్టీలకు నోటీసులు జారీ చేశారు. వాళ్లు హైకోర్టుకు వెళ్లారు. రిట్ పెండింగులో వుంది. దానికి సంబంధించిన కౌంటర్ అఫిడవిట్ కూడా ఫైలు చేశాము.

అది వెరిఫై చేస్తాను అధ్యక్షా, ఇచ్చారో లేదో, హైకోర్టులో అది పెండింగులో వుంది. కౌంటర్ అఫిడవిట్ మొన్ననే వేశాం. హైకోర్టు ఫైండిగ్సు రాగానే తగిన చర్య తీసుకుంటాం.

అధ్యక్షా, ఇదులో 2 అంశాలున్నాయి. హౌస్ కమిటీ రిపోర్టు ఇచ్చాక గవర్నమెంటు ప్రత్యేకంగా జీఓ ఇవ్వాలని అన్నారు. రిపోర్టులో వున్న 2 అంశాల గురించి అప్పటి గవర్నమెంటు ఆ విధంగా నిర్ణయించి ఉంటుంది. "Missing links in the records. Though it is a Government land, there is some doubt about it." అన్న పదాన్ని వాడటంతో అప్పుడు ఉన్న గవర్నమెంటు కలెక్టరుకు ఆదేశాలు ఇచ్చి, ఈ 2 పాయింట్సు వెరిఫై చేసి నిర్ణయం తీసుకోమని కోరడం జరిగింది. దానిపైన ఆయన నోటీసులు జారీ చేశారు.

హైకోర్టు స్టే చేశారు కనుక ఫర్దర్‌గా ప్రొసీడ్ కాకుండా We decide the main objection. 14-12-93 న వారు చెప్పడం జరిగింది. ప్రభుత్వం కౌంటరు అఫిడవిట్సు ఫైలు చేసింది.

అధ్యక్షా, హౌస్ కమిటీ రికమండేషన్స్ చూడండి. In the light of the findings of the Committee, the Committee recommends to the Government to take appropriate action. దానిపైన గవర్నమెంటు రంగారెడ్డి కలెక్టరును Whether Jagirdar is entitled to Ryotwari patta in the reference to the said land as per the provisions of the Act 1355 Fasli and whether occupancy rights in respect of the land in their possession were acquired? ఈ 2 పాయింట్సు పైన వెరిఫై చేసి ఇమీడియేట్‌గా యాక్షను తీసుకోమని చెప్పారు. what the Government in 1993 said. దీనిపైన వారు నోటీసులు యిచ్చారు. అందువల్ల వారు హైకోర్టుకు వెళ్ళారు.

1987లో హౌస్ కమిటీ రిపోర్టు వచ్చింది. 1993లో తిరిగి ఆగిపోయింది. ఆపింది మేము కాదు మీరే. మాకు ప్రశ్న వచ్చింది. ఆ తరువాత రికార్డులు తెప్పించుకున్నాము. ఇప్పటివరకు ఈ విషయం నా నోటీసుకు రాలేదు. హౌస్ కమిటీ రిపోర్టు వచ్చిన తరువాత ఏమీ చేయకుండా 1993లో మీరు కలెక్టరుగారికి డైరెక్షన్ ఇచ్చారు. మేము చేసింది కావచ్చు. మీరు చేసింది కావచ్చు. మీరు కమిటీ రిపోర్టును బేస్ చేసుకొని కలెక్టరు నోటీసు ఇచ్చారు. దానిని పట్టుకొని వారు హైకోర్టుకు వెళ్లారు. ఈ విధంగా జరిగింది గానీ మేము నిద్రపోయాము అనేది పొరబాటు. నిద్రపోయే ప్రసక్తి లేదు. హైకోర్టులో పెట్టినదానిమీద కౌంటర్‌గా ఫైల్ చేయడం జరిగింది. దీనిని ఏ విధంగా చేయాలనేదానికి....

**రికార్డులు తెప్పించుకున్నాము. ఇప్పటివరకు ఈ విషయం నా నోటీసుకు రాలేదు. హౌస్ కమిటీ రిపోర్టు వచ్చిన తరువాత ఏమీ చేయకుండా 1993లో మీరు కలెక్టరుగారికి డైరెక్షన్ ఇచ్చారు.**

స్టే ఆర్డర్ గ్రాంట్ చేసినట్లు హైకోర్టు క్లియర్‌గా చెప్పింది. దానికి ఎఫిడవిట్‌గా కౌంటర్‌ఫైల్ చేశాము. గవర్నమెంట్ ప్లీడర్‌కు చెబుతాము. కేసు త్వరగా డిస్‌పోజ్ అయ్యే విధంగా యాక్షన్ తీసుకోమని చెప్పడం జరుగుతుందని మీద్వారా తెలియజేస్తున్నాను.

Yes, it is there. దీనిని వెరిఫై చేస్తాను. కేసు మాత్రం ఉంది.

◆◆◆

**23 సెప్టెంబరు, 1996**

**ప్రశ్న: హైదరాబాద్ అర్బన్ ఎగ్లోమరేషన్ క్రింద పట్టణ భూగరిష్ట పరిమితి చట్టం వర్తించకుండా శ్రీ పి. నరసింహారెడ్డి, ప్రతాపరెడ్డిలు వందలాది ఎకరాల భూమిని మరుగున పరిచి ఉంచిన విషయం వాస్తవమేనా? దోషులను శిక్షించుటకు ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?**

**రెవెన్యూమంత్రి (శ్రీ టి.దేవేందర్ గౌడ్) సమాధానం**

అవునండి. శ్రీ పి. నరసింహారెడ్డి, ఆయన కుమారులు కలిగివున్న ఇతర పట్టా భూములకు అదనంగా జి.పి.ఎ. హోదాలో కూకట్‌పల్లి గ్రామంలో ఆయన మొత్తం 132.35 ఎకరాల విస్తీర్ణం గల భూమిని కలిగివున్నారు. శ్రీ ప్రతాపరెడ్డి కూడా కూకట్‌పల్లిలో ఆయన భార్య కలిగివున్న 3.06 ఎకరాల భూమికి అదనంగా 90.16 ఎకరాల భూమిని కలిగి వున్నారు. కానీ, వారు హైదరాబాదులోని పట్టణ భూగరిష్ట పరిమితి ప్రత్యేక అధికారి, సమర్ధ అధికారవర్గం ముందు, 1976, పట్టణ భూమి (సి.ఆర్. చట్టంలోని 6 (1) వ విభాగం క్రింద స్టేట్‌మెంట్లను దాఖలు చేయలేదు.

శ్రీ పద్మారావు అనే ఒక వ్యక్తి 1995-1996 సంవత్సరాలలో విన్నపాలు చేశారు. శ్రీ బి. వెంకటేశ్వరరావు, తదితర శాసనసభ్యులు కూడా 9-2-1996న విన్నపాలు చేశారు.

సవివరమైన నివేదికను ప్రభుత్వానికి పంపవలసిందిగా కోరుతూ, 1995లో అందిన విన్నపాన్ని 20-11-1995 తేదీన 9-2-1996 తేదీన అందిన విన్నపాన్ని 24-5-1996 తేదీన హైదరాబాద్‌లోని పట్టణ భూగరిష్ట పరిమితి ప్రత్యేక అధికారి, సమర్ధ అధికార వర్గానికి పంపడం జరిగింది. డిక్లరేషన్లు దాఖలు చేయనందుకు హైదరాబాద్‌లోని పట్టణ భూగరిష్ట పరిమితి ప్రత్యేక అధికారి, సమర్ధ అధికార వర్గం భూమి యజమానిపై చర్యను ప్రారంభించారు. చట్టంలోని 6 (1) వ విభాగం క్రింద స్టేట్‌మెంట్‌ను దాఖలు చేయాలని చట్టంలోని 6 (2) విభాగం క్రింద నోటీసులు జారీచేయడం జరిగింది. గృహ నిర్మాణ సహకార సంఘాల పేరుతో అమ్మకాలు చేస్తున్న భూముల విషయంలో లే అవుట్‌ను అనుమతించవద్దని హైదరాబాదులోని పట్టణాభివృద్ధి సంస్థ వైస్- ఛైర్మెన్‌కు కూడా ఒక లేఖ వ్రాయడం జరిగింది. పై భూములకు ఎలాంటి రిజిస్ట్రేషన్ చేయవద్దని రంగారెడ్డి జిల్లా డిస్ట్రిక్ట్ రిజిస్ట్రారు జాయింట్ సబ్- రిజిస్ట్రారుకు కూడా లేఖ వ్రాయడం జరిగింది.

చట్టంలోని నిబంధనలను పురస్కరించుకొని, అతియ మహ్మదీ బేగం వర్సెస్ ఉత్తరప్రదేశ్ రాష్ట్రం కేసులు సుప్రీంకోర్టు రూలింగ్‌ను పరిశీలించిన తరువాత, హైదరాబాద్‌లోని పట్టణ భూగరిష్ట పరిమితి ప్రత్యేక అధికారి, సమర్ధ అధికార వర్గం, ఆ

భూములను పట్టణ భూగరిష్ట పరిమితి చట్టంలో నిబంధనలు వర్తించని భూములుగా పరిగణించి, చట్టంలోని (1) విభాగానికి గల 11 వ వివరణ ప్రకారం, ఎప్పుడైనా భూములు ఖాళీ భూములుగా అయినప్పుడు చట్టంలోని 15వ విభాగం క్రింద భూ యజమానులు తప్పనిసరిగా స్టేట్‌మెంట్‌ను సమర్పించాలని పేర్కొంటూ, తదుపరి చర్యను విరమించారు. అయితే, హైదరాబాద్‌లోని భూసంస్కరణలు, పట్టణ భూగరిష్ట పరిమితి శాఖ కమీషనర్ 7-6-96 తేది గల తమ లేఖలో హైదరాబాద్‌లోని పట్టణ భూగరిష్ట పరిమితికి చెందిన మాజీ ప్రత్యేక అధికారి, సమర్థ అధికార వర్గాన్ని ఆదేశించారు. ఈ విషయం పరిశీలనలో ఉంది.

రాజేశ్వరరావుగారు మాట్లాడుతూ సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ఏమిటని అడిగారు. అది ఇక్కడ అప్లయ్ అవుతుందా? ఎం.ఎన్.రావు సుప్రీం కోర్టు జడ్జిమెంట్‌ని కోట్ చేస్తూ రాంగ్ ఇంటర్‌ప్రిటేషన్ చేస్తున్నారు. ఎవరికి వీలుగా వారు ఇంటర్‌ప్రెట్ చేస్తున్నట్లు వుంది. సుప్రీంకోర్టు యి.ఎల్.సి. యాక్ట్ రాకముందు అగ్రికల్చర్ ల్యాండ్ అయితే ఇది వర్తించదు అని చెప్పారు. ఆ ఎక్స్‌టెంట్‌లో మాత్రమే వారు చెప్పారు. ఇక్కడ సుప్రీంకోర్టు జడ్జిమెంట్ వస్తుందా, లేదా అనేది వుంది. నేను వచ్చిన తరువాత నాకు శాసనసభ్యులు రిప్రజంటెషన్స్ ఇచ్చారు. మేము వెంటనే రిపోర్టు పంపమని డిపార్ట్‌మెంట్‌కి పంపాము. నార్మల్‌గా చాలా వస్తాయి. ఇది కూడా అట్లాగే పంపాము. మూడు నెలలకి మా వాళ్ళు అడిగారు. దీని మీద ఏం యాక్షన్ తీసుకుంటున్నారు. జడ్జిమెంట్ అప్లయ్ అవుతుందా, కాదా అనేది అడిగారు.

1972 నుంచి అగ్రికల్చర్ సీలింగ్ యాక్ట్ రాకముందు నుంచే కూడా సీలింగ్ యాక్ట్ వచ్చింది. తప్పించుకున్నారు. గోకుల్ మిల్క్ సొసైటీని పెట్టారు. 1980లో మిల్క్ సొసైటీ ఎక్కడకు పోయిందో తెలియదు. తరువాత నరసింహారెడ్డి పేరుతో మారింది. రెవెన్యూ రికార్డ్స్‌లో ఎట్లా వచ్చిందో అనుమానాస్పదంగా ఉంది. చాలా ఖరీదయిన భూమికి సంబంధించిన వ్యవహారం. కనుక గౌరవ సభ్యులు అడిగినట్లు నేను మీ ద్వారా కోరేది సెపరేట్ హౌస్ కమిటీని వేద్దాము. ఈ హవుస్ కమిటీ కూడా వెంటనే మీట్ అయి తొందరగా, మూడు నెలల్లోగా చెయ్యాలి. సంవత్సరం, రెండు సంవత్సరాలు అంటూ టైమ్ తీసుకోకుండా వెంటనే రిపోర్టు ఇవ్వాలి. పరిస్థితి ఎట్లా ఉందంటే, గవర్నమెంటులో ఫైలు నడుస్తోంది. ఈ లోగానే ల్యాండ్ అమ్మేశారు. రిజిస్ట్రేషన్ ఆఫీసర్స్, రెవెన్యూ అధికారులు, అర్బన్ లాండ్ సీలింగ్ అధికారులు ఇంత మందితో జరిగిన వ్యవహారం. ఈ విధంగా బహిరంగంగా చేస్తున్నారు. రికార్డ్స్‌ను పరిశీలిస్తున్నారు.

ఈ లోగానే ల్యాండ్ అయిపోయింది. సంబంధిత అధికారులు ఎవరు కారకులో అనేది వుంది. మీ ద్వారా గౌరవ సభ్యులను కోరేది, హవుస్ కమిటీ ద్వారా పరిశీలన చేసి, ఏ అధికారులు తప్పు చేశారో వారిని కూడా పాయింట్ అవుట్ చేయండి. వారి మీద కఠినంగా చర్య తీసుకోవాలి. మిగతా ల్యాండ్ ఏ విధంగా టేకోవర్ చెయ్యాలి, ఏ విధంగా నిర్ణయం

చెయ్యాలి అనే వాటిపై రికమండేషన్స్ ఇవ్వండి. లేకపోతే మేము వెంటనే రేపే, సీనియర్ ఐ.ఎ.ఎస్. అధికారితో ఎంక్వయిరీ వేస్తాము. దానికయినా సిద్ధంగా ఉన్నాము. హవుస్ కమిటీ టైం బౌండ్ ప్రోగ్రాం పెట్టుకుని కంప్లీట్ రిపోర్టు ఇవ్వడానికి సిద్ధమయితే, ప్రభుత్వానికి ఎటువంటి అభ్యంతరం లేదు. గౌరవ సభ్యులు నిర్ణయించాలి.

మీ ద్వారా గౌరవ సభ్యులను కోరేది ఒకటే; ఇక్కడ ఎలాంటి పొలిటికల్ మోటివ్స్ లేవు. ఒక విషయం తెలియచేయాలి సీలింగు యాక్టులు ఉన్నాయి. గరిష్ఠ పరిమితి చట్టం కూడా వుంది. ఒక వ్యక్తి 443 ఎకరాల్ని వివిధ రకాలుగా ట్రాన్సాక్షన్ చేశారు. నాలుగు గజాలు కూడా గవర్నమెంటుకు సరెండరు చేయకుండా ఈ విధమైన ట్రాన్సాక్షన్స్ చేసిన వ్యవహారంపై చర్య తీసుకుంటాము. ఈ రాష్ట్రంలో మనయొక్క చట్టాలను ఇంప్లిమెంటు చేసే ఏజెన్సీలను ఈ వ్యవహారం వెక్కిరిస్తున్నది. ఈ అంశాన్ని మొత్తం ప్రజలు చూస్తున్నారు. ఈనాడు ల్యాండు సీలింగు చట్టం చేసినపుడు, అర్బన్ ల్యాండు సీలింగు చట్టం చేసినపుడు ప్రజలు చాలా ఎక్స్‌పెక్టు చేశారు. పేద ప్రజలు ఆ మిగులు భూములను పంచుతారని మాకు వస్తుందని ఆశించారు. చట్టం చేసిన తరువాత చిత్తశుద్ధిని నిలదీస్తున్నారు. చట్టాన్ని అమలు చేస్తే బాగుంటుంది. అందుకు పర్యవేక్షించే వ్యవస్థలన్నింటిని ఇలాంటి వ్యవహారాలు వెక్కిరిస్తున్నాయి. శాసనసభ్యులను ఎవరిని కూడా దూషించడం లేదు; ఇంకో విధంగా మాట్లాడడం లేదు. ఆ అవసరం కూడా లేదు. అలాంటి వ్యవహారం ఒకటి ప్రత్యేకంగా వచ్చింది. దీంట్లో గౌరవసభ్యులు అంతా పాయింట్ అవుట్ చేశారు. 1987లో రిజిస్ట్రారుకు యిటువంటి భూములను రిజిష్టరు చేయవద్దని ఆర్డర్స్ ఇచ్చారు. కాలనీలు వచ్చాయి, ప్రజలు ఉండిపోయారు, వందలాది మంది గృహాలు కట్టుకున్నారు.

**చట్టం చేసిన తరువాత చిత్తశుద్ధిని నిలదీస్తున్నారు. చట్టాన్ని అమలు చేస్తే బాగుంటుంది. అందుకు పర్యవేక్షించే వ్యవస్థలన్నింటిని ఇలాంటి వ్యవహారాలు వెక్కిరిస్తున్నాయి.**

ఈ విధంగా ట్రాన్‌సాక్టు అవుతావున్నది. 1972 నుంచి అంటే 25 సంవత్సరాలు నుంచి జరుగుతావున్నది. యీ వ్యవహారంపై మీరు స్పెసిఫిక్‌గా చాలా రోజులు తీసుకోండి, రెండు, మూడు నెలలు తీసుకోండి, రిపోర్టు చేయండి? తరువాత దాన్ని బట్టి చర్య తీసుకుంటాము. లొసుగులుంటే ప్రభుత్వ యంత్రాంగం తప్పిదాలు వుంటే, ఏ విధంగా చేయాలో మీరు రెకమండ్ చేయండి. చాలా విషయాలు బయటకు వస్తాయి. ఒక కేసు కాదు, ఎన్ని కేసులు అయినా డిఫెక్టు వుంటే చట్టాన్ని ఏవిధంగా సరిచేసుకోవాలనే విషయాలు ఎన్నో బయటకు వస్తాయి. దానికోసం ఒప్పుకున్నాను అని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. రెండవది – గౌరవసభ్యులు చాలా కేసులు ఉన్నాయని, అల్వాల్‌లో ఉన్నాయని, సరౌండింగ్సులో ఉన్నాయని, రంగారెడ్డి జిల్లాలో, హైదరాబాదు నగరంలో ఇలాంటివి ఉన్నాయని చెపుతున్నారు.

అధికార యంత్రాంగం వున్నది. నిస్సంకోచంగా మీరు ఏ ప్రశ్నలు అడిగినా వారు చెపుతారు. హౌసు కమిటీని వేస్తున్నారు. మీరు వెయ్యలేదు. మేము అడిగాము అని కాకుండా, గవర్నమెంటులో కొన్ని వందల, వేల కేసులు వున్నాయి, అన్ని కేసుల్లో కూడా ఈ విధంగా చేశారు అని అనడం లేదు. చాలా కేసులను వారు పరిశీలన చేస్తున్నారు, ఇంతకంటే ప్రాధాన్యమైనది ఉన్నదని నేను కూడా అనడం లేదు. ప్రధానమైన అంశం భూమి. భూపరిమితి చట్టం, ల్యాండు సీలింగు ఏవిధంగా అతిక్రమించబడింది? అన్ని విషయాలు బయటకు వస్తాయి. ప్రజలందరు చూస్తున్నారు. మనమందరం, ప్రజా ప్రతినిధులం పట్టించుకుని చట్టంలో వున్న లొసుగులను తొలగించి, అమలు పరచడానికి సూచనలు చేయండి. ఇటువంటివి అన్నీ బయటకు వస్తాయి.

మీరు మిగతా వివరాలు కూడా తెలియచేసినట్లయితే, వాటి మీద విచారణ జరపడానికి మేము వెనకాడబోము. కాబట్టి ఇంకా ఇటువంటి విషయాలుంటే మా దృష్టికి తీసుకొనిరండి, ఎంత పెద్దవాళ్ళు అయినా వారి మీద విచారణ ఖచ్చితంగా చేయిస్తాం. దాని ఫలితాలు ఏమిటో కూడా సభ ముందు పెట్టడానికి నేను మాత్రం వెనుకాడబోనని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. ఇది ఒక ఇండివిడ్యుయల్ వ్యవహారం కాదు. మొత్తం వ్యవస్థనే క్వశ్చన్ చేస్తున్నాయి ఇటువంటి కేసులు. కాబట్టి వీటిపైన మనం సీరియస్‌గా ఉంటే, దీనికి సంబంధించిన పరిష్కార మార్గాన్ని కనుగొనవలసిన నైతిక బాధ్యత మన అందరిపైన కూడా వుందని నేను మీ ద్వారా అందరికీ తెలియచేసుకొంటున్నాను. హౌస్ కమిటీ వేద్దాం. మిగతా అంశాలు కూడా ఉన్నట్లయితే మీరు తీసుకొనిరండి. అన్ని పార్టీల లీడర్స్‌తో మీటింగ్ పెట్టి, మనమందరం కూర్చొని, అధికారులను కూడా కూర్చోపెడదాం. ఎవరెవరు ఏయే ఇష్యూలను తీసుకొనివస్తారో వాటన్నింటిపైన తప్పకుండా విచారణ జరిపిద్దాం. ఈ విషయాలన్నింటిపై ఒక గంటలో చర్చించాలంటే సాధ్యం కాదు. స్పీకర్‌గారు అనుమతిస్తే, ఒక రోజు పూర్తిగా ఈ అంశాలపైనే చర్చ జరపవచ్చు. లెట్ అజ్ డిస్కస్ ఇన్ ది అసెంబ్లీ. అన్నీ డిస్కస్ చేయడానికి మాకేమి అభ్యంతరంలేదు. కాబట్టి ఒక రోజు ఈ విషయాల మీద డిస్కస్ చేయడానికి మీటింగ్ పెట్టుకొందాం. గౌరవ సభ్యులు రాఘవరెడ్డిగారు మాట్లాడుతూ, భాగ్యనగర్ సొసైటీ గురించి చెప్పారు. ఇందులో అతనే ఇన్‌వాల్వ్ అయ్యాడు కాబట్టి ఆ అంశాన్ని కూడా మీరు టర్మ్స్ ఆఫ్ రెఫరెన్స్‌లో చేర్చవలసిందిగా కోరుతున్నాను.

◆◆◆

**25 సెప్టెంబరు, 1996**

**ప్రశ్న: విజయనగరం జిల్లాలో ఈనాం భూములకు పట్టాలు పంపిణీ చేసే ఉద్దేశం ప్రభుత్వానికి ఉందా?**

అధ్యక్షా, గౌరవసభ్యులు నేను ఇచ్చిన సమాధానాలతో సంతృప్తి చెందలేదు. కాని నేను ఈ విషయానికి సంబంధించి ఇన్ఫర్మేషన్ తెప్పించుకొని చూశాను. బహుశా వారు సర్వే నెంబర్ పొరపాటుగా వేసి అడిగినట్లున్నారు. వారు చెప్పిన సర్వే నెంబర్స్‌కు సంబంధించి చెప్పాను. నేను ఈ విషయమై బ్యాక్ గ్రౌండ్ తెలుసుకొనేందుకు పేపర్స్ తెప్పించాను. 1760 సం.లో విజయనగరం మహారాజావారు 633 ఎకరాలు ఇనామ్‌గా ఇచ్చారు. ఆ ఇనామ్ ల్యాండ్స్‌ను వేదుల వారి రైతులు, పొట్టివారి రైతులు 316 ఎకరాల చొప్పున పంచుకొన్నారు. సభ్యులు చెప్పిన సర్వే నంబర్స్ అయితే పొట్టివారి రైతులు తమ భూముల్ని రైతులకిచ్చేశారు. వేదులవారి రైతులు భూదాన యజ్ఞసమితికి ఇచ్చినది వాస్తవం. అక్కడి వారు ఇచ్చేవారు. దాని తరువాత వాళ్ళు ఇచ్చిన ల్యాండ్స్ ఇనామ్‌ల్యాండ్స్ కాబట్టి పట్టాలు ఇవ్వడం జరిగింది. ఇనామ్ అబాలిషన్ క్రింద కొంతమందికి పట్టాలివ్వడం జరిగింది. ఇంకా కొంతమంది 60,70 ఎకరాల వరకు సేద్యం చేసుకొంటున్నారు అని మా వాళ్ళు చెపుతున్నారు. వారు ఎప్పుడయితే పట్టాలకోసం అప్లయ్ చేసుకొన్నారో, ఆ టైములో తహశీల్దారు రెఫ్యూజ్ చేశాడు. కావాలంటే డిలే కండొనేషన్ పిటిషన్ పెట్టుకొనే అవకాశం చట్టంలో ఉంది. ఆ విధంగా చేసుకోమని చెపుతున్నాను. అయినా కూడా ఏదైనా ప్రాబ్లమ్ ఉంటే, గౌరవ సభ్యులు నా దగ్గరకు రమ్మనండి. నేను సంబంధిత ఆఫీసర్స్‌తో డిస్కస్ చేసి సమస్య పరిష్కారం చేస్తామని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

అధ్యక్షా, నేను ఇంతకు ముందే తెలియచేసినట్లుగా ఇంకా కొన్ని ఫర్దర్ పర్టిక్యులర్స్ కావాలి. నేను గౌరవ సభ్యుల్ని కూడ అదే అడుగుతున్నాను. మీరు ఇవ్వండి. నేను తగు విధంగా అధికారుల మీద చర్య తీసుకొని, అసలు సాగుదార్లకు న్యాయం చేకూరుస్తాం.

◆◆◆

**27 సెప్టెంబర్, 1996**

## ప్రశ్న: మల్కాజ్‌గిరి మున్సిపాలిటీలోని శ్మశాన వాటిక భూమి కబ్జాపై ప్రభుత్వ చర్యలేవి?

అధ్యక్షా, గౌరవ సభ్యులు తెలియజేసినట్లుగా మొత్తం ఒక ఎకరం పది గుంటల విస్తీర్ణం గల భూమి ఆక్రమణకు గురయింది. రెండవది, మున్సిపాల్టీల్లో ఉన్న శ్మశాన వాటికలకు ఆయా మున్సిపాల్టీ వాళ్ళే ప్రహరీ గోడలు కట్టి, రక్షించవలసిన బాధ్యత వారి మీద ఉంది. ఆల్రెడీ ఆ మున్సిపాల్టీ వాళ్ళు కొన్ని శ్మశాన వాటికలకు ప్రహరీగోడలు కట్టారు. కాకపోతే, మల్కాజ్‌గిరి మున్సిపాల్టీలో మొత్తం 81 గ్రేవ్ యార్డ్స్ ఉన్నాయి. వాటి అన్నింటికి గోడలు కట్టాలంటే మున్సిపాల్టీ దగ్గర డబ్బులు లేవు. నిధులు రాగానే కడతామని వారు చెప్పారని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లు, డిమార్కేషన్ జరగవలసిన అవసరం ఉంది. కొన్ని చేశారు. నేను కూడా మల్కాజ్‌గిరి మున్సిపాల్టీ వాళ్ళను అదే ఇన్‌ఫర్‌మేషన్ అడిగాను. వాళ్ళకు హాండోవర్ చేయవలసిన అవసరం వుంది.అయితే కొన్ని మాత్రమే చేశారు, కొన్ని చేయలేదు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మున్సిపాల్టీలలో ఉన్న గ్రేవ్ యార్డ్సును డిమార్కేట్ చేసి, లోకల్ బాడీస్‌కు అప్పజెప్పేటట్లు చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ల్యాండ్ ఎన్‌క్రోచ్‌మెంట్ యాక్ట్ క్రింద వారి మీద చర్యలు తీసుకోవడం ప్రారంభించారు. అదేవిధంగా డిమార్కేట్ చేసి, మున్సిపాల్టీకి ఇవ్వడం జరుగుతుంది. లోకల్ బాడీస్‌కు ఉన్న ఫండ్స్ లభ్యతను బట్టి ప్రొటెక్షన్ కోసం కాంపౌండ్ వాల్స్ కడుతున్నారు. కాబట్టి ఈ కార్యక్రమం అంతా మున్సిపాల్టీ వాళ్లు తీసుకోవలసిన కార్యక్రమం. మేము మాత్రం డిమార్కేట్ చేసి ఇవ్వడం జరుగుతుంది.

అధ్యక్షా, స్మశాన వాటికలను కూడా కబ్జా చేయడం నిజంగా ఆందోళన కలిగిస్తున్నది.81 గ్రేవ్ యార్డ్స్ ఐడెంటిఫై చేశాం - ఆ మున్సిపాల్టీ మొత్తం కలుపుకుని. అయితే వాటిలో చాలా వరకు హ్యాండోవర్ చేసినా, ఇంకా కొన్ని హ్యాండోవర్ చేయవలసిన అవసరం ఉంది. మున్సిపాల్టీ, హుడా వాళ్లు కలిసి చేయవలసిన కార్యక్రమం ఇది. ఎందుకంటే ఇది చాలా ముఖ్యమైన మున్సిపాలిటీ. 87 గ్రేవ్ యార్డ్స్ మొత్తం విస్తీర్ణం 27 ఎకరాలు మాత్రమే. అయితే పెరుగుతున్న జనాభాకు ఇది సరిపోదు. అయినా, వాటిని కూడా ఇల్లీగల్‌గా ఆక్రమించుకుంటున్నారు. ఆ ఎన్‌క్రోచ్‌మెంట్స్ ఆపడానికి మా రెవిన్యూ డిపార్ట్‌మెంట్ వాళ్ళకు కూడా చెప్పాను. మున్సిపాల్టీలకు హ్యాండోవర్ చేసినప్పటికీ మీరు కూడా వాచ్ చేస్తూ ఉండండి అని. అటువంటివి ఏదైనా నోటీసుకు వస్తే, వెంటనే వాటిని ఆపుచేయమని చెప్పడం జరిగింది.

లోకల్ బాడీస్‌కు కొంత డబ్బు ఇచ్చి అయినా సరే ప్రొటెక్షన్ చేయవలసిన అవసరం ఉంది. గ్రేవ్ యార్డ్స్ మధ్యలో ఉన్నాయి. సైడ్‌లో ఉన్నవారు మెల్లమెల్లగా ఆక్రమించుకున్నారు. వీటిని అరికట్టేందుకు చర్యలు తీసుకొంటాం. అదేవిధంగా ఎవరెవరు ఆక్రమించుకున్నది వారి పేర్లు, వారి మీద తీసుకున్న చర్యలు, కేసులున్నట్లయితే, వాటి యొక్క స్టేజ్ వివరాలు అన్నీ తప్పనిసరిగా తమరి ద్వారా వాళ్ళకు అందిస్తాం.

**28 సెప్టెంబరు, 1996**

ప్రశ్న: **అన్నవరంలో మూతపడిన స్పినింగ్ మిల్లును తెరిచే ప్రతిపాదన ప్రభుత్వం ఉన్నదా? ముఖ్యమంత్రి తరపున రెవెన్యూ శాఖ మంత్రి (శ్రీ టి. దేవేందర్‌గౌడ్) సమాధానం**

దీనిని బి.ఐ.ఎఫ్.ఆర్ క్లోజ్ చేయాలని ఫైనల్‌గా చెప్పడం జరిగింది. దీంట్లో 127 మంది కార్మికులు పనిచేస్తున్నారు. దీనిని రివైజ్ చేయడానికి అవకాశం లేదు. దానిపై అప్పీలుకు కూడా ఎవరూ వెళ్ళలేదు. కనుక హైకోర్టు లిక్విడేటరును ఎప్పాయింటు చేసింది. లిక్విడేటరు ద్వారా క్లోజ్ చేయడం జరుగుతుందని మీ ద్వారా వారికి తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, మొత్తం రూ.97 లక్షలు రివైవ్‌కు కావాలని మొదట్లో అనుకున్నారు. ఆ రూ.97 లక్షలు రాజీవ్ అనే వ్యక్తి తీసుకువస్తానని చెప్పారు. ఆ తరువాత కాకతీయ టైక్స్‌టైల్స్ వాళ్ళు రూ.50 లక్షలు పెట్టి తీసుకుంటామని మొదట్లో పెట్టడం, మరి దేనివలనో ప్యాకేజీ ఇవ్వకుండా వెనక్కుపోవడం వలన చివరగా బి.ఐ.ఎఫ్.ఆర్‌లో మూడుసార్లు హియరింగ్ జరిగిన తరువాత వారు ముందుకు రాని కారణం చేత ఫైనల్‌గా 26-12-95 నాడు మిల్లు మూసివేతకు చెప్పారు. బి.ఐ.ఎఫ్.ఆర్ రిజిస్ట్రార్ దానిని 3-1-96న హైకోర్టు ఒపీనియన్‌కు పంపించడం జరిగింది. కానీ ఎలాంటి ప్రపోజల్స్ రాని కారణంగా చాలాసార్లు హియరింగ్‌కు వేసిన తరువాతనే, చాలా అవకాశాలు ఇచ్చిన తరువాతనే దీనిని రివైవ్ చేయడానికి అవకాశం లేదని నిర్ణయం తీసుకున్నారు. 1990వ సంవత్సరంలోనే రూ.1 కోటి, 96 లక్షలు ఎక్యూమిలేటెడ్ లాసెస్ వున్నాయి. ఇప్పటికి రూ.4 కోట్లో లేదా రూ.5 కోట్లకు వచ్చిందని అంటున్నారు. ఇది ప్రయివేట్ ఫ్యాక్టరీ. కనుక ఎలాంటి స్కోప్ లేదనే ఉద్దేశంతో బి.ఐ.ఎఫ్.ఆర్ ఒపీనియన్ ఇచ్చింది. ఆ తరువాత ఎవరు ముందుకు రాని కారణంగానే హైకోర్టు లిక్విడేటర్ పరిధిలోకి వచ్చిందని చెప్పడం జరిగింది. ప్రపోజల్స్ అన్నీ వాళ్ళ దగ్గర వుంటాయి. ఫైనల్ డెసిషన్ కోర్టు వారు తీసుకుంటారు.

అధ్యక్షా, వ్యవహారం ప్రభుత్వానిది కాదు. ఇంతకంటే దీనికి స్కోప్ లేదని, మూసివేయమని క్లియర్‌గా బి.ఐ.ఎఫ్.ఆర్ చెప్పింది. అయితే హైకోర్టు లిక్విడేటర్స్ వాళ్ళు కొద్దిగా దానిపైన చర్య తీసుకోవాలి. ఫైనాన్షియల్ ఇనిస్టిట్యూషన్స్ కొన్ని ఇచ్చాయి. వాస్తవమే. వారికి అడ్వకేట్‌ను ఎప్పాయింట్ చేశారు.

అధ్యక్షా, ఈ మిల్లులో 127 మంది కార్మికులు పనిచేస్తున్నారు. 1982వ సంవత్సరంలో మిల్లు కట్టారు. 1987వ సంవత్సరంలో ప్రొడక్షన్‌కు వచ్చి, 1989వ సంవత్సరంలో సిక్ అయిపోయింది రెండు సంవత్సరములు మాత్రమే పనిచేయడం, తరువాత సిక్ అయిపోయింది. సిక్ అయిన తరువాత బిఐఎఫ్ఆర్ ఇండస్ట్రియల్ రీ కన్‌స్ట్రక్షన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను వాళ్ళు నోడల్ ఏజెన్సీగా పెట్టి ఏమయినా దీనిని రివైవ్ చేయడానికి అవకాశాలు వున్నాయా అనేది పరిశీలించమని చెప్పారు. ఆ తరువాతనే వాళ్లంతా రెకమండేషన్స్ చేశారు. స్కోప్ లేదని చెప్పారు. ఫైనల్‌గా ఇది రివైవ్ కావడానికి అవకాశం లేదని చెప్పిన తరువాతనే బిఐఎఫ్ఆర్ రిజిస్ట్రార్ దీనిని నోటిఫై చేశారు. దీనిని వైండప్ చేయమని చెప్పారు. అందుచేత ఆ విధంగా చేయడం జరిగింది. ఇది ప్రయివేట్ ఫ్యాక్టరీ. మరి దీనిలో ప్రభుత్వం పాత్ర ఏమిటని జనార్ధన్‌రెడ్డిగారు అడిగారు. కార్మికుల పి.ఎఫ్ కాని, ఇంకా ఇతర బెనిఫిట్స్ ఏమయినా వున్నట్లయితే వాటినన్నిటిని జాగ్రత్త చేసుకోవడం జరుగుతుంది. లేబర్ డిపార్ట్‌మెంట్ వారిని కోరుతాము. అదేవిధంగా హైకోర్టు లిక్విడేటర్ పర్వ్యూలోకి వచ్చింది. గనుక ఈ కేస్ కూడా వారు తీసుకొంటారని, అది డిస్‌పోజ్ చేసేటప్పుడు వర్కర్స్ ఇంటరెస్ట్ ఎక్కడా దెబ్బతినకుండా జాగ్రత్తలు తీసుకొంటారని తెలియజేస్తున్నాను.

**సిక్ అయిన తరువాత బిఐఎఫ్ఆర్ ఇండస్ట్రియల్ రీ కన్‌స్ట్రక్షన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను వాళ్ళు నోడల్ ఏజెన్సీగా పెట్టి ఏమయినా దీనిని రివైవ్ చేయడానికి అవకాశాలు వున్నాయా అనేది పరిశీలించమని చెప్పారు.**

◆◆◆

**28 సెప్టెంబరు, 1996**

**ప్రశ్న: హైదరాబాద్‌లోని మల్లేపల్లి గ్రామంలో జాగీరు భూమిలో కొంతమొత్తం దురాక్రమణకు గురైన విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా? అయితే దానిని కాపాడటానికి తీసుకున్న చర్యలేవి? రెవెన్యూమంత్రి (శ్రీ టి. దేవేందర్ గౌడ్) సమాధానం**

అధ్యక్షా, ఇది నవాబ్ మఖూబ్ అలీ అనే జాగీర్‌దారునికి సంబంధించిన భూమి. అందుకు సంబంధించిన భూములన్నీ మల్లేపల్లి, మాసబ్ ట్యాంకు లోపలి మొత్తం ఏరియా మొదట్లో జాగీర్దార్ భూములుగా ఉండేవి. ఆ తరువాత నవాబ్ తన యొక్క ఆర్మీ కొరకు, కంటోన్మెంట్‌కు ల్యాండ్ షిఫ్ట్ చేశారు, మిగతా 330 ఎకరాలు మాత్రం అదేవిధంగా ఉండిపోయింది. ఈ 330 ఎకరాల్లో మళ్ళీ 1949లో ఒక 153 ఎకరాలు మాత్రం అదేవిధంగా ఉండిపోయింది. ఈ 330 ఎకరాల్లో మళ్ళీ 1949లో ఒక 153 ఎకరాలు సిటీ ఇంప్రూవ్‌మెంట్ బోర్డుకు ఇవ్వడం జరిగింది. అందులో భాగంగానే ఇప్పుడు విజయనగర్‌కాలనీ, మిగతా కాలనీలు రావడం జరిగింది. అదేవిధంగా మనం కొంత ల్యాండ్స్‌ను గవర్నమెంట్ పాలిటెక్నికల్‌కు, స్కూలు, గవర్నమెంట్ బిల్డింగ్స్‌కు అలాట్ చేయడం జరిగింది. అవి పోగా, మిగతా భూములకు సమబంధించి 17 కేసులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయి. ఆ కేసులన్నీ ఇప్పుడు హియరింగ్ స్టేజ్‌లో ఉన్నాయి. వాటన్నింటిని హైదరాబాద్ డిస్ట్రిక్ట్ కలెక్టర్ పర్స్యూ చేస్తున్నారని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, సీతాదేవిగారు చెప్పినట్లు సర్వే నంబర్స్‌లో కొంత కన్‌ఫ్యూజ్ ఉన్న మాట వాస్తవమే. వాస్తవానికి చెప్పాలంటే రికార్డ్స్ అన్నీ గందరగోళంగా ఉన్నాయి. నిన్నటి నుండి నేను చాలా కనెక్టడ్ రికార్డ్స్ చూశాను. రికార్డుల్లో కొన్ని పొరపాట్లు ఉన్నాయి. అది వాస్తవమే. కొంత ల్యాండ్ పూర్తిగా గవర్నమెంట్ ఇన్‌స్టిట్యూషన్స్‌కి అలాట్ చేయడం జరిగింది. అప్పుడు సిటీ ఇంప్రూవ్‌మెంట్ బోర్డుకు ఇచ్చిన 153 ఎకరాల్లోనే ఇప్పుడు విజయనగర్ కాలనీలో హౌసింగ్ బోర్డు కాలనీ, ఐ.టి.ఐ.బిల్డింగ్స్, సైఫాబాద్ కాలనీ, పోలీసు క్వార్టర్స్, పాలిటెక్నిక్ కాలేజీలకు ఈ ల్యాండ్ నుండే ఇవ్వడం జరిగిందని మీద్వారా తెలియచేసుకుంటున్నాను. ఇప్పుడు ఓపెన్ ఏరియా పెద్దగా లేదు. ప్రస్తుతం 17 కేసులున్నాయి. అయితే ఈ వ్యవహారం ఒక రోజులో జరిగింది కాదు 100 సంవత్సరాల నుంచి జరుగుతున్న వ్యవహారం కాబట్టి రికార్డ్స్ సరిగా మెయిన్‌టెయిన్ చేయలేదు. ఎప్పుడయితే జాగీర్దారు అబాలిషన్ యాక్ట్ వచ్చిందో అప్పుడు ట్రాన్స్‌ఫర్ ఆఫ్ రికార్డ్స్ సరిగా జరగలేదు. కొన్ని రికార్డ్స్ మాత్రమే మన వాళ్ళు చూశారు. ఉన్న కాడికి కేసుల్ని డివైడ్ చేయడం జరిగింది.

అధ్యక్షా, ప్రభుత్వం ఆ భూముల్ని హ్యాండోవర్ చేసుకొన్న తరువాత వాటిని సి.బి.ఐ.కి ఇవ్వడం జరిగింది. ఆ బోర్డు తరువాత అభివృద్ధి పనులు చేపట్టి, విజయనగర్ కాలనీ, ప్రభుత్వ ఐ.టి.ఐ, ఏ,జి.కాలనీ, సైఫాబాద్ కాలనీ, రైడింగ్ క్లబ్, ఎ.పి.ఎస్.ఎఫ్.డి.సి, యు.ఎన్.ఐ, ఏ.సి. గార్డ్స్ మొదలైన కాలనీలు, ప్రభుత్వ బిల్డింగ్‌లకు ఆ ల్యాండ్స్‌ను అలాట్ చేసింది. అయితే విఠల్ రెడ్డిగారు అడిగినట్లుగా ఆక్రమణదారుల పేర్ల వివరాలు చెప్పాలంటే పెద్ద లిస్ట్ అవుతుంది. మీరు అనుమతి ఇస్తే, వాటి అన్నింటిని చదివి వినిపిస్తాను. I will forward a list.

జిరాక్స్ కాపీలు తీయించి గౌరవ సభ్యులకు కాపీలు అందజేస్తాను. అధ్యక్షా, ఇవి చాల కాస్ట్‌లీ ల్యాండ్స్. దీనికి సంబంధించిన మొత్తం విస్తీర్ణం 990 ఎకరాలు. అందులో 660 ఎకరాలు జాగీర్దారు ల్యాండ్స్‌ను మిలిటరీకిచ్చారు. మిగతా 330 ఎకరాల్లో 130 ఎకరాలకు మాత్రమే మా వాళ్ళు లెక్కలు చెపుతున్నారు. మిగతా వాటికి రికార్డ్స్ సరిగా మెయిన్‌టెయిన్ చేయలేదు. It is fact that 66 acres of land is under encroachment. మిగతా 66 ఎకరాల భూమికి సంబంధించి కేసులు పరిష్కారమయితే తేలుతుంది. వివిధ ప్రాంతాలలో ఉన్న ఆక్రమణదారులు, జాగీర్దారు అబాలిషన్ యాక్ట్ వచ్చిన తరువాత, వాళ్ళ లీగల్ హెయిర్స్ అమ్మేసుకొన్నారు. ఇప్పుడు ఆ కేసులన్నింటిని పర్స్యూ చేస్తున్నారు. కేసులన్నీ వివిధ దశల్లో ఉన్నాయి. ఇంకా సమగ్రమైన సమాచారం రావలసి ఉంది. వాటన్నింటిని కంప్లీట్ చేసి, సమాచారం తెప్పించుకొని, ప్రభుత్వానికి దక్కవలసిన ల్యాండ్స్ దక్కేటట్లు ప్రయత్నం చేస్తామని మీ ద్వారా తెలియజేసుకుంటున్నాను.

అనుబంధ ప్రశ్నలకు చాలామంది గౌరవ సభ్యులు వాస్తవాలను దృష్టిలో ఉంచుకుని కొన్ని సూచనలు చేశారు. కొన్ని నిజాలు ఇందులో వున్నాయి. అంగీకరించాలి కూడా. టోటల్‌గా వున్న ల్యాండు చట్టంలో వస్తున్న రకరకాలైన మార్పుల మూలంగా అన్యాక్రాంతం అయిపోయింది. ఉన్న కొద్ది ల్యాండునైనా ప్రొటెక్టు చేయడానికి చర్యలు చేపట్టడం అవసరం. కేసులు చూస్తున్నారు. సూచనల కోసం ఆల్‌పార్టీ మీటింగు పిలిచాము. సరౌండింగ్ ఏరియాలలో వున్న ట్యాంకులను ఏ విధంగా రిజర్వు చేయాలని తమరు డిస్కషన్ సందర్భంలో సూచనలివ్వడానికి ఈ రోజు పిలవడం జరిగింది. రాజేశ్వరరావుగారు చెప్పినట్లు,,, ఈ సాయంత్రం 3 గంటలకు కలుస్తున్నాము. నిర్ణయం కూడా తీసుకోవాలి. టోటల్ జాగీరు ల్యాండ్‌కు సీనియర్ అధికారిని వేసి, డివిజన్ ఓపెన్ చేసి చర్యలు తీసుకోవాలన్నారు. ఇవి 25-30 ఏళ్ళ నాటివి. ఎన్నో కేసుల్లో కోట్లాది రూపాయలు ఇన్‌వాల్వ్ అయివున్నాయి. అన్యాక్రాంతం అయిపోయాయి. ఏంచేస్తే బాగుంటుందో ఆలోచన చేయాలి. గవర్నమెంట్ పరంగా గౌరవ సభ్యులు కోరిన విధంగా అవసరం అయితే సీనియర్ ఆఫీసరును వేసి కేసులు త్వరగా డిస్పోజ్ చేయడానికి కావలసిన చర్యలు తీసుకోడానికి సిద్ధంగా వున్నాం. ప్రభుత్వం అందుకు సిద్ధంగా వుందని తెలియజేస్తున్నాను.

డిస్కస్ చేయవచ్చు. క్వశ్చన్లకు జవాబులు వస్తున్నాయి. సమాచారం వస్తోంది. చాలా కేసులున్నాయి. వీటన్నింటిని ఆలోచన చేసి శాశ్వతంగా వెంకటరెడ్డిగారు చెప్పినట్టు పెద్ద పెద్ద బిల్డింగ్స్, స్ట్రక్చర్స్ వున్న చోట్ల ఏరకంగా చేయాలి? ఏ పద్ధతి అవలంభించాలో ఆలోచన చేయాలి. ఈ రోజు మీటింగ్‌లో ఆలోచన చేద్దాం. లేకపోతే యింకో మీటింగ్ పెట్టడానికైనా సిద్ధంగా వున్నాను. టోటల్‌గా డిస్కస్ చేశాక దాని ప్రకారం నడచుకుందాం. ఎక్స్ సర్వీస్‌మెన్ లేరని అధికారులు చెబుతున్నారు. నాగేందర్ గారు చెప్పేది నాకు తెలియదు. నా రికార్డ్స్ ప్రకారం వాళ్ళకు యివ్వలేదని, అందుబాటులో వున్న సమాచారం వరకూ చెబుతున్నాను. వారు ఎక్కడి సర్వీసు వారో, నిజాం ఎక్స్‌సర్వీసు మెన్నా, లేక మనం సృష్టించిన ఎక్స్ సర్వీసు మెన్నా చూడాలి. సమగ్రమైన నిర్ణయం తీసుకుందాము.

**చాలా ట్యాంక్సు ఎన్‌క్రోచ్ అవుతున్నాయి. మొత్తం సమాచారంతో అధికారులు వస్తున్నారు. ఈనాం, ఎబాలిషన్ యాక్టు మొదలైన వాటిమీద కంప్లీటుగా నోటు తయారు అవుతున్నది.**

అధ్యక్షా, ఈ రోజు అయితే ట్యాంకు బెడ్స్ మీద మీటింగ్ కంటిన్యూ కానీయండి. ఎందుకంటే చాలా ట్యాంక్సు ఎన్‌క్రోచ్ అవుతున్నాయి. మొత్తం సమాచారంతో అధికారులు వస్తున్నారు. ఈనాం, ఎబాలిషన్ యాక్టు మొదలైన వాటిమీద కంప్లీటుగా నోటు తయారు అవుతున్నది. ఎజెండా కూడా తమకు అందజేస్తాను. దానిమీద మీ సలహాలు ఇవ్వడానికి అవకాశం వుంటుంది. అక్టోబర్ 11వ తారీఖు తరువాత మీటింగ్ పెట్టడానికి నాకు ఏమీ అభ్యంతరం లేదు. మా అధికారులతో పూర్తి సమాచారం తెలియజేయమని చెబుతానని మీద్వారా తెలియచేస్తున్నాము.

**28 సెప్టెంబరు, 1996**

ప్రశ్న: **ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములలో ప్రభుత్వమే బహుళ అంతస్థుల భవనాలు నిర్మించి వాటిని అద్దెకు ఇచ్చి ఆదాయం పొందాలని ప్రతిపాదిస్తున్నదా? వాటి వివరాలేమిటి? రెవెన్యూమంత్రి (శ్రీ టి. దేవేందర్ గౌడ్) సమాధానం**

అధ్యక్షా! సాధ్యమైనంతవరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలను ఒకే భవనంలో ఏర్పాటయ్యే విధంగా బహుళ అంతస్తుల భవనాలను నిర్మించాలని ప్రతిపాదించడమయింది. ప్రభుత్వ కార్యాలయాలు అన్నీ కూడా ఒకేచోట వుంటే ప్రజలకు సౌకర్యంగా ఉంటుందనే ఉద్దేశ్యంతో కొన్ని భూములు అమ్మేసి ఆ డబ్బుతో ప్రభుత్వ కార్యాలయాలను నిర్మించే

ప్రపోజల్స్ ఇవ్వమని అడిగాము. ఇంతవరకు పశ్చిమగోదావరి, నెల్లూరు, వరంగల్, నిజామాబాద్, కర్నూలు, చిత్తూరు జిల్లాల నుంచి ఈ యొక్క కాంప్లెక్స్‌లు కట్టడానికి పరిశీలించమని ప్రభుత్వానికి పంపారు. హైదరాబాద్‌కు సంబంధించి రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌తో బాటు అన్ని డిపార్ట్‌మెంట్లను ఒకే దగ్గరకు తీసుకురావాలని ప్రతిపాదన ప్రభుత్వం దగ్గర ఉంది. But it is not of commercial purpose.

**29 సెప్టెంబరు, 1996**

**ప్రశ్న: మూతపడిన ఆజాంజాహీ మిల్లును తెరిపించడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేవి?**

అధ్యక్షా, ఇది బి.ఐ.ఎఫ్.ఆర్‌లో ఉంది. గవర్నమెంటు ఆఫ్ ఇండియా అండర్ టేకింగ్ ఇండస్ట్రియల్ ఫైనాన్స్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా వారిని నియమించడం జరిగింది. సౌత్ ఇండియా టెక్స్‌టైల్స్ వీవర్సు అసోసియేషన్ వారు అయితే రికమండేషన్ చేశారు. దానిని ఎవాల్యు చేస్తున్నారు. వాళ్లు 59 కోట్ల 11 లక్షల రూపాయలు కావాలని చెప్పారు. మిషనరీని ఆధునీకరించాలని చెప్పారు. ఐ.ఎఫ్.సి.ఐ. వాళ్లు ఇచ్చినటువంటి నివేదిక బి.ఐ.ఎఫ్.ఆర్ పరిశీలనలో ఉంది. గవర్నమెంటు ఆఫ్ ఇండియా అండర్ టేకింగ్ బెంగళూరు వారు ఎన్.డి.సి. వాళ్లు తీసుకోవలసిన డెసిషన్ అని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా,నేను గతంలో కూడా చెప్పాను. ఇండస్ట్రియల్ ఫైనాన్స్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా వారికి బి.ఐ.ఎఫ్.ఆర్ వారు ఒక ఆపరేటింగ్ ఏజెన్సీగా ఉన్నారు. వారు ఒక రిపోర్టు ఇచ్చారు. వారు బి.ఐ.ఎఫ్. ఆర్‌కు ఇచ్చిన ప్రపోజల్స్, సౌత్ ఇండియా టెక్స్‌టైల్స్ అసోసియేషన్ వారు ఇచ్చిన ప్రపోజల్స్ ఆధారంగానే మేము అతి త్వరలోనే చర్య తీసుకుంటామని తెలియజేశారని మీకు నేను తెలియజేస్తున్నాను. మేము కూడా ప్రభుత్వ పరంగా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా పైన ప్రెజర్ తీసుకురావడం జరుగుతోంది. తొందరలో దీనిపైన డెసిషన్ వచ్చేటట్లుగా, రివైల్ చేసేటట్లుగా, వర్కర్స్‌కు న్యాయం జరిగేటట్లుగా చర్య తీసుకోవడం జరుగుతుంది. వరంగల్లు జిల్లాలో, తెలంగాణాలో ఇది ప్రతిష్టాత్మకమైన ఫ్యాక్టరీగా గుర్తించి, దానిని ఎలాగైనా స్టార్ట్ చేయించాలని చేస్తున్న కృషిగా, దీని గురించి కేంద్ర ప్రభుత్వంపైన ఒత్తిడి తీసుకువచ్చి చర్యలు తీసుకుంటామని మీకు తెలియజేస్తున్నాను.

ఆజాం జాహీ మిల్లును ఓపెన్ చేయించడంలో మీకు ఎంత ఇంటరెస్టు ఉందో, మాకూ అంతే ఇంటరెస్టు ఉంది. మీకంటె కొంచెం ఎక్కువే ఉంది మాకు. ముఖ్యమంత్రి గారు 3 సార్లు లెటర్స్ వ్రాసారు. ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారు. టెక్స్‌టైల్స్ మినిస్ట్రీలో కూడా

ఉంది. ఎన్.టి.సి. వారు డెసిషన్ తీసుకోవాలి. బి.ఐ.ఎఫ్.ఆర్ వారు ఏదైతే డెసిషన్ ఇచ్చారో, దానిని కూడా త్వరలో పరిశీలించి డెసిషన్ తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం మీద ప్రెజర్ తీసుకు వస్తోంది. వారు కూడా మేము తొందరలో చేస్తామని చెప్పడం జరుగుతోంది. కనుక మేము రాష్ట్ర ప్రభుత్వం తరపున తీసుకోవలసిన అన్ని చర్యలూ తీసుకున్నామని, కేంద్ర ప్రభుత్వాన్ని రిక్వెస్ట్ చేయడం జరిగిందని తెలియజేస్తున్నాను. టెక్స్టైల్స్ మినిష్టర్ జాలప్పగారు వచ్చిన తరువాత జిల్లా ఎమ్మెల్యేలు ఒక డెలిగేషన్‌గా వెళ్లారు. సి.ఎం. గారు 2 సార్లు లెటర్స్ వ్రాశారు. ఆయన పర్స్యూ చేస్తున్నారు. ఎన్.టి.సి వారు డెసిషన్ తీసుకోవలసి ఉంది. వారు త్వరగా డెసిషన్ తీసుకోగలరని నేను ఆశిస్తున్నాను. వారేమో, ఇది అండర్ కన్‌సిడరేషన్, ఇది ఒకటే మిల్లు కాదు, దేశ వ్యాప్తంగా ఇంకా చాలా మిల్లులున్నాయి., దానిపైన సమగ్రమైన నివేదిక ఇచ్చి రివైవల్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నామని చెబుతున్నారు. ఆ విషయాన్ని మీ ద్వారా హౌజ్‌కు తెలియజేస్తున్నాను.

సర్, టోటల్ వర్కర్స్, జనార్థన్‌రెడిగారు అడిగినట్లుగా 754 మంది ఉన్నారు. పర్మనెంట్ వర్కర్లు 340 మంది. సబ్‌స్టిట్యూట్ వర్కర్లు 322 మంది, క్యాజువల్ వర్కర్స్ 21 మంది, మినిస్టీరియల్ స్టాఫ్ 30 మంది, మినిస్టీరియల్ స్టాఫ్ సబ్‌స్టిట్యూట్ 7 మంది, మిల్ స్టాఫ్ 20 మంది, ఆఫీసర్స్, సూపర్‌వైజర్స్ 14 మంది, మొత్తం 714 మంది వర్కర్స్ ఉన్నారు. అదే విధంగా ఇది గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అండర్ టేకింగ్ కావడం మూలంగా మీరు అన్నట్లుగా ల్యాండ్ యొక్క ప్రపోజల్స్... అక్కడ ఉన్న వర్కర్స్‌ను క్వార్టర్స్ నుంచి ఖాళీ చేయిస్తున్నారని జనార్థన్‌రెడ్డిగారు అన్నారు. అటువంటిది జరుగుతుంటే, అలా జరగకుండా చేస్తామని చెబుతున్నారు. టోటల్ ప్యాకేజీలో ల్యాండ్ రీసేల్, మిగతా విషయాలను రెయిజ్ చేశారు. ఇది బి.ఐ.ఎఫ్.ఆర్ టోటల్ ప్యాకేజీలో అండర్ కన్‌సిడరేషన్‌లో ఉంది. వారు ఏ విధమైన ఫైండింగ్స్ ఇస్తారో, దానిపైన ఫైనల్ చర్య తీసుకుంటామని తెలియజేస్తున్నాను.

ఉన్న వాస్తవాలు మేము అంతా సభ ముందు పెట్టాము. ఇది ఎన్.టి.సి.వారు చేసుకోవాలి. బి.ఐ.ఎఫ్.ఆర్. పరిశీలనలో ఉంది. ఎస్.ఐ.టి. అసోసియేషన్ వారు దానిని రివైవ్ చేయాలని ప్రపోజల్ ఇచ్చారు. 59 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని ప్రపోజల్ ఉంది. కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున రెండుసార్లు ముఖ్యమంత్రి లేఖలు వ్రాశారు. పర్సనల్‌గా మాట్లాడారు. అక్కడి ప్రజా ప్రతినిధులు వెళ్లి కలిసారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున పర్స్యూ చేసి త్వరగా ఓపెన్ అయ్యేట్లు అన్ని చర్యలు గైకొంటామని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. వర్కర్స్ అందరిని బలవంతంగా ఖాళీ చేయించడం జరగడంలేదు. ల్యాండ్ సేల్ చేస్తారా అని అడుగుతున్నారు. బి.ఐ.ఎఫ్.ఆర్. టోటల్ ప్యాకేజీలో అన్ని ఉంటాయి. వారు ఏమి ఫైండింగ్ ఇస్తారో దాని ద్వారా అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

బలవంతంగా ఎవరిని ఖాళీ చేయించకూడదని చెబుతున్నాను. వారికి సంబంధించి

వాటర్, ఎలక్ట్రిసిటీ గురించి చెప్పారు. మా అధికారులు అలాంటిది ఏమీ చేయలేదని చెప్పారు. అలాంటిది ఉంటే పవర్‌కట్ ఏదయినా ఉన్నట్లయితే అలాంటిది లేకుండా చూడాలని చెబుతాను.

**24 ఫిబ్రవరి, 1997**

## ప్రశ్న: సాహెబ్ నగర్‌లో ఎర్రమట్టి అక్రమ త్రవ్వకం

ఇది 202 సర్వే నెంబరులో 71 ఎకరాల 8 గుంటలు వున్నది. ఇది 1954లో వారు పర్చేజ్ చేశారు. తరువాత ప్రభుత్వానికి, పట్టాదారుకు మధ్య కొన్ని రోజులు కేసు నడిచింది. మీ ప్రభుత్వం వున్నప్పుడే రెండుసార్లు కూడా అప్పుడే పర్మిషన్ ఇచ్చింది. దానికి కోర్టు డైరెక్షన్‌ను ఇంప్లిమెంటు చేయాలని గవర్నమెంటు ఆర్డరు కూడా వేశారు. దాని ప్రకారంగా వారి యొక్క టైటిల్ మీద విన్న సమస్యను ఆ విధంగా వారు తీర్చారు.ఆ తరువాత మళ్ళీ హుడా ఛైర్మెన్ దగ్గరికి వెళ్ళింది. వాటర్‌బెడ్, రిక్రియేషన్ జోన్‌గా వున్నది వాస్తవం, అప్పుడు హుడావారు వీరికి పర్మిషన్ ఇచ్చారు. కన్‌సర్‌వేషన్ జోనల్ యాక్టు నుంచి పర్మిషన్ ఇచ్చారు. చేంజ్ చేశారు. తరువాత కొన్ని కండీషన్స్ పెట్టి వాటర్ లెవల్స్ టు బెడ్ ఏరియాను వదిలిపెట్టి, మిగతా దాంట్లో ప్లాట్లు చేసుకోవచ్చునని టెంటేటివ్‌లేఅవుట్ ఇవ్వడం జరిగింది. దాని ప్రకారం వారు లే అవుట్ చేస్తున్నారు.

గౌరవ సభ్యులు అనవసరమైన విషయాలను ప్రస్తావిస్తున్నారు. మీ ప్రభుత్వంలో ఈ పర్మిషన్స్ ఇచ్చారు. మీరు ఇచ్చారు. Sir, Iam well prepared to answer to these points.

అనవసరంగా దురుద్దేశ్యంతో అలిగేషన్ చేస్తున్నారు. It is not good. The Government is prepared to answer.

గత ప్రభుత్వం నుంచి పర్మిషన్స్ అన్ని ఇచ్చారు. చాలా స్పష్టంగా వుంది.

వారు వినదలచుకోకుంటే నేను చెప్పేది ఏమీ లేదు.

హవుస్ కమిటీ అంటున్నారు. మేము రికార్డ్స్ అన్నీ మీ వద్ద ఉంచుతాము. ఫ్లోర్ లీడర్స్‌ని చూడమని చెప్పండి. బిగినింగ్ నుంచీ అన్ని రికార్డ్స్, టైటిల్ మీద వచ్చింది. ఎవరెవరు చూసి ఏ సందర్భాలలో ఎట్లా పర్మిషన్స్ ఇచ్చారు అనేవన్నీ మీ ముందు పెడతాను. మీరు డిసైడ్ చెయ్యండి. ఫ్లోర్ లీడర్స్‌ని చూడమనండి. ఆ తరువాత మీరు కావాలంటే అట్లాగే చేస్తాము. మేము అన్ని వివరాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాము.

**27 మార్చి, 1997**

**ప్రశ్న: జంట నగరాల్లోని మురికివాడల వాసుల ఇండ్ల స్థలాల పట్టాలు మంజూరు చేస్తున్నారా? అయితే ఆ వివరాలు ఏవి?**

అవునండి. ఇంతవరకూ గౌరవ ముఖ్యమంత్రిగారు వివిధ ప్రాంతాలలో తిరిగినప్పుడు పట్టాలు ఇస్తామని చెప్పినవారికి గాని, అదేవిధంగా ప్రభుత్వ స్థలాలలో నివసిస్తున్న పేద వారందరికీ గాని పట్టాలు ఇవ్వటం జరిగింది. 28,410 మందికి మా ప్రభుత్వం వచ్చిన తరువాత పట్టాలు ఇవ్వటం జరిగింది. ఇంత పెద్ద ఎత్తున పట్టాలు ఎవరూ ఇవ్వలేదని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. నాగేందర్ ఎక్కడెక్కడ ఇచ్చారని అంటున్నారు. 1,714 పట్టాలు వారి కాన్‌స్టిట్యుయెన్సీలోనే ఇచ్చాము. నేను అందరికి లిస్ట్ కూడా పంపిస్తాను.

కోదండరామిరెడ్డిగారు ఎసైన్‌మెంట్ కమిటీల గురించి అడిగారు. హైదరాబాద్ సిటీలో ఎగ్రికల్చర్ పర్సన్స్‌కు ఎలాంటి ప్రభుత్వ స్థలాలు ఉండకూడదనే బ్యాన్ ఉంది కనుక మొత్తం రాష్ట్రవ్యాప్తంగా ఓన్లీ అఫీషియల్స్ ఉన్నారు. కనుక వాటిని అవుట్‌సైడ్ పెట్టడం జరిగింది. కనకనే ఎసైన్‌మెంట్ కమిటీలు హైదరాబాదులో వేయలేదని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. బద్దం బాల్‌రెడ్డిగారు మాట్లాడుతూ ఒక ప్రత్యేకమైన ప్రాంతం గురించి చెప్పారు. అక్కడ కోర్టు స్టే ఆర్డర్ ఇచ్చింది. కోర్టు యొక్క ఆర్డర్‌ను మాత్రమే అధికారులు ఇంప్లిమెంట్ చేశామని వారు సమాచారం అందచేశారు. మిగతా విషయాలు ఏమైనా ఉంటే మేము మాట్లాడతాము.

గౌరవ సభ్యులు బోడేపూడిగారు మాట్లాడుతూ మొత్తం రాష్ట్ర వ్యాప్తంగా 50 గజాలు చొప్పున ఇస్తున్నామని అన్నారు. కాని కార్పోరేషన్ ఏరియాలలోనే 60 గజాలు ఇవ్వటం జరుగుతోంది. మున్సిపాలిటీలలో 75 యార్డ్స్ చొప్పున పేదవారికి ఇవ్వటానికి నిర్ణయం తీసుకున్నాము.ఆ విధంగా జిల్లాల వారీగా ఇస్తున్నాను. విజయవాడలో నేను స్వయంగా వెళ్లినప్పుడు ఇచ్చాను. గత సంవత్సర కాలంలో ఇటు అర్బన్ ఏరియాలో గాని, రూరల్‌నుగాని కలుపుకుంటే 5 లక్షల మంది దాకా పట్టాలివ్వడం జరిగింది. ఇంత పెద్ద సంఖ్యలో ఇవ్వటం జరిగిందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. ఈనాటికి కూడా అందుబాటులో ఉన్నంతవరకు పేదవారికి ఇండ్ల స్థలాలు ఇవ్వాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఎవైలబిలిటీ, ఎలిజిబిలిటీ ఉన్నవారికి తప్పకుండా పట్టాలు ఇస్తామని తెలియచేస్తున్నాను.

అధ్యక్షా, గౌరవ సభ్యులు ప్రతి ఒక్కరు కూడా వారి వారి నియోజక వర్గాలకు సంబంధించిన వ్యక్తిగత విషయాలు ఇక్కడ ప్రస్తావనకు తేవడంతో ఇన్ఫర్మేషన్ ఇవ్వడం చాల ఇబ్బందికరంగా ఉంటోంది.

అధ్యక్షా, అసైన్‌మెంట్ కమిటీలు అక్కరలేదనే అభిప్రాయంతో ఉన్నాము. వారు చేయగలిగింది కూడా ఏమీ ఉండదని మా అభిప్రాయం అయితే గౌరవ సభ్యులతోను, కలెక్టరు గారితోనూ ఒక మీటింగ్‌ను ఏర్పాటు చేస్తాము.

హైదరాబాదులో ప్రభుత్వ స్థలాలు పేదవారికి ఇవ్వడానికి ప్రభుత్వం దగ్గర స్పష్టమైన విధానం ఉంది.

Sir, you control Mr. Nagender. What he is talking తన ఇష్టమైనట్లు మాట్లాడుతుంటే మీరు ఎలా ఊరుకుంటున్నారు సార్? ఐ యాం సారీ సార్. ప్రతిసారి చూస్తున్నాం. He is always provocating the House. ముఖ్యమంత్రిగారు స్లమ్ ఏరియాల్లో తిరగడం తప్పా? మేమిచ్చిన ప్రామిస్‌లను కీపప్ చేస్తుంటే ముఖ్యమంత్రిగారు తిరిగినా ఇవ్వడం లేదంటున్నారు. We are making it very clear. ఏ ప్రభుత్వమిచ్చింది 20,30 వేల పట్టాలు ఒక సంవత్సరంలో? మీరు చెప్పండి. మీరు ఇన్ని సంవత్సరాలు చేశారు. ఎన్ని ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా 5 లక్షల పట్టాలు ఇచ్చాము. లిస్టువారీగా ఇస్తాము. 50 సంవత్సరాల నుంచి 50 పట్టాలు కూడా మీరు ఇప్పించలేదు.

**ముఖ్యమంత్రిగారు స్లమ్ ఏరియాల్లో తిరగడం తప్పా? మేమిచ్చిన ప్రామిస్‌లను కీపప్ చేస్తుంటే ముఖ్యమంత్రిగారు తిరిగినా ఇవ్వడం లేదంటున్నారు.**

**22 జూలై, 1997**

**ప్రశ్న: ప్రజాప్రయోజనాలకై జరిపే భూసేకరణ వ్యయాన్ని తగ్గించే విధంగా భూసేకరణ చట్టాన్ని సవరించాలని కేంద్రాన్ని అర్థించిందా? మౌలిక రేట్లతోపాటు రిజిస్ట్రేషన్ రేట్లను రాష్ట్ర ప్రభుత్వం నిరంతరంగా పెంచుతూ సేకరణ వ్యయం విపరీతంగా పెరుగుటకు కారణమగుచున్న విషయం వాస్తవమేనా? రెవెన్యూమంత్రి (శ్రీ టి. దేవేందర్ గౌడ్) సమాధానం**

రిజిస్ట్రేషన్ మౌలిక రేట్లను రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం పెంచడం లేదు. జంట నగరాలలోని భూమి విలువలలో వ్యత్యాసాలు ఉన్నట్లు కనుగొనడం వల్ల.. 13-12-1995 తేదీ గల రెవెన్యూ (రిజిస్ట్రేషన్ 1) శాఖ, ఎంఎస్ నెం. 710 జీవో ద్వారా జిల్లా కలెక్టరు అధ్యక్షతన ఏర్పాటైన అనామలీస్ రివ్యూ కమిటీ సిఫార్సుల ఆధారంగా, 1995 ఆగస్ట్‌లోను,

1996 డిసెంబర్‌లోను వాటిని సవరించడం జరిగింది. అనామలీస్ రివ్యూ కమిటీ నుండి అందిన ప్రతిపాదనల ఆధారంగా మెదక్, మహబూబ్‌నగర్, అనంతపురం, నల్గొండ, ఒంగోలు, శ్రీబాలాజి, నిజామాబాద్ జిల్లాలోని కొన్ని ప్రాంతాల విషయంలో భూమి విలువలను కూడా సవరించడం జరిగింది. మార్కెట్ విలువ మార్గదర్శక సూత్రాలను (మౌలిక విలువలని పేర్కొనవచ్చును) నియతకాలికంగా సవరించేందుకు కార్యవిధానాన్ని పటిష్టవంతం చేయడానికి 1997 ఆంధ్రప్రదేశ్ మార్కెట్ విలువల మార్గదర్శక సూత్రాల సవరణ నియమావళి అని పేర్కొనబడే నియమావళిని రూపొందించి 21.06.1997 తేదీ గల రెవెన్యూ (రిజిస్ట్రేషన్ 1) శాఖ ఎంఎస్ నెం. 530 జీవో ద్వారా జారీ చేయడమయింది. ఈ నియమావళి పట్టణ ప్రాంతాలలో విలువలను వార్షిక సవరణను, గ్రామీణ ప్రాంతాలలో ద్వైవార్షిక సవరణను నిబంధిస్తుంది. బాలాజీ జిల్లా రిజిస్ట్రేషన్ డిపార్టుమెంటు అధికారుల సౌలభ్యం కొరకు ఏర్పాటు చేసింది తప్ప వేరేది కాదు. ఈ మధ్యకాలంలో తిరుపతి టౌన్‌ను డిపార్టుమెంటు పర్పస్ కొరకు తిరుపతి సరౌండింగులో రిజిస్ట్రేషన్ పర్పస్ కొరకు పెట్టుకున్నారు.

ఫ్రీక్వెంటుగా రేట్లు పెంచుతున్నారనే విషయం చెప్పారు. మనకు స్పెసిఫిక్‌గా రిజిస్ట్రేషన్ డిపార్టుమెంటులో రూల్సు లేవు. గవర్నమెంటు ఎప్పుడు అయినాసరే ఈ రేట్లను రివైజ్ చేయడానికి అవకాశం వుంది. మనకు ఉన్న ప్రస్తుత పరిస్థితి ఏమిటంటే, ఈ మధ్య కాలంలో హైదరాబాదు, ముఖ్యంగా సరౌండింగు ఏరియాలో అబ్‌నార్మల్‌గా రేట్లు పెరిగాయి. అర్బన్ డెవలప్‌మెంటు అథారిటి పరిధిలో పడిపోయాయి. మా ఓన్ డిపార్టుమెంటు సర్వే లోపల ఈ విషయాలు బయటపడ్డ తరువాత కొద్దిగా రేట్లు పెంచడం జరిగింది. రెండు పర్యాయాలు పెంచాము. కేవలం మార్కెట్ వాల్యూ పెంచడం జరిగింది. కొన్ని ప్రాంతాల్లో, ఈ మధ్య కాలంలో కన్‌ఫ్యూజన్ ఉండకూడదనే ఉద్దేశ్యంతో రూల్స్ ఫ్రేమ్ చేసి ప్రతి సంవత్సరం మునిసిపాలిటీల్లో, రూరల్ ఏరియాస్‌లో రెండు సంవత్సరాలకు ఒకసారి రివిజన్ చేయడానికి రూల్స్ పెట్టాము.

ల్యాండ్ ఎక్విజిషన్ యాక్ట్‌లో మార్పులు తెచ్చే ప్రతిపాదన ఉందా అన్నారు ఇది సెంట్రల్ యాక్ట్. గవర్నమెంట్ ఆఫ్ ఇండియాది. రాష్ట్ర ప్రభుత్వం తరపున చీఫ్ సెక్రెటరీస్ మీటింగులో మన చీఫ్ సెక్రెటరీస్ గారి ద్వారా సెక్షన్ 18కి మార్పు తేవాలని మేము ప్రతిపాదించాము. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా దృష్టికి తెచ్చాము. అదే విధంగా డిపార్ట్‌మెంట్‌లో ప్రతి సంవత్సరానికి, రెండు సంవత్సరాలకు రూల్స్ ఫ్రేం చేసుకున్నారు. దీని వల్ల ఆందోళన ఉందనే విషయం చెప్పారు. దీనిలో క్లియర్‌గా చెప్పాము. 15 శాతం ఎక్సెస్ ఉండడానికి ప్రతి సంవత్సరం మునిసిపల్ ఏరియాస్‌లో, గ్రామీణ ప్రాంతాలలో రెండు సంవత్సరాలకు ఒకసారి రివిజన్ అనేది తమిళనాడు, ఇతర ప్రాంతాలలో చేస్తున్నారు. దీని వల్ల ప్రజలకు క్లారిటీ ఉంటుంది. మార్కెట్ వాల్యూకి, దీనికి ఎంత తేడా ఉంది అనేది, ఒకవేళ

ఎక్కువగా ఫిక్స్ చేయబడింది అనేది ఉంటే ఇమీడియెట్‌గా కలెక్టర్ దృష్టికి తేవచ్చును ఆ విధంగా ప్రొవిజన్ పెట్టాము.

బాల్‌రెడ్డిగారు రోడ్ వైడెనింగ్‌లో తక్కువ రేటు ఇస్తున్నారని, డబ్బుకు బదులు స్థలం ఇస్తారా అని అడిగారు. స్పెసిఫిక్‌గా ఏ ప్రాంతంలో అన్నది చెబితే చెబుతాను. స్పష్టంగా ప్రశ్న వేస్తే చెబుతాను. కొన్ని ప్రాంతాలలో ఎక్కువగా పెంచారు అని అంటున్నారు. టోటల్‌గా అన్ని ఏరియాస్‌లో సర్వే చేయించి రేట్స్ వేశాము. 47(ఎ) ప్రకారం ప్రొవిజన్ ఉంది. రేటు ఎక్కువగా ఉంది అని అంటే వెంటనే కలెక్టర్‌కు అప్లయ్ చెయ్యవచ్చు. అయినా, రేటు ఎక్సెస్ ఉంటే తక్కువ చేసే పవర్స్ పెట్టాము. కోర్టుకు పోయే ప్రొవిజన్స్ కూడా ఉన్నాయి. ఎక్కడయినా అన్యాయంగా రేట్లు పెంచాము అనేది వాస్తవం కాదు. కొన్ని చోట్ల రేట్స్ ఇప్పటికే ఇంకా తక్కువగానే ఉన్నాయి అని అనుకుంటున్నాము. గౌరవ సభ్యులు పర్టిక్యులర్ ఏరియాలో ఎక్కువగా పెంచారు అని మా దృష్టికి తెస్తే దానిని సరిచెయ్యడానికి సిద్ధంగా ఉన్నాము.

సర్, బుచ్చయ్య చౌదరిగారు ఒక స్పెసిఫిక్ కేస్ చెప్పారు అలాంటి విషయాలలో ప్రభుత్వం కేస్ బై కేస్ ఏదయినా రిలాక్సేషన్ అవసరం ఉంటే ఇస్తున్నాము. స్పెసిఫిక్ కేస్ ఉంటే రిఫరెన్స్ ఇస్తే అది కూడా కన్సిడర్ చేస్తాము. అమానుల్లా ఖాన్‌గారు, నాగేందర్‌గారు రోడ్ వైడెనింగ్‌కు సంబంధించి రెయిజ్ చేశారు. అది మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్‌కు సంబంధించిన ప్రశ్న. వారు మార్కెట్ రేటు అన్నారు. నేను ఇంతకు ముందు చెప్పాను ఫ్లోర్ ఏరియాస్ కాని వేరే కాని రెండు, మూడు స్కీమ్స్ ఉన్నాయి. అయినా నేను వారి దృష్టికి కూడా తీసుకువెళతాను. నాగేందర్‌గారు అసలు రెవెన్యూ పడిపోయిందన్నారు. మొత్తం దేశంలో మన రాష్ట్రంలోనే 35% అధికంగా లాస్టియర్ రెవెన్యూ వచ్చింది. కంట్రీలో ఎక్కడా లేదు 35% ఇంక్రీజ్ వచ్చింది.

ప్రభుత్వానికి హయ్యస్ట్ వచ్చిందని తెలియజేస్తున్నాను.

సుబ్బరాజుగారు తెలియజేశారు పట్టాదారు పాసు పుస్తకాలు రాష్ట్రంలో మనం అమలు చేశాము. పాసు పుస్తకాలు ఉంటేనే రిజిస్ట్రేషన్ చేయాలని చెప్పాము. ఈ మధ్య కాలంలో కొన్ని విషయాలు మా దృష్టికి తీసుకు వచ్చారు. పాస్ పుస్తకాలు తీసుకోవడానికి ఎలిజిబిలిటీ ఉన్నవారు ఉన్నారు. దాని ప్రకారం ఎవరైనా ఎలిజిబుల్ వ్యక్తి వస్తే అక్కడే రిజిస్ట్రేషన్ చేయమని ఎమెండ్‌మెంట్ చేయమంటున్నాము. ఎలిజిబుల్ పర్సన్‌కు ఇమీడియట్‌గా ఇష్యూ చేయవలసిందిగా రెవిన్యూ డిపార్ట్‌మెంట్ ఎం.ఆర్.ఒ. గారి దృష్టికి తీసుకువచ్చి అది వచ్చేట్లుగా ఏర్పాటు చేయవలసిందిగా మేము ఆర్డర్స్ ఇష్యూ చేస్తున్నాము.

నేను రిపీటెడ్‌గా చెప్పాను మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్‌తో కూడా మాట్లాడాను దేరార్ స్పెసిఫిక్ ప్రోగ్రామ్స్. వైడెనింగ్ కాంపెన్సేషన్ విషయంలో కూడా ఏమయినా గైడ్‌లైన్స్ ఉంటే అవి కూడా మాట్లాడి తగిన విధంగా న్యాయం జరిగేట్లు చేస్తాను.

**25 జూలై, 1997**

**ప్రశ్న: ప్రభుత్వం భూమి కేటాయింపు కమిటీలను ఏర్పాటు చేసిన విషయం వాస్తవమేనా? ఈ కేటాయింపు కమిటీలు పనిచేయకపోవడం వల్ల బలహీన వర్గాలకు గృహాలు వంటి అభివృద్ధి పనులు స్తంభించిపోయినవను విషయం కూడా యదార్థమేనా? అయినచో, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?**

యకేటాయింపు కమిటీలు సక్రమంగా పని చేస్తున్నాయి.

అధ్యక్షా, ఎసయిన్‌మెంట్ కమిటీలు వేయడం జరిగింది. వారు చెప్పినట్లు జీవోలో మార్పులు తెచ్చాము. అన్ని రాజకీయపార్టీలకు, ముఖ్యంగా నేషనల్ పార్టీలకు ప్రాధాన్యత ఇవ్వాలనే ఉద్దేశ్యంతో జి.ఓ.లో మార్పులు చేశాము. ఆ విధంగా అన్ని రాజకీయ పార్టీలకు ఇందులో ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. కమిటీలు ఏర్పడ్డ తరువాత ఏ విధంగా డిస్ట్రిబ్యూషన్ చేశారని అడిగారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత రాష్ట్రం మొత్తం మీద 1 లక్షా 7 వేల 234 ఎకరాలు 58 వేల 410 లబ్ధిదారులకు పంచడం జరిగింది. కావాలంటే జిల్లాల వారీగా, గ్రామాల వారీగా లిస్ట్ ఇస్తాము. హౌస్ స్టెట్ పట్టాలు 2 లక్షల 57 వేల 214 ఇచ్చాము. ఇండ్ల పట్టాలు ఎసయిన్‌మెంట్ కమిటీ పరిధిలో లేదు. హైదరాబాదు నగరానికి ఎసయిన్‌మెంట్ కమిటీ లేదు.

**ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత రాష్ట్రం మొత్తం మీద 1 లక్షా 7 వేల 234 ఎకరాలు 58 వేల 410 లబ్ధిదారులకు పంచడం జరిగింది. కావాలంటే జిల్లాల వారీగా, గ్రామాల వారీగా లిస్ట్ ఇస్తాము.**

గౌరవ సభ్యులు నాగేందర్‌గారు మాట్లాడుతూ ఇది ఏదో దురదృష్టకరమని ఏదో, ఏదో చెప్పారు. ప్రశ్న వేసేటప్పుడైనా, ప్రశ్నకు సమాధానం చెప్పేటప్పుడైనా పూర్తిగా వింటే, ప్రిపేర్డ్‌గా వస్తే మీకూ, మాకు ఇద్దరికీ సమస్యలు ఉండవు. బోడేపూడిగారు అడిగారు కరెక్ట్‌గా నేను జవాబు చెబుతాను. ఆ బడ్జెట్‌లో ఆయన ఏ ఫిగర్స్ చూశారో, ఏ పేపర్స్ చదివారో నాకు తెలియదు కాని ఇక్కడే మేము చెప్పింది మాత్రం... వెంకటరెడ్డిగారు వాళ్ల పార్టీలో లాయర్. దీనికి ఆయనే సమాధానం చెప్పాలి. ఎసైన్‌మెంట్ కమిటీల ద్వారా ల్యాండ్ అక్విజిషన్ చేయాలని చెప్పారు. ల్యాండ్ అక్విజిషన్ అసైన్‌మెంట్ కమిటీలు చేస్తాయా?

**(అంతరాయం)**

అధ్యక్షా, నేనే చెప్పిన ఫిగర్స్‌కు నాగేందర్‌గారు ఎక్కడ కన్‌ఫ్యూజ్ అవుతున్నారంటే, నేను ఇచ్చిన ఫిగర్స్ గవర్నమెంట్ ల్యాండ్స్‌కు సంబంధించినవి. బహుశ, ఆయన సోషల్ వెల్‌ఫేర్ గురించి అక్వైర్ చేసిన ఫిగర్స్ చూశారేమో? అంతే అయి ఉంటుంది. అదయినా, వారు చెప్పింది కరెక్ట్ కాదు. అది సెపరేట్‌గా వుంది. అక్వైర్డ్ ల్యాండ్‌కు అడిషినల్‌గా అక్వైర్ చేసిన గవర్నమెంట్ ల్యాండ్‌కు మాత్రమే నేను ఫిగర్స్ చెప్పాను.

బోడేపూడిగారు అసైన్‌మెంట్ కమిటీలో ఎవరెవరిని మెంబర్స్ చేశారని అడిగారు. ఎం.ఎల్.ఎ.గారు ఛైర్మెన్, ఆర్.డి.ఒ.గారు మెంబర్‌గానూ, ముగ్గురు సోషల్ వర్కర్స్ అని పెట్టాము. ఒక ఎస్.టి. వ్యక్తిని ఒక బి.సి. లేక మైనారిటీ పర్సన్‌ను, జనరల్ క్యాటగిరీ నుంచి ఒకరిని ఈ ముగ్గురిలో ఒక మహిళ కంపల్సరీగా ఉండాలని పెట్టాము. అదేవిధంగా, స్థానికంగా ఉండే మండలాధ్యక్షుడు, జడ్.పి.టి.సి. మెంబరు, లేక అది మునిసిపల్ ఏరియా అయితే మునిసిపల్ ఛైర్మెన్ మెంబర్, సెక్రటరీగా ఎం.ఆర్.ఓ. వుంటారు. అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులనూ మెంబర్స్‌గా వేశాము. కనుక వీటన్నిటికీ ఈ విధంగా జి.ఒ.లు ఇచ్చారు. ఆర్.డి.ఒ.లను కాంటాక్ట్ చేసి... అసైన్‌మెంట్‌కు కావలసిన ల్యాండ్ వున్నప్పుడు వారు అడుగుతున్నారు. మాకు ఆ విధంగా సమాచారం ఉంది. ఎక్కడైనా అడగకపోవచ్చు. చెప్పడానికి టోటల్ సమాచారం నాకు తెలియదు. ఎన్ని జిల్లాల్లో సమావేశాలు ఏర్పాటు చేశారనేది నా దగ్గర సమాచారం లేదు. అది మరొకసారి తెప్పించుకుని తప్పనిసరిగా చెబుతాను. మలక్‌పేటలో కొంత రూరల్ ఏరియా ఉంది. కొంత అర్బన్ ఏరియా ఉంది. అర్బన్ ఏరియాలో అసైన్‌మెంట్ కమిటీలు లేవు. అక్కడ అసైన్‌మెంట్స్‌ను జిల్లా కలెక్టర్ గారే చూస్తున్నారు.

చాలామంది గౌరవ సభ్యులు ఈ విషయంలో ఆందోళన చెందుతూ ఉత్తర్వుల సంగతి ప్రస్తావించాను. ఎం.ఎల్.ఏ.లంతా ఈ అసైన్‌మెంట్ కమిటీలను ఛైర్మెన్లు, ఇంతకుముందు చెప్పినట్లు అందరూ సభ్యులు ఇదివరకే చెప్పాను. మళ్లీ రిపీట్ చేయవలసిన అవసరం లేదనుకుంటాను. ఇవి టోటల్‌గా ఫంక్షన్ అవుతున్నాయా లేదా అనేది సమాచారం తెప్పించుకోవాలి. చాలామంది ఎం.ఎల్.ఏలు అంటే, ఇనీషియల్‌గా తీసుకున్నవారి దగ్గర ఇవి జరుగుతున్నాయి. మిగతాచోట్ల జరగడంలేదు. నాకు తెల్సినంతవరకూ నేను చెబుతున్నాను. ఎవరైతే ఇనీషియేట్ తీసుకొంటున్నారో వారు వస్తున్నారు. మిమ్మల్ని అందరినీ తప్పక కన్‌సల్ట్ చేయమని ఆర్.డి.ఓ.లు అందరికి ఇన్‌స్ట్రక్షన్స్ ఇస్తాను.

నా ఉద్దేశ్యం ఏమంటే సభ్యుడు శ్రీ విద్యాసాగర్‌రావు చెప్పిట్లుగా, ఒకవేళ గౌరవసభ్యులందరూ ఒప్పుకుంటే ఒక పర్టిక్యులర్ డేట్‌ని నిర్ణయించడానికి సిద్ధముగా ఉన్నాము. గతంలో ఆర్.డి.ఓ.లు అధ్యక్షులుగా ఈ కమిటీలకు ఉండేవారు. వారు మిగతా వారికి తేదీలు ఫిక్స్ చేసేవారు. ఇప్పుడైతే ఆ సమస్య లేదు. గౌరవ శాసనసభ్యులే అధ్యక్షులుగా

ఉంటారు కాబట్టి మన కన్వీనియంట్ ప్రకారంగా పెట్టుకొంటే బాగుంటుంది. మీరే ఒక కామన్ డేట్ నిర్ణయించి ఆ రోజు ప్రకటించమంటే నాకు ఏమీ అభ్యంతరంలేదు. మూడు నెలలకు ఒకసారి కంపల్సరీగా ఒక డేట్ ఫిక్స్ చేయమంటే ఆ విధంగా చెసేట్టు నేను ఇన్‌స్ట్రక్షన్స్ ఇప్పిస్తాను. దీనివల్ల రెగ్యులర్‌గా మీటింగ్స్ జరుపుకోడానికి వీలు ఉంటుంది.

గౌరవ సభ్యులు అడిగిన ప్రతి ప్రశ్నకు నేను జవాబు చెబుతాను. కాకపోతే గౌరవ సభాపతి నాకు సమయం ఇవ్వాలి. శ్రీ జనార్ధన్‌రెడ్డిగారి నియోజకవర్గం ఖైరతాబాద్ అర్బన్ మరియు రూరల్ ఏరియాగా ఉంటుంది. నాకు అసైన్‌మెంట్ కమిటీ ఉండాలని అన్నారు. అగ్రికల్చర్ అసైన్‌మెంట్ ఏదైతే ఉందో అక్కడ ఈ కమిటీలు ఉన్నాయి. అవి వెరిఫై కాన్‌స్టిట్యూట్ చేయమని చెపుతాను. అదేవిధంగా ప్రభుత్వ భూముల సంగతి శ్రీ అమానుల్లాఖాన్ చెప్పారు. 508 జి.ఓ.లో రెగ్యులరైజేషన్ పెట్టుకొన్నవారు. ఇది ప్రభుత్వ భూమేనని, మేము డబ్బు కట్టడానికి సిద్ధంగా ఉన్నామని ముందుకు వచ్చిన వారినే అడుగుతున్నాం తప్ప....

నేను కలెక్టర్‌తో వెరిఫై చేశాను. వారు ఇచ్చిన సమాచారం ప్రకారంగా ఎవరైతే వారంతట వారే ఇది ప్రభుత్వ భూమి అని. రెగ్యులరైజ్ చేయడానికి డబ్బు కడతామని అన్నారో అటువంటి కేసులకు మాత్రమే మేము డబ్బు వసూలు చేస్తున్నామని చెప్పారు. కావాలంటే హైదరాబాద్ కలెక్టర్‌ని పిలిపించి, గౌరవ సభ్యులతో ఒక సమావేశము ఏర్పాటు చేయడానికి కూడా నేను సిద్ధముగా ఉన్నాను. సమావేశము ఏర్పాటు చేస్తాను.

అధ్యక్షా, ఇంతకు ముందు శ్రీ కోదండరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వంపైన ఒక ఆరోపణ చేశారు. అసైన్‌మెంట్ కమిటీలు లేకపోవడం వల్ల ఇక్కడ సర్‌ప్లస్ ల్యాండ్ అంతా బిల్డర్స్‌కి ఇస్తున్నామని అన్నారు. ఒక్క సింగల్ ఇన్‌సిడెంట్ చెప్పమనండి. మా ప్రభుత్వం వచ్చిన తరువాత ఒక్క ఇన్‌సిడెంట్ అయినా అట్లా ఇచ్చానేమో ప్రూవ్ చేయమనండి. ఈ విధంగా అనవసరంగా అలిగేషన్ చేయడం కాదు. ప్రూవ్ చేయమని కోరుతున్నాను.

◆◆◆

**26 జూలై, 1997**

**ప్రశ్న: ఒకే భూమి కోసం వివిధ శాఖల మధ్యనున్న క్లయిములు, కౌంటర్ క్లయిమ్‌లను పరిష్కరించుటకై రెవెన్యూ, అటవీ మరియు దేవాదాయ శాఖలు వంటి సంబంధిత శాఖలచే ఏవైనా సంయుక్త భూసర్వేకు ప్రభుత్వం ఆదేశించిన విషయం వాస్తవమేనా? అయితే, అందుకు సంబంధించిన వివరాలేవి?**

వాస్తవమే! అయితే, నష్టపరిహారంగా అడవులను పెంచడంకోసం రెవిన్యూ, అటవీ శాఖ అధికారులు లభ్యంగా వున్న భూముల ఉమ్మడి తనిఖీలను నిర్వహించడానికి ఆదేశాలను జారీ చేయడం జరిగింది.

రామయ్యగారు మాట్లాడుతూ కేరళ గవర్నమెంటు చేసినట్లుగా మీరేమయినా ఇక్కడ కూడా ప్రపోజల్ పెడుతున్నారా అని అడిగారు. రెవిన్యూ మినిస్టర్స్ కాన్ఫరెన్స్ ఢిల్లీలో జరిగినప్పుడు అక్కడ ఈ విషయం ప్రస్తావనకు వచ్చింది. ఇంచుమించు అన్ని రాష్ట్రాలలో ఈ సమస్య ప్రధానంగా ఉంది. పర్టిక్యులర్‌గా ఒరిస్సా, కేరళ. మేము ఈ విషయం ప్రస్తావనకు అక్కడ తీసుకు వచ్చాము. 1980కి బిఫోర్ చాలామంది పేదవారు ఫారెస్టు ల్యాండ్స్‌లో ఉన్నారు. వారి పరిస్థితి ఏమిటి? దీని పైన స్పష్టంగా ఉండాలని కూడా అక్కడ వారు చెప్పడం జరిగింది. అయితే ఫారెస్ట్ ల్యాండ్స్ మనం ఎవరం కూడా అసైన్ చేయడానికి వీలు లేదు. 1980 కి బిఫోర్ ఏదయినా ల్యాండ్స్ ఉంటే ప్రభుత్వం ఐడెంటిఫై చేసి ఉంటే ఆల్‌రెడీ ఆ పర్టిక్యులర్ పీపుల్, పర్టిక్యులర్ సర్వే నెంబరు ఐడెంటిపై చేసినట్లు ఉంటే ప్రభుత్వం దాని కంటే ముందు పట్టాలు ఇచ్చి ఉంటే మాత్రం దానికి అభ్యంతరం లేదని చెప్పారు. అలాంటి కేసెస్‌లో సర్వే చేయమని చెప్పడం జరిగింది. దాని ప్రకారంగా ఇప్పుడు మేము కూడా ఒక మీటింగ్ ఏర్పాటు చేసుకుని మొత్తం రాష్ట్రంలో ఈ విధమైన కేసులు ఎన్ని ఉన్నాయని సర్వే చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది.

అదే విషయం పత్రికల వారికి చెప్పాము. రెండవది గవర్నమెంట్ ల్యాండ్స్ గురించి వారు అడగడం జరిగింది. డీటెయిల్డ్‌గా ఎంత ఎక్స్‌టెంట్ అనేది కూడా ఇస్తాను. ఇమీడియట్‌గా అంటే ఇక్కడ సమాచారం లేదు. ప్రశ్న వేరే రకంగా ఉంది. నిన్న చెప్పాను. మేము వచ్చిన తరువాత లక్ష ఎకరాల పైన ఇచ్చామని చెప్పడం జరిగింది. మీరు టోటల్‌గా కావాలన్నారు కనుక ల్యాండ్ ఎంత మందికి ఎన్ని లక్షల ఎకరాలు ఇచ్చాము అన్నది సపరేట్‌గా ఫర్నిష్ చేస్తాను. ఎవరైతే ఆల్‌రెడీ గవర్నమెంట్ ల్యాండ్స్‌లో ఎన్‌క్రోచ్‌మెంట్ ఉండినట్లయితే వారిని తొలగించి పేదలకు ఇస్తారా? అన్నారు. దానిలో సెకండ్ ఒపీనియన్ లేదు. అలాంటివి దృష్టికి వచ్చినప్పుడు జిల్లా కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలున్నాయి. ఎక్కడ ఉన్నా వారి మీద

ఇమ్మీడియెట్‌గా యాక్షన్ తీసుకుని మొత్తం వారి నుంచి తీసుకుని పేద ప్రజలకు పంచాలని ప్రభుత్వం యొక్క విధానం. దానికి కట్టుబడి ఉన్నామని తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, బోడేపూడి వెంకటేశ్వర రావుగారు చెప్పినట్లుగా 1980కి ముందు కన్సర్వేషన్ యాక్ట్‌కి రాకముందు ఇచ్చిన పట్టాల వ్యవహారంలో కాకుండా అసలు రెవిన్యూ డిపార్టుమెంటుకు, ఫారెస్టు డిపార్టుమెంటుకు మధ్య తగాదాలున్నాయి. మా ల్యాండ్ అంటే మా ల్యాండ్ అంటూ చాలా తగాదాలున్నాయి. ఇలాంటి సంఘటనలు వచ్చినప్పుడు చాలా వరకు బౌండరీస్ అక్కడి ప్రజలు తొలగించారు. అనేక కారణాల మూలంగా బౌండరీస్‌లో ఉన్న ల్యాండ్స్ తొలగించడం జరిగింది. ఆ విధంగా చూస్తే అది లక్ష ఎకరాల పైన ఉంటుందని అంచనాగా అనుకుంటున్నాము. ఆ వివాదాలు తొలగించడానికి మనం దానిపైన ఏదో ఒక నిర్ణయం తీసుకోవడానికి అవకాశం ఏర్పడుతుంది. అదే విధంగా 80కి ముందు ఎంతమంది పేదలున్నారో ఆ ల్యాండ్స్ ఐడెంటిఫై చేయాలి. ఎంత ఎక్స్‌టెంట్ ఉంది? వేస్ట్ ల్యాండ్స్ ఐడెంటిఫై చేయమని చెప్పాము. ఆ విధంగా చాలా జిల్లాల్లో కొంత ఐడెంటిఫి కేషన్ జరిగింది.

లక్ష ఎకరాలకు పైన వేస్ట్ ల్యాండ్ ఉన్నట్లు మనవారు ఐడెంటిఫై చేశారు. అక్కడ ఫారెస్టు, రెవెన్యూ డిపార్టుమెంటూ ఇద్దరూ వెళ్లి ఏది ఫారెస్టు పెట్టుకోవడానికి అనుకూలమైన ఏరియా అని ఐడెంటిఫై కూడా చేశారు. శీఘ్రంగా ముందుకు పెడుతున్నాము. అందులో 27 లక్షల హైక్టార్ల భూమి మాకు పనికి వస్తుందని వారు చెప్పారు. దానికి ల్యాండ్ బ్యాంక్ క్రియేట్ చేశాము. ల్యాండ్ బ్యాంక్ అంటే అది ఊరికే పెట్టేది కాదు. ఇలాంటి తగాదాలు వచ్చిన తరువాత రేపు ఏదైనా ఫారెస్టు డిపార్టుమెంటుకి సంబంధించి ల్యాండ్ అవసరం పడితే ఫారెస్టు డిపార్టుమెంటుకి ఇవ్వవలసిన అవసరం ఏర్పడితే ఫారెస్టు డిపార్టుమెంటుకి ఇవ్వగలుగుతాము. క్లియర్‌కట్‌గా జిల్లా వారీగా కొంత ల్యాండ్ ప్రిజర్వ్ చేసి పెడుతున్నాము సర్వే నెంబరుతో సహా. ప్రాజెక్టులు తీసుకున్నా, ఇలాంటి తగాదాలు వచ్చినప్పుడు ఫారెస్టుకు ఇవ్వడానికి ఈ ల్యాండ్ ఉపయోగపడుతుంది.

ఆ విధంగా సర్వే చేయించాము. ఇప్పటివరకు 27,969 ఎకరాలు దీనికి ఉపయోగపడుతుందని తేల్చడం జరిగింది. ఒకవేళ పేదవారికి ఇది తప్పనిసరి పరిస్థితులలో 1980కి ముందు ఉన్న వారికి పట్టాలు ఇవ్వాలని ఏదైనా నిర్ణయం తీసుకుని ఆ ల్యాండ్ మాకు కావాలని గవర్నమెంటాఫ్ ఇండియా అడిగినా అంత ఎక్స్‌టెంట్ ల్యాండ్ మనం ఇవ్వడానికి ఏర్పాటు చేయాలనే ఉద్దేశ్యంతో మన ప్రభుత్వం ఉంది. అంతే కాకుండా ఫారెస్టు కూడా ఒకసారి చూసినట్లయితే ఆందోళన కలుగచేసే విషయం ఏమంటే రాష్ట్రంలో 23 శాతం మాత్రమే ఫారెస్టు ఏరియా మిగిలిపోయింది. ఫారెస్టు తగ్గిపోతోంది, రోజురోజుకు దానిని ప్రొటెక్టు చేయవలసిన బాధ్యత మన అందరి పైన ఉంది.

అధ్యక్షా, రాజిరెడ్డిగారు వరంగల్ జిల్లా గురించి ప్రస్తావన తీసుకువచ్చారు. నేను

వరంగల్ జిల్లా వెళ్లినప్పుడు కుడా రివ్యూ చేసిన సందర్భంలో ఈ విషయం కూడా ప్రస్తావనకు వచ్చింది. అక్కడ దాదాపు 10 వేల ఎకరాల భూమి ఫారెస్ట్ మరియు రెవిన్యూ డిపార్ట్‌మెంట్స్ మధ్య తగాదాలో వున్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చింది. దానిని కూడా సర్వే చేయమని చెప్పారు. ఆ విధంగానే సర్వే చేస్తామని చెప్పడం జరిగింది. లేటెస్ట్ సమాచారం నేను తెప్పించుకొంటాను. ఒకవేళ కంప్లీట్ కానట్లయితే పూర్తి చేసేటట్లు చర్యలు తీసుకొంటాను. అదే విధంగా చెంచయ్యగారు ప్రకాశం జిల్లా గురించి ప్రత్యేకమైన సమస్య తీసుకువచ్చారు. ఆ పర్టిక్యులర్స్ ఇచ్చినట్లయితే నేను జిల్లా కలెక్టర్‌కు చెప్పి త్వరలో పరిష్కార మార్గం అయ్యేటట్లు ఏర్పాటు చేస్తాను. అదే విధంగా పెద్దలు రాఘవరెడ్డిగారు గవర్నమెంట్ ల్యాండ్స్ ఇంకా ఎన్ని ఉన్నాయని అడిగారు. మాకు అందుబాటులో వున్న రికార్డుల ప్రకారంగా ఇంకొక 50 వేల ఎకరాలు డిస్ట్రిబ్యూషన్స్‌కు వున్నాయి. నిన్న కూడా మనం చర్చ చేశాము. నేను ఆఫీసర్లకు ఇన్‌స్ట్రక్షన్స్ ఇస్తాను.

**అందరు ఎసైన్‌మెంట్ కమిటీలో కూర్చొని చర్చించే వరకు డిస్ట్రిబ్యూషన్ చేయడానికి వీలు పడదు గనుక కమిటీలో ఫైనల్ చేయడానికి అందరూ సహకరించవలసిమదిగా కోరుతున్నాను.**

మనకు వున్న కమిటీలు త్వరగా మీట్ అయితే మిమ్ములను అందరిని కాంటాక్ట్ చేసి మీ ఏరియాలో వున్న గవర్నమెంట్ ల్యాండ్ పర్టిక్యులర్స్ ఇస్తే ఆరు నెలల లోపల వీటితో బాటు ఈ 50 ఎకరాలు కూడా డిస్ట్రిబ్యూషన్ అయ్యేటట్లు ఏర్పాటు చేస్తాను. కాకపోతే ఎసైన్‌మెంట్ కమిటీలకు మనమే అధ్యక్షులం. అందుచేత టైమ్ ఇచ్చి అందరు శాసన సభ్యుల ఏరియాల లోపల ఎంత ల్యాండ్ అవలైబుల్‌గా వున్నదనే లిస్ట్‌తో సహా అధికారులు శాసనసభ్యుల దగ్గరకు వస్తారు. అందరు ఎసైన్‌మెంట్ కమిటీలో కూర్చొని చర్చించే వరకు డిస్ట్రిబ్యూషన్ చేయడానికి వీలు పడదు గనుక కమిటీలో ఫైనల్ చేయడానికి అందరూ సహకరించవలసిమదిగా కోరుతున్నాను. రాములుగారు కందుకూరు మండలం లేమూరు గ్రామంలో, రంగారెడ్డి జిల్లాల్లో ఆర్‌డీ సర్టిఫికెట్స్ ఇచ్చినవి ఉన్నాయని, కానీ ల్యాండ్స్ మాత్రం ఇవ్వలేదని చెప్పడం జరిగింది. వాటి విషయంలో కూడా తగు చర్యలు తీసుకోమని జిల్లా కలెక్టర్‌ను కోరుతాను. చంద్రశేఖరరెడ్డిగారు మాట్లాడుతూ ట్రైబల్స్ (గిరిజనులు) విషయం ప్రస్తావనకు తెచ్చారు. వాళ్ల జిల్లా లోపల ట్రైబల్స్ అనే కాదు రాష్ట్ర వ్యాప్తంగా వున్న సమస్య. చాలా మంది ట్రైబల్స్ కూడా ఆక్యుపేషన్స్‌లో వున్నారు. 1980కి మధ్య వున్న వాళ్లకు పట్టాలు ఇవ్వవలసిన అవసరం వుండినది. ఆ విధంగా ఎంత మంది ఉన్నారు. ఎంత ఎక్స్‌టెండ్‌లో ఉన్నదనే విషయం కూడా సర్వే చేయడం జరిగింది. మహబూబ్‌నగర్ జిల్లాకు వచ్చేసరికి 561 ఎకరాలు ట్రైబల్స్ ఆధీనంలో వున్నాయని తేలింది. వాటి విషయంలో కూడా ఒక నిర్ణయం తీసుకొంటామని గౌరవ సభ్యులకు తెలియజేసుకొంటున్నాను.

అధ్యక్షా, చాలా మంది గౌరవ సభ్యులడిగారు. ప్రతిభాభారతిగారు నియోజకవర్గంలో ఫిషర్‌మెన్ సమస్య గురించి చెప్పారు. అదే విధంగా కొంత మందికి పట్టాలిచ్చారు కాని పొసెషన్ ఇవ్వలేదని చెప్పారు. అధ్యక్షా, ఇది ఒక కామన్ సమస్యగా ఉంది. ఫారెస్టు రెవెన్యూ డిపార్టుమెంట్ల మధ్య గొడవలతో ఈ సమస్యలు తలెత్తుతున్నాయి. ఫారెస్టు, కన్సర్వేషన్ యాక్ట్ రాకముందు మన రాష్ట్రంలో ఫారెస్టు భూమి మాదే అని చెప్పి రెవెన్యూ డిపార్టుమెంట్ వాళ్లు కొంత మందికి పట్టాలిచ్చారు. ఆ తరువాత ఆ ల్యాండ్ మాదే అని ఫారెస్టు డిపార్టుమెంట్ వాళ్లు క్లెయిమ్ చేశారు. కొన్ని ప్రాంతాలలో గవర్నమెంట్ స్కీమ్స్ క్రింద పేదవాళ్లకు ఆ భూముల్ని ఇవ్వడం, బావులు త్రవ్వకోవడానికి ఇవ్వడం, కరెంట్ ఇవ్వడం నా దృష్టికి వచ్చింది. ఈ విధమైన ప్లేసెస్ మన రాష్ట్రంలో చాలా ఉన్నాయి. ఈ విధమైన సమస్యలు గల భూముల్ని కొన్ని స్పెసిఫిక్‌గా ఐడెంటిఫై చేయడం జరుగుతున్నది. ఇలాంటి కేసుల్లో 1983కి ముందు ఎవరికయితే పట్టాలిచ్చారో వాటిని అట్లాగే ఉంచాలని ఆదేశాలివ్వడం జరిగింది. ఆ విధంగా వారికివ్వడం జరుగుతుందని మీ ద్వారా తెలియజేస్తున్నాను. ప్రతిభాభారతిగారు చెప్పింది కూడా బహుశా ఈ కోవలోకే వస్తుంది అలాంటి కేసే అయితే తప్పకుండా వారికి పొసెషన్ మరియు పట్టాలు ఇచ్చేటట్లు ఆదేశలివ్వడం జరుగుతుందని కూడ మీకు తెలియజేసుకొంటున్నాను.

అదే విధంగా వెంకటేశ్వరరావుగారు, బుజ్జిగారు ఖమ్మం, తూర్పుగోదావరి జిల్లాల్లో రిజర్వ్‌డ్ ఫారెస్టులోని ట్రైబల్స్ అందరినీ ఇబ్బంది పెడుతున్నారని చెప్పడం జరిగింది. నేను ఇంతకు ముందే చెప్పాను. కొంత సర్వే జరిగింది. ట్రైబల్స్ ప్రొసెషన్‌లో ఏదైతే ల్యాండ్ ఉందో ప్రభుత్వం దగ్గర కొంత ఇన్‌ఫర్మేషన్ ఉంది. అయితే ఇంకా కొంత భూమి విషయమై ఫారెస్టు డిపార్టుమెంటుతో తగాదాలున్నాయి. మొత్తం డీ-ఫారెస్టు చేయాలంటే గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుండి పర్మిషన్ తీసుకోవాలి. టోటల్ ఎక్స్‌టెంట్ ఎంత ఉందో డిపార్టుమెంట్ సర్వే చేస్తే తప్ప మనం అడగడానికి వీలుండదు అనే ఉద్దేశ్యంతో కొన్ని ప్రాంతాల నుండి ఇన్‌ఫర్మేషన్ తీసుకోవడం జరిగింది. ఇంకా కొంత ఇన్‌ఫర్మేషన్ రావలసి ఉంది. ఆ ఇన్‌ఫర్మేషన్ రాగానే గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు పంపడం జరుగుతుంది.

విఠల్‌రెడ్డిగారు మాట్లాడుతూ పోలీసు యాక్షన్ కన్నా ముందు ఫారెస్టు భూములు గాని ఇతరత్రా భూములుగాని ఎవరెవరివి పొసెషన్‌లో ఉన్నాయో వారికి పట్టాలివ్వాలని చెప్పడం జరిగింది. నేను ఇంతకు ముందే చెప్పాను 1980కి ముందు ఉన్నట్లు కన్‌ఫర్మ్ చేసినట్లయితే తప్పనిసరిగా అటువంటి వారిని ఐడెంటిఫై చేసి వారికి పట్టాలివ్వాలని చెప్పి ఆదేశాలు క్లియర్‌గా ఇవ్వడం జరిగింది. అట్లాగే పురుషోత్తమరావుగారు అడిగారు, 1980కి ముందు ఫారెస్టు కన్సర్వేషన్ యాక్ట్ రాక ముందు ఎవరెవరు అయితే భూముల్ని స్వాధీనం కలిగి ఉన్నారో వారికి హక్కును కల్పిస్తామని అప్పటి ముఖ్యమంత్రి ఎన్.టి.రామారావుగారు నిర్ణయం చేశారని చెప్పారు. ఆదిలాబాద్ జిల్లాలో ట్రైబల్స్‌కు ఇవ్వాలని నిర్ణయం చేశారని

చెప్పారు. మీరు ఏమి చేస్తున్నారు అని కూడా వారు అడగడం జరిగింది. ఇంతవరకు 3,242 ఎకరాలను ట్రైబల్స్ ఆధీనంలోనే ఉంచడం జరిగింది అని సర్వే డిపార్టుమెంట్ వారు తేల్చారు. వాటిపైన ఒక నిర్ణయం తీసుకోవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను.

1980కి ముందు ఒకవేళ పొసెషన్‌లో ఉంటే, దానిని వారు కన్‌ఫర్మ్ చేసుకోగల్గితే, వారికి పట్టాలివ్వడానికి మనం తగిన విధంగా చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉంటుంది. ఆ విధంగా తీసుకొంటాం కూడా. దానిపైన రెండవ ఒపీనియన్ లేదు. అయితే కొన్ని భూముల విషయంలో అసలు ఆ ల్యాండ్ ఫారెస్టు ల్యాండ్ కాదని, అవునని కొన్ని తగాదాలు ఉన్నాయి. 1980కి ముందు కూడా కొన్ని ఉన్నాయి.

1980కి ముందు వరకు, అంటే ఫారెస్టు కన్సర్వేషన్ యాక్ట్ రాకముందు వరకు ఎవరి పొసెషన్‌లో అయితే ల్యాండ్స్ ఉన్నాయో, ఆ ల్యాండ్స్‌కు సంబంధించి పట్టాలు ఇచ్చే దాంట్లో ఎటువంటి అనుమానం లేదు. మీరు ఆదిలాబాద్ గురించి స్పెసిఫిక్‌గా చెప్పారు. ఐడెంటిఫై చేసి తగిన విధంగా చర్యలు తీసుకోమని నేను డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేషన్‌కు క్లియర్‌గా ఇన్‌స్ట్రక్షన్స్ ఇస్తాను. ఇంకా కొన్ని చోట్ల తగాదాలున్నట్లు మా దృష్టికి వస్తున్నాయి. వీటి అన్నింటి మీద చాలా పెద్ద నిర్ణయం తీసుకోవలసి ఉంటుంది. కొన్ని లక్షల ఎకరాలు, వేలాది మందికి సంబంధించిన విషయం. ఇటీవలనే ఫారెస్టు డిపార్టుమెంట్‌కు చెందిన ఉన్నతాధికారులతో ఒక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. వాళ్ల భయం ఏమిటంటే, ఈ విధంగా పట్టాలు యిస్తూ పోతే తర్వాత ఫారెస్టు తగ్గిపోతుందని. బౌండరీవరకూ పట్టాలు యిస్తున్నారని అంటున్నారు. మరి ఏ విధంగా అయినా సరే ఖచ్చితంగా నిర్ణయం తీసుకుని దానికి కట్టుబడి వుండే విధంగా పకడ్బందీగా చేయకపోతే ఫారెస్టు ఉండదని, సమస్యలు వస్తాయని చెబుతున్నారు. ఇప్పటికే మన రాష్ట్రంలో 23 శాతం మాత్రమే ఫారెస్టు వుంది. నిజానికి 33 శాతం వుండాలి. కనుక అర్హులైన వారికే పర్మిషను యివ్వడం జరుగుతుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

హరీశ్వరరెడ్డి గారు చెప్పినట్లు రంగారెడ్డి జిల్లాలో చాలా సమస్యలున్నాయి. ఈ విషయం కలెక్టరు గారికి స్పెసిఫిక్‌గా చెప్పడం జరిగింది. చెప్పి ఐడెంటిఫై చేయమని కోరడం జరిగింది. కొంత ఐడెంటిఫై చేశారు, ఇంకా చేయాల్సి ఉంది. అందరికి జనరల్ ఆర్డర్సు యిచ్చినట్లుగానే వీరికి కూడా ఇవ్వడం జరిగింది. 1980 వరకూ వున్నవారికి యివ్వడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

◆◆◆

**29 జూలై, 1997**

**ప్రశ్న: విశాఖపట్నంలో బీచ్ సమీపంలో గల పట్టణ మిగులు భూమిని సిబ్బంది క్వార్టర్ల నిర్మాణము నిమిత్తం హిందుస్తాన్ పాలిమర్స్ లిమిటెడ్‌కు అన్యాక్రాంతం చేసిన విషయం వాస్తవమేనా? ఆ కంపెనీ వారు ఆ పరిశ్రమను విశాఖపట్నం వద్ద నెలకొల్పుటకు బదులుగా గుజరాత్‌లో నెలకొల్పిన విషయం కూడా వాస్తవమేనా?**

**సిబ్బంది క్వార్టర్ల కోసం కేటాయించిన భూమిని ప్రభుత్వం వెనుకకు తీసుకున్నదా?**

అధ్యక్షా, దానికి చాలా చరిత్ర ఉంది. ఇది 1993లో అఫీషియల్స్ కమిటీ ఈ సర్‌ప్లస్ ల్యాండ్ క్రింద డిక్లేర్ చేసిన దానికి ఎగ్జెంప్షన్ ఇచ్చింది. మళ్లీ 1994లో ఇదే అఫిషియల్ కమిటీ ఈ సర్‌ప్లస్ ల్యాండ్ క్రింద చేసిన దానికి ఎగ్జెంప్షన్ ఇచ్చింది. మళ్లీ 1994లో ఇదే అఫిషియల్ కమిటీ ఈ ఇండస్ట్రీ షిఫ్ట్ అవుతుంది కాబట్టి ఎగ్జెంప్షన్‌ని క్యాన్సిల్ చేయాలని కమిటీ రెకమెండ్ చేసిన తరువాత మొదట్లో అప్పటి ముఖ్యమంత్రి ఒప్పుకున్న తరువాత ఫైల్ మూవ్ అవుతూ ఉండగా మళ్లీ నోట్ పంపించి వెంటనే ఫైల్ సర్క్యులేట్ చేయాలని హడావిడిగా మళ్లీ ఎగ్జెంప్షన్ ఇచ్చారు. ఆ తరువాత, 1996లో మేము క్వశ్చన్ వేసిన తరువాత ఆన్సర్ చేశారని అంటున్నారు. దీని ముఖ్యమంత్రిగారే స్వయంగా, అంటే వారి దృష్టికి రాగానే ఒక నోట్ పంపించి ఎగ్జెంప్షన్ ఇచ్చి దానికి సంబంధించిన వివరాలు పంపించమని జనవరిలో నోట్ పంపించారు. దాని ప్రకారంగా ఫైల్ సర్క్యులేట్ చేయడం జరిగింది. ఆ విధంగా మళ్లీ కాన్సిలేషన్ నోటీసు గత సంవత్సరం ఇచ్చాము. ఆ విధంగా కాన్సిలేషన్ నోటీసు ఇచ్చిన తరువాత మొన్న జీఓ ఇష్యూ చేశామని మీ ద్వారా తెలియజేసుకుంటున్నాను. ఇందులో రెండు విషయాలున్నాయి.

> **మేము క్వశ్చన్ వేసిన తరువాత ఆన్సర్ చేశారని అంటున్నారు. దీని ముఖ్యమంత్రిగారే స్వయంగా, ఒక నోట్ పంపించి ఎగ్జెంప్షన్ ఇచ్చి దానికి సంబంధించిన వివరాలు పంపించమని నోట్ పంపించారు.**

ఒకటి ల్యాండ్ ఏదైతే వుందో, అది బీచ్ రోడ్డులో వున్న ల్యాండ్. కంపెనీకి సంబంధించినంతవరకూ ఎల్.జి. పాలిమర్స్ వారు కొరియన్ కంపెనీకి ఇచ్చారు. ఆ ఇచ్చిన కొరియన్ కంపెనీ ఫర్దర్‌గా ఫ్యాక్టరీ ఎక్స్‌టెన్షన్ పర్పస్‌కని చెప్పి ఎక్స్‌టెన్షన్ కంటిన్యూ చేసుకుంటే, వాల్టేరులో క్వార్టర్స్ కట్టడానికి ఎగ్జెంప్షన్ ఇచ్చారు. అది 40,50 కోట్ల రూపాయల విలువైన భూమి. ఆ ఎగ్జెంప్షన్ సి.ఎం. గారి నోటీసుకు రాగానే క్యాన్సిల్ చేశారు. డేట్లవారీగా

ఏ డేట్స్‌లో ఇచ్చారో, ఎప్పుడు క్యాన్సిల్ చేశామో, ఏ విధంగా దృష్టికి వచ్చిందో అది అంతా ఇవ్వడానికి మేము సిద్ధంగా వున్నాము. ఈ గవర్నమెంటు వచ్చిన తరువాత క్యాన్సిల్ చేయడం జరిగింది. ఏదో మీరు క్వశ్చన్ అడిగినంత మాత్రాన చేసింది కాదు. We initiated action one year back. ఆ రకంగా కాన్సిలేషన్ జరిగిందని మీ ద్వారా మనవి చేస్తున్నాను.

Sir, I want to clarify. In this case 19.7.1996 నాడు సి.ఎం.గారు స్వయానా నోట్ పంపించి దీనికి సంబంధించిన విషయాలను ఫైల్ సర్క్యులేట్ చేయమని చెప్పిన తరువాత, డిపార్ట్‌మెంట్ ప్రాసెస్ చేసి పంపించిన తరువాత కంపెనీకి నోటీసు ఇచ్చాము. ఆయన కూడా మంత్రి పదవి చేశారు కదా వారికీ తెలుస్తుంది. విషయం దృష్టికి రాగానే ఆ విషయం మీద డెసిషన్ తీసుకుని షో కాజ్ నోటీసు ఇస్తే కంపెనీ వారు 25.10.96 నాడు మేము ఈ ల్యాండ్ ఉంచుకుంటాము వైజాగ్‌లో 'రిసార్ట్' కడతాము ఎగ్జెంప్షన్ ఇవ్వమని విన్నవించుకుంటే మేము నథింగ్ డూయింగ్, ఆ విధంగా కట్టడానికి వీలులేదు. మాకు సరెండర్ చేయాలని చెప్పి క్యాన్సిల్ చేసి తీసుకున్నాము. రూ. 50 కోట్ల విలువగల భూమి ఏ డేట్‌న మీ విజయ భాస్కర రెడ్డిగారు ఇచ్చారో, ఏ డేట్‌న ఎండార్స్‌మెంట్ ఇచ్చిందీ, అదంతా మీ ముందు పెడతాము.

ఆ ఫైలు కూడా మా దగ్గర వుంది. We detected that file. జరిగిన పొరపాటును ఆ రకంగా ప్రభుత్వం సరిచేసింది. పర్మిషన్ ఇవ్వడం తప్పు. అంత కాస్ట్‌లీ ల్యాండ్‌ను ప్రభుత్వమే తీసుకోవాలని చెప్పి ముఖ్యమంత్రిగారే స్వయానా షోకాజ్ నోటీస్ పంపించి దానిని క్యాన్సిల్ చేయడం జరిగింది. ఈనాడు మేము దానిని క్యాన్సిల్ చేశాము కాని, మీరు క్వశ్చన్ వేసిన తరువాత చేయడం అనేది పొరపాటని తెలియచేస్తున్నాను. If you want, I will place all the files before you. అందరినీ చూడమనండి, ఏ విధంగా చేశారో ప్రతి రోజూ మాట్లాడతారు ఏదో మేము చేశాము, మేము చేశామని చెప్పి కాని అది సరి కాదు. We, this Government, cancelled many of their allotments. మీరు పోతూ ఎన్ని ల్యాండ్స్ ఇచ్చారు? అవన్నీ This Government has cancelled it.

గౌరవ సభ్యులు గత సమావేశాలలో రెయిజ్ చేసిన విషయాలు నిన్న కూడా మా దృష్టికి తీసుకొచ్చారు.

అధ్యక్షా, గత సమావేశాలలో వారు లేవదీసిన సమాచారం కూడా నేను కంప్లీట్‌గా అన్ని డిపార్ట్‌మెంట్స్‌కూ పంపించాను. అది కూడా ఇన్‌ఫర్మేషన్ తెప్పిస్తాను. I will inform you, I will inform the House also.

◆◆◆

**18 నవంబరు, 1997**

**ప్రశ్న: కుల, ఆదాయ, నివాస ధృవీకరణ పత్రములను ఒకే ఫారముపై ఏకకాలంలో జారీచేయుటకు ఏమైనా చర్యలను తీసుకుంటున్నారా? అదేవిధంగా.. తాజా ధృవీకరణ పత్రమును సమర్పించమని అభ్యర్థులను కోరుటకు బదులుగా జీవితకాలానికి ఒకేసారి కుల ధృవీకరణ పత్రము జారీ చేయాలని ప్రతిపాదన ఏదైనా కలదా? రెవెన్యూమంత్రి (శ్రీ టి. దేవేందర్ గౌడ్) సమాధానం**

1996-97 విద్యా సంవత్సరం నుండి షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగలు, వెనుకబడిన తరగతుల అభ్యర్థులకు జన్మస్థలం, పుట్టిన తేదీ, కులం మొదలగు వివరాలతో శాశ్వత, సమగ్ర కుల ధృవపత్రాలను జారీచేసే విధానాన్ని ప్రభుత్వం. 14.3.1996 తేదీగల రెవెన్యూ (సర్వీసులు.3) శాఖ ఎం.ఎస్.నెంఈ 272 జీ.ఓ. ద్వారా ప్రవేశపెట్టింది.

శాశ్వత, సమగ్ర కుల ధృవపత్రం అనేది జీవితకాల ధృవపత్రం.

అధ్యక్షా, ఈ జీవో ఇచ్చిన తరువాత రాష్ట్రంలో 4,22,451 మందికి పర్మనెంట్ క్యాస్ట్ సర్టిఫికెట్స్ ఇవ్వడం జరిగింది. గౌరవ సభ్యులు చెప్పినట్లు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పర్మనెంట్ సర్టిఫికెట్ల మీద సరియైన అవగాహన లేకుండా అక్కడక్కడ కొన్ని కొత్తగా వచ్చిన ఇన్‌స్టిట్యూషన్ల వారు సెపరేట్‌గా సర్టిఫికెట్లు తీసుకురమ్మని అడుగుతున్నట్లు మా దృష్టికి వచ్చింది. దానిని బట్టి మేము అన్ని డిపార్ట్‌మెంట్ల వారికి పర్మనెంట్ సర్టిఫికెట్ల గురించి ఆదేశాలు పంపించడం జరిగింది.

అదే విధంగా సెంట్రల్ గవర్నమెంట్‌కు కూడా అడ్రస్ చేస్తున్నాం. ఈ పర్మనెంట్ సర్టిఫికెట్ సిస్టం మన రాష్ట్రంలో ప్రవేశపెట్టాం గనుక దానిని ఆథంటిక్‌గా యాక్సెప్ట్ చేయాలని వారికి వ్రాశాం. అప్లై చేసిన 30 రోజుల లోపల సర్టిఫికెట్స్‌ను జారీ చేసే విధంగా చూడాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశాము.

అధ్యక్షా, గౌరవ సభ్యులు తెలియజేసినట్లు ఇది చాలా ఇంపార్టెంట్ డెసిషన్. దీని మూలంగా చాలామంది అనేక పర్యాయాలు కుల ధృవీకరణ పత్రాల కోసం ప్రతి సందర్భాలలో హౌసింగ్‌కు గాని, లేదా ఇతర లోన్లకు సంబంధించిగాని, విద్యాసంస్థల్లో చేరాలన్నాగాని, ప్రతిసారి ఆఫీసుల చుట్టూ తిరగవలసివచ్చేది. శాశ్వత కుల ధృవీకరణ పత్రాలను జారీచేసే విధానం తమిళనాడులో విజయవంతం అయిన తరువాత మన ప్రభుత్వం అధికారులను అక్కడికి పంపించి, స్టడీ చేసిన తరువాత మన రాష్ట్రానికి అనుకూలంగా విధానాన్ని ఏర్పాటుచేసి, కుల ధృవీకరణ పత్రాలకోసం పదే పదే ఎం.ఆర్.ఓ. ఆఫీసుల చుట్టూ తిరగడాన్ని అవాయిడ్ చేశాం. గౌరవ సభ్యులు చెప్పినట్లు స్టిప్యులేటెడ్ టైమును స్పెసిఫై చేశాం.

సర్టిఫికెట్ కోసం అప్లై చేసిన 30 రోజుల లోపు వాటిని జారీ చేయవలసిందిగా అధికారులకు ఆదేశాలు జారీ చేశాం.

అధ్యక్షా, గౌరవ సభ్యులు ఒక టైమ్‌బౌండ్ ప్రోగ్రామ్‌ను పెట్టమని చెప్పారు. అప్లికేషన్‌ను రిసీవ్ చేసుకున్న 30 రోజుల లోపు సర్టిఫికెట్‌ను జారీ చేయమని అధికారులకు చెప్పాం. అయితే చాలావరకు ఒక వారం రోజుల లోపే జారీ చేయడం జరుగుతోంది. ఇది జీవితాంతం ఉండే సర్టిఫికెట్, కాబట్టి కొంచెం జాగ్రత్తగా వెరిఫికేషన్ చేసి జారీ చేయవలసి ఉంటుంది. అప్లై చేసుకున్న రోజునే మీకు ఫలానా తేదీనాడు సర్టిఫికెట్ ఇస్తామని చెప్పి ఆ డేట్‌ను ఒక రిసీట్‌పై కనబరుస్తూ దానిని సంబంధిత వ్యక్తికి ఇవ్వాలని చెప్పాం. ఎకనాలెడ్జ్‌మెంట్ ఉంటే అందులో కూడా ఈ విషయాలను తెలియజేయాలని కోరాం. ఆ విధంగా ఆ విషయంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉండాలని ప్రభుత్వం పకడ్బందీగా చర్యలు తీసుకుంటోంది. మ్యారేజ్ చేసుకున్న వారికి ఇద్దరిలో ఎవరి కమ్యూనిటీ సర్టిఫికెట్ కావాలంటే ఆ సర్టిఫికెట్ ఇస్తారు.

**24 నవంబరు, 1997**

ప్రశ్న: **పెద్దతరహా, మధ్యతరహా మరియు చిన్నతరహా నీటిపారుదల పథకముల క్రిందనున్న భూమి విస్తీర్ణం విషయంలో రెవెన్యూ, నీటిపారుదల శాఖల మధ్యనున్న విభేదాల కారణంగా రాష్ట్ర ప్రభుత్వం సాలుకు రూ. 40 కోట్లు చొప్పున నష్టపోయిన విషయం వాస్తవమేనా?**

**నీటిపారుదల శాఖ గణాంకాల ప్రకారం పెద్దతరహా నీటిపారుదల పథకాల క్రింద 7.1 లక్షల ఎకరాలు, మధ్యతరహా నీటిపారుదల పథకాల క్రింద 7.37 లక్షల ఎకరాలు, చిన్నతరహా నీటిపారుదల పథకాల క్రింద 51 లక్షల ఎకరాలు నీటిపారుదల పథకాల సాగులో నుండగా రెవెన్యూ శాఖ వారి గణాంకాల ప్రకారం పెద్ద, మధ్య మరియు చిన్నతరహా నీటిపారుదల పథకాలు అన్నింటిక్రింద 84.15 లక్షల ఎకరాలు సాగులో నున్నవా?**

**అయినచో, ఈ విషయంలో సమగ్ర సర్వే నిర్వహిస్తారా?**

అధ్యాక్షా, సాగునీటి శాఖ, రెవెన్యూ శాఖ సమాచారం ప్రకారం సాగు విస్తీర్ణాల సంఖ్యల మధ్య తేడాలు వున్నాయి. సాగునీటి శాఖ, రెవెన్యూ శాఖల సమాచారం ప్రకారం సాగువిస్తీర్ణాల వివరాలు సభా సమక్షంలో ఉంచడమైనది.

రెవెన్యు, సాగునీటిశాఖల అధికారులతో కూడిన బృందాల చేత సంయుక్తంగా తనిఖీ చేయించి, తేడాలను సరిచేయించవలసిందని కలెక్టర్లకు ఇదివరకే ఉత్తరువులు ఇవ్వడం జరిగింది.

## సాగు చేసిన విస్తీర్ణం వివరాల పట్టిక

| | సాగునీటి శాఖ పంపిన సమాచారం ప్రకారం సాగు అయ్యే విస్తీర్ణాలు. లక్షల ఎకరాలు | కలెక్టర్ల నివేదికల ప్రకారం వివిధ కేటగిరీల సాగు అయ్యే విస్తీర్ణాలు. లక్షల ఎకరాలు |
|---|---|---|
| 1. భారీ, మధ్యతరహా సాగునీటి పథకాలు. | 71.98 | 54.16 |
| 2. చిన్నతరహా, సాగునీటి పథకాలు. | 30.95 | 30.26 |
| **మొత్తం** | **102.93** | **84.42** |

అధ్యక్షా, ఈ డిసెంబర్ అంతాని కల్లా రెవెన్యూ, ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌లతో జాయింట్ టీమ్స్ ఫామ్ చేసి వాటిని సరిచేయవలసిందిగా కలెక్టర్లకు ఆదేశాలు ఇవ్వటం జరిగింది. గౌరవ సభ్యులు అడిగినట్లుగా 40 శాతం వాటర్ యూజర్స్ అసోసియేషన్స్‌కు ఇవ్వటం జరుగుతోంది.

అధ్యక్షా, ఇది రెగ్యులర్‌గా చాలా రోజులనుండి వస్తున్న వ్యవహారం. ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ వారు లోకలైజ్ చేసిన తరువాత కూడా పాత ఫిగర్స్‌నే రొటీన్‌గా చెబుతున్నారు. వారి డిపార్ట్‌మెంట్ లెక్కల ప్రకారం 1 కోటి 2 లక్షల 93 ఎకరాల విస్తీర్ణం ఉన్నదని చెబుతున్నారు. రెవెన్యూ వారి లెక్కల ప్రకారం 84 లక్షల 42 ఎకరాలు ఉండాలి. సుమారు 18 లక్షల ఎకరాల వ్యత్యాసం ఉన్నదన్న విషయం వాస్తవం.

ఈ విషయాన్ని గ్రహించిన తరువాత జాయింట్ టీమ్స్ ఫామ్ చేశాము. సవివరంగా డిస్ట్రిక్ట్ వైజ్ ఇన్ఫర్మేషన్ ఇస్తాను. డిస్ట్రిక్ట్‌వైజ్‌గా రిపోర్ట్‌తో పాటు రీజన్స్ కూడా తెప్పించాను. ఎందుకు డిఫరెన్స్ వస్తోందనే విషయం మీద కలెక్టర్స్ రిపోర్ట్ కూడా పంపించారు. నిజంగా జరిగింది ఏమంటే ఈ డిపార్ట్‌మెంట్‌లు సరైన లెక్కలు మెయింటెన్స్ చేయటం లేదు. 15.10.97న ల్యాండ్ రెవెన్యూ కమీషనర్‌గారికి గూడా ఇవ్వటం జరిగింది. అదే విధంగా

జాయింట్ టీమ్స్ ఫామ్ చేసి డిసెంబర్ లోపల తేడాలను సరిచేయవలసినదిగా కలెక్టర్లకు కూడా ఆదేశాలు ఇచ్చాము.

ఇరిగేషన్ మరియు రెవెవిన్యూ వారి లెక్కలలో తేడా వుంది కాబట్టి జాయింట్ టీమ్స్ ఫామ్ అయినాయి. అవి విచారణ చేసిన తరువాత ఆ వివరాలు తెలుస్తుంది.

అధ్యక్షా, రాఘవరెడ్డిగారు చెప్పినట్లుగా గతంలో ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ వారి దగ్గర స్టాండర్డ్ ఫిగర్స్ ఉన్నాయి. దాని ప్రకారం వారు ఇస్తారు. ఇక రెవెన్యూ డిపార్ట్‌మెంట్ వారు యూసేజ్‌ను బట్టి చేస్తారు. కాబట్టి ఫిగర్స్ మారుతుంటాయి. అందువల్ల రెండు డిపార్ట్‌మెంట్లూ జాయింట్ ఇన్‌స్పెక్షన్ చేసి ఏ ప్రాంతంలో ఎంతవరకు నీరు ఇవ్వగలుగుతున్నారో డిసెంబర్ లోపల నిర్ధారిస్తాము. అందుకు టీమ్స్‌ను ఏర్పాటు చేయమని కలెక్టర్లకు చెప్పాము. ఎక్కడెక్కడ వాటిని స్టార్ట్ చేయలెదో కనుక్కొని ఇమీడియట్‌గా అక్కడ జాయింట్ టీమ్స్‌ను ఏర్పాటుచేసి ఎనామలీస్‌ను సరిచేయకపోతే ఈ సమస్య ఇదేవిధంగా కొనసాగుతుంది. కాబట్టి తొందరలోనే దీనిని సరిదెద్దుతామని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, గౌరవ సభ్యులు మంచి సూచన చేశారు. డిఫరెన్స్‌ను మేము కూడా నోటీసు చేశాం. కాబట్టి జాయింట్‌గా ఇన్‌స్పెక్షన్ చేసిన సందర్భంలో నీటి వినియోగదారుల సంఘాలను కూడా ఇన్‌వాల్వ్ చేయిస్తాము.

◆◆◆

**26 మార్చి, 1998**

ప్రశ్న: **నజీబున్నీసాబేగం నోమాజీగూడాలో 6-3-1089 లో తన ఆధీనంలో ఉన్న 7343 చదరపు గజాల స్థలంలో 3997 చదరపు గజాల స్థలాన్ని పట్టణ భూగరిష్ట పరిమితి చట్టం క్రింద ప్రభుత్వమునకు స్వాధీనమొనర్చిన విషయం వాస్తవమేనా? ఫిలోమినా ఎడ్యుకేషన్ ఫౌండేషన్ వారు నజీబున్నీసాబేగం వద్ద నుండి 2140 చదరపు గజాల స్థలాన్ని కొనుగోలు చేసినారా?**

**మునిసిపాలిటీవారి ఆమోదం లేకుండా ఫిలోమినా ఎడ్యుకేషన్ ఫౌండేషన్ వారు తాము కొనుగోలు చేసిన భూమితోపాటుగా ప్రభుత్వమునకు స్వాధీనముచేసిన భూమిలో కూడా భవనమును నిర్మించారా?**

**అయినచో, స్వాధీనమొనర్చిన భూమిని పరిరక్షించుటకు తీసుకున్న చర్యలేవి?**

ఫిలోమినా ఎడ్యుకేషన్ ఫౌండేషను మొత్తం 1797.55 చదరపు మీటర్ల భూమిని మాత్రమే కొనుగోలు చేసింది.

పట్టణ భూగరిష్ట పరిమితి చట్టం క్రింద అనుమతి పొందడానికి లోబడి, హైదరాబాద్ నగరపాలక సంస్థ ఇచ్చిన మంజూరు ఆధారంగా విల్లామేరి జూనియర్ కళాశాల కోసం ఫిలోమినా ఎడ్యుకేషన్ ఫౌండేషన్ పలు అంతస్థుల భవనాన్ని నిర్మించింది.

విచారణ ప్రాథమిక దశలో ఉంది. మిగులు భూమిని ఇప్పటివరకు నిర్ధారించనందున, స్వాధీనం చేసిన భూమిని రక్షించే ప్రశ్న ఉత్పన్నం కాదు.

అధ్యక్షా, గౌరవ సభ్యులు తెలియజేసిన ల్యాండు చాలా ఖరీదయిన భూమి. దాని ఎక్స్‌టెంట్ ఎంత అన్నది ఇంతవరకు తెలియలేదు. సర్‌ప్లస్ ల్యాండు ఎంతన్నది యింకా తెలియలేదు. అయితే భూగరిష్ట పరిమితి చట్టం క్రింద ప్రభుత్వానికి వారి వద్ద వున్న 7,343 చదరపు గజాల స్థలంలో 1,797 చదరపు మీటర్ల భూమిని ప్రభుత్వానికి అమ్మారు. అందులో మునిసిపాలిటీవారు కన్‌స్ట్రక్షన్స్ చేసినట్లు సమాచారం వుంది. మిగతా భూమికి సంబంధించిన సమాచారం నా వద్ద లేదు. తెప్పించుకుని తమకు తెలియజేస్తాను.

ఈ పర్టిక్యులర్ ల్యాండు 7,343 చదరపు మీటర్లు ఉంది. దీనికి సంబంధించినంత వరకు నజీబున్నీసాబేగం అధికారిణి. ఆమె 1948లో పర్మిషను తీసుకుని బిల్డింగు కట్టారు. తరువాత వారు వారి అమ్మాయి, అల్లుడు పేరిట ఈ భూమిని ట్రాన్స్‌ఫర్ చేయడం జరిగింది. ఆ తరువాత ఈ సొసైటీ వారు కొని అందులో మాత్రమే బిల్డింగును కట్టారు. మిగతా పోర్షన్ అంతా

అర్బన్ ల్యాండు సీలింగులో ఎంతన్నది తేలలేదు. ఏమైనా ఈ కేసు 20 సంవత్సరాల నుండి కొనసాగుతున్నది. మిగులు భూమి ఎంతన్నది తేల్చడానికి ఎటువంటి చర్యలూ తీసుకోకపోవడం అన్నది వాస్తవం.ఇందులో కొంత భూమికి పర్మిషను వుందనీ, మునిసిపాలిటీవారు అందులో కన్‌స్ట్రక్షన్ చేస్తున్నారని తెలిసింది. అయితే ఇందులో లోతుగా పరిశీలించవలసిన అవసరం వుంది. ఈ సమాచారాన్ని నేను తెప్పించుకుని సమగ్ర పరిశీలన చేయాల్సి వుంది. ఆ సమాచారం తెప్పించుకుని సభకు సమర్పిస్తామని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

గౌరవ సభ్యులు ఏదైతే ఆందోళన చెందుతున్నారో వారి ఆందోళనతో నేను కూడా ఏకీభవిస్తున్నాను. ఈ విషయంలో మితిమీరిన జాప్యం జరిగింది. దాదాపు 20 సంవత్సరాలుగా కేసు సాగుతున్నది. ఇలాంటివి ఇంకా రెండువేల దాకా కేసులు ఉన్నాయి. కనుక ఈ విషయమై ఒకసారి మనం అంతా అపోజిషన్ లీడర్స్‌తో సహా కూర్చుందాము. కూర్చుని మాట్లాడి ఒక నిర్దిష్టమైన పాలసీని తీసుకోవాల్సి ఉంది. లేనట్లయితే ఇలాంటి అవకతవకలు యింకా ఎక్కువవుతాయి. ఇందులో వున్న ఈ లోపాలు, లొసుగుల వల్ల ఇలాంటి ఎడ్యుకేషన్ సొసైటీలు లాభపడుతున్నాయి. కనుక మనం ఈ విషయమై సీరియస్‌గా ఆలోచన తప్పకుండా చేయాలని, చేద్దామని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

నేను తప్పకుండా అక్కడ నిర్మాణాలకు ఏవిధంగా పర్మిషను యిచ్చారు అనే విషయాలను తెలుసుకుంటాను. మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అధికారుల నుండి సమాచారాన్ని కోరాను. వారి నుండి సబ్జెక్టు టు ది పర్మిషన్ అని సమాధానం ఇచ్చారు. నేను మొత్తం సమాచారాన్ని తెప్పించుకుంటాను. వారు కన్‌స్ట్రక్షనుకు ఏ విధంగా పర్మిషను ఇచ్చారన్నది తెలుసుకుని, తగు చర్యలు తీసుకుంటానని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

◆◆◆

**17 ఏప్రిల్, 1998**

**ప్రశ్న: మెదక్ జిల్లా, సంగారెడ్డిలోగల మజీద్-ఇ-దీన్‌దార్‌ఖాన్ (ప్రాచీన మసీదు) క్రింద, సర్వే నెం. 222/1, 219, 412, 359, 311లో గల భూమి విస్తీర్ణమెంత ?**

**భూదురాక్రణదారులు ఆక్రమించుకున్న భూమి విస్తీర్ణమెంత? వక్ఫ్‌మండలి ఆధీనంలో ఎన్ని ఎకరాల భూమి ఉంది? సదరు దురాక్రమణలను నిలువరించడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి?**

అధ్యక్షా, 222/1 219, 412, 359, 311 మొదలైన సర్వే నెంబర్లలోని భూమి మజిద్-దీన్‌దార్ ఖాన్ (పురాతన మసీదు) నిర్వహణ కొరకు ఈ క్రింద వివరించిన విధంగా సర్వీసు ఈనాం భూములుగా ఉన్నాయి.

| సర్వే నెంబరు | విస్తీర్ణం | గ్రామం |
|---|---|---|
| 219 ఎ | ఎకరాలు 2.32 గుంటలు | కల్వకుంట, సంగారెడ్డి |
| 222 | 4.31 | డిటో |
| 223/1 | 8.18 | డిటో |
| 412 | 14.30 | డిటో |
| 311 | 13.25 | డిటో |
| 359 | 5.15 | సంగారెడ్డి |
| 656/5 | 35.01 | కంది (గ్రామం) |
| 59 | 20.00 | తాలపల్లి (గ్రామం) |

సదరు వక్ఫ్ సంస్థ భూములన్ని చట్టవిరుద్ధమైన ఆక్రమణల క్రింద ఉన్నాయి. మసీదు స్మశానం వక్ఫ్‌బోర్డు స్వాధీనంలో ఉన్నాయి. ఆమోదం పొందిన నిర్వహణ కమిటి దానిని పర్యవేక్షిస్తున్నది.

పై ఈనాం భూములకు సంబంధించి రెవెన్యూ డివిజనుల అధికారి చట్టవిరుద్ధంగా జారీ చేసిన స్వాధీన హక్కు ధృవపత్రాన్ని రద్దు చేయడానికై మెదక్‌లోని జాయింటు కలెక్టరు

వద్ద అప్పీలు దాఖలు చేయడం జరిగింది. అంతేగాకుండా మెదక్ జిల్లా, సంగారెడ్డి లోని దీన్‌దార్ ఖాన్ మసీదుకు చెందిన ఇనాం భూములు అయినట్టి మిగిలిన సర్వే నెంబర్లకు సంబంధించి, స్వాధీన హక్కు ధృవపత్రాలను జారీ చేయవద్దని, మెదక్ జిల్లా కలెక్టరుకు ప్రభుత్వం ఆదేశాలను జారీ చేసింది.

(ఇ) రెవెన్యూ డివిజన్ అధికారి మంజూరు చేసిన పట్టా ధృవపత్రాలను రద్దుచేసిన తరువాత ఆక్రమణలను ఖాళీ చేయించడానికి చర్య తీసుకోవడం జరుగుతుంది.

All these lands are under encroachment. Finally the House Committee was constituted. The House Committee recommendation is there. There in, they said that this is not a wakf property. But the Government disagreed with the House Committee Report. I have seen the entire report of the House Committee. With due respect to the House Committee, I have already made it very clear, the Goverenment decided not to accept the report of the House Committee in this particular case. We have already directed the Collector to immediately ask the RDO to take up suo motu enquiry on this particular land. We have also directed the Joint Collector to take up the case immediately and take appropriate action.

In this particular case, House Committee was constituted. The House Committee has given its recommendation. Government disagreed with the recommendation. We will give grounds. We made it very clear that this land is definitely the wakf property. It is not an individual land. We made it very clear that it is only wakf property. We also directed the Collector, Medak to immediately take action against the RDO concerned who issued Occupancy certificates. We have also directed the Joint Collector to complete the hearing and dispose of the case.

The reasons for not accepting the House Committee Report, we will definitely intimate.

First of all, we have to cancel the Occupancy Certificates. That is we are doing now. In the last week, I have myself held the meeting about this particular issue. I called the Collector and concerned officials of the Minority welfare Department. There in, I have gone through the entire records. After that we decided to direct the RDO to take suo motu action and cancel the Occupancy Certificates. Only after that we can take further action.

సార్, హౌస్ కమిటీ రికమండేషన్స్‌లో గవర్నమెంట్ ఎక్కడ డిఫర్ అయిందో, ఆ ఇష్యూస్ అన్నింటిని హౌజ్‌లో పెడతాం. మేము ఎందుకు యాక్సెప్ట్ చేయలేదో రీజన్స్‌తో సహా పెడతాం. వాళ్ళు చెప్పిన దాంట్లో వాస్తవం ఉండవచ్చు. నేను మళ్లీ వెరిఫై చేయాలి. టోటల్

రికార్డ్సు మా ముందు పెట్టలేదని గఫూర్‌గారు చెపుతున్నారు. నేను రికార్డ్సు అన్నీ చూసి ఒక మీటింగ్ కూడా పెట్టాను. 200 సంవత్సరాల నుండి ఉన్న ప్రాపర్టీ అంది. నేను కూడ శాటిస్‌ఫై అయ్యాను. మా డిపార్ట్‌మెంట్ అధికారులు కూడ శాటిస్‌ఫై అయ్యారు. ఇది ఖచ్చితంగా వక్ఫ్ ప్రాపర్టీయే, ప్రయివేట్ ప్రాపర్టీ కావడానికి వీల్లేదు. కాబట్టి హౌజ్ కమిటీ యొక్క రికమండేషన్స్ ఏమిటి? మేము ఎందుకు ఆమోదించలేదు. నేను రికార్డ్సుతో సహా నాలుగైదు రోజుల్లో పెడతాను.

అధ్యక్షా, నేను ఈ సందర్భంలో హౌసు కమిటీ యొక్క ప్రాధాన్యత, దాని యొక్క అంశాల గురించి చెప్పదలచుకోలేదు. తమరు ఏ విధంగా నిర్ణయిస్తే ఆ విధంగా ఉంటాము. ఈ ప్రత్యేకమైన ఇష్యూలో జనవరి 1వ తేదీన హౌసు కమిటీ రిపోర్టు పెట్టారు. రిపోర్టులో మాత్రం ఖచ్చితంగా ఒక ప్రత్యేకమైన ఇండివిద్యువల్ వున్నారు. ఇది మరి చాలా పెద్ద రిపోర్టు. ఇది వక్ఫ్ ప్రాపర్టీ కాదని, రెండు మూడు రీజన్స్ కూడా ఇచ్చారు. ఆ రీజన్సు అన్నీ కూడా థరోగా స్టడీ చేశాము. దానికి సంబంధించిన డాక్యుమెంట్సు అన్నీ కూడా తెప్పించాము.

> **ఇది వక్ఫ్ ప్రాపర్టీ కాదని, రెండు మూడు రీజన్స్ కూడా ఇచ్చారు. ఆ రీజన్సు అన్నీ కూడా థరోగా స్టడీ చేశాము. దానికి సంబంధించిన డాక్యుమెంట్సు అన్నీ కూడా తెప్పించాము.**

గౌరవ ముఖ్యమంత్రిగారు నన్ను, ఇటు మైనారిటీ వెల్ఫేర్ డిపార్టుమెంటు నుంచి, అటు రెవెన్యూకు సంబంధించి కనుక ఆ అధికారులను పిలిపించి, ఒక సజెషను చెప్పమని చెప్పి నాకు వారు ఫైలు పంపించారు. దానిపైన అధికారులను పిలిపించి, I have gone through all the papers. ఆ పేపర్సులో మాత్రం అది వక్ఫ్ ప్రాపర్టీ కాదని మాకు తేలింది. హౌసు కమిటీలో మేము ఎందువల్ల డిఫర్ అవుతున్నామో, It is not possible to implement recommendation of the House Committee. మేము దానిలో క్లియర్‌గా చెప్పాము. అయితే గౌరవ సభ్యులు ఒక విషయం అడుగుతున్నారు. ఖచ్చితంగా వాళ్ళు రికమెండు చేసినది హౌసులో తెలియవలసి ఉంటుంది. గవర్నమెంటు యొక్క వెర్షను ఏమిటి? ఎందువల్ల హౌస్ కమిటీతో డిఫర్ అవుతున్నాము? ఇవి రెండు మూడు రోజుల్లో హౌసు ముందు పెడతాను. Still if you feel that the Government's decision is not right, we will obey it.

◆◆◆

**25 ఏప్రిల్, 1998**

**ప్రశ్న: పరిపాలనా సంస్కరణలను తెచ్చుటకు ఏదైనా ప్రతిపాదన ఉన్నదా? అయినచో, తీసుకురాదలచిన పరిపాలనా సంస్కరణల స్వభావమేమి? వాటివల్ల ఒనగూడే ప్రయోజనాలేవి?**

**ముఖ్యమంత్రి తరపున రెవెన్యూమంత్రి (శ్రీ టి. దేవేందర్ గౌడ్) సమాధానం**

ప్రజలకు పారదర్శకమైన, జవాబుదారీ పరిపాలనను అందించడానికి పరిపాలనా సంస్కరణలను ఉద్దేశించచడమయింది. పరిపాలనా యంత్రాంగాన్ని సమాయత్తం చేయడం ద్వారా ప్రజలకు సేవ చేయడమే సంస్కరణల ఉద్దేశం. ప్రజలు త్వరితగతిన సహాయం పొందడానికి పరిపాలన సంస్కరణల ద్వారానే వీలు అవుతుంది. ప్రవేశపెట్టదలచిన పరిపాలనా సంస్కరణల వల్ల ఇటు ప్రజలకు కాని, అటు ఉద్యోగులకు కాని ఎటువంటి నష్టాలు వాటిల్లవు.

అధ్యక్షా, ఈ రోజు ప్రజలకు జవాబుదారీ ఉండేటట్లుగా ప్రజా సమస్యలు తొందరగా పరిష్కారం చేయాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఒక క్యాబినెట్ సబ్ కమిటీ వేయడం జరిగింది. అందులో నేను, కె. చంద్రశేఖరరావు, ఇప్పుడు పార్లమెంటు స్పీకర్‌గా ఉన్న బాలయోగిగారు ముగ్గురు మంత్రులతో ఈ కమిటీ వేయడం జరిగింది. సెక్రటేరియట్, కమీషనరేట్, జిల్లా పరిపాలనలో సంస్కరణలు తీసుకురావాలని ఈ క్యాబినెట్ సబ్ కమిటీ వేయడం జరిగింది. ఈ క్యాబినెట్ సబ్ కమిటీని కోఆర్డినేషన్ చేస్తూ ఈ యొక్క సమస్యలపై పరిష్కార మార్గాలు సూచించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ సబ్ కమిటీని వేయడం జరిగింది. గత అనుభవంలో చూసినట్లయితే మనకు చాలా చట్టాలు ఉన్నాయి.

వీటి అన్నిటినీ పరిశీలించడం జరుగుతా ఉంది. జిల్లా పరిపాలనకు సంబంధించి క్యాబినెట్ సబ్ కమిటీ లోపల చర్చ చేసి ఇప్పుడు క్యాబినెట్ ముందు ప్రపోజల్ పెట్టాము. ఈ వచ్చే క్యాబినెట్‌లో ప్రపోజల్ తీసుకోవడం జరుగుతుంది. కలెక్టర్సు ఈనాడు చాలా పనిభారంలో ఉన్నారు. అనేక కమిటీలకు వాళ్లను ఛైర్మెన్‌లుగా వేయడం, జాయింటు కలెక్టర్సు ప్రతి చిన్న విషయంలో ఫైల్సు ప్రభుత్వం వరకు పంపవలసి వస్తున్న సందర్భాలు మనం చూస్తున్నాము. ఒక ఫిర్యాదు ఇస్తే దానిని పరిష్కారం చేయడానికి 10, 12 సంవత్సరాల వరకు ఆ ఫైలు మన చుట్టూ తిరుగుతున్న సందర్భాలు కూడా మనం చూశాము. సింప్లిఫికేషన్ చేయాలనే ఉద్దేశ్యంతోటే చాలా మటుకు జిల్లా పరిపాలనకు సంబంధించి చాలా సలహాలు ఇచ్చాము. దాంట్లో గవర్నమెంటు పవర్సు కొన్ని కలెక్టరుకు ఇవ్వాలని, కలెక్టర్స్ పవర్సు జాయింట్ కలక్టర్స్‌కు, ఆర్.డి.ఓ.ఎం.ఆర్.ఒ.కు ఇవ్వాలని అదే విధంగా ఇంతకుముందు చూసినట్లయితే డిపార్టుమెంట్సులో స్ట్రక్చర్సు ఉండేవి కాదు.

జిల్లాలో హెల్త్ డిపార్టుమెంటు కాని మిగతా డిపార్టుమెంట్స్‌లో స్ట్రక్చర్సు వచ్చాయి. కలెక్టర్సు ప్రతియొక్క కార్యక్రమం చేపట్టాలనే ఉద్దేశ్యం మూలంగా సరైన సమయాన్ని కేటాయింపు చేయలేకపోతున్నారు. కనుక డెలిగేషన్ ఆఫ్ పవర్స్‌లో రెండు విషయాల మీద ప్రధానంగా మేము దృష్టిని కేంద్రీకరించాము. అన్ని నిర్ణయాలు హైద్రాబాద్‌లో చేస్తామని సెంట్రలైజ్ పవర్సు చాలా వరకు మన చేతుల్లో పెట్టుకొన్నాము. వాటి మూలంగా చాలా రెవెన్యూ తగ్గుతుందని ఈనాడు గ్రహించడం జరిగింది. అనేక జీవోలు ఉన్నాయి. కాలం చెల్లిపోయిన చట్టాలు ఇప్పటికీ కొనసాగుతున్నాయనేది మనం అర్థం చేసుకోవాలి. కొంతమంది కాలం చెల్లిన చట్టాలు తమకు అనుకూలంగా మార్చుకొన్నటువంటి సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ఈ రోజు వాటిని మార్చాలనే ఉద్ధేశ్యంతోటే ఈ యొక్క సంస్కరణలు చేపట్టడం జరిగింది. సెక్రటేరియట్‌లో చూసినట్లయితే ఒక్కొక్క సెక్షన్‌లో విపరీతమైన పనులు ఉన్నాయి. ఒక్కొక్క సెక్షన్లలో పనే లేదు. నెలకు ఒక్క ఫైలు కూడ చూసిన సందర్భాలు కూడా లేవు. పని భారం ఉన్న సెక్షన్సు డివిజన్ చేయమని కోరడం జరిగింది. ఫైనాన్సు అండ్ ప్లానింగ్, ఫుడ్ అండ్ అగ్రికల్చర్, సివిల్ సప్లయిస్ డిపార్టుమెంట్సులో ఎక్కడ స్టాఫ్ ఎక్సెసివ్‌గా ఉన్నారో వాళ్లని ఐడెంటిఫై చేయమని చెప్పాము. ఎక్కడ కావాలో అడగమని చెప్పాము. ఆ విధంగా కొన్ని డిపార్టుమెంట్స్‌లో ఎక్సెర్‌సైజ్ చేసుకోవడం జరిగింది. ఇంటర్నల్ రిఫార్మ్స్ గురించి వాటిని మనం పెట్టమని చెప్పడం జరిగింది. డిపార్టుమెంట్ లోపల చేపట్టవలసిన కార్యక్రమాలు కూడా తీసుకోవడం జరుగుతుంది. కనీసం పిటీషన్ ఇస్తే ఆ పిటీషన్‌ను ఈనాడు పట్టించుకునే వారు కూడా లేరు. కంపల్సరీగా ఎక్‌నాలెడ్జిమెంటు ఇవ్వాలని వారికి ఎన్ని రోజుల్లో మనం పరిష్కరిస్తామో పెట్టాలని చెప్పాము. ఈ విధంగా అనేక సంస్కరణలు చేపట్టడం జరుగుతుందని చెప్పి మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

అధ్యక్షా, పెద్దలు రాజేశ్వరరావుగారు చెప్పినట్లు ఈ ప్రయత్నాలు ఒక్క రోజులో కావు. గతంలో కూడా చాలా ప్రయత్నాలు జరిగాయి. రాష్ట్రంలో రుస్తుంజీ, రామమూర్తి కమిటీలు అని చెప్పి కమిటీలు వేయడమ జరిగింది. ఆ కమిటీ రిపోర్ట్సు అన్నీ నేను చూశాను. కమిటీ వేయడం, ఆ కమిటీ రిపోర్టు స్టడీ చేసి దాంట్లో ఉన్న డిఫెక్ట్సు కనుక్కోవడం, వాళ్ళు ఒక పుస్తక రూపంలో కమిటీకి రిపోర్టు ఇవ్వడం, ఆ రిపోర్టు స్టడీ చెయడానికి ఇంకో కమిటీ వేయడం, ఈ విధంగా కొనసాగుతూ వచ్చాము తప్ప ముగింపు అనేది మనకు కన్పించడం లేదు. ఈ పద్ధతిలో కొంత మార్పు తీసుకొచ్చి ఇంప్లిమెంటేషన్‌లో వెంటనే ఏవి ఎఫెక్టివ్‌గా చేయగల్గుతాము అనేది చూసి వాటిని రెకమెండు చేసి క్యాబినెట్‌లో అప్రూవ్ చేసి జీవో ఇచ్చివేయడం, ఈ విధంగా చేపట్టాలనే ఉద్దేశ్యంతో దీనిని రెండు విభాగాలుగా విభజించడం జరిగింది. ఒకటి ఇమీడియట్‌గా ఎఫెక్టు కావడానికి తీసుకోవలసిన చర్యలు ఏమిటి అనేది చూసి వాటిని ఇంప్లిమెంటు చేసుకోడానికి జి.ఒ. ఇష్యూ చేయడం; ఇంప్లిమెంటు చేయడం మొదలు పెట్టాలి.

సమూలమైన మార్పులు తీసుకొని రావడానికి సెపరేట్‌గా రికమెండ్ చేయాలి. ఎందుకంటే ఒకేసారి తొందరపాటుగా మనం ఎంటైర్ సిస్టమ్‌ను ఓవర్‌నైట్ ఛేంజ్ చేసే ప్రయత్నం చేసినట్లయితే, వ్యవస్థలో కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. మీ అందరికీ తెలుసు. ఆ ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని మనం వాటిని లాంగ్ టర్మ్ ప్రోగ్రామ్‌గా మార్చి షార్టు టర్మ్‌లో వెంటనే చేసేటువంటి సమస్యను ఇంతకుముందే చెప్పినట్లు ఎక్‌నాలెడ్జ్‌మెంట్ సిస్టమ్ కానీయండి చట్టంలో కొన్ని మార్పులే చేయడం కానీయండి ఏదైనా డిపార్టుమెంటులో మెర్జ్ చేయడం కానీయండి, డిపార్టుమెంట్సును విడగొట్టడం కానీయండి ఇవి మాత్రం వెంటనే చేసుకునేటువంటి పద్ధతుల్లో రెండు విభాగాలుగా విభజించి చేయాలని చెప్పి చేస్తున్నారు. దాంట్లో మొదటి విభాగం కొంత మనకు కనిపిస్తూ వుంది. దానియొక్క ఎఫెక్టు కూడా కొంతవరకు కనబడుతూవుంది. లాంగ్ టర్మ్ ప్రోగ్రామ్ క్రింద కూడా సపరేట్‌గా ఇవ్వడం జరుగుతుందని చెప్పి మీ ద్వారా తెలియచేస్తున్నాను.

అధ్యక్షా, గౌరవ సభ్యులు రుస్తుంజీ కమిటీ రిపోర్ట్ గురించి అదేవిధంగా గంగోపాధ్యాయ రిపోర్ట్ గురించి అడిగారు. వీటి మూలంగా ఎక్కడా కూడా ఏ ఎంప్లాయ్‌ను తీసివేయటం గాని, పని నుండి తప్పించటం గాని చేయాలనే ఉద్దేశ్యం ప్రభుత్వానికి లేదు. అయితే మోడ్రనైజేషన్ చేయాలనే ఉద్దేశ్యం మాత్రం ప్రభుత్వానికి ఉంది. ఈ రోజు అడ్మినిస్ట్రేషన్‌లో ఎక్కడికక్కడే సహాయం చేయడానికి అనేక ప్రక్రియలు వచ్చాయి. ఆ ప్రక్రియలను ఉపయోగించుకొని తొందరగా సమస్యలను పరిష్కరించాలి అనే ఆలోచన ప్రభుత్వానికి ఉంది. దీనిని అడ్డంపెట్టుకుని ఏ ఉద్యోగస్తుడిని తీసివేయాలని గాని, తగ్గించాలనే ఆలోచనగాని ప్రభుత్వానికి లేదు.

నిన్న గౌరవ ముఖ్యమంత్రిగారు కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో అనేక విషయాలు చర్చించటం జరిగింది. ఆగస్ట్ 15 లోపల అన్ని ఎమ్.ఆర్.ఓ. ఆఫీసులకు కంప్యూటర్స్ ఇస్తాము. కంప్యూటర్స్ ఉపయోగం కూడా సామాన్య ప్రజానీకానికి అందుబాటులోకి తీసుకురావాలనేదే ప్రభుత్వ ఉద్దేశ్యం. కాస్ట్ సర్టిఫికెట్ ఒకటి కావాలంటే ఎంత ప్రొసీజర్ నడుస్తుందో మనం చూస్తున్నాము. కాస్ట్ సర్టిఫికెట్ ఎమ్.ఆర్.ఓ. నుండి ఆర్.ఐ.కి, ఆర్.ఐ. నుండి వి.ఎ.ఒ.కు, అతని నుండి సంబంధిత వ్యక్తి సర్టిఫికెట్ తీసుకోవాలంటే చాలా రోజులు పడుతుంది. అదే కంప్యూటర్‌లో డేటా అంతా పెట్టినట్లయితే 5 నిమిషాలలో కాస్ట్ సర్టిఫికెట్ మొదలైనవి ఒక్కసారిగా పర్మినెంట్‌గా ఉండేట్లు సంపాదించవచ్చు. ప్రాసెస్‌ను పూర్తిచేసి 15 ఆగస్ట్ లోపల ఈ విధానాన్ని ప్రవేశపెడతాము. సంస్కరణలు అనేవి కంటిన్యూయస్ ప్రాసెస్.

ఈ రోజు అనేక మార్పులు వస్తున్నాయి. పరిధులకు లోబడి ఆ మార్పులను చేస్తాము. వారు అడిగినటువంటి కమిటీల రిపోర్టులు, డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేషన్ రిపోర్టులు వచ్చాయి. కేబినెట్ సబ్ కమిటీ అందరు డిపార్ట్‌మెంట్ అధికారులతో సమావేశమై ఏ సమస్య

ఎన్ని రోజులలో పరిష్కారం చేయాలో నిర్ణయం చేశాము. డేటా కూడా ఫిక్సప్ చేశాము. ప్రస్తుతం అది కేబినెట్ ముందు ఉంది. అప్రూవ్ కాగానే జిల్లాల్లోని అన్ని ఆఫీసులకు ఆర్డర్స్ పంపిస్తాము. ఎక్‌నాలెడ్జ్‌మెంట్ కంపల్సరీగా ఇస్తారు. ఇన్ని రోజులలో మీ సమస్య పరిష్కారం అవుతుంది. మీరు అప్పుడు రండని చెబుతారు. ఒకవేళ వారికి సంబంధించిన విషయం కానప్పుడు మాకు సంబంధించినది కాదు అని చెబుతారు. సమస్య పరిష్కారం అవుతుందా, కాదా అనే స్పష్టమైన జవాబుదారీతనాన్ని ప్రవేశపెట్టాలనే ఉద్దేశ్యం ప్రభుత్వానికి ఉంది. ఆగస్ట్ 15 లోపల దీనిని ప్రవేశపెడతాము.

అధ్యక్షా, ఈ పరిపాలనా సంస్కరణల ప్రధాన ఉద్దేశ్యం ఎకౌంటబిలిటీని పెంచటం, సిస్టమ్‌ను అడ్వాన్స్ చేయటం, ఈనాడు ఒక చిన్న పిటిషన్ ఇస్తే ఆ పిటిషన్ ముందు ఎమ్.ఆర్.ఓ.కు, అతని నుండి ఆర్.డి.ఓ.కు, తరువాత కలెక్టర్‌కు, కలెక్టర్ నుండి సి.ఎల్.ఆర్.కు, మరలా సెక్రటేరియేట్‌కు, ఆ తరువాత కేబినెట్‌కు సర్క్యులేట్ అయి పరిశీలించటం జరుగుతోంది. ఎంతోమంది అధికారులు ఒకే అప్లికేషన్‌ను పరిశీలిస్తున్నారు. దానివల్ల సమస్య పరిష్కారంలో జాప్యం జరుగుతోంది. సెక్రటేరియట్ నుండి సభ్యులకు సమాచారం అందటానికి కూడా ఇప్పుడు చాలా సమయం పడుతున్నది. ఇవన్నీ దృష్టిలో ఉంచుకొనే రిపోర్ట్ కాల్‌ఫర్ చేయటానికి కూడా టైమ్ ఫిక్సప్ చేయమని అడుగుతున్నాము. ఎకౌంటబిలిటీ ఉండేట్లు ఒక సమస్య ఎన్ని రోజులలో పరిష్కారం అవుతుందో చెప్పే విధానాన్ని ప్రవేశపెట్టబోతున్నాము.

**25 జూలై, 1998**

**ప్రశ్న: దర్గాలు, శ్మశాన వాటికలతో సహా ఆంధ్రప్రదేశ్‌లోని ప్రతి మసీదుకు నిర్వహణ నిమిత్తం ఆంధ్రప్రదేశ్ వక్ఫ్ మండలి వారు 20 వేల రూపాయలను మంజూరు చేసిన విషయం వాస్తవమేనా?**

అధ్యక్షా, మసీదుల రిపేర్లకు గాని లేదా కొత్తవాటి నిర్మాణాలకు గాని 1995-96లో 562 ఇనిస్టిట్యూషన్స్‌కు, 96-97లో 685, 97-98లో 1147 మొత్తం 2394 ఇన్‌స్టిట్యూషన్స్‌కు ఆర్థిక సహాయం ఇవ్వడం జరిగింది. ఈ సంవత్సరం అంటే, 1998-99లో 1000 ఇన్‌స్టిట్యూషన్స్‌కు కూడా ఇవ్వాలని ప్రభుత్వం దగ్గర ప్రతిపాదనలున్నాయి, వాటిని పరిశీలించి మంజూరు చేయడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, గౌరవ సభ్యులు అమానుల్లాఖాన్‌గారు వక్ఫ్ ప్రాపర్టీస్‌ను ప్రొటెక్ట్ చేయమని రిక్వెస్ట్ చేస్తున్నారు. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ విధంగా వక్ఫ్ ప్రాపర్టీని

ప్రత్యేక శ్రద్ధతో కాపాడుకుంటూ వస్తుందో మీకందరికీ తెలుసు. ప్రభుత్వం యిచ్చే రూ.10 వేలు మెయిన్‌టెనెన్స్‌కు సరిపోదని గౌరవ సభ్యులు అంటున్నారు. చాలా మసీదుల్లో, మైనారిటీ సోదరులు ఎక్కువగా వున్న ప్రాంతాలలో రూ. 10 వేలను ప్రభుత్వం ఇస్తే, వారు కూడా కొంత కంట్రిబ్యూషన్ వేసుకొని నిర్వహణకు మరియు కొత్త వాటి నిర్మాణాలకు కూడా మా ప్రభుత్వమే నిధులను కేటాయించిందన్న విషయాన్ని ఇక్కడ స్పష్టం చేస్తున్నాను.

వక్ఫ్ ప్రాపర్టీస్‌ను ప్రొటెక్ట్ చేయమని అడుగుతున్నారు. వాటిని రక్షించడం కోసం ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకోవడం జరుగుతోంది. స్పెసిఫిక్‌గా మీర్‌మెహరున్నీసా పహాడీ గురించి ఇమ్మీడియెట్‌గా ఎంక్వైరీ చేయించి, ఆ ల్యాండ్‌ను రక్షించడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

గౌరవ సభ్యులు శ్రీ టి. జీవన్‌రెడ్డిగారు మాట్లాడుతూ, ఎన్ని ఇన్‌స్టిట్యూషన్స్‌కి చేశారని అడిగారు. 2,394 ఇన్‌స్టిట్యూషన్స్‌కి రిపేర్లకు ఇవ్వడం జరిగింది. మొత్తం వక్ఫ్ ప్రాపర్టీస్ చూసినట్లయితే 3,632 మసీదులు ఉన్నాయి. 8,371 గ్రేవ్‌యార్డ్స్ ఉన్నాయి. ఇంచుమించు 50 శాతం కన్నా అధికంగా వారు టేకప్ చేయడం జరిగింది. ఈ సంవత్సరం కూడా మొత్తం ఇంకా ఎక్కువగానే తీసుకోవాలనే ఆలోచన ఉంది. నాగేందర్ గారు అప్పుడప్పుడు ఉచిత సలహాలు ఇస్తూ ఉంటారు. మొన్ననే ఏదో సందర్భంగా రు. 50కోట్లు ఇవ్వరాదా అని అన్నారు.

> **వక్ఫ్ ప్రాపర్టీస్‌ను ప్రొటెక్ట్ చేయమని అడుగుతున్నారు. వాటిని రక్షించడం కోసం ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకోవడం జరుగుతోంది.**

**(అంతరాయం)**

అమానుల్లాఖాన్‌గారికి ఈ సామెత తెలుసు. హైదరాబాద్‌లో ఈ సామెత ఉంది. 'మిఠాయి కె దుకాణ్ పే ఫాతియా చడాతె రహతే" అన్నట్లు నాగేందర్‌లాంటి ఒక వ్యక్తి ఏదో విధంగా దేవుడికి ఎంతోకొంత నైవేద్యం పెడితే బాగుంటుందని పుణ్యం కుడా వస్తుందని ఆలోచనతో ఉన్నాడు. నైవేద్యం పెట్టాలాంటే మళ్లీ మిఠాయి దుకాణానికి వెళ్లాలి తేవాలి అని చెప్పి ఇదంతా ఎందుకు, అని దారిలో నడుస్తూ మిఠాయి దుకాణం దగ్గర నిలబడి అక్కడే "కృష్ణార్పణం, రామార్పణం' అని చెప్పి వెళ్లిపోయాడు మనకేం పోయింది. నోటితోనేకదా అనడం అని, ఇటువంటి మహానుభావుల్ల గురించే ఈ సామెత ఉంది. ఎలాగూ మిఠాయి దుకాణంవాడు అమ్ముతూ ఉండాడు. కొనేవాళ్లు కొనుక్కొని తింటూ ఉంటారు. ఆ పుణ్యం నాకు దక్కనీ అనే విధంగా ఇది ఉంది. ఇటువంటి ఉచిత సలహాలు మీరు ఇస్తూ ఉంటారు.

వక్ఫ్ బోర్డ్ కాకుండా స్థానిక మున్సిపాలిటీలు ఖర్చు పెడుతున్నాయి. నా

నియోజకవర్గంలో మున్సిపాలిటీలు ఉన్నాయి. ఈ విషయంలో నేను కూడా సరిపోదని చెప్పాను ఈ మున్సిపాలిటీలలో వక్ఫ్ ప్రాపర్టీస్‌కి ముఖ్యంగా గ్రేవ్‌యార్డ్స్‌కి సంబంధించి అడిగాము.

**(అంతరాయం)**

మసీదుల కొరకు ఖర్చుపెట్టడం లేదు. గ్రేవ్‌యార్డ్స్‌కి సంబంధించినంతవరకూ లోకల్ ఫండ్స్ అవైలబిలిటిని బట్టి ఖర్చుపెడుతున్నారు. రిపేర్లు చేయవలసిన ప్రతిపాదనలు ఎన్ని ఉన్నాయని అన్నారు. నా వద్ద సమాచారం లేదు. సమాచారాన్ని తెప్పించుకొని సెపరేట్‌గా అందరికి పంపిస్తాము.

**18 నవంబరు, 1998**

**ప్రశ్న: రెవెన్యూ మరియు సహాయ పునరావాస మంత్రి (టి.దేవేందర్ గౌడ్) స్టేట్‌మెంట్: రాష్ట్రంలో తుఫాను బీభత్సం గురించి**

అధ్యక్షా, సెప్టెంబరు, అక్టోబరు నెలలో రాష్ట్రంలో సంబంధించిన వర్షాల మూలంగా 1-10-98 నుండి 14-10-98 వరకు మన రాష్ట్రంలో 116 శాతం వర్షపాతం నమోదు అయినది. ఇదే కాలం లోపల ప్రకాశం, కర్నూలు, హైద్రాబాదు జిల్లాలో 300% వర్షపాతం నమోదు అయినది. కృష్ణా, తూర్పు గోదావరి, గుంటూరు, అనంతపూర్, మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాలలో 136% నుంచి 239% వరకు వర్షపాతం నమోదు అయినదని చెప్పి మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజెస్తున్నాను. ఇదే కాకుండా మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలలో గోదావరి, కృష్ణా నదుల క్యాచ్‌మెంటు ఏరియాల్లో కురిసిన వర్షాల మూలంగా మొదటి దఫా సెప్టెంబరు 20 నుండి 22, రెండవ దఫా సెప్టెంబరు 28,29 వరకు, మూడవ దఫా అక్టోబరు 3 నుంచి 18 వరకు విపరీతమైనటువంటి వర్షాల మూలంగా రాష్ట్రంలో వరదలు సంభవించాయని చెప్పి మీ ద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను. దీని కారణంగా కృష్ణా, గుంటూరు, నల్గండ, జిల్లాలలో వరదలు రావడం జరిగింది.

వరదలు రాగానే మొత్తం 10 నుంచి 12 గంటల సమయంలో రమారమి లక్షా 7 వేల మందికి జాగ్రత్త, చర్యలు తీసుకోవడం అత్యధికంగా ప్రభుత్వం తరపున అక్కడ ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడం మూలంగా ప్రాణనష్టం చాలావరకు తగ్గించగలిగాము. 2525 కోట్ల రూపాయల నష్టం జరిగినట్లుగా ప్రాథమిక అంచనాలు మనకు తెలియచేస్తున్నాయి. ముఖ్యంగా వరదల సమాచారం అందగానే ప్రభుత్వం లారీలు, ట్రాక్టర్లు, మూడు హెలికాప్టర్లు

రంగంలోకి వెంటనే దించడం జరిగింది. ప్రజలను కూడా ఎలర్టు చేయడం జరిగింది. కృష్ణా గుంటూరు మరియు నల్గొండ జిల్లాలలో 100 గ్రామాల నుంచి 47 లారీలలో కాని వాహనాలలో కాని లక్షా, 7 వేల మందిని 159 పునరావాస కేంద్రాలను తరలించడం జరిగింది. చనిపోయిన వారికి ఎక్స్‌గ్రేషియా కూడా ఇవ్వడం జరిగింది. మునుపు ఎన్నడూ లేని విధంగా బియ్యం క్వాంటిటీని 10 కేజీల నుంచి చాలా పెద్ద ఎత్తున పెంచడం జరిగింది. సమాచారం రాగానే రాత్రి పగలు అనే తేడా లేకుండా ముఖ్యమంత్రి గారు కాని, ఛీఫ్ సెక్రటరీ కాని అందరూ కూడా రెండు రోజుల పాటు ప్రతి గంటకు సమాచారం తెలుసుకొంటూ దానికి కావలసినటువంటి అన్ని ఏర్పాట్లు చేశామని మీ ద్వారా సభకు తెలియజేస్తున్నాను.

అదే విధంగా 27 ఎన్యుమరేషన్ టీములను పంపించి మొత్తం జిల్లాల లోపల జరిగినటువంటి నష్టాన్ని అంచనా వేయడం జరిగిందని మీ ద్వారా సభకు తెలియజేస్తున్నాను. అదే విధంగా 638 మెడికల్ టీముల ద్వారా. 38 స్పెషల్ హెల్త్ క్యాంప్‌లు నిర్వహించామని మీ ద్వారా తెలియజేస్తున్నాను. వ్యవసాయ పరంగా 3.50 లక్షల హెక్టార్లలో ప్రొద్దు తిరుగుడు, ప్రత్తి, వేరుశనగ, వరి, మిర్చి దెబ్బతిన్నాయని చెప్పి మీ ద్వారా సభకు తెలియచేస్తున్నాను. 9.76 లక్షల హెక్టార్లలో పంట దెబ్బతినడం జరిగిందని ప్రాధమిక అంచనా వేశారు. నీటి పారుదల శాఖకు సంబంధించి భారీ ఎత్తున ఫ్లడ్ బ్యాంక్ కెనాల్సుకు నష్టం జరిగింది. రోడ్లు మరియు భవనాల శాఖను ఒకసారి చూసినట్లయితే పెన్నానది పైన ప్రొద్దుటూరు కాజ్‌వే కూలిపోయింది. అదే విధంగా మహబూబ్‌నగర్ జడ్చర్ల రోడ్డుపై ఉన్న పాత వంతెన కూడ కూలిపోయింది. జాతీయ రహదారులకు సుమారు 50 కోట్ల రుపాయలు నష్టం వాటిల్లింది. మొత్తం పునరుద్ధరణ కార్యక్రమాలకు 400 కోట్ల రూపాయలు ఖర్చు అవుతాయని అంచనా వేశాము. అదే విధంగా కృష్ణా నది గురించి 1998 లోపల శ్రీశైలం రిజర్వాయరు వద్ద ఒకసారి చూసినట్లయితే సాధారణ ప్రవాహం కేవలం 70.62 టి.ఎమ్.సి.లు మాత్రమే వస్తుంది. అటువంటిది అక్టోబరు నెలలో 776 టి.ఎమ్.సి.ల వరద నీరు వచ్చింది.

ఈ మధ్య కాలంలో ఎప్పుడు ఇంత పెద్దఎత్తున వరద నీరు రాలేదు. అనుకోకుండా వచ్చినటువంటి వరద మూలంగా అక్కడ చాలా వరకు గ్రామాలలో నీరు వచ్చిందని ఈ సందర్భంగా మీ ద్వారా సభకు తెలియ చేస్తున్నాను. అదే విధంగా అక్టోబరు 17న వరద ఉధృతి మూలంగా 8.05 లక్షల క్యూసెక్కుల నీరు విడుదల చేయడం విశేషం. సి.డబ్ల్యు.సి వాళ్లు ఇచ్చిన రిపోర్టులో మనం ఒకసారి చూసినట్లయితే ముఖ్యంగా జూరాల నుంచి శ్రీశైలం వరకు మధ్యలో వచ్చిన నీరు వాళ్లు కాలిక్యూలేట్ చేయలేదని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. మేము ఇచ్చిన రిపోర్టులో తేదీ ప్రకారంగా ఏ తేదీన ఎంత ఇన్‌ఫ్లో ఉన్నది ఎంత ఔటుఫ్లో ఉన్నది కూడా గౌరవ సభ్యుల ముందు పెట్టడం జరిగింది. అదే విధంగా 12వ తారీఖునాడు 4 లక్షల 69 వేల క్యూసెక్కుల నీరు అదే విధంగా 15వ తేదీన 8 లక్షల క్యూసెక్కుల నీరు శ్రీశైలం నుంచి విడుదల చేయడం జరిగింది. అదేవిధంగా నాగార్జునసాగర్

రిజర్వాయర్ నుండి 12వ తారీఖున 4.79 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేయడమ జరిగింది. ఈ మధ్యకాలంలో 1964 తరువాత ఇంత పెద్ద ఎత్తున రిజర్వాయర్ లోపలికు నీరు రాలేదు. అదే విధంగా కొద్ది సమయం లోపలే పెద్ద ఎత్తున వరదలు వచ్చాయని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను.

ఈ యొక్క సందర్భంలో కాపర్ డ్యామ్ కూలిపోవడం పవర్ హౌస్‌లోకి నీరు పోవడం సంభవించిందని ఈ సందర్భంగా మీకు తెలియచేస్తున్నాను. దాని మూలంగా పవర్ హౌస్‌కు పెద్ద నష్టం జరిగిందని అనుకున్నాము. కాని ఇప్పుడు మొత్తం పవర్ హౌస్‌కు ప్రస్తుతం 15 కోట్ల రూపాయల నష్టం జరిగిందని చెప్పి మీ ద్వారా సభకు తెలియచేస్తున్నాను. పవర్ హౌస్ రిపేర్ చేయడంలో ఇంజనీర్లు నిమగ్నమై రేయింబవళ్లు పని చేస్తున్నారు. అది తొందరలోనే కొన్ని యూనిట్స్ స్టార్టు చేయబోతున్నాము. ముఖ్యమంత్రిగారు ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకోవడమే కాకుండా పర్సనల్‌గా అక్కడ కావలసిన విషయాన్ని తెలుసుకోవడం జరుగుతోంది.

**రైతాంగానికి రాష్ట్ర చరిత్రలో ఎప్పుడు లేనంతగా నష్టపరిహారం ఇప్పుడు ఇస్తున్నాము. రైతాంగానికి ఏమి ఇస్తున్నారని అంటున్నారు. 1994లో చూస్తే వారు కాటన్‌కు రూ. 200 మాత్రమే ఇచ్చారు.**

జరిగిన పరిణామాలన్నీ చాలా క్లియర్‌గా ఇచ్చాను. అందులో ఇది కూడా ఉంది. కాబట్టే దీనిని మెన్షన్ చేస్తున్నాను. తమరు దీనిని సపరేట్‌గా డిస్కస్ చేయడానికి అంగీకరించి ఉంటే నాకు అభ్యంతరం లేదు.

రైతాంగానికి రాష్ట్ర చరిత్రలో ఎప్పుడు లేనంతగా నష్టపరిహారం ఇప్పుడు ఇస్తున్నాము. రైతాంగానికి ఏమి ఇస్తున్నారని మిత్రులు అంటున్నారు. 1994లో చూస్తే వారు కాటన్‌కు రూ. 200 మాత్రమే ఇచ్చారు.

వారు రూ. 200లు ప్రకటించినప్పటికి ఏనాడు సక్రమంగా ఇవ్వలేదు. ఏ రకంగా లాఠీ ఛార్జీలు జరిగేవో, డబ్బులు తీసుకోవడానికి రైతులు ఏరకంగా ఇబ్బందులు పడేవారో ఒక్కసారి గుర్తుచేస్తున్నాను. ఈనాడు రిలీఫ్ మెజర్స్ క్రింద మామూలు పంటకు రూ. 1000/- కమర్షియల్ పంటకు రూ. 1550/- లెక్కన ఇస్తున్నాము.

అధ్యక్షా, మూడు సంవత్సరాలుగా మీరు చూస్తున్నారు. ఏ విధంగా ప్రభుత్వం కేటాయించి ఏ విధంగా రైతాంగానికి పేద ప్రజానీకానికి సహాయం చేస్తున్నామో! రికార్డ్స్‌లో ఉన్న విషయాలే ఏనాడు కూడా వీరు రైతాంగంపై ఇంట్రెస్ట్ తీసుకోలేదు. మా రాజకీయ పార్టీ తరపున కార్యకర్తలు, ప్రభుత్వ యంత్రాంగం రాత్రింబగళ్లు మొన్న వరదలు వచ్చినప్పుడు కష్టపడి పనిచేశారు. వీరు మాత్రం ఎప్పుడు పార్టీ తరపున కనిపించరు. ఏదైనా జరిగితే కనిపించకుండా ఒక ఇన్సిడెంట్ ఏదైనా జరిగితే మాత్రం దానిని రాజకీయం చేయడానికి

ముందుకు వస్తున్నారు తప్ప మరొకటి కాదు. ఇదేమైనా పొరపాటా? ఇందులో నేను చెప్పింది ఏదైనా తప్పు ఉందేమో వారిని మెన్షన్ చేయమనండి.

**(అంతరాయం)**

గత రెండు సంవత్సరాలుగా వస్తున్న ప్రకృతి వైపరీత్యాలను ఒక్కసారి ఎనలైజ్ చేస్తే ఈనాడు ప్రతి ఒక్క ఇన్సిడెంట్ స్వయంగా గౌరవ ముఖ్యమంత్రిగారు, మంత్రులు, శాసనసభ్యులు ప్రభుత్వ యంత్రాంగం రాత్రింబగళ్లు కష్టపడి ఏ విధంగా పని చేస్తున్నారో మీరు చూస్తున్నారు, ప్రజలు కూడా చూస్తున్నారు. మీరు రాజకీయానికి మాట్లాడదలచుకుంటే, నా వద్ద జవాబు లేదు. ప్రజలు అన్నీ చూస్తున్నారు. రైతాంగానికి 1994లో వారు ఏ విధంగా ఇచ్చారో, ఈనాడు మేము ఏ విధంగా ఇస్తున్నామో వారికి చెప్పటానికి ప్రయత్నం చేస్తున్నాను. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుండి కూడా 1994లో ఏ విధంగా ఫండ్స్ వచ్చాయో 1996 నుండి ఏ విధంగా ఫండ్స్ వస్తున్నాయో ఒక్క సారి గమనించండి. 1996లో మొత్తం దేశానికి రూ. 700 కోట్లు ఇస్తే ఒక్క ఆంధ్రప్రదేశ్‌కు రూ. 205 కోట్లు తేవడం జరిగింది. ఇది మనకు ఇయర్ మార్క్‌డ్ ఫండ్‌గా కాకుండా అదనంగా ఇచ్చారు. మొన్న ఇచ్చిన రూ. 200 కోట్లు కాకుండా రూ. 205 కోట్లు గతంలో తేవడం జరిగింది. 1995-96లో రూ. 21 కోట్లు అదనంగా ఇచ్చారు, 1996-97లో రూ. 142 కోట్లు, 1997-98లో రూ. 42 కోట్లు అదనంగా నిధులు తీసుకురావడం జరిగింది. దీని మూలంగా మేము రైతాంగానికి అదనంగా రిలీఫ్ ఇవ్వటం జరుగుతోంది.

ప్రకృతి వైపరీత్యాల కారణంగా ఈనాడు రాష్ట్రం ఇబ్బంది పడుతోంది. ప్రకృతిని మనమెవ్వరము ఎదిరించలేము. ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటూ ప్రాణ నష్టాన్ని నివారించటం, అనంతరం ప్రజానీకానికి ఏ విధమైన కార్యక్రమాలు చేయాలనేది ప్రధాన అంశం. ఈనాడు ప్రకృతి వైపరీత్యాల వల్ల జరిగిన నష్టాన్ని పూడ్చటానికి మేము ఏయే కార్యక్రమాలు చేపట్టామో శాసనసభ ముందు పెట్టాము. మేము తీసుకున్నటువంటి రిలీఫ్ మెషర్స్, మెడికల్ క్యాంప్స్ మొదలైన చర్యలు ఏవేవి తీసుకున్నామో కూడా మీ ముందు పెట్టాము. మీరు దీనిని రాజకీయం చేయకుండా మీరు కూడా ఏమైనా, సూచనలు ఇవ్వండి. ఇంకా రిలీఫ్ అందనటువంటి వారు ఎవరైనా ఉంటే మా దృష్టికి తీసుకురండి. మీరు సూచనలు ఇస్తే పాజిటివ్‌గా డిస్కస్ చేద్దాము. ఆ విధంగా డిస్కస్ చేయాలని గౌరవ సభ్యులకు తెలియజేసుకుంటున్నాను.

అధ్యక్షా, ఈ ప్రకృతి వైపరీత్యాలన్నవి కొత్తగా ఈ రోజు వచ్చినవి కావు. గతంలో చాలా సందర్భాలలో వచ్చాయి. చాలా నష్టాలు జరిగాయి. గతంలో చాలామంది ముఖ్యమంత్రులుగా ఈ రాష్ట్రానికి ఉన్నారు. ఈనాడు ఎవరైనా సరే ఈ ఫ్లడ్స్ లోనే కాకుండా ఈ గౌరవ ముఖ్యమంత్రిగారు ఒక జిల్లాకు 10 నుండి 15 సార్లు ఒక్కొక్క జిల్లాకు వెళ్లిన

సందర్భాలు ఎవరైనా చుశారా? ఫ్లడ్స్ ఎఫెక్ట్ అయిన వెంటనే ఇమ్మీడియట్‌గా అక్కడికి పోవడమే కాకుండా ప్రజల సమస్యలను పరిష్కరించడానికి ఎవరైనా ప్రయత్నాలు చేశారా అని అడుగుతున్నాను. ఎప్పుడైనా ప్రజల మధ్య ఉండి వారి సమస్యలను పరిష్కారం చేశారా? ఏదో హైద్రాబాదులో కూర్చుని ఫోన్లలో మాట్లాడడమే తప్ప ఏనాడూ కూడా మీరు ప్రజల్లో తిరగలేదు. ఎప్పుడైనా సరే ప్రజా సమస్యలను పరిష్కారం చేశారా? అని ఈ సందర్భంగా అడుగుతున్నాను. ఏదో రాజకీయం ఆడుతున్నారు, మాట్లాడుతున్నారే తప్ప మరొకటి కాదని ఈ సందర్భంగా చేస్తున్నాను.

**19 నవంబరు, 1998**

**ప్రశ్న: రిజిస్ట్రేషన్ కార్యాలయాలపై ఏసిబి 1997 తరువాత ఏవైనా దాడులను నిర్వహించినదా? అయినచో అందుకు సంబంధించిన వివరాలేవి?**

అధ్యక్షా, గౌరవ సభ్యులు 1997 నుండి ఏ.సి.బి వారు రిజిస్ట్రేషన్ కార్యాలయాలపై చేసిన దాడులు గురించి అడిగారు. 22 రిజిస్ట్రేషను కార్యాలయాలపై దాడులు నిర్వహించడం జరిగింది. మొత్తం కేసులన్ని ఇన్‌వెస్టిగేషన్‌లో ఉన్నాయి. సభ్యులు శ్రీ రామయ్య గారు గుట్టల బేగంపేట తదితరాల గురించి చెప్పారు. బహుశా వారు అండర్ వాల్యుయేషన్ గురించి అడిగినట్లు కనిపిస్తోంది. ఇది మేము ఏ.సి.బి దాడులు ఎన్ని నిర్వహించింది. దానికి సంబంధించిన సమాచారం మీ ముందు పెట్టాను. స్పెసిఫిక్‌గా ఈ ప్రాంతంలో చాలా అండర్ వాల్యూయేషన్ కేసులు వుంటాయి. గత శాసన సభలో కూడా వీటి గూర్చి మనం ఇక్కడ చర్చించాము. దానిపైన ఒక డి.ఆర్.ను కూడా సస్పెండు చేయడం జరిగింది. ఆ విషయాలకు సంబంధించిన పర్టిక్యులర్స్ నేను వారికి కావాలంటే ఇస్తాను. ఇది ఎ.సి.బి. దాడులకు సంబంధించిన ప్రశ్న. ఆ పర్టిక్యులర్స్ నా వద్ద ఉన్నాయి. ఇస్తాను.

డిపార్ట్‌మెంటు చొప్పున ఏ.సి.బి.దాడులు నిర్వహించడం జరిగింది. దానికి సంబంధించిన పర్టిక్యులర్స్ అన్ని నా వద్ద ఉన్నాయి. అండర్ వాల్యూయేషన్‌కు సంబంధించి, మిగతా వాటి గురించి అడిగితే తప్పకుండా వారికి ఇన్ఫర్మేషన్ యివ్వడానికి నేను సిద్ధంగా ఉన్నాను.

గౌరవ శాసనసభ్యులు, హైదరాబాదులో రిజిస్ట్రార్, సబ్‌రిజిస్ట్రార్ ఆఫీసులలో జరుగుతున్న అవకతవకల గురించి అడిగారు. నేను జవాబు చెప్పాను. బహుశా దానిని దృష్టిలో పెట్టుకుని అడిగి ఉండవచ్చు. ఈ విషయమై మనం కోట్ల రూపాయల నష్టంగా అగ్రీ అయ్యాము. దానిపై ఎంక్వయిరీ చేశాము. ఆ ఎంక్వయిరీ ప్రోగ్రెస్‌లో ఉంది. సంబంధిత

అధికారులను సస్పెండు చేయడం జరిగింది. ఇంకా సమాచారం కావాలంటే స్టేజ్‌వైజ్ తమకు తెలియజేస్తాను. ఈ ప్రశ్న మాత్రం ఏ.సి.బి. రెయిడ్స్‌కు సంబంధించింది. ఆ రెయిడ్స్ అన్నవి లంచం తీసుకుంటూ ఉంటేనూ, లేదా డిపార్ట్‌మెంట్‌లో ఎక్సెస్ అమౌంట్ వాళ్ల దగ్గర ఉండడం, వెండర్స్ దగ్గర డబ్బు పెట్టినట్లయితే వాళ్లను చెక్ చేసిన తరువాత రిజిస్ట్రేషన్ వ్రాసిన డబ్బులకు గల వ్యత్యాసం కనుక్కోవడానికి ఈ దాడులు జరుగుతాయి.

మీరన్నట్లుగా డిపార్ట్‌మెంట్ ఎంక్వయిరీలు, ఆడిట్‌లో సమస్యలు బయటపెట్టడం చాలా వున్నాయి. వాటిని గూర్చి సమగ్రమైన విచారణ జరుపబడుతున్నది. వారన్నట్టుగా మార్కెట్ వాల్యూకు, ఇక్కడి వాల్యూయేషన్‌కు చాలా వేరియేషన్స్ ఉన్నాయి. అలాంటివి అనేక కేసులు ఎంక్వయిరీ చేయబడి, ఎంక్వయిరీ జరుపబడుతున్నాయని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

**డిపార్ట్‌మెంట్ ఎంక్వయిరీలు, ఆడిట్‌లో సమస్యలు వున్నాయి. వాటిని గూర్చి విచారణ జరుపబడుతున్నది. మార్కెట్ వాల్యూకు, ఇక్కడి వాల్యూయేషన్‌కు చాలా వేరియేషన్స్ ఉన్నాయి.**

అధ్యక్షా, వారు పశ్చిమ గోదావరికి సంబంధించి స్పెసిఫిక్‌గా కొన్ని ప్రశ్నలు అడుగుతున్నారు. నేను నోట్ చేసుకుంటున్నాను. దానికి సంబంధించి సమాచారం తెప్పిస్తాను. నా వద్ద సమాచారం లేకుండా జవాబు చెప్పడం బాగుండదు. ఎన్ని కేసులు అన్నది లిస్టు ఇస్తాను. మొత్తం 22 రిజిస్ట్రేషన్ కార్యాలయాలపై దాడులు చేయడం జరిగింది. వాటికి సంబంధించిన వివరాలు సభ్యులకు ఉస్తాను.

అధ్యక్షా, జనరల్‌గా ఫిర్యాదులు వచ్చినప్పుడు ఏ.సి.బి. దాడులు చేయడం జరుగుతుంది. అదేవిధంగా ఈ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలమీద కూడా ఏ.సి.బి రెయిడ్ చేయడం జరిగింది. ఈ 22 కార్యాలయాలపైన ఏ.సి.బి. దాడులు జరిపిన వాటిపై ఎంక్వయిరీలు జరుగుతున్నాయి. వాటి వివరాలు నా వద్ద వున్నాయి. గౌరవ సభ్యులకు వివరాలను జిరాక్స్ కాపీలు చేసి ఇప్పిస్తాను. మొత్తం ఎక్కడెక్కడ ఎవరి పైన ఏమి కేసు పెట్టడం జరిగిందీ, ఎంక్వయిరీ ఏ విధంగా వుందీ, ఎంక్వయిరీ ఏ స్టేజ్‌లో వుందో వివరాలన్నీ ఇస్తాము. సభ్యులు జనార్ధన్‌రెడ్డి గారన్నట్లుగా టోటల్ కేసులకు సంబంధించిన వివరాలు నా దగ్గర వున్నాయి. ఈ కేసులన్నీ రీసెంట్‌గా జరిగాయి. మొత్తం కేసులు ఎంక్వయిరీలో వున్నాయి.

అన్ని కేసులపైనా ఎంక్వయిరీ వేయడం జరిగింది. ఎంక్వయిరీని బేస్ చేసుకుని డిపార్ట్‌మెంట్ తగు చర్యలు సంబంధిత నిందితులపై తీసుకోవడం జరుగుతుంది.

అధ్యక్షా, గౌరవ శాసన సభ్యులు పి. జనార్ధన్‌రెడ్డిగారు మాట్లాడినప్పుడు ఎవరెవరిని

సస్పెండు చేశారని అడిగారు. నా దగ్గర 4 గురి సమాచారం వున్నది. రామచంద్రప్రభూ, చిక్కడపల్లి, ఎస్.పి. రాఘవాచార్యులు, కాకినాడ, శ్రీ టి.సూర్యనారాయణ, శ్రీ పి.సిహెచ్.సుబ్బారావు, శ్రీ నాగేశ్వరరావు, సబ్ రిజిస్ట్రార్,సామర్లకోట, వీరిని సస్పెన్షన్‌లో పెట్టామని మీ ద్వారా వారికి తెలియజేస్తున్నాను. మిగతా కేసెస్ అన్నీ కూడా 1-1-1997 నాడే జరగలేదు. 1-1-1997 నుంచి వరుసగా జరిగాయని చెప్పి మీ ద్వారా తెలియచేస్తున్నాను. శ్రీ గఫూర్ మాట్లాడుతూ మ్యుటేషన్ కోసం ఇచ్చిన దాంట్లో 2 కోట్ల రూపాయలు ఎగవేశారని చెప్పారు. అది మా నోటీస్‌కు వచ్చింది. మ్యుటేషన్‌కు సపరేట్‌గా డిపార్టుమెంటు వుంది. రిజిస్ట్రేషన్ స్టాంప్ డ్యూటీ కట్టిన తరువాత మ్యుటేషన్ చేసుకోవలసిన అవసరం వుంది. డిపార్టుమెంటు ఫైండ్ఔట్ చేసిన తరువాత మేము దానిపైన ఆర్డరు వేశాము. మొత్తం వివరాలు కావాలంటే ఇస్తాను. దానిని ఎవరూ పట్టుకోలేదు. అది ఫైండౌటు చేసి నోటీసుకు రాగానే We said that you must collect it. అంతే కాని దొడ్డు తలకాయలు ఉంటాయా ఏమిటి?

అధ్యక్షా, రెవెన్యూ డిపార్టుమెంటు నార్మల్‌గా టైటిల్‌పైన డిసైడ్ చేసి, ఈ టైటిల్ ఇతనికి రావలసింది మ్యుటేషన్ చేయవచ్చు అని ఒక ఆర్డరు వేస్తారు. మ్యుటేషన్ చేసేటప్పుడు టైటిల్ చేంజి అవుతుంది (రిజిస్ట్రేషన్ డిపార్టుమెంటు) ఫైండౌటు చేశారు. డ్యూటీ కట్టిన తరువాతనే టైటిల్ ఛేంజి అవుతుంది. టైటిల్ మార్చుకోవడం అనేది రిజిస్ట్రేషన్ డిపార్టుమెంటుకు సంబంధించిన వారు ఫైండౌటు చేసిన తరువాత మేము కంపల్‌సరీగా కట్టాల్సిందేనని చెప్పి మేము ఆర్డరు చేయడం జరిగింది. కేసు వివరాలు కావాలంటే మొత్తం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాము. రెవెన్యూ సెక్రటరీమీద అభాండాలు వేయడం పొరపాటు అని చెప్పి మీ ద్వారా తెలియచేస్తున్నాను.

అధ్యక్షా, ఈ కేసులో లోతుకు వెళితే దాని మీద నాకు నాలెడ్జి ఉన్నది. మేము డ్యూటీ కలెక్టు చేయమని చెప్పాము. నేను ఇది ఫైండౌటు చేసి we said that you must collect it. The Collector, R.R.Dist, is requested to implement the orders of the High Court. హైకోర్టు ఆర్డర్లు ఇచ్చింది ఆ ఆర్డరు మీరు ఇంప్లిమెంటు చేస్తున్నారా అని చెప్పారు. టైటిల్ ఛేంజి అయ్యేటప్పుడు డ్యూటీ మొత్తం పేమెంటు పార్టీస్ చేసుకోవాలి. పార్టీస్ యొక్క టైటిల్ గురించి మాట్లాడుతున్నప్పుడు ఇతను తప్ప రెండవ వ్యక్తి స్టాంపు డ్యూటీ పే చేసుకోవాలి. డిపార్టుమెంటు వాళ్లు చేయవలసిన పనిని వాళ్లు కావాలని చేశారు. దానికి వాళ్లని డ్యూటీ కట్టమని చెప్పాము. వాళ్లను సెపరేట్ క్వశ్చన్ వేయమనండి లేకపోతే దీని మీద చర్చ పెట్టుకోండి. We are prepared to answer. నేను కంప్లీట్‌గా దీనిపైన ఆన్సర్ చేయడానికి సిద్ధంగా ఉన్నాను. కాకపోతే మీరు సమయం ఇవ్వండి. I will bring it to the record ఎప్పుడో 2 సంవత్సరాల క్రితం జరిగింది. పూర్తి సమాచారం ఉంది. కావాలంటే నేను తెప్పిస్తాను.

అధ్యక్షా, కోదండరెడ్డిగారు పూర్తిగా అర్థం చేసుకొని అడిగితే పర్వాలేదు. లేకపోతే మీరు ఒకటి అడిగితే నేను ఒకటి చెప్పడం మంచిది కాదు. వాళ్లు ఒక స్పెసిఫిక్ కేసు గురించి అడిగారు. It is no way related to the main question. నాకు తెలిసిన సమాచారం ప్రకారం వారికి చెప్పాను. దీంట్లో ఎవరికి ఫేవర్ చేసింది కాదు దానిని రికవరీ చేస్తున్నాను. ఎప్పుడు అయితే ప్రభుత్వ నోటీసుకు వచ్చిందో మేము రికవరీ చేయమని చెబుతూ ఉంటే రికవరీ ఆర్డరు చేతిలో పెట్టుకొని.. మీరు ఎవరికి ఫేవర్ చేశారని మీరు అడిగితే, నేను ఏమి చెప్పాలి. let them put a separate question.

వారు ఇచ్చిన నోటీసులోనే, వారు ఇచ్చిన సమాచారంలోనే పేర్లు ఉన్నాయి. వారు లేట్ నవాబ్ కజాం, లేట్ మీర్ నవాబ్ సాజిద్ జనాజ్ రిప్రజెంటెడ్ బై జి.పి.ఎ. జితేంద్రకుమార్.

గౌరవ అధ్యక్షులవారు పర్మిషన్ ఇస్తే ప్రకటిస్తాము. మొత్తం టోటల్ ఇన్ఫర్మేషన్ ప్రకటిస్తాము. మీరు ఎప్పుడు సమయం ఇస్తే అప్పుడు ప్రకటిస్తాము.

**23 నవంబర్, 1998**

ప్రశ్న: **మెదక్ జిల్లా, సిద్ధిపేటలోని కోమటి చెరువు పునర్నిర్మాణం కోసం పార్లమెంట్ సభ్యుడు శ్రీ రాజయ్య తన నిధుల నుండి రూ. 25 లక్షలు, ఉపాధిహామీ పథకం క్రింద రూ. 25 లక్షలు.. మొత్తం రూ. 50 లక్షలను కేటాయించిన విషయం నిజమేనా?**

**అధికార్లు తప్పుడు ఎం. బుక్‌లను సమర్పించడం ద్వారా పైకం స్వాహా చేసిన విషయం కూడా నిజమేనా? అయితే, ఆ అధికార్లపై తీసుకున్న చర్య ఏమిటి?**

**తీవ్రమైన అవినీతి, దుర్వినియోగంతో ప్రమేయం ఉన్న సదరు కేసు గురించి ఉన్నత స్థాయి, విచారణకు ఉత్తర్వు చేసి, సంబంధిత వ్యక్తులపై చర్య తీసుకుంటారా? తీసుకున్న చర్యకు సబంధించిన వివరాలను సభాసమక్షంలో ఉంచుతారా?**

సిద్ధిపేటలో కోమటి చెరువు గట్టు పునర్నిర్మాణం కోసం 1997-98 పార్లమెంటు సభ్యుల స్థానిక ప్రాంతాభివృద్ధి నిధుల నుండి రూ.25 లక్షల మొత్తం కేటాయించిన విషయం వాస్తవమే. కానీ, ఇ.ఎ.ఎస్. నిధులనుండి కోమటి చెరువు నిధులు ఏవీ మంజూరు కాలేదు.

తప్పుడు కొలతల పుస్తకాలను సమర్పించడం ద్వారా అధికార్లు ఎవ్వరూ నిధులను

స్వాహా చేయలేదు. ఇప్పటివరకు రూ. 24.705 లక్షలను ఖర్చు చేయడం జరిగింది. ఈ పని కొనసాగుతున్నది.

అధ్యక్షా, గౌరవ సభ్యులు తమ ప్రశ్నలోనే ఇఎస్ నిధుల నుండి ఇచ్చారా అని అడిగారు. రూ.50 లక్షలని వారు చెబుతున్నారు. కానీ ఇందులో రూ. 25 లక్షలు మాత్రమే ఎం.పి. ఫండ్ నుండి ఇచ్చిన మాట వాస్తవం. రూ.25 లక్షలకు ఎస్టిమేషన్ వేయడం జరిగింది. అందులో రూ.24,00,705 ఖర్చయినాయని తమ ద్వారా తెలియజేస్తున్నాను. వర్క్ చాలావరకు కంప్లీట్ అయింది. ఈ చెరువు సిద్ధిపేట టౌన్‌లో వుంది. ఈ చెరువు కట్టను వైడెన్ చేసినట్లయితే ఆ ప్రాంతానికి ఉపయోగపడుతుందని వర్క్ టేకప్ చేశారు. ఇందులో ఎలాంటి అవాస్తవాలు లేవు. వర్క్ జరిగింది కరెక్టే, రూ.25 లక్షలు యిచ్చింది కరెక్టే. ఆ రకంగానే రికార్డుల ఉన్నాయని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఇది టౌన్‌లో వుంది. చెరువు క్రింద ఆయకట్టు లేని మాట వాస్తవం. టోటల్‌గా రిక్రియేషన్ కొరకు వాడాలని కట్టను పెద్దగా చేసి చక్కగా తీర్చిదిద్దాలని ఉద్దేశంతో చేశారు.

**అధ్యక్షా, ఇది టౌన్‌లో వుంది. చెరువు క్రింద ఆయకట్టు లేని మాట వాస్తవం. టోటల్‌గా రిక్రియేషన్ కొరకు వాడాలని కట్టను పెద్దగా చేసి చక్కగా తీర్చిదిద్దాలని ఉద్దేశంతో చేశారు.**

అధ్యక్షా, రూ. 15 లక్షలు మాత్రమే ఎం.పి. ఫండ్స్ నుండి తీసుకున్నారు. రూ. 25 లక్షలకు సంబంధించిన సమాచారం మాత్రమే నా దగ్గర వుంది. గతంలో దీనిపైన ఎంత ఖర్చు చేశారనేది సమాచారం తెప్పిస్తాను.

అధ్యక్షా, రూ. 25 లక్షలు ఎం.పి. ఫండ్ వుంది. రూ.3 లక్షలు డిపార్ట్‌మెంట్ ఫండ్ నుంచి ఖర్చు వేశారు. సమాచారం ఉంది. ఇవి తప్ప మరొకటి ఖర్చు చెయ్యలేదు. రూ.15 లక్షలు ఖర్చు చెయ్యాలనుకున్నది వాస్తవం. రూ.3 లక్షలు ఫండ్ కోసం ఖర్చు చేశారు. మిగతా రూ. 25 లక్షలు ఎం.పి. ఫండ్స్ నుంచి ఖర్చు చేశారు.

ఇది కేవలం పర్క్యులేషన్ ట్యాంక్ టౌన్‌లో ఉంది. టౌన్ క్రింద ఉంది కనుక ఆయకట్టు లేదు. పర్క్యులేషన్ ట్యాంక్ ఉంటే భూగర్భ జలాలు బాగా ఉంటాయని, టౌన్‌లో వాటర్ బాగా వస్తుందని పర్క్యులేషన్ ట్యాంక్‌గా కన్వర్ట్ చేశారు. బండ్ వీక్ అవుతోందని ఇరిగేషన్ వారు రు. 15 లక్షలతో బాగుచేయాలని అనుకున్నారు. అంతలో రూ. 25 లక్షలు ఎం.పి. ఫండ్ నుంచి ఇవ్వాలనుకున్నారు. కనుక రూ.3 లక్షలే ఖర్చు చేసి, మిగతాది రూ. 25 లక్షలు తీసుకుని టోటల్ బండ్‌ను పర్‌ఫెక్ట్‌గా చేశారు. టెండర్స్ గురించి అడిగారు. టెండర్స్ లేకుండా కొటేషన్స్ మీద ఇవ్వడం జరిగింది.

ఇక్కడ పని జరిగిందని అంటున్నాము. అధికారుల సమాచారం ప్రకారం పనిలో ఎటువంటి అవకతవకలు లేవని చెబుతున్నాను.

ఈ విషయంలో పొరపాటు జరగలేదని ప్రభుత్వం భావిస్తోంది. అయినా గౌరవ సభ్యులు అడుగుతున్నారు. కనుక సి.ఇ. లెవెల్‌లో సీనియర్ ఆఫీసర్‌తో ఎంక్వయిరీ తప్పకుండా చేయిస్తాను.

సీనియర్ ఆఫీసర్‌ను వేస్తాము.

ఇది ఏ మూడు రోజులలోనో అయ్యేది కాదు. టెక్నికల్ మేటర్. ఇప్పటికిప్పుడే ఎట్లా సాధ్యం?

వీలయినంత వరకూ చేయిస్తాను. వీలయినంత త్వరలో ఆఫీసర్‌కు చెప్పి చేయిస్తాను.

ఏ ఎంక్వయిరీ అడిగితే ఆ ఎంక్వయిరీ వేస్తున్నాము. ఆ మంత్రిగారు లేకపోతే వారి తరపున చెబుతున్నాను. ఇక్కడ కూడా అడిగితే ఒప్పుకున్నాను. ఖచ్చితంగా చేయిస్తాను. తొందరలోనే అంటే రెండు, మూడు రోజులా ఎప్పుడు అనేది ఇప్పుడే చెబుతాను. ఇమీడియట్‌గా వెళ్లమని చెబుతాను.

**27 నవంబర్, 1998**

ప్రశ్న: **ప్రకాశం జిల్లాలో, ప్రతి సంవత్సరం తుఫానుకు గురి అయ్యే 10 మండలాలలో మౌలిక సదుపాయాలు, ఇతర అభివృద్ధి కార్యకలాపాలను చేపట్టటానికి రాష్ట్ర ప్రభుత్వం 1999-99 ఆర్థిక సంవత్సరంలో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి జిల్లా కలెక్టరుకు 4 కోట్ల రూపాయలు మొత్తాన్ని విడుదల చేసిన విషయం వాస్తవమేనా?**

**అయినచో, ఆ కార్యక్రమం క్రింద మంజూరు చేసిన పనులేవి? ప్రత్యేకించి చినగంజాం మండలంలో మంజూరు చేసిన పనులేవి?**

అధ్యక్షా

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి తుఫాను సహాయ నిధి క్రింద మంజూరైన పనుల వివరాలను సభాసమక్షంలో ఉంచడమయింది.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి తుఫాను సహాయ నిధి క్రింద ప్రకాశం జిల్లాలో మంజూరైన పనుల వివరణ

| వరుస సంఖ్య | పని పేరు | మొత్తం (రూ. లక్షలలో) |
|---|---|---|
| 1 | ఉలవపాడు మండలం, టెంకాయచెట్ల పాలెం దగ్గర ఎఫ్.కెనాల్ కుడి గట్టుపై వంతెన నిర్మాణం | 5.00 |
| 2 | గూడూరు మండలం, ఆవులవారిపాలెం గ్రామం దగ్గర బి. కెనాల్‌పై వంతెన నిర్మాణం | 30.00 |
| 3 | గూడూరు మండలం నుండి రోడ్లుపై ఉప్పుటేరుపై పూర్తికాని కాజ్‌వే నిర్మాణం | 22.00 |
| 4 | సి.సి. పల్లి మండలంలోని బట్టుపల్లి, కనిగిరి మండలంలోని ఏరువారి పల్లి మధ్య పాలేరు నదిపై సి.డి.పని | 25.00 |
| 5 | పామూరు మండలంలోని దక్షిణ బట్టగూడూరు దగ్గర మన్మేరుపై సి.డి.పని | 15.00 |
| 6 | పామూరు మండలంలోని అప్పమాంబపురం గ్రామం మన్నేరుపై సి.డి.పని | 15.00 |
| 7 | వేటపాలెం మండలంలోని దేవాంగపురి, అక్కయ్యపాలెం మధ్య కుందేరుపై వమతెన నిర్మాణం | 8.00 |
| 8 | చీరాల మండలంలోని బుర్లవారిపాలెం వద్ద ఈపురుపాలెం స్ట్రయిట్ కట్ మీదుగా వంతెన నిర్మాణం | 50.00 |
| 9 | సింగరాయకొండ మండలంలోని పాకాల పల్లిపాలెం గ్రామం దగ్గర బకింగ్‌హాం కెనాల్‌పై ఎం. 165/56 దగ్గర "ఎల్" క్లాస్ వంతెన నిర్మాణం | 48.00 |
| 10 | మార్టూరు గ్రామం, జనార్ధననగర్ కాలనీలో వరద గేట్లు ఏర్పాటు | 4.00 |

| | | |
|---|---|---|
| 11 | రాజుగారిపాలెం గ్రామం దగ్గర వాగు కుడి ప్రక్కన వరద గేట్లు ఏర్పాటు | 25.00 |
| 12 | మార్టూరు మండలం, రాజుగారి పాలెం గ్రామం మీదుగా, మార్టూరు నుండి ద్రోణాదుల రోడ్డుపై సి.డి.వర్కు నిర్మాణం మిస్సింగులింకు ఏర్పాటు | 5.00 |
| 13 | మార్టూరు మండలంలోని ద్రోణాదుల నుండి పొన్నూరు రోడ్డుపై కాజ్‌వే నిర్మాణం | 6.00 |
| 14 | మద్రిపూడి మండలంలో రామాయపాలెం నుండి చిలంకార్ రోడ్డుపై కాజ్‌వే నిర్మాణం | 10.00 |
| 15 | ఒంగోలు మండలంలో కొప్పుల మోతుమాల రోడ్డుపై బి.కెనాల్‌పై సి.డి.వర్కు నిర్మాణం | 50.00 |
| 16 | ఉల్లిపాతపాడు రోడ్డుపై సి.డి. వర్కు నిర్మాణం | 10.00 |
| 17 | 1997 భారీ వర్షాలు/వరదలవల్ల దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు (జిల్లా పరిషత్‌కు తిరిగి చెల్లింపు) | |
| | **మొత్తం** | **396.00** |

పై 17 వ అంశంలో పేర్కొన్న రూ. 67 లక్షల నుండి, చినగంజాం మండలంలో ఈ క్రింది పనులను మంజూరు చేయడం జరిగింది.

◆◆◆

| వరుస సంఖ్య | పనిపేరు | ఓచరు నెంబరు/తేదీ | వ్యయం రూ. |
|---|---|---|---|
| 1. | మోటుపల్లి నుండి అడవీధిపాలెం రోడ్డుకు మరమ్మతులు | 56/198 | 59,547/- |
| 2. | మున్నంవారి నుమడి జి.బి.సి. రోడ్డు రైల్వే గేటు రోడ్డుకు మరమ్మతులు | 67/198 | 49,814/- |
| 3. | చిన్న గంజాం రైల్వేగేటు నుండి మున్నవారి పాలెం రోడ్డుకు మరమ్మతులు | 68/198 | 29,903/- |
| 4. | చిన్న గంజాం నుండి కె. పాలెం రోడ్డుకు మరమ్మతులు | 69/198 | 50,000/- |
| 5. | పల్లిపాలెంనుండి, రాజానగర్ రోడ్డుకు | 84/298 | 49,662/- |
| 6. | చిన్న గంజాం నుండి పల్లిపాలెం రోడ్డుకు మరమ్మతులు | 85/298 | 1,09,887/- |
| 7. | ఉప్పుగుండూరు ఆర్.ఎస్.నుండి ఏటిమొగ రోడ్డుకు మరమ్మతులు | 91/298 | 1,60,000/- |

రూ. 70.00లక్షల అంచనా వ్యయంతో చిన్నగంజాం మండలంలోని బంగారు పాలెం వద్ద రొంపేరు డ్రైయినుపై వంతెన నిర్మాణానికై చేసిన ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉంది.

అధ్యక్షా, పెద్దలు వెంకటరెడ్డిగారు చాలా ఆవేశంతో మాట్లాడారు. బహుశా తన ప్రాంతానికి నిధులు రాలేదని చెప్పి, ఆవేశంగా మాట్లాడారేమో, ఏ శాసనసభ్యునికైనా ఆ విధంగా వుంటుంది. హౌస్‌ను మిస్‌లీడ్ చేస్తున్నారని అన్నారు. వారు ఏ బ్యాక్‌గ్రౌండ్‌లో క్వశ్చన్ వేశారో మాకు తెలియదు. మోహన్‌రెడ్డిగారికి కూడా అర్థం కాలేదు, ఎవరు ఏమి ఊహించుకొని అడుగుతారో చెప్పే నాలెడ్జ్ నాకు లేదు.

ప్రకాశం జిల్లాలో ప్రతి సంవత్సరం తుఫానుకు గురయ్యే 10 మండలాల్లో మౌలిక సదుపాయాలు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి, 1998-99 ఆర్థిక సంవత్సరంలో రూ. 4 కోట్ల మొత్తాన్ని రాష్ట్రప్రభుత్వం జిల్లా

కలెక్టర్లకు విడుదల చేసిన మాట నిజమేనా? అని అడిగారు. అది వాస్తవం, నాలుగు కోట్ల రూపాయలు విడుదల చేశామని సమాధానం చెప్పాను.

అయితే చిన్నగంజాం మండలానికి ప్రత్యేక నిర్దేశంలో ఆ కార్యక్రమం క్రింద మంజూరైన పనుల వివరాలేమిటి? అని అడిగారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి తుఫాను సహాయ నిధి క్రింద మంజూరైన పనులు సభా సమక్షంలో ఉంచడమైనదని చెప్పాను. ముఖ్యమంత్రి సహాయనిధితో మీ మండలంలో పనులు చేపట్టలేదని అంటున్నారు. వివరాల ప్రకారం జిల్లా పరిషత్ వాళ్లు చిన్నగంజాం మండలంలో ఆరు లక్షల రూపాయలు ఖర్చు చేశారు. తుఫాను రిలీఫ్ ఫండ్స్ నుంచి రియంబర్స్ చేయడం జరిగిందని సమాచారం ఇచ్చారు. పనులకు సమబంధించి ఇంకా ఏవయినా ప్రతిపాదనలు వుంటే, వాటిని పరిశీలించి, జెన్యూన్‌గా వుంటే టేకప్ చేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. వెంకటరెడ్డిగారు మాట్లాడుతూ, అన్యాయం జరిగింది. అక్కడ పనులు చేయలేదు, తప్పుడు సమాచారం ఇచ్చారనడం నాకు కొంచెం బాధ కలిగించింది. నేను ఎంతో క్లియర్‌గా ప్రశ్నలకు సమాధానం యిచ్చాను.

అధ్యక్షా, వారికి కొంత అనుమానం ఉంది. ఆ అనుమానంతో వారు బాధపడుతున్నారు. నాకు అవన్నీ తెలియవు. నా దగ్గర ఉన్న ఇన్‌ఫర్మేషన్‌ను వారికి ఫర్నిష్ చేసే ప్రయత్నం చేసాను. ఆ మండలంలో ఫండ్స్ రాకపోవచ్చు. గ్యారెంటీగా వారు చెపుతున్నారు, మా అధికారులు ఇచ్చిన ఇన్‌ఫర్మేషన్ ప్రకారం వారు అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పే ప్రయత్నం చేసాను. కానీ ఆయన నామీద పడితే నేనే ఏమీ అనలేక కూర్చున్నాను. మీరు గత రెండు, మూడు సంవత్సరాల నుంచి చూస్తున్నారు. ఈ ఆగస్ట్ హౌజ్‌లో చూస్తున్నారు. ఎప్పుడైనా సైక్లోన్ పనులకు సంబంధించిన ఫైల్స్ వస్తే అలాంటి వాటిలో రాజకీయ కన్సిడరేషన్స్‌ను మేము తీసుకోము, ఐ యామ్ టెల్లింగ్ ఫ్రాంక్‌లీ; ఏ ఏరియాస్ ఎఫెక్ట్ అవుతాయో అక్కడ జాగ్రత్తగా ఇవ్వండి అని మాత్రం సిన్సియర్‌గా, చాలా స్పష్టంగా చెపుతాను.

ఏ ఏరియా అనేది కూడా మేము డీప్‌గా పోము, అది గాదె వెంకటరెడ్డిగారి మండలం అని కూడా నాకు తెలియదు. వారి ఏరియాకు జిల్లా పరిషత్ నుంచి 1997లో ఖర్చుపెట్టిన డబ్బు గురించి చెపుతున్నాము. ఆ డబ్బును సి.ఎం.రిలీఫ్ ఫండ్‌నుంచి రీఇంబర్స్ చేసారు. అయితే వారు చెప్పింది మిగతా అన్ని మండలాలకు ఇచ్చారు కాని వారి నియోజకవర్గంలోని ఒక మండలానికి ఇవ్వలేదు అంటున్నారు. ఆ విషయాన్ని కూడా నేను కనుక్కొంటాను. ఇంకా సి.ఎం. రిలీఫ్ ఫండ్‌లో డబ్బులు ఉన్నాయి. నేను కలెక్టరుగారిని కనుక్కొంటాను. మీ వర్క్ ఏమైనా ఉండి మీరు రిప్రజెంటేషన్స్ ఇస్తే నిష్పక్షపాతంగా మీ ఏరియాకు న్యాయం చేస్తామనీ, ఆ విధంగా స్పెసిఫిక్‌గా ఆర్డర్స్ కూడా పంపిస్తామని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

నా నోటీసుకు రాలేదు. It is a fact. ఇప్పుడు మీరు ఇన్‌ఫర్‌మేషన్ ఇస్తానంటున్నారు. తీసుకురండి, జెన్యూన్‌గా వుంటే డెఫినెట్‌గా నేను చర్య తీసుకుంటాను I will direct the District Collector and soon I will also issue neccessary orders.

రూ. 69 కోట్ల 68 లక్షలు వచ్చాయి. డిఫరెంటు హెడ్స్ క్రింద మేము ఖర్చు చేశాము. హౌజింగుకు తరువాత ఇన్‌ఫ్రాస్ట్రక్చరు ఏక్టివిటీస్‌కు ఖర్చు చేశాము. అది అంతా పెద్ద లిస్టు వుంది. లిస్టు కావాలంటే, పర్నిష్ చేస్తాను.

ఇంకా ఒకటిన్నర కోటి రూపాయలు మిగిలి వున్నాయి. దాంట్లో నుంచి ఇవి కన్‌సిడర్ చేయాలని చెపుతున్నాము. లిస్టు అందరికి ఫర్నిష్ చేస్తాను.

**4 మార్చి, 1999**

**ప్రశ్న: ప్రతి మండల కేంద్రంలోనూ ఒక వైర్‌లెస్ సెట్‌ను నెలకొల్పుటకు ప్రతిపాదనలు ఏవైనా కలవా? అయినచో వాటికి సంబంధించిన వివరాలేవి?**

రాష్ట్రంలోని అన్ని మండల రెవెన్యూ కార్యాలయాలకు వైర్లెస్ సెట్లను ఏర్పాటుచేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆ ప్రకారంగా 05-05-1998 తేదీగల రెవెన్యు (రిలీఫ్) శాఖ, ఎం.ఎస్.నెం. 305 జి.ఓ.లో ఉత్తరువులు జారీచేయడమయింది.

అధ్యక్షా, రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని రెవెన్యూ ఆఫీసులలో వైర్‌లెస్ సెట్లు ఏర్పాటు చేయడం జరిగింది. గత సంవత్సరం నిర్ణయం తీసుకొని అందరికి వైర్‌లెస్ సెట్సు ఇచ్చాము. కలెక్టర్సు దగ్గర ఉన్న ఫండ్సుకి కొంచెము ఇచ్చి ఈ యొక్క సెట్సు మెయిన్‌టైన్ చేయమని చెప్పడం జరిగింది.

అధ్యక్షా, ఇప్పుడు మాత్రం వైర్‌లెస్ సెట్లు రెవెన్యూ డిపార్టుమెంటులో ఉన్నాయి. అదే విధంగా పోలీసు, ఫారెస్టు డిపార్టుమెంటుకు ఇస్తున్నాము. ఇవి కాకుండా ఇరిగేషన్, మెడికల్ అండ్ హెల్త్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్.. వీటికి ఇవ్వాలని చెప్పి ఒక ప్రతిపాదన ప్రభుత్వంలో ఉన్నది. వీటి అన్నీటినీ ఇంటిగ్రేట్ చేసుకొంటూ జిల్లా స్థాయిలోపల ఒక సిస్టమ్‌ను డెవలప్ చేయాలని మేము అనుకొంటున్నాము. ఏదైతే టెక్నాలజీ అందుబాటులో ఉందో దాని కోసమే మేము చేస్తున్నాము. తొందరలోనే ఒక నిర్ణయం తీసుకోవడం జరుగుతోంది. వైడ్ ఏరియా నెట్‌వర్కు మే 15వ తేదీ కల్లా వచ్చేస్తుంది. రాష్ట్రం లోపల జిల్లా హెడ్ క్వార్టర్సు అన్నిటికి కనెక్టివిటీ ఇవ్వడం జరుగుతావుంది. వీడియో కాన్ఫరెన్సు, ఆన్‌లైన్ కాన్ఫరెన్సుకు చాలా చక్కగా పని చేస్తోంది. రవీంద్రరెడ్డిగారు కొన్ని కోట్ల రూపాయల కుంభకోణం అని చెప్పారు. ఆయన

ఏదైనా అడిగితే చాలా జాగ్రత్తగా అడిగేవారు. మేము కరక్టుగా సమాధనం చెప్పేవారం. వైర్‌లెస్ సెట్టుకు ఒక్కొక జిల్లాలో 15 నుండి 20 లక్షల రూపాయలు ఖర్చు పెట్టాము. కాంగ్రెస్ వాళ్లకి టెక్నాలజీ మీద ఏదో ఉన్నది.

ఇప్పుడు లేటెస్టు టెక్నాలజీ ఎంతో వస్తున్నది అది మీరు తెలుసుకోకుండానే, తెలుసుకొనే ప్రయత్నం చేయకుండానే హైటెక్ అని చెప్పి రకరకాలుగా అనవసరంగా మాట్లాడి మీరు కన్‌ఫ్యూజ్ అయి మమ్ములను కన్‌ఫ్యూజ్ చేయాలనే ప్రయత్నం చేస్తున్నారు. తప్ప ఇంకొకటి కాదు. మేము కన్‌ఫ్యూజ్ కాదలచుకోలేదు. ఒక వైర్‌లెస్ సెట్టుకు 15, 20 లక్షల రూపాయలు అయినది. ఎక్కువ ఖర్చు కాలేదు. It is the best alternative available at cheapest rate కోట్లరూపాయలు కుంభకోణం అంటున్నారు. నా దృష్టికి రాలేదు. మా దృష్టికి ఎవరైనా తీసుకొనివస్తే తప్పనిసరిగా చర్య తీసుకొంటాము. వీటిని మాత్రం ఇప్పుడిప్పుడే ప్రవేశపెడుతున్నాము. ఇప్పుడు ఉన్నటువంటి పి.హెచ్ఈసి. సిస్టమ్ వన్ వే సిస్టమ్ ఉన్నది. డిస్టబెన్సులు కూడా వస్తున్నాయి. ఇంకా లేటెస్టు టెక్నాలజీ కూడా అందుబాటులోకి వస్తావున్నది. అన్ని డిపార్టుమెంట్సు ఇంటిగ్రేట్ చేసుకొంటూ పెట్టినట్లయితే దీని మూలంగా చాలా బెనిఫిట్సు ఉన్నాయి. ఇక్కడ సభలో ఏదైనా సమాచారం అడిగినా 10 నిముషాల లోపల అందజేయవచ్చు. మారుమూల ప్రాంతంలో ఉన్న ఎలాంటి సమాచారం అయినా విథిన్ నిమిషాల్లో వచ్చే పరిస్థితి ఉన్నది. అదే విధంగా కమ్యూనికేషన్ సిస్టం ఏర్పాటు చేసే దాంట్లో టెక్నాలజీలో ఫర్దర్‌గా ఇంప్రూవ్ చేయాలని అనుకొంటున్నాము.

**ఇప్పుడు లేటెస్టు టెక్నాలజీ ఎంతో వస్తున్నది అది మీరు తెలుసుకోకుండానే, హైటెక్ అని మాట్లాడి మీరు కన్‌ఫ్యూజ్ అయి మమ్ములను కన్‌ఫ్యూజ్ చేయాలనే ప్రయత్నం చేస్తున్నారు.**

అధ్యక్షా, మానవ సహజ ధోరణి ఎలా ఉంటుందో అందరికీ తెలిసిందే. మనం ఏ యాంగిల్‌లో ఆలోచన చేస్తూ వుంటే అదే కనబడుతుంది. రాష్ట్రంలో హైటెక్ సిటీని అందరూ చక్కగా ఉందంటుంటే, ఆయన భూత్‌బంగ్లా, దయ్యాల కొంప అంటున్నారు. దయ్యాలు, భూతాలు తప్ప మంచి కనబడదా వారికి? అదొకటే మీకు కనబడుతూ ఉంటుందా?

అధ్యక్షా, మొత్తం జిల్లా కలెక్టర్లకు జిల్లాస్థాయిలో కొనమని చెప్పి వారికే ఇచ్చాం.ఒక్కొక్క జిల్లాలో అక్కడున్న పరిస్థితులను బట్టి ఉంటుంది. కొన్ని జిల్లాలో రిపీటర్స్ పెట్టవలసిన అవసరముంటుంది. ఆ విధంగా వారినే కొనమని చెప్పాం. అన్ని జిల్లాలలో డి.జి.ఎస్. అండ్ డి. గవర్నమెంటాఫ్ ఇండియా గైడ్‌లైన్స్ ప్రకారం కొన్నామని సమాచారం అందింది. జిల్లాల వారీగా ఏ పద్ధతిలో కొన్నారు. ఎంతకు కొన్నారు అన్న వివరాలు కావాలంటే 23 జిల్లాల సమాచారం తెప్పించి మీకు ఇస్తాను.

అధ్యక్షా, మోటరోలా కంపెనీ నుండి తీసుకున్నాము. జనార్ధన్‌రెడ్డిగారికి అన్నింటిలోనూ కుంభకోణాలు కనబడుతూ ఉంటాయి. అందుకే మొత్తం పేపర్స్ అన్నీ పంపిస్తాను. చదివి అందులో ఏమైనా కనబడితే అప్పుడు మాట్లాడండి. ఇటీజ్ ఎ వెరీ స్మాల్ ఇష్యూ. ఇటీజ్ ఎ వెరీ స్మాల్ యాక్టివిటీ. జిల్లాలో కలెక్టర్ స్థాయిలో వున్న వ్యక్తికి 15, 20 లక్షల రూపాయల లోపల కొనడానికి పర్మిషన్ ఇచ్చాము,మోటరోలా కంపెనీ గురించి ఎవరైనా చెబుతారు. అది ఏ విధంగా ఉంటుందో,ఏ విధంగా ఆపరేట్ చేయాలో మీకు తెలియకపోవచ్చు. ప్రతి ఒక్కరికి తెలుసు. మన పిల్లలను అడగండి. దే విల్ టెల్ యు ఇన్ ఎ బెటర్ వే. మీ కొడుకును అడగండి ఏ విధంగా పని చేస్తుందో, మన కంటే వారికి ఎక్కువ తెలుసు.

ఈ టెక్నాలజీ వందల మంది దగ్గర లేదు. కొద్దిమంది దగ్గర మాత్రమే ఉంది. ఇటీజ్ నోన్ థింగ్ టు ఎవ్రివన్. అన్ని జిల్లాల ఇన్‌ఫర్మేషన్ నా దగ్గర లేదు. మీ దృష్టికి వచ్చిన జిల్లా గురించి అడిగితే ఇన్‌ఫర్మేషన్ తెప్పించి చెప్పగలను. సెంట్రలైజ్‌డ్ పర్చేజ్ కాదు ఇది. డిస్ట్రిక్ట్ వారీగా కలెక్టర్లు తీసుకున్నారు. ఫలానా జిల్లాలో ఏదైనా ప్రాబ్లం ఉందని చెప్పితే ఐ విల్ గెట్ దట్ ఇన్ఫర్మేషన్ అండ్ ప్లేస్.

**15 మార్చి, 1999**

**ప్రశ్న: నల్గొండ జిల్లా, దామర చెరువు మండలం, కొత్తపల్లి శివార్లలోని సర్వే నెం. 54/84లో గల 554 ఎకరాల భూమిని శ్రీమతి తిమ్మరాజు రుక్కమ్మ మిగులు భూమిగా ప్రకటించి, భూసంస్కరణల చట్టం క్రింద ఆ భూమిని స్వాధీనమొనర్చిన విషయం వాస్తవమేనా? అయినచో, ఆ భూములు ఎవరి స్వాధీనంలో ఉన్నాయి**

అధ్యక్షా, గౌరవ సభ్యులు ఇంతకుముందు కూడా ఈ ప్రశ్న వేశారు. దానికి నేను డిటెయిల్స్ అప్పుడు కూడా చెప్పటం జరిగింది. సర్‌ప్లస్ ల్యాండ్ డిక్లేర్ అయిన తరువాత కూడా రాశి సిమెంట్స్ వారు వారికి అమ్మడం జరిగిందని చెబుతున్నారు. రికార్డ్సు చూసినట్లయితే రుక్కమ్మ పేరుమీద ఉన్న 687 ఎకరాలు ఖాస్రా పహాణి 1954-55 నాటికే ఆ యొక్క చేంజెస్ జరిగిపోయాయి. ఈ రామయ్య మరియు 37 మంది ఇతరుల పేరు మీద ఈ ఖాస్రా తరువాతనే చేంజెస్ వచ్చాయని తమరి ద్వారా వారికి తెలియజేసుకుంటున్నాను. వారు రామయ్య గారి పేరు మీద కొంత ల్యాండ్ సర్‌ప్లస్ డిక్లేర్ చేశారు. సర్వే నెం. 54లో 228 ఎకరాలు టోటల్‌గా వారు సర్‌ప్లస్ కాదని తేల్చడంతో వారు రాశి సిమెంట్స్‌కు అమ్మడం

జరిగిందని రికార్డ్స్ చెబుతున్నాయి. సర్‌ప్లస్ డిక్లేర్ చేసిన మిగతా ఎక్స్టెంట్ ల్యాండ్ అంతా వేరే సర్వే నెంబర్లో ఉందని మీ ద్వారా వారికి తెలియజేసుకుంటున్నాను.

అధ్యక్షా, మా దగ్గరున్న రికార్డ్స్ ప్రకారం ఉన్న ఇన్‌ఫర్మేషన్ వారికి చెప్పడం జరిగింది. అదే విధంగా లీజ్ గురించి, అనాథరైజ్‌డ్‌గా ఆక్యుపేషన్‌లో ఉన్న విషయం గురించి వారు చెప్పడం జరిగింది. ఆ ఇన్‌ఫర్మేషన్ నా దగ్గర లేదు. ఆవిష్కరణలో నేను నిజాయితీగా ఒప్పుకొంటున్నా. వారు ఇంతవరకు అనాథరైజ్‌డ్‌గా ఉన్నారన్న విషయం నా దగ్గర ఇన్‌ఫర్మేషన్ లేదు.

అధ్యక్షా, నేను ఒక ప్రతిపాదన వారి ముందుంచుతాను దానిపైన శాటిస్‌ఫై కాకపోతే, దెన్ ఇట్స్ ఓ.కె. నేను కన్‌సర్న్‌డ్ ఆఫీసర్లను సంబంధిత అన్ని రికార్డులతో ఈ రోజు రమ్మని చెప్పడం జరిగింది. వారు వచ్చారు. నేను ఉదయమే ఆ ఖాస్రాలు కూడా చూడడం జరిగింది. పెద్దలు శ్రీ హెచ్. విఠల్‌రెడ్డిగారు, శ్రీ నర్రా రాఘవరెడ్డి గారు ఉన్నారు. వారు అనుభవజ్ఞులు, వారికి రెవిన్యూ ల్యాండ్ రికార్డ్స్ గురించి బాగా తెలుసు కాబట్టి వారు నా ఛాంబర్‌కు వస్తే ఆ రికార్డులన్నీ చూడవచ్చు. ఇంకా లోతుకు వెళ్లాలనుకుంటే కూడా నాకు ఎలాంటి అభ్యంతరంలేదు. Let us satisfy our selves, హౌస్ కమిటి అంటే అది లెంగ్తీ వర్కు అవుతుంది. సమస్యకు పరిష్కారం ఇమ్మీడియట్‌గా దొరకదు. రికార్డ్స్ చూద్దాం. మీరు కూడా చూడండి. శాటిస్‌ఫై అవుదాం. హౌస్ కమిటీ కావాలంటే ఆ విషయాన్ని మీకే వదలి పెడుతున్నాను.

**పెద్దలు శ్రీ హెచ్. విఠల్‌రెడ్డిగారు, శ్రీ నర్రా రాఘవరెడ్డి గారు అనుభవజ్ఞులు, వారికి రెవిన్యూ ల్యాండ్ రికార్డ్స్ గురించి బాగా తెలుసు వారు నా ఛాంబర్‌కు వస్తే ఆ రికార్డులన్నీ చూడవచ్చు.**

**22 మార్చి, 1999**

**ప్రశ్న: వాసక్షేత్ర చట్టం క్రింద రాష్ట్రంలో ఇండ్ల స్థలాలకోసం ఎట్టి భూమిని సేకరించిన విషయం వాస్తవమేనా? అయినచో, అందుకు గల కారణాలేవి?**

వ్యవసాయ కార్మికులు, గ్రామీణ చేతి పనివారు వ్యవసాయదారులకు వారి వారి నివాస గృహాలు, గుడిసెలు మొదలైన వాటికి ఆనుకొని వున్న స్థలాలు, స్వాధీనంలో వున్న స్థలాలకు సంబంధించి, యాజమాన్య హక్కులను కల్పించడమే ఈ చట్టం ప్రధానోద్దేశ్యం. తదనుసారంగా చర్య తీసుకోవడమయింది.

మొత్తం రాష్ట్రంలో 85,288 మందికి హౌంస్టెడ్ యాక్ట్ క్రింద యిళ్లస్థలాలు యివ్వడం జరిగింది. వారు స్పెసిఫిక్‌గా చెబుతున్నటువంటి విషయానికి సంబంధించి ఒకవేళ ఈ యాక్ట్ ప్రకారం అక్కడ వున్నటువంటి వారికి ఎలిజిబిలిటీ ఉన్నట్లయితే వారికి కూడా యిళ్ల స్థలాలు యివ్వాలని కలెక్టర్‌కు చెబుతాను.

అధ్యక్షా, ఈ యాక్టు క్రింద గవర్నమెంట్ ఎక్వయిరీ చేయవలసిన అవసరం లేదు. 1971 వరకు మునిసిపల్ ప్రాంతాలు కాని ప్రాంతాలలో ఎవరైతే ఉన్నారో వారికి పట్టాలు ఇవ్వడానికి అవకాశం ఉంది. చాలా జిల్లాలలో ఇచ్చారు. కావాలంటే జిల్లాలవారీగా కూడా నా దగ్గర లిస్టు ఉంది. వారు చెప్పినట్లు కొంతమందికి తెలియకపోవచ్చు. కొంతమంది లోకల్‌గా ఇనిషియేటివ్ తీసుకోకపోవచ్చు. ఇనిషియేటివ్ తీసుకొమ్మని చెపుతాను. 1971 వరకు రూరల్ ఏరియాలలో ఎవరైతే ఆక్యుపెన్సీలో ఉన్నారో వారందరికీ చట్ట ప్రకారం హక్కు వస్తుంది.

**30 మార్చి, 1999**

**ప్రశ్న: జనాభా ప్రాతిపదికగా నిర్థేశించిన దామాషాప్రకారం, అల్పసంఖ్యాక వర్గాల ఆర్థిక సంస్థ నుండి క్రిస్టియన్లు, సిక్కులు, అల్పసంఖ్యాకులు రుణాలు పొందడం లేదన్న విషయం నిజమేనా?**
**అయినచో, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమిటి?**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అల్పసంఖ్యాక ఆర్థిక సహాయ సంస్థ మతాలతో ప్రమేయం లేకుండా అల్పసంఖ్యాకులందరికీ సహాయం చేస్తున్నది. ఇంతవరకు 5,150 మంది క్రిస్టియన్లకు, 642 మంది సిక్కులకు రుణాలను మంజూరు చేయడమయింది. మతపరమైన అల్పసంఖ్యాకులు అందరికీ నిష్పక్షపాతంగా రుణాలు మంజూరు అయ్యేందుకు వీలుగా, జనాభాలో వారి శాతాన్ని ప్రాతిపదికగా తీసుకొని రుణాలను మంజూరు చేయడానికి సంస్థ ఈ క్రింది విధానాన్ని పాటిస్తున్నది.

ముస్లింలు – 85 శాతం

క్రిస్టియన్లు – 10 శాతం

సిక్కులు – 03 శాతం

బౌద్ధులు – 02 శాతం

జొరాస్టియన్లు

పారసీలు

అధ్యక్షా, ఈ సంవత్సరం 11 కోట్ల రూపాయలు బ్యాంక్‌తో టై అప్ చేయడం జరిగింది. డైరెక్టు లోన్సులో చాలా డిఫరెన్స్‌స్ ఉన్నాయి. ముఖ్యంగా, నేషనల్ మైనారిటీస్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ కూడా వాళ్ల మార్జిన్‌మనీ స్కీమ్స్ ఉన్నాయి అని చెప్పి మీ ద్వారా తెలియజేస్తున్నాను. ఈ సంవత్సరం 5 కోట్ల రూపాయలు డైరెక్టు లోనింగ్‌కు ఇయర్‌మార్క్ చేశామని చెప్పి మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. బ్యాంక్సుతో సమస్యలు కొన్ని ఉన్నాయి అని గ్రహించి ఈ విధంగా చేయడం జరిగుతుందని తెలియజేస్తున్నాను. గాడ్‌ఫ్రే గారు చెప్పినట్లుగా ప్రపోర్షనేటుగా పాపులేషన్ బేసెస్‌లో ఇవ్వాలని చెప్పి నిర్ణయం తీసుకోవడం జరిగిందని చెప్పి ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. నేను ఇంతకు ముందే నా సమాధానంలో స్పష్టంగా చెప్పడం జరిగింది. ముస్లింలకు ఉన్నటువంటి లోనింగ్‌లో 85%, క్రిస్టియనులకు 10%, సిక్కులలో 03%, బౌద్దులు, జారాస్టియన్లు పారసీలకు 02% చొప్పున రేషియో చేయడం జరిగిందని తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, నేను ఇంతకుముందే సమాధానం చెప్పాను. ఇపుడు ఇచ్చిన డబ్బు ఏ ప్రభుత్వంలోను ఇవ్వలేదు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాతనే స్కీమ్స్ అన్నిటిని ఫార్ములేటు చేసి మైనార్టీస్‌కు ఇవ్వడం జరుగుతోంది అని చెప్పి మీకు తెలియజేస్తున్నాను. అయితే లోను సరిపోవడం లేదని అంటున్నారు. అది కూడా దృష్టిలో పెట్టుకొంటాము.

అధ్యక్షా, నేషనల్ మైనార్టీస్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పోరేషన్ గురించి చెప్పారు. Right now 1am not having any information regarding that particular issue, మీరు అన్నట్లుగా గ్యారెంటీ ప్రాబ్లమ్స్ ఉన్నాయేమో మేము తప్పనిసరిగా చూస్తాము.

Sir, the Corporation is having eleven Directors, out of whom one Muslim is the Chairman of the Corporation and one Christian representative is also there. Regarding other Directors, there are five Muslim Directors, one Woman and there officials. Sir, I want to bring it to the notice of the Hon'ble Members that there are one Muslim representative and one Christian representative in the Corporation.

◆◆◆

# రెవెన్యూ శాఖలో చేపట్టిన సంస్కరణలు

## రెవెన్యూ శాఖా మంత్రిగా శ్రీ దేవేందర్ గౌడ్ నేతృత్వంలో రెవెన్యూ సంస్కరణలు

- రైతులకు తమ భూమిపై హక్కు ఉండేవిధంగా పట్టాదారు పాస్ పుస్తకాలను జారీ చేశాం. తద్వారా పాస్ పుస్తకాల ఆధారంగా రైతులు ఋణాలు పొందటానికి అవకాశం ఏర్పడింది. రాష్ట్రంలో ఉన్న భూములన్నింటిని కంప్యూటర్లలో భద్రపర్చడం ద్వారా భూవివాదాలను తగ్గించాము.
- రెవెన్యూశాఖను ప్రజలకు మరింత చేరువ చేశాం. రిజిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్లలో రూపకల్పన చేసిన కార్డు ప్రాజెక్టు పలువురి ప్రశంసలు అందుకుంది. రెవెన్యూ కోడ్‌లకు రూపకల్పన చేశాం.
- రెవెన్యూ పన్ను వసూళ్లను, భూమి శిస్తు వసూళ్లను సులభతరం చేయడం జరిగింది. రెవెన్యూశాఖను మరింత బాధ్యతాయుతంగా తీర్చిదిద్దాము. పరిపాలనా సంస్కరణల ద్వారా ప్రజల ముంగిట్లోకి ప్రభుత్వాన్ని తీసుకువెళ్లవచ్చని ఆచరణలో చూపాము. రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ సదస్సుల్ని నిర్వహించడం జరిగింది. రెవెన్యూ మంత్రిగా నేను తీసుకున్న కొన్ని సాహసోపేత నిర్ణయాలు ప్రజల ప్రశంసలు పొందాయి.
- రాష్ట్ర రెవెన్యూశాఖామంత్రిగా రెవెన్యూ మాన్యువల్ రూపొందించడానికి చొరవ చూపడం జరిగింది. రెవెన్యూ రికార్డులను ప్రజలకు అందుబాటులో ఉంచే విధానాన్ని ప్రవేశపెట్టాము. నిరుపేదల ముంగిట్లోకి రెవెన్యూ పాలనను తీసుకురావడం జరిగింది. రెవెన్యూ ఉద్యోగులు ప్రజల మన్ననలు పొందాలని ఇచ్చిన పిలుపు మేరకు ఉద్యోగులు మరింత అంకితభావంతో, బాధ్యతాయుతంగా పనిచేసి, రెవెన్యూశాఖకు మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చారు.
- కుల ధృవీకరణ పత్రాలను ఒకేసారి జారీ చేసే విధంగా చర్యలు తీసుకున్నాము. గీత కార్మికులకు మరియు ఇతర వృత్తిదారులకు 5 ఎకరాల వరకు భూములను అందించేందుకు జీవోలను జారీ చేయడం జరిగింది.
- జిల్లా కలెక్టర్లకు పెరిగిన పని భారాన్ని దృష్టిలో పెట్టుకొని వారికి గల బాధ్యతలను, అధికారాలను వికేంద్రీకరించడం జరిగింది.
- సింగరేణికి ఇచ్చిన భూములలో ఎన్నో గ్రామాలు, పట్టణాలు ఏర్పడటంతో, అక్కడ నివాసం ఉంటున్న ప్రజలందరికీ పట్టాలు ఇవ్వటం జరిగింది.




రెవెన్యూ శాఖలో అతి కీలకమైన ఎంకబ్రెన్స్ సర్టిఫికెట్ల కంప్యూటరీకరణకు శ్రీకారం.



సమస్యల పరిశీలనకై
స్థానిక ప్రజలతో కలిసి
పాదయాత్ర చేస్తున్న
మంత్రి టి. దేవేందర్ గౌడ్



కాలనీల పరిశుభ్రతలో
భాగంగా చెత్త సేకరణ
రిక్షాల పంపిణీ



రెవెన్యూశాఖ ఉన్నతాధికారులతో జూబ్లీహాల్‌లో సమీక్ష నిర్వస్తున్న మంత్రి టి. దేవేందర్ గౌడ్



మైనార్టీ మహిళలకు
ఇండ్ల పట్టాల పంపిణీ



వివిధ అభివృద్ధి
పనులకు శంఖుస్థాపన



వివిధ వర్గాల ప్రజల నుండి విజ్ఞాపన పత్రాలను స్వీకరిస్తున్న మంత్రి టి. దేవేందర్ గౌడ్




కాప్రా మున్సిపాలిటిలో
అభివృద్ధి పనులకు
శంఖుస్థాపన

మంత్రి
టి. దేవేందర్ గౌడ్‌కు
ఆహ్వానం పలుకుతున్న
రెవెన్యూశాఖ ఉన్నతాధికారులు





ప్రజలతో, అధికారులతో, నాయకులతో ఆత్మీయ పలకరింపు



ఎల్.బి.నగర్ పురపాలక
సంఘం పరిధిలో
వివిధ అభివృద్ధి
పనులకు శంఖుస్థాపన

ఢిల్లీలో కేంద్ర మంత్రి
యశ్వంత్ సిన్హా మరియు
ఉన్నతాధికారులతో
మంత్రి టి. దేవేందర్ గౌడ్



# అభినందన తీర్మానం

12 జనవరి, 1995

## సభాపతిగా ఎన్నికైన శ్రీ యనమల రామకృష్ణుడుకు అభినందన

అధ్యక్షా.. తమరు ఈ పదవ శాసనసభకు సభాపతిగా ఎన్నికైనందుకు నా హృదయపూర్వకమైన ధన్యవాదములు తెలియచేసుకుంటున్నాను. వెనుకబడిన వర్గాలకు చెందిన మీకు సభానాయకుడు, గౌరవ ముఖ్యమంత్రిగారు ఈనాడు ఈ అవకాశం కల్పించడం ఎంతో సంతోషంగా ఉంది. ఇంత చిన్న వయస్సులో, అంత ఉన్నతమైన పదవిని అలంకరించడానికి అవకాశం ఇచ్చిన సందర్భంలో వారికి కూడా నా యొక్క ధన్యవాదాలు మనస్ఫూర్తిగా తెలియచేస్తున్నాను.

ఈనాడు నేను కూడా కొత్తగా శాసనసభకు ఎన్నుకోబడ్డాను. నాతోబాటుగా చాలా మంది శాసనసభ్యులకు అవకాశం దొరికింది. మా విధి విధానాలలో సలహాలు, సూచనలు ఇవ్వాలని చెప్పి ఈ సందర్భంలో మీకు మనవి చేస్తున్నాను. మీరు నిర్వహిస్తున్న పదవి వల్ల నిజంగా వెనుకబడిన తరగతుల వారికి సమాజంలో ఉన్నతమైన స్థానం దొరికింది. వెనుకబడిన వర్గాలవారికి సరైన అవకాశాలు దొరికితే వారు కూడా సేవ చేస్తారు. వారియొక్క విధి నిర్వహణలో ప్రతిభను ప్రదర్శిస్తారని చెప్పి నమ్మకం, విశ్వాసం నాకున్నది. మీరు రాబోయే కాలంలో నిర్వహించే బాధ్యత సమాజంలో ఉన్నటువంటి అట్టడుగువర్గాలకు, ముఖ్యంగా వెనుకబడినవర్గాల వారందరికీ కూడా సగర్వంగా చెప్పుకునే విధంగా వుంటుందని నేను ఈ సందర్భంగా ఆశిస్తూ, మీ యొక్క విధులు ఎంతో చక్కగా నిర్వహిస్తారని ఆశిస్తూ.. సెలవు తీసుకుంటున్నాను.

◆◆◆

# సంతాప తీర్మానాలు

19 జులై, 1996

## శ్రీ ఎన్టీరామారావు గారి మృతికి సంతాపం

అధ్యక్షా.. బీదలకు, వెనుకబడిన తరగతులకు, ఈ సమాజంలో ఉన్నటువంటి అట్టడుగు వర్గాల యొక్క అభివృద్ధి కోసం నిరంతరం పోరాటం చేసినటువంటి మహాయోధుడు శ్రీ రామారావుగారు. ఆంధ్రప్రదేశ్‌లోనే కాకుండా యావత్తు భారతదేశంలోనే రాజకీయాలను పూర్తిగా మలుపు తిప్పినటువంటి మహానుభావుడు. ఈనాడు రాజకీయంగా మా అందరికీ అవకాశం కలుగ చేసినటువంటి మహానుభావుడు. వారి యొక్క మరణానికి ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని పూర్తిగా బలపరుస్తున్నాను. ఆంధ్రప్రదేశ్‌లో 1982 వరకు వారు రాజకీయాల్లోకి రాకముందు ప్రజాస్వామ్యం పేరుతో ఒకే పార్టీ ఎన్నికలప్పుడు తప్ప బడుగు వర్గాలు, బలహీనవర్గాలు సంక్షేమం గురించి పట్టించుకొనే వారే కాదు. రాజకీయాల్లో ఉన్నవారికి ఈ సందర్భంగా నేను ఒకటి గుర్తు చేయదలచుకొన్నాను.

దేశంలో ప్రజలందరికీ సమాన హక్కులు ఇవ్వాలని, ప్రజాస్వామ్యంలో అందరికీ కూడా సమాన భాగస్వామ్యం కలుగచేసే విధంగా ఈ రాజ్యాంగాన్ని రాశామని బాబా సాహెబ్ అంబేద్కర్ చెప్పారు. దాని స్ఫూర్తికి విరుద్ధంగా బడుగు, బలహీనవర్గాల వారికి సమాజంలో అట్టడుగు ప్రజానీకానికి రాష్ట్ర ప్రభుత్వ విధానాల్లో భాగస్వామ్యం కలుగనీయకుండా ఆటంకాలు ఏర్పడ్డనాడు ఏవైనా ఇబ్బందులు కల్గితే ఆ ప్రజలలో తిరుగుబాటు వస్తుందని అటువంటి ప్రమాదం కూడా లేకపోలేదని ఆ మహానుభావుడు ఆనాడే చెప్పారు. 1982 సంవత్సరంలో ఇంచుమించు అదే పరిస్థితి ఉన్నది. ఆనాడు పరిమితమైన రాజకీయ వ్యవస్థలో ఢిల్లీలో కూర్చొని రాష్ట్ర ప్రభుత్వాలన్నింటిని సామంతరాజులుగా చూసేవారు. ముఖ్యమంత్రి అనే గౌరవం లేకుండా ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రులను మారుస్తున్న రోజుల్లో ఆంధ్రుల ఆత్మాభిమానం పేరుతో –ముఖ్యమంత్రి అంటే అందరి యొక్క ప్రతినిధి అని చాటి చెప్పిన వ్యక్తి రామారావుగారు.

ఆనాడు కోట్లాది రూపాయలు సంపాదించగలిగే స్థోమత వున్నా, సర్వవిధాలైన రాజభోగాలు ఉన్నా, వాటన్నింటినీ వదిలిపెట్టి వ్యవస్థలో మార్పు తేవాలన్న మంచి లక్ష్యంతో ఆనాడు రాజకీయాలలో ప్రవేశించిన మహోన్నత వ్యక్తి. తుఫానులాగా రాజకీయాల్లోకి వచ్చిన వ్యక్తి ఆయన. అధికారంలోకి వచ్చాక కూడా, అధికారంలోకి రాకముందు ఏ విధమైన

మార్పులు తెస్తానని వాగ్దానం చేశారో అందుకు త్రికరణ శుద్ధితో చివరిదాకా ప్రయత్నం చేసిన మహానుభావుడు. మనం చాలా కాలంగా చూస్తున్నాం ఏ పార్టీ ప్రభుత్వంలోకి వచ్చినా సాధారణంగా చేసే పని ఒక్కటే.. అదేమిటంటే ఏది ముట్టుకోకుండా యధాతథ పరిస్థితిని కొనసాగించినట్లయితే ఏ ఇబ్బంది ఉండదు. ఐదేళ్లు పరిపాలన కొనసాగిస్తే సరిపోతుందని భావించే వ్యవస్థలో మనం ఉండేవాళ్ళం. కాని అందుకు భిన్నంగా రామారావుగారు అధికారంలోకి వచ్చిన తరువాత వారు మామూలు రాజకీయవేత్తగానే ఉద్రేకంతో మాట్లాడి తొందరపడి నిర్ణయాలు తీసుకోవడం వల్ల అనేక ఇబ్బందులు ఏర్పడుతున్నాయని చాలామంది చాలా సందర్భాలలో అనేవారు. ఆయన తొందరపాటుతనం.. ఈ సమాజంలో మార్పుతేవాలన్న ఆతృతవల్లే తప్ప మరొకటి కాదు. సమాజంలో మార్పు తేవాలి. అందుకు ప్రభుత్వ యంత్రాంగం ఒక్కటే సరిపోదు. ప్రజలలో కూడ ఆ చైతన్యం తీసుకురావాలన్న తపనతో పనిచేసిన వ్యక్తి కనకనే, మార్పులు కోరుకొంటున్న మహానుభావుడు కనకనే ఆ విధమైన కొన్ని విప్లవాత్మకమైన నిర్ణయాలు తీసుకొన్నారని మనవి చేస్తున్నాను. పంచాయతీరాజ్ వ్యవస్థలో స్థానిక సంస్థలకు జీవం పోసిన వ్యక్తి, ప్రజలందరికీ భాగస్వామ్యం కల్పించాలని ప్రయత్నం చేసిన వ్యక్తి ఆయన.

భారతదేశ చరిత్రలో ఎన్ని రాజకీయ పార్టీలు అధికారంలోకి వచ్చినప్పటికీ బలహీనవర్గాల వారి పట్ల కేవలం మొసలి కన్నీరు కారుస్తూ, వారు రాజకీయాలలోకి రాకుండా ఒక పద్ధతి ప్రకారం అణచివేస్తూ వస్తున్న సందర్భంలో రామారావుగారు మొట్టమొదటిసారిగా వెనుకబడిన తరగతులవారికి రిజర్వేషన్లను కల్పించి వారికి అధికారంలో భాగస్వామ్యాన్ని కల్పించిన మహానుభావుడు. ఆయన తీసుకొన్న నిర్ణయం ఫలితంగానే ఆనాడు నేను కూడా జిల్లా పరిషత్ అధ్యక్షుడిని కాగలిగానని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అలాంటి మార్పులు తెచ్చిన రామారావుగారు కేవలం రాజకీయవేత్తే కాదు, సంఘసంస్కర్త అనీ, మనందరికీ రాజకీయంగా ఎంతో స్ఫూర్తిని కలిగించిన మహానుభావుడనీ మనవి చేస్తున్నాను. వారు రాజకీయంగా ఎన్ని రకాలైన విమర్శలు వచ్చినా, రాజకీయాల గురించి పెద్దగా పట్టించుకోకుండా తనదైన ధోరణిలో ఈ సమాజాన్ని మార్చడానికి తన వంతు ప్రయత్నం చేసిన మహానుభావుడు.

ఆయన 1982 వరకు కూడా ఎస్.సి., ఎస్.టి.లకు రిజర్వేషన్ ఉండేది అయితే ఆనాడు వున్న రాజకీయపార్టీలవారు ఎలాంటి వారిని ఎంపిక చేసేవారో మీరు ఆలోచించండి. కాని రామారావుగారు అధికారంలోకి వచ్చిన తరువాత ఎస్.సి., ఎస్.టి. అభ్యర్థులకు అవకాశం కల్పించడానికి వారి గురించి తెలుసుకొనేవారు. ఫలానావారు ఏమి చదువుకొన్నారు. బ్రదర్ అని మమ్ముల్ని అడిగి తెలుసుకొనేవారు. చదువుకొన్నవారు, సంస్కారవంతులు అయితేనే సమాజాన్ని అర్థం చేసుకొని రిజర్వేషన్ ద్వారా కలిగిన అవకాశానికి పరిపూర్ణత తేగలుగుతారు. రిజర్వేషన్‌కు అర్థం చెప్పగలుగుతారన్న తపనతో చదువుకొన్నవారికే టికెట్స్ ఇచ్చారు. వారికి వివిధ పదవులలో అవకాశం కల్పించారు. ఆ

విధంగా బలహీనవర్గాలవారికీ, బడుగువర్గాల వారికీ అవకాశం కల్పించి వారిని సమాజంలో ఇంకా పైకి తీసుకురావాలన్న తపనతో పనిచేసిన వ్యక్తి ఆయన. కాబట్టే కేవలం మన రాష్ట్రంలోని వారే కాదు.

యావత్ భారతదేశంలోని బలహీనవర్గాల వారంతా తాము ఒక పెద్ద దిక్కును కోల్పోయినట్టుగా దుఃఖిస్తున్నారు. అలాంటి మహానుభావుడు ఈనాడు మన మధ్య లేడు. ఆయన ఒక వ్యక్తి కాదు. ఒక వ్యవస్థ. ఆయన ఆశయాలకు కట్టుబడి ఈ వ్యవస్థను ముందుకు తీసుకువెళ్లవలసిన బాధ్యత మనందరిపైనా ఉందని మనవి చేస్తున్నాను. ప్రజల్లో చైతన్యం తీసుకురానంతవరకూ ప్రణాళికల ద్వారా ఎన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టినా ప్రయోజనం శూన్యమే. ఎవరి బాగోగుల గురించి మనం మాట్లాడుతున్నామో అలాంటి ప్రజానీకాన్ని వివిధ కార్యక్రమాల్లో భాగస్వాముల్ని చేయలేకపోవడంవల్లే అన్నీ ఫెయిల్ అవుతున్నాయన్న భావంతో ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలలో ప్రజల్ని భాగస్వాముల్ని చేసిన మహానుభావుడు రామారావుగారు. మన ముఖ్యమంత్రిగారు ఎన్.టి. రామారావుగారి ఆశయ సాధనకొరకే ప్రజల వద్దకు పాలన వంటి కార్యక్రమాన్ని చేపట్టి ప్రజల్లో చైతన్యం కల్పించడం జరుగుతోందని మనవిచేస్తున్నాను. చంద్రబాబుగారి నాయకత్వంలో ఎన్.టి. రామారావుగారి ఆశయ సాధనకు కృషి చేయడం జరుగుతోందని మనవి చేస్తున్నాను. కాని దురదృష్టవశాత్తూ బాధాకరమైన కొన్ని రాజకీయ పరిణామాలు ఏర్పడిన విషయం మీకు తెలుసు. చివరి దశలో నేను గానీ, అశోక్ గజపతిరాజు గారు గానీ, ఎస్.వి. సుబ్బారెడ్డిగారు గానీ వారి దగ్గరకు వెళ్లాం. ఆయన పెద్దాయన. ప్రజలంతా రామారావుగారి పట్ల విశ్వాసంతో ఓట్లు వేయడం జరిగిందని చెప్పాం. తెలుగుదేశం పార్టీకి ఓట్లు వచ్చింది రామారావుగారి పట్ల విశ్వాసంతో తప్ప కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేక ఓట్లు కావని మనవి చేస్తున్నాను.

మామీద నమ్మకంతో మా పార్టీ అభ్యర్థుల్ని 20 వేలు, 50 వేలు.. ఈ విధంగా అత్యధిక మెజారిటీతో మమ్మల్ని గెలిపించారు, ప్రజలు ఎంతో ఆశతో మావైపు చూస్తున్నారు. వారి ఆశలు నెరవేర్చవలసిన బాధ్యత మనపై ఉంది. కాని పార్టీలో కొన్ని చిన్న చిన్న సమస్యలు ఉన్నాయి. అందరినీ ఒకసారి పిలిపించి మాట్లాడితే బాగుంటుందని మేము వారికి చెప్పడం జరిగింది. కాని దురదృష్టవశాత్తూ తదుపరి ఏర్పడిన పరిణామాలు మీకు తెలుసు. ఏది ఏమైనా వారు సమాజంలో ఏ వర్గాలవారి కోసం అయితే తపించారో ఆ వర్గాలవారికి సముచిత ప్రాతినిధ్యం ఇచ్చి, వారి బాగోగుల్ని చూసేంతవరకూ ఈ ప్రభుత్వాన్ని ఎవరూ ఏమీ చేయజాలరని మనవి చేస్తూ, ఆ మహానుభావుడికి నివాళులు అర్పిస్తోందని తెలియజేసుకొంటూ నాకు ఈ అవకాశం కల్పించిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

◆◆◆

9 డిసెంబర్, 1996

# డా॥ మర్రి చెన్నారెడ్డి గారి మృతికి సంతాపం

అధ్యక్షా, గౌరవనీయులైన డాక్టర్ మర్రి చెన్నారెడ్డిగారు, అప్పుడు హైదరాబాదు జిల్లాలో ఉన్న ప్రాంతాన్ని సెపరేట్ జిల్లాగా ఏర్పాటు చేయడం, రంగారెడ్డి జిల్లాగా అభివృద్ధి చేయడం, ఇదంతా వారు చేసిన కృషి ఫలితమే. ఈనాటికి మా జిల్లా ప్రజానీకం అది మరచిపోదు అని ఈ సందర్భంగా ఆ విషయాన్ని గుర్తు చేస్తున్నాను. రాష్ట్ర రాజకీయాల్లో, దేశ రాజకీయాల్లో ఎంతో ప్రముఖ పాత్ర వహించారు. తన సొంత జిల్లాను అభివృద్ధి చేయడానికి ఎన్నో సందర్భాల్లో ఎంతో కృషి చేసారని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అదే విధంగా ప్రజాప్రతినిధులన్నా, ప్రజలచే ఎన్నుకోబడిన వ్యక్తులన్నా, ఎలాంటి స్థాయిలో ఉన్న వారినైనా గౌరవంగా చూసే వ్యక్తి ఆయన, అధికారులను, ప్రజాప్రతినిధులను ఎప్పుడూ కించపరచకుండా చాలా జాగ్రత్తగా వ్యవహరించే వారు. నేను జిల్లా పరిషత్ అధ్యక్షునిగా ఉన్న సమయంలో జిల్లా పరిషత్‌లకు, స్థానిక సంస్థలకు అధికారాలు తగ్గించారు. మీ నాయకత్వంలో ఇలా అధికారాలు తగ్గించడమన్నది అన్యాయమని ఆయన దృష్టికి వివరించి తెలియజేయగా, అలా అధికారాలు తగ్గించిన విషయం తన దృష్టికి రాలేదని చెప్పారు. తర్వాత, సంబంధిత పంచాయతీరాజ్ మంత్రితో మాట్లాడి ఆయనని మందలించారని తెలిసిందని తెలియజేస్తున్నాను.

వారు గవర్నర్‌గా ఉన్న సందర్భంలో ఎక్కడకు వెళ్లినా, ప్రజల సమస్యలను తమ దృష్టికి రాగానే ఆ సంబంధిత గవర్నమెంటుకు ఇరవై, ముప్పై పేజీల అభిప్రాయం వ్రాసి పంపి వాటిని పరిష్కరించే వారు. అలా ప్రజలతో సత్ సంబంధాలు ఏర్పరచుకొన్న మహా వ్యక్తి ఆయన. వారు, మొట్టమొదటగా మా జిల్లా మేడ్చల్ నియోజక వర్గం నుంచి గెలుపొంది ముఖ్యమంత్రి అయినారు. ఆ ప్రాంతం అభివృద్ధికి గాను ఎనలేని సేవలు చేసిన మహానుభావుడు. ఈ రోజు ఆయన మన మధ్య లేకపోవడం అన్నది మా జిల్లాకు, దేశానికి తీరని లోటని ఈ సందర్భంగా తెలియజేస్తున్నారు. వారు పోయే ముందు రోజు వారితో కలసి మధ్యాహ్న భోజనం చేసే అవకాశం నాకు కలిగింది. ఆయన ఎప్పుడూ ఎంతో ఉల్లాసంగా ఉండేవారు. ఆయనను ఇంత తొందరగా కోల్పోతామని ఊహించలేదు. శ్రీ చెన్నారెడ్డి గారి మరణం దేశానికి, రాష్ట్రానికి ప్రత్యేకించి మా జిల్లాకి తీరని లోటు అని తెలియజేస్తున్నాను. వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ సెలవు తీసుకొంటున్నాను.